మహాభారతం

# పంచమ వేదం - సంపూర్ణ మహాభారతం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని మోహన్ పబ్లికేషన్స్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్: www.mohanpublications.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో మోహన్ పబ్లికేషన్స్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/Whatsapp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఙవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

mohan
PUBLICATIONS

సహస్రాధిక ఉచిత తెలుగు
ఇ – గ్రంధములకు
వీక్షించండి...

WWW. MOHAN
PUBLICATIONS.COM

==========================

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, వైద్య,
మంత్రశాస్త్రాది గ్రంధములకు

మోహన్ పబ్లికేషన్స్,

కోటగుమ్మం,
అజంతాహోటల్ ఎదుట,
రాజమండ్రి – 533 101.
తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రప్రదేశ్ – ఇండియా.

# పంచమ వేదం

## సంపూర్ణ మహాభారతం




ద్విభాషాకవి

**బ్రహ్మశ్రీ గుత్తికొండ వేంకటేశ్వర శర్మ**

భాషాప్రవీణ, తెలుగుపండిట్





పబ్లిషర్స్ : ☎ 246 2565

**మోహన్ పబ్లికేషన్స్**

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమండ్రి -533 101.



కాపీరైట్ 2012


వెల : 250-00

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# పంచమవేదం

## సంపూర్ణ మహాభారతం

కార్తీక పౌర్ణమి 2008

వ్యాఖ్యాత :
ద్విభాషాకవి
**బ్రహ్మశ్రీ గుత్తికొండ వేంకటేశ్వర శర్మ**
భాషాప్రవీణ, తెలుగు పండిట్.
శరణబసవేశ్వర కాలనీ, సేవాభారతి స్కూల్ వెనుక,
సింధనూరు, రాయచూరుజిల్లా
కర్ణాటక - 584 128
సెల్ : 09449432351

డి.టి.పి. (కంపోజింగ్)
కె.లక్ష్మయ్య శ్రేష్ఠి
సింధనూరు.

తమ అభిప్రాయాలను,
సందేహాలను
వ్యాఖ్యాతను మాత్రమే
సంప్రదించగలరు.
-వ్యాఖ్యాత

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
**కోటగుమ్మం, రాజమండ్రి - 533 101.**

MOHANPUBLIC M



## మీతో ఒక నిముషం

భారతీయుడైన ప్రతివాడు ఒక్కసారైనా భారతం చదవాలి. ఎందుకంటే, దీనిలో ధర్మశాస్త్రం,నీతిశాస్త్రం,తత్వశాస్త్రం మొదలుకొని సర్వశాస్త్రాలు ఇందులో వున్నాయి. భారతాన్ని ఒకసారికాదు పదిసార్లు చదివితేనే అన్ని విషయాలు తెలుస్తాయి. ఏ దృష్టితో మీరు దీన్ని చదువుతారో మీకు అలాగే దర్శనమిస్తుంది భారత కథ. అదే దీని ప్రత్యేకత మనకు కలియుగం ప్రారంభం జరిగి క్రీ.శ. 2000 నాటికి ఐదు వేల నూరు సంవత్సరాలు అయింది. నారాయణ స్వరూపుడైన వేదవ్యాస మహర్షి పదిలక్షల పైచిలుకు శ్లోకాలతో మహాభారతం చెబుతూవుంటే పరమేశ్వర పుత్రుడైన విఘ్నేశ్వరుడు వ్రాశాడు. ఇదే ఈ మహా భారతపు విశిష్టత సరళ వ్యావహారికంలో అందరికీ దగ్గరైన భాషలో సంక్షిప్తంగా వ్రాశాను. సఫలమయ్యానో లేదో చదివి మీరే చెప్పాలి. వారపత్రికకోసం వ్రాయటం మొదలుపెట్టి సమయానికి అందించలేకపోయాను. మిత్రులు చేసిన వత్తిడితో పుస్తకరూపం దాల్చింది. కన్నడలో,తెలుగులో పుస్తకాలు వ్రాశాను. కానీ ఇంతటి మహా గ్రంథం వ్రాయటం ఇదే ప్రథమం. తెలుగు,కన్నడ,సంస్కృత,హింది, తమిళ భారతాలను చూచి పరిశీలించి ఈ రచన చేశాను.ఏది ఎంతవరకు బాగుం టుందో అంతవరకే తీసుకొని స్వతంత్రంగా వ్రాసిన సరళ సంక్షిప్త రచన ఇది. "ప్రమాదో ధీమతామపి" అన్నట్లు ఎక్కడైనా ముద్రణా దోషాలువుంటే మన్నించ గలరు. కథ కవిత్రయానిది. కథనం మాత్రమే నాది. రామాయణ భారతాలు వాల్మీకి వ్యాసులు మనకు అందించి మానవాళికి మార్గదర్శనం చేశారు. మనమెలా జీవించాలో చెప్పారు.

" భారతం బొంకు - రామాయణం రంకు "అని చెబుతూ వెకిలి నవ్వులు నవ్వేవాళ్ళున్నారు. వారికి దేవుడికీ దెయ్యానికి వున్న వ్యత్యాసం తెలియదు. కొందరు అంతే ! ఈ మహాభారతం మీ చేతిలో వుండటానికి సహకరించిన మహానుభావులు ఉన్నారు.

అందరికీ వందనాలు.

బుధజన విధేయుడు

**బ్రహ్మశ్రీ గుత్తికొండ వేంకటేశ్వర శర్మ**

భాషా ప్రవీణ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆదిపర్వం | 07 |
| 2. | సభాపర్వం | 89 |
| 3. | అరణ్యపర్వం | 118 |
| 4. | విరాటపర్వం | 162 |
| 5. | ఉద్యోగ పర్వం | 191 |
| 6. | భీష్మ పర్వం | 229 |
| 7. | ద్రోణ పర్వం | 257 |
| 8. | కర్ణ పర్వం | 286 |
| 9. | శల్య పర్వం | 311 |
| 10. | సౌప్తిక పర్వం | 325 |
| 11. | స్త్రీ పర్వం | 335 |
| 12. | శాంతిపర్వం | 344 |
| 13. | అనుశాసనిక పర్వం | 358 |
| 14. | అశ్వమేధ పర్వం | 367 |
| 15. | ఆశ్రమవాస పర్వం | 373 |
| 16. | మౌసల పర్వం | 377 |
| 17. | మహాప్రస్థాన పర్వం | 387 |
| 18. | స్వర్గారోహణ పర్వం | 393 |




# మహా భారతం !

"తింటే గారెలు తినాలి! వింటే భారతం వినాలి" అని ఎవరు ఎప్పుడు అన్నారో తెలియదు గాని,అన్నవ్యక్తి మాత్రం మహాజ్ఞాని అయివుంటాడు. ఎందుకంటే గారెలు కేవలం రుచిభరితమే కాకుండా శక్తిసమ్మిళితంకూడా. భారతీయ చరిత్రలో ఎన్నో యుద్ధాలు రక్తపాతాలు జరిగాయి. అన్నియుద్ధాల లోను అస్త్రాలు,శస్త్రాలు ఉంటాయి.కానీ ఈ మహాభారతంలో శస్త్రాలతో పాటుగా "శాస్త్రం" కూడా వుంది.

అందుకే మహాభారతం పంచమవేదం అయింది. భారతీయ జనజీవితంలో ఈనాటికీ ఒక భాగంగా మిగిలింది. యుగంమారి, తరాలు మారినా, ఈ నాటికీ నవ నవోన్మేషంగా మిగిలిపోయింది. ప్రపంచం లోని కావ్య కథలన్నిటిలో మహాభారతమే పెద్దగ్రంథం. సంస్కృతంలో వేదవ్యాసు డను కృష్ణద్వైపాయనుడు దీని కర్త. వేదాలను నాలుగుభాగాలుగా చేసింది ఈ వేదవ్యాసుడే. పదిలక్షల ఒక వేయికి పైగా శ్లోకాలతో మహాభారతం రచింపబడింది. నాలుగు వేదాలనూ, వేదోపనిషత్తుల్నీ, అష్టాదశపురాణా లనూ, మహాభారతాన్నీ, భాగవతాన్ని వ్యాసమహర్షి మనకు అందించి భారత సంతతిని సౌభాగ్యం చేసాడు.

ఈ మహాభారతం సజీవగంగ !
ఈ గంగాస్నానం చేసి తరించినవారికి పునర్జన్మ లేదు.
మహాభారతంలో లేనిది ఎక్కడా వుండదు.
మహాభారతంలో వుండనిది ఎక్కడా వుండదు.
ఎన్ని తరాలకైనా ఇది నిత్య నూతనం.
ఈ మహాభారతాన్ని -
తత్వజ్ఞులు "తత్వశాస్త్రం" అంటారు
ఆధ్యాత్మికులు " వేదాంత గ్రంథం" అంటారు
పరమభక్తులు " పురాణగ్రంథం" అంటారు
నీతిపండితులు "నీతిశాస్త్రం" అంటారు
ఇతిహాసకారులు " ఇతిహాసం" అంటారు
ఇదే ఈ మహాభారత విశిష్టత

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఓం శ్రీ మహాగణాధిపతయే నమః
శ్రీ హరి హర హిరణ్యగర్భాయ నమః

శ్రీవాణీ గిరిజాఃచిరాయదధతో వక్షో ముఖాంగేషుయే
లోకానాం స్థితిమావహంత్య విహతాం స్త్రీపుంసయోగోద్భవాం
తే వేదత్రయ మూర్తయ స్త్రిపురుషాస్సంపూజితా వస్సురైః
భూయాసుః పురుషోత్తమాంబుజ భవ శ్రీకంథరాశ్రేయసే

వ్యాసం వశిష్ఠనప్తారం శక్తిః పౌత్ర మకల్మషమ్
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్

**కథా ఫలశ్రుతి**

ఉ॥ భారత మర్థితో వినిన,భక్తిపఠించిన శ్రీయు నాయువున్
భూరి యశంబునుం ప్రమదమున్ ధృఢ విద్యయుకల్గు వారికే
కోరికలైన వేగమెునగూడు సుపుత్రునిగాంచు సద్వరున్
గారవ మొప్పగా బడయు గర్భిణియుం వరుసన్ కుమారియున్

ఈ మహాభారత పంచమవేదాన్ని
శ్రద్ధతో విన్నా
భక్తిభావంతో చదివినా
గౌరవంతో చదివించినా
సుఖ సంపదలు
ఆరోగ్య ఆయుర్దాయములు
మనశ్శాంతి
అభీష్ట సిద్ధి
విద్యా ప్రాప్తి
సత్కీర్తి
వివాహ ప్రాప్తి
పుత్ర ప్రాప్తి
కలుగుతుందని మహర్షుల వాక్యం
శుభం భవతు



# శ్రీ మహాభారతం

## ఆది పర్వం

సృష్టి ప్రారంభంలో బ్రహ్మ దేవునివల్ల అత్రిబ్రహ్మ మొదలైన నవ బ్రహ్మలు పుట్టి చంద్రవంశాన్ని అభివృద్ధి చేశారు. చంద్రునికి బుధుడు పుట్టాడు. బుధునికి పురూరవుడు, పురూరవునికి ఆయువు, ఆయువుకి నహుషుడు,నహుషునికి యయాతి పుట్టాడు. యయాతికి పురువు, యదువు అనే కొడుకులు పుట్టారు.

యదువుకి పుట్టినవారు యాదవులు. పురువుకి పుట్టినవారు పౌరవులు. వీరిద్దరితో చంద్రవంశం రెండు భాగాలుగా చీలిపోయింది. పురువంశాన దుష్యంతుడు పుట్టాడు.దుష్యంతునికి భరతుడు పుట్టాడు. ఈ భరతుని వల్లనే మన దేశం భారతదేశం అయింది. భరతుని మనుమడు "హస్తిరాజు". ఈయన తన పేరుమీదనే ఒక పట్టణాన్ని నిర్మించుకున్నాడు. దాని పేరే "హస్తినాపురం". నాటి భారత దేశపు రాజధాని. హస్తిరాజు మనుమడు "కురురాజు". ఈ కురురాజు మహాప్రతాపవంతుడై భారతాన్ని పాలించాడు. అందువల్ల భారతవంశం కురువంశంగా మారింది. ఆ కురురాజు మనుమడు శంతన మహా రాజు.హస్తినాపురం రాజధానిగా సమస్త భారతదేశాన్ని శంతనుడు పరిపాలిస్తున్నాడు. ఈ శంతనరాజుకి వేట అంటే మహా ఇష్టం.

ఒకనాడు

వేటాడుతూ అలసిపోయిన శంతనునికి దాహంవేసింది. గంగానది తీరానికి దాహార్తియై వచ్చిన శంతనుడు అక్కడొక అపరూప సౌందర్య రాశియైన యువతిని చూశాడు. ఆశ్చర్యపడుతూ ఆ దివ్య సుందరిని సమీపించి–

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"యువతీ ! ఎవరు నీవు! అమరకాంతవా ! గంధర్వకాంతవా ! పదునాలుగు లోకాలలోని అందమంతా నీలోనే నింపి నిన్ను సృష్టించిన బ్రహ్మదేవుడు అభినంద నీయుడు. ఇంతకూ నీవెవరు సుందరీ ".

శంతనుడు తదేకంగా ఆమెనే చూస్తున్నాడు. ఆ యువతి కళ్ళెత్తి శంతనుని చూచింది. సిగ్గుపడింది. సిగ్గుపడుతూ మరలా మరలా చూచింది. ఆ మౌన చూపులకు శంతనుడు చలించాడు. కామపరవశుడయ్యాడు.

"సుందరీ! నిన్ను చూస్తుంటే నీవింకా అవివాహితగానే కనిపిస్తున్నావు. నీకిష్టమై అంగీకారమైతే నిన్ను నా ధర్మపత్నిగా స్వీకరిస్తాను."

"నా నియమ నిబంధనలకు నీవు అంగీకరిస్తేనే మీతో నేను పెళ్ళికి అంగీకరిస్తాను రాజా" అన్నది ఆ యువతి సిగ్గుపడుతూ.

"ఏమిటా నియమం?"

"నేనెవరు, ఏమిటి అన్నది నన్ను ప్రశ్నించ రాదు"

"అంతేనా!"

"అంతే కాదు నా ఇష్టానికి ఎవరూ ఎదురుచెప్పకూడదు"

"అలాగే " "ఏ విషయంలోను నన్ను ప్రశ్నించకూడదు"

"అలాగే"

"నాఇష్టానికి ఎదురుచెప్పిన రోజున మీకు దూరమైపోతాను"

అన్ని షరతులకు శంతనుడు అంగీకరించాడు. ఆమె చేయి పట్టుకుని హస్తినావతికి తీసుకొనివెళ్ళాడు. ఆమె మరెవరోకాదు. శాపగ్రస్తులైన అష్టవసువుల శాపనివారణార్థం దివినుండి భువికి దిగిన దేవగంగ.

గంగా శంతనుల వివాహం జరిగిపోయింది. గంగాదేవి అనురాగంలో కాలాన్నే మరచిపోయడు శంతనుడు.

గంగాదేవి గర్భవతి అయింది, మొదటిబిడ్డ పుట్టిన వెంటనే నదిలో పారవేసింది. భార్యమీది మమకారంతో, విడచి వెళ్ళిపోతుందన్న భయంతో మందలించలేక పోయాడు శంతనుడు. ఈ విధంగా ఒకసారికాదు రెండు,మూడు, నాలుగు,ఐదు, ఆరు, ఏడు మందినీ కని నదిలో పారవేసింది గంగాదేవి.

ఎనిమిదవసారి మరలా గర్భవతి అయింది పుత్రుడ్ని కన్నది. ఈ సారికూడా పుట్టిన పసికందుని గంగపాలు చేస్తుందని భయపడిన శంత



నుడు- "మూర్ఖురాలా ఎవరు నీవు! మనిషివా! రాక్షసివా ! కన్న బిడ్డను చూచుకొని పశువులుకూడా ఆనందపడతాయికదా ! వంశోద్ధారకుల కోసమే వివాహమని వేదాలు చెబుతున్నాయి. నా వంశోద్ధారకులనందరినీ చంపుతూ వచ్చావు.ఈసారి మాత్రం నీ ఆట సాగనివ్వను. నీ ప్రేమలో పడి కన్న పుత్రుడ్ని గంగపాలు చేసుకోలేను." అన్నాడు భాధా స్వరంతో.

"ఆర్యా! నేను గంగాదేవిని. నేను నీటిపాలు చేసిన నీ కొడుకులు శాపగ్రస్తులైన వసువులు. మానవ జన్మ ధరించగానే విముక్తి కల్గించమని నన్ను కోరటంవల్ల నేనిలా చేయాల్సివచ్చింది." నాకిప్పుడు పుట్టిన ఈ బిడ్డడు అష్టమ వసువు. వీడిని నేను చంపను. అయినా, నీవు నా ఒప్పందాన్ని మరచిపోయి నన్ను అడ్డగించిన కారణంగా నేనిక్కడనుండి వెళ్ళిపోతున్నాను. ఈ బిడ్డను నీకిప్పుడు ఇవ్వను మహోత్తమ వీరుడ్ని చేసి నీకప్పగిస్తాను. వస్తాను " అంటూ బిడ్డతో సహా అదృశ్యమైపోయింది గంగాదేవి.

MOHANPUBLICATIONS.COM

## దేవ వ్రతుడు

ఎవరికోసమూ ఆగని కాలంలో సంవత్సరాలు దొర్లిపోయాయి. గంగాదేవి జ్ఞాపకాలనుండి శంతనుడు క్రమ క్రమంగా దూరమయ్యాడు. మరలా వేటకు వెళ్ళడం ప్రారంభించాడు. గంగానది ప్రాంతంలో ఒకనాడు వేటకు వెళ్ళిన శంతనుడి కళ్ళ ముందు ఒక విచిత్రం జరిగింది.అప్పటివరకు నిరంతరంగా ప్రవహిస్తున్న గంగానది అకస్మాత్తుగా సన్నగిల్లిపోయింది. శంతనుడు ఆశ్చర్యపోయాడు. "ఏమిటీ విచిత్రం" అనుకుంటూ కారణాన్ని వెదుకుతూ ముందుకు నడిచాడు.

ఔను విచిత్రమే !

నవ యవ్వనుడైన వీరకుమారుడొకడు ప్రవహిస్తున్న గంగానదీ జలాన్ని తన బాణాలతో అడ్డువేసి నిలిపివేస్తుండటం చూశాడు.తన కళ్ళను తానే నమ్మలేక పోయాడు.దేవతలకు కూడా అసాధ్యమైన శరసంధానమది! నిశ్చేష్టుడై రెప్పవేయటం కూడా మరచి మ్రాన్పడిపోయిన శంతనుని ముందు గంగాదేవి ప్రత్యక్షమైంది.

"ఆర్యపుత్రా ! ఆశ్చర్యపడుతున్నావేమిటి ? అమోఘ విలువిద్యా నిపుణుడైన ఆ వీరుడే నీ పుత్రుడు." అని చెప్పి కుమారుని పరిచయం చేసింది. పుత్రదర్శనంతో పులకించిపోయిన శంతనుడు వడివడిగా కుమారుని దగ్గరకు నడిచాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గంగాదేవి “నాయనా దేవవ్రతా ! ఈయనే నిన్ను కన్న తండ్రి శంతనరాజు. ఇకనుండి నీ తండ్రికి నీవే దిక్కు. పితృవాక్య పరిపాలనతో నీ వంటివారు ఈ పృధ్విలో లేరన్న పేరు తెచ్చుకో.” అని చెప్పి పితృ పరిచయం చేసింది. దేవవ్రతుడు తండ్రికాళ్ళకు సాష్టాంగ ప్రణామం చేసాడు. మహావీరుడైన పుత్రుడ్ని గాఢంగా కౌగలించుకున్నాడు శంతనుడు. ఆనంద భాష్పాలు నిండిన కళ్ళతో తనివితీర కొడుకును చూచుకున్నాడు.

“ఆర్యా! నేను మీకిచ్చిన మాట ప్రకారం నీ కొడుకును వీరాధి వీరుడ్నిచేశాను. వశిష్ఠమహర్షి దగ్గర వేద, ధర్మ శాస్త్రాల్ని చదువుకున్నాడు. భార్గవ రామునివద్ద సమస్త ధనుర్విద్యల్ని నేర్చుకున్నాడు. పరాక్రమశాలి, ఆత్మజ్ఞాని, సంయమమూర్తి, కురువంశ కీర్తి కారకుడు అయిన ఈ కుమారుడ్ని ఈ నాటినుండి నీకప్పగిస్తున్నాను.” అని చెప్పి గంగాదేవి అదృశ్యమయింది. నిధి దొరికిన పేదవాడిలా ఉప్పొంగిపోయాడు శంతనుడు.

## వ్యాస జననం

వశిష్ఠ మహర్షి మనుమడైన పరాశర మహర్షి ఒకసారి యమునా ద్వీపానికి వచ్చాడు. యమునానది ప్రాంతమంతా రకరకాల పూలవృక్షాలతో హాయినిచ్చే పూల సువాసనలతో వివిధ ఫలభరితంగావుంది.

పరాశరుడు యమునను దాటటానికి ఒక పడవనెక్కాడు. ఆ పడవను ఒక పడుచుపిల్ల వయ్యారంగా నడుపుతూవుంది. పరాశరుడు ఆమెనే తదేకంగా చూస్తున్నాడు. పడవ నడుపుతున్న యువతికూడా మరల్చి మరల్చి పరాశరునే చూస్తూవుంది. విధిప్రేరితంగా పరాశరుడు స్త్రీ వ్యామోహితుడయ్యాడు.

అయితే పడవ నడుపుతున్న ఆ పడుచుపిల్ల ఒళ్ళంతా పొలుసులతో చేపల వాసన కొడుతూ వుంది. పరాశరుడు ఆ పడుచు వివరాలన్నీ తెలుసుకోదలచాడు. ఆమె దాశరాజు కూతురు. పుణ్యార్థంగా యాత్రికుల్ని యమునా నది దాటించటం ఆమెపని. పరాశరుడు రెండు నిమిషాలు కళ్ళు మూసుకున్నాడు. జ్ఞాన దృష్టితో ఆమె జన్మరహస్యం తెలుసుకున్నాడు. దేవేంద్ర మిత్రుడైన ఉపరిచర వసువుకూ బ్రహ్మశాపంతో చేప రూపంలోవున్న “ అద్రిక” అనే అప్సరస కాంతకూ పుట్టిందని తెలుసుకున్నాడు. దాశరాజుకి పెంపుడు బిడ్డనీ తెల్సుకొన్నాడు.

“నీపేరేమిటి” అని అడిగాడు పరాశరుడు.



“మత్స్యగంధి” అని పిలుస్తారునన్ను ”

“అదేంపేరు”

“నా వళ్ళు చేపల వాసన వస్తుంది. అందుకని.... ”

“నేను చేపల వాసన పోగొడతాను”

“నిజంగానా స్వామీ”

పరాశరుడు మంత్రజలాన్ని ఆమె వంటిమీద చల్లాడు. చేపల వాసన మాయమై సుగంధ పరిమళ వాసనలు ఆమె శరీరంనుండి వస్తున్నాయి. వికారమైన దేహమంతా సర్వ సుందరమయంగా మారిపోయింది.

“ఈనాటినుండి నీవు మత్స్యగంధివికాదు, యోజన గంధివి. నీ శరీర సువాసనలు యోజన దూరంవరకు గుభాళిస్తాయి.”

పరవశిసించి పోయిందా యువతి.

“స్వామీ! మీరెవరో తెలుసుకో వచ్చా!”

“నేను వశిష్ఠ మహర్షిమనుమడ్ని పరాశరుడ్ని. నీవు కారణ జన్మురాలవు నావల్ల నీకు వేదాచార్యుడైన నారాయణుడు పుడతాడు. ఇది విధి సంకల్పం.”

“ అదెలాసాధ్యం మహర్షీ ! నేను కన్యను. ఎంతటి విధి సంకల్పమైనా నేను అపవిత్రురాలినైపోతానుకదా ”

“నా తపోబలంవల్ల నీ కన్యాతనం కళంకితంకాదు. పుడుతూనే మాటలు నేర్చి ఆత్మజ్ఞానియై అవసర సమయాలలో నిన్ను ఆదుకొనే పుత్రుడు నీకు కలుగుతాడు.”

“సరే మహర్షీ ! మీ ఆజ్ఞను నేను అంగీకరిస్తున్నాను. కానీ పట్టపగలు! పదుగురు తిరిగేచోటుకదా ఇది” అమాయకంగా అంది. యోజనగంధి.

పరాశరుడు తలయెత్తి ఆకాశంవంక చూచాడు. అంతే ! పట్టపగలు చీకటిగా మారిపోయింది. పరాశర సంగమంలో ఆమె సుపుత్రుడ్ని కన్నది. ఇసుక ద్వీపంమీద పుట్టటంచేతనూ, నల్లగా వుండటంవల్లనూ పుట్టిన కుమారునికి “ కృష్ణద్వైపాయనుడు” అని పేరు పెట్టారు ఈ కృష్ణ ద్వైపాయనుడే గుట్టలు గుట్టలుగా అసంఖ్యాకంగా పడివున్న వేదాలను నాలుగు భాగాలుగా విభజించి ఋగ్వేదం,యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం అని పేర్లు పెట్టాడు. అష్టాదశ మహాపురాణాలను రచించింది ఈయనే.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రతి పదానికి మూడేసి అర్థాలున్న వేదాలను తెలుసుకుని ఆచరించ టం కష్టమని భావించి నాలుగువేదాలకూ ఐదువందల అరవైనాలుగు సూత్రాలను రచించి "బ్రహ్మ సూత్రాలు" అని పేరు పెట్టింది ఈయనే. వేదాలను వ్యాసంచేయటంవల్ల కృష్ణద్వైపాయనుడు 'వేదవ్యాసు'డయ్యాడు. అలౌకికుడైన వేద వ్యాసుడు తండ్రివద్దనుండి జింకచర్మాన్నీ, యోగదండ కమండలాలనూ తీసుకుని తల్లియైన యోజనగంధికి నమస్క రించి "తల్లీ తపోధనార్థం వెళుతున్నాను. నీవు ఎప్పుడు నన్ను స్మరిస్తే అప్పుడు వచ్చి నీకు కనపడుతుంటాను. " అని చెప్పి అడవికి వెళ్ళిపోయాడు.

వ్యాస మహర్షికి జన్మనిచ్చిన ఈ యోజనగంధియే 'సత్యవతి'గా నామాంతరం చెందింది. భగవత్కార్యం పూర్తి అయిందికాబట్టి పరాశరుడు సత్యవతి కన్యాత్వం చెడిపోకుండా వరమిచ్చి తపోవనానికి వెళ్ళిపోయాడు.

ఈ కృష్ణదైపాయనుడు నారాయణ ప్రేరితుడై నారాయణాంశతో వేదాచార్యుడైన పరాశరమహర్షికి కారణజన్ముడుగా జన్మించాడు. నారాయణ స్వరూపుడైన ఈ కృష్ణదైపాయనుడు ఈ మహాభారత కథను సంస్కృతంలో 'జయమ్' అనే పేరుతో రచించాడు. శ్రీ కృష్ణుని కథానాయకునిగా చేసి కృష్ణుని విజయగాథగా జయమనే మహా కావ్యాన్ని వ్రాయటం జరిగింది. మహాభారతం తరువాత భాగవతాన్నీ, అష్టాదశ పురాణాలను రచించాడు. "వ్యాసోచ్ఛిష్టం జగత్సర్వం" అని పండితవాణి.

## సత్యవతీ సమాగమం

మహా పరాక్రమశాలియైన దేవవ్రతుడ్ని హస్తినాపుర సామ్రాజ్యానికి యువ రాజుగా పట్టాభిషేకం చేశాడు శంతనుడు.

నాలుగు సంవత్సరాలు గడచిపోయాయి.

ఒకసారి శంతన మహారాజు వేటకోసం అడవికి వెళ్ళాడు. ఏనుగుల్ని పరిగెత్తిం చాడు. పులుల్ని వేటాడాడు. అరణ్యమంతా తిరిగి అలసిపోయాడు. అలసట తీర్చుకోవ టానికి ఒక చెట్టుక్రింద విశ్రమించాడు. ఎక్కడనుండో మధుర పరిమళం ఒక్కసారిగావచ్చి తాకింది. శ్రమను మరపించింది. ఏనాడూ యమునారణ్యంలో ఇటువంటి మధుర పరిమళాలను అనుభవించి ఎరుగని శంతనుడు సువాసనలు వస్తున్న వైపుగా నడచివెళ్ళి అక్కడొక సుందరిని చూచాడు. ఆమె వయ్యారంగా పడవ నడుపుతూవుంది. పడవ దగ్గరకు వెళ్ళి ఆమెను నిశితంగా చూచాడు. ఆ సుందరి శరీరాన్నుండి



వస్తున్న సుగంధ పరిమళం శంతనుడ్ని మత్తెక్కించింది. రాజ భూషణాలతో వున్న శంతనుడ్ని చూచి నమస్కరించి నిల్చుందాయువతి.

"నేను ఈ దేశపు మహారాజుని. నీవెవరు?"

"నేను దాశరాజు పెంపుడు కుమార్తెను. తండ్రి ఆజ్ఞతో ప్రతిఫలం ఆశించకుండా పడవమీద అందరిని యమున దాటిస్తుంటాను. నా పేరు సత్యవతి" అని చెప్పింది.

సత్యవతి రూపసౌందర్యాలకు మోహితుడైన శంతనుడు దాశరాజు దగ్గరకు వెళ్ళాడు. మహారాజు రావటం చూచి పరిగెత్తుకుంటూ ఎదురువెళ్ళి ఆహ్వానించాడు దాశరాజు.

"మహారాజా ! మీరిక్కడికి రావటం మా సుకృతం. ఏదైనా పనిమీద వచ్చివుంటే తెలియపరచండి. శిరసావహించి చేస్తాను." అని దాశరాజు శంతనుడి ముందు చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

"దాశరాజా ! కన్యార్థినై వచ్చాను. నీ కూతురు సత్యవతిని పెళ్ళి చేసుకోవాలన్న కోరికతో వున్నాను. ఏమంటావు"

"నాకూతురు మీ భార్య కావటమంటే మావంశమే ధన్యం. ఇది నాకూతురు చేసుకున్న పూర్వజన్మ పుణ్యఫలం."

"అయితే అంగీకారమేకదా

"మహారాజా ! మీరనుకుంటున్నట్లు సత్యవతి నా కన్న కూతురు కాదు. చేపరూపంలోవున్న ఒక దేవత నాకు ఇద్దరు పిల్లల్ని ఇచ్చింది. ఆ ఇద్దరిలో ఒకరు మగబిడ్డ ఒకరు ఆడబిడ్డ. మగ బిడ్డడ్ని మత్స్యదేశపు రాజుకి బహుమానంగా ఇచ్చాను. ఈ ఆడ బిడ్డని నేను పెంచుకుంటున్నాను. దేవతా ప్రసాదమై దొరికిన ఈబిడ్డను నా ప్రాణాలకన్నా గొప్పగా పెంచు కుంటున్నాను. మహారాజా! ఈ చిన్నది మా దేవత.

"నేను కూడా ప్రాణ సమానంగానే చూచుకుంటాను."

దాశరాజు ఆలోచించాడు. తనకుతానుగా వచ్చిన ఈ సదవకా శాన్ని వినియోగించు కోవాలనుకున్నాడు. మనసు దురాశకు లోబడింది. అవకాశం జారి పోయినా అదృష్టం తీరిపోయినా తిరిగిరావనుకొన్నాడు.

"మహారాజా ! సత్యవతిని మీరు భార్యగా పొందాలంటే నాదొక చిన్న షరతు"

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ఏమిటది దాశరాజా"

"సత్యవతికీ మీకూ పుట్టిన పిల్లలకే మీ రాజ్యపు సింహాసన వారసత్వం దక్కాలి సత్యవతి సంతానమే ఈ రాజ్యాన్ని పరిపాలిం చాలి. ఇందుకు మీకంగీకారమైతేనే సత్యవతి మీ స్వంతం అవుతుంది."

శంతనుడు దాశరాజు కోరిక వినగానే మరుమాట్లాకుండాలేచి వచ్చాడు. మహావీరుడు, ధర్మమూర్తి అయిన దేవవ్రతునికి అన్యాయం చేయటం తండ్రిగా తనకు తగనిపని. దేవవ్రతునంతటి మహావీరుని చేతిలో ఈ హస్తినాపురం సుభిక్షంగా వుంటుంది ఇప్పటికే యువరాజుగా అందరి అభిమానాలను అందుకొన్నాడు. ఈ మహా సామ్రాజ్యానికి దేవవ్రతుడే రాజు కావాలి." అని ఈ విధంగా ఆలోచించు కుంటూ శంతనుడు అంతః పురం చేరుకున్నాడు. కానీ సత్యవతి రూపం శంతనుడి గుండెలో అలాగే నిలచిపోయింది. కళ్ళుమూసినా తెరచినా సత్యవతి రూపమే కనబడుతూ శంతనుడ్ని పిచ్చివాడ్ని చేసింది.

వేటకు వెళ్ళటం మానుకున్నాడు. నిద్రాభోజనాలకు దూరమయ్యాడు. కొలువుకూటానికి వచ్చినా ఎప్పుడూ పరధ్యానంగానే వుంటున్నాడు. శంతనుడి ప్రవర్తనలోని మార్పుని చూసి మంత్రులందరూ తికమకపడ్డారు. కారణంతెలియక చేతులు వత్తుకొన్నారు. చివరికి దేవవ్రతునికి తెలియపరచ కుండా ఊరుకోలేక పోయారు.

శంతన మహారాజు వేటకెళ్ళినప్పుడు యమునానదిలో పడవ నడుపు తున్న సత్యవతిని చూడటం, ఆమెను మోహించటం, వివాహార్థియై దాశ రాజును అర్థించటం, దాశరాజు సత్యవతి సంతానానికే రాజ్యం దక్కాలని షరతు విధించటం, దాశరాజు షరతును శంతనుడు అంగీకరించకపోవటం, ఈ విషయమంతా పూసగుచ్చినట్టుగా దేవవ్రతునికి తెలియవరచారు మంత్రులు.

తండ్రి మనోవేదనకు తానే కారణమనీ తండ్రిసుఖాలకు తానే అడ్డంకి అయ్యాననీ దేవవ్రతుడు బాధపడ్డాడు. ఆ రాత్రంతా నిద్రలేకుండానే గడిపాడు. ఎలాగైనా దాశరాజ పుత్రిని తండ్రివద్దకు చేర్చాలను కొన్నాడు.

అంతలో తెల్లవారింది.

MOHANPUBLICATIONS.COM



## భీష్మ ప్రతిజ్ఞ

అంతఃపురం ఆప్త మంత్రులను సమావేశపరచి తన ఆలోచనలను వారితో చర్చించాడు దేవవ్రతుడు. వెంటనే రథాలను సిద్ధంచేయించాడు. తండ్రికితెలియకుండానే దాస దాసీజనాల్నీ, వేద పురోహితుల్నీ వెంటపెట్టు కుని యమునా తీరంలోని దాశరాజ గృహానికి వెళ్ళాడు. ఎప్పటిలాగే దాశరాజు తన షరత్తుని దేవవ్రతునికి విన్నవించాడు. తన ఒప్పందానికి అంగీకరిస్తేనే వివాహం జరుగుతుందన్నాడు.

"దాశరాజా ! నీవు దురాశాపరుడవని నేను భావించటంలేదు. నీవు కోరుకున్న నియమ ప్రకారమే నాకు సంక్రమించవలసిన ఈ హస్తినాపుర సింహాసనాన్ని నేను వదులుకొంటున్నాను. నా తండ్రిగారి సుఖం కన్నా నాకు సింహాసనాధికారం గొప్పది కాదు." అన్నాడు దేవవ్రతుడు.

"నిజంగానా యువరాజా"

"సూర్యచంద్రుల సాక్షిగా నిజం"

"అయితే నాకు ఇంకొక అనుమానంవుంది"

ఏమిటది?

"తండ్రి మీదున్న మమకారంతో నీవు రాజ్యాన్ని వదులుకున్నావు. కానీ, రేపు నీకు పుట్టబోయే పిల్లలు నీలాగరాజ్యాధి కారాన్ని వదులుకోరు కదా ! అప్పుడేంచేయాలి"

ఒక్క నిమిషం మాత్రమే ఆలోచించాడు దేవవ్రతుడు

"సరే! అలాగైతే నేను ప్రతిజ్ఞచేస్తున్నాను విను ! పంచభూతాలసాక్షిగా, అష్టదిక్కుల సాక్షిగా, సూర్యచంద్రులసాక్షిగా, సమస్తప్రాణికోటిసాక్షిగా, సర్వదేవతల సాక్షిగా, ఈ హస్తినాపుర ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఈనాటినుండి హస్తినాపుర సింహాసనాధికారాన్ని వదులుకోవటమే కాదు, ఆజన్మ పర్యంతమూ అకళంక బ్రహ్మచారినై జీవిస్తాను ! ఈనాప్రతిజ్ఞకు సమస్త ప్రకృతియేసాక్షి ." అని శపథం చేశాడు దేవవ్రతుడు.

అపుడు ఆకాశంనుండి " భీష్మ! భీష్మ ! భీష్మ ! " అనే శబ్దం వినపడింది దేవతలు పుష్పవృష్టికురిపించారు. దేవవ్రతుని పితృభక్తికి పృథ్వియే పులక రించి పోయింది. దాశరాజు అనుమతితో సత్యవతీదేవిని సగౌరవంగా తీసుకొనివచ్చి తండ్రిగారి ముందు నిలబెట్టి తాను దూరంగా చేతులుకట్టు కొని నిలబడ్డాడు దేవవ్రతుడు. విషయం తెల్సుకొన్న శంతనమహారాజు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దేవవ్రతుని పితృభక్తికి చలించి పోయాడు. క్షణికమైన నాకోరిక ఈ ధీమంత పుత్రుని జీవితాన్నే పణంగా తీసుకొందని ఖిన్ను దయ్యాడు. కన్నీళ్ళతో దేవవ్రతుని గాఢంగా, అతిగాఢంగా కౌగలించు కొన్నాడు.

"దేవవ్రతా ! కన్న తండ్రి సుఖంకోసం నీ జీవితాన్నే బాధాతప్తం చేసుకున్నావు కదయ్యా ! నీకు తండ్రినై నేను చరితార్థుడ్ని అయ్యాను. నీవల్ల కురువంశమే పావనమై పోయిందయ్యా ! నీ అమేయమైన పితృ భక్తికి పులకించిపోయాను. నీకేం కావాలో కోరుకో" అన్నాడు శంతనుడు.

"మీరు సంతోషంగా వుండటంకన్నా నాకేంకావాలి తండ్రీ"

"ఇంతటి పవిత్రుడవు కాబట్టే గంగా గర్భాన పుట్టావు. నీ మహా త్యాగానికి ప్రతిఫలంగా నీకొక వరమిస్తున్నాను. " ఇఛ్ఛామరణశక్తి" నీకు ప్రసాదిస్తున్నాను. నీవు కోరుకున్న ప్పుడే నీకు మరణం కలుగుతుంది. యముడు ఎదురుగా నిలుచున్నా నిన్నుచంపలేడు." అనివరమిచ్చి దీవించాడు శంతనుడు.

MOHANPUBLICATIONS.COM

వినయంగా పాదాభి వందనం చేశాడు దేవవ్రతుడు.

ఒక శుభ ముహూర్తాన సత్యవతి శంతనుల వివాహం తానే దగ్గరుండి జరిపించాడు. వివాహానికి వచ్చిన దేవమునులందరూ దేవవ్రతుని పితృజ భక్తిని పొగడుతూ "ఇకనుండి భీష్ముడనే పేరుతో కీర్తిపొందు" అని దీవించారు ఆనాటినుండి దేవవ్రతునికి "భీష్మ" అన్న పేరు స్థిరమయిపోయింది. ఏ యుగంలోనూ ఏ కొడుకూ చేయని త్యాగాన్ని చేసిన భీష్ముడు పితృ భక్తికి ఉదాహరణగా అజరామరమై నిలచి పోయాడు.

శంతనునికి సత్యవతివల్ల చిత్రాంగదుడు,విచిత్రవీరుడు అనే ఇద్దరు పిల్లలు పుట్టారు. చిత్రాంగద విచిత్ర వీరులు యౌవ్వనదశలో కాలుపెడు తుండ గానే శంతనుడు మంచంపట్టాడు. ఇద్దరు కొడుకుల్నీ సత్యవతిదేవినీ భీష్మునికి అప్పగించి ఇహలోకాన్ని వదలి పరలోకగతు దయ్యాడు శంతనుడు.

భీష్ముడే శంతనుని పరలోక క్రియలు నిర్వర్తించాడు పెద్దతమ్ముడు చిత్రాంగదుడ్ని హస్తినాపుర సామ్రాజ్యవారసుడిగా చేసి తాను సేవకుడిగా మాత్రమే రాజ్య వ్యవహారాలను చూస్తున్నాడు. భీష్ముని శౌర్యపరాక్రమాలు తెలిసిన పర రాజులుహస్తినాపుర సామ్రాజ్యంవంక కన్నెత్తిచూచేవారు కాదు.



చిత్రాంగదుడు పెద్దవాడైనతరువాత ఒకసారి తనపేరునే కలిగిన చిత్రాంగదుడు అనే గంధర్వునితో యుద్ధానికి దిగాడు. ఇది అకారణంగా జరిగినయుద్ధం. " ఇద్దరు చిత్రాంగదులు వుండకూడదు మనిద్దరిలో ఎవరో ఒకరు పేరుమార్చు కోవలసిందేనని ఇద్దరూ పట్టుదలలకుదిగి యుద్ధం చేశారు. ఈ యుద్ధం కురుక్షేత్ర మైదానంలో జరిగిన మొదటి యుద్ధం. చిత్రాంగద గందర్వుని చేతిలో శంతనుని పెద్దకొడుకు చిత్రాంగదుడు హతుడయ్యాడు. చిత్రాంగదుని మరణానంతరం విచిత్ర వీరుడ్ని హస్తినాపుర సామ్రాజ్యానికి పట్టాభిషిక్తుడ్ని చేశాడు భీష్ముడు.

## అంబ

కాశీరాజుకి అంబ,అంబిక,అంబాలిక అనే ముగ్గురు కూతుర్లు వున్నారు. ముగ్గురు కుమార్తెలకు వివాహం చేయాలని నిశ్చయించుకున్నాడు కాశీరాజు. స్వయం వరాన్ని ఏర్పాటుచేశాడు. దేశదేశ రాజులకు ఆహ్వానాల్ని పంపించాడు ఒక్కహస్తిపురంతప్ప.

భీష్మునికి ఈ విషయం తెలిసింది. కాశీరాజుమీద మండిపడ్డాడు. హస్తిపుర సామ్రాజ్యానికి జరిగిన అవమానంగా భావించాడు. సారథిని పిలిచి రథం సిద్ధంచేయ మని చెప్పి సత్యవతిదేవీ అనుమతితో కాశీరాజ్యానికి ప్రయాణమయ్యాడు.

వివిధ దేశాల రాజుల సమక్షమంలో కాశీరాజు పుత్రికల స్వయంవరం ప్రారంభం కాబోతుండగా భీష్ముడు ధనుర్బాణలతో స్వయంవర మండపానికి మధ్యగావచ్చి నిల్చున్నాడు. రాజులనందరిని తేరిపార చూస్తూ... "నేను శంతన కుమారుడ్ని హస్తినాపుర సామ్రాజ్య సంరక్షకుడనైన నేను నా తమ్మునికోసం ఈ ముగ్గురు కన్యల్ని తీసుకెళు తున్నాను. క్షత్రియులకు ధర్మమైన రాక్షసవిధితో ఈ ముగ్గురు కన్యలను చెరబడు తున్నాను. దమ్ములున్న వీరులు మీలో ఎవరైనా వుంటే నాతో పోరాడి నన్ను గెలిచి ఈ కన్యలను విడిపించుకోండి." అన్నాడు భీష్ముడు.

స్వయంవరానికి వచ్చిన రాజులందరూ కలసి ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. కాని భీష్ముని బాణాల దెబ్బకు నిలువలేక పారిపోయారు. అంబ, అంబిక,అంబాలికల్ని తీసుకుని రథమెక్కి హస్తినాపురానికి బయలుదేరాడు. మార్గ మధ్యంలో అంబను ప్రేమించిన సాల్వరాజు భీష్ముడ్ని ఎదిరించాడు. తనకున్న శక్తినంతా కూడతీసుకుని భీష్ముడితో యుద్ధంచేశాడు. కాని

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఎంతోసేపు భీష్మునిముందు నిలువలేకపోయాడు. సిగ్గుతో తలవంచుకొని వెళ్ళిపోయాడు సాల్వరాజు. క్షత్రియోచిత పరాక్రమంతో కాశిరాజు కుమార్తెలను గెల్చుకొనివచ్చి తల్లి సత్యవతిదేవి ముందు నిలబెట్టాడు. ముగ్గురులోనూ పెద్దదైన అంబ సత్యవతిదేవి కాళ్ళమీద పడి ఏడ్చింది.

“అమ్మా ! ఏ నాటినుండో నేను సాల్వరాజును ప్రేమిస్తున్నాను. ఈ విషయం నాతండ్రికి కూడా తెలుసు స్వయంవరంలో సాల్వరాజును వరించటానికి నా తండ్రి అనుమతించాడు కూడా. మానసికంగా మా ఇద్దరికి ఏ నాడో వివాహం జరిగి పోయింది. నాకు మనసులేని ఈ వివాహం వద్దు. నన్ను సాల్వుని వద్దకు పంపించమని మీ కుమారునితో చెప్పండి. నన్ను రక్షించండి.” అంటూ కంటికి మింటికి ఏకధారగా కన్నీరు పెడుతూ ఏడ్చింది అంబ.

అంబ మనసు తెలుసుకున్న భీష్ముడు ఎంతో భాధచెందాడు. దాసీ జనాన్ని తోడుగా ఇచ్చి సాదరంగా సాల్వునివద్దకు పంపించాడు. అంబిక, అంబాలికలతో విచిత్ర వీరుని వివాహం జరిగిపోయింది.

MOHANPUBLICATIONS.COM

ప్రేమించినవాడ్ని పెళ్ళిచేసుకోవాలని ఆశతో వచ్చిన అంబను సాల్వరాజు నిరాకరించాడు. “అంబా ! నా మీద నీకెంత మనసున్నదో నీ మీద నాకూ అంతే ప్రేమవుంది. కానీ భీష్ముడు నన్ను ఓడించి నిన్ను స్వంతంచేసుకున్నాడు. క్షత్రియ ధర్మ ప్రకారం నీవిపుడు భీష్మునికి చెందిన దానివి. అంతే కాకుండా దయతలచి భీష్ముడు నిన్ను నాకు దానం చేస్తున్నాడు. పరదయాలబ్దవైన నిన్ను నేను పెళ్ళి చేసుకోవటం తగని పని ఇప్పటికే భీష్ముని చేతిలో ఓడిపోయిన అవమానం నన్ను నిలువునా కాల్చివేస్తున్నది. ఈ స్థితిలో నిన్ను పరిగ్రహించటమంటే నాకు మరణ సదృశమే అవుతుంది! అన్నాడు సాల్వుడు భాధపడుతూ.

అంబ పిచ్చిపట్టినదానిలా ఏడ్చింది.

“సాల్వరాజా ! మరి ఇప్పుడు నేనేంచేయాలి ? భీష్మ పరిగ్రహణంవల్ల పుట్టింటికి దూరమయ్యాను. భీష్ముని తిరస్కరించివచ్చి అతనికీ దూరమయ్యాను. నీ మీద ప్రేమతో వచ్చిన నన్ను నీవు కూడా తిరస్కరిస్తున్నావు. నిరపరాధినైన నాకు ఇప్పుడు దిక్కేమిటి? మీ పురుషాహంకారానికి నా జీవితం బలి కావలసిందేనా?” అని సాల్వుని కాళ్ళుపట్టుకుని బ్రతిమలాడింది అంబ.

అంబ కన్నీరు సాల్వుని కరగించలేదు.



“ఈ స్థితిలో నేను నీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేను. ఏ భీష్ముని వలన నిరపరాధంగా నీ జీవితం కన్నీళ్ళపాలయిందో ఆ భీష్ముడ్నే అడుగు సమాధానం చెపుతాడు. నిన్ను కరుణించినా కళ్యాణంచేసుకున్నా అతడే నీకుదిక్కు. అక్కడకేవెళ్ళు.” అని చెప్పి అంబను పంపించివేశాడు సాల్వరాజు.

## అంబ ప్రతీకారం

సాల్వరాజుచేత తిరస్కరింపబడిన అంబ తిరిగి భీష్ముని దగ్గరకే వచ్చింది. తనగోడంతా చెప్పుకుంది.

“భీష్మా ! నీ చేత పరాభవంచెందిన కారణంగా సాల్వుడు నన్ను పెళ్ళి చేసుకోవ డానికి అంగీకరించలేదు. భీష్ముని దయవల్ల లభించిన నిన్ను భార్యగా స్వీకరించనని నన్ను ఇక్కడికే పంపించివేశాడు. భీష్మా ! నీ వల్లనే నా జీవితం ఇలాతయారైంది. నీవు తప్ప నాకు దిక్కెవరున్నారు.”

“నన్నేంచేయమంటావోచెప్పు! సాల్వునికి చెప్పి ఒప్పించనా?”

“ఏ పరిస్థితిలోనూ సాల్వుడు నన్ను అంగీకరించడు.”

“అంబా ! నిన్నాస్వయంవరాన్నుండి ఎత్తుకువచ్చాను.నిన్ను తీసుకొని రావటానికి ముందేచెప్పాను. నాతమ్ముడికిచ్చి పెళ్ళిచేయాటానికే తీసుకు వెళుతున్నానని. అన్నమాటప్రకారం నిన్ను నాతమ్ముడికిచ్చి పెళ్ళిచేయాలనుకున్నాను. నువ్వు సాల్వరాజుని వరించానని చెప్పటంవల్లనే నిన్ను తిరిగి పంపించాను. క్షత్రియులకు అవివాహితులైనస్త్రీలను ఎత్తుకెళ్ళి పెళ్ళిచేసుకోవటం తప్పుకాదు. క్షత్రియ ధర్మ ప్రకారమే నిన్నెత్తుకురావటం జరిగింది.” అన్నాడు భీష్ముడు.

“సమస్త ధర్మాలు తెలిసిన వాడివన్న నమ్మకం తోనే మరలా నీ దగ్గరకు వచ్చాను. ఎలాగైన నాజీవితాన్ని ఒక దారి చెయ్యి” నమస్కరించింది అంబ.

“ఏం చేయమంటావో చెప్పు”

“భీష్మా ! న్యాయ ప్రకారమే చేశావో, క్షత్రియ ధర్మంతో చేశావో,నా జీవిత దుర్దశకు కారణం మాత్రం నీవే కదా ! నీ వల్ల జరిగిన అన్యాయానికి నీవే భాధ్యుడవు.కాబట్టి..... నన్ను ... నీవే ... వివాహంచేసుకోవాలి.”

“అంబా ! ” నివ్వెరపోయాడు భీష్ముడు.

“ఇది నాకు తెలిసిన ధర్మం భీష్మా ! ”

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"నేను ఆజన్మ బ్రహ్మచారినని నీకు తెలియదా ? "

"నీ ప్రతిజ్ఞ కోసం నా జీవితం కారుచీకటి చేస్తావా ? "

"నీ తలరాతకు నన్ను బాధ్యుడ్ని చేస్తున్నావంతే "

" కాదుభీష్మా ! మహా పరాక్రమశాలినన్న గర్వంతో, నేను ఆడదాని నన్న తృణీకారంతో, ఏమీచేయలేని అబలనన్న తేలిక భావంతో మాట్లాడు తున్నావంతే "

"అంబా ! ఈ సృష్టిలోని ప్రతిఆడది నాకు పూజ్యురాలే. ! స్త్రీని తల్లిగా మాత్రమే చూడగల వ్రతం నాది. నీవుకూడా స్త్రీవన్న గౌరవంతోనే ఇంతసేపు మాట్లా దాను. నా ఉదాసీనతను తేలికతనంగా నీవనుకుంటే వెంటనే ఇక్కడనుండి వెళ్ళిపో!" విసుక్కున్నాడు భీష్ముడు.

"ఇదే నీ చివరి అభిప్రాయమా "

"అవును"

ప్రతీకారం నిండిన మనసుతో అంతఃపురంనుండి బయటకు వచ్చింది అంబ. భీష్ముడ్ని దారికి తీసుకువచ్చే మార్గంకోసం ఆలోచించింది. భీష్ముడి శక్తి పరాక్రమాలు ఎంతటివో ఆనాటి తన స్వయంవరంలో స్వయంగా చూచింది. ఆలోచనామగ్న అయింది అంబ.

సరిగ్గా అదే సమయంలో భీష్ముడి గురువైన పరశు రాముడు గుర్తుకు వచ్చాడు. వెంటనే భార్గవాశ్రమానికి బయలుదేరి వెళ్ళింది. అంబ కన్నీటి గాథను విన్న పరశురాముడు అభయహస్తమిచ్చి శిష్యుడైన భీష్మునికి వెంటనే రమ్మని వర్తమానం పంపాడు. గురువుగారి కబురందిన వెంటనే బయలుదేరి వచ్చాడు భీష్ముడు. రావటంతోనే గురుపాదాభివందనం చేసి వినమ్రుడై నిలబడ్డాడు. భీష్ముని భక్తి భావానికి సంతసిల్లాడు భార్గవుడు.

"భీష్మా! కారణ నిమిత్తమై నీకు కబురుచేశాను. కాశీరాజు పెద్ద కూతురు అంబ నా ఆశ్రయం కోరివచ్చింది. నీవు నా శిష్యుడవన్న నమ్మకంతో ఆమెకు అభయమిచ్చాను. ధర్మపరుడవు, నీతినెరిగినవాడవు. న్యాయాన్యాయాలగురించి నీకు చెప్పవలసిన పనిలేదు. నాఆజ్ఞగా అంబను నీవు పరిగ్రహించి నీ గురుభక్తిని చాటుకో "

"గురువర్యా ! మీ నీడలో పెరిగిపెద్దవాడనై మీ వద్ద అస్త్రవిద్యలు నేర్చుకున్నాను. పితృసమానులైన మీ మాటను కాదనగల ధైర్యం ఈ భీష్మునికి



లేదు. కానీ ... నాగురించి మీకు తెలియదా ! నేను బ్రహ్మచర్యవ్రతం తీసుకొన్నానని మీరెరుగరా ! చేసిన ప్రతిజ్ఞ మరచి స్త్రీ సుఖంకోసం భీష్ముడు నియమం తప్పాడని లోకమంతా నిందించడం మీ శిష్యునిగా నాకు మాత్రం మంచిదా ! నేను చేయని అపరాధానికి నన్ను బాధ్యుడ్ని చేస్తారా గురువర్యా!"

"నిన్ను పిలువనంపింది న్యాయా న్యాయ విచారణకు కాదు. నా మాట వింటావని, అంబని పరిగ్రహిస్తావని."

"కన్న తండ్రికోసం జన్మనిచ్చిన తల్లినే గొడ్డలికి ఆహుతి చేసిన నీ శిష్యుడ్ని గురుదేవా ! నేనుకూడా కన్న తండ్రికోసం శపథం చేసినవాడిని.

"ఇది గురుధిక్కారం భీష్మా!"

"కాదు! ఆడినమాట నిలబెట్టుకోవడం గురువర్యా!"

"సరే! ఆశ్రయమిచ్చిన అబలకోసం నీతో యుద్ధానికి సిద్దపడు తున్నాను. నాతోయుద్ధంచేసి నీ ప్రతిజ్ఞ నిలబెట్టుకో!" అన్నాడు పరశు రాముడు కోపంగా. "మీరు తప్పదంటేనే మీతో యుద్ధం చేస్తాను. " అన్నాడు భీష్ముడు వినయంగా

"సరే! పద!"

"యుద్ధానికి సిద్దంగా నిల్చున్నాడు భార్గవరాముడు. భీష్ముడు గురువు గారి పాదాలకు నమస్కరించాడు. ధనుర్బాణాల్ని తీసుకొని నిలబడ్డాడు.

"గురువర్యా! మీరు ఆజ్ఞాపిస్తేనే బాణాన్ని సంధిస్తాను. అంతేకాదు, మొదటిబాణం కూడా మీరే వేయాలి." నమస్కరిస్తూ విన్నవించాడు భీష్ముడు.

యుద్ధం మొదలయింది. ఎవరికి ఎవరూ తగ్గలేదు.దేవాసురులు సైతం గురుశిష్యుల ధర్మయుద్ధాన్ని ఆకాశంనుండి చూస్తున్నారు. ఈ విధంగా ఇరవై ఒక్క రోజులు యుద్ధం జరిగింది. గెలుపు ఓటములు తేలలేదు. భార్గవుడు అంబని పిలిచాడు.

"అంబా ! నీవే చూస్తున్నావుకదా ! ఎంత కాదనుకున్నా శిష్యుడన్న ప్రేమ నాకు పోవటంలేదు. గురుభక్తిని భీష్ముడు వదలటంలేదు. ఇలా ఎన్ని సంవత్సరాలు యుద్ధంచేసినా నిష్ఫలమే ! ఇక నీకు మిగిలినవాడు దేవుడొక్కడే! ఆ దేవుడినే శరణుపొందు." అన్నాడు భార్గవరాముడు చేసేదేమిలేక.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తీరని ప్రతీకారంతో అంబ అక్కడినుండి వెళ్ళిపోయింది. గురువుతో యుద్ధం చేయవలసి వచ్చినందుకు చింతిస్తూ భీష్ముడు అక్కడే నిలబడి వున్నాడు. భార్గవరాముడు భీష్ముని సమాసిస్తూ "భళా భీష్మా ! యుద్ధంలో నా సమానుడవనిపించుకొన్నావు. నీ ధర్మ నిష్ఠను అభినందిస్తున్నాను. బ్రహ్మచారివైన నీవు కర్మయోగిగా కాలంగడుపు." అని ఆశీర్వదించాడు. గురుపాదాలకు నమస్కరించి రథమెక్కి హస్తినాపురంవైపుగా వెళ్ళిపోయాడు భీష్ముడు.

అంబ ప్రతీకారంతో కాలి పోతూవుంది. భీష్ముడ్ని వంచటానికి మానవ బలం చాలదని పరమశివుని వరంతో త్రుంచేయాలని తపస్సుకి పూనుకుంది అంబ.

"ఓం నమశ్శివాయ! ఓంనమశ్శివాయ!

అంటూ ఘోర తపానికి పూనుకుంది. నిరాహారియై వాయు భక్షణతో చేసిన అంబ తపస్సుకి భక్తవశంకరుడైన శంకరుడు ప్రత్యక్షమయ్యాడు.

ముందు నిలిచిన విశ్వనాథుని కళ్ళెత్తిచూసింది అంబ.

"పరమశివా! పార్వతీపతే ! కైలాసవాసా! శరణు శరణు !" అని ప్రార్థించింది.

"అంబా ఏమిటి నీకోరిక "

"హస్తినావతి భీష్ముడు నా జీవితాన్ని మట్టిపాలు చేశాడు. పరమాత్మా! ఆ భీష్ముడ్ని చంపగలిగిన వరం ప్రసాదించు." అంటూ పార్వతీ నాథుడ్ని వరం కోరు కొంది అంబ.

"అనుగ్రహిస్తున్నాను. కానీ, స్వచ్ఛంద మరణాన్ని వరంగా పొందిన వాడు భీష్ముడు. నీ చేతిలో అతనికి మరణం సంభవించదు. కానీ అతని మరణానికి నీవే కారకురాలవు కాగలవు. ఈ వరం నీకిస్తున్నాను. వచ్చే జన్మలో మాత్రమే నీకు ఈవరం ఫలిస్తుంది." అని చెప్పి అంతర్ధానమయ్యాడు భూతేశుడు.

వరాన్ని పొందిన అంబ ఆనందపరవశురాలైపోయింది. నా పంతం నెరవేర్చు కుంటాను అని సంబరపడింది. ప్రక్కనే ప్రవహిస్తున్న గంగానదిలో శిరస్నానంచేసింది. అడవినంతా గాలించి పుల్లలు ప్రోగుచేసి అగ్నిని పుట్టించింది. ఆ అగ్నిలోపడి మరోజన్మను పొందటానికి ఆత్మాహుతిని చేసుకొన్నది.



స్త్రీ ప్రతీకారానికి పాల్పడితే ఎంతటి ఘోరానికైనా సిద్ధమేకదా! అగ్నిలో పడి ఆత్మాహుతి చెందిన అంబ పాంచాలదేశప్రభువు ద్రుపదరాజు భార్య కోకిలా దేవి గర్భాన పడింది. 'శిఖండి' అనే పేరుతో జన్మించింది.

## కురువంశోద్ధరణ

విచిత్రవీరుడు వివాహం జరిగిననాటినుండీ అంబిక అంబాలికలతోనే కాలం గడుపుతుండేవాడు. అతికాముకుడు కావటంవల్ల రోగపీడితుడై సంతానహీనుడై పెళ్ళిజరిగిన ఏడుసంవత్సరాలకే దేహాన్నిత్యజించాడు. సత్యవతీదేవి గుండెలు బాదు కొంటూ ఏడ్చింది. పుట్టిన ఇద్దరుకొడుకులు మృత్యువుపాలయ్యారు. "ఏమిటీదుర్విధి" అని కన్నీరుమున్నీరుగా విలపించింది. విచిత్రవీరుని భౌతికకాయానికి అంత్యక్రియలు జరిపించాడు భీష్ముడు. తానుఎత్తుకొని ఆడించిన ఇద్దరు తమ్ముళ్ళు తనచేతుల మీదగానే తరలి పోవటం భీష్ముడ్ని ఎంతగానో భాధించింది. కొన్ని రోజులవరకూ హస్తినా పురపు అంతఃపురంలో మౌనమే రాజ్యంచేసింది. విచిత్రవీరుని మరణం అందరినీ కృంగదీసింది. ఈ హస్తినాపుర సామ్రాజ్యానికి వారసుడెవరు? మంత్రి సామంత దండనాయకులకే కాదు ఈ ప్రశ్న ప్రజల్నికూడా అయోమయంలో పడేసింది. అందరికన్నా ఈ విషయంలో భాధపడింది సత్యవతే. ! తనవల్లనే భీష్మునికి అన్యాయం జరిగింది. తనేగనుక కురు వంశలో కాలుపెట్టకపోతే హస్తిన రాజ్యానికి భీష్ముని పరిపాలన దొరికేది. భీష్మునంతటి మహోన్నతుడు ఒంటరిగా బ్రహ్మచర్య వ్రతాన్ని పాటిస్తుండానికి తనేగదాకారణం ! దుర్బుద్ధితో తన తండ్రి భీష్మునికి చేసిన అన్యాయమే తన పిల్లల్ని పొట్టన పెట్టుకుంది. కురువంశం తనవల్లనే ఆగిపోనున్నదా? వీల్లేదు ! ఈ విధంగా జరుగరాదు. వెంటనే భీష్ముని మందిరానికి బయలు దేరింది సత్యవతీదేవి.

తల్లినిచూచి దిగ్గునలేచి నిల్చున్నాడు భీష్ముడు. పాదాభివందనం చేసి "ఏమిటమ్మా ! కబురంపితే నేనే వచ్చేవాడ్నికదా " అంటూ సత్యవతిని ఉచితాసనంమీద కూర్చోపెట్టాడు.

సద్గుణమూర్తియైన భీష్మునిగురించి మనసులోనే ఆలోచిస్తూవుంది ఆమె. ఇంతటి వినయమూర్తికా నావల్ల అపకారం జరిగింది.? నవమాసాలు కాదు నూరేళ్ళు గర్భంలోదాచుకొని కన్నా తానింతటి సద్గుణమూర్తికి జన్మనిచ్చి హస్తినాపుర సామ్రాజ్యానికి ఇవ్వగలదా !

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు?"

సత్యవతి ఆలోచనలనుండి తేరుకుని ఉలిక్కిపడింది.

"ఆలోచించుకోవటం కంటే నాకు మిగిలింది ఇంకేముంది ! నాన్నగార్ని పోగొట్టుకొన్నాను. పుట్టిన ఇద్దరు కొడుకుల్నీ పోగొట్టుకొన్నాను. నా జాతకం మంచిది కాదు నాయనా!

విధినియమాన్ని అనుసరించగలమేగాని, ఎదిరించలేం. కురువంశం ఇంత టితో ఆగిపోవలసిందేనా భీష్మా ! కురువంశ రక్తసంబంధీకుడవైన నీకు నీ వంశపు రక్షణాభాధ్యత లేదా?"

"అదేటమ్మా అలా అంటున్నావు"

"అవును నాయనా ! ఈ వంశోన్నతికీ, నీకూ సంబంధంలేదా?"

"నన్నేంచేయమంటావో చెప్పమ్మా"

"ఈ కురువంశానికి మిగిలిన ఆశాజ్యోతివి నీవు! నా మాటమీద నీకు గౌరవంవుంటే ...." ఆగిపోయింది సత్యవతి.

"చెప్పమ్మా ఆగావేం!" '

'నీవు పెళ్ళి చేసుకోవలసిందే భీష్మా!"

"అదెలా సాధ్యమమ్మా"

"అలా కాని పక్షంలో వంశాభివృదికోసం ఆపద్ధర్మంగా నీ మరదళ్ళు అంబిక, అంబాలికలకు పుత్రదానంచేయి. ఇదితప్పుకాదు. పురాణ వేద ధర్మ సమ్మతం! తల్లిగా నా ఆజ్ఞయిది. కురువంశోద్ధరణకోసం నీ నియమాన్ని సడలించుకోక తప్పదు.

అమ్మా! అకళంక బ్రహ్మచర్యాన్ని వ్రతంగా పాలిస్తున్న నన్ను క్షోభపెట్టకమ్మా. నన్ను నియమ భ్రష్టుడ్ని చేయకమ్మా " తల్లిచేతులు పట్టుకుని దీనంగా అన్నాడు భీష్ముడు.

"అయితే కురువంశం అంతరించవలసిందేనా !"

"తల్లీ !ధర్మవిధులైన పండితుల్ని పిలిపించి ఆలోచించాను. ఆర్యధర్మ సమ్మతంమైనమార్గం ఒకటుంది. పాపరహితుడు, మహాజ్ఞాని అయిన కర్మబ్రాహ్మణ సంపర్కంతో పతివిహీనులైన స్త్రీలు వంశోద్ధరణకోసం పుత్రుల్ని పొందవచ్చు. ఇది ధర్మ సమ్మతం"

అంటూ ఎన్నో ఉదాహరణలు చెప్పాడు భీష్ముడు.



సత్యవతీదేవి ఆలోచనా మగ్నురాలైంది.

"నాయనా భీష్మా ! నీవు నాకు పుత్రుడవే కాదు, తండ్రివంటివాడవు! ఎవరికీ తెలియనిరహస్యం నీకుచెబుతున్నాను" అంటూ పరాశర వృత్తాంతాన్నీ, వ్యాసుని పుట్టుకనూ వివరించి చెప్పింది.

వేదవ్యాస మహర్షిని మనసులో ధ్యానించింది వెంటనే వ్యాస మహర్షి దర్శనమిచ్చాడు. తల్లికి నమస్కరించాడు. ఎన్నో సంవత్సరాలకు కన్నకొడుకును చూచిన సత్యవతి కుమారుని గుండెలకు హత్తుకొంది. తేజోసంపన్నుడైన వ్యాసమహర్షికి భీష్ముడు నమస్కరించి ఆదరించి గౌరవించాడు. వ్యాసునికి సత్యవతి విషయమంతా వివరించి చెప్పింది. సావధానంగా విన్నాడు వ్యాస మహర్షి.

"అమ్మా ! కురువంశ సముద్ధరణకు నీవనుభవిస్తున్న తపనను నేను అర్థం చేసుకున్నాను. నీకోడళ్ళు అంబిక అంబాలికలకు ఒక వ్రతాన్ని ఉపదేశిస్తాను. నియమంతో ఒకసంవత్సరం ఈవ్రతాన్ని ఆచరించి పరిశుద్ధులైన తరువాత వారిద్దరికీ పుత్రప్రాప్తి నావల్లకలుగుతుంది. గుణవం తులు ధర్మవిదులైన పుత్రులు పుట్టి కురువంశాన్ని ఉద్ధరిస్తారు."

"కాదు కుమారా! నావల్లనే కురువంశానికి ఆపద వచ్చిందని అనుదినమూ భాధపడుతున్నాను. ఇంకా సంవత్సరకాలం ఈ భాధను ఇలాగే భరించలేను." అన్నదిసత్యవతీదేవి దిగులుగా ఆతృతగా.

వ్యాసుడు "సరేనమ్మా ! నీ కోరిక ప్రకారమే జరుగుతుంది" అన్నాడు.

ఋతుస్నాతలైవున్న అంబిక అంబాలికలకు విషయమంతా చెప్పింది సత్యవతి. ఇష్టం లేకున్నా వంశరక్షణకోసం అంగీకరించారు ఇద్దరూ. ఆనాటిరాత్రి వ్యాసమహర్షి అంబికాశయనమందిరానికి వెళ్ళాడు. జడలుకట్టిన వెంట్రుకలు, నల్లని దేహమూ మెడలో పూసలు, శరీమంతా బూడిద ఇవన్నీ చూచిన అంబిక జుగుప్సతో కళ్ళుమూసుకొన్నది.

మరురోజు రాత్రికి అంబాలికామందిరానికి వెళ్ళాడు.శరీరంనిండా అంటివున్న బూడిదను, వ్యాసుని వేషధారణనూ చూచి భయంతో పాలిపోయింది అంబాలిక. వ్యాస మహర్షి తల్లిసత్యవతిని కలుసుకొని తపోవనానికి వెళ్ళటానికి అనుమతి కోరాడు.

"ఉత్తమ సంతానాన్నే ప్రసాదించావు కదా నాయనా!"

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అమ్మా ! నన్ను చూచి అంబిక భయంతో కళ్ళు మూసుకుంది. ఆ కారణంచేత అంబికకు అంధుడైనపుత్రుడు పుడతాడు. అంబాలిక నారూపం చూసి భయంతో రక్తవిహీనయై పాలిపోయింది. ఆమెకు పాండురోగం కలవాడు జన్మిస్తాడు. ఏ విధంగా జన్మించినా కురువంశాన్ని నిలుపుతారు.”

సత్యవతి భాధపడింది. అంధుడు, పాండురోగి అయిన మనుమళ్ళను ప్రసాదించావా పరమాత్మా ! అనుకొంటూ వ్యాసమహర్షిని సాగనంపింది.

ఒక శుభముహూర్తంలో

అంబిక గుడ్డివాడైన ధృతరాష్ట్రుడ్ని కన్నది. అంబాలిక తెల్లనిదేహంతో పాండువ్యాధిగల పాండురాజును కన్నది. అంగవికలుడు, రోగిష్టి మనుమళ్ళను చూచి బాధపడింది సత్యవతి. తరువాత సత్యవతి మరలా వ్యాసుని రప్పించింది. అంబికకు జాత్యంధుడైన పుత్రుడు పుట్టాడు కాబట్టి ఆమెద్వారా మరలా ఇంకొక పుత్రుడ్ని ప్రసాదించవలసిందిగా కోరింది. తల్లిమాటకు కట్టుబడి సరేనన్నాడు వ్యాసుడు. అంబికను మరలా సిద్ధం చేసింది సత్యవతి. అందచందాలకు మాత్రమే విలువనిచ్చే అంబిక సత్యవతికి తెలియకుండా దేహదారుడ్యంలో తనలాగే ఉండే ఒకదాసిని సిద్ధంచేసి తన ఆభరణాలతో అలంకరించి శయనమందిరానికి పంపింది. వ్యాసుని మీద భక్తిగల ఆ దాసి ఈ అవకాశం తనకు దొరికిన అదృష్టంగా భావించి వ్యాసమహర్షిని ఎంతగానో గౌరవించి పూజించింది. వ్యాసుడు ఆ దాసికి పుత్రదానం చేసి వెళ్ళాడు. మాండవ్యముని శాపకారణంగా మానవ జన్మనెత్త వలసిన యమధర్మరాజు అంశతో పుత్రుడుపుట్టాడు. ఆపుట్టిన బిడ్డకు ‘విదురుడు’ అని పేరుపెట్టారు. అంబిక పుత్రుడు ధృతరాష్ట్రుడు, అంబాలిక పుత్రుడు పాండురాజు.

విషయంతెలిసిన సత్యవతి అదృష్టంఇంతేనని భావించి ముగ్గురుబిడ్డల్నీ సమప్రేమతో పెంచుతూవుంది. ధృతరాష్ట్ర పాండురాజ విదురులు పెరిగి పెద్దవారై చదువుకొంటున్నారు. నానమ్మ సత్యవతీదేవిసంరక్షణలో భీష్మునిపర్య వేక్షణలో బాల్యాన్నిదాటి యౌవ్వనంలోకి అడుగు పెట్టారు ధృతరాష్ట్రుడు మహా బలవంతుడయ్యాడు. రాయినైనా చేతితో గ్రుద్ది పిండిచేసేవాడు. అంధుడు కావటంవల్ల అస్త్రవిద్యలు నేర్వలేదు. పాండురాజు అస్త్రవిద్యలోనూ శస్త్రవిద్యలోనూ మంచి నిపుణుడయ్యాడు. రథాయుద్ధంలో మంచివీరుడయ్యాడు. విదురుడుమాత్రం యుద్ధవిద్యలకు దూరంగా వుంటుండేవాడు.



సమస్త ధర్మశాస్త్రాలనూ రాజధర్మాలనూ క్షుణ్ణంగా అభ్యసించి పండితుడయ్యాడు. అప్పటివరకూ హస్తినాపుర సామ్రాజ్య రక్షణాభారం భీష్ముడే వహించాడు.

## కుంతీదేవి

యాదవరాజైన శూరసేనునికి ఇద్దరుసంతానం. పెద్దవాడు కొడుకు! పేరు ‘వసుదేవుడు’ రెండవది కూతురు ! పేరు ‘పృథాదేవి’ శూరసేనుని మేనత్తకొడుకైన కుంతిభోజుడు సంతానంలేక శూరసేనుని కుమార్తెఅయిన పృథాదేవిని దత్తు తీసుకున్నాడు. కుంతిభోజునికుమార్తె అయిందికాబట్టి పృథాదేవిని అందరూ కుంతీకుమారి అని పిలుస్తుండేవారు.

కుంతిభోజుడు మునిజనప్రియుడు కావటంచేత అతని అంతఃపురానికి ఎప్పుడూ మునులూ మహర్షులు వస్తుండేవారు. వారిసేవలకు కుంతీ కుమారిని నియమించాడు కుంతిభోజుడు. ఒకనాడు కుంతిభోజుడు ఇంట లేని సమయాన దుర్వాస మహాముని అతిథిగా వచ్చాడు. వచ్చిన మహర్షిని సాదరంగా ఆహ్వానించి అర్ఘ్య పాద్యాదుల్ని సమర్పించి, స్నానానంతరం పూజాద్రవ్యాల్ని సమకూర్చి, సంతుష్ట భోజనుడ్నిచేసి, విశ్రమింపచేసింది కుంతీకుమారి. కుంతిసేవలకు మహదానందభరితుడైన దుర్వాసమహర్షి పుత్రికా వాత్సల్యంతో దగ్గరకుపిలిచి ఒక దివ్యమంత్రాన్ని ఉపదేశించాడు. “ కుమారీ! ఈ మంత్రాన్ని పఠించి ఎవరినితలచుకుంటావో వారువచ్చి నీకు పుత్రదానం చేస్తారు. స్త్రీకి మాతృ త్వాన్ని మించినవరం మరొకటి లేదు. ఈమంత్రం మహా ప్రభావంకలది. జాగ్రత్తసుమా!” అని చెప్పి వెళ్ళిపోయాడు.

కొన్ని రోజుల తరువాత

సంధ్యాసమయాన గంగానదికివెళ్ళింది కుంతీకుమారి. గంగానదిలోని గాలితరంగాలమీద జిల్లుజిల్లుమంటూ ప్రతిఫలిస్తున్నాడు సూర్యుడు. పక్షుల కిలకిలా రావాలతో ప్రకృతి సంగీత స్వరాలు పలుకుతున్నట్టుగావుంది. వికసించిన పూలవాసనలతో సంధ్యా కాంత సరాగాలు పోతూవుంది. మోహనమైన ప్రకృతినిచూస్తూ పరవశించే సమయాన విచ్చిన ముద్దబంతిలా కనిపించాడుసూర్యుడు. సరిగ్గా అదే సమయాన కుంతికొక ఆలోచన వచ్చింది. దుర్వాస మహాముని ఉపదేశిం చిన మంత్ర ప్రభావాన్ని పరీక్షించి చూడాలనుకుంది. అనంతాకాశంలోని సూర్యుడు తన దగ్గరకు వస్తాడో

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



లేదో చూద్దామనుకుందికుంతీకుమారి. గంగలో దిగి కాళ్ళుచేతుల్ని కడుక్కుంది. సూర్యభగవానుడ్ని మనసులో తలంచుతూ దుర్వాస మహా మంత్రాన్ని జపించింది.

అంతే!

సూర్య భగవానుడు అనూర సారథియైవచ్చి కుంతీకుమారి ముందు నిలబడ్డాడు. బంగారురంగుగల దేహంతో మోహితుడై నిల్చున్న సూర్యుడ్ని చూచి పరుగెత్తిపోబోతుండగా "పృథా! సంతానార్థివై నన్ను ఆహ్వానించావు. నీ కోరికను సఫలంచేయాటానికి వచ్చాను." అన్నాడుసూర్యుడు.

"సూర్యదేవా! నేనింకా కన్యను. నాకు సంతానమేమిటి? దుర్వాస మహాముని మంత్రాన్ని పరీక్షించి చూడాలనిపించి మంత్రాన్నిజపించానంతే! దయచేసి తిరిగి వెళ్లిపో!" అంటూ నమస్కరించింది.

"అదెలాసాధ్యం" అన్నాడు దినకరుడు.

"చైతన్యమూర్తీ ! నేను కన్యను, అబలను, అవివాహితను. తెలియక చేసిన అపరాధాన్ని మన్నించి మరలివెళ్ళు"

"పృథా! తెలియకముట్టినా తెలిసిముట్టినా నిప్పు కాలుతుంది. ప్రభావ పూరితమైన మంత్రబలంవల్ల నేను తిరిగివెళ్ళటానికి వీలులేదు. నీ కర్మ ఫలితాన్ని నీవనుభవించవలసిందే"

## కర్ణ జననం

కుంతీకుమారి సూర్యుడ్ని బ్రతిమలాడింది. వేడుకుంది! కాళ్ళమీద పడింది! ఏడ్చింది! అయినా సూర్యుడు మంత్రప్రభావానికి బద్ధుడుకాక తప్పలేదు. కుంతీకుమారి తలవంచక తప్పలేదు. సూర్యునితేజోపుంజం కుంతీకుమారిలో ప్రవేశించి కుంతి గర్భవతిఅయింది. కన్యాత్వం చెడకుండా, గర్భం కనబడకుండా వరమిచ్చాడు సూర్యుడు.

"పృథా ! మహా తేజోవంతుడు, దానగుణసంపన్నుడు, మహా వీరుడు, సహజ కవచకుండలాలతో నీకుజన్మిస్తాడు." అనిచెప్పి సూర్యుడు అంతర్ధాన మయ్యాడు.

అదిమాఘమాసం. శుక్లపక్ష ఏకాదశి తిథి కుంతీదేవి పుత్రుడ్ని కన్నది.

తెల్లని దేహంతో, సహజ కవచకుండలాలతో సూర్యబింబంలా



వున్నాడా పసికందు. తడియారని ఆ చిన్నిబిడ్డడ్ని చేతులకెత్తుకొని గుండెలకు హత్తుకొంది. వెక్కివెక్కి ఏడ్చింది. భయవిహ్వాలయైన ఆమెశరీరం సుడిగాలికి చిక్కిన చివురుటాకులా కంపించిపోతోంది. కన్యగానే తల్లిఅయిందని తెలిస్తే కుంతిభోజుడు ఊరుకుంటాడా! ఈ లోకమేమంటుంది ! ఎంతహీనంగా చూస్తుంది! పరిపరివిధాల ఆలోచించింది కుంతి. తానిపుడుచనిపోతే బాగుండు ననుకుంది. దేవుడా నా తలరాతను ఎందుకిలా రాశావని జుట్టు పీక్కుంది. గుండెలవిసిపోయేలా, నరాలుతెగిపోయేలా ఏడ్చింది. మరొకరికి తెలియవీలులేక తనకేమీపాలుపోక ఏడ్చింది. ఆడదానికి తీపికలలను పంచాల్సిన మాతృత్వాన్ని తనచేతులతో తానే నాశనం చేసుకోలేక ఏడ్చింది. సమకాలీన సమాజాన్ని తిట్టి తిట్టి ఏడ్చింది.

ఆమె కన్నీటీని చూడలేక దేవుడే పంపించాడేమో అన్నట్లుగా గంగా నదిలో ఆవంకనుండి ఒక చెక్కపెట్టె కొట్టుకుని ఆమెవైపే వస్తూ కనపడింది. కుంతీకుమారి ఆ చెక్కపెట్టెను అందుకొని ఒడ్డుకులాగింది. కళ్ళుతెరవని పసికందుని ఆ పెట్టెలో పరుండపెట్టింది. పరుండపెట్టిన బిడ్డను పెట్టెనుండి తీసి గుండెలకు హత్తుకొంది.

మాతృబంధం ఎంతగొప్పది! పశువైనా, పక్షియైనా, తనకు పుట్టిన పిల్లలకోసం ఎంతగా పరితపిస్తాయో అందరికీ తెలిసిందే ! పశుపక్షాదులకే అంతటి మాతృత్వం వుంటే మాటలు నేర్చి మంచిచెడులు తెలిసిన ఆ కుంతీకుమారి ఎంతగా పరితపించి వుంటుందో చెప్పటం ఎవరితరం?

ఆ పసికందుని మరలా పెట్టెనుండి తీసుకుని పాలభాగంమీద ఒకముద్దు పెట్టుకొంది. మళ్ళీ పెట్టెలోపెట్టింది. చిన్నారికి చలివేస్తుందేమో! ఎండతగుల్తుందేమో! అని తనచీరచెంగు చింపి బిడ్డపైన కప్పింది.

భాధా తప్తమైన మనసుతో కన్నీరు నింపుతూ ఆ పెట్టెను గంగా నదిలో వదలి పెట్టింది. ఆ పెట్టెతోపాటే ఒడ్డున కొంతదూరంవరకూ నడచి వెళ్ళింది.

"ఓపంచభూతాల్లారా ! నాబిడ్డను మీకప్పగిస్తున్నాను. మీరే కాపాడండి. ఏ దిక్కూలేని నాబిడ్డకు మీరే దిక్కు." అని ఆకాశంవంక చూస్తూ ముక్కోటి దేవతలకు మ్రొక్కుకొన్నది. గంగానదిలో అలలపై తేలుతూ వెళుతున్న ఆ పెట్టె కనుచూపులకు అందనంత దూరం వెళ్ళిపోయింది.

మంత్రించిన బొమ్మలా అంతఃపురానికి వెళ్ళిపోయింది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కుంతీపరిత్యక్తుడైన సూర్యపుత్రుడు పెట్టెలోపరుండి గంగాతరంగాల పై ఉయ్యాలలూగుతూ చాలాదూరం ప్రయా ణం చేశాడు. విధిసంకల్పం అన్నట్టుగా ఆ పెట్టె పసికందుతో హస్తినాపురంవైపు ప్రయాణించింది.

హస్తినాపుర రాజులకు గుర్రాలు సిద్ధం చేసి రథాలు నడిపే అధిరథుడు అనే సూతునికి పిల్లలు కలుగలేదు సంతానంకోసం అధిరథుని భార్య రాధ చాలానోములు నోచింది ఎన్నో వ్రతాలు చేసింది. ఎన్ని ఉపవాసాలు చేసినా ఎన్ని పూజలు చేసినా సంతానంమాత్రం కలగలేదు. దైవసంకల్పం ఇంతేనేమో అనుకొన్నాడు అధిరథుడు. సూర్యోదయానికిముందే గంగాస్నానికి వచ్చి నదిలోదిగి సూర్యనమస్కారంచేస్తూ కళ్ళుమూసుకున్నాడు. సూర్య పుత్రుడ్ని వుంచుకుని ప్రయాణిస్తున్నపెట్టె సరిగ్గా అదే సమాయానికి అధిరథుని ముందుకురావటం, సూర్యనమస్కారంముగించి అధిరథుడు కళ్ళుతెరవటం ఒకేసారి జరిగాయి. పెట్టెలోవున్న పసికందునిచూచి అధిరథుడు నిధిదొరికి నంతగా పొంగిపోయి పసికందుని ఎత్తుకొని ఒడ్డుకి వచ్చాడు. తడివంటిని తుడుచుకోలేదన్న ధ్యాసకూడాలేదు. పరుగులాంటి నడకతో ఇల్లు చేరు కొన్నాడు. భార్య రాధాదేవిఒడిలో బిడ్డనుపెట్టి "రాధా! నీవు నోచిన నోములు నేను చేస్తున్న పూజలు ఫలించాయి. సూర్యభగవానుడు ఈబిడ్డను మన కిచ్చాడు. నిజంగా సూర్యునిలావున్నాడు చూడు" అంటూ పొంగిపోయాడు.

రాధ కళ్ళలో ఆనంద భాష్పాలు పొంగాయి. పసి బిడ్డను కళ్ళ నిండుగా చూచుకొని గుండెలకు హత్తుకొంది. ముద్దులతో ముంచెత్తివేసింది. పుత్రుడ్ని ప్రసాదించిన సూర్యునికి శతకోటి ప్రణామాలు చేసింది.

దైవదత్తమైన సూర్యుని పుత్రునికి శాంతులు చేయించి " వసుషేనుడు" అనిపేరు పెట్టు కొన్నారు. పేరు వసుషేనుడైనా సహజ కర్ణకుండలాలతో వున్నాడుకాబట్టి అందరూ కర్ణుడని పిలిచేవారు. అందరూ పిలిచే ఆపేరే ఆపసివానికి స్థిరమైపోయింది.

## పెళ్ళిళ్ళు

దృతరాష్ట్ర పాండురాజులు పెరిగిపెద్దవారయ్యారు. పెళ్ళిళ్ళు చేయాలని తగిన రాకుమార్తెలకోసం విచారించసాగాడు భీష్ముడు. సుబలుడు అనే గాంధారరాజకుమార్తె గాంధారి శివునివల్ల శతపుత్రులను వరంగా



కోరుకున్నదనీ, ఇప్పుడామెకు వివాహంచేయదలచి తగినవరునికోసం అన్వేషిస్తున్నారని భీష్మునికి చారులవల్ల తెలసింది.

వెంటనే వృద్ధపురోహితుల్ని సుబలునివద్దకు పంపించాడు. ధృతరాష్ట్రునికి గాంధారిదేవినిచ్చి వివాహం చేయటానికి అంగీకరించాడు సుబలుడు. తనకు కాబోయేభర్త గుడ్డివాడని తెలియగానే భర్తకులేని నేత్రదృష్టి నాకూవద్దని కళ్ళకు గంతలుకట్టుకొన్నది గాంధారి. శకుని మొదలైన నూరు గురుపుత్రుల అంగీకారంతో గాంధారిని దృతరాష్ట్రునికి కన్యా దానంచేశాడు సుబలుడు. భీష్ముడు కురువంశ విస్తరణ కోసం పరితపిస్తున్నా డని తెలిసిన సుబలుడు గాంధారి తోబుట్టువులైన సత్యవ్రత, సత్యసేన, సుదేష్ణ, సంహిత, తేజశ్రవ, సుశ్రవ, నికృతి, శుభ, సంభవ, ధశార్ణ అనే పదిమంది పుత్రికలను కూడా దృతరాష్ట్రునికే ఇచ్చి కన్యాదానం చేశాడు. గాంధారరాజు సుబలుడు.

కుంతిభోజుడు తనపెంపుడుకుమార్తె అయిన కుంతీకుమారికి స్వయంవరం ప్రకటించాడు. స్వయంవరానికివెళ్ళిన పాండురాజును వరించింది కుంతి. పాండురాజుకి కుంతీదేవికి ఘనంగా పెళ్ళి జరిపించాడు కుంతిభోజుడు.

భీష్ముడు మద్రరాజకుమార్తె,శల్యునిసహోదరిఅయిన మాద్రీదేవితో కూడా పాండురాజు వివాహంజరిపించాడు. కేవలం సంతానాభివృద్ధికోసమే భీష్ముడు ధృతరాష్ట్రపాండురాజులకు ఇంతమంది రాజకుమార్తెలను తెచ్చి వివాహంచేశాడు. ఆనాడు కురుసింహాసనానికి వారసులు లేకుండా పోవటం వల్లనే వ్యాసమహర్షిని ఆశ్రయించి పుత్రదానం పొందవలసి వచ్చింది. ఇంకొకసారి ఇటువంటి అవసరం తనసంతతికి కలగకూడదని ముందు చూపుగా తాను దగ్గరుండి ఇన్నివివాహాలుచేశాడు.

ధృతరాష్ట్రపాండు రాజుల వివాహాలతరువాత విదురునికి శూరదేశపు దేవకుని కూతురు అరుణీదేవితో వివాహంజరిపించాడుభీష్ముడు. న్యాయ నిర్ణయం చేయటంలో విదురుడు అసామాన్యుడు.

## పాండురాజ పట్టాభిషేకం

ధృతరాష్ట్రుడు పుట్టుగుడ్డివాడు కావటంవల్ల పాండురాజుని హస్తినాపుర సామ్రాజ్య సింహాసనానికి అధిపతిని చేశాడు భీష్ముడు. మహా పండితుడైన విదురుని మహామంత్రిగా చేశాడు. పాండురాజు దిగ్విజయ యాత్రను చేసి హస్తినాపుర సామ్రాజ్యాన్ని పెద్దది చేశాడు. దిగ్విజయ యాత్రలో అనేక

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాజులవద్ద కానుకలుగా పొందిన ధనంతో అన్నగారైన ధృతరాష్ట్రుని చేత అనేక యజ్ఞయాగాలు చేయించాడు పాండురాజు.

మనుమళ్ళ అన్యోన్యతకు పరాక్రమాలకు సత్యవతీదేవి మురిసి పోతుండేది. కోడళ్ళ సేవలతోనూ కొడుకుల ఆదరణతోనూ అంబిక అంబాలికలు తృప్తజీవనం గడుపుతున్నారు.

ఋతువులు సక్రమంగా విధి నిర్వహిస్తుండేవి. పాడిపంటలతో భోగభాగ్యాలతో పాండురాజు రాజరికం భూలోక స్వర్గంగా వుంది. దొంగల భయంలేదు, స్త్రీల మాన మర్యాదలకు భంగంలేదు. గోసంపద రోజురోజుకూ పెరుగుతుండేది బ్రాహ్మణులు స్వధర్మనిరతులై నిర్భయంగా జీవిస్తుండేవారు. ప్రజలలో సోమరితనంలేదు. సామంతరాజులు క్రమంతప్పకుండా కప్పం కడుతుండేవారు. ప్రజలందరూ కులధర్మాల్ని పాటిస్తూ రాజ్యాభ్యుదయాన్ని కోరుతుండేవారు. పాడిపంటల్ని నాశనంచేస్తూ ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసే అడవి ఏనుగులనూ, పశువుల్ని పీక్కుతినే పులుల్ని, సింహాల్ని వేటాడి చంపుతుండేవాడు పాండురాజు. ఈ విధంగా మొదలైన వేట కొన్నిరోజులకు వ్యసనంగా మారింది పాండురాజుకి. ఇదిలా వుండగా

## పాండురాజుకి శాపం

పాండురాజుకి ఒకకోరిక కలిగింది ఇద్దరు భార్యలతో కలసి వెళ్ళి వేటాడుతూ కొంతకాలం అరణ్యవాసం చేయాలని సంకల్పించుకుని కొంతమంది సైనికుల్ని తినుబండారాలను సిద్ధం చేసుకొని కుంతీ మాద్రి సమేతంగా అడవికి వచ్చాడు.

హస్తినాపురంనుండి ప్రతిరోజూ భోజన సామాగ్రి వస్తూవుండేవి. అడవినంతా తిరుగుతూ రకరకాల పూలనూ పండ్లనూ సేకరిస్తూ జింక మాంసాలతో రకరకాల రుచుల భోజనాలను భుజిస్తూ ఆనందంగా కొన్ని రోజులుగడిపాడు. అడవిలోని సెలయేరులలో జలకాలాడుతూ విప్పపూల మద్యాన్ని సేవిస్తూ నవయవ్వనాన్ని నాల్గు తెర గులా అనుభవిస్తూ శృంగార జీవితాన్ని గడుపుతున్నాడు. ఒకనాడు తానొక్కడే ఒంటరిగా వేటకు వెళ్ళాడు. వనమంతా తిరిగినా మృగాలేమి కనపడలేదు. ఒకచోట ఆడలేడి మగలేడి సృష్టి కార్యంలో నిమగ్నమై వుండగా బాణాన్ని గురిపెట్టి వదిలాడు. వదిలిన బాణం తిన్నగావెళ్ళి మగ లేడికి దిగబడింది. బాణం వెనుకనే పరిగెత్తు



కొంటూ వెళ్ళాడు పాండురాజు. ఆశ్చర్యం ! తాను బాణం వేసింది లేడికి. కానీ అది దిగబడింది ఒక మునికి. తత్తరపడి పోయాడు పాండురాజు.

"మూర్ఖుడా ! ఎవడవునీవు! "

"నేను హస్తినాపురరాజును ! నాపేరు పాండురాజు. నేను బాణం వేసింది లేడికి. కానీ అదిమీకెలాదిగబడిందో తెలియదుమహర్షీ!" చేతులు జోడించాడు పాండురాజు.

"నేను 'కిందముడు' అనేమునిని. నేనూ నాభార్య లేడిరూపాలు ధరించి విహరిస్తున్నాం." బాణపు బాధను సహిస్తూనే తనవివరం చెప్పాడు ముని.

"నేను సాధారణ మృగాలనుకొన్నాను మునివర్యా !"

"సాధారణ మృగాలైనా సృష్టికార్యంలో వున్నప్పుడు భంగంకల్గించరాద న్నని ధర్మం. ఇక చంపటమనేది మహానేరం. ఆటవికజనమైనా కలుస్తున్న ప్రాణులకు దూరంగా వుంటారు. విద్యావంతుడవు నాగరికుడవైన నీవు రాజునన్నఅహంతో తప్పు చేశావు." "మునీశ్వరా! అగస్త్యుని వరదానంవల్ల క్షత్రియులకు వేటాడటం ధర్మవిరుద్ధంకాదు." "మనుష్యులకు హానికలిగించే క్రూరమృగాలపైననే మీ క్షత్రియత్వం చూపాలిగాని సాధుమృగాలమీద నీ ప్రతాపం చూపుతావా ! దయాహీనుడా ! నాభార్యతో నేను కలసివుండగా నన్ను బాణంవేసిచంపినందుకు నీవు ఫలితం అనుభవించాల్సిందే. నీవు కూడా నీ భార్యను శారీరికంగా కలసిన మరుక్షణమే మరణిస్తావు." అని శపించి కన్నుమూశాడుకిందముడు. అతని భార్యకూడా పతితోపాటు కన్నుమూసింది.

పాండురాజు ఖిన్నుడయ్యాడు. తెలియక జరిగినతప్పుకి ఇంతటి ఘోర శాపమా ! అయ్యో ! హతవిధీ ! అనుకొంటూ కూలబడ్డాడు. ధనుర్బాణాలను దూరంగా విసిరివేసి మతిహీనుడై అడవంతా తిరిగాడు.

ఉదయమనగా వెళ్ళిన రాజు సాయంత్రంకాబోతున్నా గుడారానికి రాలేదేమిటనికుంతీ మాద్రి ఎదురుచూస్తున్నారు. పాండురాజు కాలినడకన వస్తుండటం చూచి భార్యలిద్దరూ పరుగున ఎదురువెళ్ళారు. పాండురాజు మౌనంగా నిర్లిప్తంగా వుండటం గమనించారిద్దరూ ! మాద్రిదేవివెళ్ళి దాహాన్ని తెచ్చి రాజుచేతికిచ్చింది. కుంతీదేవి గాలివిసురుతూ ప్రక్కనే కూర్చుంది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ధనుర్బాణాలతో వెళ్ళారు వట్టిచేతులతో వచ్చారేమిటి ? గుర్రాన్నెక్కి వెళ్ళారు. కాలినడకన వచ్చారేమిటి ? ఇప్పటివరకు ఎక్కడ వున్నారు? ముఖమిలా వాడిపోయి వుందేమిటి ? ఏం జరిగింది ఆర్యపుత్రా ! మిమ్మల్ని చూస్తూవుంటే మాకేదో భయంగావుంది. కుడికన్ను అదురుతూవుంది." కుంతీదేవి మాద్రిదేవి ప్రశ్నల వర్షమే కురిపించారు.

పాండురాజు కళ్ళనుండి రెండు అశ్రు బిందువులు జారిపడ్డాయి. "నాజీవితం చీకటిమయమైపోయింది." చెప్పలేక చెప్పాడు.

"అసలేం జరిగింది స్వామీ !"

కిందముడి శాపంగురించి చెప్పాడు పాండురాజు. కుంతీ మాద్రి ఒకరినొకరు కౌగలించుకొని బావురుమన్నారు. అంతలోనే శాంతించి పాండురాజు ప్రక్కనే కూర్చున్నారిద్దరూ.

"స్వామీ జరిగినదానికి చింతించకండి. పాంచ భౌతికమైన ఆశలకు దూరంగా బ్రతికినంత కాలమూ మీకేమీ ప్రాణాపాయంవుండదు. మేమిద్దరం మీకు సహకరించి బ్రతుకుతాం. అనవసరమైన ఆలోచనలతో మనస్సుని పాడుచేసుకోకండి. ఇకనుండి అలంకారాలనూ,రాజాభరణాలనూ,రుచికర భోజనాలనూ, మేం ముట్టుకోం." అంటూ వెంటనే సౌందర్యాభరణాలను తీసివేశారు కుంతీ మాద్రి.

పాండురాజు తనతోపాటు వచ్చిన సైనికులనూ,రథాలనూ,గుర్రాలనూ హస్తినాపురానికి పంపించి జరిగిన శాప వృత్తాంతాన్ని భీష్ములవారికీ,సత్యవతీ దేవికీ తెలియపరచాడు. భార్యాసహితంగా జీవితాంతం వనవాసం చేయ టానికే సంకల్పించుకొన్నాననీ, దీనికెవ్వరూ విచారించవద్దనీ తెలియచేశాడు.

తనను విడచి అంతఃపురం వెళ్ళటానికి అంగీకరించని భార్యలిద్దరినీ తీసుకొని మమతాహంకారాల్ని విడచి ఉత్తరదిక్కుగా ప్రయాణించి హిమ పర్వతాలను దాటి గంధమాదన పర్వతంవద్ద కొంతకాలం తపస్సు చేశాడు. తరువాత హంసకూటపర్వతం దాటి శతశృంగ పర్వతం ఉత్తరభాగాన తపస్సుచేస్తూ, దివ్యవిమానాలలో తిరిగే దేవగణాలను పూజిస్తూ బ్రహ్మ లోకానికి చేరుకోవాలనుకొన్నాడు. కానీ పుత్రులు లేనివారికి బ్రహ్మలోక స్థానందొరకదని మహర్షులవల్ల తెలుసుకొని బాధతో కుమిలిపోయాడు. కుంతీదేవిని పిలిచి తన మనస్తాపాన్ని చెప్పాడు. వ్యాసమహర్షి కరుణవల్ల తాను జన్మించినట్లుగా పుత్రుల్ని కనమని కుంతిని ఆజ్ఞాపించాడు. కుంతీదేవి



దుర్వాస మహాముని తనకు ఉపదేశించిన మంత్రప్రభావం గురించి పాండు రాజుతో చెప్పింది. సంతోషపడ్డాడు పాండురాజు. పుత్రోదయానికి తొందర చేశాడు నియోగ ధర్మంతో.

భర్త ఆజ్ఞానుసారంగా కుంతీదేవి మొదట ధర్మదేవుని ఆహ్వానించి ఒక కుమారుడ్ని కన్నది. మరుసంవత్సరం వాయుదేవునివల్ల ఒక కుమారుడ్ని కన్నది. తరువాత సంవత్సరం దేవేంద్రుని ఆహ్వానించి ఫల్గుణా నక్షత్రంలో ఒక కుమారుడ్ని కన్నది.

పాండురాజు కోరికపై మాద్రిదేవికి దుర్వాసమంత్రాన్ని ఉపదేశించింది కుంతి. మాద్రిదేవి దేవవైద్యులైన అశ్వినీదేవతలను ఉపాసించి ఇద్దరు కవలపిల్లల్ని కన్నది.

ధర్మదేవునికి పుట్టినవాడు యుధిష్ఠిరుడు.

వాయుదేవునికి పుట్టినవాడు భీమసేనుడు.

ఇంద్రునికి పుట్టినవాడు అర్జునుడు.

అశ్వినీ దేవతలకు పుట్టినవారు నకులసహదేవులు,

మొత్తం ఐదుమంది పుత్రులకు తండ్రి అయ్యాడు పాండురాజు.

పాండురాజుకి కుంతీదేవివల్ల దుర్వాసమంత్రప్రభావంతో యుధిష్ఠి రుడుపుట్టాడని మునిజనంవల్ల తెలిసింది భీష్మునికి. పుట్టిన నక్షత్రాన్ని జోతిష్కులకు చూపించి జాతక వివరాలు తెలుసుకున్నాడు. సత్యవంతుడూ, ధర్మిష్ఠుడు, శాంతికాముకుడు, శతాయుష్కుడు అని యుధిష్ఠురుని జాతకం చెప్పారు జ్యోతిష్యవేత్తలు. హస్తినావతి అంతఃపురంలో పండుగ జరిపించాడు భీష్ముడు. గాంధారి అపుడు గర్భవతిగావుంది. నెలలునిండినాకూడా ప్రసవం రాలేదు. కుంతీదేవి తనకన్నా ముందుగా పుత్రుడ్ని కన్నదని అసూయ పడింది. నెలలునిండినా ప్రసవంరాని ఈ గర్భాన్ని మోయటంకన్నా తీసివేసు కోవటం మంచిదని కడుపుమీద రెండుచేతులతో గ్రుద్దుకొని గర్భస్రావం చేసుకొన్నది. నూటొక్క శకాలాలైపోయింది పిండం.

విషయం తెలిసిన సత్యవతి వ్యాస మహర్షిని తలచుకొన్నది. వచ్చీ రావటంతోనే వ్యాసమహర్షి గర్భపాతమైన శకలాలనన్నిటిని ప్రోగుచేసి నూటొక్క నేతికుండల్ని తెప్పించి గర్భస్రావ పిండాలనన్నిటినీ నూటొక్క కుండలలో పెట్టి మంత్రజలం చల్లాడు. సమయం వచ్చేవరకూ ప్రతిరోజూ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కుండలమీద నీరు చల్లుతూ వుండాలని హెచ్చరించి గాంధారిని మందలించి వెళ్ళిపోయాడు వ్యాసుడు.

తొమ్మిది నెలలు నిండి పదవనెల ప్రారంభంలో మొదటికుండ పగిలింది దుర్యోధనుడు పుట్టాడు. రెండవరోజున రెండవకుండ పగిలింది దుశ్యాసనుడు పుట్టాడు. తరువాత దుస్సహుడు, దుశ్శలుడు, జలసంధుడు, సమసహుడు, విందుడు, అనువిందుడు మొదలైన నూర్గురుపుత్రులు పుట్టారు. ఆఖరికుండలోనుండి ఒకపుత్రిక పుట్టింది 'దుశ్శల' అని పేరుపెట్టారు.

ధుర్యోధనుడు ధర్మరాజుకన్నా ఒక సంవత్సరం చిన్నవాడు. భీముని కన్నా కొన్ని గంటల వ్యవధి పెద్దవాడు. అర్జునుడు భీమునికన్నా ఏడు నెలలు చిన్నవాడు. భీమ దుర్యోధనులు పుట్టింది ఒకే నక్షత్రం. అయినా తిథులు వేరు. శుభముహూర్తంలో భీముడుపుడితే, రాహుకాలంలో దుర్యోధనుడు పుట్టాడు. భీముడు ప్రాతఃకాలంలో పుట్టాడు. దుర్యోధనుడు రాత్రి సమయంలో పుట్టాడు. నక్షత్రం ఒకటే అయినా సమయాలు వేరు.

ఇదే సమయంలో ధృతరాష్ట్రుడికి ఒక వైశ్య స్త్రీవల్ల యుయుత్సుడు అనే కొడుకు పుట్టాడు. ఈ వైశ్యస్త్రీ అంతఃపురములో ధృతరాష్ట్రుని అంత రంగిక సేవకురాలు.

## పాండురాజు మరణం

వసంతకాలం వచ్చింది. కొత్త చిగుళ్ళతో, రంగు రంగులపూలతో, తుమ్మెదల ఝుంకారాలతో, కోయిలల కుహూ స్వరాలతో ప్రకృతి లలిత మనోహరంగా తయారైంది. విరాగులైనా సరాగులు కావలిసిందే అన్నట్లుగా తయారైంది శతశృంగ ప్రాంతం.

ఒకనాడు మాద్రిదేవి రంగురంగుల పూలను చూచి మోహపడింది. పర్ణ కుటీరానికి దూరంగా వెళ్ళి పూలుకోసుకొని దండలుగా అల్లి కొన్నిటిని శిరోజాలకూ, కొన్నిటిని నడుముకి అలంకరించి, కొన్ని దండలను మెడలో ధరించి,కొన్నిటిని చేతులకు చుట్టి పూలనుండి వచ్చే మధుర సుగంధాన్ని అనుభవిస్తూ ఒక చెట్టుక్రింద వనదేవతలా కూర్చొనివుంది మాద్రిదేవి.

ఆ దృశ్యం పాండురాజుని కంటబడింది.

సమ్మోహితుడయ్యాడు పాండురాజు.మాద్రి సమీపంగా వెళ్ళి తదేకంగా ఆమెనే చూస్తూ నిల్చున్నాడు. మాద్రిదేవి పాండురాజును గమనించలేదు.



సంసార సుఖాలు త్యజించి, వైరాగ్యాన్ని తీసుకొని,రుచులను మరచి,నార చీరలు ధరించి, తాపసియై, బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ, పదహారు సంవత్సరా లకు పైగా కాపాడుకొంటూ వస్తున్న కఠోర నియమాన్ని మరచిపోయాడు పాండురాజు. కామం తలకెక్కినవాడికి సంయమ నియమాలు సమయా సమయాలు తెలియవు. ఇదే నిజం పాండురాజు విషయంలో సత్యమయింది. పాండురాజుకి మాద్రీదేవి త్రిగుణీకృత సుందరిగా కనిపించింది. వెనుకుగా వెళ్ళి మాద్రీదేవిని గట్టిగా కౌగిలిలో బంధించాడు. "స్వామీ! ఏమిటిది! దూరంగా పోండి! కిందమమహర్షి శాపంమరిచారా ! అంటూ మాద్రిదేవి గోలపెడుతున్నా వినపడటంలేదు పాండురాజుకి. మహాబలశాలియైన పాండురాజు కౌగిలిని విడిపించుకోగల శక్తి పాపం మాద్రికి లేదు గదా! విధిని ఎదిరించటం ఎవరికిసాధ్యం! కామాన్ని నిరోధించటం ఎవరితరం!!

పాండురాజు మాద్రికౌగిలిలోనే ప్రాణాలువదిలాడు. విగతజీవుడైన పతినిచూచి కెవ్వుమని కేకపెట్టింది మాద్రిదేవి. పర్ణశాలలో గృహకార్యంలో నిమగ్నమైవున్న కుంతిదేవి పరుగెత్తుకొని వచ్చింది. పాండురాజు శవంమీద పడి భోరు భోరున ఏడ్చింది. మాద్రీదేవి దుఃఖానికి ఇక అంతేలేదు. గుండెలు బాదుకొంటున్నది. శతశృంగంలోని మునులందరూ వచ్చి పాండు రాజు శవసంస్కారానికి చితిని ఏర్పాటు చేశారు. అప్పటికి పాండవులింకా చిన్నవాళ్ళు.

పాండురాజుతోపాటుగా సహగమనం చేయటానికి నిశ్చయించుకొంది కుంతి. మాద్రికూడా సహగమనం చేయటానికే సిద్ధమయింది. " మాద్రీ ! నీకంటే నేను పెద్దదానిని. ధర్మప్రకారం నేను సహగమనం చేయటమే న్యాయం." అన్నది కుంతి.

"కాదక్కా ! ఆయన చనిపోవటానికి నేనే కారకురాల్ని. ఆయనతో సహగమనం నేనేచేయాలి. ఏధర్మం అయినా నీతికంటే గొప్పదికాదు. ఆయనతోపాటు నీవుకూడా దూరమైతే ఒంటరిగా నేను వుంటానను కున్నావా! తరువాతనైనా నేను వచ్చి మిమ్మల్ని స్వర్గంలో కలుసుకుంటాను."

"మనిద్దరంపోతే పిల్లలకు దిక్కెవ్వరు మాద్రీ !"

"అందుకే చెపుతున్నా నక్కా! నావల్ల జరిగిన తప్పుకి నేనే సహగమనం చేయటంధర్మం." అన్నది మాద్రీదేవి. అక్కడవున్న మునిజనమంతా మాద్రీ దేవినే సమర్ధించారు. కుంతి అంగీకరించింది. మాద్రిదేవి సహగమనానికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సిద్ధమయింది. తలస్నానం చేసింది మాద్రి. శరీరంనిండా పసుపు రాసు కొంది. నుదురునిండుగా కుంకుమ దిద్దుకొంది. సహగమనానికి వెళ్ళ బోతుండగా నకులసహదేవులు గుర్తుకువచ్చారు. అపుడు వాళ్ళిద్దరికి పన్నెండు, సంవత్సరాల వయస్సు. !

"అక్కా! వీళ్ళిద్దరిని నీకప్పగిస్తున్నాను. ఇకనుండి తల్లివి నీవే ! తండ్రివి నీవే! నీమీద నాకు నమ్మకంవుందక్కా ! నాకన్నా నీవే వీళ్ళని బాగాచూసుకో గలవు." అంటూ ఇద్దరు కొడుకుల్ని కుంతిచేతిలో పెట్టింది మాద్రిదేవి.

చివరిసారిగా పిల్లలనందరినీ కౌగలించి ముద్దుపెట్టుకొంది. కుంతి కాళ్ళకు నమస్కరించింది. కుంతీదేవి మాద్రిని కౌగలించుకొని వెక్కి వెక్కి ఏడ్చింది.

"చెల్లీ ! హస్తినాపురంనుండి మనం ముగ్గురం కలిసివచ్చాం ఇప్పుడు నేనొక్కదాన్నే ఎలా వెళ్ళగలను మాద్రీ" అంటూ బావురుమంది.

MOHANPUBLICATIONS.COM

పాండురాజు భౌతికకాయంతో పాటుగా మాద్రిదేవి కూడా బూడిదగా మిగిలిపోయింది. వారిద్దరి అస్తికలను ధర్మరాజుచేత గంగలో కలిపించింది కుంతి. పాండవులను వెంటబెట్టుకొని హస్తినకు బయలుదేరింది. కుంతీదేవికి సహాయంగా కొందరు మునులు కూడా వెళ్ళారు.

హస్తినాపురంవచ్చిన కుంతి వైధవ్యంచూచి సత్యవతి కన్నీరు మున్నీరుగాఏడ్చింది. తండ్రిని పోగొట్టుకొని అనాధలుగా వున్న పాండు కుమారుల్ని దగ్గరకు తీసుకొని కన్నీళ్ళుపెట్టుకొన్నాడుభీష్ముడు. సరిగ్గా అదే సమయానికి వచ్చాడు వ్యాస మహర్షి. పాండురాజు మరణవార్త విన్నాడు. ఆనాటిరాత్రి తల్లిసత్యవతీ దేవిని కలుసుకొని "అమ్మా ! ఇకనీవు ఇక్కడవుండ టం మంచిదికాదు.పాండుకుమారులకూ, ధృతారాష్ట్రకుమారు లకూ విభే ధాలు వస్తాయి. పరమశత్రువులై పోట్లాడుకొంటారు. నీవిదంతా చూడలేవు. నిన్ను నాతోతీసుకొని వెళ్ళటానికి నిశ్చయించుకొన్నాను. రేపటి ఉదయమే ప్రయాణం. సిద్ధంగా వుండు." అన్నాడు వ్యాస మహర్షి. శాసిస్తు న్నట్లుగానే-

మరునాటి ఉదయం

సత్యవతీదేవి భీష్మునిఅనుమతితో కోడళ్ళు అంబిక అంబాలికల్ని తీసుకొని వ్యాస మహర్షి వెంట అరణ్యానికి వెళ్ళింది. కొంతకాలం తరువాత వ్యాసాశ్రమంలోనే శివసాన్నిధ్యం చేరుకొన్నారు ముగ్గురూ.



ఒకప్పుడు శంతనమహారాజు అడవికి వేటకి వెళ్ళగా అడవిలో ఇద్దరు పసికందులు దొరికితే అంతఃపురానికి తీసుకొచ్చాడు. ఆఇద్దరిలో ఒకరు ఆడబిడ్డ మరొకరు మగబిడ్డ. మగపిల్లడికి 'కృపుడు' అని ఆడపిల్లకు 'కృపాదేవి' అనిపేరు పెట్టిపెంచాడు. అలా పెరిగిన కృపుడు పెరిగి పెద్దవాడై మహా పండితు డయ్యాడు. ఆ కృపుని దగ్గరే పాండవులకు కౌరవులకు అక్షరాభ్యాసం చేయించాడు భీష్ముడు. ధర్మరాజు, అర్జునుడు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, భీముడు అందరూ కౌరవులే. అయితే కురుకుమారులు మొత్తం నూటఐదుగురు కావటంవల్ల తేలికగా తెలియటంకోసమే పాండురాజుపిల్లల్ని పాండవులని, ధృతరాష్ట్రునిపిల్లల్ని కౌరవులని పిలిచే వారు. అంతేగాని అందరూ కురువంశానికి చెందినవారే.

## ద్రోణాచార్యుడు

దేవగురువు బృహస్పతి పుత్రుడైన మహర్షి భరద్వాజునికి అప్సరస ఘృతాచికి నేత్రసంగమంవల్ల పుట్టినవాడు ద్రోణుడు. ద్రోణం అంటే గిన్నె. ద్రోణంలో పుట్టాడు కాబట్టి ద్రోణుడు అన్నపేరే శాశ్వతనామం అయింది.

పాంచాల రాజకుమారుడు ద్రుపదుడు ద్రోణునితో కలసి భరద్వాజ ఆశ్రమంలో అన్ని శాస్త్రాలు నేర్చుకొన్నాడు. ద్రుపద ద్రోణులిద్దరూ ఎంతో అనోన్యంగా వుండేవారు. అన్ని శాస్త్రాలు నేర్చుకొంటూ పెరిగిపెద్దవార య్యారు. ఒకనాడు రాజమందిరంనుండి ద్రుపదునికి కబురొచ్చింది. ద్రుపదు నికి యువరాజ పట్టాభిషేకం చేయటానికి పాంచాలరాజు కబురుపంపాడు. చిననాటి స్నేహితుడు ద్రోణుడ్ని విడిచి వెళ్ళటానికి బాధపడ్డాడు ద్రుపదుడు. "నాతోనే వచ్చేయి. అంతఃపురంలోనే వుందాం" అన్నాడు.

మిత్రప్రేమకి ఆనందపడుతూ ద్రోణుడు "ద్రుపదా! నేనింకా ధనుర్విద్య నేర్చుకోవాలి, మహాస్త్రాలు సంపాదించాలి " అన్నాడు. "మిత్రమా ద్రోణా! నిన్నువిడిచి వెళ్ళడం నాకు బాధగావుంది. అయినా తండ్రిగారి ఆజ్ఞ మీరలేను కదా ! అందుకే వెళుతున్నాను. ప్రమాణపూర్తిగా నీకొక మాట చెపుతున్నాను. ఏనాడైనా నీవు నాదగ్గరకు వచ్చేయి. పాంచాల రాజ్యంలో నీకు సగభాగం ఇస్తాను. పాంచాల రాజ్యం మనిద్దరిదిసుమా !" అనిచెప్పి ద్రోణునివద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు ద్రుపదుడు.

అగ్నివేశమునివద్ద ద్రోణుడు ఏకాగ్రతో అస్త్రశాస్త్రం అభ్యసిస్తున్నాడు. కొంతకాలానికి అభ్యాసం పూర్తయింది. మహాస్త్రాలను పొందాడు. పరశు రాముని దగ్గరకు వెళ్ళాడు. శిష్యత్వాన్ని అభ్యర్థించాడు. పరశురాముడు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆదరించి మహాప్రళయాన్ని సృష్టించి జగత్తునే నాశనంచేయగల మహాస్త్రాలను ఉపదేశించి –

"భరద్వాజ పుత్రా ! ఈ మహాస్త్రాలను అల్పుల మీద ప్రయోగించకు. అకారణంగా నిరుపయోగంగా ఈ మహాస్త్రాలను ప్రయోగించకూడదు. ఆవేశపరుడవై ఈ అస్త్రాలను ప్రయోగించటం జరిగితే అనేక అనర్థాలు సంభవిస్తాయి." అని చెప్పి దీవించి ద్రోణుడ్ని సాగనంపాడు.

కొంత కాలానికి

ద్రోణుడు హస్తినాపురపు విద్యాగురువు కృపాచార్యులచెల్లెలు కృపాదేవిని పెళ్ళి చేసుకొని ఒకపుత్రుడ్ని కూడా కన్నాడు. ద్రోణుడు మహాస్వాభిమాని. బ్రాహ్మణుడైనా ఎవరినీ చేయిచాచి అర్థించ టానికి అంగీకరించేవాడు కాదు. దరిద్రదేవత విద్యావంతులనేకాని మూర్ఖు లను వరించదుకదా ! పండితులంటే ఆతల్లికి అంత ఇష్టంమరి ! అద్వితీయ విలువిద్యాపండితుడు, వివేకశీలి, శాస్త్రశాస్త్రాంగ పారంగతుడయినద్రోణుడు స్వాభిమానవంతుడు కావటంవల్ల దరిద్రం ఇంట్లో పీటవేసుకొని కూర్చుంది. కన్నకొడుక్కి కాసిన్ని పాలుకూడా ఇప్పించలేక పోతున్నాడు. ఒకనాడు ద్రోణునిభార్యకృపాదేవి కన్నీళ్ళతో –

"స్వామీ ! అశ్వత్థామ ప్రతిరోజు పాలకోసం నన్నుపీడిస్తున్నాడు. గంజిలో నీరుపోసి పాలనిచెప్పి ఇస్తున్నాను. అమాయకుడు అవి నిజంగా పాలేఅనుకొని త్రాగుతున్నాడు. ఏమిటీదరిద్రం ! నిరుపయోగమైన ఈ స్వాభిమానం మనకెందుకు! మీ చిన్ననాటి మిత్రుడు ద్రుపదుని వద్దకు వెళ్ళి ఒక్క పాడిఆవునైనా తీసుకురావచ్చుకదా!" ప్రస్తుత తరుణోపాయం చెప్పింది కృపాదేవి.

"అవును ! నిజమే ! " అనుకొన్నాడు ద్రోణుడు. పాంచాల రాజ్యంలో అర్ధరాజ్యం నాకిస్తానని ప్రమాణం చేశాడు ద్రుపదడు. నాకు రాజ్యాలు వద్దు రాజభోగాలువద్దు. ఒక్క ఆవునైనా ఇవ్వక పోతాడా అనుకొని పాంచాల రాజ్యం బయలుదేరి వెళ్ళాడు మరురోజు.

ద్రోణుడు పాంచాలరాజ్యం వెళ్ళిన సమయానికి ద్రుపదుడు మద్యం సేవించి నృత్యగానాలలో మునిగివున్నాడు. రాజసేవకులచేత ద్రుపదు నికి ద్రోణుడు పంపిన కబురును ఖాతరుచేయలేదు. ఇకలాభంలేదనుకొని స్వయంగా తానేవెళ్ళాడు.



"ఎవరునీవు" అన్నాడు ద్రుపదుడుమత్తులో

"మిత్రమా! నేను ద్రోణుడ్ని. అపుడే మరచిపోయావా ! నేను కార్యార్థినై వచ్చాను నాకొడుకు అశ్వత్థామ పాలకోసం ఏడుస్తున్నాడు. నీదగ్గర ఒక పాడిఆవును తీసుకువెళదామని వచ్చాను. త్వరగా ఒక మంచిఆవును తెప్పించు." "సమయా సమయాలు తెలియకుండా లోపలికి వచ్చావు. అసలు నిన్నిక్కడకు రానిచ్చినదెవ్వరు" రాజసంగా అన్నాడు ద్రుపదుడు.

"నన్నొకరు రానివ్వవలిసిందేముంది మిత్రమా "

"ఏమిటి మిత్రమా అంటున్నావు ! మతితప్పి మాట్లాడుతున్నావేమో! పిచ్చి బ్రాహ్మణుడా! మహరాజులకు నీవంటి బికారులతో స్నేహమా! అంతస్తు మరిచి మాట్లాడకు వెళ్ళవతలకు " అన్నాడు ద్రుపదుడు. తలరాత సరిలేక అన్నాడో, తలకెక్కిన మత్తులో అన్నాడోగాని ద్రోణుడు మౌనంగా బయటికి వచ్చేశాడు. అవమానంతో కృంగిపోయాడా బ్రాహ్మణుడు. అంతః పురంనుండి బయటకు వచ్చి కోపంగా పాంచాల రాజమందిరాన్ని చూచాడు "ద్రుపదా! నీ అంహం కారానికి తగిన పాఠంచెపుతాను." అనుకొన్నాడు మనస్సులో. కాలుతున్న ఎండలోపడి కాలినడకన ఇల్లుచేరాడు. భార్యాబిడ్డల్ని తీసుకొని బావమరది కృపాచార్యునిఇంటికి హస్తినాపురానికి వచ్చేశాడు.

ద్రుపదుని మదంఅణచగల శిష్యునికోసం ఎదురు చూస్తున్నాడు ద్రోణుడు.

ఇదిలావుండగా ఒకనాడు –

కురుపాండవకుమారులు ఉద్యానవనంలో బంతిఆట ఆడుకొంటు న్నారు. ఆటఆడుతుండగా బంతివెళ్ళి అక్కడేవున్న బావిలో పడింది. కురుకుమారులందరూ బావిచుట్టూచేరి బంగారుబంతిని బయటి కెలా తీయాలో తెలియక దిగాలు పడిపోతున్నారు.

సరిగ్గా అదేసమయానికి నదీస్నానానికివెళ్ళివస్తున్న ద్రోణుడు రాజ కుమారులను చూచి దగ్గరకువెళ్ళాడు. రాజకుమారులందరూ ద్రోణునికి పరిచయమే. ఎలాగంటే తనబావమరిది కృపాచార్యునివద్దనే వారందరూ విద్యాభ్యాసం చేస్తున్నారు.

" ఏమిటి ! ఏం జరిగింది ! "

" బంతి బావిలో పడింది."

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" తీయటం తెలుసా "

" పిల్లలం కదా మాకు చేత కాదు "

" సరే నేను తీసి పెడతాను "

ద్రోణుడు పక్కనేవున్న దర్భగడ్డిని తీసి మంత్రించి బావిలోకి విసిరాడు. అదిబంతిని తీసుకొని పైకి వచ్చింది. కురుకుమారులందరూ ఆశ్చర్యపడుతూ హోయ్ అంటూ గంతులు వేశారు. ఆడుకోండని చెప్పి ద్రోణుడు వెళ్ళి పోయాడు.

కురుకుమారులు అంతఃపురానికి వచ్చీరాగానే భీష్ముని దగ్గరకు వెళ్ళారు.

"తాతయ్యా ! తాతయ్యా ! ఈరోజు మేమొక ఆశ్చర్యాన్ని చూచాం. మా బంతి బావిలో పడితే కృపాచార్యులవారి బంధువు ఒకాయన వచ్చి దర్భపుల్ల బావిలో వేయగానే బంతి పైకివచ్చింది. తాతయ్యా చాలా వింతగా వుందికదూ." అంటూ ఒకొక్కరు ఒకోరకం వింతగా చెప్పారు భీష్ముడికి.

మరునాటి సూర్యోదయాన భీష్ముడు కృపాచార్యులవారింటికి దూతను పంపి విషయం తెలుసుకొని ద్రోణుడ్ని పిలువనంపి,వచ్చిన ద్రోణుని అతిథిమర్యాదలతో ఆదరించి –

ద్రోణవర్యా ! మీ గురించి నేను పూర్వమే విన్నాను. విధి సుకృతంవల్ల మీరు మాఇంటి ఆడబడుచుకి భర్తగాలభించారు. కృపాదేవిని పెంచి పెద్ద చేసింది మా తండ్రిగారైన శంతనులే కదా!

అవును గాంగేయా! మీ గురించి నేనూ ఎంతగానోవిన్నాను. నీదర్శన భాగ్యం నాకీరోజు కలిగింది.

"భరద్వాజా శ్రమంనుండి ఇక్కడకు వచ్చి ఎంతకాలం అయింది? మీరిపుడు ఏంచేస్తు న్నారు? మళ్ళీ ఆశ్రమానికే వెళతారా?

ద్రుపదుని అవమానం దగ్గర నుండి ఆనాటి వర్తమానం వరకూ వివరించి చెప్పాడు ద్రోణుడు.

"ఇకనుండి మీరు మాదగ్గరే వుంటారు. మా కురు పుత్రులందరికీ మీరేశస్త్రాస్త్రగురువులు. మీగురుత్వంలో కురుపుత్రులందరూ వీరులు కావాలన్నదే మా కోరిక. దయ చేసి మా మాటను కాదనకండి. కృపాదేవి భర్తగా మీరు మాకు సన్నిహితులే కాకుండా, పరశురాముని శిష్యులైనందువల్ల



నాకు ఆత్మీయులుకూడా" అన్నాడు భీష్ముడు

ద్రోణుడు మరింక మాట్లాడలేదు.

భీష్ముడు పళ్ళాలనిండా వరహాలు తెప్పించాడు. పట్టుబట్టలు, రత్నాభరణాలు తెప్పించి ఇచ్చి నూర్గురు దాసీ జనాలతో అంతఃపుర మేడలలో ఒకదాన్ని ద్రోణునికి ఇచ్చాడు. ద్రోణుని ఆశ్రయించిన దరిద్రం మళ్ళీ వస్తానని కూడా చెప్పకుండా పారిపోయింది. అశ్వత్థామకిప్పుడు త్రాగినన్ని పాలు. కృపాదేవికిప్పుడు నూరుమంది దాసీజనం. ఇంటి ఖర్చులగురించి ఆలోచించవలసిన అవసరమేలేదు. రాజకుటంబంతోపాటు ద్రోణుని ఇంటికి అన్నీ అవే వస్తున్నాయి.

భీష్ముడు కురుకుమారుల విద్యా స్థలాన్ని కృపాచార్యుల ఇంటినుండి ద్రోణమందిరానికి మార్పించాడు. సామాన్యుడి కొడుకైనా సార్వభౌముని కొడుకైనా గురువులున్న చోటుకి వెళ్ళి చదువుకోవలసిందే! ఆ నాటి గురువుల కిచ్చే గౌరవం ఇది.

## అసూయాద్వేషాలు

పాండవులకూ కౌరవులకూ ఇప్పటినుండే అసూయాద్వేషాలు మొద లయ్యాయి. ఆడేమాటల్లోనూ, ఆడుకునే ఆటల్లోనూ ఒకరంటే మరొకరికి పడటంలేదు. ముఖ్యంగా భీముడికీ దుర్యోధనుడికీ అసలు పడేదికాదు. దుర్యోధనుడికి నోటి దురుసు భీముడికి చేయిదురుసు. కౌరవులందరూ చెట్టెక్కి కాయలు కోస్తుంటే భీముడు ఆచెట్టుని ఊపి అందరూ క్రింద పడేటట్టు చేసేవాడు. నదిలో స్నానానికి వెళితే ఆ చేతితో నలుగుర్ని ఈ చేతితో నలు గుర్ని పట్టుకుని నీళ్ళలో పడేసి ముంచేవాడు. పదిమంది మీద పడ్డా సునాయ సంగా వారందరిని చావబాదేవాడు భీముడు. ధృతరాష్ట్రునికి ప్రతి రోజూ భీమునిమీద ఏదో ఒక ఆరోపణ వస్తూవుండేది. ధృతరాష్ట్రుడు భీముడ్ని మందలిస్తూ వుండేవాడు. ధర్మరాజు పెదనాన్నకు ఏదోఒకరకంగా సర్దిచెప్పే వాడు.

భీముడి ఏనుగు బలం ముందు కౌరవులు కొరగాకుండా పోతున్నారు. దుర్యోధనుడు దుశ్శాసనాదులతో ఆలోచించి ఒక పథకంవేశాడు.

భీమునికి కాళ్ళూచేతులుకట్టి నీటిలోపడవేయించాడు. విషాన్ని పాయసంలో కలిపిత్రాగించాడు. అయినా భీముడుచావలేదు. కౌరవులు నూరుమంది అయినా పాండవులనేమీ చేయలేకపోతుండేవారు. అందుకు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కారణంకూడా ఒకటుంది. యుయుత్సుడు కౌరవులపన్నాగాలన్నీ ముందుగా ధర్మరాజుకితెలియచేసేవాడు. యుక్తవయస్సు రాకముందే కురుపాండవుల్లో ద్వేషాలు పుట్టాయి. ధృతరాష్ట్రుని సమర్థింపుతో పెరిగిపెద్దవవుతూవున్నాయి. అతి పుత్రప్రీతితో కౌరవులను పెంచటమే దీనికికారణం తప్పు విచారించి దండిచకపోవటం మరొక కారణం. ధృతరాష్ట్రుడు చేస్తున్నతప్పు ఇదే. ధృతరాష్ట్రుడి దురదృష్టంకూడా ఇదే అనవచ్చు. తల్లిదండ్రులకు పుత్రప్రేమ సహజమే అయినా కన్నబిడ్డలఅభివృద్ధికీ,ఉత్తములుగా పెరగటానికీ ఆప్రేమ సహకారి కానప్పుడు ఆతల్లిదండ్రులవంటి మూర్ఖులూ,దురదృష్టవంతులూ మరొకరుండరు. కన్నబిడ్డల్ని బుద్ధివంతులుగా తీర్చలేనితండ్రులకు ధృతరాష్ట్రుడు ఒకఉదాహరణ. ధృతరాష్ట్రుడు దృష్టివిషయంలోనేకాదు పుత్రుల విషయంలోనూ గుడ్డివాడే !

## ద్రోణుని గురుకులం

ద్రోణుని గురుకులానికి కురుపాండవులు విద్యార్థులైవచ్చారు. అందరూ గురుపాదాలకు నమస్కరించారు కృపాచార్యులు శాస్త్రోక్తంగా శారదా పూజ చేశారు. అందరూ ధనుర్బాణలనుతీసుకొని నిల్చున్నారు. ఒక్కొక్కరిని పరిశీలించాడు ద్రోణుడు.

"కురుకుమారులారా ! అస్త్రవిద్య పూర్తయినతరువాత నాదొకకోరికను నెరవేర్చాలి. అదేమిటో నేనిపుడేచెప్పను. నాకోరిక ఏదైనాకానివ్వండి దాన్ని తీర్చగలవారు మీలో ఎవరున్నారు ? " అనిఅడిగాడు. అందరూ ఆలోచనలో పడి గుసగుసలాడారు.

"గురుదేవా ! మీకోరికను నేనుతీరుస్తాను."

"ఎవరూ?" అన్నాడు ద్రోణుడు

అంతమందిలో ఆమాట అన్నదెవరో తెలియలేదు ద్రోణుడికి.

"నేను ! అర్జునుడ్ని ! కుంతీపుత్ర మధ్యముడ్ని!"

ద్రోణాచార్యుడు అర్జునుడ్ని కౌగలించుకున్నట్లుగా దగ్గరకుతీసుకొని ఆశీర్వాద పూర్వకంగా అర్జునుని తలనిమిరాడు. తరువాత ఒకమర్రిచెట్టుకి చిటారు కొమ్మన ఒక పక్షిబొమ్మను పెట్టించి శిష్యులందరినీ ఒకరివెనుక ఒకరిని నిలబెట్టాడు.



"కురుకుమారులారా ! ఆ చెట్టుమీదున్న పక్షిబొమ్మ కనబడుతూవుంది కదా! బాణంతో ఆ పక్షితలమాత్రమే తెగకొట్టాలి." అని చెప్పి ముందుగా ధర్మరాజును పిలిచాడు. ధనుర్బాణాలతో ధర్మరాజు ముందుకువచ్చాడు.

" బాణాన్ని గురి పెట్టావా ?"

" పెట్టాను "

" చెట్టు కనిపిస్తున్నదా ?"

" కనిపిస్తున్నది."

" కొమ్మ కనిపిస్తున్నదా ?"

" కనిపిస్తూనే వుంది "

" పక్షి కనిపిస్తున్నదా ?"

" అది కూడా కనబడుతున్నది "

" పక్షి తలకూడా కనిపిస్తున్నదా ? "

" కనిపిస్తున్నది"

"ఇక నీవు వెళ్ళు" అన్నాడు. తరువాత దుర్యోధనుడు, దుశ్శాసనుడు, భీముడు, నకుల సహదేవులు అందరూ ధర్మరాజులాగే చెప్పారు. అర్జునుడ్ని పిలిచాడు ద్రోణుడు. అర్జునుని ఏకాగ్రతను నిశితబుద్ధిని ముందేగ్రహించాడు అందుకే చివరకు పిలిచాడు. వచ్చీరాగానే ద్రోణాచార్యుని పాదాలకు నమస్కరించి ధనుర్బాణాలను కళ్ళకద్దుకొని గురిపెట్టి సిద్ధంగా నిల్చున్నాడు.

" అర్జునా ! చెట్టు కనిపిస్తున్నదా ? "

" లేదు గురువర్యా "

" కొమ్మ కనిపిస్తున్నదా ?"

" లేదు గురువర్యా "

" పక్షి కనిపిస్తున్నదా "

"నాకు పక్షి తలమాత్రమే కనిపిస్తూవుంది"

"అయితే బాణాన్ని లాగి వదిలేయి"

అర్జునుడు విడిచిన బాణం వెళ్ళి పక్షి తలను త్రెంచివేసింది. ద్రోణుడు సంతోషించాడు. అర్జునుడు గొప్ప విలుకాడు అవుతాడని గుర్తించాడు.

ఒకసారి అందరూ భోజనం చేస్తుండగా భీముని చేయి తగిలి దీపం ఆరి పోయింది. భోజనం చేయటం నిలిపివేశారందరూ. అర్జునుడు మాత్రం ఆపలేదు. ఆ సమయంలో అతనికి ఒక విచిత్రమయిన ఆలోచన వచ్చింది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చీకటిలో భోజనం చేసినట్లుగా బాణాలుకూడా వేయవచ్చుకదా ! అని ఆలోచించాడు. అర్జునుడు ఒక్కడే ధనుశ్శాలకు వెళ్ళి చీకటిలోనే సున్నంతో గుర్తులుపెట్టి గుర్తులున్న చోటకు బాణాలు తగిలేట్లుగా సాధన చేస్తున్నాడు. దీన్ని గమనించిన ద్రోణుడు అర్జునుని దగ్గరగావచ్చి "చీకటిలో ఏం చేస్తున్నావు" అని అడిగాడు "వెలుతురులో బాణాలు వేసినట్లుగా చీకటిలో కూడా బాణాలు వేయటం కుదురుతుందో లేదోనని పరీక్షించుకొంటున్నాను" అన్నాడు. అర్జుననికున్న అస్త్రవిద్యాకుతూహలానికి ద్రోణుడు అబ్బురపడ్డాడు. "అర్జునా! చూస్తూవుండు ! నిన్ను జగదేకవీరునిగా చేస్తాను." అన్నాడు. "మాటతప్పరుగా గురువర్యా ! " అన్నాడు అర్జునుడు. " ప్రమాణ పూర్తిగా చెపుతున్నాను నన్ను విశ్వసించు." అంటూ మాటిచ్చాడు ద్రోణుడు.

ఈ విధంగా అర్జునుడు ద్రోణాచార్యునికి దగ్గరయ్యాడు. తగిన శిష్యునికి తగినరీతిలోనే అస్త్రవిద్యల్ని నేర్పదల్చుకొన్నాడు. ప్రత్యేకంగా అర్జునుని కొక్కనికే విద్యారహస్యాలు వ్యూహరచనలు,మహాస్త్రాల ప్రయోగాలు వివరించి చెప్పేవాడు. అర్జునుడు కుడిచేతితోనూ ఎడమచేతి తోనూ ఒకే మాదిరిగా బాణప్రయోగం చేయటం నేర్చుకొన్నాడు.

MOHANPUBLICATIONS.COM

## కర్ణుని విద్యాభ్యాసం

గంగా నదిలో దొరికిన కర్ణుడ్ని దేవుడిచ్చిన బిడ్డగా రాధాదేవి అధిరథుడు ప్రేమతో పెంచుతున్నారు. సూర్యాంశతో పుట్టిన కర్ణుడు స్వయం ప్రకాశవంతు డయ్యాడు. పెరిగి పెద్దవాడైనా రాధాదేవి స్వయంగా అన్నం కలిపి ముద్దలుచేసి నోటికి అందించేది. అంతటి మాతృప్రేమ ఆమెది. ఆడుకునే వయసునుండి బాణాలు సూటిగా వేయటం ఏకాగ్రతగా గురి చూడటం చేసేవాడు కర్ణుడు. "రాజులవిద్యలు మనకెందుకయ్యా!" అనేవాడు అధిరథుడు.

ఇప్పుడు కర్ణుడికి ఇరవైమూడేళ్ళ వయస్సు. బంగారురంగు, తీర్చిన ముక్కు, నల్లని కళ్ళు, నూగుమీసాలతో బలిష్ఠమైనదేహంతో భూలోక మన్మధుడిలా ఉండేవాడు.

భరద్వాజమహర్షికొడుకు ద్రోణాచార్యుడు హస్తినాపురంలోనే అస్త్రవిద్య నేర్పుతున్నాడని తెలిసింది కర్ణుడికి. మంచిముహూర్తాన పండ్లుతాంబూలం తీసుకొని ద్రోణుడిదగ్గరకువెళ్ళి నమస్కరించి అస్త్రవిద్యనేర్పమని అడిగాడు.



"సూతకులస్తునికి మహాస్త్రవిద్యలునేర్పటం కుదరనిపని" అన్నాడు. సూత కులంఅంటే శూద్రులకంటే ఎక్కువ వైశ్యులకంటే తక్కువకులం అన్నమాట! కర్ణునికి చెప్పరానంత బాధకల్గింది. కన్నీళ్ళతో ఇంటికి వచ్చాడు. ఎలాగైనా అస్త్రవిద్యను నేర్చుకోవాలి. కాని ఎలా ! రాత్రంతా ఆలోచిస్తూనే వున్నాడు.

పరశురాముడు గుర్తుకువచ్చాడు కర్ణునికి. కానీ, క్షత్రియలకూ బ్రాహ్మణులకూ తప్ప వేరొకరికి ఆయన అస్త్రవిద్య నేర్పడని కర్ణుడు బ్రాహ్మణ వేషంతో భార్గవాశ్రమానికి వెళ్ళి అస్త్రవిద్య నేర్చుకుంటున్నాడు. కర్ణుడి కుశల బుద్దినీ,పట్టుదలనూచూచి పరశురాముడు ఎంతగానో సంతోషించాడు.

కర్ణుడిసేవలకుమెచ్చి ఎన్నోదివ్యాస్త్రాలను ఉపదేశించాడు. శక్తిసంపన్నమైనది, అమోఘమైనది, ఏ అస్త్రాలకూ సాటిరానిదైన బ్రహ్మాస్త్రాన్ని కూడా ఉపదేశించాడు.

ఒకరోజు పరశురాముడు కర్ణునితొడమీద తలపెట్టి నిద్రపోతున్నాడు. గురువుగారికి గాలివిసురుతూ నిద్రాభంగంకాకుండా సేవచేస్తున్నాడు కర్ణుడు. అంతలో ఎక్కడనుండి వచ్చిందో ఒక 'ఇంద్రకీటకం' కర్ణునితొడకు గాయం చేసింది. బాధనుసహిస్తూ అలాగే గురుసేవలో నిమగ్నమయ్యాడు కర్ణుడు. రక్తంధారగా కారుతున్నా లక్ష్యపెట్టకుండా అలాగే కూర్చున్నాడు. నిద్రిస్తున్న పరశురామునికి రక్తం చల్లగాతగిలి నిద్రమేల్కొనిచూచాడు. కర్ణునికాలినుండి రక్తంకారుతూనేవుంది. ఆశ్చర్యపడ్డాడుపరశురాముడు. "బ్రాహ్మణకులంలో పుట్టినవాడికి ఇంతటిధైర్యం ఏమిటి?" కర్ణునిమీద అనుమానంకలిగింది. "కర్ణా! బ్రాహ్మణునికి ఇంతటి బాధానిగ్రహ శక్తివుండదు. నిజంచెప్పు! నీవు బ్రాహ్మణునివేనా!"

తలవంచుకొని మౌనంగా నిలబడ్డాడు కర్ణుడు. ఏంమాట్లా డితే ఏం జరుగుతుందోనని భయపడ్డాడు. పరశు రాముడు కళ్ళు మూసుకొని దివ్యదృష్ఠితో కర్ణుడు సూతుడని తెలుసుకొన్నాడు.

"నువ్వు సూతునిఇంటివాడవు. బ్రాహ్మణుడనని నాతో అబద్దమాడి అస్త్రవిద్య నేర్చుకొన్నావు. గురుద్రోహివినీవు.

కన్నీళ్ళతో కర్ణుడు పరశురాముని కాళ్ళుపట్టుకొన్నాడు.

" అపరాధంచేశాను మన్నించండి గురుదేవా ! "

" అబద్దంచెప్పాల్సిన అవసరం నీకేమిటి "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



“ చిన్నతనంనుండీ నాకు విలువిద్యమీద అభిమానమెక్కువ. మీ శిష్యులైన ద్రోణాచార్యుల వద్దకు వెళ్ళి బాణవిద్యను నేర్పమని అడిగాను. తక్కువ కులంవాడివి కుదరదన్నాడు. అస్త్రవిద్యాగురువులలో మిమ్ములని మించినవారు ముల్లోకాలలోలేరని తెలుసుకొని అబద్దమాడి మీ శిష్యుడ నయ్యాను. నేను తక్కువ కులంవాడినని తెలిస్తే మీరుకూడా నిరాకరిస్తారని అబద్ధం చెప్పవలిసి వచ్చింది. అంతేకాని అపకార బుద్ధితో నేనీపని చేయ లేదు.” అంటూ మరలా కాళ్ళు పట్టుకొన్నాడు.

పరశురాముడు అంతలోకొంత శాంతించాడు.

“కర్ణా! నీ గురుభక్తిని, విద్యాదాహాన్ని నేను మెచ్చుకొంటున్నాను కానీ శూద్రులకు బ్రహ్మవిద్యలు నేర్పితే సృష్టికి ప్రళయంతప్పదు. బ్రహ్మ జ్ఞానమున్న శాంతమూర్తులకే ఈ దివ్యాస్త్రాలు నేర్పాలని నియమం పెట్టు కున్నవాడ్నినేను. నాదగ్గర నీవెన్నో అస్త్రాలు నేర్చుకొన్నావు. కానీ శక్తివంత మైన బ్రహ్మాస్త్రం మాత్రం ప్రాణాపాయసమయాన నీకు జ్ఞాపకంరాదు. ఇదినాశాపం. నా ఆశ్రమంనుండి నీవిక వెళ్ళిపో!”

కర్ణుడు భార్గవునికి నమస్కరించి మౌనంగా బయటకువచ్చేశాడు. విధిఎదురయినప్పుడు ఎవరుమాత్రం ఏంచేయగలరు.

## ఏకలవ్యుడు

గంగానది తీరాన హస్తినావతి అడవుల్లో హిరణ్యధన్వుడు అనే ఎరుక కులానికి చెందిన ఒక దొరవున్నాడు. ఎరుకలదొరకొడుకు ఏకలవ్యుడు అనేవాడికి విలువిద్య నేర్చుకోవాలని మహా కుతూహలంగా ఉండేది. హస్తినా నగరంలో ద్రోణాచార్యుడనే అస్త్రగురువు బాణవిద్య నేర్పుతున్నాడని విన్నాడు ఏకలవ్యుడు. పుట్టతేనె, వెదురుబియ్యం రకరకాల పండ్లు తీసుకొని ద్రోణుడి వద్దకువచ్చి నేలమీద సాగిలపడి నమస్కారం చేసి తెచ్చినతేనెను, పండ్లను సమర్పించుకొన్నాడు. అప్పుడు ద్రోణుడు –

“ఏంకావాలి ! నీవెవరో నాకుతెలియదు! నేనెవరో నీకు తెలుసా!”“ స్వామీ! మీరు ద్రోణగురువులు కదా!”

“అవును”

“నేను ఎరుకలదొరకొడుకుని. మీదగ్గర బాణవిద్యను నేర్చుకోవాలని ఆశతో ఇక్కడికి వచ్చానయ్యా ! నాకు బాణవిద్య నేర్పండిగురువా ! ”



“ఇక్కడ రాజకుమారులకేగాని వేరొకరికి విద్యనేర్పరు.”

“ ఎందుకని స్వామి ”

“ ఇదిక్కడి నియమం. అంతే !”

“ అలాగా ! నాకు తెలియదుస్వామీ ”

వెనుదిరిగి వెళ్ళబోయాడు ఏకలవ్యుడు.

“నువ్వుతెచ్చిన సామగ్రిని పట్టుకెళ్ళు ” అన్నాడు ద్రోణుడు.

“స్వామీ ! ఎరుకలవాడ్ని. నాదితక్కువకులం కాబట్టి మీశిష్యుల్లోకి నన్నుతీసుకోనన్నారు. కానీ నేనుతెచ్చిన పట్టుతేనె,పుచ్చపళ్ళు,తక్కువకులానివి కాదు. స్వామీ ! గురువంటే దేవుడంటారుకదా ! మీకు నైవేద్యంగా పెట్టటానికే తెచ్చాను. తిరిగి తీసుకెళ్ళలేను. మీరుతీసుకొంటే నాకుఆనందంగావుంటది.” అన్నాడు కన్నీళ్ళతో–

“ సరే ఇక్కడే వుండనీ ”

“స్వామీ నాదొకకోరికవుంది. చెప్పుకోమంటారా అయ్యా !”

“ఏమిటది ? ”

“మీరు నాకు బాణవిద్య నేర్పకపోయినా బాధపడను. మీ పేరు చెప్పుకొని మిమ్మల్ని గుండెలో పెట్టుకొని బాణవిద్య నేర్చుకొంటాను. నాకు అనుమతినివ్వండయ్యా!” దిగులుగా ప్రాదేయ పూర్వ కంగా చేతులెత్తి నమస్కరించాడు ఏకలవ్యుడు.

ఏకలవ్యుని అమాయకతనూ విలువిద్యమీద అతనికున్న ప్రేమనూ, తనమీద అతనికున్న గౌరవాన్నీ, భక్తినీ చూచి ఒక్క క్షణం బాధ పడ్డాడు ద్రోణుడు. “అలాగే నేర్చుకో వెళ్ళు” ద్రోణునికి దూరంగానే నిలబడి చేతులెత్తి నమస్కరించి వెళ్ళిపోయాడు ఏకలవ్యుడు. అడవికి వెళ్ళి ద్రోణుడి బొమ్మను మట్టితో తయారు చేసుకొన్నాడు. ఆ బొమ్మకు కుంకుమతో బొట్టు పెట్టాడు. అడవి పూలతో అలంకరించాడు. తన విల్లు బాణాలను ఆ బొమ్మముందు పెట్టి ద్రోణప్రతిమకు నమస్కరించి విలువిద్యను అభ్యాసంచేయటం మొదలు పెట్టాడు.

“సాధనమున పనులు నమకూరు ధరలోన”

ఎవరికైనా ఏదైనా సాధించాలనే పట్టుదల,స్థిరదీక్ష వుండాలేగాని సాధింపలేనిది ఈ ప్రపంచంలో ఏదీలేదు. కృషివుంటే మనిషి మహాఋషి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అవుతాడు. సత్ప్రవర్తన, చంచలంలేనిమనస్సు, దిగజారుడుస్వభావం లేకుంటే మనిషి సాధించరానిదేముంది.

ఏకాగ్రతో ఏకలవ్యుడు మహావీరుడయ్యాడు. మైలుదూరాన శబ్దంవిని శబ్దం పుట్టినచోటుకి సూటిగా బాణంతోగురికొట్టే వాడు. కళ్ళుమూసుకొని కత్తియుద్ధం చేసేవాడు. ఒకపిడిబాకుని ఆకాశంలోకి విసిరి మరొక పిడి బాకుతో దాన్నిగురికొట్టేవాడు. తనకిన్ని విద్యలు రావటానికి కారణం ద్రోణుని ఆశీర్వాదమే అనినమ్మేవాడు.

నమ్మకంవున్నవారికేగదా! దేవుడైనా, దెయ్య మైనా.

ఒకరోజు కురుకుమారులందరూ కలసి వేటకోసం అడవికి వెళ్ళారు. వెంట వేటకుక్కల్నికూడా తీసుకెళ్ళారు. రాజకుమారులకన్నా ముందు వేట కుక్కలు పరుగెత్తుకెళుతున్నాయి. ‘ భౌ భౌ ’ మంటూ ఒక వేటకుక్క అరుస్తూ పరిగెడుతున్నది. ఎక్కడనుండో ఒకేసారి ఏడుబాణాలువచ్చి అరుస్తున్న కుక్క నోట్లోదూరాయి. మరి అరవకుండా క్రిందపడి ప్రాణాలు వదలింది ఆ వేటకుక్క. అందరూ ఆశ్చర్యపోయారు. ప్రపంచలో ఇంతటి విలుకాడుకూడా ఉంటాడా అని వేటవిడిచి అర్జునుడు బాణాలువేసినవాడి కోసం వెదకటం మొదలుపెట్టాడు.

MOHANPUBLICATIONS.COM

ఒకచోట బాణాలతో తాడిచెట్టుకి మెట్లుకడుతున్న ఏకలవ్యుడ్ని చూచాడు అర్జునుడు. దగ్గరకు వెళ్ళాడు. నల్లగా వున్నాడతను. లేడిచర్మాన్ని మొలకు కట్టుకొని, మెడలో రంగు రంగుల పూసల దండలు వేసుకొని కుందేలు చర్మానికి నెమలి ఈకలుపెట్టి తలకు కట్టుకొని నల్లని బలమైన కండలతో ఉక్కు విగ్రహంలా వున్నాడు.

నీ పేరేమిటి? పలకరించాడు అర్జునుడు.

“నా పేరు ఏకలవ్యుడు.”

“ నా వేట కుక్కకి బాణాలు వేసింది నీవేనా?”

“ అవును ”

“ ఒక్కసారే ఏడు బాణాలు వేశావా ? ”

“ నూరు బాణాలనైనా ఒకేసారి వేయగలను”

“ ఎవరిదగ్గర నేర్చుకొన్నావు ?”

“ ఏమిటి స్వామి ఇన్ని వివరాలడుగుతున్నావ్ ? ”

“ నీ కింతటి విద్య నేర్పిన గురువులను తెలుసుకోవటం తప్పుకాదు కదా!”



“ ద్రోణా చార్యులవారే నా గురువులు ”

“ ద్రోణాచార్యులా ! ”

“ నీకు మా గురువులు తెలుసా !”

“ నేను కూడా వారిదగ్గరే విలువిద్య నేర్చుకొంటున్నాను.”

సరిగ్గా అపుడు చూచాడు అర్జునుడ్ని! అంతవరకూ బాణాలు గురి చూచుకొంటూ మాట్లాడాడు ఏకలవ్యుడు. ద్రోణునిని పేరు వినగానే చేతు లోని బాణాలు పక్కన పెట్టి అర్జునుడ్ని ఒక చెట్టునీడలో కూర్చోపెట్టి తీయ మామిడి పండ్లు ముందుపెట్టాడు.

“తీసుకొండిస్వామి ! మీరు తింటే మా గురువులు తిన్నంతగా నాకు ఆనందం కలుగుద్ది.” అంటూ పక్కనే కూర్చున్నాడు ఏకలవ్యుడు.

అర్జునుడు మధురమైన మామిడి పండ్లను తింటున్నాడేగానీ నోటికి తీపిదనం తగలటంలేదు. ఎందుకంటే ఈ ప్రపంచానికే నిన్ను వీరుడ్ని చేస్తానని మాటిచ్చాడు ద్రోణాచార్యుడు. నిజమేననుకుంటూ ఒళ్ళు విరుచు కొంటున్నాడు తాను. మరి ఈ ఏకలవ్యుడు తనకన్నా గొప్పవిలుకాడు. శబ్దాధారంగా బాణాలువేస్తున్నాడు.

“ నీవెంతదూరం బాణంవేయగలవు ” అడిగాడు అర్జునుడు.

“ఎంతదూరమైనా బాణంవేయగలను.” అన్నాడు ఏకలవ్యుడు.

గొంతునకేదో అడ్డంపడినట్లయింది. అర్జునునికి.

అంతే ! వెళుతున్నా ననిచెప్పి వేటాడటం మరచి హస్తినాపురానికి వచ్చాడు. వచ్చాడేగాని మనసునిండా ఏకలవ్యుడే వున్నాడు. మరునాటి ఉదయం ద్రోణాచార్య మందిరానికి వెళ్ళాడు. ద్రోణుడిముందు రాతి బొమ్మలా నిల్చున్నాడు. అర్జునుడేదో కలతగా వున్నా డని గ్రహించాడు ద్రోణుడు.

“ అర్జునా ! ఏమిటలా వున్నావ్ ! ”

“ నిన్నటి రోజున వేటకి వెళ్ళినపుడు అడవిలో ఒక మహావీరుడ్ని చూచాను.”

“అతను మహావీరుడని నీకెలా తెలిసింది.”

“నాతోపాటు తీసుకెళ్ళిన వేటకుక్క మొరగటం విని ఎక్కడో దూరాన వున్న అతను ఒకేసారి ఏడు బాణాలు వేసి దానినోటిని కుట్టివేశాడు.”

“అలా వేయటాన్ని ‘శబ్దవేది’ అంటారు”

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"అతన్ని వెతుకుంటూ వెళ్ళాను.అతనితో మాట్లడాను. వాడు మీ శిష్యుడేనట!" అక్కసుగా అన్నాడు అర్జునుడు.

"నా శిష్యుడా ! "

"అవును ! మీ శిష్యుడేనట."

పొరపడ్డావేమో అర్జునా ! నాకు తెలియకుండా నా శిష్యుడెలా వుంటాడు. ఏదో పొరపాటు జరిగివుంటుంది." తేలిగ్గా నవ్వేశాడు ద్రోణుడు.

"గురుదేవా ! నన్ను ప్రపంచవీరుడ్ని చేస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట తప్పుతారా !" అంటూ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు అర్జునుడు.

"నీ కిచ్చిన మాట నిలబెట్టుకొంటాను. మళ్ళీ చెపుతున్నాను విను !నిన్ను ఏకైక వీరుడిగా చేస్తాను. రేపటి సూర్యోదయమే మనం అడవికి వెళతున్నాం. ఇక నీవెళ్ళి నిశ్చింతగా వుండు." అని అర్జునుడ్ని పంపివేశాడు.

మరునాటి సూర్యోదయాన అర్జునసమేతంగా ద్రోణాచార్యుడు అడవికెళ్ళాడు.ఎరుకలగూడేనికి దూరంగా మఱ్ఱిచెట్టు కింద కూర్చున్నాడు. అర్జునుడు వెళ్ళి ఏకలవ్యునికి ద్రోణగురువులరాకను తెలియచేశాడు. తనకోసం ద్రోణగురువు తన గూడేనికి వచ్చాడని తెలియగానే ఎగిరి గంతులేశాడు ఏకలవ్యుడు. ఇంటింటికీ వెళ్ళి అందరికీ చెప్పి అందరినీ పిలుచుకొని డోళ్ళు వాయించుకొంటూ కొమ్ముబూరలు ఊదుకొంటూ నీళ్ళబిందెలతో ఎదురు వెళ్ళాడు.

ద్రోణుడు అయోమయంలో పడిపోయాడు. ఏకలవ్యుడు పరుగెత్తుకొంటూవచ్చి ద్రోణుడి కాళ్ళమీద సాగిలపడ్డాడు. తెచ్చిన బందెల నీళ్ళన్నీ గురువు పాదాల మీద క్రుమ్మరించాడు. పూలతో ద్రోణుడ్ని ముంచెత్తివేశాడు. ద్రోణునికేమీ తెలియటం లేదు.

ఏకలవ్యుడు ఆనందంతో గంతులేశాడు. ద్రోణుడు ఏకలవ్యునితో మాట్లాడటానికి ప్రయత్నిస్తూనే వున్నాడు. కానీ దప్పులమోతలో మద్దెళ్ళశబ్దాలలో బాకాలధ్వనిలో కేకలసందడిలో ఏకలవ్యుడితో మాటాడలేకపోతున్నాడు ద్రోణుడు.

ద్రోణుడ్ని ఊరేగించుకొంటూ గూడేనికి తీసుకొచ్చాడు. గూడెంలోని చిన్నా పెద్ద అందరూ ద్రోణుడి కాళ్ళకు తలఆనించి వెళుతున్నారు. అర్జునునికి ఇదంతా అయోమయంగానూ అలవాటులేనిదిగానూవుంది.



"గురుస్వామీ ! నా గూడానికొచ్చారు. నా జన్మకు పండుగ చేశారు. ఏం పనికోసం వచ్చావయ్యా స్వామి !" ద్రోణుని పాదాల ముందు ముంగాలిపై కూర్చుంటూ అన్నాడు ఏకలవ్యుడు.

"నన్ను గురువుఅంటున్నావు ! నేను ఎప్పుడూ ధనుస్సుపట్టుకోవడం కూడా నేర్పలేదు. నేనెలాగురువయ్యానునీకు ?"

ద్రోణాచార్యుడికి మట్టిబొమ్మను తీసుకువచ్చి చూపించాడు. ఆమట్టి బొమ్మ ఎవరిదో తెలియలేదు ద్రోణునికి.

" ఎవరిదీ బొమ్మ ? "

" మీదే స్వామి "

" నాదా ? "

" మీదేనయ్యా ! ఈ పొడుగుముక్కూ, పెరిగినగడ్డం, గుండెలమీద దారం,బాణంలాంటికళ్ళు, ఇది మీబొమ్మేస్వామి. ఈబొమ్మముందే నిలబడి మీపేరు తలచుకొని బాణవిద్యనేర్చుకొన్నాను."

దిమ్మెరపోయాడు ద్రోణుడు. ప్రశ్నార్థకంగా అర్జునుని ముఖంవంక చూచాడు. తలదించుకొన్నాడు అర్జునుడు.

"ఏం స్వామి నమ్మబుద్ధి కావటంలేదా ! నిజంగా చెపుతున్నాయ్యా. మా అమ్మమీద ప్రమాణం. ఈ బొమ్మేనాగురువు. ఈ బొమ్మలోనే మీరున్నారుస్వామి. రాతి బొమ్మలో దేవుడున్నాడని మనమందరం దణ్ణం పెట్టటంలేదా ! రాతి బొమ్మలో దేవుడు ఉన్నట్లుగానే ఈ మట్టి బొమ్మలో మీరున్నారు స్వామి. మీరు నన్ను శిష్యుడు కాదంటే నేనిక్కడే పొడుచుకొని చచ్చిపోతానయ్యా !

ద్రోణుడు కళ్ళుమూసుకొన్నాడు. అర్ధంకానిస్థితిలో పడిపోయాడు. అయోమయమైపోతున్నాడు. ఏకలవ్యుడి గురుభక్తికీ,నమ్మకానికీ, ఏకాగ్రతకూ, పట్టుదలకూ మంచుముద్దలా నిముష నిముషానికి కరిగిపోతున్నాడు. కరిగి నీరైపోతున్నాడు ద్రోణుడు. శిష్యత్వం ముందు గురుత్వం గులకరాయలా వున్నది!

అర్జునుడుమాత్రం గురువుగారినే పరీక్షగా చూస్తున్నాడు. మనసులో మౌనపోరాటం జరుగుతోందిద్రోణునికి ! ఏం చేయాలో ఏం మాట్లాడాలో బోధపడటంలేదు.

"పదవెళదాం" అంటూ లేచాడు ద్రోణుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"అపుడే వెళతావాస్వామి ! మీకోసం పళ్ళు తెప్పించాను. పట్టు తేనె పట్టించుకొచ్చాను. కస్తూరి, కుంకుమపూవు తెచ్చిపెట్టాను. ఆరగించి విశ్రాంతి తీసుకోండయ్యా.

" ఇంకొకసారి మరలా వస్తాను "

" ఎప్పుడొస్తారు "

" విధి సంకల్పించాలి కదా "

" స్వామీ ! మీ దయతో నేను బాణ విద్య నేర్చుకొన్నాను. చదువు నేర్పిన అయ్యవారికి గురుదక్షిణ ఇవ్వాలని మాఅమ్మ చెప్పింది. నన్ను ఏమివ్వమంటారు.

" ఏమిస్తావు ! " తదేకంగా ఏకలవ్యుడ్ని చూచాడు ద్రోణుడు.

" నా ప్రాణాలిస్తాను " నిశ్చలంగా అన్నాడు ఏకలవ్యుడు.

" నీ కుడిచేతి బొటనవ్రేలు ఇవ్వచాలు." తడబడుతూ అన్నాడు ద్రోణుడు. అడిగిందే తడవుగా ఏకలవ్యుడు బొడ్లోవున్న బాకుతో తన కుడిచేతి బొటన వ్రేలిని ఠక్కున నరికివేసుకొన్నాడు. స్థాణువైపోయాడు ద్రోణుడు.

" తీసుకోండిస్వామి " తెగిన బొటన వ్రేలిని పళ్ళెంలో పెట్టి ద్రోణుడి ముందుంచాడు ఏకలవ్యుడు. ద్రోణుడు రాతిబొమ్మలా అయ్యాడు. అర్జునుడు ఏకలవ్యుని కానుకను తీసుకొంటూ గురువుగారివంక కృతజ్ఞతగా చూచాడు.

" ఆనందమయిందా స్వామీ"

ద్రోణుని కళ్ళలో కన్నీళ్ళు నిండి కరుణలేని తన గుండెలమీద పడ్డాయి. ఏకలవ్యుడి తలనిమురుతూ –

"ఏకలవ్యా! నీగురుభక్తి చాలాగొప్పది. నీకీర్తి సూర్యచంద్రులున్నంత వరకూ వుంటుంది." అంటూ బాధగా ఏకలవ్యుని కళ్ళలోకి చూచాడు.

" మీ సంతోషమే నాకువరంస్వామీ "

ద్రోణుడికి ఏకలవ్యుడు హిమాలయమంత ఎత్తుగా కనిపిస్తున్నాడు. శిష్యునిముందు తాను గరికె మొక్కలా అయ్యాడు. తాను అర్చించబడ్డాడో, అవమానింపబడ్డాడో తనకే తెలియటంలేదు. కానీ, చరిత్రలో ఒకమెట్టు క్రిందకుదిగానని మాత్రం తెలుసుకొన్నాడు. బాధగా, మౌనంగా, కదలలేక కదలలేక ముందుకికదిలాడు. వెనుకనుండి ఏకలవ్యుడితల్లిఏడుపు స్పష్టంగా వినిపిస్తూవుంది.



"గురువైనవాడు శిష్యుల అభివృద్ధి కోరుకుంటాడుగాని వ్రేలిని కోరు కోడు.ధర్మదేవత చూస్తూనే వుంటుంది. ఏనాడో ఒకనాడు ఇట్టాగే అన్యాయం గానే పోతాడు." మాతృహృదయం తల్లడిల్లుతూ పెట్టినశాపం ఇది.

వింటూనే ముందుకెళుతున్నాడు ద్రోణుడు. ధర్మదేవత అవమానంతో తనకళ్ళను మూసేసుకొంది.

## విద్యాప్రదర్శనం

కురు పాండవుల విద్యాభ్యాసం సంపూర్తి అయింది. కుమారుల అస్త్రశస్త్ర నిపుణత్వాన్ని ప్రదర్శించటానికి ఏర్పాట్లు చేయించవల్సిందిగా భీష్ముడ్ని కోరాడు ద్రోణుడు.

హస్తినాపురం ప్రక్కన విశాలమైదానంలో కావల్సిన ఏర్పాట్లన్నీ చేయిం చాడు భీష్ముడు. నాలుగుదిక్కులకూ స్వాగత ద్వారాలతో అందరూ చూడ టానికి వీలుగా వేదిక తయారైంది. రంగురంగుల జెండాలతో రంగ రంగ వైభోగంగా సిద్ధంచేశారు.

అశేష ప్రజానీకంతో కళకళ లాడుతూ వుంది ప్రదర్శనాస్థలం. కృపాచార్య అశ్వత్థామలతో ఆచార్య ద్రోణుడు ప్రదర్శనాస్థలానికి వచ్చాడు. దాస దాసీలతో కుంతీ గాంధారివచ్చి ప్రత్యేకస్థలంలో కూర్చున్నారు. వయో వృద్ధుడు బాహ్లికుడు పితామహాభీష్ముడు వచ్చికూర్చున్నారు. విదురుడు సంజయుడుతోడుగా ధృతరాష్ట్రుడు వచ్చాడు. బాహ్లికునికొడుకు సోమ దత్తుడు భూరిశ్రవుడు వచ్చి ఆసీనులయ్యారు.

భేరినినాదాలతో జయజయధ్వానాలతో సందడిగావున్న ప్రదర్శనా స్థలం కృపాచార్యులు సంజ్ఞచేయగానే నిశ్శబ్దంగా అయింది. విద్యా ప్రదర్శనం ప్రారంభమయింది. రకరకాల విన్యాసాలు చకచకా చేస్తున్నారు కురు కుమారులు. జనమంతా చప్పట్లు కొడుతూ కేకలు వేస్తున్నారు. ధర్మరాజు రథయుద్ధాన్నీ,కత్తి యుద్ధాన్ని చూపించాడు. దుర్యోధనుడు గదా యుద్ధాన్ని మల్లయుద్ధాన్ని చూపించాడు. భీముడు మల్లయుద్ధాన్ని, గదా యుద్ధాన్ని చేసి ద్వంద్వయుద్ధానికి దుర్యోధనుడ్ని పిలిచాడు. దుర్యోధనుడు భీముడు గదలు తీసుకొని ద్వంద్వయుద్ధంచేస్తుంటే భూమి అదిరింది. ఆకాశం ఉరుముతున్నట్ల యింది. ఎవరికిఎవరూ తక్కువకాకుండా పోరాడుతున్నారు. మదించిన ఆంబోతుల్లా గుద్దుకొంటూవుండటం చూచిన ద్రోణుడు అశ్వత్థా మను పంపి ద్వంద్వయుద్ధాన్ని ఆపి వేయించాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తరువాత అర్జునుడు రంగప్రవేశంచేశాడు. ఎడమచేతితోనూ కుడిచేతితోనూ బాణాలు వేసిచూపించాడు. కళ్ళు మూసుకొని గురిని కొట్టాడు. అగ్నేయాస్త్రంతో నిప్పుపుట్టించాడు. వారుణాస్త్రంతో వర్షం కురిపించాడు. వాయువ్యాస్త్రంతో గాలిని సృష్టించాడు. చూస్తున్న జనమం దరూ జయ జయధ్వానాలు చేశారు.' హురే హురే' అన్నారు. ముక్కు మీద వ్రేలుపెట్టుకొని ' ఔరా' అనుకొన్నారు.

ద్రోణాచార్యుడు లేచి అర్జునుని అభినందిస్తూ "అర్జునుడంతటి వీరుడు ప్రపంచంలోలేడు. అస్త్రవిద్యలో అర్జునునికి సరిసాటి ఎవరూ లేరు" అంటూ చెబుతుండగా –

"ఆగండి ద్రోణాచార్యా" అంటూ కర్ణుడు వేదికమీదకి వచ్చాడు. భీష్మాది కురుపెద్దలతో సహా అందరూ కర్ణునివంకే చూస్తున్నారు.

" ఏగొప్పతనంతోమీరు అర్జునుడ్ని ప్రపంచవీరునిగా ప్రకటిస్తున్నారో తెల్సుకోవచ్చా ?" ప్రశ్నించాడు కర్ణుడు.

"ఇప్పటివరకూ చూచిన అస్త్రప్రదర్శనం చాలదా "

"ఇంత మాత్రానికే మీరు అర్జునుడ్ని ప్రపంచ వీరునిగా ప్రకటిస్తే అర్జునుడు చూపించిన అస్త్రవిద్యనంతా నేనూ చూపిస్తాను."

" ఏమిటీ వక్ర వాదం" కృపాచార్యునికి కోపంవచ్చింది.

"వక్రవాదం కాదిది! పరాక్రమవాదం ! చూపిస్తాను చూడండి" అంటూ కర్ణుడు అర్జునుడు చేసిచూపించిన అస్త్రనైపుణ్యమంతా అవలీలగా చేసి చూపించాడు. ఒకొక్క అస్త్రాన్ని కర్ణుడు ప్రయోగించి చూపుతుంటే దుర్యోధ నుని తమ్ములు చప్పట్లు కొట్టారు. "వహవా వహవా" అంటూ కేకలు వేశారు. భీముడికి కోపంగావుంది. అర్జునుడికి అవమానంగా అన్పించింది.

"కృపాచార్యా! దమ్ములుంటే అర్జునుడ్ని నాతోద్వందయుద్ధం చేయ మనండి. ఎవరు గొప్పవీరులో ఇక్కడే తెలిపోతుంది" అన్నాడు ఆవేశంగా కర్ణుడు.

ద్వందయుద్ధానికి అర్జునుడు సిద్ధంకాబోతుండగా కృపాచార్యుడు చేయిపట్టుకొని ఆపాడు.

"కర్ణా! నీ అస్త్రవిద్యా ప్రదర్శకు నీకెవ్వరు అనుమతిచ్చారు. ఇది కురుకుమారులకు మాత్రమే పరిమితమైన ప్రదర్శనా స్థలం. అంతేకాకుండా



అర్జునుడు నీతో ద్వందయుద్దానికి సిద్దమే. కానీ క్షత్రియ కుమారులతో కలబడటానికిముందు నీ కులగోత్రాలు ఏమిటో తెలియపర్చు. నీవు రాజ్యమున్న రాజువా? క్షత్రియుడవా! అంతస్తులు మరచి అహం కారంతో నీ అజ్ఞానాన్ని ప్రదర్శించకు." అన్నాడు కృపాచార్యుడు.

సహజకవచకుండలాలతోవున్న కర్ణుడ్ని చూచి గుర్తుపట్టింది కుంతి. అన్నదమ్ములు ఒకరినొకరు సవాలుచేసుకొంటున్నారని తెలియగానే కుంతికి ఒళ్ళంతాచమటలుపోశాయి. గట్టిగా కళ్ళు మూసుకొంది.

కులంపేరు ఎత్తగానే చల్లబడిపోయాడు కర్ణుడు. ఆవేశమంతా ఆవేదనగా మారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. చేతనున్న ధనస్సును కిందపెట్టి బయటకు వెళ్ళటానికి నిశ్చయించుకొని నాలుగు అడుగులు వేశాడు.

అంతలోనే దుర్యోధనుడు పరుగులాంటి నడకతో దూసుకొచ్చాడు. వెళ్ళబోతున్న కర్ణుని చేయి పట్టుకొని అభినందనాపూర్వకంగా నవ్వి గురువులతో ఇలా అన్నాడు.

"కృపాచార్య గురువర్యా ! ద్వందయుద్ధ నీతిలో మిమ్ములను మించిన పండితులెవరూ లేరిక్కడ. మీవంటివారే వీరుల్ని అవమానించటం నాకు బాధగా వుంది. ద్వందయుద్దానికి కావలిసింది వీరత్వమే కాని కులగోత్రాలు కావని నేనంటున్నాను. కులగోత్రాల నెపంతో వీరత్వాన్ని కించపరచే మీ నిబంధనల్ని నేను ధిక్కరిస్తున్నాను. అర్జునుడు క్షత్రియలతోనేగాని మరెవ్వరితోనూ యుద్ధంచేయడా ! మనిషి వీరవిక్రమాలను నిర్ణయించేది కులమే అయితే మరి మీకులం ఏమిటి ?"

దుర్యోధనుడు అనవసర ప్రసంగం చేస్తున్నాడని గ్రహించాడు భీష్ముడు.

"దుర్యోధనా! ఏమిటీ ప్రలాపం ! గురువర్యుల్ని ఎదిరించటమే కాకుండా మమ్ములనూ అవమానిస్తున్నావని నేననుకొంటున్నాను. బ్రహ్మ వంశ పుట్టుకల గురించి నీకేం తెలుసు. నదుల పుట్టుకనూ, బ్రాహ్మణుల జన్మనూ దూషించటం తగనిపని."

"పితామహా ! నేను ఎవరి పుట్టుకల గురించీ విమర్శించటంలేదు. ఇదివీరత్వాన్ని ప్రదర్శించే రంగస్థలం. ఈ రంగస్థలంలోనే ఒక వీరుడ్ని అవమానించడం తగిన పనికాదని నేననుకొంటున్నాను. కృపాచార్య గురువులు కులవిషయం ప్రస్తావించిన కారణంగానే నేనూ కులం గురించి మాట్లాడాను అంతే ! బలమున్నవాడిదే రాజ్యం. రాజ్యమున్నవాడే రాజు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇదేకదా రాజధర్మం! తాతా! రాజులతో మాత్రమే అర్జునుడు యుద్ధంచేస్తానంటే ఈ మహావీరుడ్ని ఇప్పుడే ఇక్కడే రాజునుగా చేస్తాను." అంటూ – ధృతరాష్ట్రుడున్న దిశగా నడిచాడు.

ధృతరాష్ట్రుని అనుమతి తీసుకొని రాజలాంఛనాలు తెప్పించాడు. బంగారు కడవలతో గంగాజలాన్ని తెప్పించాడు. సమస్త హస్తినాపుర ప్రజలారా ! కురుసామ్రాజ్య మంత్రి సామంత దండనాయక పరివ్రాజక సైనికులారా ! అందరూ వినండి. ఈ మహా వీరుడ్ని రాజానుమతంగా అంగరాజ్యానికి రాజుని చేస్తున్నాను." అంటూ కర్ణుని ప్రజాపరిచయం చేశాడు. సమస్త ప్రజా పరిషత్తుకి కర్ణుడ్ని పరిచయం చేస్తూ బంగారు కిరీటాన్ని శిరస్సుపై పెట్టాడు. చేతికి రాజముద్రికను తొడిగాడు. బంగారు ధనస్సును చేతికిచ్చి వేదమంత్రాలతో అంగరాజ్యాన్ని ధారపోశాడు.

"అంగరాజు కర్ణునికిజై!" అంటూ శతకౌరవులూ జయధ్వానాలు చేశారు. కర్ణుడి కళ్ళలో ఆనందాశృవులు నిలిచాయి. జయజయధ్వానాలు వింటూ మైమరచిపోయాడు.

MOHANPUBLICATIONS.COM

"దుర్యోధన రాజకుమారా ! ఈ జన్మమొత్తం నీకు ఊడిగం చేసినా నా ఋణం తీరదు. ఈ ప్రజాపరిషత్తులో నా మానాన్ని కాపాడావు. నన్ను అంగరాజును చేశావు. యువరాజా ! నీవు చేసిన ఉపకారానికి ప్రతిగా నీకొకమాట ఇస్తున్నానువిను.! నాశరీరంలో చివరి రక్తబిందువు వున్నంత వరకూ, ఈ దేహంలో కొన ఊపిరి నిలిచివున్నంతవరకూ నీవు చేసిన ఈ మహోపకారాన్ని మరువను. చెడుఅయినా మంచి అయినా నీతో భాగం పంచుకొంటాను. నా సమస్త శక్తిని నీకోసమే ఉపయోగిస్తానని సమస్త ప్రజామద్యంలో ప్రమాణం చేస్తున్నాను."

కర్ణుడ్ని గాఢంగా కౌగలించుకొన్నాడు దుర్యోధనుడు. అంతలోనే కర్ణుడి తండ్రి అధిరథుడువచ్చి కొడుకును కౌగలించుకొన్నాడు. తండ్రికి పాదాభి వందనం చేశాడు కర్ణుడు. అప్పుడు తెలిసింది అందరికి ! కర్ణుడు సూతుని కొడుకు అని. అంతవరకూ కోపంతోవున్న భీముడు నవ్వుతూ హేళనగా అన్నాడు –

"సూతుడివా నువ్వు ! రథాలుతోలుతూ బ్రతకాల్సిన నీకు మా అర్జునుడితో యుద్ధమా ! వెళ్ళు! వెళ్ళి రథాలు తుడుచుకొంటూ బ్రతుకు. కుక్క సింహాసనంమీద కూర్చున్నంత మాత్రాన సింహంకాజాలదు."



భీముడి మాటలకు బాధపడుతున్న కర్ణుడ్ని సమాధాన పరుస్తూ భీముడ్ని కోపంగా చూచాడు దుర్యోధనుడు. " ఓరేయ్ మొద్దు భీముడా ! కర్ణుడి కులాన్ని ఎగతాళి చేస్తున్నావా ! అసలు నీ కులమేమిటో తెలుసుకొని మాట్లాడు."

భీముడు కోపంతో వెళ్ళిపోయాడు.

చీకటి పడింది.

అంతటితో అస్త్ర ప్రదర్శన ఆగిపోయింది.

దుర్యోధనుడు కర్ణుడ్ని తీసుకొని శతసోదరులతో అంతఃపురానికి దారి తీశాడు. ధర్మరాజు తమ్ముళ్ళతో అంతఃపురానికి వెళ్ళిపోయాడు. కర్ణుని రాకతో దుర్యోధనునికివెయ్యిఏనుగులబలం వచ్చినట్లయింది. రాజుకుంటున్న కురుపాండవ ద్వేషానికి ఆజ్యం పోసినట్టుగా అయింది. కర్ణుడు అంగరాజు అయినందుకు కుంతీదేవి మాత్రం లోలోపల ఎంతగానో సంబరపడింది.

## గురుదక్షిణ

ద్రోణాచార్య గురుకులంలో కురుకుమారుల విద్యాభ్యాసం పూర్తయింది. శిష్యులు అందరినీ పిలువనంపాడు ద్రోణుడు. అందరూ వచ్చి నిల్చున్నారు.

"మీ అందరి విద్యాభ్యాసం పూర్తయింది. నాకు గురుదక్షిణ కావాలి."

"ఏం కావాలో చెప్పండి" అన్నారు అందరూ. "పాంచాల రాజు ద్రుపదుడు నన్ను అవమానించాడు. ఇది జరిగి దాదాపు పదునాల్గు సంవత్సరాలు కావస్తున్నది. ఆనాటినుండి ప్రతీకారంకోసం ఎదురు చూస్తున్నాను. మీ ద్వారా నేను ద్రుపదునికి తగిన బుద్ది చెప్పాలని నిశ్చయించుకొన్నాను. ఆ పాంచాల రాజును ప్రాణాలతో బంధించి తీసుకురండి."

దుర్యోధనుడు తమ్ముళ్ళతో వెళ్ళి సాధ్యంకాక తిరిగి వచ్చాడు. తరువాత అర్జునుడు వెళ్ళి పాంచాల ద్రుపదుడ్ని బంధించి తీసుకొని వచ్చి ద్రోణుడి ఇంటి స్తంభానికి కట్టి వేశాడు. అపుడు ద్రోణుడు నిద్రపోతున్నాడు. కొంత సమయమయ్యాక తీరికగా ద్రోణుడు నిద్రలేచివచ్చి ద్రుపదుడ్ని చూచి హేళనగా నవ్వుతూ –

"ఎవరునువ్వు! ఎక్కడో చూచినట్లుగావుంది. ఓహో! పాంచాల రాజువిగదా నీవు ! ఏమిటిది నా ఇంటి స్తంభాన్ని పట్టుకొని వ్రేలాడుతున్నావ్!

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నిన్ను చూస్తుంటే జాలివేస్తుంది." అంటూ పకపకా నవ్వాడు. మళ్ళీ మళ్ళీ పగలబడి నవ్వాడు.

ద్రుపదుడు అవమానంతో తలవంచాడు.

"ద్రుపద రాజా! అరెరే ! మరచిపోయాను. నీవిపుడు రాజువి కాదు కదా! ద్రుపదుడివి ! వట్టిద్రుపదుడివి మాత్రమే ! ఏం ద్రుపదా ! రాజ్యంపోయి తలకెక్కిన రాజమదం దిగిపోయిందా ! ఇప్పుడైనా నేనెవరో గుర్తు పట్టావా! బ్రాహ్మణుడ్ని! పేదబ్రాహ్మణుడ్ని. ఒకప్పుడు సగం పాంచాలం నాకిస్తానన్నావు కదా ! నేనిపుడు మొత్తం పాంచాలం తీసుకొన్నాను. నేనిపుడు పాంచాల రాజ్యానికి అధిపతిని."

"ఈ ద్రుపదుడు మిమ్మల్ని అవమానించినందుకు వీడిని ప్రాణాలతో విడువద్దు" అన్నారు శిష్యులందరూ ముక్తకంఠంతో.

"నాశనం చేయాలనుకుంటే ఆ నాడే నా దివ్యాస్త్రాలతో పాంచాల దేశాన్ని బూడిద చేసివుండేవాడ్ని. బుద్ధి చెప్పటమే నా ఉద్దేశ్యం. కోరలు తీసిన పాము ఎంతటి బలమైనదైనా ఏమీ చేయలేదు. ద్రుపదుడా ! ఇపుడైనా తెలుసుకో ! స్నేహం గొప్పది." అంటూ స్వయంగా బంధవిముక్తుడ్ని చేశాడు ద్రోణుడు.

" ద్రుపదా ! నీ పాంచాల రాజ్యం గురుదక్షిణగా నేను పొందాను. ఇపుడు పాంచాల రాజ్యం నాది. మిత్రుడవన్న కారణంగా సగం రాజ్యం నీకు దానమిస్తున్నాను. ఉత్తర పాంచాలరాజ్యం నాది . దక్షిణ పాంచాలాన్ని నీవు పాలించుకో. ఇక ముందెప్పుడూ అభిమానవంతుల్ని అవమానించకు." అని ద్రుపదునికి బుద్ధి చెప్పి దక్షిణ పాంచాలానికి పంపించేశాడు.

ద్రోణునికి బహుకాలంగా గుండెలో మండుతున్న ప్రతీకారాగ్ని చల్లబడింది. శిష్యుడైన అర్జునుడ్ని మెచ్చుకొన్నాడు. అర్జునునికి తెలియని ఎన్నో యుద్ధవ్యూహాల గురించి చెప్పాడు. పద్మవ్యూహం, గరుడవ్యూహం, నాగవ్యూహం, శకటవ్యూహం మొదలైన యుద్ధవ్యూహ రచనల్ని చెప్పాడు. మహాస్త్రాల ప్రయోగాలగురించి కూడా చెప్పాడు. ప్రయోగ ఉపసంహారాలు కూడా తెలియ చేశాడు.

"అర్జునా ! ఈ దివ్యాస్త్రాల గురించి ఎవరికీ తెలియదు. పితామహ భీష్ముడు నేను పరశురామ శిష్యులంగనుక మాఇద్దరికి మాత్రమే ఈ



దివ్యాస్త్రాల పరిచయంవుంది. ఇపుడు నీకుతెలిసింది. అకారణంగా అనవసర సమయాలలో అల్పులమీద ఈ మహాస్త్రాలు ప్రయోగించకూడదు." అని చెప్పి అర్జునుడ్ని ఆశీర్వదించాడు.

అర్జునుడు ఎంతగానో పొంగిపోయాడు.

## యువరాజ పట్టం

కురుకుమారుల విద్యాభ్యాసం పూర్తయింది. యవ్వనవంతులయ్యారు. అంతవరకూ భీష్ముడే రాజ్య వ్యవహారాలను చక్కబెడుతూ వచ్చాడు. అప్పటికీ భీష్ముని వయస్సు ఏడువందలకు పైమాటే ! ఆయన ఇఛ్ఛామరణాన్ని తండ్రి వరంగా పొందాడు. కురువంశంకోసం అవిశ్రాంత కృషిచేసిన కర్మయోగి భీష్ముడు. ఆయనకు ఎదురుమాట్లాటంకాని ఎదురునిల్చోవటంకానీ ఎవరికీ సాధ్యంకానిపని.

ఒకనాడు భీష్ముడు ధృతరాష్ట్రునితో ఆలోచించి పాండురాజు పెద్ద కొడుకుయుధిష్ఠిరునికి యువరాజ పట్టాన్ని కట్టటానికి నిశ్చయించు కొన్నాడు. విదురుడు దీనికి సంతోషం వ్యక్తంచేశాడు. విధిలేక ధృతరాష్ట్రుడు కూడా అంగీకరించాడు. ధృతరాష్ట్రునికి దుర్యోధనుడ్ని రాజును చేయాలని వుంది. కానీ భీష్ముని ముందు మనస్సు విప్పగల ధైర్యంలేదు. అందుకే అంగీకరించాడు మంత్రిసామంతులుకూడా భీష్ముని అభిమతానికే మద్దతివ్వ దంతో ధృతరాష్ట్రుడు కూడా సరేననవలసి వచ్చింది.

యుధిష్ఠిరుడు యువరాజు కావటానికి దుర్యోధనుడు మాత్రం అంగీకరించలేదు. తండ్రితోనూ భీష్మునితోనూ అంతఃపురంలో వాదానికి దిగాడు.

"పితామహా ! శాస్త్రనిర్ణయంలో కానీ న్యాయరక్షణలో కానీ నిన్ను మించినవాడ్నిలోకం ఎరుగదని అంటారందరూ ! కానీ పితామహా ! మా విషయంలో నీకు కనికరంలేదు. న్యాయంగా పాండురాజుకంటే పెద్దవాడైన మా తండ్రి ధృతరాష్ట్రుడు ఈ రాజ్యానికి రాజుకావల్సివుండగా గుడ్డివాడు కావటంవల్ల పాండురాజుకి రాజరికాన్ని అప్పగించారు మీరు. మా తండ్రి అంధుడుకాని నేను అంధుడ్ని కాదుకదా ! తాతా ! న్యాయప్రకారం ధృతరాష్ట్ర సుతాగ్రజునిగా నాకు ఈ రాజ్యాధికారం దక్కాలి. ఇది న్యాయం ధర్మరాజు యువరాజు కావటానికి వీలులేదు. దీనికి మేము నూర్గురు సోదరులం అంగీకరించం." తెగవేసి అన్నాడు దుర్యోధనుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ధుర్యోధనా ! రాజ్యం ఎవరికి దక్కాలి అని నేనెన్నడూ ఆలోచించ లేదు. రాజ్యం ఎవరిచేతుల్లోవుంటే ప్రజలు క్షేమంగావుంటారు అని ఆలోచించాను. ఈ హస్తినాపుర సామ్రాజ్య రక్షణ, కురువంశ శ్రేయస్సు నాకు ముఖ్యం. ధర్మజుడే రాజ్య సింహాసనానికి తగినవాడని మంత్రి సామం తుల అభిప్రాయంకూడా. ప్రజాభిమతాన్ని మన్నించటమే మనందరికి శ్రేయస్సు స్వార్థపూరితమైన నీ ఆలోచనలకు స్వస్తి చెప్పి యుధిష్ఠిరునికి సహకరించు." అని చెప్పి దుర్యోధనుడ్ని మందలించాడు భీష్ముడు.

ధృతరాష్ట్రుడు కూడా విధిలేక మౌనమైపోయాడు. పితామహుడ్ని ఎదిరించి మాట్లాడగలదమ్ము అప్పటివరకూ దుర్యోధనునికీ లేదు ధృతరాష్ట్ర నికీ లేదు. భీష్ముడు లేకపోతే హస్తినాపురమే లేదని అందరెరిగిన విషయం. ఏం చేయాలో పాలుపోలేదు దుర్యోధనునికి. ప్రస్తుతానిక మౌనమే శరణ్యం అనుకొన్నాడు.

## దురాలోచన

మంచివాడు తనకష్టాలకు ఏడిస్తే దుర్మార్గుడు ఎదుటివారి సుఖాలకు ఏడుస్తాడు. ధర్మరాజు యువరాజు అయినదగ్గరనుండి దుర్యోధనుడికి నిద్రరావటంలేదు. సరిగ్గా ఇదేసమయంలో గాంధారి సోదరుడూ, దుర్యోధ నుడి మేనమామ అయిన శకుని హస్తినాపురానికి వచ్చాడు. నిప్పుకి నూనె తోడయినట్లుగా దుర్యోధన దుశ్శాసనులకు జతకలిశాడు. దుర్యోధనుడు దుశ్శాసన శకునిలతొ కలసి ఒక పథకం వేశాడు. ఎలాగైనా సరే పాండవు లను మట్టుపెట్టాలి ఈ పని హస్తినాపురంలో జరుగకూడదు. ఆనాటి రాత్రి సమయంలో ధృతరాష్ట్ర మందిరానికి శతసోదరులతో కలసి వెళ్ళాడు.

" తండ్రీ ! నా తమ్ములతో కలసి అడవికెళుతున్నాను."

" వేటాడటానికే కదా ! "

" కాదు ! సోదరులందరితో అక్కడే శాశ్వతంగా ఉండిపోవాలని నిశ్చయించుకొన్నాను. పాండుపుత్రులతో మీరిక్కడే హాయిగా వుండండి." ఖాదా ధ్వనితో అన్నాడు దుర్యోధనుడు.

"అదేమిటి దుర్యోధనా ! అడవులకు వెళ్ళి బ్రతుకవల్సినంత కష్టం ఏమొచ్చింది. నిన్ను ఎవరేమన్నా అన్నారా ! అసలేం జరిగింది." తొట్రు పడ్డాడు ధృతరాష్ట్రుడు.



"ఇంకేం జరగాలి? నాకు దక్కవలసిన సింహాసనాన్ని మీరు ధర్మ రాజుకి కట్టబెట్టారు. వాడి దయతో బ్రతకటం మాకిష్టంలేదు."

"దుర్యోధనా ! ధర్మజుడు నీతిమంతుడు. పాపానికీ అధర్మానికీ భయ పడతాడు. వాడివల్ల నీకు అపకారం జరుగదు." సర్దిచెప్పబోయాడు ధృత రాష్ట్రుడు.

"నీకు వాడిమీదనే అభిమానంవుంది తండ్రీ ! "

"భీష్ముడు,విదురుడు,ద్రోణుడు,బాహ్లికుడు,భూరిశ్రవుడు,కృపుడు అందరూ ధర్మజునే సమర్థిస్తున్నారు. నేనేం చేయగలను. నీవు ఈ రాజ్యానికి రాజువు కావటంకంటే నాకు ఇంకేం ఆనందముంటుంది."

"నేనే రాజుని కావాలనుకుంటే మీకొక మార్గం చెపుతాను. మీరు అంగీకరిస్తే నా మార్గం సులభమవుతుంది."

" అలాగే అంగీకరిస్తాను. అదేమిటో చెప్పు "

"ఇంకొక నెలరోజులలో వారణావతిలో గొప్ప ఉత్సవాలు జరుగు తాయి. ఆ ఉత్సవాలు చూచి రమ్మని పాండవులను అక్కడకు పంపండి చాలు. రహస్యంగా వాళ్ళను అక్కడ మట్టుపెడతాను." మనసులోని మర్మాన్ని బయటవేశాడు దుర్యోధనుడు.

"ఉపాయం బాగానేవుంది. ఈ రహస్యం బయట పడిందంటే భీష్ముని చేతిలో నీకు చావు తప్పదు. జాగ్రత్త ! సమయంచూచి ధర్మజునితో నేనే చెపుతాను. నీ సిద్ధతలో నీవుండు. అనవసరపు ఆలోచనలతో నీవు మనసు పాడు చేసుకోకు దుర్యోధనా." అంటూ ధృతరాష్ట్రుడు దుర్యోధనుని దురాలోచ నకు పరోక్ష సహకారం అందించాడు. కొడుకును మందలించటం మరచిపోయి పుత్రప్రేమకు దాసుడై దాయాదుల కలహానికి దారి చేయబోతు న్నాడు. కులనాశనానికి పునాది వేయబోతున్నాడు ధృతరాష్ట్రుడు. "బుద్ధిః కర్మానుసారిణీ" అంటే యిదే !

ఒకనాటి రోజున విందు బోజనానికి ధర్మరాజును తన మందిరానికి పిలిపించుకొన్నాడు. లేని ప్రేమనునటిస్తూ మాట్లాడాడు. పొగడ్తలతో ముంచెత్తాడు. పెదనాన్నకు తనమీద చాలా అభిమానం వుందనుకొని పొంగిపోయాడు ధర్మరాజు.

"నాయనా ధర్మజా ! నీకో మాట చెప్పాలనుకొని మరచేపోయాను.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వారణావతాన్ని గురించి నేను చాలా విన్నాను. హస్తినాపురంకన్నా అందంగా వుంటుందటగదా ! నిజమేనా ! "

"నేను చూడలేదు పెదనాన్నా ! "

"వచ్చే పూర్ణిమకు అక్కడ ఉత్సవాలు జరుగుతాయట. నీవెళ్ళి అక్కడి రాజకీయ స్థితిగతుల్నీ, ఆచారవిచారాల్నీ, ప్రజలమనస్తత్వాలనూ అధ్యయనం చేసిరావాలి కొంత సమయం పట్టినా పరవాలేదు. ఎలాగూ ఉత్సవాలు జరుగుతాయికదా! తమ్ముళ్ళను కూడా వెంట తీసుకొని వెళ్ళి రా. రాజకార్యమూ అవుతుంది, ఉత్సవాలు చూచినట్లుగానూ వుంటుంది. రాజుఅయినవాడికి దేశస్థితిగతులు ప్రజల అభిరుచులు తెలియటం మంచిది." అన్నాడు ధృతరాష్ట్రుడు.

" అలాగే పెదనాన్నా ! మీ మాట ప్రకారమే వెళతాను."

" మంచిరోజు చూచుకొని వెళ్ళు తమ్ముళ్ళను కూడా తీసుకెళ్ళు."

MOHANPUBLICATIONS.COM

ధర్మరాజు వారణావతికి వెళ్ళటానికి అంగీకరించాడని తెలియగానే దుర్యోధనుడు తనకు అతి నమ్మకస్తుడైన ' పురోచనాచారి' అనే విశ్వకర్మను పిలిపించి అతిత్వరగా ఒకలక్కఇంటిని తయారుచేయటానికి నియమించాడు. కావలసినంత ధనాన్నీ నూరుగుర్రాలనూ ఇచ్చి వారణావతికి పంపించాడు.

పురోచనుడు తననేర్పరులైన శిష్యులతో రేయింబవళ్ళు శ్రమపడి లక్క ఇటుకలతో అందమైన భవనాన్ని తయారు చేసి దుర్యోధనుడికి కబురు పంపాడు.

ఈ దెబ్బతో పాండవుల ఆట కడుతుందని సంతోషంలో వున్నాడు దుర్యోధనుడు. దుర్యోధనుని దుర్మతానికి కర్ణుడుమాత్రం అంగీకరించలేదు. " కుట్రతో, మోసంతో, రాజ్యం సంపాదించుకోవలసిన అవసరం నీ కేమిటి మిత్రమా ! నేనున్నాను కదా! ప్రత్యక్ష పోరాటం చేద్దాం. నాకిటువంటి మార్గం నచ్చదు." అన్నాడు కర్ణుడు.

దుర్యోధనుడు కర్ణునికి సర్ది చెబుతూ "కర్ణా ! నీకిష్టం లేకపోతే ఇందులో నీవు పాల్గొనకు." అన్నాడు.

కర్ణుడు తపస్సు చేసి 'ఆత్మశక్తి' సంపాదిస్తానని అడవులకు వెళ్ళాడు. అక్కడ విభాండక ముని పుత్రుడయిన ఋష్యశృంగ మహర్షికి కర్ణుడు



కనిపించాడు. కర్ణుడ్ని చూస్తూనే మహావీరునిగా గుర్తించాడు. కర్ణుని భార్గవరాముని శిష్యునిగా తెలుసుకొని "నాయనా ! నేనొక యజ్ఞం చేస్తు న్నాను. కానీ జరామన్యుడు అనే రాక్షసుడు నా యజ్ఞాన్ని సాగనివ్వటం లేదు. నీవు రక్షణ కల్పించగలితే యజ్ఞం పూర్తవుతుంది." అనగానే కర్ణుడు "సరే" అంటూ వెళ్ళాడు.

కర్ణుడు 'విజ్ఞానాస్త్రం'తో జరామన్యుడ్ని సంహరించి ఋష్యశృంగ మహర్షి యజ్ఞం పూర్తి చేయించాడు. కర్ణునిసహాయానికి సంతోషించిన ఋష్యశృంగుడు "ఏదైనావరం కోరుకో కర్ణా !" అన్నాడు. అప్పుడు కర్ణుడు "స్వామీ ! ఎంతటి యుద్ధంలోనైనా, ఎవరితోనైనా, ఎదురునిలచి పోరాడ గల ఆత్మధైర్యాన్ని ప్రసాదించండి. అంత్యకాలంలో పరమాత్ముని చూడగలిగే భాగ్యాన్ని నాకుకరుణించండి." అన్నాడు. "తథాస్తు" అని వరమిచ్చి పంపిం చాడు మహర్షి.

కర్ణుడు తనపరాక్రమాన్ని నమ్ముకోవటంవల్లనే ఋష్యశృంగమహర్షిని ఎటువంటి అస్త్ర శస్త్రాలు కోరుకోలేదు. కర్ణుని మనస్తత్వం చాలా విచిత్ర మైనది. ఒక్కొక్కసారి హిమాలయమంత ఎత్తుగా కనిపిస్తాడు. ఒక్కోసారి గులకరాయి అంత చిన్నగా అవుతుంటాడు. ఏదిఏమైనా కుంతికి కన్య ప్రాయాన పుట్టటంవల్ల నీటిపాలయ్యాడు. దుర్యోధనుడితో కలవటంవల్ల నిప్పుపాలయ్యాడు. లోహంతో సహవాసం చేసిన అగ్నిదేవుడుకూడా సుత్తి దెబ్బలు తినాల్సిందేగదా. కర్ణునిజీవితానికి దుర్యోధనుని పరిచయమే లేకపోతె మరొక భార్గవరాముడు అయ్యేవాడేమో! మహోత్తముడైనా దుర్మార్గ సహ వాసం చేస్తే ఏమవుతాడు అని తెలియచెప్పేవారికి కర్ణుడే ఉదాహరణ.

దీనినే " భృంగకీటక న్యాయం" అంటారు

భృంగకీటక న్యాయం అంటే, తుమ్మెద చెట్లమీద వుండే ఆకుపురుగుల్ని తెచ్చి మట్టితో గూడుకట్టి,గూటిలో ఆ పురుగుల్ని పెట్టి మూసివేస్తుంది. ఆగూటి చుట్టూ 'ఝుం....' అంటూ తిరుగుతూవుంటుంది. గూటిలోపల వున్న ఆకుపురుగు తుమ్మెదరూపంతో బయటకొస్తుంది. పండితులు దీనినే భృంగకీటక న్యాయం అంటారు. మనం సహవాస దోషం అంటుంటాం.

ఇదిలా వుండగా -

ధర్మరాజు వారణావతికెళ్ళటానికి తమ్ముళ్ళతో ప్రయాణమయ్యాడు. అక్కడఉత్సవాలు జరుగుతున్నాయి కాబట్టి తల్లినికూడా వెంటతీసుకెళ్ళటానికి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నిశ్చయించుకొని రథాలను సిద్ధంచేయించాడు. విదురునికీ విషయం తెల్సింది.

ధృతరాష్ట్రుడు ధర్మజుని వారాణావతికి పంపించటంలో ఏదోరహస్యం వుందని ఊహించి తనకునమ్మకమైన గూఢచారుల్ని వారాణావతికిపంపి అక్కడ దుర్యోధనుడు లక్కఇంటిని నిర్మిస్తున్న విషయం తెలుసుకొన్నాడు విదురుడు.

నర్మగర్భంగా ధర్మజునికి జాగ్రత్తలు చెప్పాడు విదురుడు.

"ధర్మజా ! వారణావతికి వెళుతున్నావు అక్కడ వున్నంతకాలం ఎప్పుడూ ఆదమరచి నిద్రించకు. అడవినంతటినీ కాల్చేదావాగ్నికూడా భూమిలో దాక్కున్న ఎలుకను చంపలేదు. ఈ విషయాన్ని బాగాగుర్తుంచుకో" అని ముందుప్రమాదం వుందిసుమా ! అని హెచ్చరించినట్లుగా అన్నాడు.

"తండ్రీ నీవంటివారి ఆశీస్సులున్నంతవరకూ మాకు కష్టాలురావు. మీదీవెనలే మాకు శ్రీరామరక్ష." అని నమస్కరించాడు.

ఆ రోజు పాల్గుణ శుద్ధ అష్టమి తిథి. రోహిణి నక్షత్రం.

తల్లినీ తమ్ముళ్ళను తీసుకొని రథం ఎక్కాడు ధర్మరాజు. వారణావతం ప్రవేశిస్తూనే శివదర్శనం చేసుకొని మంచి ముహూర్తాన పురోచనుడు నిర్మించిన 'శివమందిరం' అనే లక్కఇంటిలో ప్రవేశించారు పాండవులు.

విదురుడు మరలా గూఢచారులను పంపి లక్కఇంటి విషయం పూర్తిగా తెలుసుకొన్నాడు. ' కనకవర్మ' అనే సొరంగమార్గాలను నిర్మించే పనివాడ్ని వారణావతికి పంపించాడు విదురుడు. కనకవర్మ ధర్మరాజుని కలుసుకొని లక్క ఇంటి ప్రమాదంగురించి చెప్పి ఎవరికీ తెలియకుండా లక్కఇంటినుండి సొరంగమార్గం నిర్మించటంలో నిమగ్నమయ్యాడు. భీమసేనుడు పగలంతా నిద్రపోయి ఎటువంటి ప్రమాదం రాకుండా రాత్రి సమయంలో కాపలా కాసేవాడు.

ఇలా ఆర్నెల్లు గడిచాయి

ఆనాడు అమావాస్య కృషికార్మికులందరికీ సెలవుదినం. ప్రతి అమావాస్యను పనివాళ్ళందరూ సెలవుదినంగా పాటించటం ఆనాటి ఆనవాయితి.

ఒక బోయ ముసలిది ఐదుమంది కొడుకులతో వచ్చి కుంతీదేవి పెట్టిన అన్నంతిని అక్కడే పడుకొంది. ఆనాటి అర్ధరాత్రి సమయాన



లక్కఇంటికి నిప్పుపెట్టి సొరంగ మార్గంగుండా పారిపోవటానికి నిశ్చయించుకొన్నారు పాండవులు.

అర్ధరాత్రయింది ధర్మరాజు అర్జునుడు నకులుడు సహదేవుడు కుంతీదేవి ముందుగా సొరంగమార్గం చేరుకొన్నారు. భీమసేనుడు అక్కడ గుడిసెలోవున్న పురోచనుడ్ని లక్కఇంట్లోకి లాక్కొచ్చి ఇంటికి నిప్పు పెట్టాడు. పురోచనుడి చావుని ధృఢపర్చుకొని సొరంగ మార్గంగుండా బయటకొచ్చాడు భీమసేనుడు.

పాండవులు వారణావతిని దాటి చాలాదూరం కాలినడకన వచ్చారు. కుంతీదేవి అడవిపొదల్లో నడవలేక పోతున్నది. నకులసహదేవులుకూడా కాళ్ళకు ఎదురుదెబ్బలు తగిలించుకొంటున్నారు. అపుడు భీమసేనుడు –

"అన్నయ్యా ! నేను దేహాన్ని పెద్దదిగా పెంచుతాను అందరూ నా భుజాలపైకి ఎక్కండి " అంటూ అందరినీ భుజానికి ఎక్కించుకొని నడిచాడు. లక్క ఇంటిలో తల్లితో సహ పాండవులు కాలిబూడిదయి పోయారని వారాణావతం అంతా గగ్గోలు పుట్టింది. విదురుడు పంపిన కనకవర్మ ప్రజలకెవ్వరికి కనబడకుండ సొరంగ మార్గాన్ని మూసివేసి హస్తినావతికి వెళ్ళి పాండవులు తప్పించుకొని వెళ్ళిన విషయం విదురుని చెవిలో వేశాడు. సంతోషించాడు విదురుడు. పాండవులు బ్రతికివున్నారని విదురునికి మాత్రమేతెలుసు.

పితామహ భీష్ముడు పాండవుల మరణ వార్త విని చలించిపోయాడు. లక్కఇంటిలో ఆనాటి రాత్రి వసతికోసం తన ఐదుగురు కొడుకులతో పడుకున్న బోయ ముసలిని కుంతిగానూ, ఆముసలిదాని కొడుకుల్ని పాండవులుగానూ భావించారందరూ.

హస్తినాపుర సామ్రాజ్యం ఐదు రోజులు శోకదినంగా పాటించింది.

ఇదిలా వుండగా

పాండవులు మధ్యాహ్నందాటేసరికి హిడింబ వనానికి ప్రవేశించారు. రాత్రి నిద్రలేక పగలు భోజనం లేక అందరూ అలసిపోయి వున్నారు. ఒక చెట్టునీడన సొమ్మసిల్లి పడుకొని నిద్రపోయారు. భీముడు మాత్రం కాపలా కాస్తూనే వున్నాడు.

అది హిడింబవనం. హిడింబాసురుడనే రాక్షసుడు అక్కడ నివాసం వుంటున్నాడు. పాండవుల వాసనను పసిగట్టాడు. తన చెల్లెలు హిడంబను

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పిలిచి "ఇక్కడేదో మానవులవాసన వస్తూవుంది. నీవెళ్ళి వారినిచంపి తీసుకొనిరా!" అనిపంపించాడు.

బలిసిన కండలతో కాపలా కాస్తున్న భీముడ్ని చూచింది హిడింబ. మొదటిచూపులోనే మనసుపడింది. మనువాడితే బాగుండుననుకొంది. "అయ్యారే! ఎంతటి మగవాడీ మనిషి! వీడితో జోడుకడితేనే నా జన్మ సార్థకం." అనుకొని అందాలభామగా తయారై భీముడిదగ్గరకు వచ్చింది.

దేవేంద్ర సములైన సోదరులు, కన్న తల్లి కటిక నేలమీద పడుకొని నిద్రపోవటంచూచి భీముడి మనస్సు పరిపరి విధాల ఆలోచనలలో పడింది. ఆలోచిస్తూ కూర్చున్నాడు. అందాల సుందరిగా తయారై వచ్చిన హిడింబను గమనించలేదు.

"ఓమగరాయుడా ! ఎవరు నీవు ? ఇది హిడింబాసుర వనం. ఇక్కడ మనుష్యలకు ప్రమాదం. తెలుసా ?" అన్నది హిడింబ.

" ఎవరు నీవు ? "

" నేను హిడింబుడి చెల్లెల్ని . నీ మీద ప్రేమవున్నదాన్ని "

" ప్రేమా లేదు గీమా లేదు. వెళ్ళు వెళ్ళు ."

అంతలోనే వచ్చాడు హిడింబుడు. "నరమాంసం నరమాంసం అంటూ సమీపిస్తున్న హిడింబుని మీద కలబడ్డాడు భీముడు. ఇద్దరూ ద్వంద యుద్ధం చేశారు. రాళ్ళతో కొట్టుకొన్నారు.పిడికిళ్ళతో గుద్దుకొన్నారు. పడుకున్న ధర్మార్జునులు లేచారు. భీమ హిడింబుల ద్వంద యుద్ధం చూస్తూ నిలబడ్డారు. అర్జునుడు భీముడ్ని ఉత్సాహపరిచాడు. ఇద్దరూ ముష్టి యుద్ధం చేస్తున్నారు. భీమసేనుడు హిడింబుడి రెండు చేతులూ విరిచి గిరగిరా తిప్పి కొండరాతికి కొట్టి చంపేశాడు.

ధర్మరాజు భీముడ్ని తెగ మెచ్చుకొన్నాడు.

హిడింబ తన అన్న చావును కళ్ళారా చూసింది. కుంతీదేవి వెనుక భయంతోదాగి నిల్చుంది. "నువ్వింకా ఇక్కడే వున్నావా" అంటూ భీమసేనుడు హిడింబ మీదకు వెళ్ళబోయాడు. కుంతీదేవి వారించింది.

"భీమసేనా ! ఆడదాని మీద, అందులోనూ మనసుపడ్డ ఆడదాని మీద చేయి చేసుకొంటావా ! తప్పుగదూ" అన్నది కుంతి.

"అమ్మా ! నేను రాక్షసకులపుదాన్నే అయినా నాకు అపకార బుద్ధిలేదు.



నావల్ల మీకు మంచి జరుగుతుంది. నా అన్నను చంపిన నీ కొడుకుని నాకిచ్చి పెళ్ళిచేయి." అని హిడింబ కుంతీదేవి కాళ్ళమీద పడింది.

కుంతీదేవి వత్తిడితో ధర్మరాజు అంగీకారంతో గాంధర్వ వివాహం చేసుకొన్నాడు భీముడు. "పగలు ఎక్కడ తిరిగినా రాత్రి సమయానికి మీరిద్దరూ మా దగ్గరేవుండాలి." అని నియమం పెట్టాడు ధర్మరాజు. పుత్రుడు కలిగేవరకే హిడింబతో వుండటానికి అంగీకరించాడు. యోగవిద్యకల హిడింబ "అత్తమ్మా ! ఇక్కడికి కొంత దూరంలో శాలిహోత్ర ముని ఆశ్రమం వుంది. ఆ ఆశ్రమంలో ఒక చెరువు వుంది. ఆ చెరువు నీరు తాగినవారికి ఆకలిదప్పుల బాధలుండవు. ఆ ఆశ్రమంలోనే వనమూలికావృక్షాలున్నాయి. ఆ మూలికల్ని తిన్నవారికి ఎండబాధకానీ చలిబాధకానీ దగ్గరకు రావు. మీరు అంగీకరిస్తే మిమ్ములనందరినీ అక్కడికి చేరుస్తాను." అన్నది హిడింబ.

పాండవులందరూ సంతోషించారు.

MOHANPUBLICATIONS.COM

"అంతేకాదమ్మా నాకు భవిషత్తుకూడా తెలుసు. అక్కడికి వెళ్ళిన తరువాత మీరు ఏంచేయాలో ఎక్కడికివెళ్ళాలో నిర్ణయించి చెప్పటానికి ఒకమహర్షి మీదగ్గరకు వస్తాడు. తరువాత కొన్ని రోజులకు నీ కొడుకులకు పెళ్ళిజరుగుతుంది. మళ్ళీ మీకు రాజ్యందొరుకుతుంది." అని సూక్ష్మంగా భవిష్యత్తు చెప్పింది.

కుంతీదేవితో సహ పాండవుల్ని ఒక్కనిమిషంలో శాలిహోత్రుని ఆశ్రమానికి చేర్చింది హిడింబ. శాలిహోత్రముని పాండవులను ఆదరించి ఆతిథ్యమిచ్చాడు. మహిమతోకూడిన నీటిని కడుపునిండుగా త్రాగా రందరూ. ప్రభావపూరితమైన వనమూలికల్ని తిన్నారు. అందరికీ కొత్త చైతన్యం వచ్చింది. హిడింబ గర్భవతియై ఒక మగ శిశువును కన్నది ఆ శిశువుకి ఒక్కటంటే ఒక్కటి వెంట్రుక కూడా తలమీద లేదు. కానీ పుడుతూనే మాట్లాటం మొదలపెట్టాడు. తలమీద వెంట్రుకలు లేవు కాబట్టి ఘటోత్కచుడు అని పేరు పెట్టారు. ఘటోత్కచుడు పుడుతూనే అనేక మాయా విద్యలు నేర్చుకొని పుట్టాడు. ఆ అడవిలోని పిశాచులు,భూతాలు, అన్నీ ఘటోత్కచుని దగ్గరకు వచ్చి చేరాయి. ఘటోత్కచుడు భూతాలరాజు అయ్యాడు.

ఒక రోజున శాలిహోత్రుని ఆశ్రమానికి వేదవ్యాస మహర్షి వచ్చాడు. అందరూ ఆయన కాళ్ళకు నమస్కరించారు. అందరినీ ఆశీర్వదించాడు వ్యాసమహర్షి. "ధర్మజా ! నీకు జరిగిన ఆపద తెలిసి నేనిక్కడకు వచ్చాను.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఎవరికైనా పురాకృత కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. కష్టాలకు చలించని వాడే ధీరుడు. ఇక్కడనుండి మీరు ఏకచక్రపురం వెళ్ళండి. బ్రాహ్మణ వేషంతో జీవించండి. తరువాత మీకు మంచి జరుగుతుంది. శాలిహోత్ర మహర్షి తపోబలంతో నిర్మింపబడిన ఈ సరోవరం నీళ్ళను త్రాగి ఇక్కడి వనమూలికలను తిన్నవారికి ఏ కరమైన దేహబాధలు దగ్గరకురావు. ఈ హిడింబ భారతీదేవి అంశలో పుట్టింది. పోయినజన్మలో ఈమె 'కమలపాలిక' అనే గంధర్వ స్త్రీ. ఈమెకు పుట్టిన పుత్రుడు మహా శక్తికలవాడు. విపత్కర సమయాలలో మీకు అండగావుంటాడు." అని చెప్పి వెళ్ళిపోయాడు వ్యాస ముని. శాలిహోత్రుని ఆశ్రమంలో కొన్నిరోజులు సుఖంగా కాలంగడి పారు. తీరిక సమయాలలో ఘటోత్కచుడు తన మాయా విద్యల్ని చూపించి వినోదం కలిగించేవాడు. నీటిలో నిప్పుని పుట్టించేవాడు. నిప్పులో పూలను సృష్టించేవాడు. రాతిబండలచేత జగడం ఆడించేవాడు. ఇలా కొన్ని రోజులు గడిచాయి.

ఒకనాటి రోజున అందరూ కూర్చుని వుండగా ఘటోత్కచుడు తల్లితో పాటువచ్చి అందరికీ నమస్కరిస్తూ " తండ్రులారా ! మీరు ఏకచక్రపురానికి వెళ్ళాల్సిన సమయం వచ్చింది. నేనుకూడా ఒక మంచిప్రదేశంలో ఒక పురాన్ని నిర్మించుకోవాలని అనుకొన్నాను. కామరూపులైన రాక్షస పిశాచీ గణాలకు రాజునైవుంటాను. నా తల్లిని నాతో తీసుకెళ్ళదలిచాను. మీరు నన్ను మనసులో తలుచుకొంటే చాలు మీ ముందువచ్చి వాలుతాను. నాకు నా తల్లికీ సెలవిచ్చి పంపించండి." అంటూ అందరి దగ్గరా సెలవు తీసుకొని నైఋతి దిక్కుగా వెళ్ళిపోయాడు.

పాండవులు కూడా ఏకచక్రపురానికి ప్రయాణమయ్యారు. ఏకచక్ర పురంలో ఒక బ్రాహ్మణుని ఇంట బ్రాహ్మణ వేషాలు ధరించి బిక్షావృత్తితో కాలంగడుపుతున్నారు. విధి నియమాన్ని మామూలు మనుష్యులేకాదు దేవేంద్రాదులైనా భరించి బ్రతకాల్సిందే! దేవతావరప్రసాదులై పుట్టి, మహా దివ్యాస్త్రాలను పొందిన వీరులైవుండి, యముడంతటివాడితోనైనా పోరాడి నిలువగల ధీరులైన పాండవులు భిక్షాపాత్రలను చేతపట్టి "భవతీ బిక్షాందేహి" అంటూ ఇంటింటికీ తిరుగుతున్నారు. వ్యాస మహర్షి ఆజ్ఞ ప్రకారంగా పుత్రులు తెచ్చిన ఆహార ధాన్యాన్నివండి సగభాగం భీముడికి పెట్టి మిగిలిన సగ భాగంలో అందరికీ వడ్డించేది కుంతీదేవి.



బాధాకరమైన ఇంతటి కష్టంలోకూడా పాండవులు ఏనాడూ దిగులుపడి ఎరుగరు. ఏనాడూ దైవాన్ని నిందించి ఎరుగరు. విధినియమంగా భావించి బ్రతికారు. దుర్బలుడు కష్టానికి భయపడతాడు. సుఖానికి పొంగిపోతాడు. సుఖదుఃఖాలను సమదృష్టితో చూచేవారికి ఏ కష్టమూ బాధకలిగించలేదు. పరమేశ్వరుడంతటివాడు కుభేరునికి మిత్రుడైవుండికూడా బిక్షమెత్తాడు గదా!

ఇదే విధినియమం

విధినియమాన్ని గౌరవించటమే మన పని !

## బకాసుర వధ

ఒకనాడు పాండవులకు ఆశ్రయమిచ్చిన బ్రాహ్మణుని ఇంటిలోపెద్దగా ఏడ్పులు వినిపించటం చూసి కుంతీదేవి వెళ్ళి విచారించింది. వివరాలు తెలుసుకొంది.

MOHANPUBLICATIONS.COM

ఏకచక్రపురానికి దక్షిణాన యమునా నదివుంది. ఆ యమునా నది ఒడ్డున కొండగుహలో 'బకాసురుడు' అనే రాక్షసుడు వున్నాడు. వాడు రాత్రిపూట వూరిమీదపడి దొరికినవారందరినీ చంపి తింటూవుండేవాడు. ఆ వూరిజనమందరూ కలిసి వాడితో ఒక ఒప్పందం కుదుర్చుకొన్నారు. ప్రతి రోజూ ఒక బండి అన్నం,రెండు దున్నపోతులూ, ఒక మనిషినీ వాడికి సమర్పించుకోవాలి. వాడు ఊరుమీద పడటంమానుకోవాలి. ఇదీ నియమం. రోజుకొక ఇంటినుండి వాడున్నచోటుకి ఇవన్నీ పంపాలి.

ఈ రోజు పాండవులున్న ఇంటివారి వంతు వచ్చింది. బకాసురుడికి ఆహారంగాఎవరువెళ్ళాలో తెలియక ఏడుస్తున్నారు. ఆ బ్రాహ్మణ దంపతులకు ఇద్దరు పిల్లలు. పెద్దది ఆడపిల్ల. చిన్నవాడు మగపిల్లవాడు. బకాసురునికి ఆహారంగా నేనువెళతానంటే నేనువెళతాను అని ఒకరిని చూచుకొని ఒకరు ఏడుస్తున్నారు. "ఇంటికి పెద్దవాడ్ని నేనువెళతాను." అంటున్నాడు బ్రాహ్మణుడు. "మీరు లేకుండా నేను బ్రతికి మాత్రం ప్రయోజనం ఏముంది? కాబట్టి నేను వెళతాను" అంటున్నది అతని భార్య. "నేను ఆడపిల్లను ఏనాటికైనా మిమ్మల్ని విడచి వెళ్ళవలసినదానను. కాబట్టి నేనువెళతాను." అంటున్నది కూతురు. మగపిల్లవాడు ఇంకా పసివాడు.

కుంతీదేవి అందరినీ ఓదార్చి "విప్రోత్తమా! విచారించకు నాకు ఐదుగురు కొడుకులున్నారు. వారిలోఒకరిని మీతరుపున పంపుతాను.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వాళ్ళకు యోగవిద్యలుతెలుసు. బకాసురునిచంపివస్తారు. ఈవూరికిపట్టినపీడ తొలగిపోతుంది." అని మాట ఇచ్చి భీమునికీవిషయంచెప్పి సిద్ధంచేసింది.

అన్నపుబండిసిద్ధమయింది. పిండివంటలు నేతికుండలు పరమాన్నాలు బండిలోపెట్టారు. బండినెక్కి బయలుదేరాడుభీముడు. వూరువదలి బకాసురునిదగ్గరకు వెళ్ళేలోపుగా బండిలోని అన్నం పిండివంటలూ మొత్తం తినేశాడుభీముడు. బకాసురుడ్నిచంపటానికి భీమునిపంపించినతరువాత ధర్మరాజు ఏంజరుగుతుందోనని భయపడుతూకూర్చున్నాడు. కుంతీదేవి భీమునిబలం గురించి ధర్మరాజుకిలాచెప్పింది.

"ధర్మజా! భీముడుపసిపిల్లవాడుగావున్నప్పుడు ఒకసారి నాఒడిలోనుండిజారి ఒక బండమీదపడ్డాడు. ఆబండ పిండిపిండిగాపగిలిపోయింది. దుర్యోధనుడు భీముని కాళ్ళుచేతులుకట్టి నీటిలోపడవేసినపుడు నాగదేవతలు నీతమ్ముడికి నాగలోకపు దివ్యఔషధాన్ని త్రాగించి పంపించారు. ఆదివ్య ఔషధపు మహిమవల్ల వెయ్యిఏనుగుల బలం సిద్ధించింది. ఇటువంటి బకాసురుడు ఒక్కడుకాదు వందమందివచ్చినా భీముడుచంపివేస్తాడు. నీవేమీ విచారించకు." అంటూ ధైర్యంచెప్పింది.

బకాసురునికీ భీమునికీ పెద్దగొడవే జరిగింది. భీమునిమీదకు లంఘించిన బకాసురుడ్ని పిడిగుద్దులు గుద్దాడుభీముడు. వాడిఎముకల్ని పటపట విరిచివేశాడు. నడుంవిరగగొట్టాడు. భీమునిదెబ్బలకు బకాసురుడు నెత్తురుకక్కాడు. భయంకరంగా అరుస్తూ ప్రాణాలువిడిచాడు. వాడిశవాన్ని లాక్కొచ్చి వూరిముందుపడవేసి ఇంటికి చేరుకొన్నాడుభీముడు.

కుంతీ ధర్మరాజు సంతోషించారు. ఇంటిబ్రాహ్మణుడు రకరకాల పిండివంటలువండి భీమునికి తినిపించి సంతోషించాడు. ఆనాటితో ఏక చక్రపుర ప్రజలకు పట్టినశని తొలగిపోయింది. భీమునిచూడటానికి వూరి జనమంతా తండోపతండాలుగా వచ్చారు. పొగిడారు. ఆశీర్వదించారు. నమస్కరించారు. మంత్రసిద్ధిగల బ్రాహ్మణుడనుకొన్నారు.

అప్పటికి పాండవులు ఏకచక్రపురానికివచ్చి ఆరునెలలయింది.

ఒకనాడు పాండవులున్న ఇంటికి ఒకబ్రాహ్మణుడు భోజనార్థిగా వచ్చాడు. భోజనా నంతరం కుంతీదేవి "మీరెక్కడకువెళ్ళాలి." అనిఅడిగింది. ఆ బ్రాహ్మణుడు "అమ్మా! దక్షిణపాంచాలరాజుద్రుపదుడు పాండురాజు కొడుకైన అర్జునుని అల్లునిగా పొందగోరి అగ్నిదత్తయైన ఒకకూతుర్ని



పొందాడు. పాండవులు లక్కఇంటిలో మరణించారని తెలిసిన ద్రుపదుడు స్వయంవరం ఏర్పాటు చేశాడు. పాంచాలరాజపుత్రికాస్వయంవరం చూడటానికేవెళుతున్నాను. రాదలుచుకొంటే మీరందరూ కలిసివెళదాంరండి!" అన్నాడు ఆ బ్రాహ్మణుడు.

## ద్రౌపదీదేవి

ద్రోణునివల్లపరాభవంపొందినద్రుపదుడు ఉత్తరపాంచాలరాజ్యాన్ని పోగొట్టుకొని చాలాపరితపించాడు. ఎలాగైనా ద్రోణుడిమీద ప్రతీకారం తీర్చుకోవలసిందేనని ఆలోచించాడు. అర్జునునిపరాక్రమం స్వయంగా చూచాడు. తాను ఆనాడు ఏ అర్జునునివల్ల పరాభవంపొందాడో ఆ అర్జునుడే తనవాడు కావాలని ఆలోచించాడు. ఆలోచించగా ఆలోచించగా ఒక ఉపాయం తట్టింది. 'పుత్రకామేష్టియాగం'చేసి ద్రోణునిచంపగల్గిన కొడుకునీ, అర్జునుని వరించగల కూతుర్నీ పొందటానికి యాజుడు ఉపయాజుడు అనే మునుల ఆధ్వర్యంలో యాగంచేశాడు. అగ్నిదేవుడుసంతృప్తుడయ్యాడు. ద్రుపదుని కోరికప్రకారం మహాబలశాలియైనకొడుకూ అతిలోకసౌందర్యవతియైనకూతురూ యజ్ఞకుండంలోనుండినడుచుకొంటూవచ్చారు. కొడుక్కి 'దృష్టద్యుమ్నుడు' అనిపేరుపెట్టాడు. నీలవర్ణసుందరియైన కూతురికి 'కృష్ణాదేవి' అని పేరుపెట్టాడు. కృష్ణాదేవి ద్రుపదుని కూతురుకావటంవల్ల 'ద్రౌపది' అనీ, పాంచాల రాజకుమార్తె కావటంవల్ల 'పాంచాలి' అనీ పిలుస్తుండేవారు.

ద్రుపదునికి ఇంతకుముందే ఒకకొడుకున్నాడు. అతనిపేరు శిఖండి. ఆడ మగ కాని పేడివానిగా పుట్టాడు. కానీ మగవానిగానేపెంచి పెళ్ళిచేశాడు ద్రుపదుడు. పెళ్ళిజరిగినతరువాతతెలిసింది పురుషుడుకాదని ! శిఖండి తుంబురుని దయవల్ల స్త్రీత్వాన్ని పోగొట్టుకొని పురుషత్వాన్నిపొందాడు.

ద్రౌపది త్రిభువనసౌందర్యవతిగాజన్మించింది. తెల్లని పెద్దపెద్దకళ్ళు, పొడవైనశిరోజాలు, తీర్చిదిద్దినట్లుండే పొడవైనముక్కు, స్త్రీలు సహితం అసూయపడి ఆరాధించే సౌందర్యం ఆమెది. ద్రౌపది నవయౌవ్వనవతిగానే ద్రుపదునికి లభించింది. ఇంతటి సౌందర్య దేవతకు వివాహంచేయటానికి ఎంతో ఆలోచిస్తున్నాడు ద్రుపదుడు.

ఎందుకంటే, అర్జునుడ్ని అల్లుడుగాపొందటంకోసమే ద్రౌపదిని పొందాడు. కానీ వారణావతంలో లక్కఇంటిలో పాండవులందరూ మరణించారని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



విని చాలాదుఃఖించాడు. అయితే అర్జునుడంతటి మహా వీరుడు మాత్రమే బాణంతో ఛేదించగల మత్స్యయంత్రాన్ని తయారుచేయించి ద్రౌపదీస్వయం వరాన్ని నలుమూలలా చాటించాడు. పాండవులు ఎక్కడో ఒకక్కడ బ్రతికి వుంటారని ద్రుపదుని ప్రగాఢనమ్మకం.ద్రౌపదీ స్వయంవర నిమిత్తంగానే తల్లిఅనుమతితో పాంచాలనగరం వచ్చారు పాండవులు. పాంచాలనగరం సర్వశోభాయమానంగా అలంకరింపబడింది. రంగు రంగుల పతాకాలతో, మామిడితోరణాలతో, కర్పూరపుముగ్గులతో, అపర వైకుంఠంలావుంది.

అదిరోహిణీనక్షత్రయుక్త శుక్లపక్ష పుష్యమాసం.

పాండవులు స్నానాదికాలుముగించి వీబూదిధరించి స్వయంవర మండపానికి వచ్చారు. ఎందరెందరో రాజులు సుఖాసనాలలోకూర్చుని తీరికగా మాట్లాడు కొంటున్నారు. దుర్యోధనుడు, కర్ణుడు, శల్యుడు, జరా సంధుడు, శిశుపాలుడు, విరాటుడు, కృతవర్మ, కృష్ణుడు, బలరాముడు, జయద్రధుడు, సుశర్మ, భగదత్తుడు, మొదలైనరాజులున్నారు. కేవలం స్వయం వరంచూడటానికిమాత్రమేవచ్చినవారూవున్నారువీరిలో.

దృష్టద్యుమ్నుడు నీలవర్ణసుందరిద్రౌపదినితీసుకొని స్వయంవర మండపానికొచ్చాడు. ద్రౌపదికి రాజులందరినీ పేరుపేరునా పరిచయం చేశాడు. చేతికివరమాలనిచ్చి రాజుల నందరినీ ఉద్దేశించి ఇలాఅన్నాడు.–

"మా ఆహ్వానాన్నిమన్నించి ఈస్వయంవరానికివిచ్చేసిన సమస్త వీరులకూ పాంచాలప్రభువులతరుపునా, పాంచాలప్రజలందరితరుపునా అనేక శుభవందనలు.! ఇక్కడొకమత్స్యయంత్రంవుంది. మంత్రప్రభావంవల్ల పైభాగాన ఒకచేపతిరుగుతూవుంది చూచారా! ఆచేపను క్రిందవున్ననీటిలో చూస్తూ శివశక్తిప్రభావితమైన ధనస్సును ఎక్కుపెట్టి ఐదుబాణాలతోదాన్ని కొట్టాలి. ఎవరుఈమత్స్యయంత్రాన్నిఛేదిస్తే వారిని నాచెల్లెలువరిస్తుంది."

రాజులందరూ ఒకొక్కరుగా ప్రయత్నిస్తున్నారు. చేతగాక సిగ్గుపడుతూ తిరిగివస్తున్నారు. శిశుపాల జరాసంధ శల్యులు పరాభవాన్నే అనుభవించారు. కర్ణుడులేచివచ్చి ధనస్సును అవలీలగాఎత్తి బాణాలనుతీసుకొని గురిపెట్టబోతుండగా "సూతకులంవాడిని నేను వరించను" అన్నది ద్రౌపది. విల్లు బాణాలను ప్రక్కనపెట్టి ఇవతలకు వచ్చేశాడు కర్ణుడు. తరువాత ధుర్యోధనుడు వెళ్ళి భంగపడి తిరిగివచ్చాడు.



దుర్యోధనుని భంగపాటుచూచి బలరాముడు కృష్ణుడితో "తమ్ముడూ! ఈ మత్స్యయంత్రం సంగతేమిటో నేను చూస్తాను." అన్నాడు. కృష్ణుడు వారించాడు. "అన్నయ్యా ! మనం మత్స్యయంత్రాన్ని కొట్టటంకోసంరాలేదు. కేవలం ప్రేక్షకులంమాత్రమే! ఏం జరుగుతుందోచూద్దాం" అన్నాడు కృష్ణుడు.

స్వయంవరానికి వచ్చినవీరులందరూ అవమానంతో సిగ్గుపడి కూర్చున్నారు. మిగిలినవారెవ్వరూ ముందుకురావటంలేదు. ఏంచేయాలో తోచలేదు దృష్టదుమ్యునికి. "మహాజనులారా ! క్షత్రియులు మాత్రమేకాదు, బ్రాహ్మణులు, వైశ్యులు కూడా ప్రయత్నించవచ్చు మీలో ఎవరైనావీరులుంటే వచ్చి మత్స్యయంత్రాన్ని ఛేదించవచ్చు."

బ్రాహ్మణసమూహంలో అప్పటివరకూ వేచివున్న అర్జునుడు అన్న అనుమతితో ముందుకొచ్చాడు. ధనుర్బాణాలకు నమస్కరించి, బాణం ఎక్కుపెట్టి అవలీలగా –మత్స ్యయంత్రాన్ని ఛేదించాడు అర్జునుడు. బ్రాహ్మణులందరూ జయజయద్వానాలుచేశారు. మహామహావీరులవల్లకూడా కాని దాన్ని మా బ్రాహ్మణుడు చేశాడు. అంటూ ఎగురుతూ నాట్యంచేశారు. క్షత్రియులందరికీ అవమానం అనిపించి అర్జునునితో యుద్ధానికిదిగారు. భీమసేనుడు సహాయంగానిలబడ్డాడు. అంతలో కృష్ణుడువచ్చి రాజకుమారులందరికీ సర్దిచెప్పి శాంతింపజేశాడు.

మత్స్యయంత్రాన్ని ఛేదించింది అర్జు నుడేనని కృష్ణునికి తెలుసు.

పాండవులు తామెవరో తెలియపరచకుండా ద్రౌపదీదేవిని తీసుకొని రథమెక్కి ఏకచక్రపురానికి వచ్చారు. అపుడు ఆసమయంలో కుంతీదేవి వంటిఇంటిలోవుంది. పాండవులు ద్రౌపదితోసహా ఇంటిబయటనే నిల్చుని వున్నారు.

" అమ్మా ! ఈరోజుమేము ఒక ప్రత్యేకమైన భిక్షను తీసికొచ్చాం ! "

" తెచ్చినదాన్ని మీరందరూ సమానంగా పంచుకోండి."

పాండవులు తెల్లబోయారు. కుంతీదేవి బయటకొచ్చి చూచింది. ధర్మరాజు జరిగిన విషయమంతా తల్లికి వివరించాడు. నోరుజారినందుకు కుంతీదేవి చాలాబాధపడింది. అప్పటికే ప్రొద్దుపోవడంవల్ల అందరూ భోజనాలు చేశారు. పాంచాలనగరం గురించి దుర్యోధన, కర్ణ, శల్య,సైంధవ, శిశుపాల, రాజులపరాభవాల గురించీ మాట్లాడుకొంటున్నారు. దృష్టద్యుమ్నుడు మారువేషంలో పాండవులను అనుసరించి వచ్చాడు. పాండవుల

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇంటికొచ్చి వారుమాట్లాడుకొనే మాటలన్నీవిన్నాడు. వీరు పాండవులేకాని బ్రాహ్మణులు కాదని తెల్సుకొని వెళ్ళి ద్రుపదునికి విషయమంతాచెప్పాడు. ద్రుపదుడు మహానంద భరితుడయ్యాడు.

మరునాడు దాసదాసీజనాన్ని తీసుకొని పురోహితుల్ని వెంటబెట్టుకొని ఏకచక్రపురానికి వచ్చి పాండవులను గౌరవపూర్వకంగా పాంచాలనగరానికి తీసుకొచ్చాడు. ద్రౌపదిని సశాస్త్రయుక్తంగా అర్జునునికిచ్చి పెళ్ళిచేయటానికి సుముహూర్తం నిర్ణయించాడు. ధర్మరాజుతో ఈ విషయం చెప్పాడు.

అపుడు ధర్మరాజు "ద్రుపదరాజా ! మాఅమ్మ కుంతీదేవి ద్రౌపదిని ఐదుగురూ కలిసి సమంగా పంచుకోమనిచెప్పింది. ఆమె ఈమాట ఎందు కన్నదో మాకుతెలియదు. అమ్మమాటంటే మాకుదైవవాక్యం. దైవాన్ని అయినా ఎదిరిస్తాంకానీ మా అమ్మనెదిరించం. వివాహనికి ముందుగా మీరు మా అమ్మను సంప్రదించండి" అన్నాడు.

ధర్మరాజుమాటలకు తలపట్టుకొన్నాడు దృపదుడు.

"నాయనా ధర్మజా ! లోకవిరుద్ధంగాఒక స్త్రీని ఐదుగురు పంచుకోవట మేమిటి?రాజలోకమంతా నవ్వుతారు. ఒకపురుషునికి నూర్గురు భార్య లుంటారేమోగాని ఒక స్త్రీకి ఐదుగురుభర్తలుండటం లోకవిరుద్ధంకాదా!"

ద్రుపదుడు సందిగ్ధంలో పడ్డాడు.

అంతలో వ్యాసమహర్షి అక్కడకు వచ్చాడు. అందరూ ఆయనకు పాదాభివందనం చేశారు. ద్రుపదుడు ద్రౌపదీవివాహసమస్యను వ్యాసునికి విన్నవించాడు. అపుడు వ్యాసుడు "ద్రుపదా ! ద్రౌపదీదేవి గతజన్మవృత్తాంతం చెబుతాను విను." అంటూ ద్రౌపదీ పూర్వజన్మ వృత్తాంతం చెప్పటం మొదలు పెట్టాడు.

## ద్రౌపది పూర్వజన్మ

ఈ ద్రౌపదీదేవి 'మౌద్గల్యుడు' అనే మహర్షికి ధర్మపత్ని. పేరు 'ఇంద్రసేన' మౌద్గల్య మహర్షి కుష్ఠురోగపీడితుడై దుర్గంధదేహంతో బాధపడు తుండేవాడు. అతని ధర్మపత్ని ఇంద్రసేన మహాపతివ్రత. రోగిష్ఠిభర్తకు సదాసేవలుచేస్తూ అనురాగంతో చూచుకొంటూ వుండేది. భర్త సగంతిని వదిలివేసిన భోజనంమాత్రమే భుజిస్తుండేది. ఒకనాడు భార్య సహనాన్ని



అనురాగాన్ని గమనించిన మౌద్గల్యమహర్షి కరగిపోయాడు. "ఇంద్రసేనా! నీ నిష్కళంకమైన పతిభక్తికి సంతోషించాను. నీకేదైనా వరం ఇవ్వాలనివుంది. కోరుకో ! నా తపోశక్తితో నీ కోరిక తీరుస్తాను" అన్నాడు మౌద్గల్య మహర్షి.

"స్వామీ ! భర్త అనురాగానికన్నా భార్యకు మరొక వరమెందుకు ? మీ అనురాగమే నాకు కావాలి. మీరు నవయౌవ్వనులై ఆరోగ్యవంతులై నా శారీరిక కోరికల్ని తీర్చండి" అన్నది ఇంద్రసేన. మౌద్గల్యుడు తన తపస్సునంతా ధారపోసి నవయౌవ్వనాన్ని పొంది ఆరోగ్యవంతుడై ఇంద్ర సేనకు శారీరిక సుఖాలనిచ్చాడు. కానీ ఇంద్రసేన సంతుష్టురాలు కాలేదు. మౌద్గ ల్యుడు ఇంద్రసేనపై కోపగించుకొని అడవికివెళ్ళి తపస్సుచేస్తూ బ్రహ్మ లోకాలకు వెళ్ళిపోయాడు.

ఇంద్రసేన తీరని కోరికలతో మరణించి కాశిరాజుకుమార్తెగా జన్మిం చింది. నవయవ్వనవతియై చాలాకాలంవరకు అవివాహితగానే వుండి పోవాల్సివచ్చింది. శివునివల్ల వరంపొందగోరి తపస్సు చేసింది. కొంత కాలానికి పరమశివుడు ప్రసన్నుడై ప్రత్యక్షమయ్యాడు. "పతిందేహి! పతిదేహి! పతిందేహి ! పతిందేహి ! పతిందేహి!" అని ఐదుమార్లు శివుడ్ని కోరుకొంది.

"కాశీరాజపుత్రీ ! పతిందేహి అని ఐదుమార్లు అడిగావుకాబట్టి వచ్చేజన్మలో నీకు అమితబలాఢ్యులూ,వీరులూ అయిన ఐదుమంది భర్తలుగా లభిస్తారు. పరమసాధ్వివై ఐదుమంది భర్తలతో సమస్త శరీరసుఖాలు పొందుతావు." అని వరమిచ్చి అంతర్ధానమయ్యాడు పరమ శివుడు.

కాశీరాజపుత్రి మరుజన్మకోసం నిప్పులలోదూకి దేహాన్ని త్యాగం చేసింది. ఆనాటి ఇంద్రసేనయే నీకు కూతురుగా పుట్టింది ఇది ఈశ్వర సంకల్పం. కాబట్టే పుత్రకామేష్ఠియాగఫలంగా అగ్నిదేవునివల్ల నవయవ్వ నవతిగా నీకు లభించింది. పాండుపుత్రులు ఐదుగురకూ నీ కుమార్తెనిచ్చి వివాహంచేయి." అని ద్రౌపది పూర్వజన్మ వృత్తాంతాన్ని ద్రుపదునికి వివరిం చాడు వ్యాసమహర్షి.

## పాండవ వివాహం

ద్రౌపదీవివాహానికి ముహూర్తం నిర్ణయింపబడింది. వివాహ సిద్ధత లన్నీ జరుగుతున్నాయి. అప్పటికి ధర్మరాజు వయస్సు 29 సంవత్సరాలు. భీమసేనునికి 28 సంవత్సరాలు. అర్జునుని వయస్సు 27 సంవత్సరాల 4

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నెలలు. కవలలైన నకులసహదేవులకు 26 సంవత్సరాలు. ద్రౌపది నవయవ్వనవతిగానే జన్మించిందికాబట్టి దాదాపుగా 20 సంవత్సరాల వయస్సు వుండవచ్చు !

ద్రౌపది వివాహం ఐదురోజులు జరిగింది. మొదటిరోజు ధర్మరాజుతో, రెండవరోజు భీమసేనునితో, మూడవరోజు అర్జునునితో, నాల్గవరోజు నకులునితో, ఐదవరోజు సహదేవునితో వివాహమహోత్సవం జరిగింది. ఒకేకన్యను ఐదుసార్లు కన్యాదానం చేశాడు ద్రుపదమహారాజు. సురసుందరియైన ద్రౌపదితో పాండవులు స్వర్గసుఖాలు అనుభవిస్తున్నారు. మాటనేర్పరియైన ద్రౌపది ఐదుగురునీ అలరిస్తూ కుంతీదేవికి సేవలు చేస్తూవుంది. పాండవులు పాంచాల నగరంలో ద్రుపదరాజు కూతురు ద్రౌపదిని స్వయంవరంలోగెల్చి వివాహం చేసుకొని ద్రుపదుని ఇంట్లోవున్నారని అందరికీ తెలిసిపోయింది. అలాగే హస్తినాపురానికి కూడా తెలిసిపోయింది. భీష్మ విదుర ద్రోణులు సంతోషించారు. పైపైకి దృతరాష్ట్రుడు సంతోషాన్ని నటించాడు. దుర్యోధనునికి నిప్పుత్రొక్కినట్లుగావుంది. లక్క ఇంటి ప్రయత్నం ఎలావిఫలమయిందో తెలియక రుసరుసలాడాడు. పాండవులు మరణించారనుకొని ఆనందంగావున్నాడు. ఆ ఆనందం ఆరునెలల కన్నా ఎక్కువకాలం మిగలలేదు.

మరొక ఆరునెలలు గడిచాయి.

పాండవులింకా పాంచాలనగరంలోనే వున్నారు. పెండ్లిఅయిన తరువాత ఆరునెలలకాలం అత్తవారింట్లోవుండిపోవటం ఆచారంగదా ! వివాహానంతరం ఆరునెలలకాలం కన్నకూతురిని తమ ఇంట్లోనే ఉంచుకొని, నవదంపతులు అనోన్యంగావుంటున్నారని నిశ్చయించుకొన్నతరువాత ఆడపిల్లను అత్తవారింటికి సాగనంపే ఆచారం ఈనాటికీవుంది.

## దుర్యోధన, దుశ్శాసన, కర్ణుల వివాహాలు

మత్స్యయంత్రాన్నికొట్టి ద్రౌపదిని చేబట్టినది పాండవులేనని తెలిసిన తరువాత కర్ణుడు విజయయాత్ర చేశాడు. చాలారాజ్యాలు జయించాడు. ఓడినరాజుల ధనాగారాలు కొల్లగొట్టుకొనివచ్చి దుర్యోధనునిముందు కుప్పలు కుప్పలుగా పోశాడు.హస్తినాపుర ధనాగారాలు సంపూర్తిగా నిండిపోయాయి. ధనాగారాలు నిండగా మిగిలిన ధనాన్ని కర్ణుడు పేదబ్రాహ్మణులకు దానాలు చేశాడు. కర్ణుని చేతినుండి దానంపొందని బ్రాహ్మణులు



హస్తినాపుర సామ్రాజ్యంలో లేరంటే అతిశయోక్తి కాదు. ఆనాటినుండి అందరూ కర్ణుడ్ని 'దానకర్ణుడు' అని పిలిచేవారు.

ఇదే సమయాన అవంతిదేశపురాజు సోమదత్తుడు తనకుమార్తెలు భానుమతి, చంద్రమతి, సురసలకు స్వయంవరంచాటించాడు. కర్ణుడు దుర్యోధన దుశ్శాసనులతో అవంతినగరంవెళ్ళాడు. అవంతిరాజు సోమదత్తుడు కూడా ద్రుపదునిలాగే మత్స్యయంత్రం నిర్మించి యంత్రాన్నికొట్టిన వారికి తనకూతుర్లను ముగ్గురినీ ఇస్తానని ప్రకటించాడు. కర్ణుడు ఆ మత్స్యయంత్రాన్ని ఒకేబాణంతో అవలీలగాఛేదించాడు. కర్ణుడికి తనముగ్గురు కూతుర్లనిచ్చి పెళ్లిచేస్తానన్నాడు సోమదత్తుడు. కర్ణుడు అందుకుఅంగీకరించక భానుమతీదేవిని దుర్యోధనునికి కానుకగా ఇచ్చాడు. సురసను దుశ్శాసనునికిచ్చాడు. చంద్రమతీదేవిని తాను తీసుకొన్నాడు.

దుర్యోధన,దుశ్శాసన,కర్ణుల వివాహాలు అవంతినగరంలో ఒకేరోజున ఒకేముహూర్తాన జరిగిపోయాయి. అవంతిదేశపు స్త్రీలు సహజంగానే అందంకలవారు భానుమతి,చంద్రమతి, సురసలు మంచిసౌందర్యవతులే కాదు మహాపతివ్రతలు కూడా.

కర్ణదుర్యోధనుల స్నేహం విత్తనంనుండి మొలకై, మొలకనుండి చెట్టుగామారి, చెట్టు వృక్షంగా వృక్షం మహావృక్షంగామారింది. దుర్యోధనుడు తప్పులుచేస్తున్నా వద్దని వారించటానికి కర్ణునికి స్నేహం అడ్డువచ్చేది. మిత్రుడ్నికించపరచలేక ఇష్టమున్నా లేకపోయినా తనూ భాగంవహించేవాడు కర్ణుడు.

## రాజ్యవిభాగం

శ్రీకృష్ణుడు బలరామాదిజనంతో మేనత్తకొడుకుల్ని చూడటానికి పాంచాలనగరానికి వచ్చి ఎన్నెన్నోకానుకులను తెచ్చి పేరుపేరునా అందరికీ బహూకరించాడు. మేనత్త కుంతీదేవి దుర్యోధనాదుల అపకారాలన్నీ చెప్పి కన్నీళ్ళు పెట్టుకొంది. అత్తనుఊరడించాడు కృష్ణుడు. అన్నవరసైన కృష్ణుడ్ని ఎంతో ప్రేమగా తోడబుట్టినవానికన్నా ఎక్కువ ఆదరంగా చూచింది ద్రౌపది.

హస్తినాపురంలో దృతరాష్ట్రుడు భీష్మునితో ఆంతరంగిక సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. పాండవులపై కపట ప్రేమను కురిపించాడు. మొసలి కన్నీరుకార్చాడు. అపుడు భీష్ముడు "నాయనా! కులపెద్దగా నీకొక హితం చెబుతున్నాను జాగ్రత్తగా విను ! నేను పాండవ పక్షపాతినని నీవనుకొంటు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



న్నావు. నీవేమిటి ! లోకమే అనుకొంటుండవచ్చు. కానీ నేను ధర్మపక్షపాతిని. కర్మనియమానికి కట్టుబడ్డవాడ్ని. దాయాదుల కలహాలు వంశనాశనానికి దారితీస్తాయి. కురువంశం పదికాలాలపాటు చల్లగావుండాలనుకొంటే పాండవులకు అన్యాయంచెయ్యకు ! దుర్యోధనాదులకూ ధర్మజాదులకూ ఆమోదయోగ్యంగా ఈ కురుమహా సామ్రాజ్యాన్ని రెండుగావిడదీసి చెరొక భాగం ఇచ్చివేయి. అప్పుడే ఈ అంతఃకలహాలు మాసిపోతాయి" అన్నాడు.

"తండ్రీ మీమాటను నేనెప్పుడైనా కాదన్నానా ! మీకెలా బాగుంటుందో అలాచేయండి." అన్నాడు ధృతరాష్ట్రుడు.

మరునాటి సభలో భీష్మునిఅభిప్రాయాన్ని సమర్థించాడు విదురుడు.

ద్రోణకృపాచార్యులుకూడా భీష్ముని అభిప్రాయాన్నే బాగుందన్నారు.

" మీరందరూ పాండవ పక్షపాతులు" అన్నాడు కర్ణుడు.

"కర్ణా! అధిక ప్రసంగంచెయ్యకు. ఇది కురుకుల ఆంతరంగిక విషయం. నీ స్థానమెరిగి ప్రవర్తించటం మంచిది " అన్నాడు భీష్ముడు.

మరునాటిఉదయమే భీష్ముని పనుపున పాండవులను హస్తినాపురానికి తీసుకురావటానికి పాంచాలరాజ్యంవెళ్ళాడు విదురుడు. పినతండ్రి విదురు నికి పాండవులందరూ ద్రౌపదీసహితంగా అభివందనంచేశారు. "తండ్రీ ! మీదయవల్లనే లక్కఇంటినుండి మేమందరం ప్రాణాలతో బయట పడ్డాం! అన్నాడు ధర్మరాజు.

"దేవుడు దయామయుడు. ధర్మాన్ని నమ్మినవారికి ఆపదలుకలుగ నీయడు. నాపేరుమీద మిమ్మల్ని రక్షించాడు." అనిచెప్పి "కురుమహాసభలో భీష్మ ధృతరాష్ట్రులు మీకుఅర్ధరాజ్యం పంచిఇవ్వటానికి నిర్ణయించారు. మిమ్ములను వెంటబెట్టుకొని రమ్మని నన్ను పంపించారు ధర్మరాజా" అని వచ్చినకారణం వివరించాడు విదురుడు. పాండవుల్ని చూడటానికివచ్చిన కృష్ణబలరాములు ఇంకాఅక్కడేవున్నారు.

"వాసుదేవా ! పాండవులతోపాటుగా నీవుకూడా హస్తినాపురికి రావాలి." అని విన్నపంగా అన్నాడు విదురుడు. సమ్మతించాడు కృష్ణుడు.

మంచిముహూర్తంచూచుకొని కృష్ణసమేతంగా హస్తినాపురానికి బయలుదేరారు పాండవులు. ద్రుపదదంపతులు ఎన్నోకానుకల్ని బండ్ల కెత్తించి పాండవులను సాగనంపారు.

MOHANPUBLICATIONS.COM



హస్తినాపురంవచ్చిన పాండవులు ముందుగా భీష్ముని అంతఃపురాని కెళ్ళిపితామహుని దర్శించుకొన్నారు. భీష్ముడు కన్నీళ్లతో మనుమలైదుగురినీ కౌగలించుకొన్నాడు. ద్రౌపదీదేవిని ఆశీర్వదించి కృష్ణుడ్ని కుశలమడిగాడు.

"నాయనా ధర్మజా ! మీరులక్కఇంటిలో కాలిపోయారనుకొని ఎంతగా పరితపించిపోయానో నాకేతెలుసు. పాంచాలరాజ్యంలో క్షేమంగా వున్నారని తెలిసినతరువాత ఎంతగా ఆనందించానోకూడా నాకేతెలుసు. నాకీరోజు చాలా ఆనందంగా వుందినాయనా" అన్నాడు కళ్ళుఒత్తుకొంటూ భీష్ముడు.

తరువాత పాండవులు ధృతరాష్ట్రగాంధారీదేవుల ఆశీస్సులు తీసు కొన్నారు. పూర్వం పాండురాజుఅంతఃపురాన్నే మరలా పాండవుల కిచ్చారు. కృష్ణుడుపాండవులతో కొన్నిరోజులుండి ద్వారకకు వెళ్ళిపోయాడు.

ఏడుసంవత్సరాల కాలం గడచిపోయింది.

## ఇంద్రప్రస్థం

ఖాండవప్రస్థానికి ధర్మరాజుని రాజుగా అభిషేకించి హస్తినాపుర సామ్రాజ్యంలో సగభాగం ఇచ్చి పంపించాడు ధృతరాష్ట్రుడు. ఖాండవప్రస్థం సారవంత అటవీ ప్రాంతం. ఖాండవప్రస్థానికి వెళ్ళిన పాండవులు శ్రీకృష్ణుని పిలువనంపి ఆయనతో ఆలోచించి ఒకక్రొత్తనగరాన్ని నిర్మించటానికి పూను కొన్నారు. కృష్ణుడు దేవేంద్రుని ప్రార్థించి రావించాడు. కృష్ణానుమతితో దేవేంద్రుడు నూతన నగరనిర్మాణానికి విశ్వకర్మను ఒప్పించి పనికి నియ మించి వెళ్ళాడు.

విశ్వకర్మ తననైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వేలాదిశిష్యులతో ఒకసుందర నగరాన్ని నిర్మించాడు. ఉద్యానవనాలతో మేడలతో సువిశాలమైన రహదారు లతో చెరువులతో దేవేంద్రపురంలావుంది ఆ క్రొత్తనగరం.

ఇంద్రునివల్ల నిర్మింపబడ్డ ఆ మహానగరానికి 'ఇంద్రప్రస్థం' అని పేరుపెట్టారు. కృష్ణుని సారథ్యంతో వ్యాసమహర్షి ఆశీస్సులతో ధౌమ్యపురో హితుడు వేదపఠనం చేస్తుండగా ఇంద్రప్రస్థనగరానికి ప్రారంభోత్సవం జరిగింది.

బ్రాహ్మణ, వైశ్య, శూద్రాది కులస్థులందరూ ఇంద్రప్రస్థనగరానికి వాసస్థలంగా చేరుకొన్నారు. రకరకాల అంగళ్ళువెలిశాయి. విద్యాలయాలు,

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వైద్యశాలలు, అవతరించాయి. ధర్మజుని రాజ్యపరిపాలనలో అందరూ సుఖంగా వున్నారు.

ఒకసారి శ్రీకృష్ణుని పనుపున నారదమహర్షి ఇంద్రప్రస్థానికొచ్చాడు. త్రిలోక సంచారియైన నారదుడ్ని పాండవులు ఎంతగానో పూజించి గౌరవించారు.

“ బ్రహ్మమానసపుత్రా ! ఎక్కడినుండి తమరి రాక.”

“ద్వారకా నగరనుండి ధర్మజా !”

“ మా కృష్ణుడు క్షేమమేగదా !”

“ ఆయనకేం ! అష్టభార్యలతో హాయిగావున్నాడు. మీరెలావున్నారు.! ద్వారకా నగరంలో మీగురించే చెప్పింది సత్యభామ. ఒక్క ద్రౌపదితో ఐదుగురు పాండవులు ఎలావుంటున్నారో ఏమోనని ఆమె భయంకాబోలు!” నవ్వుతూ అన్నాడు నారదుడు.

“ఆమెకు మామీదున్న అభిమానం అలాఅనిపించివుండవచ్చు ! కానీ మహర్షీ ! మా సోదరులు విషయాసక్తులుకారు.” అన్నాడు ధర్మరాజు.

“ మీసోదరుల ప్రవర్తననూ,ప్రేమనూ శంకించవలసిన పనిలేదు. కానీ.........” అనుమానంగా ఆగిపోయాడు నారదుడు.

“ ఆగిపోయారేం ! చెప్పండి మహర్షీ ! ”

“పూర్వం సుందుడు ఉపసుందుడు అనే రాక్షససోదరులుండేవారు. ఐకమత్యానికి వాళ్లుపెట్టింది పేరు. ఒకడుతినకుండా మరొకడు తినడు. ఒకడు చెప్పినదాన్ని మరొకడు కాదనడు. ముల్లోకాలలోనూ అటువంటి అన్నదమ్ములు లేరని పేరుపడ్డారు. అటువంటి సోదరులు ‘తిలోత్తమ’ కోసం గొడవపడి తన్నుకొని చివరకు చచ్చిపోయారు. కాంతా కనకాలు ఎంతటి వారినైనా మూర్ఖుల్నిచేస్తాయి ధర్మజా! ” అన్నాడు నారదుడు.

“మహర్షీ ! మీకు తెలియని ధర్మాలు లేవు. ! మీరుచూడని లోకం లేదు.! మేము అనుసరించదగిన మార్గంవుంటే చెప్పి మమ్ముల్ని కృతార్థుల్ని చేయండి దేవమునీ ! ” చేతులుజోడించి అడిగాడు ధర్మరాజు.

“పాంచాలపుత్రి ఇకనుండి ఒక్కొక్కరిదగ్గర ఒకసంవత్సరంవుంటుంది. సంవత్సరానంతరం ఋతుస్నానం జరిగినతరువాత మరొకరిదగ్గరకు వెళ్ళాలి. ఇదినియమం.! ఒకరిదగ్గరవుండగా మరొకరు వాళ్ళఏకాంతాన్ని



భంగం చేయకూడదు. అలాచేస్తే పన్నెండునెలలకాలం తీర్థయాత్రలు చేయాలి.” అని నియమం విధించాడు నారదుడు.

పాండవులను ఆశీర్వదించి వెళ్ళిపోయాడు నారదుడు.

కొన్నినాళ్ళు గడిచాయి.

ఒకసారి అర్జునుని దగ్గరకు ఒకబ్రాహ్మణుడు పరిగెత్తుకొంటూ వచ్చాడు. “అర్జున మహారాజా ! యజ్ఞంచేసుకొనేనిమిత్తం నేను ఆవులను తీసుకొనివెళుతుంటే ఎవరో దారిదొంగలు నన్నుఅటకాయించి నా ఆవుల్ని తోలుకెళుతున్నారు. నా ఆవుల్ని కాపాడండి.” అని ఏడుస్తూ చెప్పాడు.

“ధర్మజుని పాలనలో బలహీనులకు అన్యాయం జరగటమా ! నేనువెళ్ళి నీ ఆవుల్ని తెచ్చి నీకప్పగిస్తాను.” అంటూ ధనుర్బాణాలకోసం వడివడిగా మందిరంలోనికెళ్ళాడు. సరిగ్గా అదే సమయంలో ద్రౌపది ధర్మరాజు కౌగిట్లో వుండటం చూశాడు. అర్జునుడ్ని చూడగానే ద్రౌపది దూరంగా జరిగింది. ధర్మరాజు సిగ్గుపడుతూ బయటకెళ్ళిపోయాడు.

అర్జునుడు ధనుర్బాణాలు తీసుకొని బ్రాహ్మణుడి గోవుల్ని రక్షించాడు. ఆ బ్రాహ్మణుడు కళ్యాణమస్తు అని దీవించి గోవులను తీసుకొని వెళ్ళిపోయాడు.

## అర్జునుని తీర్థయాత్ర

బ్రాహ్మణుని గోవులను రక్షించి అంతఃపురంలో అడుగుపెడుతూనే అర్జునుడు తీర్థయాత్రకు సిద్ధమయ్యాడు. ధర్మజ భీమాదులు వద్దనివారించినా వినలేదు.

“అర్జునా ! పెద్దవారు ఏకాంతంలో వున్నప్పుడు చిన్నవాళ్ళురావటం తప్పుకాదు. చిన్నవాళ్ళు ఏకాంతంగావున్నప్పుడు పెద్దవాళ్ళు వెళ్ళటం ధర్మ విరుద్ధం.” అన్నాడు ధర్మరాజు.

“నియమం అన్నతరువాత నియమమే ! నేను తీర్థయాత్రకు వెళ్ళటానికి అనుమతినివ్వండి.” అన్నాడు అర్జునుడు. విధిలేక సరేనన్నాడు ధర్మరాజు. అందరిదగ్గరా అనుమతి తీసుకొని తీర్థయాత్రకు బయలుదేరాడు అర్జునుడు. అర్జునునకు తోడుగా కొందరు బ్రాహ్మణులుకూడా వెళ్ళారు. మొదటగా అర్జునుడు హిమాలయప్రాంతాలకెళ్ళి వశిష్ఠ ఆశ్రమాన్ని దర్శించి హరిద్వారం వచ్చాడు. అక్కడ కొన్నిరోజులుండటానికి నిశ్చయించుకొన్నాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఒకరోజు హరిద్వారానికొచ్చిన 'ఉలూచి' అనేనాగకన్య అర్జునుని చూచి మోహించింది. గంగలో స్నానానికిదిగిన అర్జునుడ్ని తన మాయా శక్తితో స్పృహతప్పించి నాగలోకానికి తీసుకెళ్ళింది. స్పృహతెలిసిన అర్జునుడు ఉలూచిని నిలదీశాడు.

" ఎవరవు నీవు"

" ఐరావత కులస్తుడైన కౌరవ్యుని కూతుర్ని. నాపేరు ఉలూచి"

" నన్నెందుకు ఇక్కడకు తీసుకొచ్చావ్ "

" నేను నిన్ను ఇష్టపడుతున్నాను."

" ఆడదానివైయుండి ఇలా బరితెగించవచ్చా "

" ఇది మా నాగలోకపు ఆచారం. మాకిది తప్పుకాదు."

" నన్నొదిలిపెట్టు. నేను వెళ్ళాలి "

" నీవు నన్ను నిరాకరించితే నేను ప్రాణాలతో వుండను."

ఉలూచి ఏడ్వటం మొదలుపెట్టింది. అర్జునుడు కరగిపోయాడు. గాందర్వవిధిగా వివాహంచేసుకొని ఆమెతోవున్నాడు. మరలా హరిద్వారాని కొచ్చేశాడు. తరువాత కొన్నిరోజలకు ఉలూచికి 'ఇరావంతుడు' అనే కొడుకు పుట్టాడు.

అక్కడనుండి అర్జునుడు తూర్పుదిక్కుగా ప్రయాణంచేసి నైమిశారణ్యం దాటి సాగరసంగమంచూచి కళింగదేశానికి వచ్చాడు. అక్కడనుండి ఉత్తరంగా బయలుదేరి దక్షిణగంగగాపేరుపొందిన గోదావరిలో స్నానంచేసి అటునుండి దక్షిణదిక్కుగా ప్రయాణంచేసి కావేరీసంగమంవచ్చి అక్కడి ప్రకృతిరమణీయ తను చూచి పరవశించి పోయాడు. బ్రాహ్మణ బృందంలో కల్సి అక్కడే కొన్ని రోజులు వుండిపోయాడు అది మణిపుర రాజ్యం (కేరళ).

## చిత్రాంగద

మణిపురరాజ్యానికి రాజు చిత్రవాహకుడు. ఆరాజుకి ఒకేఒక్క కూతురు 'చిత్రాంగద' మగసంతానంలేని కారణంగా చిత్రాంగదను మగ వాడిలా పెంచాడు. గుర్రపుస్వారి కత్తియుద్దం,ధనుర్యుద్ధం,రథాయుద్ధం మొదలైన ఆయుధవిద్యలన్నీ నేర్పించి మగవారికి దీటుగా పెంచాడు చిత్ర వాహకుడు. ఆ రాజకుమారినిగురించి విన్నాడుఅర్జునుడు. అటువంటి వీరనారి తనకు భార్యగా వుంటే బాగుంటుందనుకొని తనతో వచ్చిన బ్రాహ్మణులతో రాజుకు కబురుపంపించాడు. చిత్రవాహకుడు కొన్ని షరతు



లతో వివాహానికి అంగీకరించాడు. ఆ షరతులేమంటే, వివాహనంతరం చిత్రాంగదను అత్తవారింటికి తీసుకెళ్ళకూడదు. చిత్రాంగదకు జన్మించిన బిడ్డను తనకు దత్తు ఇవ్వాలి.

షరతులకు అంగీకరించాడు అర్జునుడు.

చిత్రాంగద అర్జునుల వివాహం జరిగిపోయింది. వివాహమైన కొన్ని రోజులకే చిత్రాంగద గర్భవతి అయింది. ముమ్మూర్తులా అర్జునునివంటి మగబిడ్డనుకన్నది. ఆబిడ్డకు ' బభ్రువాహనుడు' అని నామకరణం చేశారు. ఈ విషయాలేవీ అర్జునునికి తెలియవు. మణిపురంలో వుంది కొద్దిరోజులే. చిత్రవాహకుని షరతుప్రకారం అర్జునుడు తనకొడుకును దత్తత ఇచ్చాడు.

మణిపురంనుండి బయలుదేరి ప్రభాసతీర్థం వచ్చాడు. ద్వారకలోవున్న కృష్ణునికి అర్జునుడు ప్రభాసతీర్థానికి వచ్చాడని తెలిసింది. వెంటనే బయలు దేరివెళ్ళి కలుసుకొన్నాడు. క్షేమసమాచారాల తరువాత తీర్థయాత్రా విశేషాలు, ఉలూచి చిత్రాంగదల వివాహ విషయాలు కృష్ణునికి చెప్పాడు అర్జునుడు. మాటలమధ్యలో కృష్ణుని చెల్లెలు సుభద్రవిషయం వచ్చింది.

"అర్జునా ! మా అన్న బలరాముడు సుభద్రను దుర్యోధనునికి ఇవ్వాలని ఆశతోవున్నాడు." అన్నాడు కృష్ణుడు.

"అదేమిటి బావా ! మాఅమ్మ సుభద్రను తన ఇంటికోడలిగా ఆశ పడుతున్నదికదా!"

"ఏం! సుభద్రమీద నీకుమాత్రం మనసులేదా ! " కవ్వించాడు కృష్ణుడు.

"నీవన్నదికూడా నిజమే కానీ ! సుభద్రమీదకన్నా నాకు నీమీదనే ప్రేమెక్కువ బావా ! నీవు నాకింకా దగ్గరివాడవు కావాలని ఆశతోనే నేను సుభద్రను ఇష్టపడుతుంటాను."

"బావా ! తీర్థయాత్రల పుణ్యమా అని దేశదేశాలు తిరిగి మాటలు నేర్చివచ్చావన్నమాట ! సరే ! రేపటిపున్నమి రోజున రైవత పర్వతంవద్ద జాతర జరుగుతుంది. ఈ రోజే ప్రయాణమైవెళ్ళి మునివేషంతో అక్కడ వుండు. నీవు అర్జునుడ వని ఎవరికీ తెలియరాదు సుమా !" అని చెప్పి ద్వారకకు వెళ్ళిపోయాడు కృష్ణుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కృష్ణుని ఆజ్ఞానుసారం రైవతానికెళ్ళి సన్యాసివేషంతో అక్కడవుంటున్నాడు. రైవతపర్వతానికొచ్చిన బలరాముడు సన్యాసి రూపంలోవున్న అర్జునుడ్ని 'యతి'గా భావించి ద్వారకకు తీసుకొచ్చాడు. యతిసేవలకు సుభద్రను నియమించాడు. అర్జునుడే యతివేషంలో తనకోసం వచ్చాడని తెలుసుకొంది సుభద్ర. సుభద్రార్జునులు ఒకరికొకరు అనోన్యమయ్యారు. కృష్ణుని అనుమతితో సుభద్రను రథమెక్కించుకొని ఇంద్రప్రస్థానికి తీసుకెళ్ళాడు అర్జునుడు. ఇది తెలిసిన బలరాముడు మండిపడ్డాడు. అర్జునుడ్ని దోషిగా నిర్ణయించాడు బలరాముడు.

క్షత్రియులకు ఇది ధర్మమేననీ, అర్జునుడు లోకోత్తర వీరుడనీ, మేనత్త కొడుకనీ, సుభద్రఅంగీకారంతోనే అర్జునుడు తీసుకెళ్ళివుంటాడనీ బలరాముని శాంతపరిచాడు కృష్ణుడు. శ్రీకృష్ణుని సమర్థింపుని కాదనలేకపోయాడు బలరాముడు.

ఇంద్రప్రస్థంలో సుభద్రార్జునుల వివాహం వైభవోపేతంగా జరిగింది. కృష్ణబలరాములు యాదవగణంతో వివాహానికి హాజరయ్యారు.

ధర్మరాజు శిశుపాలుని కుమార్తెఅయిన 'దేవకి'ని పెళ్ళిచేసుకొన్నాడు. ధర్మరాజు దేవకిల దాంపత్యఫలింగా ఒక కుమారుడు పుట్టాడు. పుట్టిన పుత్రునికి 'సుహోత్రుడు' అని పేరు పెట్టారు.

భీముడు కాశీరాజు కుమార్తెఅయిన కాళీదేవి స్వయంవరానికెళ్ళాడు. స్వయంవరంలో కాళీదేవి భీమునికి వరమాలవేసింది. భీమునికీ కాళీదేవికి వైభవంగా వివాహం జరిగింది.

సుభద్రకూ అర్జునునకూ పుత్రుడు పుట్టాడు. పుట్టినబిడ్డకు 'అభిమన్యుడు' అని నామకరణంచేశారు. అభిమన్యుడు ఐదుగురు తండ్రులకు ముద్దుబిడ్డడై సుభద్రకంటికి దీపమై,కృష్ణునికి గారాబాల మేనల్లుడై పెరుగుతున్నాడు.

ద్రౌపదికి ధర్మరాజువలన 'ప్రతివింద్యుడు' పుట్టాడు.

భీమసేనునివలన 'శృతసోముడు' పుట్టాడు.

అర్జునునివలన 'శృతకీర్తి' పుట్టాడు.

నకులునివలన 'శతానీకుడు' పుట్టాడు.

సహదేవునివలన ' శృతసేనుడు' పుట్టాడు.



అంతఃపురమంతా పాండవవంశోద్ధారకులతో సందడిసందడిగా వుంది. కుంతీదేవి మనుమళ్ళ ముచ్చట్లతో కాలమేమరచిపోతున్నది. ద్రౌపది సవతులందరితోనూ అరమరికలు లేకుండా అనోన్యంగావుంటున్నది.

ఒకసారి కృష్ణుడు అభిమన్యుడ్ని చూడటానికి ద్వారకనుండి ఇంద్రప్రస్థానికొచ్చాడు. కొద్దిరోజులు అక్కడేవున్న తరువాత అభిమన్యుడ్ని తనతో పాటుగా ద్వారకకు తీసుకొని వెళతానని చెప్పి తనతోపాటు తీసుకెళ్ళాడు.

## ఖాండవదహనం

ఒకసారి కృష్ణార్జునులు విహారంగా ఖాండవవనానికి వెళ్ళారు. అక్కడకు అగ్నిదేవుడు బ్రాహ్మణవేషంలోవారికి కనిపించాడు. "కృష్ణార్జునులారా! నేను అజీర్ణవ్యాధితో బాధపడుతున్నాను. భోజనప్రియుడ్నిగదా నేను ! నాకిష్టమైన ఆహారన్ని భోజనంచేయించలరా!" అని అడిగాడు బ్రాహ్మణుడు.

" బ్రాహ్మణోత్తమా! ఎవరునీవు!" అడిగాడు కృష్ణుడు.

నేను అగ్నిదేవుడను మాధవా! అంటూ నిజరూపంతో కృష్ణునికి నమస్కరించాడు.

"నీకు అజీర్ణ వ్యాధిరావటం ఏమిటి అగ్నిదేవా!"

"శ్వేతకి అనే రాజర్షి పన్నెండు సంవత్సరాలు నేతితో సత్రయాగం చేశాడు. నిరంతరంగా నేతిని త్రాగటంవలన నాకు అజీర్ణవ్యాధి పట్టుకొంది. ఈ వ్యాధికి ఖాండవవనంలోని ఓషధులు తినవలసిందిగా బ్రహ్మదేవుడు నాకు నివారణోపాయం చెప్పాడు. కాని నాకు ఇంద్రుడు అడ్డతగులుతున్నాడు. ఎందుకంటే ఇంద్రుని స్నేహితుడైన 'తక్షకుడు' అనే సర్పరాజు ఈ ఖాండవవనంలోనే వుంటున్నాడు. ఏడుసార్లు నేను ఖాండవవనం దహనం చేయబోయి విఫలమయ్యాను. నరనారాయణులైన మీవల్లనే నాకార్యం సఫలం అవుతుందని తలచి మీవద్దకొచ్చాను." అని చెప్పాడు అగ్నిహోత్రుడు.

"అగ్నిదేవా ! తక్షకుని సహాయానికి దేవేంద్రుడు వస్తాడు. అంతటి మహేంద్రునితో పోరాడటం సామాన్యమైన పనికాదు. అంతేకాక మావద్ద రథమూలేదు ఆయుధాలూ లేవు. ఈ క్షణాన నీకు మేము ఎలాసహాయ పడగలం!"

అర్జునుని మాటలకు అగ్నిదేవుడు ఒక్కక్షణం ఆలోచించి బ్రహ్మదేవునిచే సృష్టింపబడిన 'గాండీవం' అనే ధనస్సును, ఎన్నిబాణాలువేసినా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తరగని 'అంబులపొది' లను అర్జునునికిచ్చాడు. శ్రీకృష్ణునికి 'సుదర్శనం' అనే చక్రాన్ని 'కౌమోదకి' అనే గదను ఇచ్చాడు. నాలుగు గంధర్వజాతి గుర్రాలుకల మహిమోపేతమైన రథాన్నికూడా ఇచ్చాడు. "కృష్ణార్జునులారా! ఈ గాండీవం అనే ఈ ధనుస్సు చాలామహిమగలది. ఈ ధనుస్సుతో వేసిన బాణం వజ్రాన్నికూడా ముక్కలుచేస్తుంది. ఈ రథం సూర్యునిది. ఈ గందర్వగుర్రాలు చాలా మహిమగలవి. శక్తివంతమైనవి. ఈ నాలుగు గుర్రాలు ' ధర్మ, అర్థ, కామ,మోక్ష' ము లకు సంకేతాలు. వాయువేగంతో పరుగెత్తగల శక్తి గలవి."

"కృష్ణా ! నీకిచ్చిన చక్రాయుధం విశ్వకర్మ నిర్మితమైనది. ఇది అనంత శక్తిగలది. నీ చేతినుండి వెళ్ళి శత్రువులను చంపి మరలా నీచేతికి తనంతట తానుగా తిరిగివస్తుంది." అని ఆ ఆయుధాల మహిమలగురించి చెప్పాడు.

అపుడు కృష్ణార్జునులు రథమెక్కి " అగ్నిదేవా ! ఇక నీ చిత్తానుసారంగా ఖాండవ వనాన్ని దహించు. ! అమరేంద్రుడు వచ్చినా నీకు ఆటంకం కలుగనీయం." అన్నారు. అగ్నిదేవుడు ఖాండవవనాన్ని కబళించటం మొదలుపెట్టాడు. ఎన్నెన్నో మృగాలు, సర్పాలు,పక్షులు, దివ్యౌషధులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అగ్ని శిఖలు ఆకాశానికి అంటుతూ భూగోళమే నిప్పుపడి మండుతున్నట్లుగావుంది.

అంతలో దేవేంద్రుడు తక్షకుని రక్షించాటానికొచ్చి కృష్ణార్జునులతో యుద్ధంచేశాడు. ఈ సమయంలో తక్షకుడు అక్కడినుండి కురుక్షేత్రప్రాంతానికి పారిపోయాడు. తక్షకుని కొడుకు అశ్వసేనుడ్ని మాత్రం ఇంద్రుడు రక్షించు కొన్నాడు. 'మయుడు' అనే బ్రహ్మవంశపు శిల్పి అర్జునుడ్ని శరణువేడి ప్రాణాపాయంనుండి తప్పించుకొన్నాడు. దేవేంద్రుడు కృష్ణార్జునుల యుద్ధ ప్రావీణ్యానికి సంతోషపడి అర్జునునికి ఆగ్నేయ, వాయువ్య, వరుణ అస్త్రా లను కానుకగాఇచ్చి స్వర్గలోకానికెళ్ళిపోయాడు. అగ్నిదేవుడు తనకోరిక ఫలించినందుకు సంతోషించాడు. కృష్ణార్జునులు మయుడ్ని తీసుకొని ఇంద్ర ప్రస్తపురానికి వెళ్ళారు.

పంచమవేదం - ఆదిపర్వం సమాప్తం.



# సభాపర్వం

## మయసభ

ఖాండవదహనం జరిగిన తరువాత కృష్ణుడు అందరివద్దా శలవు తీసుకొని ద్వారకకు వెళ్లిపోయాడు.

మయుడు కొన్నిరోజులు ఇంద్రప్రస్థంలో అతిథిగాఉన్నాడు. ఒకనాడు పాండవులందరూ ఏకాంతంగా ఉన్నప్పుడు ధర్మరాజు దగ్గరకువచ్చి "యుధిష్ఠిర మహరాజా ! అర్జునునివల్ల నాకు జీవదానందొరికింది. ఇందుకు ప్రతిఫలంగా మీకు ఏదైనా బహూకరించాలనుకొంటున్నాను. నేను ఇవ్వగల్గి నదీ మీకు కావలిసినది కోరుకోండి. " అన్నాడు విశ్వకర్మ పుత్రుడు మయ బ్రహ్మ

"మయశిల్పీ ! నీ శిల్పచాతుర్యం అమోఘమైనదని విన్నాను. కానీ చూడలేదు. నీ శిల్పచాతుర్యమంతా కుప్పగాపోసి మాకు ఒక సభామంది రాన్ని నీ గుర్తుగా నిర్మించి ఇవ్వు" అన్నాడు ధర్మరాజు.

"యుధిష్ఠిర మహారాజా ! నన్నుకోరదగిన కోరికకోరావు. నాకు చాలా ఆనందంగా వుంది. ఈ భూలోకంలో ఎవరూ ఎప్పుడూ ఎక్కడా నిర్మించని మాయామయమైన రత్నమందిరాన్ని నభూతో నభవిష్యతిగా తయారు చేసిస్తాను." మాటిచ్చాడు మయుడు.

మైనాక పర్వతపు హిరణ్యశిఖరానవున్న బిందుసరోవరంలోని వజ్ర వైడూర్య,గోమేధిక పుష్యరాగ, మరకత, మాణిక్య రాసులతో ఎనిమిదివేల మంది శిల్పులతో పదునాల్గు నెలలుపాటు శ్రమించి ఒకసుందర సభా మందిరాన్ని తయారుచేశాడు. పదిహేనువేల అడుగుల వెడల్పు అంతేపొడవు వున్న విశాలసభామందిరంఅది. భూలోకానికి మొదటిదీ చివరిదీ అన్నంతగా తయారుచేశాడు మయబ్రహ్మ. మహాబలవంతులూ ధీర్ఘకాయులైన ఎనిమిది వేల మంది రాక్షసవీరులతో ఆకాశమార్గాన మోయించుకొనితెచ్చి ధర్మరాజు కిచ్చాడు. భీమునికి మహిమగల వజ్రసమానమైన గదను బహూకరించాడు. అర్జునునికి 'దేవదత్తం' అనే భయంకర శబ్దాన్ని సృష్టించగల శంఖాన్ని బహూకరించి అందరివద్దా శలవుతీసుకొని వెళ్ళిపోయాడు మయశిల్పి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఒక శుభముహూర్తంలో మయసభకు ప్రారంభోత్సవం జరిగింది. సుబల, మార్కండేయ, అత్రి, శుక, శౌనిక, మౌంజాయన, మాండవ్య, గౌతమ, కౌశిక, భార్గవ, జైమిని, మొదలైన ఋషులతో వ్యాసమహర్షి సభా ప్రారంభోత్సవానికి వచ్చాడు. పర్వత, పారిజాత, రైవత, సుముఖ మొదలైన దేవఋషులతో నారదుడు వచ్చాడు. వచ్చిన మహర్షులందరినీ భక్తివినయా లతో పూజించి గౌరవించాడు ధర్మరాజు. మహర్షులందరూ ఆశీర్వదించారు. వెళుతూ వెళుతూ నారదుడు ఒకమాట చెప్పాడు.

"ధర్మరాజా ! స్వర్గలోకంలో నీ తండ్రిపాండురాజును చూచాను. ఆయిన నీతో ఒకమాట చెప్పమన్నాడు. నిన్ను 'రాజసూయయాగం' చేయ వలసిందిగా కోరాడు. శ్రీకృష్ణాదులతో ఆలోచించి రాజసూయయాగం చేసి నీ తండ్రి పాండురాజుకు సంతోషాన్ని కల్గించు." అని చెప్పి వెళ్ళి పోయాడు నారదుడు. పాండురాజు వర్తమానం విన్నకుంతీదేవి కూడా ధర్మరాజుని రాజసూయయాగానికి ప్రోత్సహించింది. ధర్మరాజు శ్రీకృష్ణుని వెంటనే బయలుదేరి రావలిసిందిగా ద్వారకకు కబురంపాడు. వెంటనే వచ్చాడు కృష్ణుడు. వచ్చినకృష్ణునికి విషయమంతా వివరించాడు ధర్మరాజు. కృష్ణు డన్నాడు. "బావా ధర్మరాజా ! రాజసూయమంటే సామాన్యంకాదు. మహా బలశాలులైన నీ తమ్ముల సహకారంతో నీవుమాత్రమే చేయదగిన మహా కార్యం ఇది. దేశదేశాలరాజుల్ని జయించాలి. ఎంతో ధనాన్ని ప్రోగు చేయాలి. ఏ అడ్డంకులూ లేకుండా నిర్విఘ్నంగా సాగాలి."

"కృష్ణా! నీవు మా అండనుండగా మాకు ఏ భయమూ లేదు. సూత్ర ధారివై నీవుండు. పనులన్నీ మేం చక్కబెడతాం" అన్నాడు భీముడు.

"బావా వాసుదేవా ! నారాయణ స్వరూపుడవైన నీ స్నేహం మాకు రక్షగా వున్నంతకాలం మమ్మల్ని ఎదిరించి నిలువగలిగిన వీరులు ఎవ రున్నారు." అన్నాడు అర్జునుడు.

"ధర్మరాజా ! మగధరాజు జరాసంధుడు బ్రతికివున్నంతకాలం రాజ సూయం సాధ్యపడదు. జరాసంధుడు మహా అసూయాపరుడు. తనను మించిన మరొకరాజు ఈ భూమిమీద వుండకూడదని అతనికోరిక. నీవు నిజంగా రాజసూయం చేయాలనుకొంటే ముందు జరాసంధుని నాశనం చేయాలి." అన్నాడు కృష్ణుడు. "కృష్ణా!జరాసంధునిగురించి తెలుసుకోవాలని వుంది వివరంగా చెప్పు." అన్నాడు ధర్మజుడు. కృష్ణుడు చెప్పటం ప్రారంభిం చాడు.



## జరాసంధుడు

"మగధరాజైన 'బృహద్రధుడు' కి ఇద్దరు భార్యలు. ఇద్దరి భార్యల వల్లనూ సంతానం కలుగలేదు. తపస్సుచేసి సంతానాన్ని కనాలనుకొని నారచీరలతో అడవికి వెళ్ళాడు. అక్కడ 'చండకౌశికుడు' అనే మునిని ఆశ్రయించి సేవించాడు. ఆమునికి బృహద్రధుని మీద కరుణగలిగి ఒక పండును మంత్రించి 'దీన్ని నీభార్యకు తినిపించు మహాబలశాలి వజ్రసమాన మైన దేహంతో పుడతాడు.' అని చెప్పి మంత్రించిన ఆ ఫలాన్ని ఇచ్చాడు.

చండకౌశికుడిచ్చిన ఫలాన్ని తీసుకొని మగధకు వచ్చేశాడు. ఒకమంచి రోజున ఆ ఫలాన్ని పూజించి ఇద్దరు భార్యలుండటంవలన ఏభార్యకు ఇవ్వాలో దిక్కు తోచక ఆ పండును సరిగ్గా సగభాగానికి కోసి ఇద్దరికీ పంచాడు. భార్యలిద్దరూ గర్భవతులై సగభాగం తినటంవలన సగభాగశరీరం కల పిల్లల్ని కన్నారు. అంటే ఒకకన్నూ ఒక కాలూ ఒకచేతితో పుట్టారన్న మాట ! మంత్రసానులు ఆ వికృతదేహాలను అంతఃపురం అవతల పార వేయించారు.

ఆ అంతఃపురం బయట అదే సమాయానికి 'జరా' అనే రాక్షసి అటుగావెళుతూ సగంశరీరాలతోవున్న ఆపసికందులిద్దర్నీ ఒక్కటిగా అతికిం చింది. అతికిన వెంటనే ఆ పసికందు మామూలుగామారి కెవ్వున ఏడ్వటం మొదలుపెట్టింది. ఆ ఏడ్పు ధ్వనికి అంతఃపురం గడగడలాడింది. అంతః పురంనుండి బృహద్రధుడు సైనికులతో బయటకు వచ్చి ఆ పసిబిడ్డనూ జరరాక్షసినీ చూశాడు. అపుడు జర "మహారాజా ! వీడు నీ బిడ్డడే ! సగం శరీరాలతో పుట్టిన వీడిని నా యోగవిద్యతో ఒక్కటిగా సంధించాను." అనటంతో బృహద్రధుడు అమితానందపడి కొడుకును ఎత్తుకొన్నాడు. కృతజ్ఞతగా "జరా! నీ మేలు మరువలేను. ప్రతి సంవత్సరం నీపేరున ఒక ఉత్సవం జరిపిస్తాను. నీకు ఆహారంగా జంతుబలి సమర్పిస్తాను." అని చెప్పి జరను సంతోషపరిచాడు. జరారాక్షసివల్ల సంధింపబడ్డవాడు కాబట్టి ఆ పసివానికి 'జరాసంధుడు' అని పేరు పెట్టారు.

ఆ జరాసంధుడు పెరిగిపెద్దవాడై తపస్సుచేసి పరమేశ్వరుని మెప్పించి యుద్ధంలో తనను ఎవరూ ఓడించకుండేట్లుగా వరంపొందాడు. అంతేకాక ఏ ఆయుధాలవల్లనూ మరణంలేని 'హంసుడు' 'డింబకుడు' అనే ఇద్దరు సేనాపతులతో ఎందరో రాజుల్ని జయించాడు. వేలాదిమంది రాజులను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గిరిదుర్గం అనేచోట ఇప్పటికీ బంధించివుంచాడు. హంసుడు మరణించా డన్న అబద్ధపు వార్తవిని డింబకుడు, డింబకుడు మరణించాడని హంసుడు ప్రాణ త్యాగంచేశారు.

ఈ జరాసంధునికి భయపడి యాదవరాజులు మధురా నగరాన్ని విడిచి సముద్రం మధ్యలో ద్వారకా పట్టణాన్ని నిర్మించుకొన్నారు. యుద్ధంచేసి గెలవటం ఎవరితరమూ కాదు. ఉపాయంతోనే వాడిని జయించాలి." అని జరాసంధుని గురించి ధర్మరాజుకి చెప్పాడు కృష్ణుడు.ఈ జరాసంధుడు కంసునికి పిల్లనిచ్చిన మామగారు.

" ఇప్పుడెలా కృష్ణా ! " అన్నాడు ధర్మరాజు.

" భీమార్జునులను నాతో పంపించు.ఆ జరాసంధుడ్ని ఎలా చంపాలో నేను చూచుకొంటాను." అన్నాడు కృష్ణుడు.

అంగీకరించాడు ధర్మరాజు.

మరునాటి వుదయమే కృష్ణుడు భీమార్జునులతో రథమెక్కి బయలుదేరి వెళ్ళాడు. కాలకూట పర్వతాన్ని దాటి సరయూ నదిమీదుగా కోసల,మిధిలా నగరాలు దాటి మగధ పొలిమేరలలో నిలబడి జరాసంధ అంతఃపురం చూస్తూ నిలబడ్డాడు కృష్ణుడు.

" కృష్ణా ! అంతపురంలోకి ప్రవేశిద్దాం.ఆలస్యం దేనికి ? " అన్నాడు భీముడు.

"తొందరపడకు భీమసేనా ! చైత్యకగిరి అనే పర్వతంమీద మూడు శబ్దభేరులు వున్నాయి. గౌతమమహర్షి వరప్రభావంతో శత్రురాజ సంహార ణార్థం ఎద్దుచర్మంతో మాగధులు తయారుచేసుకొన్న ఆ మూడు భేరులూ శత్రువులను మగధలోనికి రానివ్వకుండా కాపాడుతుంటాయి. ఎవరైనా శత్రుభావంతో మగధలోనికి ప్రవేశిస్తేచాలు ఆ మూడు భేరులూ పెద్దగా శబ్దంచేస్తాయి. ముందు మనం ఆ భేరులసంగతిచూడాలి." అని చెప్పి భీమునిచేత వాటిని ధ్వసంచేయించి బ్రాహ్మణ వేషాలతో ముగ్గురూ మగధ లోనికి ప్రవేశించారు.

జరాసంధుడు బ్రాహ్మణప్రియుడు. మగధ అంతఃపురంలోనికి ఏ సమయాలలోనైనా వెళ్ళడానికి బ్రాహ్మణులకు మాత్రమే వీలున్నది. అందుకే భీమార్జున కృష్ణులు బ్రాహ్మణ వేషాలు ధరించారు. వేదమంత్రాలను పఠించు కొంటూ కోటలోనికి ప్రవేశించారు. జరాసంధ మందిరాని కొచ్చారు.



కృష్ణుడు భీమార్జునులతో దొడ్డివాకిలిగుండా జరాసంధుని మందిరం లోనికి ప్రవేశించాడు. జరాసంధుడు వాళ్ళను నిజమైన బ్రాహ్మణులనుకొని నమస్కరించి –

"విప్రోత్తములారా ఏం కావాలి" అని అడిగాడు.

" మీనుండి మేమొక దానంకోరాలని వచ్చాం" అన్నాడు కృష్ణుడు.

" ఏం కావాలో కోరుకోండి ఇస్తాను."

"నీవు మల్లయుద్ధ ప్రవీణుడని విన్నాం. నీతో మల్లయుద్ధం చేయాలని ఆశతో వచ్చాం." అన్నారు ముగ్గురూ ముక్తకంఠంతో–

వారిని అపుడు పరీక్షగా చూశాడు జరాసంధుడు.

"నిజం చెప్పండి ఎవరు మీరు ! "

" కోరిన దానం ఇవ్వండి. వివరాలు తరువాత చెపుతాం"

" మీరు కోరిన దానం ఇచ్చాను. ఇప్పుడు చెప్పండి"

" నేను వసుదేవుని కొడుకుని కృష్ణుడ్ని ! వీరిద్దరూ కురువంశస్థుడైన పాండురాజు కొడుకులు ! భీమసేనుడు,అర్జునుడు." చెప్పాడు కృష్ణుడు.

" నాకు కురువంశస్థులతో శత్రుత్వం లేదే ! "

"వేలాదిమంది రాజుల్ని నీ గిరిదుర్గంలో బంధించి భైరవ పూజ చేస్తూ ఎందరో రాజుల్ని చంపుతున్నావు. ఆ రాజులతో కూడా నీకు శత్రుత్వం లేదుకదా !" అన్నాడు కృష్ణుడు.

"వాళ్ళందర్ని నేను యుద్ధంలో జయించాను."

" అలాగే మేముకూడా నీతో ద్వందయుద్ధం చేయాలని వచ్చాం"

"కృష్ణా ! నా పరాక్రమానికి భయపడి నీవు పదునాల్గుసార్లు పారిపోయావు. నాకూతురి భర్త అయిన కంసుడ్ని చంపిన నిన్నుకూడా నా గిరిదుర్గంలో బంధిస్తాను.మీ ముగ్గురూ కలసి నాతో మల్లయుద్ధం చేసి నన్ను గెలవండి " అన్నాడు గర్వంగా

"ఒక్కడితో ముగ్గురు కలబడటం ధర్మం కాదు. మా ముగ్గురిలో నీకు నచ్చిన ఒక్కడితో మల్లయుద్ధం చేసిగెలువు." సవాలు చేశాడు కృష్ణుడు.

"కృష్ణా ! నీ ధర్మ ప్రజ్ఞకు మెచ్చుకొంటున్నాను. నేను వీరుడ్ని ! వీరుడితోనే పోరాడతాను. నాకు సరియైన జోడు ఈ భీముడు. వీడితోనే మల్లయుద్ధం చేస్తాను."

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భీమజరాసంధుల యుద్ధం ప్రారంభమయ్యింది.

ప్రాణాలకుతెగించి పోరాడారిద్దరూ. సింహంతో సింహంతలపడినట్లు, కొండను కొండ ఢీకొన్నట్లు, పదమూడు రోజులపాటు జరిగిన మల్ల యుద్ధంలో ఎవరికి ఎవరూ తగ్గటంలేదు. ఈ అనిశ్చిత పోరాటాన్ని సహించ లేక కృష్ణుడు భీముడ్ని ఉత్సాహ పరుస్తూ జరాసంధుని రెండుగా చీల్చివేయ మనీ, చీల్చిన భాగాలను విదిక్కులుగావిసిరివేయమనీ సైగచేశాడు. కృష్ణుడు చెప్పినట్లుగానే భీమసేనుడు చేశాడు.

చతుర్దశినాటి రాత్రి సమయాన జరాసంధుడు ప్రాణంవిడిచాడు. కృష్ణుడి సమయస్ఫూర్తితో కార్యం నెరవేరింది. మరునాటి ఉదయం గిరిదుర్గం వెళ్ళి చెరసాలలో బంధింపబడివున్న రాజులందరినీ విడిపించాడు కృష్ణుడు. ధర్మరాజు చేయబోతున్న రాజసూయయాగానికి అందరూ రావలిసిందిగా చెప్పాడు.

మగధరాజ్యానికి జరాసంధుని కొడుకు సహదేవుడ్ని రాజుగా నియ మించి ప్రజా రంజకంగా పరిపాలన చేయమని చెప్పి జరాసంధుని ఇంద్రరథాన్నిఎక్కి విజయానందంతో ఇంద్రప్రస్థానికి చేరుకొన్నారు కృష్ణ భీమార్జునులు. జరాసంధవిజయానికి ఎంతగానో ఆనందించాడు ధర్మరాజు.

జరాసంధుని ఇంద్రరథాన్ని తీసుకొని ద్వారకకు వెళ్లిపోయాడు కృష్ణుడు.

ధర్మరాజు రాజసూయ యాగానికి కావల్సిన ధనంకోసం నల్గురు తమ్ముళ్లనూ నాలుగు దిక్కులకు దిగ్విజయయాత్రకు పంపించాడు. ఇంద్రప్రస్థ అంతఃపురం ధనరాసులతో నిండిపోయింది. రాజసూయానికి సన్నద్ధతలు నడుస్తున్నాయి. దేశదేశాల రాజులకు ఆహ్వానాలు వెళ్ళాయి. ఇంద్రప్రస్థ రాజవీధులన్నీ కళాత్మకంగా తీర్చిదిద్ది స్వాగతమంటపాలు సిద్ధంచేశారు. వందలాది గుడారాలు నిర్మింపబడ్డాయి.

ఇంద్రప్రస్థమే సందడిసందడిగావుంది.

## రాజసూయం

ధర్మరాజుని రాజసూయానికి సమస్త భారతావనికి ఆహ్వానాలు వెళ్ళాయి.

ఒక్కొక్కరుగా సమస్త రాజులు వస్తున్నారు.



పుత్రమిత్రపరివారంగా ద్రుపదుడు వచ్చాడు. చేదిదేశంనుండి శిశుపాలుడు, ప్రాగ్జ్యోతిషంనుండి భగదత్తుడూ వచ్చారు. యాదవరాజ్యం నుండి బలరాముడూ, హస్తినాపురం నుండి భీష్మపితామహుడూ, విదురుడూ, ద్రోణాచార్యుడూ, దుర్యోధన, దుశ్శాసన, కర్ణ, కృప, శకుని, సైంధవాదులు వచ్చారు. అతివయోవృద్ధుడు బాహ్లికుడు వచ్చాడు. పరమ తపోధనుడు వ్యాసమహర్షి వచ్చాడు. స్వర్గంనుండి నారదాది మునులు వచ్చారు. మద్ర దేశంనుండి శల్యుడు, పౌండ్రకదేశంనుండి వాసుదేవుడు, మత్యదేశంనుండి విరాటుడు, మగధనుండి సహదేవుడు వచ్చారు. ఆంధ్ర, తమిళ, కేరళ, కర్ణాటక, సింజహాళ దేశాల రాజులుకూడా వచ్చారు.

రాజసూయయాగం ప్రారంభమయ్యింది.

దౌమ్యుడు,పైలవ మహర్షి హోతలుగా,

యాజ్ఞవల్క్యుడు అధ్వరుడిగా,

వ్యాసమహర్షి బ్రహ్మగా,

సుసాముడు ఉద్ఘాతగా,

నారదాదులు సదస్యులుగా,

భీష్మాదులు సహాయులుగా

ఏడురోజులు నభూతో నభవిషతిగా రాజసూయం జరిగింది.

యాగసమాప్తికి అగ్రపూజ జరుగవలసిన కార్యక్రమం మిగిలివుంది. సమస్తరాజుల సమక్షంలో ధర్మరాజు కులపెద్దభీష్ముడ్ని అడిగాడు –

“ పితామహా ! నేనెవరికి అగ్రపూజ చేయాలి ”

“ ధర్మజా ! నారాయణాంశసంభూతుడైన శ్రీకృష్ణుని ముందుపెట్టుకొని ఎవరికి అగ్రపూజ చేయాలని అడుగుతున్నావేమిటి? శ్రీ కృష్ణుని మించిన దేవుడెవరు ! అతనికే అగ్రపూజచేయి.” అన్నాడు భీష్ముడు.

భీష్ముని మాటను వ్యాసమహర్షికూడా అంగీకరించాడు.

వెంటనే సహదేవుడు కృష్ణుడ్ని ఆదరంగా తీసుకొచ్చి అగ్రసింహాసనం మీద కూర్చోపెట్టాడు. పాండవులందరూ ద్రౌపదీసహితంగా కృష్ణుడి కాళ్ళుకడిగి నెత్తిన చల్లుకొన్నారు. నారద, వ్యాస, భీష్మ, సంజయాదులు, చాలా సంతోషపడ్డారు. ఆదిమధ్యాంతరహితుడు, త్రివిక్రముడూ, సమస్త కళ్యాణ కారకుడూ, నమ్మినవారినీ నమ్మనివారినీకూడా కాచి రక్షించే దేవదేవుడైన కృష్ణుడు అగ్రపూజ స్వీకరించాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధరిత్రి పులకించింది.

దేవమునులందరూ కృష్ణునికి చేయెత్తి నమస్కరించారు.

వందిమాగదులు జయజయస్తుతులతో పాటలుపాడారు.

'జయవాసుదేవా ! మహిమ ప్రభావా ! '

'జయనందనందనా ! యదుజనానందనా !

'జయ అప్రమేయా ! జనవందితాయా ! '

అంటూ గానంచేశారు.

## శిశుపాల వధ

శ్రీకృష్ణునికి జరుగుతున్న అగ్రపూజకు అసూయపడ్డాడు చేదిరాజ్యపు శిశుపాలుడు ! సర్వవిద్యాపండితుడు భీష్ముడు, వేదవిజ్ఞాన సముద్రుడు వ్యాసుడు, చతుర్దశ భువన సంచారి నారదుడు, మహాశస్త్రాచార్యుడు ద్రోణుడు మొదలైనవారందరూ అంగీకరించి గౌరవించిన అగ్రపూజను అధిక్షేపిస్తూ నిల్చున్నాడు శిశుపాలుడు.

"ధర్మజా! ఏమిటి నీవు చేస్తున్నపని ! వీరులూ శూరులూ ధీమంతులూ శ్రీమంతులూ పండితులూ మునీశ్వరులూ వయోవృద్ధులు నిండివున్న ఈ మహాసభలో సామాన్యుడైన శ్రీకృష్ణునికి అగ్రపూజచేసి మమ్ములనందరినీ అవమానిస్తున్నావు ! రాజలోకానికి తలవంపులు తెస్తున్నావు ! ఆలుమందలతోనూ ఆలమందలతోనూ కాలంగడిపేవాడికి అగ్రపూజ ఏమిటి? ముదిమితో మతితప్పిన భీష్ముని మాటను విశ్వసించి పల్లెగోపాలుని పూజించి మమ్ములనందరినీ తృణీకరించటంలో నీ ఉద్దేశ్యమేమిటి ?

నీవు ఈ కృష్ణునిలో చూచిన గొప్పతనం ఏమిటి ?

భీష్మునికన్నా వయోవృద్ధుడా ! ద్రోణునికన్నా అస్త్రపండితుడా ! వ్యాసునికన్నా మేధావియా! నారదునికన్నా పరమ భక్తుడా ! దుర్యోధనుని కన్నా అభిమానవంతుడా ! కర్ణునికన్నా దానశీలుడా ! ఏమిటి ఈ కృష్ణుని గొప్పతనం ! గుణంలోనూ కులంలోనూ ఎవరికంటే గొప్పవాడు. ఒక స్త్రీ కాముకుడికి అగ్రపూజచేసి నీ అవివేకాన్ని మాకందరికీ తెలియచేశావు. ఈ అగ్రపూజను నేను అంగీకరించను." అంటూ కృష్ణుని నిందించాడు శిశుపాలుడు.

అపుడు భీష్ముడు " శిశుపాలా ! అవివేకాన్ని చూపించినది ధర్మరాజు కాదు నీవే ! ఇందరు అంగీకరించిన కృష్ణుడ్ని నీవే తూలనాడుతున్నావు



ఇదినీకు మంచిదికాదు. కృష్ణుడంటే ఎవరనుకొన్నావు! ఆదిమధ్యాంత రహితుడు. నిత్య సంతోషి. పండితులకే పండితుడు. కృష్ణుని దూషించి ఆపదను తెచ్చుకోకు " హితం చెప్పాడు భీష్ముడు.

భీష్ముని మాటలను లక్ష్యపెట్టలేదు శిశుపాలుడు. భీమునికి మండిపోయింది. "వెధవనిచంపుతాను" అంటూ లేచాడు. భీముడ్ని శాంతపరిచాడు భీష్ముడు.

శిశుపాలుని దుర్భర నిందనలన్నీ శాంతంగా భరిస్తున్నాడు కృష్ణుడు. కృష్ణుని మౌనాన్ని అసమర్ధతగా భావించాడు శిశుపాలుడు. ఎవరు ఎన్ని చెప్పినా వినలేదు. రోగిష్టివాడికి బెల్లంకూడా చేదుగాఅనిపిస్తుంది. భీష్ముని శాంతం, కృష్ణుని మౌనం, పాండవుల మంచితనం శిశుపాలునికి అర్థం కాలేదు. ప్రళయానికి ముందు ప్రశాంతత ఉంటుందని తెలియని మూర్ఖుడు. ఉపేక్షించినకొద్దీ ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. చేతకత్తులుబట్టి కృష్ణుని ఆజ్ఞకోసం సిద్ధంగావున్నారు యాదవవీరులు. ఏనిమిషం ఏం జరుగుతుందోనని భయపడుతున్నాడు ధర్మరాజు. అప్పటివరకూ శాంతచిత్తుడై కూర్చున్న కృష్ణుడు లేచాడు.

" శిశుపాలా ! వికృతరూపంతో పుట్టిన నీవు నా స్పర్శతో మామూలు రూపం పొందావు. నా చేతిలో నీకు మరణంవుందని తెలిసి కన్నీరుకార్చిన మీఅమ్మకు నూరు తప్పులవరకూ కాపాడతానని మాటిచ్చాను. అత్తకొడుకువని ఇంతవరకూ నిన్ను ఉపేక్షించి ఊరుకొన్నాను. ఇకనిన్ను దండించక తప్పదు" పకపకా నవ్వాడు శిశుపాలుడు.

" ఏమిటీ ! నన్ను దండిస్తావా ! ఆవులు తోలినంత సులభంకాదు నన్ను దండించటమంటే ! అయినా చూపించు నీ శక్తియేమిటో నేనూ చూస్తాను." అంటూ కత్తిదూసి నిలబడ్డాడు శిశుపాలుడు.

"బుద్ధిః కర్మానుసారిణీ" నీ తలరాత నిన్నిలా ఆడిస్తున్నది. ఈనాటితో నీ ఆయువు తీరిపోయింది." అంటూ కృష్ణుడు సుదర్శన చక్రాన్ని విసిరాడు. నిప్పులు కక్కుతూవెళ్ళి శిశుపాలుని తలను ఖండించింది సుదర్శనం. అందరూ చూస్తుండగా శిశుపాలుని దేహంనుండి ఒకదివ్యకాంతివెలువడి కృష్ణునిలో లీనమైపోయింది. అగ్రపూజ ముగిసింది.

జరాసంధ వధతో ప్రారంభమైన రాజసూయం శిశుపాల వధతో ముగిసింది. ధర్మరాజు ద్రౌపదీ సహితంగా 'అవబృధ' స్నానం చేశాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాజసూయానికొచ్చిన రాజులందరూ తిరిగి తమతమ దేశాలకు ప్రయాణం మొదలుపెట్టారు. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పుకొన్నాడు ధర్మజుడు. వ్యాసమహర్షి 'బదరికా' వనానికి, భీష్మాదులు హస్తినానగరానికి వెళ్ళిపోయారు.

దుర్యోధనుడు శకుని ఇంకా ఇంద్రప్రస్థంలోనే మిగిలిపోయారు. ఎందు కంటే మిగిలిన ధనరాసుల లెక్కపత్రాలనూ, ఖర్చువివరాలనూ ధర్మరాజుకి అప్పగించవలసి వుంది. రాజసూయ యాగ దానధర్మాలు, ఖర్చువెచ్చాలు దుర్యోధనుని చేతుల మీదుగానే జరిగాయి.

## అవమానం

రాజసూయానికి వచ్చిన దుర్యోధనునికి మయసభా విశేషాన్ని చూడాలనిపించింది. అంతవరకూ మయమందిరాన్ని చూచే తీరికలేక పోయింది. మామ శకునితో కలసి కల్లు త్రాగుతూ మయసభను చూద్దాం రమ్మన్నాడు. నాకు విశ్రాంతికావాలి నీవే వెళ్ళి రమ్మన్నాడు శకుని.

MOHANPUBLICATIONS.COM

దుర్యోధనుడు మయసభకు ప్రవేశించాడు. దాని అనితర సౌందర్యాన్ని చూచి పొంగిపోయాడు.మయబ్రహ్మ పనితనమో, కల్లుత్రాగినమత్తో, తెల్చుకోలేకపోయాడు. ద్వారంవున్నచోట గోడనుకొన్నాడు. గోడవున్నచోట వాకిలి అనుకొన్నాడు. చంద్రమణి చూచి చంద్రుడు అనుకొన్నాడు. వచ్చిన మార్గమేదో వెళ్ళేదారియేదో నిర్ణయించుకోలేక పోయాడు. తికమకపడ్డాడు. తత్తరపడుతూ తిరిగాడు. నీటితో నిండిన నిజమైన జలాశయాన్ని మాయ అనుకొన్నాడు. కృత్రిమ జలాశయాలను నిజమైన నీరుగా తికమక పడ్డాడు. బొమ్మలను చూచి మనుష్యులనుకొని పలకరించాడు. ఇదేదో మాయాలోకం అనుకొంటూ బయటకు వెళ్ళబోయి జలాశయంలో దభీలున పడిపోయాడు.

సరిగ్గా అదే సమయానికి ద్రౌపదితోపాటుగా వచ్చిన పాండవులు దుర్యోధనుని అవస్థచూచి నవ్వారు. ద్రౌపదికూడా పొంగిపొంగి నవ్వింది. ధర్మరాజు వచ్చి అందరినీ మందలించాడు. భీముని చేత పొడిగుడ్డల్నిప్పించి ఆదరంగా బయటకు తీసుకెళ్ళాడు ధర్మరాజు.

దుర్యోధనునికి తనభంగపాటు భరించరాని అవమానంగా అనిపించింది. తననుచూచి పకపకా నవ్విన ద్రౌపది ముఖమే మళ్ళీ మళ్ళీ కళ్ళలో కన్పిస్తూవుంది. సిగ్గుతో బిక్కచచ్చిపోతున్నాడు. మనస్సులోని మథనాన్ని బయటకు తెలియనివ్వకుండా ఎలాగో ఒకలా హస్తినాపురానికిచేరుకొన్నాడు.



హస్తినకు వచ్చాడన్న మాటేగాని మయసభలో జరిగిన భంగపాటును మరచిపోలేకపోతున్నాడు. దుర్యోధనుని అభిమాన సముద్రం సంపూర్ణంగా ఎండిపోయింది. చేతిలో ధనుస్సుందికానీ పొదిలో బాణాలులేవన్నట్లు తళమళపడ్డాడు. దుశ్శాసనుడ్ని పిలిపించుకొని యువరాజ కిరీటాన్నీ రాజముద్రికనూ ఇచ్చి ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. విషయంతెలిసిన కర్ణుడు,శకుని పరిగెత్తుకొంటూ వచ్చారు. దుర్యోధనుని మనోబాధని పోగొడుతూ ఆరాత్రంతా సుయోధన మందిరంలోనే వుండిపోయారు.

## శకుని కుతంత్రం

ఎవరెన్నిచెప్పినా దుర్యోధనునికి రుచించలేదు. అతనిదొక్కటే పంతం. పాండవుల సంపదలన్నీ నాశనంచేయాలి. పాండవుల మదమణచాలి. అవమానించాలి. ఏకాంతంగా మామశకునితో తన అక్కసునంతా బయట పెట్టాడు. ఏదైనా ఒక ఉపాయం చెప్పమని ప్రాదేయపడ్డాడు దుర్యోధనుడు.

నక్కలాగ నవ్వాడు శకుని.

"మేనల్లుడివి ! నీవింతగా బాధపడుతున్నావుగాబట్టి నేనొక ఉపాయం చెబుతున్నానువిను ! ధర్మరాజుకి జూదం అంటే మహాఆసక్తి అని నీకు తెలుసుగదా! పరాక్రమంతో మనం వారిని గెలిచేదారిలేదు కాబట్టి వారి నిక్కడకు పిలిపించు ధర్మరాజుతో పాచికలాడి వాడ్ని సర్వనాశనంచేస్తాను. పాండవ సామ్రాజ్యాన్ని నీకు కట్టబెడతాను. మాటతప్పితే నీతల్లికి తోడబుట్టిన వాడ్నేకాదు !"

ఈసారి నవ్వటం దుర్యోధనునివంతైంది.

"ఏమిటి మామా ! త్రాగిమాట్లాడుతున్నావా ! ధర్మరాజుతో జూదం ఆడటమంటే కొరివితో తలగోక్కున్నట్లే ! సొల్లుమాటలుమాని మంచి ఉపాయం వుంటేచెప్పు."

"అల్లుడూ ! మంచిగోరేమామను కించపరుస్తున్నావు ! నాదగ్గరవున్న పాచికలుమామూలు పాచికలుకావు. మాయా పాచికలు ! నేను కోరిన పందెం పడాల్సిందే. నేనుచెప్పినట్లువినాల్సిందే." గర్వంగా గడ్డాన్ని సవరించుకొన్నాడు శకుని.

" నిజంగానా మామా ! "

దుర్యోధనునికి పరీక్షించి చూపించాడు శకుని. ఆపాచికలు శకుని చెప్పినట్లుగా పందెం పడుతున్నాయి. మళ్ళీమళ్ళీ పరీక్షించి చూచాడు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుర్యోధనుడు. శకుని మాయాజాలానికి బిత్తరపోయాడు.

" నీకీ పాచికలు ఎక్కడివి మామా !"

" నాతండ్రి కానుకగా నాకిచ్చాడు."

"భళా! మామా ! నాకున్న ఆశాదీపానివి నీవే ! ఈ మాయాపాచికలతో జూదమాడి పాండవుల ఆస్తినంతా కొల్లగొట్టేస్తాను."

" పెద్దలందరూ అంగీకరిస్తే నీపని సులువేమరి !"

" నామాటకాదనే పెద్దలెవరు ? నాకు నేనే పెద్దను "

" ముందు నీ తండ్రి ఒప్పుకోవాలిగదా !"

" నా తండ్రికి నేనంటే చాలాప్రేమ ! ఇష్టమున్నా లేకున్నా నా మాటవింటాడు. వినేట్లుగా చేస్తాను చూడు." అంటూ సంతోషపడ్డాడు దుర్యోధనుడు.

## దుర్యోధన దుర్మార్గం

ధృతరాష్ట్రుడు అంతఃపురంలో సంగీతంవింటున్నాడు. ఏడెనిమిది మంది ఒకరి తరువాత ఒకరు సంగీతం వినిపిస్తున్నారు. ధృతరాష్ట్ర మందిరానికివస్తూనే దుర్యోధనుడు వాళ్ళందరినీ వెళ్ళమంటూ సైగచేశాడు. తలలు వంచి నమస్కరిస్తూ వెళ్ళిపోయారందరూ. దుర్యోధనుని అడుగులధ్వని విన్నాడు ధృతరాష్ట్రుడు.

" ఎవరూ ! "

" నేను తండ్రీ ! దుర్యోధనుడ్ని ! "

" రా దుర్యోధనా ! ఏమిటిలా వచ్చావు ! "

దుర్యోధనుడు తండ్రికిదగ్గరగావచ్చి కూర్చున్నాడు. దుర్యోధనుని వళ్ళంతా తడుముతూ ధృతరాష్ట్రుడు -

" నీవు ఒక్కడివే వచ్చావా ! "

ధృతరాష్ట్రుని ప్రశ్నకు దుర్యోధనుడు సమాధానం చెప్పలేదు.

" మాట్లాడవేం దుర్యోధనా !"

" ఏం మాట్లాడను తండ్రీ ! ఇంద్రప్రస్థంనుంచి వచ్చిననాటినుండి నాకునిద్ర రావటంలేదు. ఆకలిలేదు. నాలో ఉత్సాహంపోయింది. "

" ఎందుకని నాయనా ! "

మయసభలో తనకు జరిగిన అవమానాన్ని చిలవలుపలవలు చేసి చెప్పాడు ధృతరాష్ట్రునికి. దుర్యోధనుడు చెప్పినదంతా సానుభూతిగా విన్నాడు ధృతరాష్ట్రుడు.

MOHANPUBLICATIONS.COM



"జరిగింది జరిగిపోయింది. పీడకలగా మరిచిపో నాయనా ! "

"ఎలా మర్చిపోవటం ! మనిషి ఉపకారాన్ని మర్చిపోగలడుగాని అపకారాన్ని మర్చిపోలేడు. పాండవులు నాకుచేసిన అవమానం మర్చిపోవాలంటే ఒకటేమార్గంవుంది."

" ఏమిటది దుర్యోధనా ! "

" మరణం "

" దుర్యోధనా ! ఏమంటున్నావు నాయనా ! "

" అగ్నిలోపడి ఆత్మాహుతి చేసుకొంటాను. అవమానం భరించి బ్రతకటంకంటే అభిమానవంతులకు ఆత్మార్పణమే ఉత్తమమార్గం. పితామహునికీ నీకూ పాండవులపై అభిమానం ఎక్కువ." నిష్ఠూరమాడాడు దుర్యోధనుడు.

"దుర్యోధనా నీకేమని చెప్పాలో తెలియటంలేదు. పాండవులిప్పుడు బలవంతులు. వాళ్ళను ఎదిరించటం క్షేమకరం కాదు. బలవంతులతో విరోధంకంటే మిత్రత్వం మంచిది. పాండవులు మయసభను నిర్మించారు గదా! నీవుకూడా మయసభను మించిన భవనాన్నికట్టించు. పాండవులు నీకన్నా శ్రీమంతులుకారుగదా !"

"నా గుండెలలోని గాయం నీకు తెలియటంలేదు తండ్రీ ! నన్ను పాండవులు అవమానించారు. ఆ పంచపత్ని ద్రౌపది నన్నుచూచి నవ్వింది."

" దానికిపుడు నువ్వేం చేయాలనుకొంటున్నావు ?"

" పరాక్రమంతో సాధించటానికిదారిలేనపుడు కుటిలోపాయంతో సాధించటం రాజనీతి. పాండవుల సర్వస్వాన్నీ నాశనం చేసుకొంటాను. బ్రతుకుతూనే చావాలి చస్తూనే బ్రతకాలి వాళ్ళు "

" అయితే అందుకు నీవనుసరించే మార్గం ఏమిటి ? "

" జూదం ! "

" ధర్మరాజుని జూదంలో ఓడించటం గంధర్వులకు కూడా సాధ్యం కాదు. "

"మామూలు జూదంలో ధర్మజుడు గొప్పవాడేమో కాని మాయా జూదంలోకాదు."

" మాయాజూదమా ! "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుర్యోధనుడు ధృతరాష్ట్రునికి మాయాపాచికలగురించి చెప్పాడు. కొద్దిగా మెత్తబడ్డాడు ధృతరాష్ట్రుడు. అయితే పాండవుల్ని హస్తినాపురికి పిలిపించటానికి ఒక కారణంకావాలి ఇంద్రప్రస్థంలోవున్న మయసభవంటి సభామందిరాన్ని నిర్మించాలని నిశ్చయించాడు దుర్యోధనుడు. మేధావులైన శిల్పుల్ని పిలిపించి లెక్కకుమించిన వ్యయంతో నూరు మహాద్వారాలతో వేయిరత్నస్థంభాలతో సువిశాలమైన సభామందిరాన్ని కట్టించాడు.

దానిపేరు 'తోరణ స్ఫటికం '

ధృతరాష్ట్రుడు విదురుని పిలిపించి "విదురా! ఇంద్రప్రస్థానికెళ్ళి నేను రమ్మన్నానని చెప్పి పాండవుల్ని తీసుకొని రా ! మనం క్రొత్తగా నిర్మించిన సభామందిరాన్ని చూచి వెళతారు. ధర్మజాదులు దుర్యోధనాదులు జూద మాడుతుంటే చూడాలనివుంది."

"అన్నయ్యా! ఇదేమి కోరికమీకు! జూదం చెడువ్యసనం. జూదంలో దిగినవాడికి మానమర్యాదలు కుల ప్రతిష్ఠలు గుర్తుకురావు. జూదం సర్వ వినాశానానికి మూలం." అంటూ హితవు చెప్పబోయాడు విదురుడు.

"జూదం చెడ్డదని నాకు తెలియదా విదురా ! లేనిపోనివి ఊహించట మెందుకు.జరగరానిది ఏదైనా జరిగితే మందలించటానికి మనంవున్నాం గదా! పాండుకుమారులను చూచి చాలా కాలం అయ్యింది. వెంటనే బయలు దేరివెళ్ళు"

ధృతరాష్ట్రుడు ఆజ్ఞాపిస్తున్నాడో, అభ్యర్థిస్తున్నాడో, అర్థంకాలేదు విదురునికి. మహారాజు ! అందునా అగ్రజుడు ! చెప్పినట్లుగా చేయటమే తనపని. అనుకొంటూ ఇష్టంలేకుండానే ఇంద్రప్రస్థానికి బయలుదేరాడు విదురుడు.

ఇంద్రప్రస్థం సస్యశ్యామలంగావుంది. పాండవులు ఇంద్రప్రస్థానికొచ్చి అప్పటికి ఇరవైమూడు సంవత్సరాలు అయ్యింది. అపరవైకుంఠంలావున్న ఇంద్రప్రస్థపురం ప్రవేశించి విదురుడు ముందుగా కుంతీదేవిని దర్శించు కొన్నాడు. పాండవులు విదురుని ఎంతో గౌరవంగానూ ఆత్మీయంగానూ ఆదరించారు పాండవుల పుత్రులనుచూచి సంతోషించాడు విదురుడు. యోగక్షేమాల తరువాత ధృతరాష్ట్రుని ఆహ్వానాన్ని చెప్పాడు.



" పెదనాన్న అంటే తండ్రితరువాత తండ్రి ! ఆయనరమ్మని ఆహ్వానం పంపినపుడు వెళ్ళకపోవటం మర్యాదకాదు. రేపే బయలుదేరివస్తాం" అన్నాడు ధర్మరాజు.

మరునాటి సూర్యోదయమే కుంతీ ద్రౌపదీ సహితంగా తమ్ముళ్ళతో హస్తినకు బయలుదేరివచ్చాడు ధర్మరాజు. పాండవుల రాక ముందుగా తెలిసిన దుర్యోధనుడు కోటగుమ్మం దగ్గరేవుండి పాండవులకు స్వాగతం చెప్పాడు. అంతఃపురానికి వస్తూనే పాండవులు భీష్మ, బాహ్లిక, ద్రోణ, కృపాచార్యులకు పాదాభివందనం చేశారు. తరువాత పెదనాన్న మందిరానికెళ్ళి పెద్దమ్మ గాంధారికీ ధృతరాష్ట్రునికి అభివందనంచేశారు. దుర్యోధనుని భార్య భానుమతి ద్రౌపదీదేవిని అంతఃపురంలోకి తీసుకొని వెళ్ళింది.

ధర్మరాజు ఇంద్రప్రస్థంనుండి బయలుదేరినపుడే దుశ్శకునాలను గమనించాడు విదురుడు. కానీ ఎవరికీ చెప్పలేదు.

పాండవకౌరవులు ఆ రోజంతా ఆనందంగా గడిపారు. మరునాటి ఉదయం కొత్తగా నిర్మించిన 'తోరణ స్ఫటికం' వెళ్ళారు. రాజసభామందిర మంతా తిరిగిచూచారు.

విందువినోదాలతో కొంతసమయం గడిచింది.

### మాయాజూదం

అందరూ ఆనందంగావున్న సమయంలో ధర్మరాజుతో దుర్యోధనుడు అన్నాడు.

"ధర్మరాజా ! సరదాగా పాచికలాడుకుందాం "

"వద్దు దుర్యోధనా ! జూదంలోదిగిన తరువాత మనల్ని మనం మర్చి పోతాం. అనవసర అనర్థాలకు దారితీసినట్లుగా అవుతుంది. " అన్నాడు ధర్మరాజు.

" ఏదో సరదా పడుతున్నాడు దుర్యోధనుడు. కాసేపు కాలక్షేపానికి ఆడుకుందా. ధర్మజా ! " అన్నాడు శకుని

" నేను ఆడను మామా ! "

" ఎందుకని ధర్మజా ! ఓడిపోతానని భయమా "

" భయమా ! ధర్మానికి తప్ప మరొకదానికి భయపడను నేను"

" అయితే మరి ఆడుకుందాం పద ! "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పాళీ,పాచికలు,పరుపులు,ఆసనాలు క్షణంలో సిద్ధంచేశారు సేవకులు. కురుపాండవులందరూ వున్నారు. భీష్మ ధృతరాష్ట్రులు గాంధారీ సమేతంగా వచ్చారు. ద్రోణ కృపాచార్య అశ్వత్థామలుకూడా పాచికలాటను చూడటాని కొచ్చారు. వినోదంగానే మొదలైయింది ఆట

" రా దుర్యోధనా ! పాచికలు వేద్దువుకాని " అన్నాడు ధర్మరాజు

" నేనుకాదు నా తరపున మామ శకుని ఆడతాడు "

ఆటప్రారంభించారు శకుని చెప్పిన పందాన్ని ధర్మరాజు వేస్తున్నాడు. ప్రతి పందెలోనూ ధర్మరాజే గెలుస్తున్నాడు. శకుని ఓడిపోతున్నాడు.

"చూచావా దుర్యోధనా ! ధర్మరాజును గెలవటం అంటే సామాన్యం కాదని. నీకు నేనెన్నోసార్లు చెప్పాను. ఇపుడు చూచావుగదా " అన్నాడు శకుని.

"ఇక ఆడటం చాలు మామా" అంటూ లేవబోయాడు ధర్మరాజు. లేవబోతున్న ధర్మరాజును చేయిపట్టుకొని కూర్చోపెట్టాడు శకుని.

" పందెంలేకుండా వట్టి ఆట ఆడటం ఎవరికైనా విసుగ్గానేవుంటుంది అల్లుడూ"

" పందానికి నేను సిద్ధమే !" అన్నాడు దుర్యోధనుడు

మొదటి పందెం ధర్మరాజే గెలిచేట్లు చేశాడు శకుని.

కురుపెద్దల సమక్షమున జూదం జరుగుతూవుంది. అప్పటివరకూ జరిగింది నిజమైన జూదం. ఇకనుండి జరుగబోయేది మాయా జూదం. పాచికలను కళ్ళకద్దుకొంటూ పందెంవేస్తున్నాడు శకుని. ఓడిపోతున్నాడు ధర్మరాజు. ఓడుతున్నకొద్దీ ఆవేశపడుతున్నాడుధర్మజుడు. ఆవేశపడుతున్నకొద్దీ వివేకాన్ని మర్చిపోతున్నాడు.

నగలుపోయాయి.

నాణ్యాలు పోయాయి.

రత్నరాసులు పోయాయి.

అశ్వగజబలాలు పోయాయి.

దాసదాసీజనాలతోపాటు అంతఃపురాలు పోయాయి.

చివరకు ఇంద్రప్రస్థరాజ్యం పోయింది.

దేవబ్రాహ్మణ మాన్యాలు తప్ప సర్వం ఓడిపోయాడు ధర్మరాజు.



అపుడు దుర్యోధనుడు "మామా! ధర్మరాజువద్ద ఇంకేముంది పందెం కాయటానికి అయిపోయింది అంతా అయిపోయింది" అన్నాడు ఎగతాళిగా.

"దుర్యోధనా! తెలివితక్కువగా మాట్లాడకు. ఇంద్రప్రస్థంపోతే ఏమయింది. రాజ్యానికన్నా విలువైన నలుగురు తమ్ముళ్ళున్నారు. ఆడదలచు కొంటే ఇంకా అవకాశముంది." అన్నాడు శకుని.

"అలాగైతే పందెంకాయమను ! ధర్మరాజువద్ద ఇంతవరకూ గెల్చుకొన్న సమస్తం ఒకఎత్తు ! ఒక్కొక్క పాండు పుత్రుడు ఒకఎత్తు!" అన్నాడు దుర్యోధనుడు.

అప్పటివరకూ పొంగుతున్న కోపాన్ని మనసులోనే దిగమింగుతున్న విదురుడు– "దుర్యోధనా ! ఏమిటీ ఆగడం! పాండవులతో వైరాన్ని సృష్టించు కొంటున్నావు. ఇది నిప్పుతో చెలగాటం. నీవు చేస్తున్నది సహించరాని నేరం. ధర్మమూర్తియైన యుధిష్ఠురునిబాధించటం నీకూ నీ సామ్రాజ్యానికి మంచిది కాదు." అన్నాడు.

"విదుర మహాశయా ! ఏమిటీ అధిక ప్రసంగం నాయింటికూడు తింటూ – నన్నే విమర్శిస్తున్నావా ! నీ మర్యాదను నీవు కాపాడుకోవటం మంచిది."

"దుర్యోధనా ! చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ఏమిటీ అహంకారం!" ఉండబట్టలేక అన్నాడు భీష్ముడు.

"అహంకారంకాదు తాతా ! హస్తినాపుర సామ్రాట్టుగా ఇది నా ఆజ్ఞ!" అధికార స్వరంతో అన్నాడు దుర్యోధనుడు. సభలో సూదిపడితే శబ్దం అయ్యేంత నిశబ్దం ఆవరించుకొంది. కురువృద్ధ గురువృద్ధ మంత్రి పురోహిత సోదర సేవకాజనమందరికీ వినబడేట్లుగా దుర్యోధనుడు రాజశాసనం చేశాడు. –

"ఈసభలో ధర్మాధర్మ నిర్ణయాలు చేయటంకానీ, బహిష్కరించి బయటకు వెళ్ళటంకానీ ఎవరూ చేయకూడదు. ఇది రాజాజ్ఞ ! అంతేకాదు ఇష్టమున్నా లేకున్నా ఎవరి ఆసనంలో వాళ్ళు కూర్చునితీరవలసిందే. ఈ రాజాజ్ఞను ధిక్కరించటం రాజద్రోహనేరంగా పరిగణించబడుతుందని సభాముఖంగా అందర్నీ హెచ్చరిస్తున్నాను." అంటూ గంభీరంగాచెప్పి అందరినీ ఒకసారి పరీక్షించిచూచి పాచికలదగ్గరకువెళ్ళి శకునిమామ దగ్గర కూర్చున్నాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"పందెంవేయిమామా !" అన్నాడు దుర్యోధనుడు

"తొందరపడకు అల్లుడూ ! ధర్మరాజు పణంపెట్టాలిగదా ! చెప్పు ధర్మజా ! పందెంలో ఎవరిని పణంగా పెడతావు ?" కవ్వించాడు శకుని.

దురదృష్టదేవత ధర్మరాజును ఆవహించింది.

"నాగాయుతబలసంపన్నుడూ, అమిత పరాక్రమశాలి నా ప్రాణ ప్రియుడు భీమసేనుడ్ని పణంగాపెడుతున్నాను."

భీముడ్ని గెల్చుకొన్నాడు దుర్యోధనుడు.

"దేవేంద్రసముడూ, అరివీర భయంకరుడూ, సవ్యసాచి బిరుదాంకితుడూ, లోకైక ధనుర్ధారీ నాకు కుడిభుజమైన అర్జునుడ్ని పణంగా పెడుతున్నాను."

అర్జునుడ్నికూడా గెలుచుకొన్నాడు దుర్యోధనుడు.

తరువాత నకులుడ్ని

ఆ తరువాత సహదేవుడ్ని

చివరకూ తనను తానే పణంగా పెట్టుకొని ఓడిపోయాడు ధర్మరాజు.

కౌరవులందరూ కేకలువేశారు ! చప్పట్లు కొట్టారు ! పగలబడి నవ్వారు! జబ్బలుచరుచుకొన్నారు ! చంకలు గుద్దుకొన్నారు ! వికటాట్టహాసాలు చేశారు! ఒకళ్ళనొకళ్ళు కౌగలించుకొన్నారు. వీర వికృత విన్యాసాలు చేశారు! కదం త్రొక్కారు!

పాండవులు నిర్విణ్ణులై తలలువంచారు.

అంతలో శకుని పైకిలేచి "ఆగండి ! ఏమిటీ అల్లరి ! ధర్మరాజు సంపూర్ణంగా ఓడిపోయాడని మీరనుకొంటున్నారు. ఆయనకింకా ఒక అవకాశంవుంది." అన్నాడు

" సమస్తం పోగొట్టుకొన్నాను. ఇక నాదగ్గరేముంది ? "

" అదేమిటి ధర్మజా ! పాంచాలపుత్రి ద్రౌపదివుందికదా ! "

" ఏమంటున్నావు మామా ! " దైన్యంగా చూచాడు ధర్మరాజు

" అవునల్లుడూ! ఏకచక్రపురాన పరులపంచన బ్రతికిన మీరు పాంచాలీ పాణిగ్రహణంతో మహారాజులయ్యారు. ఇపుడుకూడా ఆమెవల్లనే మరలా నీ అదృష్టం తిరుగుతుందేమో "

ఆశచూపించాడు శకుని. అవునేమో అనుకొన్నాడు ధర్మరాజు.

పాంచాలినికూడా పందెంకాశాడు ధర్మరాజు.



విధి ఎదురుతిరిగింది.

ద్రౌపదికూడా కురురాజు బందీ అయ్యింది.

## ద్రౌపది వస్త్రాపహరణం

ధర్మరాజు ద్రౌపదిని పణంగాపెట్టి ఓడిపోగానే శతకౌరవులు చేసిన సందడి అంతా ఇంతాకాదు. కౌరవసభ దద్దరిల్లింది. దుర్యోధన శాసనంవల్ల కులపెద్దలైన భీష్మ విదురాదులు మూగబోయిన గొంతుకలతో దిష్టిబొమ్మల్లా కూర్చుండిపోయారు. రాజశాసనాన్ని ధిక్కరించలేకపోయారు.

"పాండవులు మాదాసులు ! పాంచాలి మా దాసి ! మా ఆగ్రహాలకూ, అనుగ్రహాలకూ తలవంచి బ్రతుకవలసిన సామాన్యులు." అంటూ పగలబడి విరగబడ్డారు. దుర్యోధనుడు విలాసంగా విదురునివంక చూచాడు. నీళ్ళు నిండిన కళ్ళతోవున్నాడు విదురుడు. "విదుర మహాశయా ! పాండవపత్ని ఇపుడు మా దాసి ! వెళ్ళి పిలుచుకొనిరండి ! ఈ సభాభవనమంతా చీపురుతో ఊడ్పించుతాను." అన్నాడు దుర్యోధనుడు.

"దుర్యోధనా ! పాండవులు నీ దాసులైతే కావచ్చునేమో ! నేనుమాత్రం నీ దాసుడ్నికాదు. నీకు చెడుకాలం సమీపిస్తున్నది. ఫలితం అనుభవిస్తావు. పాండవుల్ని తేలికగా అంచనా వెయ్యకు. " బాధగా అన్నాడు విదురుడు.

ఎక్కిరింపుగా నవ్వాడు దుర్యోధనుడు.

" నీవల్లింపులుచాలు కూర్చో ! " అంటూ తన రథసారథి ప్రాతిగామి వంక చూస్తూ "ప్రాతిగామీ ! నీవెళ్ళి అంతఃపురంలోనున్న ద్రౌపదికి ఇక్కడ జరిగిన విషయమంతా చెప్పి నా ఆజ్ఞగా పిల్చుకొని రా !" అని ప్రాతిగామిని పంపించాడు.

భయపడుతూనే వెళ్ళాడు ప్రాతిగామి. భానుమతీదేవి మొదలైన తోడికోడళ్ళతో ముచ్చటిస్తూవుంది ద్రౌపది. ప్రాతిగామి వచ్చి మౌనంగా నిల్చున్నాడు.

" ఏమిటి ప్రాతిగామీ ! " వచ్చిన కారణం అడిగింది భానుమతి

ఏం చెప్పాలో ఎలాచెప్పాలో తెలియక నిల్చుండిపోయాడు ప్రాతిగామి.

" ప్రాతిగామీ ! ఏమిటి అలావున్నావు ! ఏం జరిగింది "

" ఏం చెప్పను మహారాణీ ! జరుగరాని ఘోరం జరిగిపోయింది. ధర్మరాజులవారు సుయోధనులవారు జూదమాడారు. జూదంలో ధర్మరాజుల

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వారు సమస్తరాజ్యాన్నీ ఓడిపోయి చివరకు తమ్ముళ్ళను తననూ కూడా పందెం పెట్టుకొని ఓడిపోయారు. అంతేకాదుతల్లీ చివరకు ద్రౌపదీ దేవివారిని కూడా పందెంలోపెట్టి .... ... ఓడిపోయారు."

" అయితే ఇప్పుడేమిటి ? " గాబరా పడుతూ అడిగింది భానుమతి.

" దాసిగా దొరికిన ద్రౌపదీదేవిని సభకు పిల్చుకురమ్మని రాజాజ్ఞ"

ఈమాటవిన్నద్రౌపదిమీదపిడుగుపడినంతగా విచలిత అయ్యింది. నోటమాటరాక గుండె ఆగినట్లుగా తూలిపడబోయింది. ఏదో ప్రళయం జరుగబోతోందని ధృతరాష్ట్రుని కోడళ్ళందరూ భయంతో వణికిపోయారు.

"ప్రాతిగామీ ధర్మరాజు జూదం ఆడటం ఏమిటి ! తమ్ముళ్ళనూ నన్ను పందెంలో పణంగాపెట్టి ఓడిపోవటం ఏమిటి ! అయ్యయ్యో ! ..కట్టుకున్న ఇల్లాలిని జూదమాడినవాడు ఇంతవరకూ ఈ ప్రపంచలో పుట్టాడా! సర్వధర్మాలు తెలిసిన ధర్మరాజులవారు నన్ను... ప్రాతిగామీ నీవుచెబుతున్న మాట నిజమేకదూ ! " అనుమాన పడుతూ అడిగింది ద్రౌపది.

" నిజమేనమ్మా "

ఒక్క నిముషం ఆలోచించింది ద్రౌపది. " ప్రాతిగామీ ! నీవు నాకొక సహాయం చేయాలి. నన్ను జూదంలో పందెంకాసిన "ధర్మ"రాజులవారిని సభాముఖంగా ఒకమాటఅడిగిరా" " తాను ఓడిన తరువాత నన్ను పందెంలో పెట్టాడా ! లేక నన్ను పందెంలో ఓడిన తరువాత తానుఓడిపోయాడా ! నేను ధర్మవిజితనా ! అధర్మ విజితనా !" వెళ్ళిఅడిగిరా " అన్నది ద్రౌపది.

ప్రాతిగామి సభలోకి వచ్చి ద్రౌపది అడిగిన ప్రశ్నను సభాముఖంగా అడిగాడు. సభలోవున్నవారందరూ తెల్లముఖాలువేసి తర్కించుకోవటం మొదలుపెట్టారు. ధర్మరాజుమాత్రం తలవంచుకొని ఖిన్నుడైకూర్చుని వున్నాడు. మాట్లాడే స్థితిలో లేడు. పృథ్వీపుట్టినతరువాత ఎవరికీరాని విషమ పరిస్థితి అతనిది. ఎటువంటిమూర్ఖుడూచేయని పని చేశాడు. అయితే మరి ధర్మరాజు మూర్ఖుడా! కాదు! విధివంచితుడు! ధర్మమూర్తి ధర్మరాజు ఇటువంటి తప్పుచేయట మంటే నిప్పుకి చెదలుపట్టినట్లే ! మరి ఇదిలాఎందుకు జరిగింది ? విధిలిఖితాన్ని ప్రశ్నించి సమాధానం పొందటం ఎవరికిసాధ్యం?

"ప్రాతిగామీ ! ద్రౌపది అడిగిన ప్రశ్నకు సమాధానం ఇక్కడకు వచ్చిన తరువాత చెపుతామని చెప్పు. వెళ్ళి తీసుకొనిరా పో !" అన్నాడు దుర్యోధనుడు.



ప్రాతిగామి మరలా ద్రౌపదివద్దకు వెళ్ళాడు.

"అమ్మా! మీ ప్రశ్నకు సభలోనే సమాధానం దొరుకుతుందట ! మిమ్మల్ని తీసుకురమ్మని మహారాజుల ఆజ్ఞ"

" ప్రాతిగామీ ! నేనిపుడు ఋతుమతిని. ఇంకా ఋతుస్నానం కాలేదు. ఈ సమయాలలో కులపెద్దల ఎదుటకు రాకూడదు. సభలో ధర్మం తెలిసిన పెద్దలున్నారు. నన్ను ఏం చేయమంటారో తెలుసుకొని రా ! వాళ్ళు రమ్మంటే వస్తాను." అంది ద్రౌపది. మరలా ప్రాతిగామి సభకు వచ్చి ద్రౌపది చెప్పిన మాట అందరికీ చెప్పాడు. అందరూ మౌనం వహించారు.

అపుడు దుర్యోధనుడు "దుశ్శాసనా! ఈ ప్రాతిగామి భయపడుతున్నాడు. నీవెళ్ళి ఆ పొగరుమోతు దాసిని లాక్కొని రా! ఎందుకు రాదో చూస్తాను! వెళ్ళు "

దుశ్శాసనుడు గర్జిస్తూ అంతఃపురంలోనికి వెళ్ళాడు.

MOHANPUBLICATIONS.COM

"దుశ్శాసనా ! నేనిపుడు ఏకవస్త్రను ! గురుబంధువుల ఎదుటకు రాకూడదు." '

"ఏయ్ ! దాసీ ! ఏకవస్త్రవైనా వివస్త్రవైనా నిన్ను తీసుకొని వెళ్ళాల్సిందే! రావే రా!"

అంటూ కరుణాహీనుడై మదాంధుడై మాతృసమానురాలైన వదిన ద్రౌపదిని జుట్టు పట్టుకొని బరబరా లాక్కొని వెళుతుంటే అంతఃపుర స్త్రీలందరూ గజగజ వణికిపోయారు.

ద్రౌపది బ్రతిమలాడుతోంది.
ఏడుస్తోంది.
చేతులెత్తి దణ్ణం పెడుతోంది.
పశువులా దుశ్శాసనుడు ద్రౌపది జుట్టుపట్టుకొని వదలటంలేదు.

అయ్యయ్యో! ఏ చరిత్రా ఎరుగని దారుణ అత్యాచారమది ! ఏ యుగంలోనూ ఏ నీచుడూ చేయని నికృష్ట కృత్యం అది ! ఏనాడూ ఎప్పుడూ ఎక్కడా ఏ ఆడదానికీ జరుగకూడని జరుగరాని దుర్మార్గమది. ఏ కవీ వ్రాయలేని ఏ కథకుడూ చెప్పలేని మహా దురంతమది! శివశివా! న్యాయ దేవత భయపడి పరుగుతీసిన క్షణమది!!

భరతవంశ చరిత్ర మట్టిగలిసిన క్షణమది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధర్మంబూడిదై న్యాయం చచ్చిన సమయమది!

ధర్మదేవతను నిలువునా చీల్చి చీల్చి చంపిన నిముషమది!

ద్రౌపది దుశ్శాసనుని పట్టునుండి బలవంతంగా విడిపించుకొని సభామధ్యంలో నిల్చుని పాండవుల్ని రౌద్రకషాయత నేత్రాలతో చూచింది. తలవంచారు పాండవులు.

సభలోని పెద్దలందరికీ చేయెత్తి నమస్కరించింది ద్రౌపది.

కురువయోవృద్ధుడైన భీష్ముని వంక తదేకంగా కోపంగా దీనంగా నిస్సహాయంగా చూచింది. ద్రౌపదిచూపులకు తల్లడిల్లిపోయాడు భీష్ముడు. ప్రపంచమంతా ఒక్కటైవచ్చినా తొడగొట్టి పోరాడగల ఆ మహావీరుడు చలించిపోతూ తలవంచాడు.

"కులపెద్దలారా ! గురువృద్ధులారా ! ఏమిటీదారుణం? ఏమిటీ అత్యాచారం? పుణ్యభూమిగా కీర్తిపొందిన ఈ భారతావని ఒక అబలను ఆదుకోవటం కూడా చేతగానంతటి బలహీనులైన పుత్రుల్నికన్నదా!"

ఇక్కడ మహాపండితులున్నారు. శతాధిక వయోవృద్ధులున్నారు. న్యాయవేత్తలు,ధర్మవిదులు, దైవసంజాతులువున్నారు. నాప్రశ్నకు సమాధానం చెప్పండి. 'నాభర్త నన్నొడ్డి తానోడెనా? తానోడి నన్నొడ్డెనా?' నన్ను ధర్మంగా గెల్చుకొన్నారా ! అధర్మంగా గెల్చుకొన్నారా ! నా ప్రశ్నకు సమాధానంచెప్పి నాకు న్యాయం చేయండి.

కులకాంతను, ఏకవస్త్రనూ జుట్టుపట్టుకొని అంతఃపురంనుండి ఇక్కడ వరకూ జుట్టుపట్టి ఈడ్చుకొనివస్తుంటే మీరందరూ చూస్తూవూరు కొంటారా! కులస్త్రీకి ఇచ్చే గౌరవంఇదేనా" అంటూ దిక్కులేనిదానిలా అందరివంకా చూస్తూ ఎక్కిఎక్కి ఏడుస్తున్నద్రౌపదిని చూస్తూ భీమసేనుడు రోషంతో ఎర్రగా కందిపోయాడు.

అంతవరకూ ద్రౌపది ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పకపోవటం చూసి దృతరాష్ట్రుని నూర్గురి కొడుకుల్లో ఒకడైన వికర్ణుడు "సమస్త శాస్త్రాలు చదివిన పండితులు ఇంతమంది వుండికూడా ద్రౌపది ప్రశ్నకు సమాధానం చెప్పకపోవటం సిగ్గుచేటు! ముందుగా తాను ఓడిపోయిన ధర్మరాజుకి ద్రౌపదిని కాసే హక్కులేదు. అంతేకాదు ఐదుమందికి సమభాగమైన పాంచాలపుత్రిని ధర్మరాజు సోదరులనుసంప్రదించకుండా ఒక్కడే పందెం కాయటం ధర్మసమ్మతంకాదు. ఏకవస్త్రఅయిన కులకాంతను సభామధ్యానికి తీసుకురావటం అన్యాయం ! ఇది శాస్త్రసమ్మతంకాదు." అన్నాడు.



కస్సుమన్నాడు కర్ణుడు. "వికర్ణా ! ఇంతమంది పెద్దలు నోరుమూసుకొనివుంటే నీకెందుకీ దుడుకుతనం! పాంచాలిని పణంగా పెడుతున్నపుడు తమ్ములందరూ ఎందుకు కాదని చెప్పలేదు? కాబట్టి ద్రౌపది ధర్మ విజితయే!" సమర్థించాడు కర్ణుడు.

ద్రౌపది భీష్మునివంక చూచింది.

భీష్ముడు "అమ్మా ! ద్రుపదరాజపుత్రీ ! నీవడిగినప్రశ్న బహుసూక్ష్మమైనది దీనికి సరియైన సమాధానం చెప్పగలవాడు ధర్మనందనుడు ఒక్కడే." అన్నాడు.

అప్పటివరకూ మౌనముద్రదాల్చిన భీమసేనుడు ధర్మజునివంక చూస్తూ–" చెప్పండి అన్నయ్యా ! ఆ అమాయకురాలి ప్రశ్నకు సమాధానం చెప్పండి. ధనదాన్యాల్ని రాజ్యాన్ని పందెకాసే అధికారం నీకున్నది. నీ తమ్ములంగనుక మమ్ముల్ని పందెంకాసే హక్కునీకుంది. కానీ ...ఎండకన్నెరుగని అబలను జూదంలో పెట్టడానికి నీకు మనస్సెలా అంగీకరించిందన్నయ్యా! జూదం మహాపాపం అని తెలిసికూడా జూదమాడిన నీచేతుల్ని నరుకుతాను. దీనివల్ల నాకెంతటి నరకం వచ్చినా భరిస్తాను."

అంటూ వళ్ళు తెలియని దుఃఖంతో ధర్మరాజుమీదికి వెళ్ళబోయాడు.

"అన్నా భీమసేనా! ఏమిటీ ఆవేశం ! ధర్మరాజును తూలనాడుతున్నావా! ధర్మజుని ఇంతేనా అర్థంచేసుకొన్నది ! నిజంగా ధర్మజుడు ధర్మాన్ని తప్పితే ఇంతవరకూ ఈ భూమి ఇలా నిలబడివుండేదికాదు. ఇదేదో విధి లిఖితం ! ఇదెందుకు జరిగిందో ఎవరికి తెలుసు !నిజంగా ధర్మజుడే గనుక కళ్లెర్రచేసిచూస్తే ఈ సభాభవనమంతా మాడిమసిగా మిగుల్తుంది. దయచేసి శాంతించు. ధర్మజుని నవ్వులపాలు చేయకు." అంటూ భీముడ్ని గట్టిగా కౌగలించుకొన్నాడు అర్జునుడు.

"దాసులైనవారికి రాజాభరణాలు రత్నవస్త్రాలు ఎందుకు ! ఒకొక్కటీ తీసి అక్కడ పెట్టండి." అన్నాడు దుర్యోధనుడు. పాండవులు కనకాభరణాలనూ కిరీటాలనూ తీసివేశారు. పాండవుల భంగపాటు చూచినకొద్దీ రెచ్చిపోతున్నాడు దుర్యోధనుడు. కల్లుత్రాగిన కోతిలా అయ్యాడు. " దుశ్శాసనా! నాడు మయసభలో నా భంగపాటును చూచి నవ్వింది పాంచాలి. ఆనాటి పరాభవానికి ప్రతీకారంగా ఈ దాసి ద్రౌపది వంటిమీది చీరను లాగేయ్! ఎవడడ్డమొస్తాడో చూస్తాను!" అన్నాడు దుర్యోధనుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుశ్శాసనుడు లేడిపిల్లమీదకు సింహందూకినట్లుగా ద్రౌపదిమీదకు దూకి చీరచెంగు పట్టుకొన్నాడు. ద్రౌపది కులబాంధవులందరినీ పేరుపేరునా పిల్చి రక్షించమంటూ ఏడ్చింది. దుర్యోధనుడి శాసనాన్ని ధిక్కరించే దమ్ము ఎవరికీ లేకపోయింది. కర్మబద్ధులై తలలువంచి నిల్చునివున్నారు పాండవులు. దిక్కులేనివారికి దేవుడేదిక్కన్నట్లు దేవదేవుని ప్రార్థించటం మొదలుపెట్టింది ద్రౌపది.

" హే లోకపాలకా ! అసహాయ రక్షకా !
దీనబంధూ ! భక్తాధీనా !
బ్రహ్మాండనాయకా ! ఆశ్రిత వత్సలా !
పరంధామా ! దేవదేవా !
దుష్టశిక్షకా !
మాధవా ! మురారీ ! గోవిందా !

నన్ను రక్షించు! రాజసూయయాగంలో అవభృథస్నానంతో పవిత్రమైన నాకు మానాపహరణం చేయసంకల్పించారు. నన్ను కాపాడుతండ్రీ! మహా వీరులైన నాభర్తలు జూదంలో ఓడి దాసులైన కారణంగా నన్ను కాపాడలేకున్నారు. సనాతనా! వేదరూపా! నీవుతప్ప నన్ను రక్షించే దిక్కులేనిదానను ప్రభూ ! పాహిమాం పాహీ ! "

అని ప్రార్థిస్తూ కళ్ళుమూసుకొంది ద్రౌపది.

దుశ్శాసనుడు ద్రౌపది చీరను లాగివేశాడు. మరలా మరొకచీరతో వుంది ద్రౌపది. మళ్ళీచీరను లాగివేశాడు. ద్రౌపది సవస్త్రగానేవుంది. ఎన్నిసార్లు దుశ్శాసనుడు ఎన్ని చీరలులాగివేస్తున్నా ద్రౌపదివంటిమీద చీర అలాగే అక్షయంగా వుండటంచూచి దుశ్శాసనుడు నిరుత్తరుడైపోయాడు. సభలోనివారందరూ విస్మయంతో స్థాణువులైపోయారు.

పాండవులు చేతులుజోడించారు. శ్రీకృష్ణునికరుణవల్లనే ద్రౌపదీ మానసంరక్షణ జరిగిందనుకొని మనస్సులో ఆ ద్వారకావాసునికి వేలవేల నమస్కారాలు చేశారు. భీష్మ ద్రోణ విదురులు ద్రౌపదీపాతివ్రత్యమే ఆమెను కాపాడిందనుకొన్నారు. దుర్యోధనాదులు ద్రౌపది ఏదోగారడివిద్య చేస్తుందనుకొన్నారు.

“దుశ్శాసనా ! ఈ దాసీదాన్ని మన అంతఃపురానికి లాక్కెళ్ళు! మన దాసీలతోపాటు ఊడిగంచేస్తుంది” అన్నాడు దుర్యోధనుడు.



దుశ్శాసనుడు “ఒసేయ్ ద్రౌపదీ! రావే!” అంటూ ద్రౌపది జుట్టుపట్టుకొన్నాడు. అంతవరకూ రోషంతోరొప్పుతున్న భీమసేనుడు “ఒరేయ్! దుశ్శాసనా! కురువృద్ధ గురువృద్ధులముందు ద్రౌపదీ మానభంగంచేయటానికి పూనుకొన్నావు. నీ దురాగతానికి తగినప్రతీకారం చేస్తాను. ఓసమస్త సభాసదులారా ! వినండి ‘దుర్మదాంధుడైన ఈ దుశ్శాసనుడ్ని నా గదతో పొడిచి పొడిచి చంపితీరుతాను. వీడి గుండెల్ని చీల్చి రక్తాన్ని త్రాగుతాను.’ ఓ పాంచాల రాజపుత్రీ ! ఈ దుర్మార్గుడు పట్టిలాగిన నీ వెంట్రుకలు వీడి రక్తంతో తడిపి నేనే నీకు ముడివేస్తాను. నా ప్రతిజ్ఞకు గుర్తుగా ఈనాటినుండి ఈ వెంట్రుకలను ఇలాగే వదిలేయ్ ! నేను వీడిరక్తంతో తడిపి ముడివేసేవరకు నీవు ముడివేయకూడదు. ఏకారణంచేతనైనా ఈ ప్రతిజ్ఞను నేను తప్పితే నా తల్లిదండ్రులకు గతితప్పినవాడనై నరకాన్ని అనుభవిస్తాను.” అంటూ భీమసేనుడు ఘోర భీకర ప్రతిజ్ఞ చేశాడు.

MOHANPUBLICATIONS.COM

భీమసేనుని భీషణ ప్రతిజ్ఞవిని ధృతరాష్ట్రుడు కలవర పడ్డాడు. గాంధారి అదిరిపడింది. భీష్మాదులు త్రుళ్ళిపడ్డారు. భీమసేనుని మధ్యప్రవేశంతో ద్రౌపదికి శక్తివచ్చినట్లు అయ్యింది. తలవంచుకొని కూర్చున్న భీష్మపితామహుడ్ని చూస్తూ “ గంగానందనా! వీరాధివీరుడవైన నీ సమక్షంలో కులకాంతకు మానభంగం జరగటం సహింపరాని దోషం. నీ వెందుకు మౌనంగా వుంటున్నావో నాకు తెలియటంలేదు. దుర్యోధనాదులు నన్ను దాసిగా పరిగణిస్తున్నారు. నేను నిజంగా దాసినా! ధర్మజులవారు నన్ను దాసిగా ఒడ్డటం ధర్మమా !” అన్నది.

భీష్ముడు నీళ్ళునిండిన కళ్ళను ఉత్తరీయంతో తుడుచుకొంటూ “తల్లీ ద్రుపదరాజ పుత్రీ ! నీవడుగుతున్న న్యాయం ధర్మసూత్రాలకు అతీతమైనది. ఈ ధర్మ నిర్ణయంచేయగలవాడు ఆ ధర్మజుడొక్కడే !” బాధగా తలవంచేశాడు భీష్ముడు.

పకపకా నవ్వాడు దుర్యోధనుడు.

“ధర్మరాజు! ధర్మనిర్ణయం!! ఆ ధర్మరాజునే ధర్మనిర్ణయం చేయమనండి. పోనీ, భీమార్జున నకుల సహదేవులను చెప్పమనండి. “మా అన్న వ్యసనపరుడు, మూర్ఖుడు, మాఅందరికీ చెందిన భార్యను పందెం కాచాడు. దుర్మార్గుడు.” అని చెపితేచాలు ద్రౌపదిని వదిలివేస్తాను” అంటూ అవహేళనగా నవ్వాడు దుర్యోధనుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పాండవులు దుర్యోధనుని మాటకు మౌనమే సమాధానంగా నిలబడ్డారు. అందుకే రామాయణం పితృభక్తికీ, భారతం భాతృభక్తికీ ఉదాహరణ అంటారు. ధర్మరాజుమీది గౌరవంతో మరుమాటాడకుండా నిలబడివున్న పాండవుల్ని చూచి ద్రౌపదితో కర్ణుడు "చూచావా ద్రౌపదీ! నీ భర్తల పౌరుషం! చేతగాని ఇటువంటి భర్తలు ఐదుగురెందుకు ? సమర్థుడైనవాడ్ని మరొకడ్ని చూచుకో " అన్నాడు.

కౌరవులంతా ఎగతాళిగా నవ్వారు.

అర్జునుడు కర్ణునిచూచి పటపటా పళ్ళుకొరికాడు.

"ఏయ్ ! ద్రౌపదీ ! కర్ణుడు చెప్పింది నిజం! రా! ఇటు రా! " అంటూ ఎడమ కాలి తొడను చూపించాడు దుర్యోధనుడు.

భీమసేనుడిక ఉండబట్టలేకపోయాడు.

"ఒరేయ్! తులువా! అగ్ని పుత్రియైన పాంచాలిని అవమానం చేసిందిచాలక రా రమ్మని తొడచూపి సైగ చేస్తావా ! ఒరేయ్ నీచుడా ! ఈ నాటి ఈ పరాభవాగ్ని మహాగ్నిగా మారి నిన్ను సోదరుల్ని కాల్చితీరుతుంది. దుష్టదుర్యోధనా ఈ సమస్త పరిషణ్మధ్యంలో ప్రతిజ్ఞచేస్తున్నాను. 'ఏతొడను చూపి నీవుద్రౌపదికి సైగ చేశావో ఆ తొడలను నాగదతో విరగగొడతాను.' ఈ నా ప్రతిజ్ఞకు ఇక్కడున్న కులబాంధవులే సాక్షి ! " అంటూ ఉద్రేకంగా ఊగిపోయాడు భీమసేనుడు.

భీముని ప్రతిజ్ఞ వింటూనే గాంధారి తూలిపడుతూ దృతరాష్ట్రుని చేతిని గట్టిగాపట్టుకొంది. విదురుడు దృతరాష్ట్రునితో అన్నాడు. "మహారాజా! ఇక కౌరవవంశానికి కానిరోజులొచ్చాయి." అంటూ భయపెట్టాడు. "పాండవుల్ని అనునయించండి " అంటూ గాంధారి ధృతరాష్ట్రుని బ్రతిమలాడింది.

భీముని ప్రతిజ్ఞకు మండిపడ్డాడు దుర్యోధనుడు.

"ఒరేయ్ భీముడా! నీవు తిండిపోతువిమాత్రమేకాదు ! వదరుబోతువి కూడా! ఈ పనికిరాని ప్రతిజ్ఞలుమాని నోరుమూసుకొని కూర్చో ! నీవు నా దాసుడివి. నీకింత దుర్మదం పనికిరాదు." అంటూ భీముడ్ని ఈసడించాడు.

అసలే ముక్కుమీద కోపంగల భీముడు ఇంకారెచ్చిపోయాడు.

" అన్నయ్యా ! అనుమతివ్వు ! ఈ దుర్యోధన సోదరశతానికి సమాధి కడతాను. ఈ దురాగతానికంతకూ మూలకారకుడైన గ్రుడ్డిముసలికి



బుద్ధిచెబుతాను" అంటూ గదఎత్తి పరుగిడబోతున్న భీముడ్ని నిలువరించాడు ధర్మరాజు.

అంతవరకూ దుర్యోధనుని రాజాజ్ఞకు బద్ధుడై మౌనవహించిన భీష్ముడు ఇక సహించలేకపోయాడు. కోపంతో దృతరాష్ట్రుని గట్టిగా మందలించాడు.

"ధృతరాష్ట్రా ! కళ్ళులేక నీవు గ్రుడ్డివాడవయ్యావు. కళ్ళుండికూడా నేను గ్రుడ్డివాడనయ్యాను. నా దురదృష్టానికి నేను సిగ్గుపడుతున్నాను. స్వచ్ఛంద మరణం నాకు వరమో శాపమో తెలియటంలేదు. ఏనాడూ ఏయుగంలోనూ ఏ దుర్మార్గుడూ చేయని చేయగూడని దుర్మార్గానికి పాల్పడ్డాడు నీపెద్దకొడుకు. రాజశాసనంతో మా అందరి నోళ్ళుమూయించాడు. ధర్మమూర్తులైన పాండవులను అవమానించాడు. కురు కులానికి కోడలైన కులవధువు ద్రౌపదిని పదిమందిముందు మానభంగం చేయటానికి కూడా వెనుకాడని నీచుడయ్యాడు నీ కొడుకు. 'ఆంబికేయా! జూదంపేరుతో నిద్రిస్తున్న పాండవసింహాలను రాళ్ళతో కొట్టాడు దుర్యోధనుడు. దీని ఫలితం సమస్త కౌరవనాశనమే అగ్నిలోపుట్టిన ద్రౌపది మహాపతివ్రత . ఆ సాధ్వికి అన్యాయం జరిగిందంటే ఈ హస్తినాపుర సామ్రాజ్యమే బూడిదగా మిగులుతుంది. మితిమీరిన నీ పుత్రప్రేమ సామ్రాజ్య నాశనానికి దారితీయటం నేను సహించను. నాకళ్ళుఎర్రబడి నాగుండెలుమండి నేను విల్లుబాణాలు ధరించకముందే ద్రౌపదికి న్యాయంచేయి. పితామహునిగా నాశాసనం ఇది." భీష్మునికంఠంలోని కఠోరతను తెలుసుకొన్నాడు దృతరాష్ట్రుడు.

వెంటనే ద్రౌపదిని పిలిపించాడు.

"తల్లీ! నాకొడుకులవల్ల నీకు అపచారం జరిగింది. ఇందరం పెద్దవాళ్ళముండి నీకున్యాయంచేయలేకపోయాం ! నాబిడ్డల్ని క్షమించుతల్లీ! జరిగింది మర్చిపో ! జరిగిన అపరాధానికి మన్నింపుగా నీకు వరాలు ఇవ్వదలచాను కోరుకో" అన్నాడు ధృతరాష్ట్రుడు.

"మహారాజా ! ధర్మమూర్తీ ,శాంతపరుడైన ధర్మజునికి దాస్యవిముక్తి చేయండి."

" నీవుకోరుకున్న వరమిచ్చాను. మరొకవరం కోరుకో !"

" మిగిలిన నా పతులందరికీ దాస్యవిముక్తి ప్రసాదించండి."

" అలాగే తల్లీ ! మరొక్క వరం కోరుకో !"

" క్షమించండి మహారాజా ! క్షత్రియ కాంత రెండువరాలనుమించి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కోరుకోరాదని ధర్మశాస్త్రం" ధృతరాష్ట్రునికి కృతజ్ఞతగా నమస్కరించి తలవంచుకొంది ద్రౌపది.

"సంతోషంగావుంది తల్లీ ! నీవు ధర్మమార్గం తెలిసినదానివికాబట్టే పాండవులు క్షేమంగావున్నారు. నువ్వు రెండు వరాలు కోరుకున్నావు. నేనుగా నీకొక వరమిస్తున్నాను. పాండుకుమారులు జూదంలో ఓడిపోయిన సమస్తాన్నీ తిరిగి ఇస్తున్నాను. జరిగినదంతా మర్చిపోయి ఇంద్రప్రస్థానికి వెళ్ళిరండి." అన్నాడు ధృతరాష్ట్రుడు.

ద్రౌపది దూరాననుండే ధృతరాష్ట్ర గాంధారీ దంపతులకు భీష్మ విదురులకు నమస్కరించింది.

"ఆడదాని కన్నీటితో సంపాదించిన రాజ్యాన్ని పౌరుషవంతులైన పాండవులు ఎలాఏలుకొంటారోపాపం ! అవునులే ! ఆడదాన్ని అడ్డపెట్టుకొని బ్రతకటం ఇది మొదటిదైనా అడుక్కొనితినడం ఇది మొదలుకాదుకదా !" అంటూ నవ్వారు కౌరవులు.

పాండవులు మౌనంగా రథాలెక్కి ఇంద్రప్రస్థం బయలుదేరారు. దుర్యోధన దుశ్శాసనులు ధృతారాష్ట్రుని దగ్గరకువెళ్ళి దొంగఏడ్పులు ఏడ్చారు. "తండ్రీ! మేమింత కష్టపడి మాయాజూదం ఆడింది పాండవులు ఆస్తిని తిరిగి ఇవ్వటానికికాదు. నీవూ విన్నావుగదా! భీముడు ఎంత ఎంత ప్రతిజ్ఞలు చేశాడో ! ఇక పాండవులు బలంపుంజుకొంటారు. మామీద తిరగబడతారు. మమ్ముల్ని చంపుతారు. నీకు పున్నామనరకం తప్పదు. వాళ్ళచేతుల్లోపడి చావడంకన్నా మాకు మేమే విషం త్రాగుతాం." అంటూ గందరగోళం చేశారు కౌరవులు. ఇంద్రప్రస్థం వెళుతున్న పాండవుల్ని తిరిగి రప్పించమని పంతంపట్టారు. దృతరాష్ట్రుడు చేసేదిలేక ప్రాతిగామిని పంపిం చాడు. ప్రాతిగామి వాయువేగంతోవెళ్ళి దారిమధ్యలోనే పాండవుల్ని కలుసు కొని దృతరాష్ట్రుని వర్తమానంచెప్పాడు.

మరలా జూదం ఆడటానికి భీముడు సమ్మతించలేదు.

ఆలోచనలో పడ్డాడు ధర్మరాజు

"సోదరులారా ! జూదంపాపమని తెలిసికూడా ఆడాను. పోయిన రాజ్యాన్ని మరలా మనపెదతండ్రి మనకిచ్చివేశాడు. మనందరికీ దాస్య విముక్తి కల్పించాడు. అటువంటి తండ్రిగారే మనల్ని రమ్మని కబురుచేస్తే వెళ్ళక పోవటం తప్పుగదా! విధినిర్ణయం ఎలావుంటే అలా జరుగుతుంది. పదండివెళదాం " అన్నాడు ధర్మరాజు.



మార్గమధ్యంనుండే వెనుదిరిగారు పాండవులు. వచ్చిన ధర్మజునితో దుర్యోధనుడు "ధర్మరాజా! ఇంతవరకూ సంపదలతో జూదమాడాం. ఇపుడలాకాదు. ఒకేఆట ! ఒకేపందెం! ఓడినవాళ్ళు పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం, ఒకసంవత్సరం అజ్ఞాత వాసం చేయాలి. అజ్ఞాతవాసంలో బయటపడితే మరలా పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం ఒకసంవత్సరం అజ్ఞాతవాసం చేయాలి. ఏమం టావు! నీకంగీకారమేకదా!" అన్నాడు.

దుశ్శాసనుడు "పందెం శకునిమామ వేయాలి. ఇదిషరతు" అన్నాడు. "తప్పు దుశ్శాసనా ! ఇంతవరకూ నేనుపాచికలు వేశాను. ధర్మరాజు ఓడిపోతూవచ్చాడు. అందరూ నన్ను మాయాజూదరి, మాయాజూదం అంటున్నారు. ఈ అపవాదు నాకొద్దు. ఈసారి ధర్మరాజే పాచికలు వేస్తాడు." అన్నాడు శకుని న్యాయమూర్తిలా.

"విధినిర్ణయం ఎలావుంటే అలాజరుగుతుంది. నేను దేవునికీ ధర్మానికి మాత్రమే భయపడతాను. మోసాలకూ కష్టాలకూ భయపడను. జూదానికి ఎవరుపిలిచినా ఆడతానని నియమంవుందినాకు. అందుకోసమైనా ఆడ తాను." అన్నాడు ధర్మరాజు.

పందెంవేశారు. విచిత్రం! ధర్మరాజు మరలా ఓడిపోయాడు. రాజోచిత అలంకారాలు తీసివేసి మామూలు వస్త్రాలు ధరించారు. కుంతీదేవిని విదురునికి అప్పగించి అందరికీ నమస్కరించి అరణ్యవాసానికి బయలు దేరారు. ఇరవైమూడు సంవత్సరాలు ఇంద్రప్రస్థాన్ని సుభిక్షంగా పరిపాలించిన పాండవుల వెంట ఎంతోమంది బ్రాహ్మణులూ, పౌరులు కదలివెళ్ళారు. ధౌమ్యపురోహితుడుకూడా వారివెంటే నడిచాడు.

ధర్మరాజుకిపుడు అరవైసంవత్సరాల వయస్సు. భీష్మునికి ఏడువందల ఎనబైఆరేండ్ల వయస్సు. దుర్యోధనునికి యాభైఎనిమిదేళ్ళు. కర్ణునికి దగ్గర దగ్గరగా డెబ్బదిఏండ్లవయస్సు. ఇంతటి వయస్సిన అనుభవం విద్యానుభవం లోకజ్ఞానం వున్నవారిమద్య జూదం నడిచిందంటే వినేవారందరికీ ఆశ్చర్యం గానేవుంటుంది. కాదుకాదంటూనే జూదం ఆడాడు ధర్మరాజు. తప్పుతప్పం టూనే జూదానికి అంగీకరించాడు భీష్ముడు. అధర్మమంటూనే ద్రౌపదిమాన భంగాన్ని ఆపలేకపోయాడు ధృతరాష్ట్రుడు. అప్పటికి కలియుగం రావటానికి యాభైసంవత్సరాల సమయంవుంది. కలియుగ ప్రారంభానికి ముందుగానే కలియుగప్రభావం కనబడుతుందనుకోవాలో, లేక ధర్మమర్మాలు తెలిసిన పెద్దలందరూ విధినియమానికి కట్టుబడ్డారనుకోవాలో, లేక దుర్యోధన రాజ శాసనానికి తలవంచారనుకోవాలో,కాని జరుగరాని దురాచారాలు జరిగి పోయాయి. మనస్సులకు మాననిగాయాలయ్యాయి.

సభాపర్వం సమాప్తం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# అరణ్యపర్వం

ధర్మరాజు వర్ధమానపుర ద్వారంనుండి ఉత్తరంగా ప్రయణమయ్యాడు. సోదర కళత్రపుత్ర సహితంగా గంగానదితీరాన బసచేశాడు. పవిత్ర గంగలో స్నానంచేయగానే అందరిమనఃక్లేశాలు మాయమయ్యాయి.

మరునాటి ఉదయం

వందలాది బ్రాహ్మణపురోహితులు వేదగానంచేసుకొంటూ ధర్మజు దున్నచోటుకివచ్చారు. పాండవులందరినీ 'శతమానంభవతు' అంటూ దీవించారు. వారందరూ ధర్మజునితో పాటుగా వనవాసానికి సిద్ధమైవచ్చారని తెలిసి బాధపడ్డాడు ధర్మరాజు.

"బ్రాహ్మణోత్తములారా ! నామీదమీకున్న అభిమానం నాకుతెలుసు. మాతోపాటు మీరుకూడా వనవాసానికి వస్తామనటం నాకు మనస్తాపాన్ని కల్గిస్తున్నది. ఈ ఘోర అరణ్యంలో క్రూరమృగాలమధ్య కందములాలు తింటూ బ్రతకటం మీవల్లకానిపని. అంతేకాక మీఅందరికీ ఆహారాన్ని సమకూర్చిపెట్టటం నావల్లకాదేమోనన్న భయంకల్గుతోంది. దయచేసి మీరందరూ మీ స్వస్థానాలకు తిరిగివెళ్ళండి." అంటూ చేతులెత్తి నమస్కరించాడు ధర్మరాజు.

కానీ ధర్మజుని విడిచివెళ్ళటానికి ఎవ్వరూ అంగీకరించలేదు. అపుడు పాండవ పురోహితుడైన ధౌమ్యుడు ధర్మరాజుతో ఇలా చెప్పాడు.

"యుధిష్ఠిరా ! నీమీద అభిమానంతో నీతోడుగా బ్రతకాలని వచ్చిన వీరిపోషణ గురించి విచారించకు. దీనికొక తరుణోపాయంవుంది. సకల చరాచర జీవాన్నదాత అయిన సూర్యదేవుని ఆరాధించు. నీ సమస్యకు నివారణోపాయాన్ని ఆయనే సూచిస్తాడు. సూర్యుని అనుగ్రహం సంపాదించటానికి నీకొక దివ్యమంత్రం ఉపదేశిస్తాను. ఈ దివ్యమంత్రాన్ని పూర్వం ఇంద్రునివల్ల నారదుడూ, నారదునివల్ల వసురాజు, వసురాజునివల్ల నేనూ పొందటంజరిగింది." అన్నాడు ధౌమ్యుడు.

" ధన్యోస్మి" అన్నాడు ధర్మజుడు.

వెంటనే గంగానదిలో స్నానంచేశారు. ఆబ్రహ్మముహూర్తసమయంలో ధర్మజునికి సూర్యనారాయణ దివ్యమంత్రాన్ని ఉపదేశించాడు ధౌమ్యుడు.

ధర్మజుడు సూర్యోపాసన ప్రారంభించాడు.



## అక్షయపాత్ర

"సూర్యదేవా ! కమలబాంధవా ! స్వయంప్రకాశకా ! సకలజీవాన్న దాతా ! చైతన్య ప్రదాతా! తిమిర సంహారకా! పాపవిదారకా ! విజ్ఞాన దాయకా ! అభీష్ట ప్రదాయకా ! సూర్యనారాయణా ! పాహిమాంపాహి "

మహామంత్ర ప్రభావంవల్ల కొద్దిరోజులకే సూర్యభగవానుడు సంతసించి ప్రత్యక్షమయ్యాడు. ధర్మరాజుకి ఒక బంగారు పాత్రను ఇస్తూ "యుధిష్ఠిరా ! ఇది మహిమోపేతమైన హేమపాత్ర. షడ్రసోపేతమైన పక్వాన్నాన్ని ఎంతకావలిసినా ప్రసాదిస్తుంది. అందరూ భోజనం చేసిన తరువాత పాత్రను శుచిగా శుభ్రపరచాలి. ఒకసారి పాత్రను పరిశుభ్రంచేసిన తరువాత ఇక ఆరోజుకి మరలా ఆహారాన్ని ప్రసాదించదు. నీ పన్నెండేండ్ల వనవాసానంతరం ఈ అక్షయపాత్ర మరలా నన్ను చేరుకొంటుంది." అని చెప్పి ధర్మజునికి అక్షయపాత్రను ఇచ్చి అంతర్ధానమయ్యాడు.

మహదానందభరితులయ్యారు పాండవులు.

సమస్త పాండవపరివారానికి ప్రతినిత్యం రుచికరమైన దేవతాన్నం లభిస్తుండేది. ఈవిధంగా పాండవులకు ఆహారసమస్య తీరిపోయింది.

పాండవులు కామ్యకవనానికి బయలుదేరివెళ్ళారు.

కామ్యకవనంలో బకాసురుని తమ్ముడు 'కిమ్మీరుడు' అనే రాక్షసుడు పాండవుల పై విరుచుకుపడ్డాడు. భీమసేనుడు అవలీలగా వాడ్ని చంపివేశాడు.

ఇదిలా వుండగా హస్తినాపురంలో ధృతరాష్ట్రునికి మనస్సు సరిలేకుంది. మాయా జూదానంతరం ద్రౌపదీవస్త్రాపహరణం జరగటం పాండవులు శపథాలుచేయటంతలుచుకొని ధృతరాష్ట్రునికి నిద్రరావటంలేదు. వెంటనే మహామంత్రి విదురుడ్ని పిలిపించుకొని తనబాధనంతా చెప్పుకొన్నాడు.

"మహారాజా ! మొదటినుండి నేను మీకు చెబుతూనేవున్నాను. దుర్యోధనుడు దుష్టలగ్నంలోపుట్టాడు. దుర్యోధనునివల్ల కౌరవనాశనం తప్పదు. నామాటవినండి పాండవులరాజ్యాన్ని పాండవులకు ఇచ్చివేయండి. కురువంశనాశనాన్ని అడ్డుకోండి." అంటూ హితవు చెప్పాడు విసభాపర్వం

విదురుడు పాండవులను వెనకేసుకురావటం ధృతరాష్ట్రునికి చాలా కోపం తెప్పించింది. అసలే అశాంతితోవున్న మహారాజు మరింతమండిపడ్డాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"విదురా! మొదటినుండి నీవు పాండవపక్షపాతివి. నీకు నా బిడ్డలంటే పడదు. దుర్యోధనునిమీద నీకెంతటి కోపముందో నాకుతెలుసు! పాండవులంటే అంతటి అభిమానంవుంటే వారిదగ్గరకేవెళ్ళు !" అంటూ కస్సుబుస్సుమని కసురుకొన్నాడు.

"సరే మహారాజా! నేనిక్కడ వుండటం మీకు సమ్మతంకాకపోతే మీరన్నట్లు ఆ పాండవులదగ్గరకే వెళతాను. కానీ మహారాజా! నేను పాండవపక్షపాతిని కాదు. నేను ధర్మ పక్షపాతిని ! కురువంశ శ్రేయోభిలాషిని! హస్తినాపుర సామ్రాజ్య మహామంత్రిగా ఇప్పటివరకూ నాధర్మాన్ని నేను సక్రమంగా నిర్వర్తించాను. ఈరోజే నేను పాండవులున్న చోటుకి వెళ్ళిపోతున్నాను. అనుమతించండి."

## పాండవ వనవాసం

మధ్యందిన భాస్కరుడు మండిపడుతున్నాడు. అందరూ స్నానాదులు ముగించిభోజనానికి సిద్ధమవుతున్న సమయంలో విదురుడు కామ్యకవనానికి వచ్చాడు. ఎండకు ఆయాసపడుతూ, జారుతున్న చెమటల్ని ఉత్తరీయంతో తుడుచుకొంటూ తమ గుడారంవైపుగా వస్తున్న విదురుడ్ని చూచి విస్మయపడ్డారు పాండవులు. ఎదురువెళ్ళి విదురుని కాళ్ళకు నమస్కరించారందరూ ఏవిధమైన రాజభూషణాలు లేకుండా అరణ్యవాసం అనుభవిస్తున్న పాండవుల్ని అక్కున చేర్చుకొన్నాడు విదురుడు.

భోజనానంతరం విదురుని రాకకు కారణం అడిగాడు ధర్మరాజు.

"యుధిష్ఠిరా! వయోవృద్ధులమైన మా కండ్లముందే నీకు అన్యాయం జరిగింది. మేమందరం చూస్తూ ఊరుకున్నామేగాని దుర్యోధనుడ్ని మందలించి నీకు న్యాయం చేయలేకపోయాం. ఇది విధికృతమని నేను సరిపెట్టుకోలేకపోతున్నాను. నా పాపానికి ప్రాయశ్చిత్తంగా నీతోపాటు నేను కూడా అరణ్యవాసం చేయటానికి వచ్చాను."

తమమీద విదురునికి ఎంతమమకారంవుందో పాండవులైదుగురుకీ తెలుసు. ఏ చిన్న లోపం పాండవులకు జరిగినా మహారాజును ఏమిటిది అని ప్రశ్నించే మొదటివ్యక్తి విదురుడొక్కడే ! తమతోవుండటానికే విదురుడు వచ్చాడనితెలియగానే పాండవుల కళ్ళలో నీరునిలిచాయి.

"తండ్రీ! మామీద మీకున్న మమకారం ఎంతటిదో మాకు తెలియదా!– వయోవృద్ధులైన మీరు మాతోపాటుగా అరణ్యవాసం చేస్తాననటం



మాకు సమ్మతమా! ఎంతమాత్రం మేము అంగీకరించం. అంధులైన పెదనాన్నగారికి మీ సహాయం ఎంతో అవసరం. అజ్ఞానంతో వివేకంమరచి ఆవేశపడి జూదంఆడి తప్పుచేసింది నేను ! శిక్ష అనుభవించాల్సిందికూడా నేనొక్కడనే ! నేను చేసిన తప్పుకి నాతమ్ములైపుట్టిన కారణంగా భీమార్జున నకులసహదేవులుకూడా ద్రౌపదీసహితంగా నాతోపాటు అరణ్యవాసం చేస్తున్నారు. దీనికే నేను బాధపడుతున్నాను. మీరుకూడా నాతో అరణ్యవాసం చేస్తుంటే చూచి భరించలేను తండ్రీ!" అంటూ విదురుని వడిలో తలవాల్చి వెక్కివెక్కి ఏడ్చాడు ధర్మరాజు.

ధర్మజుని దుఃఖంచూచి తట్టుకోలేక విదురుడుకూడా కళ్ళువత్తుకొన్నాడు. అక్కడున్న పరివారమంతా బాధానదిలోపడిపోయారు. ఎవరికివారే తలవంచుకొని కళ్ళుతుడుచుకొన్నారు.

కొద్దిసేపు మౌనంగావుండిపోయారందరూ

అదేసమయానికి హస్తినాపురంనుండి సంజయుడు పాండవులవద్దకు వచ్చాడు సంజయుడు. వస్తూనే విదురునికి నమస్కరించి పాండవుల క్షేమ సమాచారాలను తెలుసుకొన్నాడు. సంజయునిరాకకు కారణం అడిగాడు విదురుడు.

"విదురమహాశయా ! మీరు ధృతరాష్ట్రులవారిమీద కోపగించుకొని వచ్చారట! మీరువచ్చిన నిముషంనుండి మహారాజులవారు నిద్రాహారాలు మాని మీకోసం బెంగపడుతున్నారు. వెంటనే మిమ్ములను వెంటతీసుకొని రావలసినదిగా నన్ను పంపించారు" అంటూ వచ్చినకారణం చెప్పాడు సంజయుడు.

"సంజయా ! నేను రాలేనని మహారాజులకు చెప్పు అంతఃపురం కన్నా నాకిక్కడే బాగుంది. విచక్షణాజ్ఞానంలేని రాజులకు కొలువుచేయటం నావల్లకాదు."

మరుమాట్లాడటానికి సాహసించలేకపోయాడు సంజయుడు.

"తండ్రీ ! మహారాజుల ఆజ్ఞను ధిక్కరించటం మీవంటి ధర్మవిదులకు తగనికార్యం కదా ! మనమే రాజాజ్ఞను ధిక్కరిస్తే ప్రజలకు పలుచదనంకాదా! మామీద ప్రేమతో మీరువనవాసం చేయటం మాకెవరికీ సంతోషంకాదు. అంతేకాకుండా మాఅమ్మ కుంతీదేవిని మీరున్నారన్న ధైర్యంతోనే హస్తినలో వదలివచ్చాం. మీరులేకపోతే మా అమ్మకు ధైర్యంచెప్పి ఊరడించేవారు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఎవరున్నారక్కడ ! వెళ్లండి తండ్రీ! హస్తినానగరానికి మరలిపోండి." దీనంగా బ్రతిమలాడాడు ధర్మరాజు.

ఇష్టంలేకపోయినా సంజయునివెంట బయలుదేరివెళ్ళాడు విదురుడు. పాండవులు కామ్యకవనంలో వున్నారన్న వార్త తెలిసిన పాంచాల యాదవ భోజదేశాలనుండి కృష్ణుడూ, ద్రుపదుడూ, దృష్టద్యుమ్నుడు మొదలైన వారంతా పాండవుల్నివెదుక్కుంటూ వచ్చారు. కృష్ణునివెంట సుభద్రాభి మన్యులు కూడావచ్చారు. అల్లుళ్ళదుస్థితికి కన్నీరుకార్చాడు ద్రుపదుడు. సహోదరీ పరాభావాన్ని విని వెక్కివెక్కి ఏడ్చాడు ద్రుష్టద్యుమ్నుడు. పాండవుల దురదృష్టాన్ని తలచుకొంటూ సుభద్ర ఎంతగానో బాధపడింది. అందరినీ ఓదార్చాడు కృష్ణుడు. పొంగుపొరలుతున్న కన్నీటిని కనురెప్పలతో అదుము కొంటూ కృష్ణునికి పాదాభివందనం చేస్తూ ఆగని దుఃఖంతో బావురుమన్నది ద్రౌపది. కృష్ణుని మనస్సు ఆర్ద్రమయ్యింది

"అన్నా వాసుదేవా ! కురుసభలో నాకు జరిగిన అవమానంగురించి వినేవుంటావు. కులకాంతనన్న గౌరవంలేకుండా నిండుసభలో నా మానభంగానికి ప్రయత్నించాడు దుర్యోధనుడు. అశ్వమేధయాగంలో అవ బృధస్నానంతో తడిసిపవిత్రమైన నా కురులను పట్టుకొని బరబరా ఈడ్చుకొంటూ రాజదర్బారుకి లాక్కెళ్ళాడు దుశ్శాసనుడు. కృష్ణా! ఏ యుగంలోనైనా కులకాంతకు ఇంతటి అపచారం అగౌరవం జరగటం విన్నావా ! అందరిస్త్రీలలాగ నాకున్నది ఒక భర్తకాదు. అయిదుగురు భర్తలకు భార్యను నేను. దేవేంద్రసములకైనా వణుకుపుట్టించగల వీరులకు భార్యనై వుండికూడా ప్రబుద్ధుల ప్రల్లదాలకు బలికావలసివచ్చింది." పొరలుతున్న దుఃఖాన్ని కొంగులో దాచుకొంటూ-

"అన్నయ్యా ! పవిత్రాగ్నిలో పుట్టాను. పేరెన్నికగన్న కురువంశానికి కోడలినయ్యాను. అప్రతిమ వీరులైన పాండవులకు ఇల్లాలినయ్యాను. ఎన్ని వుండి మాత్రం ఏంలాభం అన్నయ్యా ! ఋతుమతిగావున్న నన్ను రాజలోక ముందు వివస్త్రనుచేయటానికి దుర్యోధనుడు ప్రయత్నించిన నిముషంలో ఎవ్వరూ రక్షించలేకపోయారు. కృష్ణా ! నీవేగనుక రక్షించకుంటే నేనుఏమ య్యుండేదాన్ని !" చెప్పలేక చెబుతూ ఏడ్చింది ద్రౌపది.

పాండవుల ముఖాలు అవమాన భారంతో రక్తరంజితమయ్యాయి. తలవంచుకొన్నాడు ధర్మరాజు. చేతులు నలుపుకొన్నాడు అర్జునుడు. బుసలు కొడుతూ ధర్మజునివంక చూచాడు భీముడు.



దూరంగా నిల్చుని సోదరీ పరాభవాన్ని వింటూ కన్నీళ్ళను వత్తుకొం టున్న దృష్టద్యుమ్నుడు గబాలునవచ్చి ద్రౌపదిని కౌగలించుకొని ఏడ్చాడు. కన్నకూతురి కన్నీటి కథను వింటూ ద్రుపదుడు అచేతనంగా తలపట్టుకొని కూర్చుండిపోయాడు. అందరూ ప్రజ్వలించటానికి సిద్ధంగావున్న అగ్నిపర్వతా లుగా వున్నారు. అందరివంకా చూచాడు కృష్ణుడు.

"శాంతించు సోదరీ ! నీవెంతటి బాధను గుండెలో దాచుకొన్నావో నాకు తెలుసు. పాండవులు ధర్మపరులుకావటంవల్లనే నీకానాడు కురుసభలో అవమానంజరిగింది. నీభర్తలు కళ్ళెర్రజేస్తే కౌరవులు మాడిబూడిదైపోతారు. నిన్నుపరాభవించి కౌరవులు వాళ్ళమరణానికి వారే ముహూర్తాలు పెట్టు కొన్నారు. ధృతరాష్ట్ర పుత్రశతం రణరంగంలో రాలిపోయేరోజు రానున్నది. సూర్యచంద్రులు గతులుతప్పినా నామాట తప్పదు. నాకు సుభద్ర ఒకటీ నీవొకటికాదు ! నీభర్తలు కౌరవులను మన్నించినా నేను మన్నించను." అంటూ ద్రౌపదిని ఊరడించాడు కృష్ణుడు.

ఆరోజు అలా గడచిపోయింది.

మరునాడు కృష్ణుడు పాండవులనందరినీ సమావేశపరచి " ఇకమీరు కామ్యకవనం వదలి ద్వైతవనానికి వెళ్లండి అక్కడ ఫలపుష్పాలతో కంద మూలాలతో ప్రకృతి శోభతో ద్వైతవనం శోభాయమానంగా వుంది. అవసరమైనపుడల్లా నేనువచ్చి వెళుతుంటాను." అన్నాడు కృష్ణుడు.

అర్జునుడు అభిమన్యుడి చేతిని కృష్ణునిచేతిలో వుంచుతూ "బావా! అభిమన్యుని భారం నీదే సుమా! ఎలాపెంచిపెద్దవాడ్ని చేస్తావోమరి ! తల్లీ తండ్రీ గురువు దైవం అన్నీ వాడికినీవే ! "

"చూస్తుండుబావా ! నీకొడుకుని నిన్నుమించిన వీరుడిగా చేసి నీకప్ప గిస్తాను." అన్నాడు కృష్ణుడు. కృష్ణునికి చేతులుజోడించాడు అర్జునుడు.

సుభద్రాదేవి ధర్మజ భీమాదులకు ద్రౌపదికి మ్రొక్కింది. నకుల సహదేవాదులవద్ద సెలవుతీసుకొని అర్జునుని అనుమతితో రథమెక్కి కూర్చుంది. రథం బయలుదేరింది.

ఆత్మమిత్రుడు, కన్నకొడుకు, కట్టుకొన్న పడతి కనుమరుగైపోయే వరకూ అలాగే చూస్తుండిపోయాడు అర్జునుడు. దృపద దృష్టద్యుమ్నులు కూడా పాండవులవద్ద సెలవుతీసుకొని పాంచాలానికి వెళ్ళిపోయారు.

పాండవులు ద్వైతవనానికి వెళ్ళారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దైవతవనంలో పాండవులు సుఖంగావున్నారు. అక్షయపాత్ర కరుణతో ఆహారసమస్య తీరిపోయింది. ద్రౌపదిమాత్రం తనకుజరిగిన పరాభవాన్ని పదేపదే పాండవులకు గుర్తుచేస్తూ వుండేది. సమయం కుదిరినప్పుడల్లా ధర్మజుని దెప్పిపొడిచేది.

కౌరవులకూ పాండవులకూ ఏదోఒకనాడు యుద్ధంజరిగితీరుతందని భయపడేవాడు ధర్మరాజు. ఒకవేళ యుద్ధమే అనివార్యమైతే కౌరవులను ఎదుర్కొనటం తమవల్లకానిపని అనే అనుమానం ధర్మరాజుని బాధిస్తుండేది. ఎందుకంటే కౌరవులపక్షాన వీరాధివీరులున్నారు. అశేష సేనావాహినివుంది. భీష్మద్రోణులు కురుపక్షాన నిలబడతారు. వాళ్ళనుజయించటం దేవేంద్రాదులకే అసాధ్యం. సహజకవచాలున్న కర్ణునిచంపటంకూడా తేలికైన పనికాదు. యుద్ధంచేసి విజయం పొందటమంటే సామాన్యవిషయంకాదు. కురుబలం తలచుకొంటూ మధనపడుతున్న ధర్మజునివద్దకు వ్యాసమునీంద్రుడువచ్చి ధర్మజుని మనస్సును గ్రహించాడు.

MOHANPUBLICATIONS.COM

"ధర్మజా ! కౌరవులు బలోపేతులన్నభయం నిన్నుపట్టుకొని పీడిస్తున్నది. ఈ వనవాసకాలాన్ని సద్వినియోగపరచుకొని జితేంద్రియులై తపస్సు చేసి దివ్యాయుధాలు సంపాదించుకోండి." అనిచెప్పి 'ప్రతిస్మృతి' అనేవిద్యను ప్రసాదించి వెళ్ళిపోయాడు.

కొన్నిరోజులతరువాత

ఒకనాడు ధర్మరాజు అర్జునుని ఏకాంతంగా కలుసుకొని " పార్థా ! మనకన్నా కౌరవులు బలసంపన్నులు. మనకూ వారికీ యుద్ధంజరిగితే వాళ్ళను ఎదిరించగల్గే శక్తి మనకులేదు. కాబట్టి నీవు హిమవత్పర్వత ప్రాంతాలకెళ్ళి నిశ్చలబుద్ధితో పరమేశ్వరుడ్ని తపస్సుతోమెప్పించి దివ్యశక్తులు సంపాదించాలి. ఇది వ్యాసమునీంద్రులవారి ఆదేశం."

అందులకు అర్జునుడు "అన్నయ్యా ! నీ ఆజ్ఞ ప్రకారమే వెళతాను. సుముహూర్తంచూచి ప్రయాణం నిశ్చయించండి." అన్నాడు.

ధౌమ్య పురోహితునితో సంప్రదించి సుముహూర్తం నిశ్చయించాడు ధర్మరాజు. అగ్ని దేవుడు ప్రసాదించిన గాండీవ ధనస్సును తీసుకొని ప్రయాణానికి సిద్ధమైన అర్జునుని చూచి కన్నీళ్ళపర్యంతమయ్యాడు ధర్మరాజు.

"అర్జునా ! జాగ్రత్తసుమా ! హిమవంతపర్వతాన నీవుచూచిఎరుగని ఎన్నో విషజంతువులుంటాయి. కామ,క్రోధ,లోభ,మోహ,మద,మాత్సర్యాలను



మరచి ఏకాగ్ర చిత్తంతో ఈశ్వరుడ్నిఆరాధించు. ఆ శంకరుడు భక్తవ శంకరుడు. సులభప్రసన్నుడై నీకామితాలను కరుణిస్తాడు. అర్జునా ! నీ రాకకోసం వేయికళ్ళతో మేమంతా ఎదురు చూస్తుంటాం." అని చెప్పి తమ్ముడ్ని గాఢంగా వత్తుకొని కౌగలించుకొన్నాడు.

"స్వామీ ! క్షేమంగావెళ్ళి విజయంతో తిరిగిరండి!" అంటూ ద్రౌపది నుదుట కుంకుమ దిద్ది "స్వామీ ! మనందరి భవిష్యత్తూ మీ విజయంమీదనే ఆధారపడివుంది." అన్నది.

"ద్రౌపదీ ! నేను వెళుతున్నది తీర్థయాత్రకుకాదుకదా !" అంటూ విలాసంగా నవ్వాడు అర్జునుడు.

అందరివద్దా సెలవు తీసుకొని ప్రతిస్మృతివిద్యా ప్రభావంతో సునాయాసంగా హిమాలయానికి చేరుకొన్నాడు అర్జునుడు. గంధమాధన పర్వతందాటి ఇంద్రకీలాద్రిని చేరుకొన్నాడు. దారిలో దేవేంద్రుడు కనిపించాడు. పాదాభివందనం చేశాడు అర్జునుడు.

" అర్జునా ! తాపసులకు జితేంద్రియులకు నిలయమైన ఈ వనానికి ధనుర్బాణలతో వచ్చావు ఏమిటి విషయం ! అని అడిగాడు దేవేంద్రుడు.

" మహాశక్తివంతమైన దివ్యాస్త్రాలు తపస్సుచేసి సాధించుకోవటానికి ధర్మజుని పనుపున బయలుదేరాను. "

" అస్థిరమైన రాజ్యలాభంకోసం అస్త్రాలుకావాలి. నీకు శాశ్వతమైన అమరత్వాన్ని ఇస్తాను. నాతో వచ్చేయ్. " అన్నాడు ఇంద్రుడు.

" నా సోదరుల్ని కష్టాలకు వదలి నేను స్వర్గానికిరాను." అన్నాడు అర్జునుడు. "నాయనా! నీ సోదరప్రీతి అసామాన్యం పరమేశ్వరునికొరకు తపస్సుచేయి ! నీ కోరిక తప్పక ఫలిస్తుంది. శుభమస్తు" అని దీవించి అంతర్ధానమయ్యాడు ఇంద్రుడు.

## పాశుపతాస్త్రం

హిమాలయ శిఖరప్రాంతాన అర్జునుడు తపస్సు చేయటం ప్రారంభించాడు. ఒకటి, రెండు, మూడు, నాలుగు నెలలు దాటిపోయాయి నిరాహారుడై నియమతత్పరుడై కఠోరదీక్షతో అర్జునుడు చేస్తున్న తపస్సుకి పార్వతీనాథుడు పార్థునిశక్తిని పరీక్షించాలి అనుకొని పార్వతీసహితుడై వచ్చాడు. మూకాసురుడనేవాడ్ని ముళ్ళపందిగాచేసి అర్జునునిమీదకు పంపిం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చాడు తాను బోయవాని వేషం ధరించాడు. ముళ్ళపందిగా మారిన మూకా సురుడు ఘీ.. పెడుతూ అర్జునుడున్నవైపుకు పరుగెత్తుకొంటూ వస్తున్నాడు. అర్జునునికి ధ్యానభంగం జరిగింది.

అర్జునుడు గాండీవానికి బాణం ఎక్కుపెట్టివదిలాడు. సరిగ్గా అదేసమ యానికి బోయవానిరూపంలోవున్న శివుడుకూడా బాణంవదిలాడు.

రెండుబాణాలు ఒకేసారి ముళ్ళపందికి తగిలాయి.

"ముందుబాణం నేను వేశాను " అన్నాడుకిరాతునిరూపంలోవున్న శివుడు.

"కాదు ! నేను ముందు బాణంవేశాను" అన్నాడు అర్జునుడు. ఇద్దరికీ వాదోపవాదాలు జరిగాయి. " ఒట్టిమాటలతోకాదు నీకు శక్తివుంటే నాతో పోరాడి గెలువు ! " అన్నాడు శివుడు."సరే" అన్నాడు అర్జునుడు.

అర్జునుడుశివునిమీద బాణవర్షాన్ని కురిపించాడు. ఫలితం కన్పించలేదు. సునిశిత బాణాలతో నొప్పించాడు. కిరాతరూపంలోనున్న శివుడు ఏమాత్రమూ చలించలేదు. ఆశ్చర్యపోయాడు అర్జునుడు. అయినా పట్టువిడువకుండా పారిపోకుండా పోరాటానికి సిద్ధపడ్డాడు. అక్షయతూణీ రాలు మాయమయ్యాయి. అందుకు జంకలేదు పార్థుడు. అక్కడున్న వృక్షాలను పీకి కిరాతునిమీదకు విసిరాడు. అయినా కిరాతుడు చలించలేదు. ఇకలాభంలేదనుకొని ముష్టియుద్ధానికి తలపడి అర్జునుడు శివుని బాహు బంధాల్లో నలిగిపోయి మూర్ఛబోయాడు.

అపుడు పరమశివుడు పార్వతీసహితంగా దర్శనమిచ్చాడు.

పొంగి పోయాడు అర్జునుడు.

"కైలాసవాసా! కరుణాలవాలా! పతితపావనా! పార్వతీపతే! నాగా భరణా! నందివాహనా ! మునిగణవందితా ! మహేశా ! చంద్రశేఖరా! పాహిమాం పాహీ ! అంటూ పార్వతీశుని పాదాలపై పడ్డాడు అర్జునుడు.

అర్జునుని మనసెరిగిన మహేశుడు అప్రతిహతమైన పాశుపతాస్త్రాన్ని ప్రసాదించాడు. అర్జునుడు ఆనందభరితుడై ఆ దివ్యాస్త్రాన్ని కన్నుల కద్దుకొన్నాడు.

"అర్జునా ! ఈ మహాస్త్రం దివ్యశక్తిగలది ! ఏ పరిస్థితిలోనూ అనవసర సమయాలలో ప్రయోగించితే లోకనాశనం జరుగుతుంది. జాగ్రత్త !" అని



చెప్పి అంతర్ధానమయ్యాడు పరమశివుడు. అర్జునుని తపోవిజయంగురించి విన్నదేవేంద్రుడు వరుణ కుభేరాదులతోవచ్చి అర్జునుని అభినందించాడు.

"కుమారా! పరమేశ్వరుని ప్రసన్నం చేసుకొనిపాశుపతాస్త్రాన్ని సాధించావు. ముల్లోకాల్లో నీకెదురులేదు. నాతోపాటుగా అమరావతికొచ్చి నా ఆతిథ్యాన్ని పొందినతరువాత నాకు తెలిసిన అస్త్రవిద్యలను నీకు నేర్పు తాను." అంటూ అర్జునుని తనతోపాటు తీసుకెళ్ళాడు. అర్జునునికి ఘన సత్కారం ఏర్పాటుచేశాడు ఇంద్రుడు.

అర్ధ సింహాసనం ఇచ్చి గౌరవించాడు దేవేంద్రుడు.

దేవేంద్రుని అతిథిగావుంటూ చిత్రసేనునివద్ద సంగీతం నాట్యశాస్త్రం నేర్చుకొంటూ స్వర్గాధిపతివద్ద ఎన్నోయుద్ధవిద్యలు,అస్త్ర ప్రయోగ ఉపసంహా రాలు అభ్యసిస్తున్నాడు అర్జునుడు.

## ఊర్వశీ శాపం

MOHANPUBLICATIONS.COM

అర్జునుడు మంచివిలుకాడేకాదు, అంతకుమించి అందగాడు కూడా!

ఒకరోజున అర్జునుడు ఏకాంతంగావున్నసమయంలో ఊర్వశి సమీపించి వగలు వయ్యారాలు ప్రదర్శించి శృంగార చేష్టలు చేసింది. కసురుకొన్నాడు అర్జునుడు.

"నరవరా ! చల్లకువచ్చి ముంతదాయటం ఎందుకు ! నీ శౌర్య పరాక్రమాలు విన్నాను. నీ అందచందాల్ని కనులారా కన్నాను. నీవు అమరా వతికి వచ్చిననాటినుండి నామనస్సు నీఅధీనమైపోయింది. పాండవ మధ్యమా ! త్రిలోకాధిపత్యానికన్నా మిన్నయైన నా సౌందర్యంచూడు! నీ బిగికౌగిలికోసం పరితపిస్తున్నాను ! నిత్యనూతనమైన నా యవ్వన సామ్రాజ్యా నికి చక్రవర్తివై ఏలుకో ! " అంటూ అర్జునుని కౌగలించుకొంది.

" శివాశివా !" అంటూ కళ్ళుమూసుకొన్నాడు అర్జునుడు.

" ఏమిటీ వైరాగ్యం ! ఉలూపి సుభద్రలకన్నా అందంగాలేనా !"

"నీవు నాకు తల్లితో సమానంగదా !"

" ఇదెక్కడి వావివరుస అర్జునా ! "

" నీవు దేవేంద్రుని ఆస్తివి ! దేవేంద్రుడు నాకు తండ్రి "

" నేను దేవ వేశ్యను. ఎవరి ఆస్తినీ కాను"

" కామంతో కళ్ళుమూసుకుపోయాయి నీకు ! "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"వలచివచ్చానని చులకనగా మాట్లాడకు ! ప్రేమించివచ్చిన ఆడదాన్ని కాదనేవాడు పురుషుడు కాదు. మగతనంవుండీ నన్ను నిరాకరించినందులకు నీకు పురుషత్వం నశించి నపుంసకుడివైపోతావు." అంటూ అర్జునుని శపించి కోపంతో రుసరుస లాడుతూ వెళ్ళిపోయింది ఊర్వశి. కృంగిపోయాడు అర్జునుడు. విషయంతెలిసిన దేవేంద్రుడు అర్జునుని సమీపించి అనునయిస్తూ–

"అర్జునా ! బాధపడకు ! ఇది నీమంచికే జరిగింది. వనవాసానంతరం అజ్ఞాత కాలంలో ఈ శాపమే నీకు వరంగా పనిచేస్తుంది. ఊర్వశి శాపఫలం ఒక్కసంవత్సరం మాత్రమే నీవనుభవిస్తావు." అంటూ ఊరడించాడు.

ఇదిలా వుండగా –

ఒకనాడు లోమశముని ధర్మరాజుదగ్గరకు వచ్చి అర్జునుని విషయమంతా చెప్పాడు.

"ధర్మజా ! దేవేంద్రుని కోరిక ప్రకారం అర్జునుని శుభసమాచారం తెలియచేయటానికే నేనిక్కడకు వచ్చాను. అమరలోకంలో అర్జునుడిపుడు దేవేంద్రుని అతిథిగావున్నాడు. పరమశివుని మెప్పించి పాశుపతమనే దివ్యాస్త్రాన్ని పొందాడు. ప్రస్తుతం దేవేంద్రునివద్ద అస్త్రవిద్య నేర్చుకొంటూ చిత్రరథునివద్ద సంగీతనాట్యాలు అభ్యసిస్తున్నాడు." అంటూ అర్జునుని క్షేమసమాచారాలు ధర్మజునికి అందజేశాడు లోమశమహర్షి.

అందరూ ఎంతో సంబరపడిపోయారు.

" ధర్మజా ! అర్జునుడు స్వర్గంనుండి హిమవత్పర్వతానికొస్తాడు. అతడు వచ్చేలోపల మనమందరం తీర్థాలుసేవిస్తూ హిమవంతానికెళదాం. నేనుకూడా మీతోపాటుగా వుంటాను." అన్నాడు లోమశుడు.

లోమశుని అభిప్రాయానికి అంగీకరించారందరూ. వెంటనే హిమవంతానికి బయలుదేరివెళ్ళారు. గంధమాదన పర్వతంమీదకి రాగానే హిమంతో నిండిన పెద్దగాలివాన వచ్చింది. ఎవరూ ముందుకునడవలేకపోయారు. ఘటోత్కచుని సహాయంతోబిందుసరోవరందగ్గరకు చేరుకొన్నారు.

ఆ సంవత్సరం ద్రౌపది భీమునితో వుంటున్నది.

తరులతాదులతో పుష్పఫలాదులతో బదరికావనం చూడముచ్చటగా వుంది. భీమసేనుడు ద్రౌపదితో పొదరిండ్లలో విహరిస్తున్న సమయాన ఎక్కడ నుండో హాయినిగొల్పే సువాసనలు గుప్పుమని గుభాళించాయి.



ఈ సువాసన ఏ దేవపుష్పానిదో అని దిక్కులుచూస్తున్న సమయంలో ఆకాశం నుండి వాళ్ళముందు పడింది 'సౌగందికా కమలం'

వేయిరేకులతో మత్తునిచ్చే మధుర సువాసనలతో వున్న సౌగందికా కమలం చూచి "ఇటువంటి పుష్పాలు నాకింకాకావాలి " అంటూ ద్రౌపది భీమసేనుడ్ని కోరింది. "అదెంతపని ఇపుడే తెస్తాను నీవు కుటీరానికెళ్ళు" అంటూ గదనుభుజంపై పెట్టుకొని సౌగంధికా కమలాన్ని అన్వేషిస్తూ బయలుదేరాడు భీమసేనుడు.

వాయువేగంతో సింహనాదంచేస్తూ కొండల్ని దాటుతూ ప్రయాణిస్తున్నాడు భీముడు. రామభక్తుడైన హనుమంతుడు ఆ సింహనాదం విన్నాడు. అది తనతమ్ముడైన భీమసేనుడి సింహనాదమని గుర్తించాడు. భీముడూ హనుమంతుడూ వాయుదేవుని పుత్రులేకదా ! సోదరుని బలపరాక్రమాలు చూడాలని చిన్నకోతిరూపంధరించి భీముడు వస్తున్నదారికి అడ్డంగా తోకను వేసి అక్కడున్న బండరాయిమీద కునుకుతీస్తూ కూర్చున్నాడుహనుమంతుడు.

భీముడు దారికడ్డంగా కదులుతూ పడివున్న తోకనూ కునుకుతీస్తున్న కోతినీ చూసి అపహాస్యంగా నవ్వాడు. చిన్నకోతికి పెద్దతోక అనుకొంటూ తోకనుదాటి ముందుకెళ్లబోయాడు.

"తప్పునాయనా ! ధర్మంతెలిసిన మానవులు తోకను దాటకూడదు." అన్నాడు కోతిరూపంలోవున్న హనుమంతుడు.

"ఆహా ! కోతికిమాటలుకూడా వచ్చునన్నమాట! ఏయ్‌కోతి! తోకను తీసికో ! ముందుకువెళ్ళాలి నేను. "

"ముసలివాడిని! నన్నెందుకు ఇబ్బందిపెడతావు ఆ తోకనుతీసి పక్కనపెట్టి పోగూడదా పుణ్యంవుంటుంది. "

"సరే ! తప్పేదేముంది." అంటూ భీముడు తోకను కదల్చబోయాడు. కదల్లేదు. శక్తినంతా కూడదీసుకొని ప్రయత్నించినా కూడా ఫలితంలేకపోయింది. ఖిన్నుడయ్యాడు. పదివేలఏనుగులబలంవున్న భీముడు ఆశ్చర్యంతో తలమునకలైపోతూ " ఎవరవు నీవు మహాత్మా ! పరమేశ్వరునివా! పరంధాముడివా ! ఎందుకు నన్ను పరీక్షస్తున్నావు స్వామి !అంటూ దీనుడయ్యాడు. సోదరుడి దీనావస్థను గమనించిన అంజనీసుతుడు నిజరూపంతో నిలబడ్డాడు. హనుమంతుని దివ్యరూపాన్ని చూసిన భీముడు –

" శ్రీ ఆంజనేయం ! ప్రసన్నాంజనేయం !ప్రభాదివ్యకాయం !ప్రకీర్తి ప్రదాయం! భజే రుద్రరూపం! భజే ఉగ్రవాలం! భజే భజే ! "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అంటూ హనుమంతుని పాదాలపై పడ్డాడు భీమసేనుడు.

"శ్రీరాముని వరబలంతో చిరంజీవినైన ఆంజనేయుడ్ని నేనే ! నీ శక్తిని పరీక్షించాలి అనిపించి పరీక్షించాను. సోదరా! భీమసేనా! నా దగ్గరకొచ్చి నన్ను కౌగలించుకో !"

భీముడు ఆంజనేయుని గట్టిగా కౌగలించుకొన్నాడు.

"భీమసేనా! నా తను స్పర్శతో నీకున్నబలం రెండింతలుగా వృద్ధి అయింది. యక్షరాక్షసాదులవల్ల నీకెన్నడూ ఆపద కలుగదు. రానున్న కురుపాండవయుద్ధం నీ బాహుబలంమీదనే ఆధారపడివుంది. "

" మహాత్మా ! భూతభవిష్యద్వర్తమాన కాలాలను తెలిసినవాడవు. నవబ్రహ్మగా కీర్తిగడించినవాడవు. నీ ఆశీస్సులు అండదండలూ సదామాకు వుండేట్లు దీవించు. "

"తథాస్తు ! రానున్న భారతయుద్ధంలో అర్జునుని రథంపై కూర్చుని నీ బాహుబలాన్ని కన్నులారా చూస్తాను. నేనున్నచోట ఏ రాక్షసమాయలూ పనిచేయవు "

" ధన్యోస్మి ! ధన్యోస్మి !! అతులితమై అనుపమానమై అసాధ్యమైన నీ విశ్వస్వరూపాన్ని ఒకసారి కన్నులారా చూడాలని కోరికగావున్నది." అన్నాడు భీముడు.

ఆంజనేయుడు తన విశ్వరూపాన్ని చూపించాడు. ఆకాశమంతవున్న హనుమద్రూపాన్ని చూడలేక భయకంపితుడయ్యాడు భీముడు. శాంతించాడు ఆంజనేయుడు.

" భీమసేనా ! సౌగంధికా కమలాలకోసం వెళుతున్నావు. సౌగంధికా సరోవరాన్ని యక్షరాక్షసులు వేయికన్నులతో కావలికాస్తుంటారు. కుభేరుని అధీనంలోవుందది. అనవసరమైనచోట సాహసించకు. అవసరమైనచోట ఉపేక్షించకు."అంటూ ఆశీర్వదించి సౌగంధికా సరోవరానికి దారిచూపించాడు ఆంజనేయుడు.

"జై వీరాంజనేయా ! అంటూ ద్విగుణీకృత ఉత్సాహంతో బయలు దేరాడు భీముడు. వేలమంది రాక్షసభటులు సౌగంధికా సరోవరాన్ని కావలి కాస్తుండటం చూచాడు భీమసేనుడు. వసివాడని వాసనవీడని అందమైన బంగారుకమలాలు వేలకువేలుగా వున్నాయి సరోవరంలో. కమలాలను చూస్తూనే పరవశించిపోయాడు భీముడు.



ఇదిలా వుండగా

భీముని కోసం ధర్మరాజు ఎదురుచూస్తూ కూర్చున్నాడు. ఎక్కడికెళ్ళాడో ఏమిటో అసలే ఆవేశంగలవాడు. ఏ ఆపదలో చిక్కుకున్నాడోనని ఆతురపడు తున్న ధర్మరాజుకి జరిగిన విషయం చెప్పింది ద్రౌపది.

"సాధ్యాసాధ్యాలు మరచి ఏమిటీ వింతకోరికలు ద్రౌపదీ!" అంటూ పాంచాలిని మందలించి మనస్సులో ఘటోత్కచుని స్మరించాడు. వచ్చిన ఘటోత్కచునితో

"నాయనా! నీ తండ్రి భీమునివద్దకు మమ్ములను తీసుకొనివెళ్ళు నేనిపుడే భీముడ్ని చూడాలి." అంటూ ఆదేశించాడు.

ఘటోత్కచుడు అందరినీ భుజాలకెక్కించుకొని దివ్యగమనంతో భీమసేనుడున్న సౌగంధికా సరోవరంవద్దకు తీసుకెళ్ళి దించాడు.

సరిగ్గా భీమసేనుడు సరోవనానికి కావలి కాస్తున్న యక్షరాక్షసులను ఓడించి సౌగంధికా కమలాలను తీసుకొని బయలుదేరబోతున్న తరుణంలో ధర్మజ ద్రౌపదీ నకుల సహదేవ ధౌమ్యాదులు ఘటోత్కచుని భుజాలమీద నుండి దిగివచ్చారు. ధర్మజుడు పరుగున వెళ్ళి భీముని కౌగలించుకొన్నాడు.

"నాయనా ! భీమసేనా ! ఏమిటీ దుడుకుతనం! సాధ్యా సాధ్యాలు మరచి సాహసించటం కూడదు. నాకు తెలియకుండా ఏప్పుడూ ఇటువంటి సాహసం చేయకు నాయనా!" అంటూ వాత్సల్యపూర్వకంగా మందలించాడు.

అక్కడనుండి పదిహేను రోజులు నడిచి వృషపర్వుని ఆశ్రమానికి చేరుకొన్నారు. అక్కడ ఏడురోజులున్నారు. మరొక ఎనిమిది రోజులు నడిచి మాల్యవంత పర్వతాన్ని చేరుకొన్నారు. అర్ష్టిషేణాశ్రమంలోవుండి అర్జునుడి రాకకోసం ఎదురుచూస్తూ నెలరోజులు గడిపారు. అప్పటికి అర్జునుడు ధర్మజాదులను వదలివెళ్ళి ఐదుసంవత్సరాలు కావస్తున్నది.

ఒకనాడు

ఇంద్రసారథి మాతలి అర్జునుని తీసుకొని దివ్యరథంతో అర్ష్టిషేణాశ్రమంవద్ద దిగాడు. అర్జునుని చూస్తూనే అందరూ అమితానంద పడ్డారు. అర్జునుడు రథందిగుతూనే ధర్మజ భీములకు సాగిలపడ్డాడు. రోమశమహర్షికీ ధౌమ్యునికీ నమస్కరించి నకుల సహదేవులను ప్రియామార కౌగలించుకొన్నాడు. ద్రౌపదికి స్వర్గంనుండి తెచ్చిన మణిహారాలను ఇచ్చి సంతోషపర

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చాడు. అందరివద్దా సెలవుతీసుకొని మాతలి స్వర్గానికెళ్ళిపోయాడు. ఆనాటి రాత్రంతా అర్జునుడు తనకుపాశుపతం ఏవిధంగా పరమేశ్వ రుడు ఇచ్చినదీ, స్వర్గానికెళ్ళినదీ, దేవేంద్రునివద్ద విద్యనేర్చుకొన్నదీ, చిత్ర సేనునివద్ద సంగీతం నేర్చుకొన్నదీ, దేవేంద్రునికి గురుదక్షిణగా నివాత కవచులనే రాక్షసులను చంపినదీ, ఊర్వశి శాప మిచ్చినదీ కథలుకథలుగా చెబుతుంటే శ్రవణానంద కరంగా విన్నారందరూ.

మరునాడు తాను సంపాదించిన వరుణ కుభేర దేవేంద్రాస్త్రాలను ప్రయోగించి అందరుకీ చూపించాడు. ఆ దివ్యాస్త్రాల ధాటిని చూడలేక అందరూ కళ్ళుమూసుకొన్నారు. పాశుపతాస్త్రాన్నిగురించి చెప్పాడేగాని ప్రయోగించిమాత్రం చూపించలేదు. రోమశ మహర్షి సెలవుతీసుకొని స్వర్గాని కెళ్ళిపోయాడు.

ఘటోత్కచునిసహాయంతో విశాఖయూపానికి వచ్చి సంవత్సరకాలం వున్నారు. విశాఖయూపంనుండి కామ్యకవనానికొచ్చారు పాండవులు. పాండ వులను చూడటానికి కృష్ణుడు సత్యభామాసమేతంగా వచ్చాడు. దివ్యాస్త్రాలను పొందిన అర్జునుడ్ని ఎంతగానో అభినందించాడు. అదేసమయానికి తపో వృద్ధుడూ, బ్రహ్మజ్ఞాని, వేదవిదుడూ, త్రికాల జ్ఞుడూ అయిన మార్కండేయ మునీంద్రుడు అక్కడకొచ్చాడు. పాండవులు కృష్ణసమేతంగా ఎదురెళ్ళి స్వాగతంపలికారు.

కుశలప్రశ్నానంతరం కృష్ణుడు "మార్కండేయమునీంద్రా ! పరమ పౌరాణికుడవైన నీకు తెలియని విషయంలేదు. వేలవేల సంవత్సరాల ఆయుష్మంతుడవైన నీవు పాండవప్రియంగా దైవరహస్యాల్ని చెప్పి ధన్యుల్ని చేయమని " కోరాడు. మాధవుని మాటలు మన్నిస్తూ మార్కండేయ మహర్షి కృత, త్రేతాయుగ విషయాలనూ ప్రళయకాల స్వరూప వికోపాలనూ వివ రించి చెప్పాడు.

కలియుగ ప్రభావంగురించి చెప్పమని అడిగాడు ధర్మజుడు.

అందరూ ఏకాగ్రతతో కలియుగ విశేషాలను వినటానికి సావధాన చిత్తులైకూర్చున్నారు. కృష్ణ ధౌమ్యులు ఒకవంకా, సోదరసహితుడై ధర్మజుడు ఒకవంకా, ద్రౌపదీ సత్యభామలు ఒకవంకా, బ్రాహ్మణ పరివారమంతా మరొకవంకా కూర్చుని మార్కండేయమహర్షి చెప్పబోయే కలియుగ విశేషాలను వినటానికి కుతూహలంగావున్నారు. కృష్ణునికి నమస్కరిస్తూ మార్కండేయుడు చెప్పటం ప్రారంభించాడు.



## కలియుగం

కృతయుగంలో నాల్గుపాదాలతోవున్న ధర్మం త్రేతాయుగానికి మూడుపాదాలతోనూ ద్వాపరయుగానికి రెండుపాదాలతోనూ కలియుగానికి ఒక్కపాదంతోనూ యుగాంతానికి శూన్యంగానూ వుంటుంది. ధర్మరహిత మైన కాలం దుర్మార్గుల నిలయం కలికాలం.

కలికాలం ఎలావుంటుందో చెబుతాను వినండి.

"సత్యం క్షీణమైపోతుంది. సత్యక్షీణతవల్ల మనుష్యలకు ఆయువు తగ్గిపోతుంది. అల్పాయుష్యంవల్ల అల్పవిద్యలకు ఆదరణపెరుగుతుంది. అల్పవిద్యవల్ల గర్వం పెరిగి కామ, క్రోధ, మద, మత్సరాలకు కలియుగం నిలయమవుతుంది. ఒకరునొకరు బాధించు కొంటారు. ఒకరిమాట మరొకరికి రుచించదు. కులగౌరవాలు మంటగలసి వర్ణసంకరం జరుగు తుంది. బ్రాహ్మణులు జపతప నియమ నిష్టలు విడచిపెడతారు. అన్యకుల జనం వేదార్థాలు చెబుతుంటారు.

రకరకాల విషప్రాణులు పుడతాయి. ఔషధి వృక్షాలతోనిండిన అడవులు శూన్యమై ఎడారిబీడులుగా మారి పోతాయి. నాస్తికులు ఎక్కువై దైవనిందన జరుగుతుంది. ప్రజలు వేదాలనునిందిస్తూ వేదార్థాలకు విపరీతార్థాలు చెబుతుంటారు.పరజాతి ఆక్రమణతో ప్రజలు స్వధర్మాలను విస్మరిస్తారు. క్షత్రియులు శౌర్యాన్నీ సంపదలనూ పోగొట్టుకొంటారు. పశుసంపద క్షీణించిపోతుంది. సుగంధద్రవ్యాలు సువాసనను పోగొట్టు కొంటాయి. పాలకులు ప్రజలను భయపెడుతుంటారు. బ్రాహ్మణజనం స్వధర్మం మరచి వ్యాపారవృత్తుల్నిచేబట్టి అసత్యాన్నిఆదరిస్తుంటారు. వేద విక్రయం, అన్నవిక్రయం జరుగుతాయి. ధర్మశాస్త్రాలను అబద్ద శాస్త్రాలుగా ప్రచారంచేస్తుంటారు. నపుంసకులు ఎక్కువవుతారు. ఋతువులకు తగినట్లుగా వర్షాలుపడవు. దొంగతనాలు అత్యాచారాలు ఎక్కువైపోతాయి. తాలుపంటలుపండటంవల్ల ప్రజలుఅన్నార్తులై దరిద్రంఅనుభవిస్తారు. ఉత్తమ జనులందరూ ఆరిక్థ ఇబ్బందులను పొందు తుంటారు. పుణ్యవంతులకు తక్కువ ఆయుర్ధాయం, పాపాత్ములు ఎక్కువ కాలం జీవిస్తుంటారు. ధనంతో ఆయుష్యును కొనుక్కొంటారు. రకరకాల రోగాలతో ప్రజలందరూ బాధింపబడుతుంటారు. బ్రాహ్మణులు హేతువాదాలతో వేదనిందచేస్తూ స్వధర్మాన్ని మరచి పరధర్మ ప్రియులవుతారు. వేదకర్మలయందు అనాసక్తులై దురాచారులై వ్యభిచారులై జూదమద్యపానాదుల పై ఆసక్తికల్గివుంటారు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



స్త్రీల సొమ్ములనూ శీలాన్నీ అపహరించేవారు గొప్పవారుగా కీర్తింపబడుతుంటారు. తల్లిదండ్రుల్ని చంపేకొడుకులూ శిశువుల్ని చంపే తల్లులూ గురువులను ధిక్కరించే శిష్యులూ లెక్కకు ఎక్కువగా వుంటారు.

వేదాంతులు నీచులదానధర్మాలను స్వీకరిస్తూ పాపాత్ములను పొగుతూ బ్రతుకుతుంటారు. పాలకులు ప్రజాక్షేమం మరచి జననాశనకరమైన యుద్ధాలకు దిగుతూ విశ్వవినాశనానికి పాల్పడతారు. ప్రభువులు పరధనానికీ పరస్త్రీ సుఖాలకూ లొంగిపోయి న్యాయాన్ని విస్మరిస్తారు.

కొడుకులు తండ్రులను అవమానిస్తుంటారు. భార్యభర్తను అవమానిస్తుంది. వివాహ సంబంధాలు విలువలేనివిగా వుంటాయి. భార్యాభర్తలు ఒకరినొకరు ఇష్టపడక యథేచ్ఛగా కాముకులై తిరుగుతుంటారు. పితృదేవతా కార్యాలు జరుగవు. శారీరిక కామసుఖాలే గొప్పవిగా భావిస్తుంటారు. దుర్మార్గులతో కలియుగం నిండిపోతుంది.

MOHANPUBLICATIONS.COM

మానవుల ఆయుర్దాయం కేవలం పదహారుసంవత్సరాలుగా మారుతుంది. ఏడెనిమిది సంవత్సరాలకే స్త్రీలు పిల్లల్ని కంటారు. దానధర్మాలు నశించటంవల్ల దొంగతనాలు ఎక్కువవతాయి. కులధర్మాలు నశిస్తాయి స్త్రీలువ్యభిచారంచేస్తూ శారీరిక సుఖాలను ధనానికి అమ్ముతుంటారు. తక్కువ కులంవారు వేదవేదాంగాలను విపరీత వ్యాఖ్యానం చేసి చెబుతుంటే బ్రాహ్మణులు వారిసేవకులై వింటుంటారు. వ్యభిచారం, మద్యపానం, జూదం అందరికీ ఆమోదయోగ్యమైవుంటాయి. ధనకాంక్షకు బంధుత్వాలు మమకారాలు దూరమవుతాయి. నయంకానిరోగాలుపుట్టి ప్రజలను భయపెడుతుంటాయి. భర్తలే భార్యలను వేశ్యావృత్తికి దించి డబ్బుగడిస్తుంటారు. బుద్ధివంతులకూ విద్యావంతులకూ ఆదరణవుండదు. ధనమేజగమై శ్రీమంతులే దేవుని ప్రతిరూపాలవుతారు. న్యాయసత్యాలకు ప్రజలు దూరమై విలాసాలకు వశులైవుంటారు. క్రొత్త క్రొత్త దేవుళ్ళు పుడతారు. దేవుడు దెయ్యమై దెయ్యాలు దేవుళ్ళవుతాయి.

ఇది కలియుగ మహత్యం

కలియుగాంతంలో 'శంబళ ' అనే గ్రామంలో విష్ణువు కల్కిరూపంలో పుట్టి సమస్తవిద్యాశాస్త్రాలలో పండితుడై నాస్తికులనూ మ్లేచ్ఛులనూ నాశనంచేసి ధర్మప్రతిష్ఠాపనం చేస్తాడు. అపుడు కులధర్మాలు గౌరవింపబడతాయి మనుష్యులు ధర్మపరులవుతారు వేదాలు శాస్త్రాలు పురాణాలు



గౌరవింపబడతాయి. ధర్మం నాలుగు పాదాలతో నడుస్తుంది.

కృతయుగం 16లక్షల సంవత్సరాలు
త్రేతాయుగం 12లక్షల సంవత్సరాలు
ద్వాపరం 8లక్షల సంవత్సరాలు
కలియుగం 4 లక్షల 35సంవత్సరాలు
మరలా కృతయుగం ప్రారంభమవుతుంది.

## స్త్రీ ధర్మం

ద్రౌపదీ సత్యభామలు పర్ణకుటీరంలో సరససల్లాపల్లో మునిగిపోయారు. మాటల మధ్యలో సత్యభామ ద్రౌపదితో ఇలాఅంది. " వదినా! ఎప్పటినుండో నిన్నొక రహస్యం అడగాలనుకొంటున్నాను. అడగమంటావా!"

" దానికేం వదినా నిస్సంకోచంగా అడుగు "

" ఏమీ అనుకోవు కదూ ! "

" ఎందుకనుకొంటాను ! "

" నిజమే చెబుతావా ! "

" ఏం ! నమ్మకంలేదా నీకు ! "

" లోకంలో స్త్రీలందరకూ ఒకేభర్తవుండటం సర్వసామాన్యం. కానీ వదినా నీకు ఐదుగురు భర్తలున్నారుకదా ! ఒక్కభర్తకే ఉపచర్యలు చేయలేక ఆడవాళ్ళు సతమతమౌతుంటారు. నీవు ఐదుగురు భర్తలకు ఎలా సేవ చేస్తున్నావు. ! అంతేకాదు, నీ భర్తలు నిన్ను ఏనాడూ కోపించటంగానీ తూలనాడటంగానీ నేను చూడలేదు. ఐదుగురు భర్తలకు భార్యవై సంసారాన్ని ఇంత సమర్థవంతంగా ఎలా నడపగలుగుతున్నావు ! వీరాధివీరులైన నీ భర్తల్ని చెప్పుచేతల్లో ఎలాపెట్టుకొంటున్నావు. ! ఏదైనా మంత్రంవేయించావా ! లేక ఏదైనా మందుపెట్టావా ! అడుగుతున్నానని ఏమీ అనుకోవద్దు. నీకు తెలిసిన మందులూ మంత్రాలు ఏమైనావుంటే నాకు చెప్పవా వదినా!" అంటూ అమాయకంగా అడిగింది సత్యభామ.

సత్యభామ ప్రశ్నలకు ద్రౌపదికి ఒకింతకోపంవచ్చింది సత్యభామను పరిశీలనగా చూచింది. అమాయకత్వమే తప్ప అవహేళనాభావంగానీ కుహకతనంగానీ సత్యభామ ముఖంలో కనిపించలేదు. నవ్వాలో ఏడ్వాలో తెలియక తికమక పడుతూ చివరకు నవ్వేసింది ద్రౌపది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" సత్రాజితీ ! పురుషోత్తముడైన వాసుదేవునికి భార్యవైననీవు అల్పసంస్కారంతో అపాత్రమైన ప్రశ్నలడగటం నాకు బాధగావుంది తెలుసా! నన్ను నీవు ఏమనుకొంటున్నావు వదినా ! "

" క్షమించు వదినా ! నీకు బాధకల్గుతుందనుకొంటే నేనసలు అడిగేదాన్నేకాదు." చిన్నబోయింది సత్యభామ.

" అడిగావుగాబట్టి చెబుతానువిను " అంటూసత్యభామకు చెప్పటం మొదలు పెట్టింది పాండవసతి ద్రౌపది.

"ఆడది మగవాడిని మంత్రతంత్రాలతోనూ మందుమాకులతోనూ కట్టిపడవేయాలి అనుకోవడం అజ్ఞానానికి చివరిమెట్టు ! అసలు ఈ విషయం మగవాడికి తెలిసిందంటే మొదటికే ముప్పువస్తుంది. జీవితంలో చాలా నష్టపోవాల్సి వస్తుంది. భర్త అనారోగ్యవంతుడు అవుతాడు. పురుషత్వం నశిస్తుంది. ఒకోసారి మరణించవచ్చుకూడా. తననూ తను కన్న సంతానాన్నీ పెంచిపోషించే మగవాడికి కపటతనంతో మందుమాకులు పెట్టే మగువ ఇహపరాలకు దూరమైపోతుంది."

ద్రౌపది మాటలకు సిగ్గుతో తలవంచుకొని మౌనంగా వుండిపోయింది కృష్ణసతి.

" సరే ! పాండవుల మనస్సుల్ని నేనిలా రంజింపచేస్తున్నానో చెబుతా విను ! నా భర్తలకు నేనుగాకుండా ఇంకాభార్యలున్నారు. నాసవతులగురించి నేనెప్పుడూ అసూయపడను. వారిని ద్వేషించను. నా తోబుట్టువులను అభిమానించినంతగా ఆదరిస్తాను. ఆనాటి సంపదలకు అహంకారపడలేదు. ఈనాటి కష్టాలకు బాధపడనూ లేదు. మనస్సును, ముఖాన్ని ఎప్పుడూ ప్రసన్నంగావుండేట్లు చూచుకొంటాను. చిన్నచిన్న విషయాలకు నేనెపుడూ చిన్నబోను. పరపురుషుడు ఎంతటి అందగాడైనా ఎంతటి విలాసవంతుడైనా ఎంతటి వీరుడూ శ్రీమంతుడూ అయినప్పటికీ నేనెపుడూ పరపురుషులను మనసులోకూడా తలచుకోను. అంతేకాదు,పరాయిమగవారి హాస్య సంభాషణలకూ,చతురోక్తులకూ నవ్వను."

భర్తలకు ముందుగా భోజనం చెయ్యను. వారికన్నా ముందుగా నిద్రించను. వారికి తెలియకుండా ఏపనినీ చేయను. మగవారికి అంగీకారంకాని విషయాలలో ఎప్పుడూ ఆసక్తి చూపించను. నాభర్తలకు నేనే స్వయంగా సేవలు చేస్తాను. ఉపహార భోజన విషయాలలో నేనే



దగ్గరుండి వడ్డిస్తుంటాను. సంసార నిమిత్తమై అనవసర వ్యయాన్ని అంగీకరించను. సమయ పరిజ్ఞానంతో భోజనవేళకు భోజనానికి పిలుస్తుంటాను. అనారోగ్యహేతువులైన ఆహారపదార్థాలను నాభర్తలు తినడానికి అంగీకరించను. అత్తింటి బంధువులను ఆదరంగా చూచుకొంటాను. భర్తతరుపువారి అభిమానం పెంచుకోవటానికి సదా ప్రయత్నిస్తుంటాను.

భర్త ఇంట్లోలేక ఊరువిడిచి దూరంగావున్నపుడు ఎటువంటి అలంకరణలూ చేసుకోను. భర్త ఇంట్లో వున్నపుడు అలంకరణ లేకుండా ఏరోజూ వుండను. అత్తమామల మాటకు అడ్డుచెప్పను. నాభర్తలు నామాట వింటున్నారు గదా అని ఎప్పుడూ అలుసుగా మాట్లాడను. వారికోపానికి ఎప్పుడూ భయపడుతుంటాను. మా అత్త కుంతీదేవి స్నానభోజన కార్యాలేగాక ఆమె ఆరోగ్యవిషయంలో ఆసక్తిగా వుంటాను. ధర్మజుడు అతిథిప్రియుడు! ప్రతినిత్యం వేలమంది బ్రాహ్మణులు భోజనం చేస్తుంటారు. రుచిశుచి శుభ్రత లను నేనే పర్యవేక్షిస్తుంటాను.

ఇంటి వాకిట్లో నిల్చునిగానీ కూర్చునిగానీ వుండటం, ఇతరుల కలహవిషయాలను చర్చించటం, పరకుటుంబవిషయాలలో ఆసక్తి చూపటం వంటివి స్త్రీలకు కూడని పనులు కాబట్టి ఈ విషయంలో నేను చాలా నియమాన్ని పాటిస్తుంటాను. పనివారల కష్టసుఖాలను విచారిస్తూ జీత భత్యాలు సక్రమంగా అందేట్లు చూస్తుంటాను. దీనివల్ల దాసదాసీజనం విశ్వాసంకలిగివుంటారు. ధనధాన్యగారాల ఆదాయవ్యయాలలో అప్రమత్తంగా వుండేట్లు నా భర్తల్ని హెచ్చరిస్తుంటాను. నా భాధ్యతలకు నేను విసుగుచెందను. భాధ్యతలనూ కర్తవ్యాలనూ గౌరవించటంవలన మనలను చిన్నలేకాదు పెద్దలూ గౌరవిస్తారు.

వదినా సత్యభామా ! మీ అన్నయ్యలు ఐదుగురినీ నేను కొంగున కట్టేసుకొన్నది సేవాభావంతోనేగాని. నీవనుకున్నట్లు మంత్రాలూ మందులూ యంత్రాలూ వీటితో కాదు. తెలిసిందా ? " అన్నది ద్రౌపది.

" నా మాటలకు క్షమించు వదినా ! " అన్నది సత్యభామ.

" దానిదేముందిలేవమ్మా ! " అంటూ పరిహాసమాడింది ద్రౌపది.

" నీ తీయనైన మాటలు వింటూంటే నా మనసుకెంతో హాయిగా వుంది. ఇంకేమైనా చెప్పు వదినా ! " అన్నది సత్యభామ.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"మా అన్న వాసుదేవుని అనురాగం అభిమానం ఏవిధంగా పొందాలా అని తపన పడుతున్నావు కాబట్టి పతిఅనురాగాన్ని గెలుచుకొనే విధానం చెబుతాను విను." అతిబుద్ధివంతురాలిలా వినయవంతుడైన శిష్యునిలా కథాశ్రవణానికి ఇష్టపడే ముగ్ధబాలికలా కూర్చున్నది సత్యభామ.

ద్రౌపది మరలా చెప్పటం మొదలు పెట్టింది.

"ఏ స్త్రీకి అయినా పతి ఆలంబనకుమించిన అదృష్టం మరొకటిలేదు. ప్రపంచంలోని ఏ ధర్మం అయినా ఏశాస్త్రం అయినా ఈ విషయమే చెబుతుంది. భర్త బయటనుండి ఇంటికివచ్చిన వెంటనే ఎదురువెళ్ళి అర్ఘ్యపాద్యాదుల్ని స్వయంగా నీవే అందిచటం నేర్చుకో! భర్త వచ్చీరాగానే గృహసమస్యల్ని ఆర్థిక ఇబ్బందుల్ని ఏకరువు పెట్టకూడదు. అలా చేయటం వలన యజమానికి మనశ్శాంతి దూరమవుతుంది. మనశ్శాంతిలేని మగవాడు ప్రతిపనిలోనూ పరాజయాన్ని పొందుతుంటాడు. కోపతాపాలతో సంసారం దుఃఖమయమవుతుంది. మగవాడికి కుటుంబ సమస్యల్ని సరియైన సమయంలోనే చెప్పాలి. "

MOHANPUBLICATIONS.COM

"నీభర్త నీకు చెప్పిన రహస్యాలను ఎటువంటి ఆత్మీయులకైనా చెప్పరాదు. ఏ విషయంలోనూ భర్తతో అబద్ధం ఆడకూడదు. ఒక అబద్ధానికి మరొక అబద్ధం, మరొక అబద్ధానికి ఇంకొక అబద్ధం చెప్పవలసి వస్తుంది.

అసత్యమనేది ఎప్పుడైనా బయటపడక తప్పదు. దీనివల్ల మగవారికి అనుమానం పుడుతుంది. మగవారికి అనుమానం పుట్టిందనుకో ! దాంపత్య జీవితం కన్నీటిమయం అవుతుంది. గృహం అశాంతినిలయం అవుతుంది. అశాంతివున్నచోట అనురాగం వుండదు.దీనికన్నా మరణమే మంచిది. పరాయి పురుషుడు ఎంతటి బంధువుగానీ నీ స్వంతసోదరుడుగానీ నీకన్నా చిన్నవారుగాని ముసలివారుగానీ ఎవరితోనైనా సరే ! ఆడది కలసి ఒంటరిగా వుండకూడదు. ఈ విషయాన్ని బహుజాగ్రత్తగా గుర్తుంచుకో." అంటూ స్త్రీ ధర్మ మర్మాలనూ సతీ ధర్మాలనూ చెప్పింది ద్రౌపది.

ఆనాటి రాత్రి

పాండవులు కృష్ణునితో పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. కృష్ణుడు పాండవులకు అభిమన్యుని అస్త్రవిద్యాభ్యాసంగురించీ, ద్రౌపదీపుత్రుల విద్యాభ్యాసంగురించీ చెబుతుంటే చెవులు రిక్కించుకుని విన్నారందరూ.

" కృష్ణా ! నాకుమారుల భారం నీదే !" అన్నది ద్రౌపది.



"ద్రౌపదీ ! సుభద్ర నీ కొడుకులను ఎంతో ప్రేమతో చూస్తున్నది. చెల్లీ! నాకు అభిమన్యుడొక్కడే అల్లుడని అనుకొంటున్నావేమో! నీకొడుకులైదుగురు నాకు అభిమన్యునికన్నా ఎక్కువ తెలుసా ! " అన్నాడు కృష్ణుడు.

"నీ మనసు నేనెరుగనిదా అన్నయ్యా ! అయినా ఆడతనం అమ్మతనం నాచేత నీకు మరలా మరలా చెప్పిస్తున్నాయంతే " అంటూ నవ్వింది ద్రౌపది. మరునాడు సత్యభామా సమేతంగా ద్వారకకు వెళ్ళిపోయాడుకృష్ణుడు.

హస్తినాపురంలో ధృతరాష్ట్రుడు పాండవుల సమాచారాన్ని తెలుసుకొంటూనే వున్నాడు. అర్జునుడు పాశుపతాస్త్రాన్ని సంపాదించటంవిని అసూయ పడుతూనే పాండవుల వనవాసంగురించి పదిమందిముందూ దొంగకన్నీళ్ళు కారుస్తుండేవాడు. అర్ధరాత్రి సమయాలలో నిద్రలేచి పాండవుల పరాక్రమాలు తలచుకొని కలతచెందుతుండేవాడు. తన పుత్రప్రేమముందు ధర్మజాదుల మంచితనం కనుపించేదికాదు. మితిమించిన పుత్రప్రీతికి నిదర్శనం ధృతరాష్ట్రుడైతే అతిప్రేమతో పెరిగిన పుత్రునికి నిదర్శనం దుర్యోధనుడు.

దుర్యోధనుడు ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నాడు. ఇంద్రప్రస్థ రాజ్యపు ప్రజలను ప్రత్యేకంగాచూస్తూ కష్టసుఖాలు విచారిస్తూవుండటంవల్ల ఇంద్రప్రస్థప్రజానీకం పాండవుల మంచితనాన్నీ , కౌరవుల దురాగతాన్నీ రెండిటినీ మరచిపోయారు. దుర్యోధనునికి కావలిసింది అదే ! పాండవులు కామ్యకవనంనుండి ద్వైతవనానికి వచ్చారని తెల్సింది దుర్యోధనునికి.

## ఘోష యాత్ర

దుర్యోధన, దుశ్శాసన, కర్ణ శకునులు ఉపాహారం సేవిస్తున్నారు.

"కందమూలాలు తింటూ నారబట్టలు కట్టుకొని రాతినేలమీద నిద్రపోతూ పాండవులు ఎలాబ్రతుకుతున్నారోగదా ! " అన్నాడు శకుని.

"ఆ అడవిమనుషుల్ని చూడాలనివుంది మామా !" అన్నాడు దుశ్శాసనుడు.

" మహారాజు అనుమతి లేకుండా సాధ్యపడదు అల్లుడూ ! "

" ఎందుకని " అన్నాడు దుర్యోధనుడు.

" గొడవలు జరుగుతాయని భయం కావచ్చు ! " అన్నాడు కర్ణుడు.

" నిజం చెప్పావు కర్ణా ! " అన్నాడు శకుని.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"మామా ! ఉపాయం ఆలోచించు ! మనవైభవాన్ని పాండవులు చూచేట్లు చేయాలి.మన సుఖాలను తలచుకొని పాండవులు ఏడ్వాలి. " అన్నాడు దుర్యోధనుడు.

ఆలోచనలో పడ్డాడు శకుని.

"దుర్యోధనా ! ద్వైతవన సమీపంలోనేగదా మన గోవులన్నీ వున్నాయి! గోసంపద చూడటానికి ద్వైతవనం వెళతామని చెప్పి నీ తండ్రిని ఒప్పించు చాలు. ! "

" ఇంతేగదా ! ఒక్కనిమిషంలో ఒప్పిస్తాను. "

దుర్యోధనుడు మహారాజ మందిరానికెళ్ళి ద్వైతవనయాత్రా విషయం చెప్పాడు. ముందు అంగీకరించలేదు ధృతరాష్ట్రుడు. పాండవులిపుడు ద్వైతవనంలోనే వున్నారు. ఒకరికొరు ఎదురుపడి ఏ తగాదాలకు దారితీస్తారో నని మహారాజు భయం! కన్నకొడుకు కోరికను కుదరదంటూనే మన్నించాడు మహారాజు. అంతే ! కావలిసిన సర్వసన్నాహాలు జరిగిపోయాయి. గాయకులు నాట్యగత్తెలు,వాద్యకళాకారులు, మద్యం నింపిన కుండలు, రకరకాల తినుబండారాలు సిద్ధంచేసుకొని బయలుదేరాడు రారాజు.

అపుడు ద్వైతవనంలో చిత్రసేనసరోవర సమీపంలో ధర్మరాజు 'సద్యస్కంధం' అనే యజ్ఞాన్ని చేస్తున్నాడు. ధౌమ్యుని ఆద్వర్యంలో మునిజన వేదధ్వని ద్వైతవనమంతా వినబడుతూవుంది. దుర్యోధనుడు ద్వైత క్షేత్రంలోని గోగణాలను చూచి గోపాలకులకు తగిన బహుమానాలనిచ్చి ధర్మరాజు యజ్ఞంచేస్తున్న ప్రాంతానికొచ్చాడు. చిత్రసేన సరోవరాన్ని చూచాడు దుర్యోధనుడు. మనోహరంగావుంది అనుకొన్నాడు. అవతలిఒడ్డున ధర్మరాజు యాగంచేస్తున్నాడు. ఇవతలిఒడ్డున గుడారాలు వేయమని సేవకు లకు ఆజ్ఞచేశాడు దుర్యోధనుడు. చెప్పినదే తడవుగా గుడారాలు నిర్మించారు. రంగురంగుల గుడారాలతో చిత్రసేన సరోవరం రెపరెపలాడుతూ కన్పించింది.చిత్రసేన సైనికులు కౌరవ సైనికులను అంతలోనే అడ్డగించారు.

"ఇది గంధర్వరాజు చిత్రసేనుని సరోవరం ! అనుమతిలేకుండా ఎవరూ ఇక్కడకుప్రవేశించకూడదు." అంటూ వేసినగుడారాలను పీకివేశారు గంధర్వ సైనికులు దుర్యోధనునికి వార్త వెళ్ళింది. తమ్ముళ్ళనూ సైనికులనూ గంధర్వుల మీదకు పంపించాడు. గంధర్వసేనను చీల్చి చెండాడాడు కర్ణుడు. చిత్రసేన సైనికులు పరిగెత్తుకొంటూ వెళ్ళి చిత్రసేనునికీ విషయం



విన్నవించారు. గంధర్వ సైనికులందరూ హతులయ్యారని తెలిసిన చిత్రసేనుడు మాయాయుద్ధంలో ఆరితేరిన వీరులను వెంటపెట్టుకొని వచ్చాడు. వాళ్ళ మాయాయుద్ధానికి నిలవలేక పోయాడుకర్ణుడు. కర్ణుని పై దాడిచేసి రథసారథిని రథాన్ని నాశనంచేశారు.

దుర్యోధనుడ్ని బంధించాడు చిత్ర సేనుడు.

దుర్యోధనుని మంత్రులూ మరికొంతమంది సైనికులూ కలిసి సద్యస్కంధ యజ్ఞం చేస్తున్న ధర్మరాజువద్దకు పరిగెత్తుకొంటూ వచ్చి చేతులు జోడించుతూ "మహారాజా రక్షించండి ! రక్షించండి !! దుర్యోధన మహా రాజుల వార్ని బంధించి చిత్రసేనుడనే గంధర్వుడు తీసుకువెళుతున్నాడు రక్షించండి." అంటూ దుఃఖించారు.

"ఓహోహో! మనంచేయలేనిపని గంధర్వులు చేశారు. దుర్మతి దురాచారుడూ, దురభిమానియైన దుర్యోధనునికి మంచిశాస్తి జరిగింది." అంటూ పగలబడి నవ్వాడు భీమసేనుడు. శరణుగోరివచ్చినవారిని వెళ్ళు వెళ్ళండంటూ గదిమాడు. యజ్ఞదీక్షలోవున్న ధర్మజుడు ఒక్క క్షణమాలోచించాడు.

"భీమా ! ఏమిటీ దుడుకుతనం !శరణుగోరివచ్చినవాళ్ళను ఆదరించటంమాని అక్కరకురాని మాటలతో అవమాన పరుస్తావా ! చాలు ఊరుకో!" అంటూ భీముడ్ని మందలించాడు ధర్మరాజు.

"అన్నయ్యా! అప్పుడే గతాన్ని మరచిపోయావా ! ఎన్నెన్ని దురాగతాలు చేశాడువాడు. ! నీళ్ళలో ముంచాడు.విషాన్ని పెట్టాడు. నిప్పుబెట్టి చంపించబోయాడు. మాయాజూదమాడి రాజ్యాన్ని హరించాడు. మనలను దాసులుగా చేసుకోవాలని అనుకొన్నాడు. కులకాంత ద్రౌపదిని.. ... " ఇక మాట్లాడలేక బుసలుకొట్టాడు భీముడు

"నిజమే! వాడు దుర్మార్గుడే ! కానీ ప్రతీకారం తీర్చుకోవల్సిన సమయం ఇదికాదు భీమసేనా! దయచేసి ఆవేశంమరచి నామాట కాస్తవిను! కౌరవులు మనకు దాయాదులు పెదనాన్న బిడ్డలు. మనలోమనకు గొడవలు వచ్చినపుడు మనం ఐదుగురం ! వాళ్ళు నూర్గురు ! మనమీదకు మరొకడొచ్చినపుడు మనం నూటైదుగురం ! భరతవంశ పుత్రులమీదకు ఎవరు దండెత్తి వచ్చినా సహించకూడదు. మనకున్న అంతఃకలహాల కారణంగా పరాయి వాడికి దుర్యోధనుడ్ని అప్పగించటమనేది మనవంశానికి మాయని మచ్చగా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మిగిలిపోతుంది. వెంటనే నీవూ అర్జునుడూ వెళ్ళి దుర్యోధనుడ్ని విడిపించుకు రండి ! వెళ్ళండి." అన్నాడు ధర్మజుడు.

ధర్మజుని మాటలు వినీ విననట్లుగా తిరస్కారంతో వున్న భీమసేనుడ్ని బుజ్జగిస్తూ "వెళ్ళునాయనా ! దుర్యోధనుడ్ని విడిపించుకొని రా ! వాడు దుర్మార్గుడు కాబట్టి తప్పులు చేశాడు. వాడిలా మనమూ ప్రవర్తిస్తే అతనికీ మనకూ తేడా ఏముంది."

"క్షమించండి అన్నయ్యా ! ఆ విషజంతువుని నేను కాపాడలేను."

భీమసేనుని మొండితనానికి ధర్మజుడు బాధపడ్డాడు.

'సరే ! మీరు వెళ్ళకపోతే నేనే వెళతాను. యజ్ఞం అసంపూర్ణమైపోతుం దని బాధపడుతున్నాను." అంటూ యజ్ఞపీఠంనుండి లేవబోయాడు ధర్మరాజు.

ధర్మజుని ఆంతర్యం గ్రహించిన భీమార్జునులు "అన్నయ్యా! యజ్ఞ భంగం కానివ్వకండి. దుర్యోధనుడ్ని మేము విడిపించుకొస్తాం " అంటూ బయలుదేరివెళ్ళారు.

భీమార్జునులు వాయువేగంతో చిత్రసేనుడ్ని వెంబడించి అడ్డగించారు. "చిత్రసేనా ! దుర్యోధనుని విడిచిపెట్టు ! ఇది పాండవాగ్రజుడైన యుధిష్ఠురుని ఆజ్ఞ !

గంధర్వులు అర్జునుని మాటలు ఖాతరుచేయలేదు. యుద్ధానికి సిద్ధమయ్యారు. అర్జునుడు ఆగ్నేయాస్త్రాన్నివేసి గంధర్వులమీద నిప్పులవర్షం కురిపించాడు. భీమార్జునుల పరాక్రమంముందు గంధర్వులు తలవంచక తప్పలేదు. చిత్రసేనునితోసహా దుర్యోధనుని తీసుకొచ్చి ధర్మజుని ముందు నిలబెట్టాడు అర్జునుడు.

"యుధిష్ఠిరా ! నీమీదమాకున్న గౌరవంతో ఈ దుర్యోధనుడ్ని మీకప్పగి స్తున్నాం"

"గంధర్వరాజా! మా మీద మీకున్న స్నేహభావానికి మేము కృతజ్ఞు లం" లజ్జావమానాలతో ఖిన్నుడైవున్నాడు దుర్యోధన చక్రవర్తి ! కురురాజు ఆత్మాభిమానం ఈనాడు పాండవులకు తాకట్టు పడిపోయింది. ' గంధర్వుల చేత చచ్చినా బాగుండేది' అనుకొన్నాడు మనస్సులో దుర్యోధనుడు. ఏ పాండవులను అవమానించాలని వచ్చాడో ఆ పాండవులవద్ద పరాభవ భారంతో కూర్చున్నాడు. ఇలా జరగటం ద్రౌపదీ భీములకు మహదానం దంగావుంది.



ధర్మరాజు దుర్యోధనుని దగ్గరకొచ్చి అనునయించాడు.

"తమ్ముడా దుర్యోధనా ! ఏమిటయ్యా ఈ దుడుకుతనం ! దుస్సాహసం మనిషిని ఎంతటి దురవస్థపాలు చేస్తుందో తెలుసుకో ! మనవంశగౌరవానికీ ప్రతిష్టకు భంగం కలిగించే పనులు ఎప్పుడూ చేయకు ! జరిగిందేదో జరిగిపోయింది. గతాన్ని మరచి బ్రతకటమే మానవ జీవితం ! నీకోసం నీవారందరూ ఎదురుచూస్తుంటారు. అందరినీ తీసుకొని హస్తినాపురానికి వెళ్ళు. జరిగింది మరచిపో ! "

దుర్యోధనుడు అవమానభారంతో తలవంచుకొని లేచి తనవారున్న చోటుకిబయలుదేరాడు. అమాత్య సేవకవర్గం దుర్యోధనుని అనుసరించారు. "చెరపకురా చెడేవు " అన్న నీతిసూత్రం నిజమయింది.

దుర్యోధన పరివారం హస్తినాపురానికి బయలుదేరింది. ఘోష యాత్రకు బయలుదేరిననాటి సంతోషం ఎవరిముఖానాలేదు. దుర్యోధన కర్ణ దుశ్శాసన శకునులు ఎవరిని ఎవరూ పలుకరించుకొనే స్థితిలో లేరు. ఎవరికి వారు మౌనమూర్తులయిపోయారు. పరివారం హస్తినాపురానికి సగందారి కూడా రాలేదు. ప్రొద్దువాలటంతో అక్కడేబసచేయాల్సి వచ్చింది. ఆనాటి రాత్రి ఎవరూ నిద్రపోలేదు. దుర్యోధనుడు తనబిడారంలో ఆలోచన లతో సతమతమై పోతున్నాడు. ఏ భీముడ్ని తాను ఆగర్భశత్రువుగా పరిగణిస్తు న్నాడో ఆ భీమునివల్ల తనకు ప్రాణదానం జరగటం దుర్యోధనుడ్ని బాధిస్తున్నది.

దుశ్శాసన కర్ణ శకునుల్ని పిలపించాడు. తనగుండెలో జరుగుతున్న అంతర్యుద్ధాన్ని వాళ్ళకు వివరించాడు. సువిశాల భరతసామ్రాజ్యాన్ని కంటి చూపుతో శాసించగల రారాజు ఆర్తితో అంగలార్చటం అందరికీ బాధకల్గిం చింది.

"సోదరా! దుశ్శాసనా! అభిమానధనుడన్న పేరుతో ఇంతకాలం బ్రతి కాను. అటువంటినాకు సహింపరాని సహించలేని అవమానం జరిగి పోయింది. ఈ అవమానభారాన్ని నెత్తినవేసుకొని హస్తినకు రాలేను. భీష్మ విదురాదులకు ముఖం చూపించలేను.బాగాఆలోచించి నేనొకనిర్ణయాని కొచ్చాను."

"ఏమిటన్నయ్యా ! "

"హస్తినాపుర సామ్రాజ్యానికి నిన్ను రాజుగా అభిషేకింపదలచాను.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కర్ణుని అండదండలతో రాజ్యపాలన సాగించు. నేనంటూ హస్తినకురాలేను. ప్రాయోపవేశం చేసి మరణించటానికే నిశ్చయించుకొన్నాను. ”

దుర్యోధనుని మాటలువింటూనే దుశ్శాసనుడు అన్నగారి కాళ్ళమీద పడి భోరున ఏడ్వటం ప్రారంభించాడు. “ ఏమిటన్నయ్యా నీవంటున్నది ! నీవు కూర్చున్న ఆ సింహాసనంమీద నేను కూర్చోగలనా ! నావల్లకాదు. నీవులేకపోయిన తరువాత రాజ్యాలు రాజభోగాలు నాకెందుకు ! నేనూ నీతోపాటే వస్తాను.”

“మిత్రమా ! ఏమిటీ బేలతనం ! ఎవరైనా వింటే నవ్వుతారు” అన్నాడు కర్ణుడు.

“ అవును కర్ణా ! నాజీవితం నవ్వులపాలైపోయింది. ”

“పాండవులవల్ల నీకు ప్రాణదానం జరిగిందనేగదా నీబాధ ”

“ అవును ”

“నీవింతగా బాధపడాల్సిన అవసరం నాకేమీ కన్పించటంలేదు. పాండవులు నీదాసులు. దాసులకు ప్రభువును కాపాడుకోవలసిన భాధ్యతలేదా ? ఆ భాధ్యతతోనే వాళ్ళునిన్నుకాపాడటం జరిగింది. నీకునీవే లేనిపోనివి కల్పించుకొని బాధపడుతున్నావు. నీవు ప్రాయోపవేశంచేసి మరణించిన తరువాత మేముమాత్రం బ్రతికుండగలమా ? చావైనా బ్రతుకైనా అన్నీ నీతోనే ” అన్నాడు కర్ణుడు బాధగా .

“నా మనోవ్యధను మీరెవరూ అర్థంచేసుకోవటంలేదు. ”

“మిత్రమా ! బేలతనంమానుకో ! నీవు మరణించినంతమాత్రాన ఇక్కడ జరిగిన విషయం లోకానికి తెలియకుండాపోతుందా ! లోకులు కాకులు ! కాకిగోలతో గోరంతను కొండంత చేస్తారు. చరిత్రలో నీవు అనామకుడిగా మిగిలిపోతావు! క్షత్రియులకు జయాపజయాలు ఆదరావ మానాలు మామూలే. పిచ్చి ఆలోచనలుమాని నిద్రపో ! ఉదయమే హస్తినకు బయలుదేరుదాం ” అన్నాడు కర్ణుడు.

కర్ణుని మాటలకు మెత్తబడ్డాడు దుర్యోధనుడు.

మధుపానపు మత్తులో రాత్రిగడిపి మరునాటి ఉదయం హస్తినకు చేరుకొన్నారు.

ద్వైతవనంలో దుర్యోధనునికి జరిగిన అవమానం భీష్మునికి తెలిసి పోయింది. దుర్యోధనుడ్ని పిల్చి చివాట్లుపెట్టాడు. కర్ణుని పరాక్రమాన్ని



ఈసడించుకొన్నాడు. భీష్ముడు తనను నిందించిన విషయం కర్ణునికి తెలిసింది. కోపంతో ఉడికిపోయాడు.

“మిత్రమా ! భీష్ముడు ఎప్పుడూ నన్ను నిందిస్తూనేవున్నాడు. నా పరాక్రమం ఆయనకు తెలియచెప్పాలనివుంది. నేను దిగ్విజయయాత్రను చేసి నీ సామ్రాజ్యాన్ని విస్తరించి నీచేత ఒకమహాయాగాన్నిచేయిస్తాను.” అన్నాడు కర్ణుడు.

కర్ణుడి మాటలు అమృతతుల్యంగా అనిపించాయి దుర్యోధనుడికి

“మిత్రమా ! వీరోచిత నిర్ణయం నీది. ధర్మరాజుచేసిన రాజసూయ యాగంచేస్తాను. నీ అండదండలుండగా ఈ దుర్యోధనుడు ఎప్పుడూ దేనికీ భయపడడు. నీదిగ్విజయ యాత్రకు మంచి సుముహూర్తం నిర్ణయిస్తాను.” అన్నాడు దుర్యోధనుడు.

మరునాటి ఉదయం హస్తినాపుర పురోహితులందరినీ సమావేశ పరచాడు దుర్యోధనుడు. రాజసూయయాగం చేయాలన్న తనకోరికను వారికిచెప్పాడు.

“ మహారాజా ! మీరు రాజసూయయాగం చేయటం సాధ్యపడదు.”

“ ఏం ! ఎందుకని ! ”

“తండ్రి జీవించివుండగా కొడుకు రాజసూయం చేయరాదు.”

కర్ణ దుర్యోధనులు ఆలోచనలోపడిపోయారు. రాజసూయంతో సమానమైన మరొక మహాయాగం చేయసంకల్పించారు.

“ రాజపురోహితులారా ! రాజసూయంతో సమానమైన మరొకయాగం ఏమీలేదా?” “మహారాజా! రాజసూయంతో సమానమైనయాగం మరొక టున్నది. అదే ‘వైష్ణవ యాగం’ ఈ యాగంవలన మనోభీష్టాలు నెరవేరు తాయి. మనఃక్లేశం దూరమవుతుంది ప్రజలకు పాలకులకూ క్షేమంకూడా.” అంటూ వైష్ణవయాగంగురించి చెప్పారు పురోహితులు.

దుర్యోధనుడు వైష్ణవయాగంచేయసంకల్పించాడు. దుర్యోధనుడిచేత వైష్ణవయాగం చేయించటానికి సిద్ధమయ్యాడు కర్ణుడు.

## వైష్ణవ యాగం

వైష్ణవ యాగానికి సకలసన్నాహాలు ప్రారంభం అయినాయి. అతి విశాలమైన స్థలంలో యాగార్థం భవంతులు నిర్మింపబడ్డాయి. వివిధ దేశాల నుండి వచ్చేరాజులకు విడిదిగృహాలు వేరువేరుగా నిర్మించటానికి వేలాది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పనివార్లను నియమించటం జరిగింది. అనుభవజ్ఞులైన నిపుణు లెందరో కార్యోన్ముఖులయ్యారు.

ఒకానొక శుభముహూర్తాన భానుమతీదేవితో కల్సి యాగదీక్షను స్వీకరించాడు దుర్యోధనుడు. ప్రపంచంలోని రాజు అన్నప్రతివాడికి ఆహ్వానాలు పంపించాడు దుశ్శాసనుడు. ప్రత్యేకంగా ద్వైతవనంలోని పాండవులకు దుశ్శాసనుని దూతద్వారా వర్తమానం పంపించారు.

కౌరవుల వర్తమానం అందుకొన్న ధర్మరాజు ఆనందపడ్డాడు. ఆహ్వానం తెచ్చిన దూతద్వారానే శుభాకాంక్షలు తెలియచేస్తూ "మేము నియమ ప్రకారం వనవాసం చేస్తున్నాం. అందువల్ల సుయోధనుని వైష్ణవయాగానికి రాలేకపోతున్నాం. మేము వచ్చినా రాకపోయినా మా శుభాకాంక్షలు సదాఉంటాయి " అనిచెప్పి దూతను ఆదరంగా పంపించాడు.

దుర్యోధనుని వైష్ణవయాగ నిమిత్తం కర్ణుడు జైత్రయాత్ర చేసి ఎన్నెన్నో రాజ్యాల్ని జయించి బంగారు రాసులు తెచ్చి హస్తినాపుర ధనాగారాలు నింపాడు. నాల్గు దిక్కులాకర్ణుని శౌర్యపరాక్రమాలు వేనోళ్ళ కొనియాడారు జనావళి. కర్ణుడు జయించి తెచ్చిన ధనరాసులతోనే దుర్యోధనుడు వైష్ణవ యాగం పూర్తి చేయదలచుకొన్నాడు. అశేష ధనరత్నరాసుల్ని చూచి ఒళ్ళుతెలియని ఆనందంతో కర్ణుని కౌగలించుకొని

"మిత్రమా! రాధేయా! నీ స్నేహం నిరుపమానం. నీ సాహస విక్రమాలన్యులకు అసాధ్యం. నాలుగుదిక్కులా నా సామ్రాజ్యాన్ని విస్తరించి నాకు సార్వభౌమ పట్టాన్నికట్టి పెట్టిననిన్ను నేను ఎలాసత్కరించినా తక్కువే అవుతుంది. మిత్రత్వానికి మారురూపమైన నిన్ను నాగుండెలకు హత్తుకొని గౌరవిస్తున్నాను" అంటూ కర్ణుణ్ణి మరలా మరలా కౌగలించుకొన్నాడు దుర్యోధనుడు.

కర్ణుని కళ్ళనుండి జలజలా ఆనంద బాష్పాలు రాలిపడ్డాయి.

వ్యక్తిగతంగా కర్ణదుర్యోధనులు ఎలాంటివారైనా మిత్రత్వానికి అర్థమేమిటో తెల్పినవాళ్ళు వారిద్దరూ.

ఒకరికాలికి ముల్లుగుచ్చుకొంటే మరొకరికి కంట్లో గుచ్చుకొన్నంతగా బాధపడుతుంటారు. మిత్రత్వ కారణంగానే ఇష్టంలేకున్నా దుర్యోధనుని దుష్కలాపాల్లో పాలుపంచుకొన్నాడు కర్ణుడు. ఆ కారణంగా దుర్యోధనుని కోసమే పాండవులతో పగను పెంచుకొన్నాడు. దుర్యోధనుని సాహచర్యంలో



పాపాత్ముడుగా కనబడుతుంటాడు. విలక్షణ గుణాలతో విశిష్టవ్యక్తిగా కనబడటమే కర్ణుని ప్రత్యేకతేమోమరి !

వైష్ణవయాగం నిర్విఘ్నంగా జరిగిపోయింది.

దేశదేశాలనుండి వైష్ణవయాగంచూడటానికి ఎందరెందరో రాజులు వచ్చారు. విదుర భీష్ముల పర్యవేక్షణలో ఎవరికీ ఏ లోపమూ రాకుండా రాచమర్యాదలు జరిగాయి. పండితులకు బ్రాహ్మణులకు దేవబ్రాహ్మణులకు మాన్యాలు,అగ్రహారాలు, బంగారు నాణ్యాలు కోరినంత దక్షిణలు ఇచ్చి ధర్మజుని రాజసూయంకన్నా గొప్పగావుంది అనిపించుకొన్నారు కౌరవులు. మహదానంద పడిపోయాడు దుర్యోధనుడు. వైష్ణవయాగానికి కారణుడు కారకుడు అయిన కర్ణుడ్ని చెప్పలేనంతగా మెచ్చుకొన్నాడు. ఎవరెవరు ఎంతగా మెచ్చుకొన్నా భీష్ముడుమాత్రం కర్ణునివిషయంలో ముభావాన్ని ముక్తసరిని, మౌనాన్ని ప్రదర్శించాడు.

వైష్ణవయాగానంతరం నూతనోత్సాహంతోవున్న దుర్యోధనునితో అన్నాడు కర్ణుడు. "మిత్రమా ! అన్నమాటను నిలబెట్టుకొన్నాను. నీచేత మహోన్నతమైన వైష్ణవయాగం చేయించాను"

"అవును మిత్రమా ! నీ అభిమానం ఎంతటిదో నాకు మాత్రమే తెలుసు. నేటికి సమస్త ప్రపంచానికే తెలిసింది. ప్రాణమొక్కటిగా దేహాలు వేరుగా జీవిస్తున్న మనగురించి సమస్తరాజలోకం చెవులుకొరుక్కుంటున్నది." అన్నాడు దుర్యోధనుడు.

" చెప్పింది చేశాను. కాని దుర్యోధనా ! చేయబోయేది చెబుతున్నాను విను "

"ఏమిటది కర్ణా !"

అక్కడున్న శతకౌరవులు కర్ణునివంక కుతూహలంగా చూశారు.

"ఈ ప్రపంచంలో పాండవులు తప్ప నీకు మరో శత్రువులు లేరు పాండవులైదుగురిలో భీమార్జునులిద్దరే పరాక్రమవంతులు. భీముడు నీకు,అర్జునుడు నాకు ప్రత్యర్థులు. ఆ అర్జునుడ్ని చంపేవరకు మరొకరిచేత నాకాళ్ళు కడుగనివ్వను. అంతేకాదు మద్య మాంసాలను ముట్టను. ఇది నా ప్రతిజ్ఞ " భీషణ ప్రతిజ్ఞ చేశాడు కర్ణుడు.

శతకౌరవులు జయజయధ్వానాలు చేశారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కర్ణుని ప్రతిజ్ఞవిని ధర్మరాజు కుదేలైపోయాడు. సహజకవచకుండలాలతో పుట్టిన కర్ణుని పరాక్రమం తలచుకొంటూ నిద్రపోవటంకూడా మరచిపోయాడు.

## సైంధవ పరాభవం

ఎనిమిది నెలల తరువాత ద్వైతవనంనుండి మరలా కామ్యక వనానికొచ్చి తృణబిందు సరోవరంవద్ద పర్ణకుటీరాలు నిర్మించుకొన్నారు పాండవులు.

ఒకనాడు పాండవులు ఐదుగురూ వేటనిమిత్తం అడవిలోకి వెళుతూ ద్రౌపదికి రక్షణగా ధౌమ్యపురోహితుడ్నివుంచివెళ్ళారు. అదేసమయంలో ధృతరాష్ట్రుని అల్లుడు దుశ్శల భర్త అయిన జయద్రధుడు సాల్వదేశానికెళుతూ కామ్యకవనంలోని కుటీరంవద్ద పాండవపత్ని ద్రౌపదిని దూరనుండి చూచాడు. 'ఈమె ఎవరో గంధర్వకాంతగానీ వనదేవతగానీ అయివుంటుంది. నాగరీకస్త్రీలకు ఈ అడవిలోవుండేపనేమిటి' అనుకొంటూ దూరాననుండే ద్రౌపదీ సౌందర్యాన్ని కూడికలూ హెచ్చవేతలతో లెక్కలు వేశాడు సైంధవుడు. జయద్రధునికి సైంధవుడు అనేపేరుకూడావుంది.
గోటికాస్యుడు అనేతన మిత్రుడ్ని ద్రౌపదివద్దకు వివరాలు తెలుసుకో మని పంపాడు. ద్రుపదుని కూతురు పాండవుల అర్ధాంగి అని తెలుసుకొన్న గోటికాస్యుడు తిరిగివచ్చి విషయాన్ని వివరించిచెప్పాడు జయద్రధునికి.

అపుడు జయద్రధుడు బాగామద్యంత్రాగివున్నాడు. మద్యంత్రాగిన శరీరానికీ, కామంకప్పినకళ్ళకూ, మదమెక్కిన మనస్సుకీ వావి వరుసలు తెలియవు సోదరి అనే వావివరసనుకూడా విడచి కామాతురుడై ద్రౌపదీ కుటీరానికెళ్ళాడు. ఒంటరిగావున్న ద్రౌపదికి సైంధవునిరాక ఇష్టాన్ని కల్గించలేదు. ఆడబిడ్డ మొగుడన్న గౌరవంతో అన్నయ్యా అంటూ ఆహ్వానించింది. అక్కడున్న అరుగుమీద ఆసీనుడయ్యాడు సైంధవుడు. ద్రౌపది సౌందర్యాన్ని మధుమత్తమైన చూపులతో తడిమితడిమి చూస్తున్నాడు. సైంధవుని ఆశా దృష్టిని గమనించిన ద్రౌపది పైటసరిచేసుకొని వంటినిండా కప్పుకొన్నది.

"ద్రౌపదీ ! నీ కష్టాలు చూస్తుంటే నాకెంతోబాధగావుంది. అందమైన నీ శరీరాన్ని అడవులపాలుచేసి అసమర్ధులైన భర్తలతో కాలంగడుపుతున్నావు. నీకంగీకారమైతే నాతోవచ్చేయి ! నీవు చూడని నీకు తెలియని భోగభాగ్యాలతో తులతూగిస్తాను. నిరుపమానమైన నీసౌందర్యానికి దాసుడనై నిన్ను



మన్మథసామ్రాజ్యానికి రాణిని చేస్తాను. సృష్టికి తెలియని సుఖాలలో ఓలలాడిస్తాను." అంటూ తన నీచ బుద్దిని బయట పెట్టాడు సైంధవుడు.

సైంధవుని మాటలకు తోకత్రొక్కిన నాగినిలా అయింది ద్రౌపది.

మనస్సునుండి పైకి ఉబుకుతున్న కోపాన్ని గొంతులోనే మింగుతూ–

"నేను నీకు సోదరిని. నీవు పాండవులకు బావవు. వావివరసలు మరచి మంచిచెడులు విడచి మాట్లాడుతున్నావు. అసలు నీవెవరితో మాట్లాడుతున్నావో తెలుసా! అరివీర భయంకరులూ దేవేంద్రసమ పరాక్రమ వంతులూ అయిన పాండవుల అర్ధాంగితో! సైంధవా! త్రాగిన మైకంలో వున్నట్లున్నావు తలవంచుకొని వచ్చిన దారినే వెళ్ళు " మందలింపుగా అన్నది ద్రౌపది.

ద్రౌపది మందలింపుకు నవ్వాడు సైంధవుడు

" నీ భర్తల పరాక్రమం నేనెరుగనిదికాదు. నిండుసభలో నీ బట్టలు వూడదీస్తున్ననాడు తలవంచికూర్చున్న నీ మగల భుజబలం నాకేకాదు ప్రపంచానికే తెలుసు. మాటలుచాలించి మనసుకలిపి నాతోబయలుదేరు."

"ఛూ.... ! నీచుడా ! పాండవుల గురించి మాట్లాడకు. ! పాండవులు కర్మదీక్షా పరులు. నియమ నిబద్దులు. మదపుటేనుగులవంటి పాండవులు కట్లుతెంచుకొని కౌరవకులారణ్యంమీద పడితే ఆ పాండుపుత్రుల్ని ఎదిరించి నిలువరించగల మగాడు పుట్టలేదింకా ! మంచిని చేతగానితనంగానూ, ధర్మనిష్టను చేవచచ్చినతనంగానూ భావించే నీవంటి హీనులకు పాండవుల పేరు ఉచ్ఛరించే హక్కులేదు. దయచేసి నా భర్తలురాకముందే ఇక్కడనుండి వెళ్ళు. ఇది నీకు మంచిది." రెచ్చిపోయాడు సైంధవుడు. ఒక్క ఉదుటునలేచి ద్రౌపదిని ఎత్తి భుజానవేసుకొని రథం దగ్గరకు తీసుకెళ్ళాడు. ద్రౌపది ఆర్తనాదంవిని ధౌమ్యుడు పరుగెత్తి వచ్చేలోపల ద్రౌపదిని రథమెక్కించుకొని పరుగుతీశాడు సైంధవుడు.

అంతలోనే వచ్చారు పాండవులు. ధౌమ్యునివల్ల జరిగినదంతా విన్నారు. అంతే ! రథంఎక్కిపారిపోతున్న సైంధవుడ్ని వెంబడించి పట్టుకొన్నారు.

భీమసేనుడు సైంధవుని జుట్టుపట్టుకొని రథంనుండి క్రిందకులాగి పిడిగుద్దులు గ్రుద్దాడు. ఎముకలువిరిగోపోయాయివాడికి. సైంధవుని హత మార్చటానికి అర్జున నకులసహదేవులు కత్తులుదీశారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధర్మరాజు తమ్ముళ్లను వారించాడు.

"వద్దు వద్దు! వీడ్నిచంపవద్దు! వీడెంతటి నీచుడైనా మన ఒక్కగానొక్క చెల్లెలు దుశ్శలకు భర్త. మనింటి ఆడపడుచు పసుపుకుంకమల్ని మనచేతులతో మనమే తుడుస్తామా! శాంతించండి! " అంటూ సైంధవునికి అడ్డుగా నిలబడ్డాడు. చేసిన తప్పుకి శిక్షగా సైంధవుని తలగొరిగాడు భీముడు. అర్జునుడు సైంధవుని మెడపట్టుకొని ద్రౌపది కాళ్ళమీద పడవేశాడు. సోదరి వరుసైనదాన్ని కామించిన వాడిముఖాన్ని చూడటానికికూడా ఇష్టపడలేదు ద్రౌపది.

పాండవులచేత పరాభవంపొందిన సింధుదేశపు సైంధవుడని పిలువబడే జయద్రధుడు శిరోముండనంతో తనరాజ్యానికెళ్లటానికి సిగ్గుపడ్డాడు. జరిగిన పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు. హరిద్వారంలో శివునికోసం తపస్సు చేయటానికి నిశ్చయించుకొన్నాడు. నిర్జన ప్రదేశంలో పర్ణశాల నిర్మించుకొని తపస్సుకి సిద్ధమయ్యాడు. అచంచల దీక్షతో ఒంటి కాలిపై నిల్చుని జయద్రధుడు చేసిన తపస్సుకి పరమేశ్వరుడు ప్రసన్నుడయ్యాడు. ప్రత్యక్షమై వరంకోరుకోమన్నాడు. పాండవులను జయించే వరంకావాలి. అన్నాడు సైంధవుడు. అందుకు పరమేశ్వరుడు "జయద్రధా! అసాధ్యమైన వరంకోరావు. శ్రీమన్నారాయణుని పర్యవేక్షణలోవున్న పాండవులను జయించటం నీవల్లకానిపని అర్జునుడు నావల్ల దివ్యాస్త్రాలను పొంది వున్నాడు. కాబట్టి అర్జునుడు తప్ప మిగిలిన నలుగురు పాండవులను ఒక్కరోజు మాత్రమే జయించగల వరాన్ని నీకు ప్రసాదిస్తున్నాను." అని చెప్పి రుద్రాక్షమాలనొకదాన్ని ఇచ్చి అంతర్ధానమయ్యాడు పరమశివుడు. 'గుడ్డికన్న మెల్లమేలు' అనుకొంటూ జయద్రధుడుసింధుదేశానికి వెళ్ళిపోయాడు.

## కవచ కుండలాలు

పాండవులు అరణ్యవాసం మొదలుపెట్టి పన్నెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నాయి.

ఇంకా ఒక్కసంవత్సరం అజ్ఞాతవాసం చేయాల్సివుంది. జూదనియమం పూర్తిఅయిన తరువాత కురుపాండవయుద్ధం అనివార్యమని ముల్లోకాలలోనూ అనుకొంటున్నారు. ఎందుకంటే నాటి సాంఘిక నియమ ప్రకారం పన్నెండు సంవత్సరాలు స్థిరాస్థుల అధికారాన్ని పోగొట్టుకొన్నవారికి



మరలా వారిఆస్థులపై వారికి అధికారంవుండదు. కర్ణాకర్ణికంగా దేవేంద్రుడు ఈ విషయంవిన్నాడు. తన తేజోబలంతోపుట్టిన అర్జునుని గురించి ఆలోచించాడు. అర్జునునికి ప్రతిస్పర్థి కర్ణుడు. కర్ణునుకి అమృతమయమైన సహజ కవచ కుండలాలువున్నంతకాలం కర్ణుని గెలవటం అర్జునునికికూడా కష్టసాధ్యం అనుకొన్నాడు. ఎలాగైనా కర్ణుని కవచకుండలాలను కర్ణునికి లేకుండా చేయాలని తరుణోపాయ మార్గంకోసం ఎదురుచూస్తున్నాడు.

ఈ విషయం సూర్యునికి తెలిసింది. కర్ణుడు తనవరంవల్ల పుట్టినవాడు కాబట్టి ఇంద్రుని మాయోపాయాన్ని కర్ణునికి తెలియచేయటం తన కర్తవ్యంగా భావించి బ్రాహ్మణ వేషంలో కర్ణమందిరానికి బయలుదేరాడు.

కర్ణుడు దానప్రియుడు. కుడిచేతికి దానకంకణం, ఎడమచేతికి శౌర్యకంకణం ధరించి దాన వీర శౌర్యాలలో తనంతటివారు లేరన్న కీర్తిపొందాడు. కర్ణుడు ఏకాంతంగావున్న సమయంలో బ్రాహ్మణవేషం ధరించిన సూర్యభగవానుడు కర్ణమందిరానికి కాలుపెట్టాడు. కర్ణుడు సాదరంగా ఆహ్వానించి అర్ఘ్యపాద్యాదులనిచ్చి వచ్చిన కార్యంగురించి అడిగాడు. కర్ణుని వినయశీలతకు ఎంతగానో సంబరపడ్డాడు.

"నాయనా కర్ణా ! నీ గుణశీలాలగురించి వినటమేగాని చూచి ఎరుగను. ఆ సుసమయం నేడు దొరికింది. నీమీద ప్రేమతో నీకొక రహస్యం చెప్పిపోదామని వచ్చాను. వాత్సల్యంతో చెప్పే నా హితాన్ని శ్రద్ధతో ఆలకించాలి."

"బ్రాహ్మణోత్తమా ! నా హితంకోరి నా శ్రేయస్సునాశించి మీరు చెప్పదలుచుకొన్న రహస్యమేమిటో వివరించండి. ఆచరణయోగ్యమైతే తప్పకుండా అనుసరిస్తాను."

"కర్ణా! కురుపాండవ సంగ్రామం అనివార్యమని లోకమంతా భావిస్తున్నది. అమృతతుల్యమైన కర్ణకుండలాలనూ, అబేధ్యమైన రక్షణాకవచాన్నీ జన్మసిద్ధంగా పొందిన నిన్ను యుద్ధంలో గెలవటం ఎవరికీ సాధ్యంకాదు. కురుపాండవ యుద్ధంలో అర్జునునికి నీవు ప్రతిస్పర్థివన్న విషయం సర్వవిదితం. అర్జుననిమీది అభిమానంతో దేవేంద్రుడు బ్రాహ్మణ వేషధారియై నీ దగ్గరకు రాబోతున్నాడు. ఎందుకో తెలుసా ! లోకవిదితమైన నీ దానగుణాన్ని ఆసరాచేసుకొని నీ కవచకుండలాలను దానంగా పొందాలని ఇంద్రసంకల్పం. అడిగినవారికి కాదనక దానంచేసే నీవు దేవేంద్ర

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పన్నాగానికి బలైపోతావేమో అనే భయంతో నీకు ఈ విషయాన్ని ముందుగా తెలియచేయాలని వచ్చాను. అమరేంద్రుని అక్రమానికి తగినపాఠం చెప్పాలి" అన్నాడు సూర్యుడు వాత్సల్యంగా.

కర్ణుడు శిరస్సువంచి నమస్కరిస్తూ "ద్విజోత్తమా ! నామీద మీకున్న అనుపమాన వాత్సల్యానికి నేనెంతో కృతజ్ఞుడను. పుత్రవాత్సల్యంతో మీరు చెప్పిన హితాన్ని మన్నించవలసిందే. కానీ ఎవరేది అడిగినా కాదనక దాన మిస్తానని ప్రతిజ్ఞచేశానుగదా".

"ప్రాణాపాయం కల్గుతున్నపుడు ధర్మాన్ని పాటించవలసిన పనిలేదు. 'శరీరం ఆద్యంఖలు ధర్మసాధనం' అని ధర్మసూత్రం. ఆపత్కాలంలో ధర్మ విస్మరణ పాపంకాదు "

కొంతసేపు ఆలోచనలో పడ్డాడు కర్ణుడు.

"పుత్రప్రేమతో అర్జునుని కాపాడుకోవటానికి నిన్ను బలిపశువుని చేయబోతున్నాడు. పక్షపాతబుద్ధితో నీ దానగుణాన్ని ఆధారంచేసుకొని మోసగించబోతున్న అమరేంద్రునికి తగినపాఠం చెప్పటం న్యాయమేగదా!" అన్నాడు సూర్యుడు.

ఆ పండుముసలి పలుకుతున్న ప్రతి అక్షరం ప్రేమమయంగావుంది కర్ణునికి. మనస్సులోనే శతకోటి నమస్కారాలర్పించాడు. సజల నయనాలతో బ్రాహ్మణ రూపంలోవున్న సూర్యదేవుని సమీపిస్తూ "మహోత్తమా ! ఎవరు మీరు ? బ్రాహ్మణరూపం ధరించిన దేవతవని నాకనిపిస్తున్నది. నన్నింతగా ఆదరించి అభిమానామృతం కురిపిస్తున్న నీవెవరు మహాత్మా ! " అంటూ చేతులు జోడించాడు. సూర్యుడు నిజరూపంతో సాక్షాత్కరించాడు.

కర్ణుడు భక్తిపారవశ్యంతో వేనోళ్ళ సూర్యుడ్ని స్తుతించాడు. ధన్యోస్మి! ధన్యోస్మి ! అంటూ దివాకరుని ముందు సాగిలపడ్డాడు.

" కమలబాంధవా ! నీ దర్శన భాగ్యంతో నా జన్మ సాఫల్యమయింది. అమరేంద్రుని కపటతనాన్ని తెలుపటంతోనే నామీద మీకున్న అపార వాత్సల్యం అవగతమయ్యింది. అమరలోకాధిపతి అంతటివాడు నా ముందు నిలచి చేయిచాచి దేహీ అని అర్థించటం నాకు గర్వకారణంకాదా! అశాశ్వత మైన మానవజీవన మమకారంతో శాశ్వత కీర్తిని కాలదన్నుకోమంటావా మహాత్మా ! దేహీ అన్నవారికి దానంచేస్తానన్న నియమాన్ని తప్పమంటావా! మానవ సుఖాలమీదా ఐహిక భోగాలమీదా రాజరికపు భాగ్యాలమీదా నాకు



ఆసక్తిలేదు. కురుపాండవ యుద్ధమే అనివార్యమైతే మరణానికి భయపడను. జయాపజయాలు దైవనిర్ణయమైనవి. విధినియమాన్ని తప్పించుకోవటం ఎవరివల్లా కాని పని ! నిజంగా దేవేంద్రుడే నాముందు నిలచి ఆర్తుడై అర్థిస్తే నాకవచకుండలాలనేకాదు, నా ప్రాణాలనైనా ధారపోస్తాను. అంతేకాని నా దానప్రతిజ్ఞను తప్పను." అంటూ ముకుళిత హస్తాలతో వినమ్రంగా నిలబడ్డాడు కర్ణుడు.

కర్ణుని వ్రతదీక్షకూ నియమనిబద్ధతకూ సూర్యుడు విస్మితుడయ్యాడు. "కీర్తిమాన్‌భవ ! అంటూ ఆశీర్వదించి అంతర్ధానమయ్యాడు.

కమలబాంధవుని నిర్గమనంజరిగిన కొంతసమయానికే దేవేంద్రుడు విప్రరూపంలో కర్ణమందిరానికి ప్రవేశించాడు.

"అంగరాజ్య ధౌరేయా ! కర్ణనామాభిధేయా ! విజయీభవ ! "

అభినందనా ధ్వని వినిపించిన దిశగా చూచాడుకర్ణుడు శ్వేతవస్త్రాలతో దివ్యతేజస్సుతో విభూతిచందనాలు దిద్దుకొని స్వర్ణదండం ధరించిన బ్రాహ్మణుడు ద్వారంవద్ద నిలబడివున్నాడు. లోనికి ఆహ్వానించాడు రాధేయుడు. సుభాశీస్సులనందిస్తూ లోనికి ప్రవేశించాడు బ్రాహ్మణరూపంలోవున్న దేవేంద్రుడు. వచ్చిన బ్రాహ్మణుని సమాదరించి ఆగమనకారణాన్ని అడిగాడు కర్ణుడు.

" దానార్థినై వచ్చాను అంగరాజా "

" ఏం కావాలో కోరుకోండి "

" ఏవరూ కోరిఎరుగని విశిష్టదానంకావాలి "

నిర్జీవమైన నవ్వుతో "అడగండి మహాత్మా ! " అన్నాడు కర్ణుడు.

" నీ ప్రాణసమానమైన సహజ కవచకుండలాలు కావాలి "

"ఉపయోగరహితమైన వాటివల్ల మీకు ప్రయోజనమేముంది ? యజ్ఞయాగాలు వేదశాలలు నిర్వహించే మీకు కొరగాని కవచకుండలాలతో పనేమిటి ? మరుమాట చెప్పలేక మౌనంవహించాడు దేవేంద్రుడు.

"మీరు నిజమైన బ్రాహ్మణోత్తములు కారు "

కర్ణుని మాటకు తత్తరపడిపోయాడు దేవేంద్రుడు.

"అమరాధిపతికూడా భిక్షమెత్తవలసిరావటం ఆశ్చర్యంగావుంది."

బిడియపడుతున్న విషయంబట్టబయలైంది. చల్లకొచ్చి ముంతదాచటం అర్థరహితం అనుకొన్నాడు దేవేంద్రుడు. నిజరూపంలో నిలబడుతూ " నా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాకను ముందుగానే గ్రహించావన్నమాట ! కోరుకోమనిచెప్పి కొంకుమాటలాడటం దానకర్ణుడవైన నీకుధర్మంకాదనుకొంటాను. కాదంటే వెళ్ళిపోతాను. వెళ్ళమంటావా ! " అన్నాడు.

"మహాత్మా! నేనింతవరకూ దానధర్మాలుచేసింది దీనజనులకూ పేదబ్రాహ్మణులకు మాత్రమే! స్వర్గలోకానికే రారాజువైన మీవంటి శ్రీమంతులకు కాదుకదా ! ఇటువంటి సుసమయం మరలా నాకు జీవితంలో లభించకపోవచ్చు. అందుకని నేను మీకు చేయబోయే దానానికి ప్రతిఫలంగా మిమ్ములను ఒక వరంకోరుకొంటాను. సమ్మతమేనా సురలోకపతీ !

"అదేమి కోరదలచావో కోరుకో! కానీ నీ కోరిక నీ విజ్ఞతకు తగినదిగా, నీ చరిత్రకు కళంకంతేనిదిగా నాకు ఆమోదయోగ్యంగా వుండాలిసుమా!" హెచ్చరికతో కూడిన ఆమోదాన్ని తెలియచేశాడు దేవేంద్రుడు.

" మీకు ఇబ్బంది కల్గించే కోరిక కాదునాది."

" సరే కోరుకో "

"అప్రతిహతమూ, అసహనీయమూ, మహిమోపేతమూ అయిన 'శక్తి' ఆయుధాన్ని నాకు ప్రసాదించండి." అడిగాడు కర్ణుడు.

దేవేంద్రుడు ఆలోచనలో పడ్డాడు.

"శక్తి ఆయుధం మహామహిమకలది. ఒకసారి ప్రయోగించినతరువాత త్రిమూర్తులు సహితం దాన్ని అడ్డగించలేరు. మాటిచ్చానుగాబట్టి ఆ అస్త్రాన్ని నీకిస్తాను. కానీ ఒక్కమాట ! నీకు ఈ ఆయుధం కేవలం ఒక్కసారిమాత్రమే ఉపయోగపడుతుంది."

"నాకున్న శత్రువుకూడా ఒక్కడే మహేంద్రా ! ఏ అర్జునుని రక్షించటానికి నీవు నాకవచకుండలాలను నాకు దూరంచేయాలని కపటవేషం ధరించివచ్చావో ఆ అర్జునుడొక్కడే నాకు శత్రువు."

నవ్వాడు దేవేంద్రుడు.

"అర్జునునికి కృష్ణుడు తోడుగావున్నంతవరకూ నీ ఆశలు నీటిమీది రాతలే " "ధైర్యమే ఊపిరిగా, సాహసమే జీవితంగా, సాధనే సిద్ధాంతంగా, కర్మసాక్షిని నమ్మి బ్రతికేవాడ్ని నేను. ఈ పిరికిమందు నా నరాలలోకి ఎక్కదు. దేవేంద్రా"



"నిజమేగానీ! ఎవరికీ దాటరాని విధినియమంవున్నదిగదా ! ఎంతటి యోగులకైనా మరెంతటి భోగులకైనా దాన్ని ఎదురించటం అసాధ్యం."

"సరే ! దానాన్ని స్వీకరించు దేవేంద్రా ! " అంటూ పదునైన పచ్చల పిడిబాకుతో గుండెల్ని చీల్చుకోవటం ప్రారంభించాడు. రక్తం చిర్రున చిమ్ముతోంది. కర్ణుని పీతాంబరం తడిసి రక్తాంబరం అయింది. రక్తం గుండెలనుండి జారి కర్ణునిపాదాలపై జారుతూవుంది. అయినా ఏమాత్రమూ చలించటంలేదు కర్ణుడు. వక్షస్థలంనుండి జన్మకవచాన్ని వేరుచేశాడు. చెవులకు వ్రేలాడుతున్న అమృతకుండలాల్ని కత్తిరించాడు. బంగారు పళ్ళెరంలో పెట్టి దేవేంద్రుని ముందు దరహాసితవదనంతో దానంచేయటానికి నిల్చున్నాడు కర్ణుడు.

నిర్ఘాంతపోయాడు అమరాధిపతి. కర్ణుని మనోనిబ్బరానికీ ఆత్మ సంయమనానికీ మనస్సులోనే అభివందనలు సమర్పించుకొన్నాడు.

MOHANPUBLICATIONS.COM

కర్ణుని మీద పుష్పవర్షం కురిసింది.

యక్ష కిన్నర కింపురుషాదులు జే జేలు పలికారు.

"భళా భళా కర్ణా ! నీ సాహసానికి నేను పరవశుడ్ని అయ్యాను. ఆచంద్ర తారార్కమూ నీ దానగుణం నిరుపమానమై నిలుస్తుంది. నీ కోరిక ప్రకారం శక్తి ఆయుధాన్ని ఇస్తున్నాను. తీసుకో " అంటూ శక్తి అస్త్రాన్ని ప్రసాదించాడు. కవచదానంవల్ల కర్ణుని వక్షస్థలానికి అయిన మహాగాయాన్ని తన ప్రభావంతో మమూలు శరీరంగా మార్చివేసి కీర్తివంతుడవు కమ్మని ఆశీర్వదిస్తూ అంతర్ధానమయ్యాడు దేవేంద్రుడు.

కర్ణుడు కవచకుండలహీనుడయ్యాడని తెలిసి కౌరవులు కన్నీటిమయమయ్యారు. విదురుని ఇంటనున్న కుంతీదేవి కర్ణుని దురవస్తకు తల్లడిల్లిపోయింది. ద్వైతవనంలోవున్న అర్జునుడు ఈవార్త తెలిసి మహదానంద పడ్డాడు. ధర్మరాజు హాయిగా ఊపిరిపీల్చుకొన్నాడు. భీముడూ ద్రౌపదీ ఆనందపరవశులయ్యారు.

కర్ణుని జీవితంలో ఒక మహాఅధ్యాయం ముగిసిపోయింది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## యక్ష ప్రశ్నలు

పాండవులు అరణ్యవాసం మొదలుపెట్టి పదకొండు సంవత్సరాల పదినెలలు కావస్తున్నది.

ఇంకా రెండు మాసాలలో అరణ్యవాసం పూర్తికావస్తున్నది. ఒకనాడు ఒకముసలి తాపసి అరణీకాష్ఠాలను తెచ్చుకొని రెండు మోపులుగా కట్టి ఒక చెట్టుకొమ్మమీద పెట్టుకొని తన పనిలో నిమగ్నమైవుండగా ఒక దుప్పివచ్చి అరణీ పుల్లలున్న చెట్టును రుద్దుకొంది. చెట్టుమీదనున్న అరణీమోపులుజారి దుప్పికొమ్ములకు తగులుకొన్నాయి. దానితో దుప్పి భయపడి పరుగెత్తటం మొదలుపెట్టింది. వృద్ధముని ఈ విషయం పాండవులకు చెప్పి అరణీకాష్ఠాలను తెచ్చి ఇవ్వమని ప్రాధేయ పడ్డాడు.

పాండవులైదుగురూ దుప్పి పరిగెత్తిన దిక్కుగా పరుగెత్తుకొంటూ వెళ్ళారు. వనమంతా తిరిగినా దుప్పిజాడ తెలియలేదు. అంతలో ధర్మరాజుకి దాహంవేసింది. దగ్గరలో ఎక్కడైనా నీరుదొరకుతుందేమో నకులుని చూడ మన్నాడు. ప్రక్కనేవున్న పెద్దమట్టిచెట్టు ఎక్కిచూచాడు నకులుడు. దగ్గరలోనే ఒక కొలను కనపడింది. చెట్టుదిగి నీటికోసం కొలనుకనపడిన దిశగా వెళ్ళాడు నకులుడు. వెళ్ళినవాడు ఎంతసేపటికీరాలేదు.

నకులుడ్ని వెదకుతూ సహదేవుడు వెళ్ళాడు.

నకుల సహదేవులను వెదకుతూ అర్జునుడు వెళ్ళాడు.

అర్జున నకుల సహదేవులను వెదకుతూ భీముడు వెళ్ళాడు.

వెళ్ళినవారెవ్వరూ తిరిగిరాలేదు.

ధర్మరాజు మనస్సు ఎందుకో కీడు శంకించింది. తమ్ముళ్ళు వెళ్ళిన దిక్కుగా వెదకుతూవెళ్ళి సరోవరాన్ని చూచాడు. సరోవరం ప్రక్కన మృతులై పడి వున్న భీమార్జున నకులసహదేవులను చూచాడు. ఏమీ అర్థంకాలేదు. ఎవరిశరీరంమీదా ఒక్కగాయం కూడాలేదు. కానీ మరణించివున్నారు. తమ్ముళ్ళను కౌగలించుకొంటూ పేరుపేరునా పిలుస్తూ కన్నీరు మున్నీరుగా ఏడ్చాడు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయాడు. నోరెండి పోతున్నది. దాహంకోసమని కొలనులో దిగబోయాడు. ఎక్కడునుండో అశరీరవాణి వినపించింది.

"యుధిష్ఠిరా ! ఆగాగు ! అనుమతిలేకుండా ఈ నీటిని త్రాగావో నీ తమ్ముళ్ళకు పట్టిన గతే నీకూ పడుతుంది. "



" మహాత్మా ! ఎవరు నీవు ? ఏమిటి నీవు మాట్లాడుతున్నది "

"నేనొక యక్షుడ్ని ! కొంగరూపంలో ఈ సరోవరాన్ని కాపాలా కాసు _న్నాను. ఈ సరోవరం నాది." అంటూ వికృతరూపంలో కొలనుమధ్యలో ప్రత్యక్షమయ్యాడు.

" యక్షవర్యా ! నా తమ్ములు చనిపోవటానికి కారణమేమిటి ? "

" ఈ సరోవరంలోని నీరు త్రాగాలంటే నేను అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాలి. నామాట ధిక్కరించి నీ తమ్ములు మరణం పొందారు. నీవుకూడా వారిలాగే మరణించాలనుకొంటే నీ ఇష్టం ! "

" నీవడిగే ప్రశ్నలేమిటి ?

" సమాధానం చెబుతావా ! "

" నాకు తెలిసినంతవరకూ చెబుతాను. అడగండి మహాత్మా ! "

" సూర్యుడ్ని నడిపించేదెవరు ? "

" బ్రహ్మ దేవుడు "

" సూర్యుని కొలుస్తూ తిరిగేదెవరు ? "

" దేవతలు "

" సూర్యాస్తమయం దేనికోసం జరుగుతుంది ? "

" ధర్మంకోసం జరుగుతుంది"

" సూర్యునికి ఆధారమేమిటి ? "

" సత్యం "

" బ్రాహ్మణుడు అని దేనివల్ల పిలవబడతాడు ? "

" బ్రహ్మ జ్ఞానంవల్ల "

" మహాత్ముడు ఎలాఅవుతాడు ?"

" తపస్సువల్ల "

" మనిషికి సదా సహాయపడేది ఏమిటి ? "

" ఆత్మబలం "

" బుద్ధిమంతుడు ఏవిధంగా అవుతాడు ?"

" ఉత్తమజన సంపర్కంవల్ల "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" దైవతాభావం ఎలాపొందవచ్చు ? "
" సదాధ్యయనంవల్ల "
" ఉత్తమత్వం ఎలా ప్రాప్తిస్తుంది. ? "
" మంచి నడవడికతో "
" చెడ్డవాడు ఏవిధంగా అవుతాడు ? "
" మంచితనం మరచిపోవటంవలన "
" దైవత్వం ఎప్పుడు దూరమవుతుంది ?"
" అకార్యాలతో నియమం తప్పినపుడు"
" జీవన్మృతుడు అంటే ఎవరు ? "
" స్వార్థపరుడు "
" భూమికన్నా గొప్పది ఏది ? "
" తల్లి ప్రేమ "
" ఆకాశం కన్నా విశాలమైనది ఏది ? "
" తండ్రి మనస్సు "
" గాలికన్నా వేగమైనది ఏది ? "
" మనిషి మనసు "
" మనస్సును కాల్చి మనిషిని నాశనం చేసేది ఏమిటి ? "
" చింత "
" నిద్రపోతూ కళ్ళుమూయనిది ఎవరు ? "
" చేప "
" జన్మించికూడా ప్రాణం లేనిది ఏమిటి ? "
" గ్రుడ్డు "
" అందచందాలుండికూడా హృదయంలేనిది ఎవరు ? "
" శిల్పం "
" ప్రయాణికునకు ఆప్తులెవరు ? "
" ధనం "
" రోగగ్రస్తునకు మిత్రులెవ్వరు ? "
" వైద్యుడు "



" గృహస్థునకు ఆత్మీయులెవరు ? "
" భార్య "
" మరిణించినవారికి రక్షణ ఏమిటి ? "
" ధర్మం "
" ధర్మానికి ఏమి వుండాలి ? "
" దయ "
" కీర్తి దేనిని ఆశ్రయించుకొనివుంటుంది. ? "
"సత్యాన్ని "
" స్వర్గమార్గానికి దారిచూపేది ఏమిటి ? "
" సత్ప్రవర్తన "
" మనిషికి ఆత్మబంధువుఎవరు ? "
" పుత్రుడు "
" మానవునికి దైవికమైన బంధువు ఎవరు ? "
" ధర్మ పత్ని "
" పురుషుడు దేనివలన చిరంజీవి ? "
" దానధర్మాలవలన "
" ధర్మాలన్నిటికన్నా గొప్పధర్మం ఏమిటి ? "
" అహింసా ధర్మం "
" ఎవరైనా తప్పించుకొనరానిది ఏమిటి ? "
" విధి "
" సుఖసంతోషాలకు ఏముండకూడదు. ? "
" గర్వం "
" ఎవరి స్నేహం శాశ్వతంగావుంటుంది. ? "
" ఉత్తముల స్నేహం "
" ప్రపంచానికి ఎవరు దిక్కు ? "
" మహాత్ములైన సజ్జనులు "
" అన్నమూ నీరు ఎవరివల్ల దొరుకుతాయి ? "
" ఆకాశంవలన "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" విషంతోసమానైన ధనం ఏది ? "

" పరుల ధనం "

" శ్రాద్ధ కర్మలకు సుసమయం ఎపుడు ? "

" సద్బ్రాహ్మణ ఆగమన సమయం "

" మనిషి ఏమి త్యజించగలిగితే సుఖ శాంతి ధనాలను పొందుతాడు ? "

" కామ క్రోధ లోభ మోహ మద మత్సరాలు "

" పురుషుని లక్షణాలేమిటి ? "

" ఉత్తమ చరిత్రగలవాడే పురుషుడు "

" సదా సౌభాగ్యవంతుడు ఎవరు ? "

" కష్టసుఖ లాభనష్టాలను సమంగా చూసేవాడు"

యక్షడు ఈ విధంగా డెబ్బదిరెండు ప్రశ్నలడిగాడు.

యక్షుడు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమంజస సమాధానం చెప్పాడు ధర్మరాజు.

" ధర్మరాజా ! అడిగిన ప్రతిప్రశ్నకూ సందర్భోచితంగా సమాధానాలు చెప్పావు. నీ పరిజ్ఞానానికి సంతృప్తుడినయ్యాను. సరే ! మరణించిన నీ నలుగురి తమ్ముళ్ళలో ఒకరినిమాత్రం బ్రతికించి ఇవ్వదలచాను ఎవరు కావాలో కోరుకో " అన్నాడు యక్షుడు.

" మహాత్మా ! నాతండ్రి పాండురాజుకు ఇద్దరు భార్యలు. నా తల్లికి జన్మించిన ముగ్గురిలో పెద్దవాడ్ని నేను వున్నాను. మా చిన్నమ్మ మాద్రీదేవికి పుట్టినవారిలో పెద్దవాడు నకులుడు. నాతల్లికి నేనున్నాను. మా పిన తల్లికి గుర్తుగా శ్రాద్ధకర్మలు చేయటానికి నకులుడు వుండవద్దా ? ధర్మప్రకారం నేను నకులుడిని కోరుకొంటున్నాను. వాడినొక్కడిని బ్రతికించు " అంటూ గద్గదిత హృదయంతో చేతులు జోడించాడు.

"ధర్మజా! నీ ధర్మనిర్ణయం నిరుపమానం ! నీ విచక్షణాబుద్ధి అనన్యం. నీకు శుభమగుగాక ! నీవు కోరుకొన్నట్లుగా నకులుడ్ని ఒక్కడినేకాదు నీ నలుగురి తమ్ముళ్ళనూ బ్రతికిస్తున్నాను."

భీమార్జున నకుల సహదేవులు నిద్రనుండి లేచినట్లులేచి ధర్మజుని కౌగలించు కొన్నారు. అమితానంద పడ్డాడు ధర్మజుడు. యక్షునికి చేయెత్తి



నమస్కరిస్తూ ధర్మజుడు "యక్షరాజా నీవెవరు ? నిన్ను చూస్తుంటే శాపగ్రస్థ యక్షునిగా కనబడటంలేదు. దయచేసి నీవెవరో నాకెరిగించు మహాత్మా!" అన్నాడు.

"యుధిష్ఠిరా ! నీ అనుమానం నిజం ! నేను యక్షుడనుకాను. నీ జన్మకారకుడనైన యమధర్మరాజును. నీ ధర్మజ్ఞానాన్ని దుఖంలోకూడా మరచిపోని నీ ధర్మబుద్ధిని పరీక్షించాలని వచ్చాను."

పాండవులందరూ సర్వప్రాణ సమవర్తియైన యమునికి సాష్టాంగవందనంచేశారు. పేరుపేరునా అందరినీ దీవించాడు యముడు. "యుధిష్ఠిరా! నీకొక వరంఇవ్వదలచాను కోరుకో ! " అన్నాడు .

"తండ్రీ! ముసలితాపసిపోగొట్టుకొన్న అరణీకాష్టాలను అతనికి దొరికేట్టు చేయండి."

" మరొక వరంకోరుకో ! "

"సమవర్తీ ! జీవితంచివరివరకూ ధర్మంన్యాయం నన్నొదలిపోకుండా నాతోవుండేట్లు దీవించి కరుణించండి." అని కోరుకొన్నాడు ధర్మరాజు.

"ధర్మరాజా ! నీవుకోరుకుండా మరొక వరాన్ని మీకు ఇస్తున్నాను. ఇంకొద్ది రోజులలో అరణ్యవాసం పూర్తికావస్తున్నది. అజ్ఞాతవాసం ప్రారంభం కాబోతున్నది. ఈ అజ్ఞాతవాస సమయంలో మీకు మీరుకోరుకొన్న రూపాలు సిద్ధిస్తాయి. ఇంకొకరెవ్వరూ మిమ్ములను గుర్తించలేరు. మీకు శుభమగుగాక." అంటూ దీవించి అదృశ్యవ ంయ్యాడు యమధర్మరాజు.

తమ్ములను తీసుకొని కుటీరానికి వెళ్ళాడు ధర్మరాజు.

అరణ్యపర్వం సమాప్తం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# విరాట పర్వం

ద్వైతవనంలోని పాండవపర్ణశాలవద్ద ఒక వటవృక్షక్రింద దర్భశయ్య మీద కూర్చునివున్నాడు ధర్మరాజు. ప్రక్కనే దౌమ్యపురోహితుడు జింక చర్మాసనంమీద యోచనా మగ్నుడై ఉన్నాడు. ధర్మరాజువెనుకగా భీమార్జు నులు నకులసహదేవులు నిల్చుని ఉన్నారు. ధర్మరాజుని ముందు వందలాది బ్రాహ్మణులు కూర్చునివున్నారు. అందరూ పాండవుల అజ్ఞాతవాసంగురించే ఆలోచిస్తున్నారు. అందరి ఆలోచనల్ని భగ్నంచేస్తూ ధర్మరాజు –

"బ్రాహ్మణోత్తములారా ! పన్నెండు సంవత్సరాల అరణ్యవాసం పూర్తికా వచ్చింది. ఇంతకాలం మీరందరూ నామీది అభిమానంతో నాతో పాటుగా వున్నారు. ఇకనుండి మీఅందరి వియోగం మాకు తప్పనిసరికాబట్టి మీ మీ గృహాలకు మీరు మరలి వెళ్ళవలసినదిగా కోరుతున్నాను." అంటూ అందరికీ అభివందనం చేస్తూ కనులనిండిన కన్నీటిని తుడుచుకొన్నాడు.

"ధర్మరాజా! శాంతించు! ఏ ఇబ్బందులూ లేకుండా నిర్విఘ్నంగా వనవాసం పూర్తయింది. అజ్ఞాతవాసంకూడా ఏ ఒడిదుడుకులూ లేకుండా జరిగిపోతుంది. రేపటి ఉదయమే బ్రాహ్మణ పరివారం మరలివెళుతుంది." అంటూ అందరి తరపున తనమాటగా చెప్పాడు ధౌమ్య పురోహితుడు.

అజ్ఞాతవాస సంవత్సరం ఎక్కడ తలదాచుకోవాలోనన్న ఆలోచనలో పడ్డారు పాండవులు. బాగా ఆలోచించిన తరువాత విరాటరాజ్యం వెళ్ళటానికి నిశ్చయించుకొన్నారు. విరాటనగరాన విరటుని కొలువులో మారువేషాలలో పనికి కుదరటానికి నిశ్చయించుకొన్నారు. ఎప్పుడూ ఒకరి చేత పనిచేయించుకోవటమేగాని ఒకరిదగ్గర పనిచేసి ఎరుగని పాండవులకు దౌమ్యపురోహితుడు సేవాధర్మాలను చెప్పాడు. ధౌమ్యుని వద్ద సెలవు తీసుకొని విరాట నగరంవైపు నడిచారు పాండవులు.

విరాటనగరం పొలిమేరకొచ్చిన పాండవులు దైవదత్తమైన తమ ఆయుధాలను శవాకారంగా చుట్టి ఒక పెద్ద జమ్మిచెట్టుమీద పెట్టి అక్కడే పడివున్న ఒకఅనాథ శవాన్ని తెచ్చి ఆయుధాల కట్టమీద పెట్టారు. ధర్మరాజు ఆయుధాలకు నమస్కరిస్తూ ముక్కోటి దేవతలను ప్రార్థించి ఆయుధాలను కాపాడవలసిందిగా వేడుకొన్నాడు. తనకూ అర్జునునకూ తప్ప మిగిలిన వారందరికీ శవంలాగా సర్పాలలాగా కనపడ వలసిందిగా ఆయుధాలకు



మ్రొక్కాడు. అజ్ఞాత కాలానికి అనువైన వేషాకృతిని కల్పించ వలసినదిగా యముని ప్రార్థించాడు. అంతే ! అందరి వేషాలు మారిపోయాయి.

విరటుని కొలువుకి ఏవిధంగా వెళ్ళాలో నిశ్చయించుకొన్నారు.

"నేను యతివేషంలో 'కంకుభట్టు' అనే పేరుతో విరటుని కొలువు కూటానికి ప్రవేశిస్తాను. పురాణ కథలు చెబుతాను. విరటుడు పాచికల ఆటంటే చాలా ఇష్టపడతాడని విన్నాను. నాకు తెలిసిన పాచికల విద్యతో విరాటరాజును మెప్పిస్తాను." అన్నాడు ధర్మరాజు

"నేను 'వలలుడు' అనే పేరుతో విరటుని కొలువును ప్రవేశిస్తాను. నాకున్న పాకశాస్త్ర ప్రావీణ్యంచూపించి వంటలవాడిగా పనికి కుదురుతాను. రానున్న కురుపాండవ యుద్ధానికి ముందుసిద్ధతగా కండలుపెంచుతాను. కందమూలాలతో ఎండిన నా శరీరానికి పుష్టిని చేకూరుస్తాను." అన్నాడు భీమసేనుడు.

"స్వర్గంలో దేవేంద్రునివద్ద అస్త్రవిద్యాభ్యాసం చేస్తున్న సమయంలో ఊర్వశి నన్ను నపుంసకుడిగా శపించింది. ఆ శాపమే నాకు వరం కాబోతున్నది. నాట్యశాస్త్రంలో అపారజ్ఞానంనాకుంది కాబట్టి విరాటరాజు నర్తనశాలకు నాట్యగురువునై స్త్రీలకు నాట్య విద్య నేర్పుతూ అజ్ఞాతవాసం పూర్తిచేస్తాను." అని అర్జునుడు చెబుతుండగానే నపుంసకుడిగా మారి పోయాడు. స్త్రీ సహజమైన సిగ్గు వయ్యారం వచ్చి చేరాయి.

"నేను 'దామగ్రంథుడు' అనే పేరుతో విరటుని కొలువు చేరు కొంటాను. నాకు అశ్వహృదయశాస్త్రం తెలుసుకాబట్టి ఏ గుర్రం ఎలాపరిగెత్త గలదో నాకు తెలుసు. అశ్వ శాస్త్ర పరిజ్ఞానంతో అశ్వపాలకుడనై అజ్ఞాత వాసం పూర్తి చేస్తాను" అన్నాడు నకులుడు.

"నేను గోశాలలో గోపాలకుడిగా విరాటరాజు కొలువు చేరు కొంటాను." అన్నాడు సహదేవుడు

ధర్మరాజు నలుగురు తమ్ముళ్ళ కళ్ళలోకి ఒకసారి గ్రుచ్చిచూచాడు. కళ్ళనిండుగా నిండిన కన్నీటీని తుడుచుకొంటూ దుఃఖస్వరంతో " నేను జూదం ఆడటంవల్లనే మీ అందరికీ ఇన్ని కష్టాలొచ్చాయి. రాజరికం మరచి దాస్య వృత్తిచేపట్టవలసిన ఈ దుస్థితికి కారణం నేను. అగ్రజుడైన నేను అనుజుల్ని కష్టాలకు గురిచేస్తున్నాను. ఛీ !ఛీ ! నా అంతటి కఠినాత్ముడు ఇంకొకడులేడు." అంటూ దుఃఖించాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బాధపడుతున్న ధర్మరాజును నలుగురుతమ్ముళ్ళు ఓదార్చారు. "అన్నయ్యా ! విధి నియమానికి నీవు కారణమయ్యావు. అంతేతప్ప మన ఖర్మను మనం అనుభవించక తప్పదుకదా ! బాధపడకన్నయ్యా " అంటూ ధర్మజుని కన్నీరు తుడిచారు తమ్ముళ్ళు.

తమ్ముళ్ళ శాంతివచనాలతో ఊరటపడి ద్రౌపదిని చూస్తూ –

"పాంచాలరాజుపుత్రీ ! మౌనంగావున్నావేమిటి ? మేము పురుషంలం కాబట్టి ఏ కష్టాలనైనా భరించగలం. నీవు స్త్రీవి !ఈ సవంత్సరకాలం నీవు ఎలాగడుపుతావోనని బాధగావుందినాకు. మదమత్తేభాలవంటి ఐదుగురం వుండికూడా నీకు పరదాస్యాన్ని తప్పించలేకపోతున్నందుకు సిగ్గుగావుంది ద్రౌపదీ ! " అన్నాడు ధర్మరాజు.

ద్రౌపది తనభర్తలైదుగురినీ కళ్ళనిండుగాచూస్తూ రెండుచేతులనూ జోడించి నమస్కరిస్తూ "ఆర్యపుత్రులారా! నాగురించి మీరెవ్వరూ బాధపడకండి. సహనానికి స్త్రీ మారురూపమంటారు. నాకు నాగురించిన బాధకన్నా మీగురించిన బాధనన్ను దహించివేస్తున్నది. మృత్యువుతోనైనా ఢీ కొనిపోరాడగల ప్రతాపవంతులైవుండీ, ప్రపంచంలో పేరెన్నికగన్న భరతకులాన్వయానికి వారసులైవుండీ రాజ్యరమణీసుఖాలతో తులదూగ వలసిన మీరు ఈనాడు విధివంచితులై మరొకరికి దాసులుగా బ్రతుక బోవటం తలచుకొని నా మనస్సు భరించలేకపోతున్నది." అంటూ వలవల ఏడ్చింది.

ఔను! ఎంతటివారికైనా ప్రారబ్ధాన్ని అనుభవించక తప్పదు. త్రిలోకాధిపతులైనా త్రిమూర్తులైనా కర్మ నియమాన్ని అనుసరించి అనుభవింపక తప్పదు. ఒక్కొకసారి కళ్ళుండీ గ్రుడ్డితనాన్ని నోరుండీ మూగతనాన్ని చేతులుండీ చేతగానితనాన్ని అనుసరించక తప్పదు. అదంతే!

"నేను సైరంధ్రీవ్రతంతో మాలిని అనే పేరుతో విరాటరాణి అంతఃపురానికి చేరుకొంటాను. రకరకాల కేశాలంకరణలోనూ వివిధ విన్యాసాల పూలమాలల అల్లికలోనూ వింతవింత వస్త్రధారణలోనూ నాకున్నపనితనాన్ని చూపి రాణిని మెప్పిస్తాను."

ద్రౌపది ఎంచుకొన్న వృత్తి అందరికీ ఆమోదంగా వుంది. పాంచాలితో పాటుగా అందరూ తలొకమార్గంగా విడిపోయి విరాట రాజును మెప్పించి కొలువుకికుదిరారు. ఇంతకుముందు పాండవులవద్ద పనిచేస్తుండేవారిమని, పాండవులు జూదంలో మోసగించబడి అడవులపాలైపోవటంవల్ల విరాట నగారానికి వచ్చామని చెప్పి నమ్మించారు.



మాలినిగా మారిపోయిన ద్రౌపదిని విరటుని భార్య సుధేష్ణ తన అంతరంగిక పరిచారికగా నియమించుకొంది. కానీ ద్రౌపది సుధేష్ణకు కొన్ని షరతులు చెప్పి పనికి కుదిరింది. ఆ షరతులేవంటే 'అయోగ్యమైన పనులకు పురమాయించకూడదు. ఎవరి కాళ్ళనూ కడగమని చెప్పకూడదు. ఎంగిలి పదార్థాలను పెట్టకూడదు. మత్తుపానీయాలను తనచేత తెప్పించి ఇప్పించుకోకూడదు. శృంగార కార్యకలాపాలకు తనను వినియోగించుకోకూడదు.' ఈ నియమాలన్నిటిని విరటుని రాణి అంగీకరించింది.

అనుకొన్న విధంగానే అందరూ విరాటమందిరం చేరుకొన్నారు.

## కీచకుడు

కేకయ దేశపు రాజుకి మాలతి మాలవ అనే ఇద్దరు భార్యలు. పెద్ద భార్య మాలతికినూర్గురు కొడుకులు పుట్టారు వీరినే కీచకులు అంటారు. రెండవ భార్య మాలవకు ఒక కూతురు పుట్టింది. పేరు సుధేష్ణ ఈమెను విరాటరాజుకిచ్చి పెళ్ళి చేశారు.

మాలతీదేవికి పుట్టిన శతపుత్రులలో కీచకుడు పెద్దవాడు. సుధేష్ణ విరటుని వివాహ మాడిన దగ్గరనుండి విరాటరాజ్యానికి కీచకుడే సర్వసైన్యాధిపతిగా వుండి రాజ్యాన్ని నడిపిస్తున్నాడు. మత్స్య దేశానికే విరాట రాజ్యమని మరోపేరు.

మత్స్యదేశానికి విరాటుడు నామమాత్రంగానే మహారాజు. రాజ్య వ్యవహారాలన్నీ కీచకుని ఇష్టప్రకారమే నడుస్తాయి. కీచకుడు మహా బలశాలి. కొండలనైనా పిండి చేయగల శక్తివంతుడు. ఎంతటి పరాక్రమవంతుడో అంతటి ఆత్మాభిమానికూడా. ఒకసారి చూస్తే మళ్ళీ మరొకసారి చూడలనిపించే అందగాడు. ఎంతటి అందగాడో అంతటి కాముకుడు. చిత్రవిచిత్ర ఆభరణాలను ధరించి తిరిగే కీచకుడు ఎందరో అందగత్తెలకు ఆరాధ్య దేవుడు. ప్రేమింపబడటమేకాని ప్రేమించే అవసరం కీచకుని జీవితంలో రాలేదెప్పుడు.

పాండవులు విరాటరాజ్యానికొచ్చి పదినెలలు అయ్యింది.

పాండవులు విరాటరాజు కొలువుకి కుదిరిన సమయంలో కీచకుడు అంతఃపురంలో లేడు. శత్రురాజులమీద విజయయాత్ర చేయటానికెళ్ళాడు. ఎందరో రాజులను జయించి అమిత ధనరాసులతో మత్స్యరాజ్యానికి మరలి వచ్చాడు. సోదరి సుధేష్ణకు ఎన్నెన్నో కానుకలు తీసుకొచ్చి రాణివాసానికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వస్తూ మాలినీ పేరుతో సుదేష్ణకు అంతరంగిక దాసిగావున్న ద్రౌపదిని చూచి కీచకుడు నివ్వెర పోయాడు. ద్రౌపది అందానికి ముగ్దుడై తనకుతాను సంభాళించుకొంటూ సుదేష్ణ మందిరానికెళ్ళి కానుకలు బహూకరించాడు. అక్క సుధేష్ణ ఎంతగానో మురిసిపోయి మరెంతగానో పరామర్శించింది. ఎన్నో కుశలప్రశ్నలతో ముంచెత్తింది. సోదరి కుశల ప్రశ్నలకు సమాధానం చెబు తున్నాడన్న మాటేగానీ ద్రౌపది రూపం కీచకుడి మనస్సులో అలాగే ముద్రితమైవుంది. తాను చూచిన సౌందర్య దేవత మరలా కన్పిస్తుందేమోనని అటూ ఇటూ చూస్తూ అనాసక్తంగావున్న కీచకుడ్ని గమనించింది సుధేష్ణ.

“ ఏమిటి తమ్ముడూ ! పరధ్యానంగావున్నావు ? ”

“అదేంకాదుగానీ నీ అంతఃపురంలో అసమాన సౌందర్యరాశిని చూచాను. ఎవరామె సోదరీ ? ”

“ఎవరోగంధర్వ కాంతట ! ఐదుగురు గంధర్వ పతులకు ధర్మపత్నినని చెప్పింది. మునుపెన్నడో పాండవుల అంతఃపురంలో వుండేదట ! ఏదో చెప్పరాని కారణంవల్ల తనపతులకు దూరంగావుంటున్నదట ! ”

“ అంటే పతి విదూర అన్నమాట ! ”

“ తనేదో వ్రతం చేస్తున్నదట ! వ్రతనియమానుసారం సంవత్సర కాలం పతులకు దూరంగావుండవలసిరావటంవల్ల ఈ సంవత్సరకాలం మన అంతఃపురంలో తలదాచు కొంటానన్నది. సరేనన్నాను. ”

“ ఎంతకాలం అయ్యింది ఇక్కడకు వచ్చి ”

“ పదినెలలు కావస్తున్నది. ”

“ పేరేమిటి ? ”

“ మాలిని ”

“ మనిషే అందగత్తెనుకొన్నాను. పేరుకూడా అందంగానేవుంది.” అంటూ కీచకుడు తన ఏకాంత మందిరంవైపుకు వెళ్ళిపోయాడు. కీచకుని గుణమెరిగిన సుధేష్ణ ఏం జరుగుతుందోనని ఒకింత భయపడింది.

కీచకుడు తన అంతఃపురానికి వెళ్ళాడేగాని నిముష నిముషానికీ ద్రౌపది ఆలోచనలతో సతమతమైపోయాడు. మత్తుపానీయాలు సేవించినా నిద్రరాక అటూఇటూ తిరగటం ప్రారంభించాడు. మాలినిని ఏవిధంగా పొందాలా అని ఆలోచిస్తూ అక్క సుధేష్ణ మందిరానికి వెళ్ళాడు. రాత్రి సమయంలో వచ్చిన కీచకుడ్ని చూచి గాబరాపడింది సుధేష్ణాదేవి.



“ ఏమిటి తమ్ముడూ ! ఏమిటలావున్నావు ! ఏం జరిగింది. !

“ ఏం చెప్పను సోదరీ ! కంటికి నిద్రరాదు ! తినబుద్ధికాదు ! మత్తుపానీయాలు మత్తుకల్గించటంలేదు. మనశ్శాంతిలేదు మనసంతా మాలిని రూపంతో నిండివుంది.” సిగ్గుపడుతూనే చెప్పాడు కీచకుడు.

“ఒద్దు తమ్ముడూ ! మాలిని మామూలు స్త్రీ కాదు ! ఐదుగురు గంధర్వులకు భార్య ఆమె ! ఆమెను కోరుకోవటం ధర్మం కాదు. ”

“ నేను నీ దగ్గరకు వచ్చింది ధర్మ సూత్రాలు వినటానికి కాదు. ఆ మాలినిని ఏ విధంగానైనా రేపు నా మందిరానికి పంపాలి. ఇదిగో చూడు! నీ తమ్ముడుగా నిన్ను ప్రాధేయపడటంలేదు ! మహా సేనానిగా నిన్ను శాసిస్తున్నాను. తెలిసిందా ! ”

కీచకుడి గొంతులోని కర్కశత్వానికి సుధేష్ణ కొద్దిగా జంకింది.

“ నన్నేం చేయమంటావు తమ్ముడూ ! ”

“ మాలినిని నీవు నా దగ్గరకు పంపించాలి ”

“ సరే ! తమ్ముడూ ! ఈరోజు గడవనీ !

కీచకుడు రాబోయే రేపుగురించి ఆలోచిస్తూ వెళ్ళిపోయాడు.

మరుసటిరోజు ఉదయం సుధేష్ణ అనారోగ్యంగావుందంటూ అబద్ధం చెప్పి మాలినిని తనదగ్గరే వుంచేసుకొంది. నిజమని నమ్మిన ద్రౌపది సుధేష్ణ వద్దే వుండిపోయింది.

‘కల్లుకావాలి’ అంటూ మాలినిని కీచక మందిరానికి పంపింది. అయిష్టంగానే ద్రౌపది కీచక మందిరానికి వెళ్ళింది. మాలినికోసమే ఎదురుచూస్తున్న కీచకుడు ఆనందపడుతూ

“ వచ్చావా మాలినీ ! రా ! ”

“ మహారాణికి మదిర కావాలట ! ఇచ్చి పంపండి ! ”

“మహారాణికి మదిర కావాలి ! నీవు నాకు కావాలి ! నాకుకావల్సింది నాకిచ్చి నీకుకావల్సింది నీవు తీసుకెళ్ళు ! మాలినీ ! నీ అందం నన్ను ఎంతపిచ్చివాడ్ని చేస్తున్నదో తెలుసా ! నీవు లేకుండా నేను ఒక్కక్షణంకూడా బ్రతకలేను ! ”

ద్రౌపది తోక త్రొక్కిన నల్ల త్రాచులా బుసకొట్టింది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



“ స్వామీ ! నేను వివాహితను ! మహాబలసంపన్నులైన ఐదుగురు గంధర్వులకు అర్ధాంగిని నేను. నాభర్తలకీ విషయం తెలిసిందంటే నిన్ను శవసంస్కారానికికూడా పనికిరాకుండా చేసి చంపుతారు! ” ఎఱ్ఱబడ్డ కళ్ళతో హెచ్చరించింది ద్రౌపది.

ద్రౌపది మాటలకు విరగబడి నవ్వాడు కీచకుడు

“ఏమిటి మాలినీ ఏమంటున్నావు ? నీ భర్తలు నన్ను మట్టుబెట్ట గలరా? పిచ్చిదానా నాగురించి తెలియక మాట్లాడుతున్నావు. నన్నెదురించి నిలువరించగల మగధీరుడు ఈ ప్రపంచంలో లేడు. నీ భర్తలు ఐదుగురు కాదు నూర్గురు వచ్చినా ఎదిరించగల శక్తిసామర్థ్యాలు నాకున్నాయి నీ భర్తలవల్ల నీకు ఆపద కల్గుతుందని అనుమానమా ? పిచ్చిదానా ! నీకా భయంలేదు ! నేనుండగా నిన్ను దేవేంద్రాదులైనా తేరిపారచూడలేరు. ఎంద రెందరో సుందరాంగనలు నా పొందుకోసం పరితపిస్తారు. యవ్వన ప్రాంగణంలో అడుగిడిన తరువాత నేనెన్నడూ ఒక ఆడదాని ముందు నిలబడి కనికరించమని కోరలేదు. ఈ నాడు నీసౌందార్యానికి ఈ కీచకుడు దాసుడై నిన్ను అర్థిస్తున్నాడు. మాలినీ ! నా కోర్కెను తిరస్కరించకు ! నన్ను కనికరించు.”

“ఛీ ! కామాంధుడా ! నీవు కోరుతున్నది నన్నుకాదు ! మృత్యువును కోరుతున్నావు. బ్రతుకుమీద కోరికా, బ్రతకాలన్న ఆశ, నీకుంటే నన్ను సమీపించకు. పరుల భార్యను పొందాలనుకోవటం ప్రజాపాలకులకు తగని పని. తప్పు తెలుసుకొని దారివదులు.”

అంటూ కీచకుడ్ని తప్పించుకొని బయటకు పరుగెత్తింది.

పరుగెడుతున్న ద్రౌపది వెంటబడ్డాడు కీచకుడు. భయపడింది ద్రౌపది. వేరే దిక్కు తోచక విరాటరాజసభకు పరుగెత్తింది. అయినా ద్రౌపదిని వెంబడించటం మానలేదు కీచకుడు. ద్రౌపది రాజసభకు మధ్యగావెళ్ళి నిల్చుని –

“మహారాజా రక్షించండి ! నన్ను కాపాడండి ప్రభూ ! కామాంధుని కబంధ హస్తాలనుండి నన్ను రక్షించండి. ”

“ ఎవరమ్మా నీవు ? ” అడిగాడు విరాట రాజు.

“ అంతఃపురదాసిని. మహారాణి అంతరంగిక సేవకురాల్ని”

“ నీకు ఆపద కల్గించిన వాడెవడు ? ”



“ ఈ మత్స్యదేశపు మహాసేనాని ప్రభూ !

“ కీచకుడా ! ”

“ అవును మహారాజా ! ”

కీచకుని పేరు వినగానే చప్పున చల్లబడిపోయాడు విరాటరాజు. తలవంచి మౌనంవహించాడు. ఎందుకంటే మత్స్యదేశం కీచకుని బలపరాక్రమాలమీదనే ఆధార పడివుంది. మహా పరాక్రముడైన కీచకుడ్ని శాసించే ధైర్యం విరటునికిలేదు.

కీచకుడు నిర్భయంగా అల్లంత దూరంలో నిల్చుని విలాసంగా నవ్వుతూవున్నాడు. మహారాజు మౌనం వహించటం చూచి ద్రౌపదికి నిప్పులు త్రొక్కినట్లయింది.

“మహారాజా ఏమిటీ మౌనం ! నీ రాజ్యంలో స్త్రీలకు రక్షణ లేదా! ప్రజల కష్టసుఖాలు చూడవలసిన ప్రభువులే దారితప్పితే ఇక ధర్మానికి దిక్కెవరు ! మహారాజా ! కీచకుని బారినుండి నన్ను రక్షించండి . మీసమక్షంలోనే దారుణంజరుగుతుంటే మౌనం వహించటం రాజధర్మం కాదు!”

అప్పటివరకూ మహారాజుప్రక్కనేవుండి కళ్ళుఅప్పగించి చూస్తూ ధర్మరాజు మూగ బాధను అనుభవిస్తున్నాడు. ద్రౌపది తొందరపాటువల్ల తామెక్కడ బయటపడతామోననిలోలోపల మధన పడుతున్నాడు. అజ్ఞాత వాసం ఇంకొద్దిరోజులలోనే పూర్తికాబోతున్నది. ఏ తొందరపాటువల్లనైనా బయటపడితే మరలా పన్నెండు సంవత్సరాలు వనవాసంతో పాటు ఒక సంవత్సరం అజ్ఞాతవాసం చేయాలి.

“మాలినీ ! నీవెవరో నాకు తెలుసు ! ఐదుగురు గంధర్వులకు ధర్మపత్నివైన నిన్ను నీ భర్తలు రక్షించుకోలేరా ? నాట్యగత్తెలా తై తక్కలాడటం మాని మర్యాదగా అంతఃపురంలోనికి వెళ్ళు” గద్దించాడు ధర్మరాజు.

“అవును స్వామీ ! అవును ! నాకు ఐదుగురు భర్తలున్నారు ! ఐదుగురుండికూడా దిక్కులేనిదానను నేను ! ఒకభర్త జూదరి ! మరొక భర్త తిండిపోతు ! ఇంకొక భర్త ఆడంగివాడు ! మిగిలిన ఇద్దరూ పశువుల కాపరులు ! అందువల్లనే ఈ రాజసభలో నాట్యగత్తెలా తై తక్కలాడుతున్నాను. నా కర్మ ఇది.” అంటూ ఏడ్చుకొంటూ వెళ్ళిపోయింది.

మహారాజు సభ చాలించి తనమందిరానికి వెళ్ళిపోయాడు.

ఆనాటి అర్థరాత్రి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ద్రౌపది ఎవరికీ కనిపించకుండా వంటశాలలో పనిచేస్తున్న భీముని వద్దకు వెళ్ళింది. మంచి నిద్రలో వున్నాడు భీమసేనుడు. భీముని తట్టిలేపి గట్టిగా కౌగలించుకొని వెక్కివెక్కి ఏడ్చింది. ద్రౌపది దుఃఖాన్ని చూసి భీమసేనుడు కూడా కన్నీళ్ళపర్యంతమయ్యాడు.

“ ఆర్యపుత్రా ! ఏమిటి నాకీ దుస్థితి ! కామాంధులు చేసే ఆగడాలకు నేనిలాబలికావలసిందేనా! ఆనాడు దుశ్శాసనుడు, మొన్న మొన్న సైంధవుడు, ఈనాడు కీచకుడు, రేపు మరొకడు. ఈ పరాభవాల జీవితానికి అంతంలేదా! ధర్మపత్నిని రక్షించలేని మీ శౌర్యపరాక్రమాలెందుకు ? కట్టుకొన్న అర్ధాంగి కన్నీటిని తుడవలేని మీ శక్తి సామర్థ్యాలు వున్నా వూడినాఒక్కటే ! అగ్నిలోపుట్టి పవిత్రమైన పాండవ వంశానికి కోడలినై వీరులైన పుత్రులకు తల్లినైన నన్ను ఈ సూతకులస్థుడైన కీచకుడు నిండు సభలో బలాత్కరించబోయాడు. ఈ అవమానాన్ని నేనెలా భరించాలి! నాకీ జీవితంఎందుకు! నాకు జీవితం మీద నిజంగా ఆశ సన్నగిల్లి పోయింది.” అంటూ భీముని గుండెల మీద పడి ఏడ్చింది ద్రౌపది.

MOHANPUBLICATIONS.COM

“ద్రౌపదీ ! దుఃఖంలో వున్నావు ! ఆవేశపడుతున్నావు ! అజ్ఞాత వాసంలోవున్న మనం ఏ కారణంవల్లనైనా బయటపడటం జరిగితే మరలా వనవాసంపాలు కావస్తుందన్న భయంతో నీ భర్తలు శాంతిమార్గాన్ని అనుసరిస్తున్నారుతప్ప నీ మగలు పిరికిపందలుకారు. ఇంకా కేవలం రెండు వారాలలో మన అజ్ఞాతవాసం ముగుస్తుంది. మనరాజ్యం మనకు వస్తుంది. నీవు రాజ్యసుఖాలతో జీవించేరోజు అతి దగ్గరలోవుంది............... “అంటూ ఇంకేమో స్వాంతన వాక్యాలు చెప్పబోతున్న భీమునివంక అసహనంగా చూచింది ద్రౌపది.

“ఈ కీచకుడు మహా కామాంధుడు ! ఏవిధంగానైనా నా మానాప హరణం చేయటానికే నిశ్చయించుకొన్న దుర్మార్గుడువాడు. నాకేదో అనుమానంగావుంది. అజ్ఞాతవాసం ముగియకముందే నన్ను ......... ”

“ ఇక చెప్పకు ద్రౌపదీ ! వాడ్ని ఎలాగైనా మట్టుబెట్టి నీకు మనశ్శాంతి కల్గిస్తాను. నీకు మాటిస్తున్నాను. నన్ను నమ్ము. ”

“ ఎవరికీ తెలియకుండా చంపాలివాడ్ని ”

కాసేపు ఆలోచించాడు భీమసేనుడు.

“ ద్రౌపదీ ! రేపు రాత్రికి వాడ్ని నర్తన శాలకు ఎవరూ లేకుండా రహస్యంగా రమ్మని చెప్పు. నర్తనశాలలో రాత్రి సమయాన ఎవరూ వుండరు.



వాడ్ని అక్కడ కుక్కను చంపినట్లు చంపుతాను.” అభయమిచ్చాడు భీమసేనుడు.

భీమసేనుని ఆలోచన నచ్చింది ద్రౌపదికి. మనస్సు కాస్త ఊరట పడింది. మనోవేదన మరచిపోయింది. భీముని రకరకాలుగా పొగిడింది. ద్రౌపది పొగడ్తలకు పొంగిపోయాడు భీముడు. రహస్యంగావచ్చిన దారినే మరలి వెళ్ళిపోయింది ద్రౌపది.

తెల్లవారింది

గతరాత్రంతా నిద్రలేకుండానే గడిపాడు కీచకుడు. మాలినీ విరహాన్ని మరచి పోవటానికి రాత్రంతా మత్తుమందుతోనే గడిపాడేమో కళ్ళు ఎర్రగా వున్నాయి. పన్నీటి స్నానంచేసి పట్టుపీతాంబరాలు ధరించి సుగంధాలను రాసుకొని వజ్రాల ఆభరణాలు ధరించి ద్రౌపదీ దర్శనాభిలాషతో సుదేష్ణ మందిరానికి బయలుదేరాడు.

సుదేష్ణమందిరానికి ప్రవేశిస్తూనే ద్రౌపదిని చూచాడు. మనసు మయూర నర్తనం చేస్తుండగా ద్రౌపదిని వెనుకగా సమీపించి –

“ మాలినీ ! ” అన్నాడు మధురంగా

పూలదండలు అల్లుతున్న ద్రౌపది ఉలికిపడింది. మర్యాదపూర్వకంగా లేచి నిల్చుంది. ఒక్కసారి కళ్ళెత్తి చూచి తలవంచుకొంది. చూపులతోనే ద్రౌపదీ దేహాన్ని తాకుతూ కీచకుడు “ఓహో! ఎంతటి సౌందర్యం ఈమెది!” అనుకొంటూ తన్మయత్వాన్ని అనుభవించాడు.

“మాలినీ నేనెందరి స్త్రీలనో చూచాను. కాని మాలినీ ! నీ అంతటి సౌందర్యమూర్తిని నేనింతవరకూ చూడలేదుసుమా ! నీవంటి అతిలోక మోహనాంగిని సృష్టించి బ్రహ్మదేవుడు తన పనితనమేమిటో నిరూపించు కొన్నాడు. మన్మథుని పంచబాణాలను కలిపి కట్టగాకట్టి నీవంటి కళాకృతిని నిర్మించాడేమోననిపిస్తున్నది నాకు. నయన మనోహరమైన నీ లావణ్యం నన్ను పిచ్చివాడ్ని చేస్తున్నది మాలినీ ! ”

“నా భర్తలైన గంధర్వుల గురించి నీకు తెలియదు. వాళ్ళు నిన్ను విడచిపెట్టరు.”

“ఓహో! అదా నీ భయం! నా కిపుడు అర్థమయింది ! నన్ను నీవెందుకు తిరస్కరిస్తున్నావో నాకు తెలిసింది. నీ భర్తలగురించి నీవు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భయపడుతున్నావు. నీ కాభయం అక్కర్లేదు. ఐదుగురు గంధర్వులే కాదు, వేయిమంది గంధర్వులనైనా అవలీలగా చంపగల నా భుజబలంగురించి నీకు తెలియదు." పిడికిలి బిగించి చేతికండలను చూపిస్తూ అన్నాడు.

" నా భర్తల శక్తి గురించికూడా నీకు సరిగా తెలియదు ! "

"మాలినీ ! నీ పతులగురించి పొగడుతూ నా శక్తిని అవమాన పరుస్తున్నావు. ఒకవేళ నీ పతులు అంతటి పరాక్రమవంతులైతే వాళ్ళచేతిలో మరణించటానికైనా సిద్ధమేకానీ నిన్నుమాత్రం వదులుకోలేను. ఇది నా నిశ్చయం. త్రిలోక పాలకులకైనా పొందటానికి దుస్సాధ్యమైన నీ సౌందర్యాన్ని సొంతం చేసుకొన్న తరువాత చస్తేమాత్రం ఏమిటి ? " కాముకత్వం బాగా తలపట్టేసింది కీచకునికి.

" రాబోయే ఆపదను ఊహించి చెప్పాను. తరువాత నీ ఇష్టం ! కోరి ఆపదలను తెచ్చుకొంటానంటే ఎవరేం చేయగలరు ! "

"మాలినీ నీమాటలకు అర్థమేమిటి ? అంటే ......... నీవు నా కోరికను మన్నిస్తున్నట్లే కదూ ! అవునా ! అవునుగదూ ! "

"ఈ రోజు రాత్రికి అందరూ నిద్రబోయిన తరువాత మీరొక్కరే ఒంటరిగా నర్తన శాలకు రండి ! మీ కోసం ఎదురు చూస్తుంటాను."

" నిజమా మాలినీ ! "

ద్రౌపది సిగ్గును నటిస్తూ మందిరంలోనికి పరిగెత్తింది. నిరుత్తరుడై పోయాడు కీచకుడు. జరిగింది కలయా నిజమా అనుకొంటూ తల విదిలించాడు. నా శక్తిసామర్థ్యాలు చూచి మనసు మార్చుకొనివుంటుంది. అనుకొన్నాడు. విడదీయరాని చిక్కుముడి ఇంత తేలికగా విడిపోయినందుకు ఎంతగానో పొంగిపోయాడు. మరలి మందిరానికి వెళ్ళి రానున్న శుభ సమయంకోసంఎదురుచూడసాగాడు. క్షణక్షణానికీ ఆకాశంలో సూర్యుని వంక చూస్తున్నాడు. ఎపుడు రాత్రిఅవుతుందా ఎపుడు మాలినీ సుఖాన్ని పొందాలా అని వెంపరలాడిపోతున్నాడు. పిచ్చికుక్కలాగా తనమందిరమంతా తెగకలియ దిరుగుతున్నాడు కీచకుడు.

సూర్యుడు పూర్వసంధ్యను పూర్తిగావదలి పశ్చిమ దిశాకాంత కౌగిటిలో ఒదిగిపోయాడు. ప్రపంచమంతటినీ చీకటి ఆక్రమించుకొంటున్నది.

కీచకుడు సర్వాంగసుందరంగా తయారయ్యాడు. సమయం సమీపిస్తున్నకొద్దీ తమకం పెరిగిపోతున్నది. ఒకటికి వందసార్లు అద్దంలో తన



అలంకరణను పరీక్షించి చూచుకొంటున్నాడు. తన అందానికి తానే పొంగి పోతున్నాడు. పరవశించి పోతున్నాడు.

భీమసేనునికి ఈ విషయం తెలియపరచింది ద్రౌపది.

నాటి రాత్రికే నర్తశాలకు కీచకుడు వస్తున్నాడని తెలుసుకొన్న భీమసేనుడు ఎవరికీ కనబడకుండా కీచకునికంటే ముందుగా నర్తనశాలకు చేరుకొన్నాడు. అంతా చిమ్మచీకటిగావుంది కళ్ళుపొడుచుకున్నా కనబడటం లేదు. ద్రౌపది భీమునికి చీరగట్టి సింగారించి సిద్ధంచేసి వుంచింది.

రాజమందిరమంతా నిద్రావస్థలోవుంది.

కీచకుడు చడీ చప్పుడు చేయకుండా నర్తనశాలకు వచ్చాడు. చిమ్మచీకటిలో గాజుల శబ్దం వినిపించింది. కోరిక నెరవేరుతున్నందుకు నవ్వుకొన్నాడు కీచకుడు.

"వచ్చావా మాలినీ ! రావేమోనని కంగారుపడిపోయాను. అబ్బ ! ఎంతటి శుభదినం నేడు ! నీవంటి అందాలరాశి నాకు లభించబోతుండటం నా పూర్వజన్మ పుణ్యం. మాలినీ ! నీ ప్రగాఢ పరిష్వంగంలో స్వర్గలోకాలను చూస్తాను. "

"అవును ! నీకు స్వర్గలోకాన్ని చూపించటానికే ఎదురు చూస్తున్నాను. మూర్ఖుడా ! నీ ఎముకలు విరిచి నీ నరాలతో కట్టగట్టి మత్స్యదేశపు ప్రజలకు కానుకిస్తాను."

కీచకునికి ఏమీ అర్థంకాలేదు. ఆధ్వని ఎక్కడినుండి వినబడుతున్నదో కూడా నిర్ణయించుకోలేకబోయాడు. ఒక్కసారిగా మత్తువదిలిపోయింది.

" ఎవడవురా నీవు !"

" నేను రా ! గంధర్వుడ్ని ! "

" ఓహో ! మాలిని చెప్పిన గంధర్వుడవు నీవేనా ! నీ బలపరాక్రమాలు ఎంతటివో చూచిన తరువాతనే మాలినిని స్వంతం చేసుకొంటాను. "

కీచక భీమసేనులు కలియబడ్డారు. పిడికిళ్ళతో గుద్దుకొని మోకాళ్ళతో పొడుచుకొన్నారు. రెండు మదించిన ఏనుగుల్లాగా, పొగరెక్కిన రెండు కొదమ సింహాల్లాగా పోట్లాడుతున్నారు. సమబలులైన వారిద్దరి పోరాటాన్ని ఉదహరించి చెప్పటానికి కుదరటంలేదు. ఎవరికెవరూ తక్కువకాదు. ఎముకలు విరుగుతున్నాయి. రక్తం మడుగులు కడుతున్నది. కాటుకకన్నా నల్లని కారు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చీకటిలో ఏం జరుగుతున్నదో అర్థంకాని సమయమది. భీమసేనుడు కీచకుని విరిచి పట్టుకొని మర్మస్థానంలో బలంగా తన్నాడు. బాధను భరించలేక కూలబడ్డ కీచకుడి తలనుపట్టుకొని నరాలు తెగిపోయేలా మెలితిప్పి విరిచి వేశాడు భీముడు. అనుపమాన బలంతోనూ చెప్పరాని గర్వంతోనూ మితిమీరిన అహంతోనూ విర్రవీగిన కీచకుడు గిలగిల తన్నుకొంటూ అనంతవాయువుల్లో కలిసిపోయాడు.

“ ద్రౌపదీ కీచకుడ్ని చంపివేశాను ! మాట నిల్పుకొన్నాను ! సంతోషమే గదూ !

రక్తం తడిసిన శరీరంతో రొప్పుతూ తనను సమీపించిన భీమసేనుని ద్రౌపది అతిబలంగా కౌగలించుకొన్నది.కోడెత్రాచు నాగిని పెనవేసినట్లు భీముని పెనవేసింది. పరుల కంటబడకుండా భీమ సేనుడ్ని వంటశాలకు పంపింది ద్రౌపది. భీముడు పాకశాలకు వెళ్ళి వంటి కంటిన రక్తాన్ని పరిశుభ్రంగా కడుక్కొని ఏమీతెలియనివాడిలా ముసుగుపెట్టి పడుకొన్నాడు.

MOHANPUBLICATIONS.COM

భీముడు వెళ్ళిన కొంతసేపటికి ద్రౌపది ‘రక్షించండి ! రక్షించండి!’ అంటూ పెద్దపెద్దగా కేకలు వేసింది. ఆ అరుపులువిన్న కావలివాళ్ళు దివిటీలు తీసుకొని పరుగునవచ్చారు. “గంధర్వులు కీచకులవారిని చంపి వేశారు” అంటూ నర్తనశాలవైపు చూపిందిద్రౌపది. దివిటీల వెలుగులో రక్తపు ముద్దగాపడివున్న కీచకుడిని చూచి భయపడిపోయారుకావలి భటులు. కీచకుని మరణవార్త అంతఃపురమంతా వ్యాపించింది. సుధేష్ణ భోరుభోరున ఏడ్చింది. కీచకుని తమ్ములు పరుగున వచ్చారు. ఘోరాతిఘోరాతి ఘోరంగా చంపబడ్డ అన్నగారి శవాన్ని చూచి భోరున ఏడ్చారు. మరుసటిరోజు కీచకుని శవదహనం కోసం అన్ని సిద్ధతలు జరిగాయి. కీచకుని మరణానికి కారణ మైన ద్రౌపదిని ఊరకనే వదలకూడదనుకొన్నారు కీచకుని తమ్ములు.

కీచకుని శవంతోపాటు ద్రౌపదినికూడా కలిపి దహనంచేయటానికి నిశ్చయించుకొన్నారు. ద్రౌపదిని బంధించి తీసుకొనివచ్చి కీచకుని శవంతో పాటు ఊరేగింపు జరుపుతున్నారు. ద్రౌపది కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వుంది. పాండవులకు ఏంచేయాలో దిక్కు తోచటంలేదు.

“గంధర్వులారా ! రండి నన్నురక్షించండి ! ” అంటూ అరుస్తున్నది ద్రౌపది.

ద్రౌపది ఆర్తనాదాన్ని విన్న భీమసేనుడు దొడ్డిదారిన వంటశాలనుండి బయలుదేరి వారింకంటె ముందుగా స్మశానాన్ని చేరుకొని ముఖం



కనబడనీయకుండా కళ్ళుమాత్రమే కనబడేటట్లు తలకు ఒక వస్త్రాన్ని కట్టుకొని అక్కడేవున్న ఒక మద్దిచెట్టును పీకి పట్టి కీచకుడి తమ్ముళ్ళను బాదటానికి సిద్ధంగావున్నాడు. కీచకుని సోదరులు రానే వచ్చారు. వచ్చిన వారిని వచ్చినట్లు బాదిబాది చంపేశాడు. ద్రౌపదికి కట్టిన కట్లు విప్పి అంతఃపురానికి వెళ్ళమని చెప్పి తాను మరొకదారిన వంటశాలను వచ్చి చేరుకొన్నాడు.

మాలిని భర్తలైన గంధర్వులు కీచకుని తమ్ముళ్ళందరినీ చంపివేశారనే వార్త విరాటనగరమంతా తెలిసిపోయింది. విరాటరాజు తనబావమరుదు లందరి మరణవార్త విని దిగ్భ్రాంతుడయ్యాడు. మహారాణి సుధేష్ణ సంగతి వేరే చెప్పనిలేదు. రాజమందిరం శోకమందిరంగా మారిపోయింది.

పాండవులందరూ హాయిగా ఊపిరి పీల్చుకొన్నారు.

విరాటరాజు తనరాణీమందిరానికొచ్చి బావమరుదుల మరణానికి కారకురాలైన మాలినిని మందిరంనుండి పంపించివేయమని చెప్పివెళ్ళాడు. మహారాజు ఆజ్ఞను మాలినికి చెప్పింది సుధేష్ణ.

“మాలినీ ! ఏ ముహూర్తాన నీవు మా మందిరంలోకి వచ్చావో తెలియదుకాని మహాబలవంతులైన నా తమ్ముళ్ళందరూ నీ భర్తలచేత హతమయ్యారు.అంతఃపుర జనమంతా నిన్ను చూచి భయపడుతున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనని మాకు భయంగావుంది. నీవిక్కడ వుండటం మహారాజులవారికే కాదు నాక్కూడా సమ్మతంగాలేదు. కాబట్టి నీవు మామందిరమేకాదు మత్స్యదేశాన్నే విడచిపోవలసినదిగా రాజాజ్ఞ !”

“మహారాణీ ! దయచేసి కోపగించకండి ! నేను నీ తమ్ములవారికి ముందుగానే చెప్పాను. ‘నాభర్తలైన గంధర్వులు మాహాబలవంతులు. వారివల్ల నీకు ఆపద కల్గుతుంది. నా జోలికి రావద్దని.’ కానీ నా మాట వినిపించుకోలేదు. మీరుకూడా నా మాటల్ని నమ్మలేదు. పరాయి భార్యను కోరినందువల్లనే మీ తమ్ముళ్ళకు మరణంకల్గింది. ఇందులో నా తప్పేమిటి మహారాణీ ! ”

“ ఇది మహారాజులవారి ఆజ్ఞ ! పాలించక తప్పదు ! ”

“సరే మహారాణి ! మీ ఇష్ట ప్రకారమే చేస్తాను. కానీ నాదొక విన్నపం. ఇన్నిరోజులు నాకు ఆశ్రయం ఇచ్చారుగదా ! ఇంకా పదమూడు రోజులు మాత్రం నాకు ఆశ్రయం ఇవ్వండిచాలు ! నా భర్తలైన గంధర్వులవల్ల

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మీకు ఎటువంటి అపకారం జరుగదు. అంతేకాదు మహారాణీ ! మీకు మహోపకారం జరుగనున్నది. నామాటలను నమ్మండి."

అంటూ సుధేష్ణను బ్రతిమలాడింది ద్రౌపది.

సుధేష్ణ ఆలోచనలో పడింది. ఒకవేళ బలవంతంగా మాలినిని బయటకు గెంటితే ఆమె పతులైన గంధర్వులవలన రాజమందిరానికి ఏం కీడు జరుగుతుందేమోనని లోలోపల భయపడింది. సరే ! పదమూడు రోజులే గదా!అనుకొంటూ మాలినిని మన్నించింది.

అజ్ఞాతవాసం ముగియటానికింకా పదమూడు రోజులుంది.

కీచకుని మరణవార్త హస్తినాపురానికి ముట్టింది. ఐదుగురు గంధర్వులు భర్తలుగావున్న ఒక సైరంధ్రిని కామించి నందులకు కీచకుని ఆమె భర్తలు చంపివేశారన్న వార్త దుర్యోధనునికి చేరింది.

ధీర్ఘాలోచనలో మునిగిపోయాడు దుర్యోధనుడు.

ఆనాటికి మల్లయుద్ధంలో ఒకరినొకరు ఓడించిచంపగల బలవంతులు ఐదుగురే ఐదుగురు వున్నారు. భీమసేనుడు, దుర్యోధనుడు, శల్యుడు, జరాసంధుడు, కీచకుడు ఈ ఐదుగురు మాత్రమే ఒకరినొకరు ఓడించి చంపగల బలవంతులు !

తర్కంలో పడ్డాడు దుర్యోధనుడు.

అంటే భీమసేనుడు విరాటనగరంలో వున్నాడన్నమాట

కీచకుడు మోహించిన ఆడది నిస్సంశయంగా ద్రౌపదే !

పాండవులు బండారం బయటపడిందనుకొన్నాడు దుర్యోధనుడు. కానీ వాళ్ళను ఏ విధంగా పట్టుకోవాలి ? శకుని దుశ్శాసన కర్ణ త్రయంతో ఆలోచించి ఒకపథకం వేశాడు.

తనవద్ద నూరు ఏనుగుల బలంకలిగిన ' జీమూతమల్లుడు' అనే యుద్ధ వీరుడున్నాడు. నల్లరాయినైనా చేతితో గుద్ది పిండిచేయగల బలవంతుడతను! వెంటనే జీమూత మల్లుడిని పిలిపించి "జీమూతా ! మత్స్య దేశంలోని విరాటనగరానికెళ్ళి ఎలాగైనా విరాటరాజును రెచ్చగొట్టి అతని అంతఃపురంలోని మల్లులను గెలిచిరావాలి." అని చెప్పి జీమూత మల్లునికి తోడుగా సింధూర మల్లుడనేవాడ్ని తోడిచ్చి పంపించాడు. జీమూత మల్లుడు విరాటనగరం చేరుకొని మహారాజు నిండు కొలువులోవున్నపుడు సభకు వచ్చి విరాటరాజుకు నమస్కరించి ఇలా అన్నాడు–



"మహారాజా ! నాపేరు జీమూత మల్లుడు. మల్లయుద్ధంలో నన్ను గెలువగలినవారుఇంతవరకూ పుట్టలేదని నా నమ్మకం. ఎన్నెన్నో దేశాలు తిరిగాను. నన్నెవరూ ఓడించలేకపోయారు ఇపుడు మీ ఆస్థానానికి వచ్చాను. నాతో కలబడి నన్ను ఓడించగల మల్లులుమీవద్దవుంటే పిలిపించండి. నాతో పోరాడి గెలువమనండి. లేదా ! నా విజయాన్ని అంగీకరిస్తూ మీరందరూ తలలువంచి నాకు పరాజయపత్రాన్ని ఇప్పించండి." అన్నాడు విరటుని రెచ్చగొడుతూ. విరాటరాజు కోపంతో కళ్ళెర్రజేశాడు.

తనవద్ద ఎంతమంది మల్లయోధులున్నారో అందరినీ పిలిపించాడు. వారందరూ జీమూతమల్లుడిని చూస్తూనే హడలిపోయారు. జబ్బలు చరుస్తూ వికటాట్టహాసం చేశాడు జీమూతమల్లుడు. మహారాజుకి ఏం చేయాలో దిక్కుతోచలేదు. ప్రక్కనేవున్న కంకుభట్టుతో –

"కంకుభట్టూ ! చూచావా ! నా బావమరిది కీచకుడున్నంతకాలం ఎంతటి మల్లుడైనా మన ఆస్థానానికి రావటానికే భయపడేవాడు. ఇపుడు నేనేం చేయాలి ? తలవంచి పరాజయాన్ని అంగీకరించి విజయపత్రం వ్రాసివ్వవలసిందేనా?"

"మహారాజా ! నామాట మీరు మన్నిస్తే మీకొక సలహా చెప్పదలిచాను. మన వంటశాలలో వంటలవాడిగావున్న వలలుడు కూడా మల్లయుద్ధంలో ఆరితేరినవాడు. నేను పాండవులవద్ద పనిచేసేటపుడు వాడిబలపరాక్రమాలు చూశాను. వెంటనే వాడ్ని పిలిపించండి" అన్నాడు కంకుభట్టుగావున్న ధర్మరాజు.

మహారాజు కబురందుకొని వచ్చాడు వలలుడు. మహారాజుకి కంకుభట్టుకీ నమస్కరించి నిల్చున్నాడు.

"వలలా ! ఎలాగైనా ఈ మల్లుని ఓడించాలి. నీకు సాధ్యమేనా ?"

"మీ అందరి ఆశీర్వాదం వుండాలిగానీ అదెంతపని. అనుమతివ్వండి."

విరాటరాజు అనుమతితో భీమసేనుడు జీమూతమల్లునితో కలియబడ్డాడు. ఇద్దరూ పట్టుదలలతో పెనుగులాడారు. కొంతసేపటికి భీమసేనుడు జీమూతమల్లుని పైకెత్తి గిరగిరా తిప్పి కిందపడవేసి కుళ్ళ పోడిచాడు. గావుకేకలుపెడుతూ జీమూతుడు రక్తంకక్కి చచ్చిపోయాడు. అదేఆవేశంలో భీముడు జీమూతమల్లునితోపాటుగా వచ్చిన సింధూరమల్లుని కూడా నేలకు కొట్టి చంపివేశాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



విరాటరాజు ఎంతో సంబరపడిపోయాడు.

జీమూతమల్లుడు విరాటనగరంలోని వంటవాడిచేతిలో మరణించాడని వార్త తెలిసిన దుర్యోధనుడు నిశ్చయంగా పాండవులు విరాటరాజు ఆశ్రయం లోనే వున్నారని ధృడపరచుకొన్నాడు.

విరటుని రాజ్యంమీదకు దండెత్తటానికి నిశ్చయించాడు రారాజు.

విరటునికి చెప్పలేనంత గోసంపదవుంది. గోసంపదమీద దండెత్తితే గోవుల్ని రక్షించుకోవటానికి విరటుడు వస్తాడు. తన సహాయానికి తనవద్ద మారువేషాలలోవున్న పాండవుల్ని తీసుకొస్తాడు. ఒకవేళ పాండవులు గోవుల్ని రక్షించటానికి రాకపోతే విరటుని బంధించిన తరువాత విరాటనగరం మీదపడి దాడిచేసి పాండవుల్ని పట్టుకోవాలి ఇదే దుర్యోధనుని పథకం దుర్యోధనుని ఆలోచనకు కర్ణ దుశ్శాసన శకునులు వంతపాడారు.

## ఉత్తర గో గ్రహణం

దుర్యోధనుడు సభచేశాడు.

"విరాటనగరాన్ని రెండువైపులనుండి దాడిచేయాలి. అంటే దక్షిణ దిశగా ఒకరు ఉత్తర దిశగా మరొకరు దాడిచేయాలి. ఉత్తర దిశగా నేను కర్ణుడూ దుశ్శాసన ద్రోణ కృప భీష్మాదులతో దాడిచేస్తాను. దక్షిణ దిశగా దాడిచేయటానికి ఎవరున్నారు ?" అనుమానం వ్యక్తం చేశాడు దుర్యోధనుడు.

"మనమిత్రుడు సుశర్మను పంపుదాం ! కీచకుడు బ్రతికివున్నపుడు విరటుడు సుశర్మను దాడిచేసి ఓడించాడు. ఆనాటి అవమానాన్ని త్రిగర్త దేశాధిపతియైన సుశర్మ ఇంకామర్చిపోలేదు. కాబట్టి ఏకీభవించటానికి అతను సిద్ధంగావుంటాడు." అంటూ తనకుతెలిసిన దమననీతిని వివరించాడు శకుని. వెంటనే సుశర్మకు వర్తమానం వెళ్ళింది.

సుశర్మ దక్షిణ గోగ్రహణం చేయటానికి అంగీకరించాడు.

త్రిగర్త రాజైన సుశర్మ దుర్యోధనునికి మంచి మిత్రుడు. అందువల్లనూ విరటుని మీద గతద్వేషంవుండటంవల్లనూ దక్షిణ గోగ్రహణానికి తేలికగా అంగీకరించాడు. దుర్యోధనుడు తనసైన్యంలోని కొంతభాగంవిడదీసి సుశర్మకు సహాయంగా పంపించాడు.



త్రిగర్త రాజ్యాధిపతి సుశర్మ మత్స్యదేశానికి దక్షిణ భాగంలోని విరటుని పశుసంపదలను ఆక్రమించుకొని త్రిగర్తరాజ్యంవైపు మరలించాడు. అడ్డు వచ్చిన గోపాలకుల్ని హింసించాడు. దిక్కుతెలియని గోపాలకులు విరాట రాజ్యానికి పరుగులు తీశారు. విరాటునికి విషయం అంతా విన్నవించారు.

"మహారాజా ! త్రిగర్త దేశపురాజు సుశర్మ పెద్దసైన్యంతో దక్షిణగోవుల్ని బంధించి తీసుకొని వెళుతున్నాడు. గోరక్షణకులను రకరకాలుగా హింసించి గోశాలలకు నిప్పుపెట్టాడు. మీరు వెంటనేవచ్చి మమ్ములనూ గోవులనూ రక్షించండి" అంటూ పెద్దగా ఏడ్వటం మొదలుపెట్టారు.

మండిపడ్డాడు విరటుడు. సైన్యాన్ని సిద్ధంచేయించాడు. తమ్ములైన శతానీకుడు మదిరాశ్వుడు యుద్ధసన్నద్ధులై వచ్చారు. సైనికులందరూ యుద్ధవస్త్రాలను ధరించి సిద్ధంగా ఉన్నారు.

యుద్ధసన్నాహాలు చూస్తున్న ధర్మరాజుకి ఒక ఆలోచన వచ్చింది. రెండుమూడు రోజులలో అజ్ఞాతవాసం పూర్తికాబోతున్నది. ఒక సంవత్సరకాలం తమందరికీ ఆశ్రయం ఇచ్చాడు విరాటరాజు. ఏదో విధంగా ఋణం తీర్చుకోవాలనుకొన్నాడు. ఉపకారానికి ప్రత్యుపకారంచేయాలనుకొన్నాడు. వెంటనే బయలుదేరి యుద్ధ సంరంభంలో మునిగి ఉన్న మహారాజును కల్సుకొన్నాడు.

"మహారాజా ! నేనుకూడా మీతోపాటు యుద్ధానికి వస్తాను. నాతో పాటుగా మనవంటలవాడు వలలునికూడా తీసుకొని వస్తాను. దయచేసి మన్నించండి " అన్నాడు ధర్మరాజు.

అంగీకరించాడు విరటుడు.

" మరొక విన్నపం మహారాజా ! అశ్వశాల పరీక్షకుడుగానున్న దామగ్రంథుడు, గోశాలాధికారిగానున్న తంత్రీపాలుడు కూడా యుద్ధంలో ఆరితేరినవాళ్ళు. పాండవులు ఏ యుద్ధానికి వెళ్ళినా వీళ్ళను వెంటబెట్టుకొని వెళుతుండటం నేను చాలాసార్లు చూచాను. మీకిష్టమైతే వాళ్ళనుకూడా ............................"

" అలాగే కంకుభట్టూ ! అందరినీ సిద్ధంచెయ్యి " నీకున్న రాజభక్తికి కృతజ్ఞతకూ నేనెంతో సంతోషిస్తున్నాను. వెళ్ళు ! మంచి రథాలను సిద్ధం చేయించి తీసుకొనిరా " అన్నాడు విరటుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధర్మజ భీమ నకుల సహదేవులు సహాయకులుగా శతానీక మదిరాశ్వులు సేనారక్షకులుగా మత్స్యదేశ సైన్యం యుద్ధానికి సిద్ధమైంది. అంతఃపుర రక్షకుడిగా విరాటరాజు తనపుత్రుడు ఉత్తరుని నియమించి యుద్ధానికి బయలుదేరాడు.

త్రిగర్తసైనికులకూ మత్స్యదేశసైనికులకూ పెద్దయుద్ధంజరిగింది. భీమనకుల సహదేవులు త్రిగర్తవారిని ఉకదంపుడుదంచారు. సుశర్మ విరాట రాజును బంధించి తనరథం ఎక్కించుకొని పారిపోతుండగా ధర్మరాజు చూచాడు. భీమసేనుడ్ని సుశర్మమీదకు పంపాడు. భీమసేనుడు సుశర్మను నీళ్ళు త్రాగించాడు. సుశర్మ భీమసేనులు యుద్ధం చేస్తున్న సమయంలో అదనుచూచుకొని సుశర్మరథం మీదినుండి ఒక్కదూకు దూకేశాడు విరాట రాజు.

భీమసేనుడు సుశర్మను ముప్పుతిప్పలుపెట్టి రథాన్ని తుత్తునియలు చేసి సుశర్మను బందీగా పట్టుకొన్నాడు. జుటుపట్టుకొని ఈడ్చుకొంటూ తీసుకొనివచ్చి విరాటరాజు కాళ్ళదగ్గర పడవేశాడు భీముడు. సుశర్మ బందీ కావటంతో త్రిగర్త సైన్యం 'శరణు' అంటూలొంగిపోయింది. సుశర్మను భీముడు చంపబోగా ధర్మరాజు వారించి 'విరాటరాజుకి దాసుడ్ని ' అని సుశర్మచేత చెప్పించి వదిలివేశాడు ధర్మరాజు. అవమాన భారంతోనూ అపజయభారంతోనూ త్రిగర్త దేశానికి మరలిపోయాడు సుశర్మ. ఈ విధంగావిరాటునికిదక్షిణ గోగ్రహణ విజయం లభించింది. కానీ విరటుడు పాండవులనింకా గుర్తించలేదు.

ఇదిలా వుండగా

దుర్యోధనుడు భీష్మ ద్రోణ కర్ణ కృప దుశ్శాసన అశ్వత్థామలతో ఉత్తర గోగ్రహణానికి వచ్చేశాడు.

విరాటరాజుకి మత్స్యదేశానికి ఉత్తరాన అరవైవేలకు పైగా గోసంపద వుంది. ఆనాటి రాజులు ఎంత గోసంపదవుంటే అంతగొప్పగా పరిగణిస్తుండే వారు. ఆహారపదార్థాలను నేతితోనే తయారు చేస్తుండటం వల్లనూ ధాన్యపు గింజల తరువాత ద్వితీయ ఆహారంగా పాలుపెరుగులనే తినటంవల్లనూ పశుసంపదకు ఎనలేని ప్రాధాన్యత వుండేది. స్త్రీలు బహుసంతానవతులు కావటంవల్ల శిశువులకు ఆవుపాలనే ఆహారంగా ఇవ్వటం జరుగుతుండేది. గోవులబహుముఖ ప్రయోజనకారణంగానే ఆవును తల్లితో సమానంగా ఈనాటికీ పూజించటం జరుగుతున్నది. నాడు భూస్వాములకన్నా గోస్వాములకే అధిక గౌరవ మర్యాదలు లభిస్తుండేవి.



కౌరవ సేన విరాటుని ఉత్తర గోసంపదమీదపడి గోవులను హస్తినాపురానికి మరలించారు. కౌరవసేన చూచి భయపడిన విరటుని గోపాలకులు విరాటనగరానికి పరుగులు తీశారు.

విరాటనగరంలో విరటుని కొడుకు ఉత్తరుడు మాత్రమే వున్నాడు.

## ఉత్తరుడు

విరాటరాజుకి ఒక్కగానొక్క కొడుకు ఉత్తరుడు. ఒకేకొడుకుకావటం వల్ల అతిగారాబంగా పెరిగాడు. అద్దముందు కూర్చుని సింగారించుకోవటం తప్ప మరోక పనిలేదు. చిన్నతనంనుండి పిరికితనంవుండటంవల్ల కత్తులూ కటార్లు అంటే అతనికి సరిపడదు. అయినాగానీ రథసారథ్యం చేయటంలో అతనికి మించిన సారథి మరొకరు లేరు.

"యువరాజా! రక్షించండి" అంటూ వచ్చారు గోపాలకులు. "ఎవరు మీరు? ఏమిటి విషయం? వివరంగా చెప్పండి" అన్నాడు ఉత్తరుడు. "మేం ఉత్తర గోపాలకులం. మన ఆలమందల్ని హస్తినాపురం కౌరవులు బలవంతంగా తోలుకెళుతున్నారు. రక్షించండి."

" గోవుల్ని తోలుకెళుతుంటే మరి మీరేం చేస్తున్నారు ? " ప్రశ్నించాడు ఉత్తరుడు.

" చాలా పెద్దసైన్యంతో మా మీద పడ్డారు."

" అయితే నన్నిపుడు ఏం చేయమంటారు ? "

" మన ఆలమందల్ని రక్షించాలి ప్రభూ "

" అలాగే ! "

" కౌరవుల్ని శిక్షించాలి "

" అలాగే ! అలాగే "

అప్పటివరకూ అన్నగారితో ముచ్చట్లు చెబుతున్న విరాటరాజు ఏకైక పుత్రిక ఉత్తరకుమారి సోదరుని తాత్సారానికి చికాకు పడుతూ " అన్నయ్యా! త్వరగా వెళ్ళు ! " అంది.

" బయలు దేరాలనే వుంది చెల్లెమ్మా ! అదే ఆలోచిస్తున్నాను. "

" ఆలోచన ఎందుకు "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" బయలుదేరటమంటే ఆషామాషి అనుకొన్నావా ! రథంకావాలి గుర్రాలు కావాలి అన్నిటికంటే ముఖ్యం నాకు సారథ్యం చెయ్యగల మంచి సారథికావాలి. అదే ఆలోచిస్తున్నాను. ఏం చేయాలా అని. "

ఉత్తరకుమారుడే కాక అక్కడున్న పరిచారికలందరూ ఆలోచనలో పడ్డారు. అంతలోనే అటుగా వచ్చింది ద్రౌపది. విషయం తెలుసుకొని ఉత్తరకుమారికి చెవిలో చెప్పింది. "మన బృహన్నలగారు మంచి సారథి. మేమందరం ఇంద్రప్రస్థంలో వుండేటపుడు అర్జునునికి అతనే సారథ్యం చేసేవాడు. నీవెళ్ళి మీ గురువుగారైన బృహన్నలను ప్రాధేయపడితే పని జరుగుతుంది." అని చెప్పింది.

ఉత్తరకుమారి పరుగు పరుగున వెళ్ళి నర్తనశాలలో బృహన్నల పేరుతోవున్న అర్జునుని ఒప్పించి తీసుకొనివచ్చింది.

" ఏమిటి చెల్లెమ్మా! నావంటి వీరపుత్రునికి ఈ ఆడంగివాడు సారథ్యం చేయటమా ! శత్రురాజులుచూస్తే నవ్వుతారు! నా పురువు గాలిలో కలిసి పోతుంది. కౌరవులతో యుద్ధంఅంటే నర్తనశాలలో నృత్యం చేయటం కాదు! తెలుసా !" అంటూ పెదవివిరిచాడు.

"అసలు నీకు యుద్ధానికి వెళ్ళాలనివుందా లేదా !" అడిగింది ఉత్తర.

" అబ్బా ! సమరోత్సాహం నాలో పొంగి పొర్లుతోంది. "

" అయితే బయలుదేరుమరి "

ఉత్తరుడు బృహన్నలను ప్రతిరోజూ చూస్తున్నా మరోసారి పరీక్షగా బృహన్నలను చూస్తూ ముఖం చిట్లించుకొని –

"ఇదిగో బృహన్నలా ! కౌరవ సైన్యం అంటే పెద్దది వుంటుంది. యుద్ధం అంటే నాట్యంలో చేతులు త్రిప్పినట్టుకాదు. అందులోనూ నాకు సారథ్యం చేయటం అంటే సామాన్య విషయంకాదు. నీకివన్నీ ఎందుకు చెబుతున్నానంటే నువ్వక్కడ భయపడతావేమోనని"

"మీరుండగా నాకేం భయం ! యువరాజా ! " అన్నాడు బృహన్నల

"ఆమాటకూడా నిజమేననుకో ! ఆ కౌరవులకు మనగురించి తెలియదు కాబోలు !

ఉత్తరకుమారుని శక్తి ఏమిటో చూపిస్తాను ! కౌరవ సేనను చెండాడ తాను. ఊచకోత కోస్తాను. రక్తపువాగులు సృష్టిస్తాను. బాణాలవర్షం



కురిపిస్తాను. కౌరవుల మీసాలుపీకి వాళ్ళముక్కుల్లో కుక్కేస్తాను ఉత్తరకుమారు డంటే ఏమిటో నిరూపిస్తాను. అని చెప్పి రథమెక్కి కూర్చున్నాడు.

ఉత్తరా ద్రౌపది మొదలైనవారందరూ వీరతిలకం దిద్ది హారతినిచ్చి రథాన్ని బయలుదేరదీయించారు. ఉత్తర దిశగా రథం దౌడుతీసింది. మహాసముద్రంలావున్న కౌరవసైన్యం అల్లంత దూరానవుండనగా రథం ఆపాడు బృహన్నల. ఉత్తరుడు కౌరవ సైన్యాన్ని చూస్తూ అన్నాడు.

" బృహన్నలా ! ఏమిటది ! "

" తెలియనట్లు అడుగుతున్నారేమిటి ! అదే కౌరవ సైన్యం "

"అంత పెద్దసైన్యంవుందేమిటి ! వీరందరితో నేనొక్కడినే యుద్ధం చేయాలన్నమాట ! అమ్మబాబోయ్ ! నావల్లకాదు ! రథాన్ని వెనక్కి తిప్పు ఇంటికెళదాం ! "

MOHANPUBLICATIONS.COM

" ఆలమందలను రక్షించవద్దా !"

" నీవెక్కడ దొరికావయ్యా నాకు ! ఆలమందలూవద్దు గోలమందలూ వద్దు ! కౌరవ సైన్యం అంటే ఇంతవుంటుందని నాకేం తెలుసు ! బుద్ధి తక్కువై వచ్చాను."

" ఆడవారి ముందు గొప్పలు చెప్పారు గదా "

" ఏదోపొరపాటైపోయింది. "

"యువరాజా ! యుద్ధానికొచ్చి వెనక్కితిరిగి పారిపోతే అందరూ నవ్వుతారు. ఏది ఏమైనా మీరు యుద్ధంచేసి తీరవలసిందే ! నేను మాత్రం రథాన్ని వెనక్కి మరల్చటం కల్ల ! " అంటూ గుర్రాలను అదిలించాడు బృహన్నల. ఉత్తరుడు ఇకలాభంలేదనుకొని రథంమీదనుండి క్రిందకుదూకి పరుగులంకించుకొన్నాడు. బృహన్నల రథం నిలిపి పరుగెత్తుతున్న ఉత్తరుడ్ని ఆపి " నీవు యుద్ధం చేయవద్దు నేను చేస్తాను " అన్నాడు.

" ఏమిటీ ! నువ్వు యుద్ధం చేస్తావా ! "

" అవును యువరాజా ! "

" చేయటానికి ఇదేమన్నా నాట్యం అనుకొన్నావా ! "

" అనవసరమైన వాచాలాన్ని ఆపి బుద్ధిగా నావెంటరా ! " అంటూ కళ్ళెర్రచేశాడు బృహన్నల. ఉత్తరకుమారుని చేయి పట్టుకొని బరబరాలాక్కెళ్ళి రథంలో కూర్చోపెట్టి తమ ఆయుధాలను దాచిపెట్టిన జమ్మిచెట్టువద్దకు తీసుకెళ్ళాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ఉత్తర కుమారా ! ఈ జమ్మి చెట్టుమీద పాండవులు దాచుకొన్న ఆయుధాలున్నాయి.వాటిని క్రిందకు దింపు. " అన్నాడు బృహన్నల.

" పాండవుల ఆయుధాలు ఇక్కడున్నట్లు నీకెలా తెలుసు ? "

" నేను అర్జునుడ్ని "

" నేనెంత అమాయకుడినైనా ! నీవనుకున్నంత పిచ్చివాడ్నికాదు ! నువ్వేదో అర్జునుని సారథివంటే ఒప్పుకొన్నానుగానీ నేనే అర్జునుడ్ని అంటే ఒప్పుకోవటానికి నేనేమి పసివాడ్ని కాదు"

" మాటలుమాని చెట్టెక్కి ఆయుధాలు దించు ! "

" నీమీద నాకు నమ్మకం కలగటంలేదు బృహన్నలా ! అర్జునునికి పది పేర్లున్నాయి. అవేమిటో చెప్పు చూద్దాం ! " అడిగాడు ఉత్తరుడు.

" అర్జున - ఫల్గుణ - పార్థ - కిరీటి - శ్వేతవాహన - బీభత్స - విజయ-జిష్ణ-ధనుంజయ -సవ్యసాచి ఈ పదిపేర్లు అర్జునునివే కదూ!"

"అవునవును నీమీద నాకిపుడు నమ్మకం కుదిరింది ! "

ఉత్తరుడు శమీవృక్షం ఎక్కి అర్జునునిగాండీవ ధనువునీ అక్షయతూణీ రాల్నీ తీసుకొచ్చి ఇచ్చాడు. అర్జునుడు గాండీవం చేతధరించగానే పేడిరూపం పోయింది. సర్వాభరణ భూషితమైన నిజరూపం సిద్ధించింది. ఉత్తరుడు అర్జునుని కాళ్ళకు సాగిల పడ్డాడు. అర్జునుడ్ని రథమెక్కించుకొని తాను సారథియై రథం నడుపుతూ కౌరవ సేనదిశగా రథాన్ని దూకించాడు. అర్జునుడు దేవదత్త శంఖాన్ని ఊదాడు. దేవదత్త శంఖ శబ్దానికి ఆకాశం ఉరిమింది. కౌరవ సైనికుల చేతిలోని ఆయుధాలు జారి క్రిందపడ్డాయి.

అర్జునుడూ కౌరవ సేనకు అల్లంతదూరంలోనే రథాన్ని నిలిపి భీష్మ పితామహునికీ ద్రోణ కృపాచార్య గురువులకూ నమస్కార బాణాలు వేశాడు.పదమూడు సంవత్సరాలతరువాత కనిపించిన అర్జునుడ్ని చూచి భీష్మ ద్రోణ కృపులు ఎంతో సంతోషపడ్డారు.

అర్జునుడు కనబడటంతోనే దుర్యోధనుడు పొంగిపోతూ భీష్మ ద్రోణు లతో అన్నాడు.

"అజ్ఞాతవాసకాలం ఇంకా ముగియకముందే అర్జునుడు మనముందు కొచ్చాడు. నియమభంగం జరిగింది. ఆనాటి ద్యూత నియమ ప్రకారం అజ్ఞాతవాస భంగం జరిగితేమరలా పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం చేయాలి " కౌరవులు మహదానంద పడిపోతున్నారు.



" దుర్యోధనా ! పాండవులకు నియమభంగం జరుగలేదు. అజ్ఞాతవాసం నిన్నటితోనే వారికి ముగిసి పోయింది." అన్నాడు భీష్ముడు.

"లేదు పితామహా ! పన్నెండు సంవత్సరాల పదకొండు నెలలు మాత్రం అయ్యింది. ఇంకా ఒక్క మాసం గడువుంది" అన్నాడు దుర్యోధనుడు.

"నీ లెక్క తప్పు దుర్యోధనా ! పాండవులు ద్యూతనియమం మొదలు పెట్టి నిన్నటికి నూటయాభై ఆరు నెలలు పూర్తి అయ్యాయి ! పన్నెండు సంవత్సరాల వనవాసంలో రెండవ సంవత్సరంలో ఒక అధిక మాసం వచ్చింది. కాబట్టి పాండవుల అరణ్య అజ్ఞాతవాస కాలం ముగిసి పోయింది" అన్నాడు భీష్ముడు.

"పాండవులెప్పుడూ ధర్మం తప్పరు దుర్యోధనా ! పితామహ భీష్ముల వారు చెప్పింది నిజం ! " అన్నాడు ద్రోణాచార్యుడు.

ద్రోణుని పాండవ ప్రశంసకు మండిపడ్డాడు కర్ణుడు. " దుర్యోధనుని కూడు తింటున్నామన్న కృతజ్ఞత కూడాలేదు." అంటూ ద్రోణునితో గొడవ పడ్డాడు.

అర్జునుడు కౌరవసేనమీద బాణవర్షంకురిపించాడు. కానీ యుద్ధంచేసే మనస్సు లేదు అర్జునునికి. ఎందుకంటే దుర్యోధనాదులు ఆలమందలకు మధ్యలోవున్నారు. గోవులకు ముందుభాగాన భీష్మ ద్రోణ కృపులున్నారు. ఏ కారణంగానైనా బాణాలు గోవులకు తగులుతాయని గోహత్య మహాపాప మని సందేహించాడు అర్జునుడు. గోవులకు వెనుకవైపుగా వెళ్ళి రథాన్ని మరల్చి దేవదత్త శంఖాన్ని ఊపిరి బిగబట్టి గట్టిగా ఊదాడు. ఆ శబ్దానికి ఆవులన్నీ తోకలెత్తుకొని బెదరిపోతూ విరాటనగరంవైపు పరుగుతీశాయి.

గోవులు మరలిన తరువాత అర్జునుడుతానొక్కడే అందరి వీరులతో యుద్ధం చేశాడు. రెండు చేతులతోనూ బాణాలు సంధిస్తూ వనవాస కాలంలో తాను నేర్చిన సాధననూ గురి నేర్పునీ తాను సాధించుకొన్న వివిధ అస్త్రాల అద్భుతాల్ని గురువులకూ కౌరవులకూ రుచిచూపించాడు. ఇక యుద్ధం చాలని దేవవరప్రసాదితమైన సమ్మోహన అస్త్రాన్ని సంధించి అందరూ మూర్ఛబోయేటట్లు చేశాడు. భీష్ముడు తప్ప మిగిలినవారందరూ సైన్య సమేతంగా సమ్మోహన ప్రభావానికి తలలువాల్చి మూర్ఛపోయారు. ఉత్తరుడు నిరుత్తరుడై అర్జునుని శౌర్యశక్తికి పొంగిపోతూ నమస్కరించాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"పాండవ మధ్యమా ! నాదొక చిన్న కోరిక ! నేను యుద్ధానికి వచ్చేటపుడు మా చెల్లెలు ఉత్తరకుమారి బొమ్మ పొత్తిళ్ళకోసం శత్రురాజుల తలపాగాలు తీసుకొని రమ్మని కోరింది. అందరూ మూర్ఛలో మునిగి వున్నారు కాబట్టి నేవెళ్ళి తలపాగాలు కోసుకొని రానా!" అడిగాడు ఉత్తరుడు.

"సరే! వెళ్ళి తీసుకొని రా! అదిగో అటు చూడు తెల్లని గడ్డం మీసాలు జుట్టువుండి తెల్లని వస్త్రాలు కట్టుకొనివున్న ఆ ముసలాయన భీష్ములవారు. ఆయన దగ్గరకు వెళ్ళకు. ఈ అస్త్ర ప్రభావం ఆయనగారిమీద అంతగా పనిచేయదు. భీష్ములవారి ప్రక్కగా తెల్లని వస్త్రాలు ధరించిన మరిద్దరున్నారు. చూచావా ! వారు ద్రోణుడూ కృపుడూ అన్నమాట ! ఆ వైపుగా పసుపుపచ్చని వస్త్రాలు ధరించినివాడు కర్ణుడు. కర్ణుని ప్రక్కనే అతి నీలివస్త్రాలు ధరించిన వాడు దుర్యోధనుడు. అతని ప్రక్కనే తెలినీలి వస్త్రాలు కట్టుకొని వున్నతను అశ్వత్థామ. ఎర్రని వస్త్రాలు కట్టుకొని పడివున్నవాడు దుశ్శాసనుడు. తెలిసిందిగదూ! ఇక వెళ్ళు!" అని అనుమతించాడు అర్జునుడు.

MOHANPUBLICATIONS.COM

ఉత్తరుడు వెళ్ళి భీష్ములవారుతప్ప కౌరవ వీరులందరి తలపాగాలు ఉపవస్త్రాలు వజ్రాల హారాలు తీసుకొన్నాడు. ద్రోణ కృప అశ్వత్థామలు తలపాగాలు ధరించరుగదా గోవులను మరలించుకొచ్చి గోపాలురకు అప్ప గించి వాళ్ళందరి భయాన్ని పోగొట్టాడు అర్జునుడు. దారిలో జమ్మిచెట్టు వద్ద రథం నిలిపి గాండీవాన్ని అక్షయ తూణీరాలను ఎప్పటిలాగే జమ్మి చెట్టుమీద భద్రంచేయించాడు. తాను అర్జునుడనని ఎవరికీ చెప్పవద్దని ఉత్తరుడ్ని కోరుతూ మరలా బృహన్నల వేషం ధరించి సారథి స్థానంలో కూర్చున్నాడు. ఉత్తర గోగ్రహణ విజయ వార్తను విరాటనగరానికి తెలియ పర్చమని ఒక అశ్వకుడ్ని పంపించారు.

"అర్జునా ! యుద్ధంచేసింది నీవు ! ఈ విజయం నీది ! అజ్ఞాతవాసం గడువు తీరిందిగదా! మరలా పాతవేషమెందుకు. ! పాండవులు మా అంతః పురంలో వున్నారని తెలిస్తే మా తండ్రి విరాటరాజు చాలా సంతోషి స్తాడు."

"నిజమేగానీ అన్నగారైన యుధిష్ఠిరులవారి అనుమతి లేకుండా నేను అర్జునుడని తెలియకూడదు. నీవు కూడా ఈ రహస్యాన్ని బయటపెట్ట కూడదు సుమా ! "

విరాటరాజు దక్షిణ గోగ్రహణంలో సుశర్మను ఓడించి విరాట నగరాన్ని ప్రవేశించగానే కౌరవులు ఉత్తర గోగ్రహణం చేశారని తెలిసింది.



గోరక్షణకు బృహన్నలను సారథిగా తీసుకొని ఉత్తరకుమారుడు యుద్ధానికి వెళ్ళాడని తెలియగానే కుప్పకూలిపోయాడు విరాటరాజు. "భీష్మ ద్రోణ కర్ణ దుర్యోధ నాధులతో ఉత్తరుడు యుద్ధం చేయటమా! ఒక్కగానొక్క కొడుకు! ప్రాణ సమానంగా పెంచాను. అయ్యయ్యో! నావంశ జ్యోతి ఆరిపోయింది." అంటూ భోరుభోరున విలపించసాగాడు విరటుడు.

"విరాట రాజా ! మీరు అనవసరంగా భయపడుతున్నారు. బృహన్నల వుండగా ఉత్తరునికి ఏమీ భయంలేదు. విజయంతో తిరిగివస్తారు." అని ధర్మరాజు విరాటుని ఓదార్చుతున్న సమయంలోనే ఉత్తరుని విజయవార్త వచ్చింది.

అంతవరకూ దుఃఖంతో దంగుబడివున్న విరటుడు ఆనందంతో ఊగిపోయాడు. బహుమానాలు పంచాడు. విజయోత్సవాన్ని జరిపించమని మంత్రులకు ఆజ్ఞాపించాడు. అంతఃపురమంతా సందడి చేశాడు. ఉత్తరుని రాకను నిరీక్షిస్తూ కంకుభట్టుతో పాచికలాడుతూ కూర్చున్నాడు.

"చూచావా కంకుభట్టూ ! నా కుమారుడు ఉత్తరుడు సామాన్యవీరుడు కాదయ్యా! తానొక్కడే అంతమంది వీరుల్ని గెల్చి వస్తున్నాడు. ఉత్తరునివంటి అతిలోకవీరుడు మా వంశలోనే ఇక పుట్టబోడు ఏమంటావు !

" బృహన్నల తోడుగా వున్నాడుగదా మరి ! "

"ఏమిటయ్యా కంకుభట్టూ ! బృహన్నల గురించి గొప్పగా చెబు తున్నావు! ఆ పేడివాడు మా ఉత్తరునికి ఏమి సహాయ పడతాడు ! ఇందాకటి నుండి చూస్తున్నాను. ఆ బృహన్నలను పొగడుతున్నావేమిటి ! "

" అవును మహారాజా ! బృహన్నల మహా వీరుడు ! "

ధర్మరాజు బృహన్నలను పొగడటం చూచి రాజుకి వళ్ళుమండింది. చేతిలోనున్న పాచికలు తీసి కంకుని ముఖాన కొట్టాడు. దెబ్బ తగిలింది. రక్తంకారింది. కారుతున్న రక్తం క్రిందపడకుండా దోసిలిపట్టుకొన్నాడు ధర్మరాజు. దూరంగా ఉన్న ద్రౌపది అదిచూచి పరుగుపరుగున వచ్చి ధర్మజుని రక్తం క్రిందపడకుండా గిన్నెను పట్టింది.

విరాటరాజు ధర్మజునికి గాయంచేయటాన్ని భరించలేని ద్రౌపది కోపంతో కళ్ళెర్రచేయటం చూచిన ధర్మజుడు సైగలతోనే శాంతింపజేశాడు.

"మహారాజా ! కంకుభట్టు ఎవరనుకొంటున్నారు ! ధర్మమూర్తి అయిన ఈయన రక్తం నేలమీద పడితే మీ మత్స్యదేశం కరువు కాటకాలతో నాశనమై

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పోతుంది. హద్దులు మీరిన ఆవేశం అరిష్టాలకు మూలం" అంటూ తనచీర కొంగును చింపి ధర్మజుని తలకు కట్టింది.

అంతలోనే వచ్చాడు ఉత్తరుడు. వచ్చీరావటంతోనే కంకుభట్టుతలకు గాయంచూచి గాబరా పడిపోయాడు.

"భట్టుగారికి గాయం చేసింది ఎవరు? "

"నేనే ఉత్తర కుమారా ! బృహన్నల గురించి లేనిపోని గొప్పలు చెబుతుంటే కోపంతో పాచికలు విసిరాను. చిన్న దెబ్బతగిలింది. "

"కంకుభట్టుగారు చెప్పింది నిజం నాన్నగారూ ! "

"ఏమిటా నిజం ? "

"బృహన్నలే లేకుంటే నేను శవమైపోయుండేవాణ్ని ! ముందు కంకుభట్టువారికి క్షమాపణ చెప్పండి ! లేకపోతే నాకు కోపం వస్తుంది. "

విరాటరాజు కంకుభట్టుకి క్షమాపణలు చెప్పుకొన్నాడు.

"ఉత్తరకుమారా ! కురువీరుల్ని నీవొక్కడవే ఎలాగెలిచావు ? "

" కౌరవవీరులతో నేను యుద్ధంచేయటమా ! నేనే కాదు మీరుకూడా చేయలేరు. అసలు యుద్ధం చేసింది బృహన్నలవారి మిత్రుడు నాకు సహాయ పడి మన ఆలమందలను రక్షించాడు. భట్టుగారు చెప్పినట్లు బృహన్నల సామాన్యుడు కాదు."

"ఏది ఏమైనా నీవు క్షేమంగా తిరిగివచ్చావు ! "

ఆ రోజు మత్స్య దేశమంతా పండుగ చేసుకొన్నారు. అంతః పురమంతటా విందులు వినోదాలు జరిగాయి. ఉత్తరుడు తన చెల్లెలు ఉత్తరకుమారికి కౌరవుల రంగులతలపాగాల్ని హారాలను బహూకరించాడు.

మరుసటి రోజున పాండవులు శిరస్నానాలు చేసి ధవళ వస్త్రాలు ధరించి ద్రౌపదీ సహితంగా నిజరూపాలతో విరాటుని సభ ప్రవేశించి ధర్మరాజు రాజసింహాసనం మీద కూర్చున్నాడు. ద్రౌపది ధర్మజుని ప్రక్కనే కూర్చున్నది. అర్జున భీమ నకుల సహదేవులు ఇరువైపులా కూర్చుని వనవాస అజ్ఞాతవాస అనుభవాలను ముచ్చటించుకొంటున్నారు.

అంతలో విరాటరాజు ఉత్తరకుమారునితోపాటుగా వచ్చి పాండవుల్ని చూచాడు. సింహాసనంమీద కూర్చున్నది కంకుభట్టుగా భావించి -

"కంకుభట్టూ ! ఏమిటీ సాహసం ! రాజసింహాసనంమీద కూర్చోటానికి నీకు ఎంత ధైర్యం ! దిగుముందు ! "



"శాంతించండి మహారాజా ! ఈయన ఎవరనుకొంటున్నారు ? ఆడితప్పనివాడు, పలికి బొంకనివాడు, ధర్మదీక్షాపరుడు, నియమ సంయమధరుడు, సకల ప్రాణి సమవర్తి పుత్రుడు, శాంతి ప్రియుడు, సత్యనిర్మల మనస్కుడు, అపరధర్మావతారుడు, కురువంశ కీర్తిచంద్రుడు, పాండవాగ్రజుడైన యుధిష్ఠిర చక్రవర్తి " వివరించాడు అర్జునుడు.

పాండవులనూ ద్రౌపదిని గుర్తించాడు విరటుడు.

"పాండు పుత్రులారా ! జ్ఞాన శౌర్య విద్యా పరాక్రములైన మీరు ఇంతకాలం మా మందిరంలో అజ్ఞాతవేషంలో వున్నందుకు ఒకవంక ఆనందమూ మరోవంక బాధ కల్గుతున్నాయి. దేవతాపుత్రులైన మిమ్ములను పనివారలుగా వుంచుకొన్నందుకు నన్ను మన్నించండి. ధర్మరాజా! ఈ సింహాసనం మీరు దిగవలసిన పనిలేదు. ఈ రాజ్యం మీది. మేమందరమూ మీవారమే ! మీరు శాసించండి. మేం పాలిస్తాం ! మీరున్నచోట సస్యశామలంగా వుంటుందని విన్నాను. అందుకే మా రాజ్యం సుభిక్షంగావుంది."

మహారాణి సుధేష్ణ పాండవవృత్తాంతం తెలుసుకొని ద్రౌపదిని ఎంతగానో ఆదరించింది. ఇంతకాలం దాసిగా సేవలు చేయించుకొన్నం దుకు బాధపడింది.

ఉత్తరునికి చాలా ఆనందంగావుంది. పాండవులతో స్నేహం మాత్రమే కాదుబాంధవ్యాన్నికూడా కలుపుకోవాలని తండ్రితో ఆలోచించాడు. విరటుడు కూడా ఉత్తరుని ఆలోచనకు ఆనంద పడ్డాడు. వెంటనే పాండవుల దగ్గరుకు వచ్చి -

"ధర్మరాజా! నా ఏకైక కుమార్తెను మీ కురువంశానికి కోడల్ని చేయాలని మా అందరి కోరిక. " అన్నాడు విరటుడు వినయంగా.

అంగీకార సూచకంగా నవ్వాడు ధర్మజుడు.

"పాండవ మధ్యముడైన అర్జునునికి నా కుమార్తె ఉత్తరకుమారినిచ్చి వివాహం చేయాలని నా సంకల్పం ! "

విరటుని మాటకు ఉలిక్కిపడ్డాడు అర్జునుడు. అనంగీకారంగా ధర్మజుని వంక చూస్తూ "మహారాజా ! మీ కుమార్తె కురువంశానికి కోడలు కావాలని కోరుకోవటం ఆమోదయోగ్యమే ! కానీ ఉత్తరకుమారిని నేను వివాహమాడటంమాత్రం ఆమోద యోగ్యంకాదు. నేను ఆమెకు గురువును! గురుశిష్యుల సంబంధం పవిత్రమైనదిగా ఉండాలేగానీ కామ పూరితంకా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కూడదు. నా పుత్రుడు సుభద్రా తనయునకిచ్చి వివాహం జరిపించండి. మీకోరిక ప్రకారం కురువంశానికి కోడలుగా వస్తుంది." అన్నాడు అర్జునుడు.

అర్జునుని అభిప్రాయానికి అందరూ బాగుందంటూ తలలూపారు.

### ఉత్తరాభిమన్యుల వివాహం

అభిమన్యుడు శ్రీకృష్ణుని శిష్యత్వంలో అన్ని విద్యలతోనూ ఆరితేరాడు. శాస్త్ర పాండిత్యాన్ని యుద్ధనైపుణ్యతలను సంపాదించుకొన్నాడు. బలరామ కృష్ణుల నేతృత్వంలో పెరిగిన అభిమన్యుని గురించి చెప్పటం ఆకాశానికి నిచ్చెనవేయటంలాంటిదే.

ధర్మరాజు అభిమన్యుని వివాహ నిశ్చయం తెలుపుతూ వాసుదేవుని అనుమతిని కోరుతూ ద్వారకకు దూతను పంపించాడు. ధర్మజుని వర్తమానం అందుకొన్న బలరామకృష్ణులు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేశారు. సుభద్రాభిమన్యుల సమేతంగా మత్స్యదేశానికి బయలుదేరివచ్చారు.

ఉత్తర వివాహసంధర్భంగా మత్స్యదేశాన్ని వివిధవిన్యాసాలతో అలంకరించారు.నయనమనోహరంగా ఉత్తరాభిమన్యుల పెండ్లిజరిగింది. అందచందాలలో వధూవరులు ఎవరికెవరూ తక్కువకారు. సృష్టిలో ఇటు వంటి జంట సతీపతులుకావటం ఎవరూ ఎరుగని విషయంగా మత్స్యదేశం మారుమ్రోగింది.



# ఉద్యోగపర్వం

ద్యూతనియమ ప్రకారం వనవాసం అజ్ఞాతవాసం పూర్తిచేశారు పాండవులు. దుర్యోధనుడు పాండవుల అజ్ఞాతవాసం భంగమైనదని వాదిస్తున్నాడు. సర్వశాస్త్ర పండితుడైన భీష్ముడు దుర్యోధనుని పిలిపించి మాసవివరణ చెప్పి పాండవులు నియమం తప్పలేదని చెప్పినా దుర్యోధనుడు వినిపించుకోలేదు. ఉత్తరాభిమన్యుల వివాహానికి వచ్చిన యాదవ పాంచాల మత్స్య దేశబంధువులను అందరినీ సమావేశపరచాడు కృష్ణుడు.

"జూదనియమాన్ని అనుసరించి పాండవులు వనవాస అజ్ఞాతవాసాలను పూర్తి చేశారు. ఈ పదమూడు సంవత్సరాలలో వారెన్నికష్టనష్టాలు అనుభవించారో వారికే తెలుసు. ఇపుడు పాండవులకు ఇంద్రప్రస్థం లభించవలసివుంది. కానీ దుర్యోధనుడు వారి రాజ్యాన్ని వారికిస్తాడని నాకు నమ్మకంలేదు. అయినా ధర్మప్రకారం కౌరవుల దగ్గరకు రాయభారిని పంపి దుర్యోధనుని అంతరంగాన్ని తెలుసుకోవటం సముచితం. ఒకవేళ దుర్యోధనుడు రాజ్యభాగంఇవ్వటానికి అంగీకరించకపోతే మనమందరం పాండవులకు న్యాయం చేయటంకోసం యుద్ధానికైనా దిగవలసివస్తుందని భావిస్తున్నాను.మీరందరూ త్రికరణశుద్ధిగా పాండవులుకు అండదండలనందిస్తారని నమ్ముతున్నాను." అన్నాడు కృష్ణుడు.

కృష్ణుని మాటలకు అందరూ ఏకీభవించారు. సాత్యకి కౌరవులమీద మండిపడ్డాడు. బలరాముడు మాత్రం తటస్థంగా మాట్లాడాడు. ఎందుకంటే దుర్యోధనుడు బలరాముని ప్రియశిష్యుడుకావటంవల్లనేమో !

కృష్ణుని కోరికపై ద్రుపదుడు హస్తినాపురానికి తనతరుపున రాయభారిని పంపటానికి అంగీకరించాడు. కృష్ణుడు యాదవగణంతో ద్వారకకు వెళ్ళిపోయాడు.

విరాటరాజు తనరాజ్యంలోని మహానగరాలలో అగ్రగామి ఐన ఉపప్లావ్యనగరాన్ని పాండవులునివసించటానికి యోగ్యమైనదిగా నిర్ణయించి అక్కడి రాజభవనానికి ఒక శుభముహూర్తాన పాండవులను పంపించాడు.

పాండవులిపుడు ఉపప్లావ్యంలో వుంటున్నారు.

ద్రుపదుడు తన ఆస్థాన పురోహితుడ్ని పిలిపించి పాండవ నిమిత్తం పాంచాల రాజదూతగా హస్తినావతికి పంపాడు. యుద్ధం అనివార్యం అని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తెలిసినా శాంతిసంధానం ఉభయ శ్రేయస్కరం అన్న ఆలోచన ద్రుపదునికి ఉంది.

అటు కౌరవులూ, ఇటు పాండవులూ యుద్ధప్రయత్నాలు మొదలుపెట్టారు. మిత్రరాజులవద్దకు ఆంతరంగిక దూతల్ని పంపి మాటపుచ్చుకొంటున్నారు.

ఇదిలా వుండగా

ద్వారకా నగరానికి యాదవుల సహాయంకోసం హస్తినాపురంనుండి దుర్యోధనుడు ఉపప్లావ్యంనుండి అర్జునుడు వచ్చారు. వీరిద్దరి రాక పసిగట్టిన కృష్ణుడు శయనమందిరంలో దొంగనిద్రను నటిస్తూ పడుకొన్నాడు. ముందుగా వచ్చిన దుర్యోధనుడు కృష్ణుని శిరోభాగానవున్న ఉన్నతాసనంమీద కూర్చున్నాడు. దుర్యోధనుడు వచ్చిన కొన్ని నిమిషాలకేఅర్జునుడు కూడా వచ్చాడు. కృష్ణుని పాదాలవద్ద వినమ్రంగా కూర్చున్నాడు.

MOHANPUBLICATIONS.COM

కృష్ణుడు కపట నిద్రనుండి లేస్తూనే కాళ్ళవద్ద కూర్చున్న అర్జునుడ్ని చూస్తూ " బావా అర్జునా ! ఎపుడు వచ్చావు ! అందరూ క్షేమమేనా ! మా అల్లుడు అభిమన్యుడు ఎలావున్నాడు ! " అంటూ కుశల ప్రశ్నలు వేస్తూనే అటు ప్రక్క దర్పంగా కూర్చున్న దుర్యోధనుని చూచి " బావా దుర్యోధనా! నీవెపుడు వచ్చావు ? నేనిన్ను చూడనేలేదు ! కులవృద్ధులూ గురువృద్ధులూ క్షేమమేనా ! నీ మిత్రుడు కర్ణుడు కుశలమేనా ! మీ మామ శకుని ఎలావున్నాడు ! అతనంటే ఎందుకోగాని నాకు చెప్పలేని ప్రేమ బావా!" అంటూ కృష్ణుడు ఇద్దరి యోగక్షేమాలను విచారించాడు.

అతిథి సత్కారాలు ఉపహారాలు పూర్తి అయిన తరువాత దుర్యోధన అర్జునుల్ని ఆగమన కారణం ఏమిటని అడిగాడు వాసుదేవుడు.

దుర్యోధనుడు "బావా కురుపాండవయుద్ధం అనివార్యమని అభిప్రాయపడుతున్నాం. నీవు మా ఇరువురకూ బంధుమిత్రుడవు కాబట్టి నీ సహాయాన్ని అర్థించటానికి వచ్చాను. " అన్నాడు దుర్యోధనుని మాటలో అర్థింపుకన్నా అహంకారాన్నే గమనించాడు కృష్ణుడు.

" అర్జునా నీ విషయమేమిటి ? " తెలియనట్లుగా అడిగాడు కృష్ణుడు

" అన్నయ్య యుధిష్ఠిరుని పనుపున వచ్చాను బావా ! కురుపాండవ సంగ్రామం జరుగరాదని మా అన్నయ్య కోరుకొంటున్నాడు. ఒకవేళ యుద్ధమే తప్పనిసరిగనుక అయితే మీసహాయం మాకు అనివార్యమౌతుందని



తనమాటగా నీకు చేతులుజోడించి చెప్పమని నన్ను పంపించాడు " అంటూ చేతులు జోడించాడు అర్జునుడు.

"ఒకేసమయానికి మీరిద్దరూ వచ్చి నన్ను పెద్ద సందిగ్ధంలో పడవేశారు. ఒకరికి సహాయం చేసి మరొకరిని చిన్నబుచ్చి పంపించలేను గదా! " అంటూ ఆలోచన నటించాడు కృష్ణుడు.

"వసుదేవనందనా! ముందుగా వచ్చినది నేను.తరువాత వచ్చినవాడు అర్జునుడు. ప్రథమ ప్రాధాన్యత నాదే " అన్నాడు దుర్యోధనుడు

"నీ మాట నిజమేగానీ కౌరవాగ్రజా ! నేను ముందుగా చూచినది అర్జుననేగదా ! అంతేకాకుండా నాకింకొక సమస్యకూడా ఉన్నది బావా ! అదేమంటే-అర్జునుడు స్వయానా నా మేనత్త కొడుకు. మా చెల్లెలు సుభద్రకుభర్త. మా ఇంటి అల్లునిగా అతని ప్రాధాన్యతను తగ్గించరానిదికదా! ఇంకొక విషయంకూడా వుంది. నీవు సామ్రాట్టువి ! నీకు స్వయం నిర్ణయాధికారంవుంది. అర్జునుడు అన్నచాటువాడు. ఏనాడైనా నన్ను ధర్మరాజు నిష్ఠూరమాడే అవకాశవుంది. కాబట్టి అర్జునుడు నీకన్నా చిన్నవాడు గనుక అతనికి ఏ సహాయంకావాలో అడిగి తెలుసుకొన్న తరువాత మనిద్దరం కలిసి మాట్లాడుకొందాం." అన్నాడు కృష్ణుడు మార్మికంగా.

"కృష్ణా ! అర్థింపుకోసం వచ్చినవాడ్ని నేను ! ఆంక్షలు పెట్టలేనుగదా! నీకేది ధర్మమని తెలిస్తే ఆ విధంగా చేయి !

" సరే ! ఇద్దరూ జాగ్రత్తగా వినండి ! నాతో సమానమైన బలవంతులూ ధైర్యసాహస ప్రభుభక్తికలిగినవారు పదివేల యాదవయోధులున్నారు. వారికి నారాయణ సేన అనే పేరుఉంది. ఆ నారాయణ సేన ఒకవైపు ! నేను ఒక్కడను ఒకవైపు ! నేనుకావాలో పదివేల యోధులు కలిగిన నారాయణ సేన కావాలో మీరు నిర్ణయించుకొని కోరుకొనవచ్చు ! కానీ ఇక్కొడక ముఖ్య విషయం ఏమంటే, నేను ఆయుధాలు ధరించి యుద్ధం చెయ్యను. యుద్ధం చెయ్యమని నన్నెవ్వరూ ఏ పరిస్థితిలోనూ వత్తిడి చెయ్యకూడదు. ఆయుధం ధరించకుండా మాట సహాయం మాత్రం చేస్తుంటాను."

"బావా కృష్ణా ! కోరుకోమంటావా ! " అడిగాడు అర్జునుడు

"కోరుకో అర్జునా ! బాగా ఆలోచించి కోరుకో ! "

"బావా! జగన్నాటక సూత్రధారివైన నీవు నాతోపాటుగా నా రథంమీద వుండి నాకు నిర్దేశకుడవై నన్ను నడిపించుకృష్ణా ! మహావీరులైన ఆ నారా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



యణ సేన నాకొద్దు! నారాయణుడివైన నీవే నాకుచాలు" నమస్కరించాడు అర్జునుడు.

అర్జునుడు నారాయణ సేనను కోరుకొంటాడేమోనని కొట్టుమిట్టాడిన దుర్యోధనుడు హాయిగా ఊపిరి పీల్చుకొన్నాడు. ' ఆయుధం పట్టక యుద్ధం చేయక ఎవరిని ఉద్ధరిస్తాడో పాపం' అనుకొన్నాడు మనసులో !

"బావా ! ఇక చేసేదేమున్నది. నారాయణ సేనను స్వీకరిస్తున్నాను. మా గురుదేవులు బలరాములవారిని దర్శించి వస్తాను. నీ సహాయానికి కృతజ్ఞుడను." అంటూ ఆనందంగా వెళ్ళిపోయాడు దుర్యోధనుడు.

అవును ! అంతేమరి ! మూర్ఖులకు గరిటెడు ఆవుపాలకు బిందెడు గాడిదపాలకు ఉన్న వ్యత్యాసం తెలియదు మరి !

"మాధవా! మురారీ ! గోవిందా ! నేను ఆశించింది నాకు లభించింది. కపిధ్వజం పూన్చిన పురుషార్థసూచికమైన చతురాశ్వ రథసారథిగా నాకు గురునివై నిర్దేశకుడివై హితుడివై బంధుగుడివై నన్ను నడిపించు వాసుదేవా!" అన్నాడు అర్జునుడు.

"పార్థా ! నేనుండగా మీకెన్నడూ ఆపదరాదు రానివ్వను. " అంటూ అర్జునుడ్ని మమైకంగా కౌగలించుకొన్నాడు కృష్ణుడు. దుర్యోధనుడు గదా యుద్ధగురువైన బలరాముని దర్శించి పాదాభివందనంచేసి రానున్న కురు పాండవ సంగ్రామంగురించి తెలియచెప్పాడు. అర్జునుడు కృష్ణుని కోరు కోవటంకూడా చెబుతూ –

" గురుదేవా ! మీరు నా పక్షాన నాకు అండగావుండాలి "

" దురోధనా ! నా తమ్ముడు కృష్ణుడు పాండవపక్షంలోవుంటే నేను నాతమ్మునికి ప్రతిస్పర్థిగా కౌరవపక్షాన యుద్ధం చేయలేను. చిన్ననాటినుండి మేమిద్దరం ఒకేప్రాణంగా బ్రతికాం. ఒకేప్రాణంగానే మరణించాలని కూడా కోరుకొంటున్నవాడ్ని. నన్ను ఈ యుద్ధంలోకి లాగవద్దు. "

" గురువర్యా ! అంటే మీరు పాండవ పక్షం వహిస్తారా ! "

" నేనెవరి పక్షమూ వహించను. ఎప్పటినుండో నాకు తీర్థయాత్రలు చేయాలన్న కోరిక వుంది. ఈ యుద్ధముగిసేవరకు నేను తీర్థాలు సేవించివస్తాను."

బలరాముడు కౌరవపక్షాన యుద్ధంచేయకపోయినా పాండవపక్షాన చేయనందుకు దుర్యోధనుడు సంతోషపడ్డాడు.

MOHANPUBLICATIONS.COM



కృష్ణప్రవేశంతో పాండవులకు కొండంత శక్తి వచ్చినట్లయింది.

కృతవర్మ నారాయణ సైన్యంతో దుర్యోధన పక్షానికి చేరిపోయాడు.

## శల్యుడు

మద్రదేశపురాజు, మాద్రిదేవిసోదరుడు,నకులసహదేవుల మేనమామ అయిన శల్యుడు పాండవులకు సహాయపడాలని సైన్యసమేతంగా ఉపప్లావ్యానికి బయలుదేరాడు. ఈవిషయం తెలిసింది దుర్యోధనునికి. ఎలాగైనా శల్యుని మంచి చేసుకొని తనపక్షానికి త్రిప్పుకోవాలని ఉపాయం ఆలోచించాడు.

శల్యుడు మహామద్యపానప్రియుడు. మద్యంవుంటేచాలు ! ప్రపంచాన్నే మరచి పోతాడు. ఈ విషయమెరిగిన దుర్యోధనుడు తెలివిగా శల్యుడువస్తున్న దారిపొడవునా భోజనసదుపాయాలను, మద్యమాంసాదులను సమకూర్చి విశ్రమించటానికి గుడారాలు వేయించాడు. రకరకాల పిండివంటలు చేయించి విందులు సమకూర్చాడు. శల్యుడు ఈ సదుపాయాలు కల్గిస్తున్న వారెవరో తెలియక తికమక పడిపోయాడు. తరువాత తెలిసింది కౌరవాగ్రజుడైన దుర్యోధన చక్రవర్తి ఈ సదుపాయాలన్ని చేస్తున్నాడని ! సరిగ్గా అంతలోనే వచ్చాడు దుర్యోధనుడు. వస్తూనే శల్యునికి సాదరంగా నమస్కరించాడు. మద్యపు మత్తులోవున్న శల్యుడు దుర్యోధనుని ఆతిథ్యానికి పొంగిపోతూ "అల్లుడా! దుర్యోధనా ! నామీద నీకున్న భక్తికి నేనెంతో సంతోషిస్తున్నానోయ్! నీకు ఏంకావాలో కోరుకో ! కాదనకుండా ఇస్తాను ! మాటతప్పితే ఒట్టు !" అంటూ వాగ్దానం చేశాడు శల్యుడు.

" మామా ! నీకు పాండవులువేరు కౌరవులువేరూ కారు ! నేను నీ ఆశ్రయం కోరుకొంటున్నాను. నా సైన్యానికి దండనాయకుడివై కౌరవ మంత్రాంగాన్ని నడిపించ వలసిందిగా కోరుతున్నాను. ఇంతకాలానికి నీ శక్తి సామర్థ్యాలను కళ్ళారాచూచే భాగ్యం కల్గించుమాకు !" మత్తులో "తథాస్తు " అంటూ అభయమిచ్చాడు శల్యుడు.

మత్తుదిగిన తరువాత శల్యునికి తానెంతతప్పుచేశాడో తెలిసింది. జారిన మాటనూ విడచిన బాణాన్ని వెనక్కుతీసుకోవటం కుదరదుగదా ! జరిగినదానికి చింతించాడు శల్యుడు. ఇచ్చిన మాటప్రకారం తనసర్వ సైన్యాన్ని హస్తినాపురానికి పంపి మేనల్లుళ్ళను చూడటానికి ఉపప్లావ్యం బయలుదేరివెళ్ళాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



శల్యుని రాకను చారులవల్ల తెలుసుకొన్న ధర్మరాజు సోదరసమేతుడై మేనమామను సాదరంగా ఆహ్వానించాడు. పాండవులు పత్నీపుత్రసమేతంగా శల్యునికి పాదాభివందనం చేశారు. మద్యపు మత్తులో దుర్యోధనునికి ఇచ్చినవాగ్దానాన్ని చెప్పి కన్నీళ్ళు పెట్టుకొన్నాడు శల్యుడు. ఓదార్చాడు ధర్మరాజు.

"మామా ! ఇదెందుకు జరిగిందోకాని మనమంచికే జరిగివుంటుందని నేను భావిస్తున్నాను. "

" అదేమిటి ధర్మజా ! అలా అంటున్నావేమిటి ? "

" నీవు తలచుకొంటే ఏ పక్షానవున్నా మాకు సహాయం చేయవచ్చు"

" అదెలా సాధ్యం ధర్మజా !"

" అవును మామా ! మా తాత భీష్మునిగురించిగాని, మా గురువు ద్రోణాచార్యుల గురించిగానీ మాకంతగా భయంలేదు. సూతపుత్రుడు కర్ణుని గురించే నాకు భయంగా వుంటుంది. ఎలాగైనా అర్జునుని హతమార్చాలనే కృతనిశ్చయంతో వున్నాడువాడు. అందుకోసమే కొన్ని దివ్యాస్త్రాలనుకూడా సిద్ధం చేసుకొన్నాడట ! మన అర్జునునికి కృష్ణుడు సారథిగావుంటాడు. కృష్ణునితో సరిసమానంగా సారథ్యంచేయగల సామర్థ్యం నీకొక్కనికే వుంది. దుర్యోధనుడు నిన్ను కర్ణునికి సారథ్యం చేయమని కోరటం తథ్యం. కర్ణసారథ్యాన్ని నీవు అంగీకరించి నీమాటలతో కర్ణుని ఉత్సాహ శక్తిని చల్లబరచి మాకు సహాయపడాలి. " అంటూ శల్యుని రెండుచేతులూ పట్టుకొని దీనంగా అర్థించాడు.

"దుర్యోధనుడు నన్ను మత్తులోముంచి మోసంచేసి నాచేత మాటతీసుకొన్నాడు. మోసానికి మోసం చేయటం తప్పుకాదు. యుద్ధంలో కర్ణుడ్ని నిరుత్సాహపరచి అర్జునునిరక్షిస్తాను." అంటూ పాండవులకు మాట ఇచ్చాడు శల్యుడు. ఎంతోకాలంనుండి ధర్మజుని వేధిస్తున్న సమస్యకు శల్యునిరూపంలో తరుణోపాయం దొరికింది. మేనల్లుళ్ళవద్ద సెలవు తీసుకొని హస్తినాపురం ప్రయాణమైన శల్యునికి మరలా మరలా ఇచ్చిన మాటను గుర్తుచేశారు నకుల సహదేవులు.

ద్రుపద పురోహితుడైన కాశ్యపుని రాయభారం విఫలమయ్యింది. పాండవులు రణసిద్ధులౌతున్నారని తెలిసి కౌరవ ప్రముఖులు కలవరపడ్డారు ద్రుతరాష్ట్రునికి నిద్ర పట్టలేదు. ధర్మానికీ పుత్రప్రేమకీ మధ్య నలిగిపోయాడు.



చేది దేశపు శిశుపాలుని కొడుకు దృష్టకేతుడు-మగధదేశపు జరాసంధుని కొడుకు సహదేవుడు-పాండ్యదేశపు మలయధ్వజుడు - యాదవ దేశపు సాత్యకి కేకయదేశపు పర్వతరాజు - మత్స్యదేశపు విరాట ఉత్తరులు- పాంచాలదేశపు ద్రుపద దృష్టద్యుమ్నులు - తమతమ సైన్యాలతో వచ్చి పాండవపక్షాన చేరారు.

పాండవబలం ఏడు అక్షౌహిణులకు చేరుకొంది.

ఇక కౌరవ పక్షాన యాదవ దేశపు నారాయణ సైన్యంతో కృతవర్మ- కిరాత కాంచన సైన్యాలతో భగదత్తుడు - మద్రదేశపు శల్యుడు -కాంభోజ దేశపు సుదక్షిణుడు- సింధుదేశపు జయద్రదుడు - మాహిష్మతి దేశపు నీలుడు - అవంతి దేశపు విందాను విందులు - సౌవీర దేశపు రాజులు- గాంధార దేశపు వీరులు -భూరిశ్రవుడు - ఇంకా చిన్నచిన్న సామంత రాజులు వారివారి సైన్యాలతో కురుపక్షాన వచ్చి చేరారు.

కురు బలం మొత్తం పదకొండు అక్షౌహిణులకు చేరుకొంది.

ఒక అక్షౌహిణి అంటే -

ఇరవైఒక్కవేల ఎనిమిది వందల డెబ్బది రథాలు

ఇరవై ఒక్క వెయ్యి ఎనిమిది వందల డెబ్బది ఏనుగులు

ఐదువేల ఆరువందల పది గుర్రాలు

ఒకలక్షా తొమ్మిదివేల మూడువందల యాభైమంది సైనికులు

కలిసి ఒక అక్షౌహిణి సైన్యంగా పరిగణిస్తారు.

కురుపాండవ పక్షాల సైనికులబలం మొత్తంపద్దెనిమిది అక్షౌహిణులు.

## సంజయరాయబారం

కలతచెందిన దృతరాష్ట్రుడు భీష్మ ద్రోణ బాహ్లిక కృపులతో ఆలోచించి పాండవుల దగ్గరకు ఒక రాయబారిని పంపాలని ఆలోచించి విదురుని ద్వారా వాక్చతురుడైన సంజయుని పిలిపించాడు.

సంజయుడు వయోవృద్ధుడైన జ్ఞానవంతుడు! కురుపాండవుల గుణగణాలెరిగిన ప్రజ్ఞాశీలి ! ధర్మమర్మాలనెరిగిన మాటకారి ! మృదుభాషి! తారతమ్యాలెరిగిన వినయశీలి ! ఉపప్లావ్యంలో ఏం మాట్లాడాలో వివరంగా చెప్పి పంపించారు కౌరవపెద్దలు.

సంజయుడు ఉపప్లావ్యానికెళ్ళి మొదటగా శ్రీకృష్ణుని దర్శించి నమస్కరించి కుశలాన్ని అడిగాడు. తదనంతరం ద్రుపద, విరాట ధర్మజులను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కలుసుకొని అందరి యోగక్షేమాలను తెలుసుకొన్నాడు. ప్రొద్దుపోవటంవల్ల ఆరోజు విశ్రాంతి తీసుకొని మరుసటి దినం అందరినీ సమావేశ పరచి –

"వాసుదేవ,ద్రుపద,విరాటరాజులకు సంజయుని నమస్కారాలు ! ధర్మజాది పాండవేయులకు అభివందనలు ! కౌరవ చక్రవర్తి ధృతరాష్ట్రులవారి దూతగా వచ్చాను.నేను చెప్పబోయే సారాంశంలో తెలిసీ తెలియక ఏమైనా తప్పులు దొర్లితే మనసు నందుంచక నన్ను క్షమించవలసినదిగా కోరు తున్నాను."

"ధర్మరాజా ! నియమ నిష్ఠాపరులైన మీ సోదరులందరికీ ధృతరాష్ట్ర ప్రభువులు ఆశీస్సులను చెప్పమన్నారు. మీ క్షేమసమాచారాలను తెలుసుకోమని చెప్పారు. మీరందరూ క్షేమమే కదా ! "

"సంజయా ! పెద తండ్రి ధృతరాష్ట్రులవారి ఆశీస్సులున్నంతకాలం మా క్షేమానికి కొరవేమున్నది ! మా ముత్తాత బాహ్లికులవారు,మా తాత భీష్ములవారు, మా తండ్రి ధృతరాష్ట్రుడు, దుర్యోధనాది శతకౌరవులూ అందరూ క్షేమమేకదా ! అదిసరే ! మా తండ్రిగారి వర్తమానం ఏమిటో వివరించు" అన్నాడు ధర్మజుడు.

"ధర్మరాజా ! మీకు కల్గిన కష్టాలకు పెదనాన్నగారు చాలా బాధపడు తున్నారు. సోదరులైన కురుపాండవులు రాజ్యకాంక్షతో సమరం సాగించ బోతున్నారని తెలిసినమహారాజు నిద్రాహారాలకు దూరమై క్షోభపడుతున్నారు. ఎవరికీ ఏమీ చెప్పలేని నిస్సహాయతతో ఒంటరితనం అనుభవిస్తూ కన్నీరు మున్నీరుగా దుఃఖిస్తున్నారు."

"సంజయా ! ద్రుపదులవారి రాజపురోహితుని హస్తినాపురానికి రాయబారం పంపాను. విధిలేకనే రాజధర్మాన్ని అనుసరించి యుద్ధానికి సిద్ధమయ్యామేగాని మాకెన్నడూ యుద్ధంచేయాలన్న తలంపులేదు."

"పాండవాగ్రజా ! నీకు తెలియని ధర్మంలేదు. అందుకే అందరం నిన్ను ధర్మరాజు అని సంభోధిస్తున్నది. సత్య ధర్మ దయానిధివైన నీవు కురుపాండవ సంగ్రామ కారణంగా రక్తపుటేరులను పారించటం ధర్మమా! నీకు నేను చెప్పదగినవాడను కాదుగానీ కళంకరహితమైన కురువంశానికి ఈ దాయాది కలహం మాయని మచ్చ కాదా ! రాజ్యాకాంక్షకు రక్తపాతమే సరియైన మార్గమా ! ధర్మదాయకమైన మరొక మార్గమే లేదా ! మీరు తలుచుకొంటే ఈ ఆపద ఆగిపోదా ! ఇందరికి దుఃఖకారణమైన కురు



పాండవ సంగ్రామం నివారించగల శక్తి మీకు లేదా ! ఎందరో సిద్ధప్రసిద్ధులైన యోధానయోధులు పాలుపంచుకోబోతున్న ఈ యుద్ధం లోకకళ్యాణానికి ఆటంకంకాదా ! ధర్మజా !" తేనెలోపడ్డ ఈగను తీసినంత సూక్ష్మంగా చెప్పాడు సంజయుడు.

సంజయుని మాట తీరుకి,లౌక్యానికి ధర్మరాజు లోలోపలే అభినం దిస్తూ "సంజయా ! ఈ మహాయుద్ధానికి నేనే ముఖ్యకారణంమన్నట్లు మాట్లాడుతున్నావు. నాకోసం,నావల్లనే,రక్తపాతం జరుగబోతున్నదన్నట్లు చెబుతున్నావు. పాండురాజ పుత్రులు ఏ పరిస్థితిలోనూ ధర్మనియమం తప్పరన్న విషయం నీకు తెలియనిదా ! మేము ధర్మాన్నే నమ్ముకొన్నాం. కాబట్టే విషాన్నం తినిపించినా మౌనంవహించాం. లక్కఇంటిలో పెట్టి నిప్పుపెట్టబోయినా సహించాం. మాయాజూదమని తెలిసినా మాట్లాడలేక పోయాం. కట్టుకొన్న భార్యను వివస్త్రను చేయబోతున్నా చేతులు కట్టుకొని కూర్చున్నాం. వనవాసం అనుభవించినా, అజ్ఞాతవాసం చేసినా ఆనాడు ఏకచక్రపురంలో ఇంటింటికీ తిరిగి భిక్షమెత్తి బ్రతికినా ధర్మాన్ని మేము ఏనాడూ విస్మరించలేదు. అధికార లాలసగానీ అహంకారంగానీ మాకు లేవు. దుర్యోధనునిలోవున్న దుడుకుతనం మాలోనూవుంటే ఈ సరికి ధృతరాష్ట్రులవారికి పిండవేయటానికి కూడా ఒక్కడు మిగిలివుండేవాడు కాదు. సంజయా ! మాకు భుజబలం ఒక్కటే కాదు బుద్ధికూడా వుంది." అన్నాడు.

"ధర్మావతారమూర్తీ ! కోపగించకు నీలోని కోపాన్ని చూడగల శక్తి నాకులేదు. దయచేసి శాంతించండి." అంటూ నమస్కరించాడు సంజ యుడు.

"పితృసమానుడివి. రాయభారివి. నీమీద మాకు కోపమేమిటి సంజయా! మా శ్రేయోభిలాషి, మా ఆత్మ బంధువు, మేమెరిగిన మా దేవుడు వాసుదేవుడు ఏం చెబుతాడో దానికి మేమందరం బద్ధులం." అంటూ ధర్మరాజు కృష్ణుని వంక అభిప్రాయాభిలాషిగా చూచాడు.

కృష్ణుడు ఏం చెబుతాడోనని కుతూహలంగావున్నారందరూ

"ధర్మజునికి నామీదవున్న అభిమానానికి సంతోషిస్తున్నాను. రక్తసం బంధీకులైన దాయాదుల మధ్య మరొకరు ప్రవేశించటం మర్యాదకాదు. కానీ చెప్పక తప్పదన్న భావంతో చెబుతున్నాను. సంజయా ! నీవెరుగనిది

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నీకు తెలియనిది ఏముంది ? దాయాది మత్సరంతో కౌరవులు ఏం చేసినా చెల్లిపోవచ్చునేమోగాని కులకాంతను సమస్తజనమధ్యమంగా నిండు కొలువులో బట్టలూడ్పించటం ఎంతవారికీసమర్థనీయం కాదు. ఈ బంధుత్వ పరంపర ఆనాడు ఎక్కడికి పోయింది ! బాహ్లిక, భీష్మ, విదుర, ధృత రాష్ట్రాదులు ఎందుకు వారించలేక పోయారు. రాయబారీ ! మీ మహారాజుకి ఈ నాడు గుర్తొచ్చిన రక్తపాశం ఆనాడు మరచిపోయాడెందుకని ? దూతనియమం ఏమిటి ? వనవాస అజ్ఞాతవాసానంతరం పాండవులరాజ్యం పాండవులకివ్వాలనిగదా ! మరెందుకు దుర్యోధనుడు నిరాకరిస్తున్నాడు ? అసలు పాండవుల గురించి ఏమను కొంటున్నారయ్యా మీరందరూ ! మంచితనాన్ని చేతగాని తనంగా భావిస్తున్న కౌరవులకు యుద్ధమే గుణపాఠమని ఇక్కడున్న వీరులంతా విశ్వసిస్తున్నారని మీ రాజుకి చెప్పు " నిష్కర్షగా, నిర్మొహమాటంగా, తెగేసి చెప్పాడు కృష్ణుడు.

సంజయుడు అందరివద్దా సెలవు తీసుకొని హస్తినకు వెళ్ళిపోయాడు.

హస్తినకు వెళ్ళగానే ధృతరాష్ట్రుని కలుసుకొన్న సంజయుడు సూక్ష్మంగా రాయబార ఫలితం విన్నవించి మార్గాయాసంగా వున్నదని చెప్పి మరునాటి రాజసభకు రాగలనని వెళ్ళిపోయాడు. నాటి రాత్రి ధృత రాష్ట్రుడు నిద్రపోలేదు.

మరుసటి రోజున సంజయ రాయబార ఫలితం వినటానికి సభ చేయబడింది. అందరూ సభకొచ్చారు. సంజయుడు ధర్మరాజు అభిప్రాయాన్నీ ,కృష్ణ సందేశాన్నీ సభకు వివరించాడు. అందరికీ యుద్ధం అనివార్యమని తోచింది. భీష్మాదులు పాండవుల రాజ్యం పాండవులకివ్వమని ధృతరాష్ట్రునికి నచ్చచెప్పారు. కర్ణునికి భీష్మాదుల ప్రభోదం నచ్చలేదు.

"మిత్రమా దుర్యోధనా ! భీష్మ,విదుర,సంజయాదులు పాండవుల పరాక్రమాన్ని ఒకింతకు నూరింతలుచేసి చెబుతున్నారు. న్యాయ శాస్త్రాను సారం పన్నెండు సవంత్సరాల కాలం ఎవరైనా తమ ఆస్తులపై అధికారం వదులుకొంటే వారికి ఆ ఆస్తులమీద అధికారంవుండదు. ఈ న్యాయశాస్త్ర పాఠం ఎంతటి సామాన్యులకైనా తెలిసినదే. ఈప్రకారంగాపాండవులకు వారి రాజ్యంపై అధికారంఏనాడో పోయింది. ఈ విషయం సర్వశాస్త్రవిజ్ఞాన విదుడైన భీష్మునకు తెలియనిదికాదు. దుర్యోధనా! నీ ఆత్మధైర్యాన్ని నేలమట్టం చేయాలనిసంకల్పించుకొన్నారందరూ. నీవేమీ భయపడకు.కురుపరాక్రమం

MOHANPUBLICATIONS.COM



మీదనీకు అనుమానంకల్గితే చెప్పు ! నీనొక్కడనే వెళ్ళిపాండవులను మట్టి కరిపిస్తాను." అన్నాడు కర్ణుడు.

కర్ణుని మాటలకు భీష్ముడు కళ్ళెర్రచేశాడు.

"రాధేయా ! నీ ప్రగల్బాలు చాలించు ! నీ పరాక్రమం ఎవరికి తెలియదని గొప్పలు చెబుతున్నావు. ఆనాడు ద్వైతవనంలో చిత్రరథుడు దుర్యోధనుని బంధించి తీసుకెళు తున్నప్పుడు ఎక్కడ దాచావు నీ ప్రతాపాన్ని! ఉత్తర గోగ్రహణంలో నీవెంతటి శక్తివంతుడవో నేను కళ్ళారా చూచాను. ఇది మా కుటుంబ విషయం. నీవు అనవసర పాత్ర పోషించ నక్కర్లేదు. నీవేమిటో నీ శక్తియేమిటో నాకు తెలుసు ! స్థానమెరిగి మసలటం నేర్చుకో! నీ ఒక్కడి భుజబలంమీదనే ఈయుద్ధం నడవబోవటంలేదు." అంటూ భీష్ముడు కర్ణుని సభాముఖంగా గద్దించాడు.

భీష్ముని మాటలకు నొచ్చుకొన్నాడు కర్ణుడు. నిండు సభలో తనను అవమానించటం సహించలేకపోయాడు. " భీష్మాచార్యా ! ప్రతి విషయం లోనూ నన్ను అవమానించి మాట్లాడటం మీకు అలవాటైపోయింది. మీలాగ తిన్నఇంటివాసాలు లెక్కపెట్టటం నాకు చేతకాదు. నాకారణంగానే మీ కురుపాండవులకు యుద్ధంజరుగబోతున్నట్లుగా వుంది. నీ మాటలు నాకు సిగ్గుకల్గిస్తున్నాయి బాధనూ కల్గిస్తున్నాయి."

"వీరాధి వీరులు నిండిన ఈ మహాసభలో ప్రతిజ్ఞ చేస్తున్నాను. 'నీవు బ్రతికివున్నంతకాలం నీచేత ధనుస్సు వున్నంతకాలం నేను యుద్ధరంగాని కొచ్చి యుద్ధం చేయను' నేను అసమర్థుడనంటున్నావుగదా ! నా అవసరాన్ని దుర్యోధనునికి కల్గించకుండా యుద్ధం నడిపించండి చూద్దాం!" అంటూ పొగలుకక్కుతున్న కోపంతో రుసరుసలాడుతూ విసవిసా వెళ్ళి పోయాడు కర్ణుడు.

కర్ణుని నిర్గమనంతో సభ ముగిసిపోయింది. కౌరవేయులందరూ ఈ అనిరీక్షిత ఘటనకు ఎంతగానో బాధపడ్డారు. దుర్యోధనుడు చింతాక్రాంతు డయ్యాడు. అంతేమరి ! ఆవేశం ఒక్కోసారి ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. కర్ణ భీష్ములు కలిసివుంటే కురుక్షేత్ర యుద్ధం అన్నిరోజులు జరిగివుండేది కాదేమో ! పాండవులు పరాజితులయ్యేవారేమో ! ఎవరికి తెలుసు ! ఎవరు చెప్పగలరు ! ఇది దుర్యోధనునికి తగిలిన మొదటి దెబ్బ.

కర్ణుడు యుద్ధరంగంనుండి దూరమైపోయాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## శత కౌరవుల పేర్లు

దుర్యోధన - దుశ్శాసన - దుస్సహ - దుశ్శల- జలసంధ - సమ-సహ - వింద - అనువింద - దుర్దర్ష - సుభాహు - దుష్టదర్షణ - దుర్మర్షణ - దుర్ముఖ - దుష్కర్ణ వివింశతు - వికర్ణ - శల - సత్య - సులోచన - చిత్ర - ఉపచిత్ర - చిత్రాక్ష - చారుచిత్ర - దుర్మద - దుర్విగహ - వివిత్సు - వికటానన - ఊర్ణనాభ - సునాభ - నంద ఉపనంద - చిత్రబాణ - చిత్రవర్మ - సువర్మ - దుర్విలోచన - అయోబాహు మహాబాహు - చిత్రాంగ - చిత్రకుండల - భీమవేగ - భీమబల - బలాక - బలవర్ధన ఉగ్రాయుధ - సుషేణ - కుండోదర - మహోదర - చిత్రాయుధ - నిశంగి -పాశ వృందారక - ధృడవర్మ - ధృడక్షత్ర - సోమకీర్తి - అనూదర - ధృడసంధ - జరాసంధ సత్యసంధ - సదస్సువ-ఉగ్రశ్రవసు - ఉగ్రసేన - సేనాని - దుష్టరాజయ - అపరాజిత పండిత-విశాలాక్ష - దురాధర - ధృఢహస్త - సుహస్త - వాతవేగ - సువర్చస - ఆదిత్యకేతు - బహువాసి - నాగదంత - అగ్రయాయి - కవచ - క్రధన-దండి దండాధర - ధనుగ్రహ - ఉగ్రరథ - భీమరథ - వీరబాహు - ఆలోలుప - అభయ రౌద్రకర్మ - ధృఢరథ - అనాదృష్ట - కుండభేధి - విరావి - ప్రమద - ప్రమాది - దీర్ఘలోమ - దీర్ఘబాహు - వృఢోరువ - కనకధ్వజ - కుండాసు - విరసుజ

వీరే కాక వైశ్య స్త్రీయందు జన్మించిన 'యుయుత్సు' అనే మరొక పుత్రు డున్నాడు.

దుశ్శల అనే కూతురు వుంది.

## శ్రీకృష్ణ రాయబారం

సంజయుడు వచ్చివెళ్ళిన తరువాత ధర్మజునిలో అంతర్గత కలకలం జరిగింది. వృధా రక్తపాతం జరుగనున్నదేమోనని బాధపడ్డాడు. దుర్యోధనుని మొండితనంవల్లనేయుద్ధం జరిగినా, ఎంతోకొంత తానుగూడా కారణమేనన్న ఆత్మ సంస్కారం ధర్మజుని కుదిపివేస్తున్నది. లక్షలాది వీరులు ఈ దాయాదుల కలహకారణంగాబలికాబోతున్నారన్న విషయం తలచుకొని దిగులు పడ్డాడు. ఈ రక్తాన్నాన్ని తినటం ఎలాగో తెలియక తికమక పడిపోయాడు.

శ్రీకృష్ణుడిని సోదరులనూ పాంచాలిని పిలిచి ఆంతరంగిక సమావేశం చేశాడు. "వాసుదేవా! సంజయుని మాటలు పదే పదే గుర్తుకొచ్చి నన్ను



నిలువనీయటంలేదు. ఎందుకో నన్ను నేను సరిపెట్టుకోలేక పోతున్నాను. జయాపజయాలు ఎవరివైనా రక్తపాతం తప్పదుగదా! నందనందనా! నాకు నిద్రరావటంలేదు. నామనస్సు నిలువ నీయటంలేదు. అందుకు నేనొక మార్గం ఆలోచించాను. కొంత సేపు మీరందరూ క్షాత్రధర్మం మరచి నా మాటను ఆలకించవలసిందిగా కోరుతున్నాను."

"నీ మనోగతం ఏమిటో చెప్పు ధర్మజా ! మేమందరం నీ ఆజ్ఞాను వర్తులమేగదా! నిస్సందేహంగా చెప్పు " అన్నాడు కృష్ణుడు.

" కృష్ణా ! నీవొకసారి హస్తినాపురానికెళ్ళిరావాలి "

" ఎందుకు ధర్మజా ! "

" చివరిసారిగా నీవు సంధి ప్రయత్నం చేయాలి. "

" సంధి ప్రయత్నమా ! ఏమని ? "

"న్యాయంగా మాకు రావల్సిన రాజ్యభాగాన్ని మాకివ్వటానికి దుర్యోధనుడు అంగీకరించటంలేదు. కురుపెద్దలందరూ దుర్యోధన దురా గతాన్ని మౌనంగా మన్నించటంవల్లనే మనం యుద్ధానికి సిద్ధమయ్యామన్న విషయాన్ని లోకానికి తెలియచెప్పాలి. రక్తపాతం సృష్టించటం పాండవుల అభిమతం కాదని కురువృదులందరికీ తెలియ చేయాలి. కృష్ణా! మా కారణం గానే ఈ భూమి రక్తసిక్తమవుతున్నదని రాజలోకం భావిస్తున్నట్లయితే ఈ యుద్ధం మాకొద్దు ! మా రాజ్యం మాకివ్వకపోయినా కనీసం మా ఐదుగురు సోదరులకు ఐదుపట్టణాలు ఇచ్చినా చాలని మా పెదతండ్రి ధృతరాష్ట్రునితో సర్వసమక్షంగా చెప్పి రా! వాసుదేవా! ఈ యుద్ధాన్ని నివారించు. ఈ జననాశనాన్ని నిలిపించు." అంటూ ధర్మరాజు చేయెత్తి నమస్కరిస్తూ విచలిత మనస్కుడై అన్నాడు.

"ధర్మజా ! నీ మనోగతం నాకర్థమైంది. ఐదుగురికీ ఐదూళ్ళు ఇచ్చినా చాలని నీవంటున్నావు. దీనికి కూడా దుర్యోధనుడు అంగీకరించకడని నేననుకొంటున్నాను." అన్నాడు కృష్ణుడు.

"దేవదేవుడవైన నీమాటలుకూడా దుర్యోధనుడు పెడచెవిన పెడితే క్షత్రియోచిత మైన యుధ్ధానికి భీష్మ ద్రోణాది పెద్దల అనుమతి తీసుకొని రా ! ఈకార్యం నీవల్ల మాత్రమే సాధ్యమని నా నమ్మకం" అంటూ చేతులు జోడించి నమస్కరించాడు ధర్మరాజు.

"నీఅభిమత ప్రకారమే రేపటి ఉదయం బయలుదేరి హస్తినకు వెళతాను. ఏ విధంగానూ సంధి పొసగదనే నానమ్మకం. కాబట్టి మన వీరులలో సమరోత్సాహం తగ్గకుండా చూడు."

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రాయబార నిమిత్తం హస్తినాపురికి వెళుతున్న కృష్ణునికి భీమార్జున నకుల సహదేవులు తమతమ మనోగతాలను వివరించారు. యుద్ధం అనివార్యమని సర్వ సన్నద్ధతలు చేసుకొని సైనికిబలాన్ని సమీకరించి యుద్ధ ముహూర్తానికి ఎదురు చూస్తున్న ఈ సమయంలో ధర్మరాజు సంధి పేరెత్తటం ద్రౌపదికి ఏ మాత్రమూ నచ్చలేదు. క్షాత్రధర్మం మరచి ఆత్మాభి మానం విడచి ఐదూళ్ళనైనా ఇవ్వమని ప్రాధేయ పడటంలో ఔచిత్యమేమిటో ఆమెకు తెలియరాలేదు. ధర్మజుని అభినందించాలో అభిశంసించాలో అర్థంకావటం లేదు ద్రౌపదికి.

"అన్నయ్యా ! సంధి ప్రయత్నానికి హస్తినాపురం వెళ్లబోతున్న నీకు నేను కూడా నా మనసులోని మాట చెప్పుకోవాలనివుంది. చెప్పమంటావా!"

"అసలు చెప్పవలసినదానివి నీవే ! తప్పకుండా చెప్పు వింటాను. "

"అన్నా వాసుదేవా ! ద్రుపదుని యాగఫలంగా యజ్ఞగుండంలో పుట్టాను. భూతలంలో పేరెన్నికగన్న కురువంశానికి కోడలినయ్యాను. శక్తివంతులైన పాండవులకు ఇల్లాలినయ్యాను. వీరులైన పుత్రుల్ని కన్నాను. ఇన్నివుండి, ఇందరుండికూడా ఎన్నో కష్టాలను అనుభవించాను. ఆనాడు దుశ్శాసునివల్లనూ,మొన్న సైంధవునివల్లనూ, నిన్న కీచకునివల్లనూ, ఎన్నో దురాగతాలను అనుభవించాను. ఏ యుగంలోనూ ఏ ఆడదానికీ జరుగని పరాభవ అవమానాలు నాకు జరిగాయి. ఏకవస్త్రనై ఋతుమతిగావున్న సమయంలో సర్వజన సమక్షంలో నన్ను వివస్త్రను చేయబోయారు కౌరవులు. రాజసూయ అవబృధ స్నానంతో పవిత్రమైన నా శిరోకేశాలు పట్టుకొని దుర్మార్గుడైన దుశ్శాసనుడు కులకాంతనన్న గౌరవంకూడా లేకుండా క్రిందపడవేసి బరబరా ఈడ్చుకొంటూ కురుసభకు . . . . . . . . . . "

జరిగిన గతమంతా తలచుకొంటూ మరిక చెప్పలేక వెక్కివెక్కి ఏడ్చింది ద్రౌపది. కృష్ణుడు ద్రౌపది కన్నీటిని తుడిచి ఊరడించాడు.

"కృష్ణా ! ఆనాటి కౌరవ పరిషత్తు నన్ను చూచి నా అసహాయతను మన్నించిమౌనం వహించిందేతప్ప ఏమిటీ అన్యాయమన్న నాథుడే లేడు. వయోవృద్ధుడైన బాహ్లికుడు,కురువృద్ధుడైన భీష్ముడు, ఆచార్యవర్యుడైన ద్రోణుడు, ధర్మపండితుడైన విదురుడు,శాసనాధికారమున్న ధృతరాష్ట్రుడు ఎవరూ ఆనాటి అత్యాచారాన్ని ప్రతిఘటించలేదు. కౌరవులు నా పరాభవానికి పరిహాసం చేశారు. దుర్యోధనుడు తనతొడలు చూపి రమ్మని పిలిచాడు. అన్నయ్యా ! తలచుకోవటానికికూడా అసహ్యమైన ఆ పరాభవాన్ని గుండెల్లో దాచుకొని పన్నెండు సంవత్సరాలు ఎండనూ చలిని భరించి కందమూలాలతో కడుపు నింపుకొని బ్రతికాను. అజ్ఞాతవాసంలో విరాట రాణికి దాసీతనం చేశాను. ఈ క్లేశజీవితాన్ని ఇంతకాలం భరిస్తూ ఎందుకు బ్రతికివున్నానో తెలుసా ! తగిన సమయంలో తగిన రీతిలో ఆ దుర్మార్గులకు నా భర్తలు బుద్ధి చెప్పి బదులు తీర్చుకొంటారని నమ్ముతూ బ్రతికాను. ఆ దుర్మదాంధుల దుర్మతాన్ని దుయ్య బట్టనినాడు పాండవుల ప్రతాపాలకు విలువేమిటి ? భీమసేనుని బాహుబలానికి మర్యాద ఎక్కడిది? అర్జునుని గాండీవానికీ భిక్షకుని చేతిలోని కర్రకూ వ్యత్యాసం ఏమిటి? పాండు కుమారులు అన్నగారైన ధర్మజుని మాట ధిక్కరించలేకపోతే ఆయనగారు చెప్పే శాంతివచ నాలు, అహింసా సూక్తులు వింటూ కూర్చోమనండి ! అన్నయ్యా! నేను జన్మనిచ్చిన నా కొడుకులైదుగురు, అభిమన్యుఘటోత్కచులతో కలసి కౌరవవృక్షాన్ని వేరులతోసహా పెకలించి నాశనం చేస్తారు ! కన్నతల్లి కన్నీటిని తుడవగల అవకాశాన్ని నా కొడుకులకైనా కల్పించండి. క్షత్రియులైనవారు పరాక్రమంతో గెలుచుకొంటారేగానీ అడుక్కోరు ! ఐదూళ్లను అడుక్కోవటానికి ధర్మజుడు నిన్ను హస్తినకు పంపటం క్షత్రియ ధర్మమని నేననుకోవటంలేదు. నీ రాయబారాన్ని కౌరవులు పాండవపిరికితనంగా పరిగణిస్తారు. సేవావృత్తి చేత లభించే పాయసంకన్నా స్వేచ్ఛావృత్తిచేత దొరికే గంజి త్రాగటానికే నేను ఇష్టపడతాను. కృష్ణా ! నా తోబుట్టువు దృష్టద్యుమ్నునికన్నా నీవంటేనే నాకు ప్రేమ ! గౌరవంకూడా ! నీ చెల్లెలి ఆర్తజ్వాలలను ఆర్పగల్గిన నాకున్న దేవుడవు నీవే ! ఇంతవరకూ నాకొదిగిన కష్టాలన్నిటినీ నీ దయతోనే గడచి గట్టెక్కాను అన్నయ్యా!" అంటూ వాసుదేవుని కాళ్ళను చుట్టుకొన్నది పాంచాలి.

అహో ! ఎంతటిబాధాతప్త క్షణమది ! ! !

అప్పుడే కడుపుచీల్చుకొని పుట్టిన పుత్రత్వాన్ని మాతృత్వం స్పృశించి లాలించి గుండెలకు హత్తుకొన్నట్లు దుఃఖతప్తయైన ద్రౌపదిని ఊరడించాడు కృష్ణుడు.

"సోదరీ ! బాధపడకు ! అంతా నీవు అభిలషించినట్లుగానే జరిగి తీరుతుంది. యుద్ధం తప్పదు ! సంధి జరుగదు ! అయినా సరే హస్తినకెళ్లాలి. శతృవుల బలాన్నీ బలగాన్నీ చూచిరావాలి." ప్రయాణంలోని మర్మాన్ని చెప్పివేశాడు కృష్ణుడు.



MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరుసటిరోజున బ్రహ్మముహూర్తంలో కృష్ణుని ఇంద్రరథం సిద్ధమయింది. సాత్యకిని మరికొంతమంది అశ్వారూఢులైన వీరులనూ వెంట బెట్టుకొని హస్తినకు ప్రయాణం సాగించి మరునాటికి చేరుకొన్నాడు కృష్ణుడు.

కృష్ణునిరాక హస్తినాపురానికి తెలిసిపోయింది. ఎలాగైనా సత్కారాలతో కృష్ణుడ్ని మంచిచేసుకోవాలనుకొన్నారు కౌరవులు. కృష్ణునికి ఇవ్వటంకోసం ఎన్నో బహుమానాలను సిద్ధం చేశారు. కృష్ణుడు వుండబోయే అతిథిగృహానికి అప్సరోభామలను మించిన అందగత్తెలను సేవావృత్తికోసం నియమించారు. స్వాగత సమారంభానికి వందలాది సుందరీమణులనూ కూడా సిద్ధంచేశారు.

కృష్ణుడు ఇవేమీ పట్టించుకోలేదు.

ధృతరాష్ట్ర దంపతులను పరామర్శించిన తరువాత భీష్ముని మందిరాని కెళ్ళి కుశలమడిగాడు. తరువాత మేనత్త కుంతీ మందిరాని కెళ్ళాడు. కృష్ణుడ్ని చూస్తూనే కుంతి కన్నీరు పెట్టుకొంది. పాండవుల యోగక్షేమాలను పేరుపేరునా అడిగింది. మనుమళ్ళ మంచిచెడ్డలు తెలుసుకొని ప్రత్యేకంగా ద్రౌపదినిగూర్చి అడిగింది. కోడలికి జరిగిన అన్యాయాన్ని తలచుకొని కన్నీరు కార్చింది. "కృష్ణా! నా కొడుకులకు నీవే దిక్కు!" అంటూ పొంగుతున్న దుఃఖాన్ని గుండెలలోనే అదుముకొన్నది కుంతీదేవి.

"అత్తా ! పాంచాలీ సహితంగా నీ కొడుకులందరూ నీకు పాదాభి వందనాలను చెప్పమన్నారు. నీమనుమళ్ళు నమస్కారాలతోపాటు నీ క్షేమసమాచారాలు తెలుసుకొని రమ్మన్నారు."

"ఏం చెప్పను కృష్ణయ్యా ! వీరులైన కొడుకులుండికూడా దాయాదుల ఇంటబడి బ్రతుకుతున్నాను. ఈ పదమూడు సంవత్సరాలు పదమూడు యుగాలుగా అనిపించింది. నా యోగక్షేమాలన్నీ పాండురాజులవారి మరణంతోనే కాలి పోయాయి. ఎండి మోడువారిన జీవితంనాది. కన్నబిడ్డలకు దూరమై కర్మపరిపాకాన్ని అనుభవిస్తున్నాను కృష్ణయ్యా !

"అత్తా! కష్టాలు ఎవరివద్దా కలకాలం వుండవు. కర్మఫలం అనుభవించక ఎవరికీ తప్పదు. నీ కొడుకులు ఈ సమస్త భూమండలాన్ని పరిపాలించే సుముహూర్తం దగ్గరలోనే వున్నది." అంటూ మేనత్త కుంతీదేవిని మధురవాక్కులతో వూరడించాడు.

కృష్ణునివిందుకి ఆహ్వానించాడు సుయోధనుడు.



"దుర్యోధనా ! నేను పాండవుల తరపున రాయబారిగా వచ్చాను. కాబట్టి నీ ఇంటి విందుని స్వీకరించి మీతో బసచేయటం రాయబార దర్మంకాదు. ఈ రోజుకి విదురుని ఇంట్లోనే వుంటాను. నీ సత్కారాన్ని తిరస్కరిస్తున్నందుకు మరోలా భావించకు." అంటూ దుర్యోధనుని మర్యాదను సున్నితంగా తిరస్కరించాడు. దుర్యోధనుడు మొహంమాడ్చు కొని వెళ్ళిపోయాడు.

దేవదేవుడైన కృష్ణుడు తానడగకుండానే తనింటికి అతిథిగా వస్తున్నందుకు విదురుడు పరమానందంతో పొంగిపోయాడు. విదురుని ఆనందానికి అంతులేదు. అనిరీక్షితంగా తనమందిరానికొచ్చిన వాసుదేవుని అమితానందంతో అత్యంత ఆదరంతో అపూర్వ భక్తితో అర్చించాడు విదురుడు. అర్ఘ్యపాద్యాదులనిచ్చి సుఖాసీనుడ్ని చేసి బంగారు పళ్ళెంనిండా ఎన్నో మధుర పండ్లను పెట్టి వాసుదేవుని ముందుంచి తానే స్వయంగా ఆరగింపచేస్తున్నాడు విదురుడు. శ్రీకృష్ణుని ముగ్ధమోహన ముఖారవిందాన్ని తిలకిస్తూ మైమరచిపోతున్నాడు పళ్ళెరంలోని కదళీ ఫలాలను ఒక్కొక్కటిగా తోలుఒలిచి అందిస్తూ ప్రేమ పారవశ్యంలో తానేంచేస్తున్నాడో తెలియని మైమరపులో కదళీఫలం తొక్కలను కృష్ణుని చేతికిస్తూ ఫలంగుజ్జును పక్కకు పెడుతున్నాడు. కృష్ణుడు విదురుని మైమరపును, భక్తిని అవలోకిస్తూ సంతోషాంతరంగుడై విదురుడు ఇస్తున్న పండ్లతొక్కలనే మధుర ఫలంగా భావిస్తూ తింటున్నాడు.

కొంతసమయమయ్యాక విదురుడు తానేం చేస్తున్నాడో తెలుసుకొన్నాడు. చేసిన తప్పుకి తత్తర పడిపోయాడు. వెంటనే వాసుదేవుని కాళ్ళమీద పడుతూ " దేవదేవా! దీనబంధూ ! తప్పు జరిగిపోయింది. క్షమించు తండ్రీ" అంటూ కృష్ణుని పాదాల పై ఒరిగిపోయాడు. వాసుదేవుడు ఆత్మీయంగా విదురుని సమాశ్వాసిస్తూ " విదుర దేవా ! లోపలి పండుకంటే నీవందించిన తొక్కలే నాకెంతో మధురంగావున్నాయి. నీవద్ద నేననుభవించిన ఈ కొద్ది సమయపు పారవశ్యం నేనాడూ ఎక్కడా అనుభవించలేదు. అష్టభార్యా పరిష్వంగంకన్నా నాకెంతో ఆనందంగావుంది. నాకు నీమనసు ముఖ్యం కానీ నీవారగింపజేసిన మధురఫలాలు ముఖ్యంకాదు ! గంగిగోవు పాలు గరిటెడైనా చాలుకదా!" అంటూ విదురుని అనునయపరిచాడు.

విదురుడు ఆనందాశ్రువులు నిండిన కళ్ళతో ముకుళిత హస్తాలతో దేవదేవునికి మ్రొక్కాడు. దైవార్చనకు మనసు ముఖ్యంకానీ ఆడంబరం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ముఖ్యంకాదు. మరునాడు కురుసభకు కృష్ణుని తీసుకొని వెళ్ళటానికి దుర్యోధనుడు శకునితో పాటుగా విదురుని ఇంటికొచ్చాడు. అప్పటికే కృష్ణుడు కూడా సిద్ధమైవున్నాడు. కృష్ణుడు తన ఇంట భోజనం చేయలేదనీ, ప్రత్యేకంగా సిద్ధపరచిన విందుని తిరస్కరించాడని దుర్యోధనుడు కోపంగా వున్నాడు. కోపానికి కారణం తెలిసికూడా “ ఏమిటి బావా ! అలా వున్నావు” అంటూ కారణమడిగాడు కృష్ణుడు.

“రాకరాక వచ్చావన్న సంతోషంతో నీకోసం ప్రత్యేకంగా విందును సిద్ధం చేయించాను. కాని కృష్ణా ! నా విందును తిరస్కరించి ఈ తక్కువ కులంవాని ఇంట్లో విందారగించావు ! నీ ప్రవర్తన నన్నెంతగానో బాధకల్గించింది.” అన్నాడు.

తనను తక్కువ కులంవాడన్నందుకు విదురునికి బాధకల్గింది. “దుర్యోధనా! నీ తండ్రితో సమానంగా గౌరవించాల్సిన నన్ను తక్కువ కులంవాడని హీనంగా మాట్లాడతావా! నేను దాసీపుత్రుడనే కావచ్చు! నీవలె దారితప్పిన దుర్మార్గుణ్ణి కాదు!” అంటూ కళ్ళెర్రజేశాడు.

“కురు మహాసామ్రాట్టునైన నన్ను దుర్మార్గుడంటావా ! ”

“కురువంశానికి శాపంగా పుట్టావు నీవు ! ఏనాటికైనా భీముని బారినుండి నిన్ను రక్షించుకోగలవాడను నేనొక్కడనేనని అనుకొంటూ వుండేవాడ్ని ! నీవంటి దుష్ట దురహంకారిని రక్షించటం ఎవరితరమూ కాదు. దుర్యోధనా! జాగ్రత్తగా విను! రాబోయే కురుక్షేత్రంలో నేను నీకోసం ఏవిధమైన సహాయంచేయను. ఇదిగోచూడు! నా ధనువును విరిచివేస్తున్నాను.” అంటూ ధనస్సును విరచి బాణాలను దూరంగా విసిరి వేశాడు.

“పాండవపక్షపాతివైన నీ సహకారం ఎంతటిదో నాకు తెలుసులే!” అంటూ విదురుని నిర్లక్ష్యంగా చూశాడు దుర్యోధనుడు.

విదురుడు అస్త్రసన్యాసం చేయటం కృష్ణునికి ఎందుకో మంచిదనిపించింది. అందుకే మధ్యప్రవేశంచేయలేదు.

శకుని దుర్యోధనులు కృష్ణునితో కురుసభకొచ్చారు. వంధిమాగధుల స్తోత్రాలతో కన్యకాజన పుష్పసేచనాలతో ఆత్మీయుల ఆలింగనాలతో అభిమాన జనవందనాలతో కృష్ణుడు సాత్యకీ సహితుడై కురుసభ ప్రవేశించాడు. కృష్ణసంధానాభిలాషులతోనూ సందర్శనాభిలాషులతోనూ కురుసభ కిటకిట లాడుతోంది. భీష్మ ద్రోణ బాహ్లికులు వాసుదేవునికి స్వాగతం

MOHANPUBLICATIONS.COM



పలికారు. సముచిత ఉన్నతాసనంచూపి సత్కరించారు. సాత్యకి కృతవర్మ కృష్ణునికి ఇరువైపులా కూర్చున్నారు. మాటకారీ మానసచోరుడైన కృష్ణుని రాయబారవిలాసాన్ని చూడటానికి దేవమునులు ఎందరో వచ్చారు కూడా.

కృష్ణుడు సభను ప్రవేశిస్తూనే ముందుగా మునిజనులకూ అశేష సభికులకూ భీష్మ ద్రోణాది సమస్త కురుపరివారానికి నమస్కరిస్తూ ప్రతి నమస్కారాలందుకొన్నాడు. చిరుమందహాసాలు చిందిస్తూ చిద్విలాసాలు చిలకరిస్తున్న మధురమనోహరుడైన కృష్ణుని చూస్తూ కురుసభా జనం తన్మయత్వంలో మునిగిపోయారు.

భీష్మ ద్రోణులొకచోట కూర్చున్నారు. బాహ్లిక విదురులొకచోట కూర్చున్నారు. కృపాచార్య అశ్వత్థామలొకచోట కూర్చున్నారు. శల్య సోమదత్తులొకచోట, సైంధవ దుశ్శాసనులొకచోట, అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కర్నాటక, లాట, మరాఠ, గాంధార, మద్ర, ఆంధ్ర, మాహిష్మతీ, రాజవరులందరూ ఒకచోట కూర్చొనివున్నారు. దుర్యోధన కర్ణ శకునులు ప్రత్యేక సుదీర్ఘాసనంపై కూర్చున్నారు.

కురుసభనొక్కసారిపరికించి చూచాడు వాసుదేవుడు.

కృష్ణుడు ఆసనంనుండి లేచినిల్చొనగానే కురుసభ నిశబ్దమైపోయింది.

“మామా ! ధృతరాష్ట్ర మహారాజా ! నాటి జూదనియమ ప్రకారం నీ తమ్ముని కొడుకులు వనవాస అజ్ఞాతవాసాలు పూర్తిచేశారు. న్యాయంగా వారి రాజ్యాన్నివారికి ఇప్పించటం కురుమహాసామ్రాట్టుగా నీ భాధ్యత ! ఈ విశిష్ఠ సమయంలో నీవు మౌనం వహించితే నిస్సందేహంగా యుద్ధమే జరుగుతుంది. పాండవులచేత సేవలే చేయించుకొంటావో, యుద్ధమే చేయించుకొంటావో నీ ఇష్టం. నీవు తలచుకొంటే ఈ రక్తపాతం నిలిచిపోతుంది. పాండుపుత్రులు అపుడూ ఇపుడూ నీమీద గౌరవంతోనే వున్నారు. మామా! యుధిష్ఠురుడు ఎంతటి ధర్మమూర్తియో నీకు తెలియందికాదు. భీమార్జునులు ఎంతటి పరాక్రమవంతులో నీవెరుగనిదికాదు. వృధా కులక్షయాన్ని నిలిపి పాండవుల రాజ్యం పాండవులకివ్వటం లోకకళ్యాణ కారకమని నాఅభిప్రాయం.”అంటూ రాయబార ప్రారంభంచేశాడు కృష్ణుడు.

“వాసుదేవా! పుట్టుగ్రుడ్డిని ! నాదేమున్నది ? కురుపాండవులు కలిసి బ్రతకటంకంటే నాకుకావల్సినదేముంది. నా కొడుకులు నా మాటను మన్నించటంలేదు.” అంటూ మొసలి కన్నీరు కార్చాడు ధృతరాష్ట్రుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బాహ్లిక భీష్మ ద్రోణులు దుర్యోధనునికి ఎంతగానో చెప్పిచూచారు. కానీ దుర్యోధనుడు ఎవరి మాటనూ మన్నించటంలేదు. అది చూచిన కృష్ణుడు- "మామా! ధర్మజుడు చివరిగా నీకొక మాటచెప్పమన్నాడు. న్యాయంగా మాకురావలిసిన రాజ్యభాగం ఇవ్వటానికి దుర్యోధనుడు నిరాకరించితే, కనీసం మా ఐదుగురు అన్నదమ్ములకు ఐదుపట్టణాలను ఇచ్చినా చాలునని తన మాటగా నీతో విన్నవించమన్నాడు. కుశస్థలం - వృకస్థలం-వారణావతం-వాసంతం-ఈ నాలుగు పట్టణాలతో నీకిష్టమైన మరొక పట్టణాన్ని పాండవులు కోరుకొంటున్నారు. మహారాజా! కనీసం ఈ ఐదు ఊళ్ళనైనా పాండవులకిప్పించండి." అంటూ ధృతరాష్ట్రుడ్ని కోరాడు కృష్ణుడు.

దుర్యోధనుడు ఐదు ఊళ్ళనివ్వటానికికూడా నిరాకరించాడు.

"బావా ! దుర్యోధనా ! ఏమిటీ మొండితనం ! ఎవరి అండ చూచుకొని నీకు ఈ ధైర్యం! నా సారథ్యంలో అర్జునుడు కౌరవబలాన్ని ఊచకోచ కోస్తుంటే ఆపగల మగధీరుడు ఎవడున్నాడు ! ఒక భీష్ముడు, ఒక ద్రోణుడు, ఒక కర్ణుడే కాదు,పదివేలమంది భీష్మ ద్రోణ కర్ణులున్నా అర్జునుని చేతినుండి బ్రతికి బయటపడగలిగినవారు లేరు. నా మాట వినుబావా ! పాండవులతో సంధి చేసుకో ! దురభిమానంతో రక్తపాతాన్ని సృష్టించవద్దు. నీవనుకొంటు న్నట్లు నీబలం అంత పెద్దదీకాదు. నీవు ఉహిస్తున్నట్లు పాండవులంత చేవచచ్చినవారూ కారు. మళ్ళీ చెప్పటం మొదలు పెట్టాడు కృష్ణుడు.

దుర్యోధనా ! నీవు పాండవులకు చేసిన అపకారాలను వాళ్ళింకా మరచిపోలేదు. విషంపెట్టించావు! నీళ్ళనెట్టించావు! లక్కఇంట తగుల బెట్టించబోయావు! మాయా జూదం ఆడావు! రాజ్యాన్ని దోచావు ! పాండవ సతిని బట్టలూడపీకించావు ! అరణ్యవాసం చేయించావు! నీవెంత అన్యాయం చేసినా సహించి నీతో సంధి కోరుకొంటున్నారు వాళ్ళు! బావా! ఈ సమయం మరలారాదు! ఆలోచించు. గాంధారికి గర్భశోకాన్ని ధృత రాష్ట్రునికి పున్నామ నరకాన్ని కల్పించకు!" అంటూ శ్రీకృష్ణుడు దుర్యోధనునికి ఎంతగానో హితవు చెప్పాడు. ఎవరెంత చెప్పినా బూడిదలో పోసిన పన్నీరులాగే అయ్యింది.

"పాండవరాయబారీ ! గోకుల విహారీ ! మాలెక్క ప్రకారం పాండవుల అజ్ఞాతవాసం భంగమయింది. కానీ పాండవ పక్షపాతులైన భీష్మ ద్రోణాదులు అధిక మాసాలను లెక్కగట్టి అజ్ఞాత వనవాసాలు పూర్తి అయ్యాయని అంటు

MOHANPUBLICATIONS.COM



న్నారు. నీవు చెబుతున్న విధంగా పాండవులు అంతటి వీరులేగనక అయితే ఒక్క ఇంద్రప్రస్థమే కాదు హస్తినాపురంతోసహా సమస్త భరతఖండాన్ని యుద్ధం చేసి గెలుచుకోమను! క్షత్రియ ధర్మం విడచిపెట్టి నిన్ను దూతగా పంపి ఐదూళ్ళు ఇచ్చినా చాలన్నప్పుడే పాండవుల శక్తియేమిటో నాకు తెలిసి పోయింది. కృష్ణా! నా తుది నిశ్చయం చెబుతున్నాను విను ! ఐదు ఊళ్ళు కాదు కదా సూదిమొనమోపినంత స్థలంకూడా నేను ఇవ్వదలచు కోలేదు." అంటూ తన కృతనిశ్చయాన్ని తెగవేసి చెప్పాడు దుర్యోధనుడు.

దుర్యోధన నిశ్చయానికి భీష్మ ద్రోణాదులు తెల్లబోయారు.

చివరి ప్రయత్నంగా కురుకుల వృద్ధుడైన భీష్మాచార్యుడు దుర్యోధనుని ఎంతగానో అనునయిస్తూ " నాయనా దుర్యోధనా ! కురువంశాభివృద్ధికోసమే జీవితమంతా శ్రమించినవాడ్ని నేను. ఏ వంశాభివృద్ధికోసం అహోరాత్రులు శ్రమించి సేవచేసానో అటువంటి నేను బ్రతికుండగానే నాకళ్ళముందే నావంశోద్ధారకులు కత్తులుదూసి కాలుదువ్వుతూ కదనరంగానికి సిద్ధ మవటం నాకెంతో బాధగావుంది. కాటికి కాలుచాచుకొనివున్న నాకు కాసింత మనశ్శాంతిని కల్గించునాయనా ! దాయాదుల కలహం సర్వనాశన హేతువు. దయచేసి పాండవులతో సంధిచేసుకో! పాండవుల పక్షాన కృష్ణుదున్నంత వరకూ అమరులు దిగివచ్చి యుద్ధంచేసినా పాండవులను గెలువలేరు. అసలు కృష్ణుడంటే ఎవరనుకొంటున్నావు? సాక్షాత్తు ఆ దేవదేవుని అవతా రమే శ్రీకృష్ణ స్వరూపం. మునిజనవంద్యుడైన ఆ శ్రీకృష్ణుడే రాయబారిగావచ్చి నిన్ను సంధికి అర్థిస్తున్నాడంటే ఈ సుసమయం ఇకరాదు. శాంతపరుడవై ఆలోచించు. ఈవంశ నాశనాన్ని నిరోధించు" అంటూ దుర్యోధనుడ్ని ఎంతగానో అభ్యర్థించాడు.

ద్రోణాచార్యుడు కూడా భీష్ముని అభిప్రాయాన్నే సమర్థించాడు.

భీష్మ ద్రోణ విదుర ధృతరాష్ట్రులు కృష్ణుని సమర్థించటం చూసి ధుర్యో ధనుడు ఆలోచనలో పడ్డాడు. పాండవులకున్న శక్తి కృష్ణుడు ! కృష్ణుడు లేకుంటే పాండవులు లేరని ఆలోచించాడు. యుద్ధం ముగిసేవరకూ కృష్ణుడ్ని హస్తినాపుర బందీగా వుంచితే పాండవుల ఆట కడుతుంది అనుకొన్నాడు. దుశ్శాసనాది సోదరులతో కలసి కృష్ణుని బంధించబోయాడు.

దుర్యోధనుని దుర్మతానికి మాధవుడు మహోదగ్రుడయ్యాడు. "దుర్యో ధనా! ఎవరనుకొంటున్నావు నన్ను ! చూడు నేనెవరినో " అంటూ ప్రళయ రూపాన్ని చూపించాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భూమి వణికింది - దిక్కులు ఘీంకరించాయి

ఆకాశం ఉరిమింది, కౌరవ మందిరం కంపించింది.

దేవదేవుడైన కృష్ణుని దివ్య తేజస్సును చూడలేక దుర్యోధన దుశ్శాసా నాదులు మూర్ఛబోయారు. భీష్మాదులు చేతులు జోడించారు. శాంతించాడు కృష్ణుడు.

"భీష్మ ద్రోణ కృపాచార్యులారా ! ధృతరాష్ట్ర మహారాజా ! చూచారు గదా! మీరెంతగా చెప్పినా నేనింతగా అభ్యర్థించినా దుర్యోధనుడు యుద్ధానికే మొగ్గుచూపుతున్నాడు. యుద్ధం అనివార్యమని తేలిపోయింది. ఇక నిర్ణయించ వలసింది యుద్ధముహూర్తమే !

హిరణ్వతీ నదీ సమీపాన శమంతక పంచక ప్రాంతంలోవున్న కురు క్షేత్రంలో యుద్ధం జరుగుతుంది. శరత్కాలగత హేమంత అమావాస్య రోజుననే యుద్ధ ముహూర్తం. అందరూ సిద్ధంకండి !

నేనిక వెళ్ళివస్తాను సెలవు ! "

అందరివద్దా సెలవు తీసుకొని కృష్ణుడు విదురమందిరానికి వెళ్లి పోయాడు.

## కర్ణజన్మరహస్యం

కృష్ణుడు విదురమందిరానికొచ్చి కుంతీదేవితో రాయబారవిషయాలను వివరించాడు. "అత్తా ! ఒకసారి నీవు కర్ణుడ్ని కలుసుకోవటం మంచిది. మహావీరుడైన కర్ణునివల్ల పాండవులకు అపాయంకలుగకుండా చూడు." అంటూ మర్మగర్భంగా చెప్పి సెలవు తీసుకొని సాత్యకితోపాటుగా కర్ణమంది రానికెళ్ళాడు.

"కర్ణా ! పొలిమేరవరకూ సాగనంపి వద్దువుగాని రా" అంటూ కర్ణుని తీసుకొని హస్తినాపురపు సరిహద్దులు దాటి ఒకచోట రథం ఆపి కర్ణుడ్ని దూరంగా తీసుకొని వెళ్ళాడు కృష్ణుడు.

"అంగరాజా ! నీకొక రహస్యం చెప్పాలని ఇంతదూరం నిన్ను తీసుకొని వచ్చాను."

" రహస్యమా ! ఏమిటది కృష్ణా ! "

" కర్ణా! నీవు రాధేయుడవు కాదు ! కౌంతేయుడవు ! నిన్ను కన్నతల్లి రాధాదేవి కాదు ! కుంతీదేవి ! సూర్యుని వరప్రసాదంవల్ల దుర్వాసముని మంత్రప్రభావంవల్ల కన్యప్రాయంలో కుంతీదేవికి జన్మించావు " అంటూ కర్ణుని జన్మ రహస్యాన్ని మొదటి నుండి చివరివరకూ వినిపించాడు కృష్ణుడు. వ్యథాభరితుడై విన్నాడు కర్ణుడు.



"వాసుదేవా ! కురుపాండవులకు యుద్ధం జరుగబోతున్న ఈ సమయంలో నాకు నాజన్మ రహస్యాన్ని తెలియజేయటంలో నీ మనోగత మేమిటో తెలియటంలేదు."

" కర్ణా ! నీవు కుంతీ పుత్రుడవు ! పాండవులలో నీవే పెద్దవాడివి ! నీవేగనుక పాండవులను చేరినట్లయితే ధర్మజాదులు ఎంతగానో ఆనందించి నిన్ను గౌరవిస్తారు. ఈ సువిశాల సమస్తభారతావనికి నిన్నే చక్రవర్తిని చేస్తారు. నీ తమ్ములు ఐదుగురూ నీ అడుగులకు మడుగులొత్తుతారు. నీ అండచూచుకొనే ఈనాడు దుర్యోధనుడు యుద్ధం యుద్ధం అంటూ మిడిసి పడుతున్నాడు. పాండవపక్షానికి నీవు వచ్చిననాడు యుద్ధం ఆగిపోతుంది. వృథా రక్తపాతం తప్పుతుంది. ఏమంటావు కర్ణా! "

విషాదంగా నవ్వాడు కర్ణుడు.

"కృష్ణా ! ఆశలు చూపించి అనామకుడ్ని చేస్తావా నన్ను ! నాకు రాజ్య సుఖాలమీద మక్కువలేదు. దుర్యోధనుడు పేరుకిమాత్రమే రాజుకానీ రాజ్యాంగమంతా నేనే నడిపించాను. ఇంతకాలం అనుభవించిన రాజ్య సుఖాలు చాలు. దుర్యోధనుడూ నేనూ ఇంతకాలం ప్రాణమొక్కటిగా బ్రతికాం. ఆపద సమయంలో మిత్రుడికి ద్రోహంచేసి సోదరమమకారంతో పాండవపక్షం చేరితే లోకం నన్ను చూచి నవ్వుతుంది. మిత్ర ద్రోహిగా ముద్రవేస్తుంది. క్షమించు వాసుదేవా ! నమ్మక ద్రోహం చేయలేను ! దుర్యోధనుడ్ని విడచి రాలేను ! నా మనస్సు అంగీకరించదు ! ద్రోహకార్యం చేయలేను."

" అయితే నీ తమ్ముళ్ళతోనే యుద్ధంచేస్తావా ! "

" ఈ కురుపాండవయుద్ధంకూడా సోదర యుద్ధమేకదా కృష్ణా ! "

" కర్ణా ! ఇంకొకసారి మరొక్కసారి ఆలోచించు "

"ఎన్నిసార్లు ఆలోచించినా నా నిర్ణయంమారదు. మిత్రద్రోహం చేసి పాండవపక్షం చేరలేను ! తెలియవలసిననాడు నా జన్మరహస్యం నాకు తెలియలేదు. తెలియ కూడని సమయంలో తెలుపుతున్నావు ! సోదరబాంధ వ్యాన్ని చెప్పి నన్ను బలహీనుడ్ని చేస్తున్నావు. కృష్ణా ! ఈ రహస్యాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రహస్యంగానే వుండిపోనీ !" కర్ణుని మిత్ర ప్రేమకు స్నేహబంధానికి ఆశ్చర్య పోయాడు కృష్ణుడు.

"కర్ణా! స్నేహానికి నీవిస్తున్న విలువకు నేనెంతగానో ఆనందపడుతున్నాను. మిత్రత్వానికి అర్థం నీవు. సూర్య చంద్రులున్నంతకాలం జానపదులు నీ స్నేహబంధాన్ని పాటలుగా పాడుకొందురుగాక ! అయితే ఇక మనం కురుక్షేత్రంలోనే కలుసుకొందాం. రాబోయే అమవాస్యనాడే యుద్ధ ప్రారంభం కావాలని దుర్యోధనునితో చెప్పు. నాకోసం పాండవవీరు లందరూ ఉపప్లావ్యంలో ఎదురు చూస్తుంటారు. నేనిక వెళ్లివస్తాను" కృష్ణుడు ఉపప్లావ్యానికి కర్ణుడు హస్తినకు వెళ్లిపోయారు.

కృష్ణుడు ఉపప్లావ్యానికొచ్చి పాండవవీరులనందరినీ సమావేశపరిచి దుర్యోధన దుర్మతాన్నీ,రాయబార విశేషాలనీ వివరించి చెప్పాడు. యుద్ధ సిద్ధతలు చేయమని ధర్మరాజును హెచ్చరించాడు. అమావాస్యనాడే యుద్ధం ప్రారంభమని చెప్పాడు.

అప్పటికి అమావాస్య ఇంకా ఏడు రోజులే వున్నది.

## కుంతీకర్ణులు

కర్ణుడు ఒకనాటి సూర్యోదయాన కర్ణుడు గంగానదిలో స్నానం చేసి సూర్యునికి అర్ఘ్యమిచ్చి వెనుదిరుగుతుండగా అక్కడే నిల్చుని తనవైపే చూస్తూవున్న కుంతీదేవిని చూచాడు. చూస్తూనే "పాండురాజ దేవేరికి రాధా పుత్రుని అభివందనం" అంటూ కుంతికి చేయెత్తి నమస్కరించాడు.

భక్తిపూర్వకంగా కర్ణుడు, వాత్సల్యంగా కుంతి, ఒకరినొకరు చూచుకొన్నారు.

ఇద్దరి మనస్సులలో క్షణకాలం నిశబ్ద సమరం జరిగింది.

" కర్ణా ! బాగున్నావా నాయనా ! "

" మీవంటి పెద్దల ఆశీర్వాద బలంవల్ల క్షేమమేనమ్మా ! "

" కర్ణా ! కురుపాండవుల యుద్ధం అనివార్యమని విన్నాను. "

" అవునమ్మా ! వచ్చే అమావాస్యకే యుద్ధప్రారంభం "

" అయితే అన్నదమ్ములు ఒకరినొకరు చంపుకోవలసిందేనా ? "

" దాయాదులు కలహపడటం ఇది క్రొత్తకాదుకదమ్మా ! "

" నాయనా! కర్ణా! ఒకేరక్తం పంచుకొని పుట్టినవారు కూడా దాయాదులేనా ? "



" ఏమిటమ్మా నీవంటున్నది ? "

కుంతీదేవి ఒక్కసారిగా రోదించటం మొదలుపెట్టింది. కర్ణుడు నిర్విణ్ణుడైపోయి కుంతీదుఃఖకారణమేమిటో తెలియక కుంతీదేవిని ఊరడించాడు.

"అమ్మా ! నీ దుఃఖకారణమేమిటో తెలియగోరుతున్నాను. నేను చేయదగిన సహాయముంటే ఆజ్ఞాపించండి ! నెరవేరుస్తాను. " అన్నాడు కర్ణుడు. కుంతీదేవి కర్ణుడి రెండు చేతులను గుండెలకు దగ్గరగా తీసుకొంటూ–

"నాయనా కర్ణా ! నిన్ను ఆజ్ఞాపించగల అదృష్టమెక్కడిదినాకు తండ్రీ! నేను దురదృష్టవంతురాలను. దుర్భాగ్యురాలను. "

" అమ్మా ! ఆత్మనింద ఆత్మహత్యకంటే దోషంకదా !"

" కర్ణా ! నీకొక రహస్యాన్ని ఏనాటినుండో చెప్పాలనుకొంటున్నానేగానీ చెప్పలేక పోయాను. ఇప్పుడిక చెప్పక తప్పదు. అందుకే నిన్ను ఏకాంతంగా కలుసుకోవాలని ఈ ప్రభాతసమయాన ఇక్కడకొచ్చాను. నాయనా ! నేను చెబుతున్న ఈ రహస్యాన్ని విన్నతరువాత నన్ను నీవు అసహ్యించుకొంటావో ఆదరిస్తావోనని మనసు కలవర పడుతున్నది. తండ్రీ ! నేను అవివాహితగా దుర్వాసముని వరప్రభావంతో సూర్యదేవునివల్ల నిన్నుగన్నాను. తెలియని తనంలో మంచిచెడులెరుగని వయసులో చేసిన తప్పుఇది. కన్యగా నిన్నుకన్నందుకు ఎంతగానో ఏడ్చాను. కులపెద్దలకు సమాజానికి భయపడి నిన్ను పెట్టెలోవుంచి గంగానదిలో వదిలిన పాపిష్ఠితల్లిని నేను." అంటూ కర్ణుని కౌగిలించుకొని కన్నీరు మున్నీరుగా ఏడ్చింది కుంతీదేవి.

కర్ణుడు అచేతనుడై తనజన్మ వృత్తాంతమంతా విన్నాడు.

"నాయనా వసుషేణా ! జరిగిందేదో జరిగిపోయింది. తప్పుచేశాను. ఒప్పుకొంటున్నాను. నీవంగీకరిస్తే ధర్మజాదులతో చెప్పి ఒప్పిస్తాను పాండవులతో కలసిపో ! ఒకేరక్తం పంచుకొన్న ఒకే అన్నదమ్ములు శత్రువులై కత్తులు దూసుకొంటుంటే సహించలేను తండ్రి ! నీ తమ్ముళ్ళ పై నీవే కత్తి దూస్తావా! ఈ కురుక్షేత్ర యుద్ధానికి నీవు వెళ్లవద్దు."అంటూ కర్ణుని బ్రతిమలాడింది కుంతీదేవి. గుండెలనుండి పొంగి కళ్ళనుండి జారుతున్న కన్నీటిని ఉత్తరీయంతో తుడుచు కొన్నాడు కర్ణుడు. " అమ్మా ! కాకతాళీయంగానో, కర్మఫలితంగానో నాకు జన్మనిచ్చావు. కళ్ళు తెరువకముందే గంగపాలు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చేశావు. విధివశంగా దొరికిన నన్ను దేవుడిచ్చిన బిడ్డగా రాధాదేవి పెంచి పెద్దచేసింది. ఈ లోకానికి నేను రాధేయునిగానే తెలుసు. నేను సూతునిగానే పెరిగాను. సూతునిగానే బ్రతికాను. సూతునిగానే చచ్చిపోతాను. అమ్మా! నన్ను సుయోధనుడెంతగా అభిమానిస్తాడో నీకు తెలియదమ్మా! తన తమ్ముళ్ళకంటే నన్నే ఎక్కువుగా ఆదరిస్తుంటాడు. పేరుకి సుయోధనుడే రాజుకానీ రాజరికమంతా నామాటమీదనే నడుస్తుంది. అటువంటి దుర్యోధనుడ్ని సమరరంగాన ఒంటరిగా వదిలిరావటం న్యాయమా ? ఈ లోకం నన్ను తులువగా తూలనాడదా? నేను దురదృష్ట వంతుడనేగానీ దుర్మార్గుడను కాదు తల్లీ! ఏ పరిస్థితిలోనూ దుర్యోధనుని విడువటానికి నా మనసు అంగీకరించదు. నన్ను క్షమించు" అంటూ కర్ణుడు కళ్ళు తుడుచుకొన్నాడు.

స్థాణువైపోయింది కుంతీదేవి. కర్ణుడు తనమాటను అంగీకరిస్తాడను కొన్నది. అయినా తన ప్రయత్నాన్ని సాగించింది.

"వసుషేణా ! నీకు రక్తం పంచిన తల్లిని నాయనా నేను ! ధీనురాలినై నీ ముందు కొంగొడ్డి యాచిస్తున్నానయ్యా ! నాకు పుత్ర భిక్షపెట్టు! కాటికి కాళ్ళుచాచుకొన్నదానిని నేను! నాకు పిండంవేసే దిక్కులేకుండా చేస్తావా!" అంటూ కర్ణుని కాళ్ళమీదపడి బావురుమంది కుంతి.

కన్నతల్లి కన్నీరు చూచి కరగిపోయాడు కర్ణుడు. రక్త మాంసాలను పంచి ఇచ్చిన తల్లి దాదాపు ఎనిమిది దశాబ్దాల తరువాత ఎదురుపడి "కొడుకా" అంటూ కన్నీరు పెడుతుంటే మాతృత్వాన్ని గౌరవించే ఏ కొడుకైనా మ్రాన్పడిపోక తప్పదేమో ! అలాగే కర్ణుడు కూడా మాతృ ప్రేమకు వసుడై వివసుడైపోయాడు. విలవిలలాడిపోయాడు. "అమ్మా! నాకు చనుబాలు ఇచ్చి లాలించకపోయినా గోరుముద్దలతో పెంచి పోషించకపోయినా, చేయం దించి నడిపించకపోయినా నాకు జన్మనిచ్చిన తల్లివన్నమాట నిజమే! కన్నీటితో నీవు కొంగుపట్టి పుత్ర భిక్షయాచిస్తున్నావు ! దానమడిగినవారికి ప్రాణాలనైనా తృణప్రాయంగా ఇవ్వగల నియమంనాది. కన్నతల్లివే యాచిస్తున్నావు కాబట్టి నీకొక మాటిస్తున్నాను. 'అర్జునుడు తప్ప మిగిలిన పాండవులను నా చేతికి దొరికినాచంపను.' నీమీద ప్రమాణంచేసి చెబు తున్నాను." అంటూ తల్లిచేతిలో చేయివేశాడు కర్ణుడు.

అప్పుడు అతని ముఖం సూర్యునిలా ఎర్రనైపోయింది.

"కర్ణా! నీ దానగుణం నిరుపమానం! శతృవులనైనా మన్నించి ప్రాణ భిక్ష పెట్టగల నీ ధీరోద్దాత్తత ఏ పొగడ్తలకూ అందనిది ! నీకు నీవుగా ఒక



వరం ఇచ్చావు. నాకు నేనుగా మరొక వరం కోరుకొంటున్నాను. కోరుకో మంటావా ! కోరుకొన్న తరువాత కాదనవు కదా ! "

అంతబాధలోనూ చిరునవ్వునవ్వాడు కర్ణుడు.

" సందేహమెందుకు ? కోరుకోతల్లి ! నీకేం కావాలో కోరుకో ! "

"కర్ణా ! అర్జునుడొక్కడే నీకు శతృవు అంటున్నావు కాబట్టి ఏ స్థితినైనా అర్జునుని మీద ఒకసారి ప్రయోగించిన అస్త్రాన్ని మరొకసారి ప్రయోగించ కూడదు. ఇదే నేను కోరుకొంటున్న వరం. మాట తప్పితే నామీద ఒట్టు " అని కోరుకొన్నది కుంతి.

కొట్టుకొంటున్న కర్ణుని గుండె క్షణమాగింది. అచేతనమైపోయాడు. బోనులో బంధించబడ్డ సింహంలా చూచాడు కుంతివంక !అరుణారుణమైన అతని కళ్ళనుండి రెండు కన్నీటిబిందువులు జారి అతని గుండెలపై పడ్డాయి. కుంతీదేవికి రెండుచేతు లనూ పైకెత్తి నమస్కరిస్తూ " ఇంతేనాతల్లీ ! ఇంకేమైనా కోరుకొంటావా !" భారంగా అన్నాడు.

" నేను కోరుకొన్న వరాన్ని నాకు ప్రసాదించినట్లేకదా కర్ణా ! "

" ఆడి తప్పనివాడమ్మా ఈ కర్ణుడు ! "

"నాయనా! కర్ణా ! తండ్రీ ! కన్నా ! నా బంగారు తండ్రీ ! నీవెంతటి త్యాగమూర్తి వయ్యా ! పరులకోసం నిన్ను నీవే ఆహుతి చేసుకొంటున్నావు. ఏం చేయనయ్యా ! నేను అశక్తురాలను. కర్ణా ! నీకు జన్మనిచ్చి నేను ధన్యురాలినయ్యాను తండ్రీ! భరతజాతి చరిత్రలో నీ స్థానం అమరంకావాలని ఆశీర్వదిస్తున్నాను. జన్మజన్మలకూ నీవంటి కొడుకునే కనాలని దేవుడ్ని కోరుకొంటున్నాను." నిర్వేదంగా చూచాడు కర్ణుడు.

"అమ్మా ! మరుజన్మవుంటే నీకడుపుననే పుడితే దయచేసి ఈసారైనా నన్ను గంగపాలు చేయకమ్మా " అంటూ చేతులెత్తి కన్నీటితో కుంతికి నమస్కరించాడు కర్ణుడు.

కర్ణుని మాట ఉక్కుశూలంగా గ్రుచ్చుకొన్నది కుంతికి.

కర్ణుడు కుంతికిచ్చిన మాటవల్ల పాండవులకు ప్రాణ రక్షణ దొరికింది.

పాపం! కర్ణుని జీవితంలో మరొక ముఖ్య అధ్యాయం ముగిసి పోయింది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## యుద్ధ సన్నాహం

కురుపాండవుల యుద్ధసన్నాహాలు ప్రారంభం అయినాయి. ఉభయ పక్షాలలోనూ సైనిక సేకరణ జరుగుతూవుంది. ఏ యుగంలోనూ ఇంతటి మహాయుద్ధం జరుగలేదు. అఖండ భారతావనిలో ఎక్కడ చూచినా ఎవరి నోటవిన్నా కురుక్షేత్ర యుద్ధ చర్చలే వినబడుతున్నాయి.

కురువంశ మూల పురుషుడైన 'కురు' అనే రాజు కేవలం యుద్ధ నిమిత్తంగా సమతలమైన కొన్ని వందలమైళ్ళ భూభాగాన్ని ప్రత్యేకంగా వుంచాడు. ఈ కురుక్షేత్రం హస్తినాపురానికి నూరు మైళ్ళ దూరంలోవుంది. డెబ్బది మైళ్ళ పొడవు,ముప్పది మైళ్ళ వెడల్పువున్న సమతల ప్రదేశమిది.

ఈ కురుక్షేత్ర భూమి సరస్వతీ దృషద్వతీ నదులకు మధ్యలోవుంది. జమదగ్ని పుత్రుడైన పరశురాముడు ఇరువది ఒక్కమార్లు భూప్రదక్షిణ చేసి క్షత్రియ సంహారం చేసిన తరువాత తనకోపాన్ని శమింపజేసిన స్థలమే 'శమంతం' ! ఐదు చెరువులను నిర్మించి పితృదేవతలను తృప్తిపరచిన ఈ పుణ్యప్రదేశాన్ని శమంత పంచకం అంటారు. హిరణ్వతీ నది కూడా ఈ కురుక్షేత్రంలోనే వున్నది.

MOHANPUBLICATIONS.COM

కురుపాండవులు తమతమ సేనావాహినుల్ని కురుక్షేత్రానికి తరలిస్తున్నారు. పూర్వాభిముఖంగా పాండవులు, పశ్చిమాభిముఖంగా కౌరవులు తమతమ సైన్యాలను మోహరించారు. కత్తులు, ఈటెలు, గదలు, విషం పూసిన బాణాలు, ధనస్సులు, లోహపు ముళ్ళబంతులు, విషసర్పాలు నింపిన మట్టి బానలు కురుక్షేత్రానికి తరలించబడ్డాయి.

రథాలను మరమత్తు చేయటానికి వడ్రంగులు - కత్తుల్ని పదును పెట్టటానికి కమ్మరులు - గాయాలకు మందులు వేయటానికి వైద్యులు - వీరగీతాలు పాడేందుకు గాయకులు - సపర్యలు చేసేందుకు ఆహార పానీయాలు అందించేందుకు సేవకులు- డేరాలు వేసేందుకు పనివాళ్ళు - ఆహారాలు తయారుచేసేందుకు వంటవాళ్ళు ముందుగానే కురుక్షేత్రానికి చేరుకొన్నారు. యుద్ధపండితుల సూచనల మేరకు రాజు లందరికీ ప్రత్యేకంగా డేరాలు నిర్మించారు. ఇది చరిత్ర ఎరుగని మహా సంగ్రామం ఈ కురుక్షేత్ర యుద్ధం శస్త్రసహితమేకాదు , శాస్త్రభరితంకూడా పృథ్వి పుట్టినతరువాత ఎన్నెన్నో యుద్ధాలు జరిగాయి. అన్ని యుద్ధాలలోనూ శస్త్రాలేవున్నాయి. కానీ ఈ మహాభారత యుద్ధంలో మాత్రమే " శాస్త్రం" వుంది.



దాయాదుల యుద్ధం కురుక్షేత్రం.

భరతవీరుల కదనరంగస్థలం కురుక్షేత్రం.

దుష్టశిక్షణ శిష్ట రక్షణ జరిగిన ధర్మభూమి కురుక్షేత్రం

అరాజకం మితిమీరి - అన్యాయం పెచ్చురేగి - దుర్మార్గం బుసలు కొట్టి -నీచత్వం విరుచుకుపడి-మానవత్వం బండబారి - ధర్మమీద దాడిచేస్తే ఏం జరుగుతుందో వివరించి చెప్పే విజ్ఞానశాస్త్రం కురుక్షేత్రం.

పందొమ్మిది లక్షల అరవైఎనిమిదివేల మూడువందలమంది సైనికులు

మూడులక్షల తొంభైమూడువేల ఆరువందల అరవై రథాలు

పదకొండులక్షల ఎనభైవేల తొమ్మిదివందలఎనభై గుఱ్ఱాలు

మూడులక్షల తొంభైమూడువేల ఆరువందల అరవై ఏనుగులు

పాల్గొన్న మహాయుద్ధం కురుక్షేత్రం

### సైన్యాధిపతులు

పాండవుల సైన్యం ఏడు అక్షౌహిణులు

కౌరవుల సైన్యం పదకొండు అక్షౌహిణులు

**1,09,350** సైనికులు - **21,870** రథాలు **-65,610** గుఱ్ఱాలు **-21,870** ఏనుగులు కలిసి ఒక అక్షౌహిణి సైన్యం అవుతుంది.

పాండవుల ఏడు అక్షౌహిణుల సైన్యానికి ఏడుగురు సైన్యాధిపతులు. పాంచాల రాజు ద్రుపదుడు, మత్స్య దేశపు విరటుడు, జరాసంధుని కొడుకు సహదేవుడు, యాదవ వీరుడు చేకితానుడు, శిశుపాలుని కొడుకు దృష్టకేతు, సాత్యకి,శిఖండి ఈ ఏడుగురు ఏడు అక్షౌహిణులకు సైన్యాధిపతులు. సర్వ సైన్యాధిపతి దృష్టద్యుమ్నుడు. కౌరవుల పదకొండు అక్షౌహిణులకు పదకొండుమంది సేనాధిపతులు. ద్రోణాచార్యుడు, కృపాచార్యుడు, బాహ్లికుడు, శల్యుడు, కర్ణుడు, శకుని, అశ్వత్థామ, జయద్రదుడు, కృతవర్మ, భూరిశ్రవుడు, సుదక్షిణుడు, ఈ పదకొండుమంది పదకొండు అక్షౌహిణులకు సేనానాయకులు. ప్రధాన సేనాధిపతి భీష్ముడు.

కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమయ్యేనాటికి భీష్ముని వయస్సు ఎనిమిది వందల సంవత్సరాలు. వయోవృద్ధుడూ కురుమహా సైన్యాధిపతి భీష్ముని గురించి కొంత వివరించక తప్పదు. భీష్ముడు చిన్నతనంలో దేవగురువు బృహస్పతివద్ద యాభైసంవత్సరాలు వేదాధ్యయనం చేశాడు. పరశురాముని

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వద్ద యాభైసంవత్సరాలు తత్వశాస్త్రం నేర్చుకొన్నాడు. ఇరవైఐదు సంవత్సరాలు శస్త్రవిద్యను అభ్యసించాడు. మరలా బృహస్పతివద్ద యాభై సంవత్సరాలు పరశురామునివద్ద మూడవందల యాభైసంవత్సరాలు వేద,తత్వ, ధనుర్విద్యలను నేర్చుకొన్నాడు. అంటే భీష్ముని ఎనిమిది వందల ఏండ్లలో ఐదువందల ఇరవై ఐదు సంవత్సరాలు విద్యార్జనలో గడిపాడు. ఇంతటి జ్ఞానమూర్తిని సృష్టి ఎరుగదంటే అతిశయోక్తి కాదు.

కురుక్షేత్ర యుద్ధంనాటికి పాండవ సారథ్యం వహించిన కృష్ణునికి డెబ్బదిసంవత్సరాల ఆరునెలల వయస్సు! భీమసేనునికి డెబ్బది సంవత్సరాల పదకొండు నెలల వయస్సు, కృష్ణునికన్నా భీముడు ఐదు నెలలు పెద్దవాడు. భీమునికన్నా దుర్యోధనుడు ఒక్కరోజు పెద్దవాడు. అర్జునుడు భీమునికన్నా ఏడు నెలలు చిన్నవాడు. ధర్మరాజుకి డెబ్బైఒక్క సంవత్సరాల పదకొండు నెలల వయస్సు, రాజ్యాధికారంకోసం రక్తపుటేరులు పారించిన దుర్యోధనుని మూర్ఖత్వాన్ని నిందిస్తూ కౌరవుల పక్షాన పోరాడిన భీష్ముని వ్యక్తిత్వం ఏమిటో ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. అమిత విద్యావేత్త, జ్ఞానసంపన్నుడు, వయోవృద్ధుడు, వేద వేదాంగ పారంగతుడు, సుశీలి, కురువంశాభివృద్ధికారకుడు అయిన భీష్ముడు వంశనాశనకారణమైన కురుక్షేత్ర యుద్ధాన్ని నిలువరించలేక పోయాడు. పరశురాముడంతటి మహావీరుడ్ని ఎదురించి నిలువగల్గిన పరాక్రమశాలి కురువంశనాశనానికి అంగీకరించటం విధికృతమే ! ఇప్పటికి ఉపపాండవుల వయస్సు ముప్పై ముప్పైఐదు సంవత్సరాలు.

ఇది చరిత్ర ఎరుగని యుద్ధం ! ఏ యుగమూ చూడని రక్తపాతం ! అధికార లాలసతో అవనీపతులు అస్త్రాలు సంధించిన సాధారణ యుద్ధం కానే కాదిది. తాతలు తండ్రులు అన్నలు తమ్ముళ్ళు బావలు బావమరుదులు గురువులు శిష్యులు బాంధవ్యాలనూ బంధాలనూ మరచి భూమాతకు రక్త స్నానం చేయించిన యుద్ధం. ఈ యుద్ధంలో ఆరుతరాలవాళ్ళు పాల్గొన్నారు. బాహ్లికునిది ఒకతరం,భీష్మునిది ఒకతరం,ధృతరాష్ట్రునిది ఒకతరం, పాండవులదొక తరం, అభిమన్యునిది ఒక తరం, ఘటోత్కచుని కొడుకు అంజనవర్మదొకతరం,

## భీష్మాధిపత్యం

నాటి సూర్యోదయాన దుర్యోధనుడు ద్రోణ కర్ణ కృప బాహ్లిక సోమదత్త కృతవర్మ సైంధవాది వీరులందరితో సమాలోచన నడిపి యుద్ధోపాయాలను చర్చించాడు. తరువాత అందరితో కల్సి భీష్ముని దగ్గరకువెళ్ళి నమస్కరించాడు. సైన్యాధిపతులందరినీ సంప్రదాయ పూర్వకంగా పరిచయం చేశాడు. తదనంతరం రెండుచేతుల్ని పైకెత్తి నమస్కరిస్తూ అన్నాడు దుర్యోధనుడు

"తాతా! సర్వ సమర్థుడవని తెలిసి నాకురుబలానికి నిన్ను మహాసైన్యాధ్యక్షునిగా పట్టాభిషేకం చేయసంకల్పించాను. నీ శక్తియుక్తులు నాకూ నా సైన్యానికి శ్రీరక్షగా ఉండగలవని నమ్ముతున్నాను. నా విజయలక్ష్మి కేవలం నీ భుజస్కంధాలమీదనే ఆధారపడివున్నది. విజయలక్ష్మిని కట్టబెడతావో వీరస్వర్గానికి నెట్టివేస్తావో అంతా నీ దయ. మేమందరం నిన్ను నమ్ముకొని ముందుకు సాగుతున్నాం. వినటమేగానీ చూచిఎరుగని నీ వీరవిక్రమాలను ఈ యుద్ధంలో తనివితీరా చూచి ఆనందించే అవకాశాన్ని కల్పించు." సంతృప్తిగా నిట్టూర్పువిడిచాడు భీష్ముడు.

"మనుమడా దుర్యోధనా ! నీ సమయోచిత రాజనీతికి నేనెంతగానో సంతోష పడుతున్నానోయ్ ! నన్ను నిర్లక్ష్యం చేస్తావేమోనని సందేహించాను. కానీ నీ సమయ స్ఫూర్తి ప్రశంసనీయం. ఏ వంశాభివృద్ధికోసం అహరహం శ్రమించి పరితపించి పోయానో ఆ వంశపు సోదరుల కలహానికి నేనొక పక్షాన నిలబడి యుద్ధం చేయవలసి రావటం దురదృష్టకరమే ! ఐనా కర్మయోగినైన నేను కర్మ ప్రేరితంగానే యుద్ధం చేస్తాను. " అభయమిచ్చాడు భీష్ముడు.

## ఉలూకుని రాయబారం

పాండవుల సైన్యం ఏడు అక్షౌహిణులు,

కౌరవుల సైన్యం పదకొండు అక్షౌహిణులు

ఇరుపక్షాల మొత్తం సైన్యం పద్దెనిమిది అక్షౌహిణులు

పాండవుల సేనను మించి నాలుగు అక్షౌహిణుల సైన్యబలం దుర్యోధనునికి వుంది. దీనికెంతగానో సంబరపడిపోయాడతను. భీష్మ ద్రోణ కర్ణాది వీరుల యుద్ధ శక్తిని తలచుకొంటూ కొండంతగా పొంగిపోయాడు. ఎట్టి పరిస్థితిల్లోనూ పాండవ పరాజయం తప్పదని ఆనందపడ్డాడు. విజయలక్ష్మి తనదేనని పొంగిపోయాడు. కనుచూపు మేరవరకు యుద్ధసన్నద్ధమైవున్న తన సేనను చూచుకొని అలవోకగా తన మీసాలను సవరించుకొన్నాడు దుర్యోధనుడు. తనమనసులోని మాటను కర్ణ దుశ్శాసన శకునిలతో



MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అన్నాడు. వాళ్లు ముగ్గురూ సుయోధనుని మాటకు ఔనంటే ఔనన్నారు. ఆనందంతో సురాపానం చేశాడు. తనసైనికబలాన్ని లెక్కకుమించి అంచనావేశాడు. అంతలోనే దుర్యోధనునికో దురాలోచన పుట్టింది. తమ వీరుల బలాన్నీ శక్తినీ పాండవులకు చెప్పి వాళ్ళ మనోబలంపై దెబ్బతీయాలన్న ఆలోచన కొచ్చాడు. శకుని కొడుకు 'ఉలూకుడు' అనేవాడున్నాడు. నీళ్లలో నిప్పు పుట్టించే మాటకారి అతను. దుర్యోధనుడు ఉలూకునికి రమ్మని వర్తమానం పంపాడు.

పరిగెత్తుకొంటూ వచ్చాడు ఉలూకుడు.

"ఉలూకా ! నీవు బహుమాటకారివి ! మాటలలో నిన్ను మించిన నేర్పరి మన కౌరవ శిబిరంలో లేడు. కాబట్టి నీకొక కీలకమైన పనిని అప్పగిస్తున్నాను. నీవిపుడే బయలుదేరి పాండవ శిబిరానికెళ్ళాలి. పాండవుల నందరినీ సమావేశపరచి మన సైనిక శక్తిని పొగడుతూ వాళ్ళ శక్తిని తూలనాడి భయం పుట్టించి రావాలి! ఇది నీవల్లనే సాధ్యం ! నీ మాటలు విని పాండవుల నరనాడులు స్థంభించిపోవాలి. దిక్కుతెలియక దిగాలు పడాలి. తెలిసింది గదా ! నీవిక వెళ్ళిరా ! " అంటూ ఉలూకుని పాండవ శిబిరానికి పంపించాడు.

ఉలూకుడు చెప్పినదే తడువుగా రథమెక్కి వెళ్ళి పాండవ శిబిరం చేరుకొన్నాడు. అందరినీ సమావేశపరిచాడు. దుర్యోధనుని పనుపున వచ్చిన రాయబారిగదా అని ఉచితాసనమిచ్చి గౌరవించి వచ్చిన కారణమడిగాడు ధర్మరాజు. ఉలూకుడు లేచి నిల్చుని పాండవులనూ, కృష్ణుడ్నీ, పాండవ పరివారాన్ని కలయ చూచి చెప్పటం మొదలు పెట్టాడు. "ధర్మరాజా ! నేను దుర్యోధనుని దూతగా వచ్చాను. ఆయన మీతో చెప్పమన్న మాటలు మాత్రమే చెప్పి వెళతాను." అంటూ చెప్పకుండానే చేతులు నలుపుకొంటూ నీళ్ళు నమిలాడు.

"నీకేం భయంలేదు ! దుర్యోధనుడు చెప్పమన్నదేమిటో నీవు నిర్భయంగా చెప్పవచ్చు. రాయబారికి అపకారం చేయటం ఉత్తమ లక్షణం కాదు." అభయమిచ్చాడు ధర్మజుడు.

"నేను కూడా ఆ ధైర్యంతోనే వచ్చాను! మా దుర్యోధనుడు మీ ఐదుగురికీ పేరు పేరునా, విడి విడిగా చెప్పమన్న మాటలేమిటో చెబుతాను వినండి."



ఉలూకుడు ఏం చెబుతాడోనని ఉత్సుకతతో ఉన్నారు పాండవులు.

ఉలూకుడు ఊకదంపుడు మొదలుపెట్టాడు.

"ధర్మరాజా ! నీవు పేరుకి ధర్మరాజువేగానీ పెనువేపవిత్తువి ! నీ మాటల్లోని ధర్మం మనసులో లేదు ! సంజయ రాయబారంలో నీవు పెద్ద పెద్ద కబుర్లాడావు. పేరుకి ఐదూళ్ళిచ్చినా చాలంటూ అడుగుతూనే కృష్ణుడి చేత మమ్ముల్ని యుద్ధానికి పురిగొల్పావు. అరణ్య అజ్ఞాతవాసపు కాలనుండీ యుద్ధసిద్ధతలు చేసుకొంటూ వస్తున్నావు ! నీవు వ్యసనపరుడవు. జూదరివి అసమర్థతకు ధర్మం రంగుపూసుకొని బ్రతుకుతున్న చేతగాని వాడివి. చేవచచ్చినవాడివి. అరణ్యవాసపు కష్టాలనూ, అజ్ఞాతవాసపు దైన్యాన్ని గుర్తుంచుకొని యుద్ధరంగానికి బయలుదేరు. ద్రౌపదీ పరాభవాన్ని, ఏక చక్రపురంలో అడుక్కు తిన్నరోజుల్ని మర్చిపోకు. నీ పౌరుష పరాక్రమాలను చూడాలని తొందరగావుంది. అదేమిటో రేపటి కురుక్షేత్ర యుద్ధంలో చూపించు. భీష్మ ద్రోణ కర్ణ అశ్వత్థామాది వీరవరుల విక్రమంముందు నీ సైన్యం పారిపోకుండా చూచుకో ! నీ తమ్ముళ్ళ ప్రాణాలు కాపాడుకో !

అర్జునా! యుద్ధం అంటే విరాట మందిరంలో ఆడవారికి నృత్యం నేర్పినట్లుకాదు. భీష్మ ద్రోణ కర్ణుల బాణాలు నీ రక్తం రుచిచూడటానికి తొందరపడుతున్నాయి. పాపం మీవాళ్ళందరూ నీమీద ఆశతోనే యుద్ధానికి సిద్ధమౌతున్నారు. వాళ్ళను రక్షించటం మాట ఎలావున్నా ముందు నీ ప్రాణాలను కాపాడుకో చాలు !

ఒరేయ్ భీమసేనా ! తిండిపోతా ! నా తమ్ముడు దుశ్శాసనుని గుండెలు చీల్చి రక్తం త్రాగుతానని బీరాలు పలికావు గుర్తుందా మర్చిపోయావా ! ఇదిగో ఆ సమయం వచ్చింది మరి ! నీ భుజబలమేమిటో చూపించు. అయినా వంటలు వండే బంటుకు యుద్ధం ఎందుకు ? యుద్ధరంగమంటే వంటశాల కాదు ! శత్రువుల తలలు త్రెంచటం అంటే కూరగాయలు త్రుంచటంకాదు ! అయినా నీ గదాయుద్ధనైపుణ్యం ఏమిటో నాకు తెలియనది కాదు. విరటుని వంటశాలలో ఆబోతులా తిని కండలు పెంచి నట్టున్నావు! నీ భుజబలం పరీక్షించటానికి నేను సిద్ధంగావున్నాను. నీదే ఆలస్యం !

నకుల సహదేవులారా! మిమ్ముల్ని చూస్తే నాకు జాలిగావుంది. ఆవులనూ గుర్రాలనూ మేపుకొని బ్రతికే మీకు యుద్ధమెందుకో అర్థం కావటం లేదు !

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పాండుపుత్రులారా! మీ పరాక్రమాలన్నీ మాకు తెలియనవికాదు ! కృష్ణుని మాయతో విజయం సులభమనుకొంటున్నారేమో! వేయిమంది కృష్ణార్జునులున్నా మేం ఎదురొడ్డి పోరాడగలం! కురుసేనా శరధాటికి సిద్ధంగా వుండండి." అంటూ సుయోధన సందేశాన్ని వినిపించాడు ఉలూ కుడు భయం భయంగానే.

ఉలూకుని మాటలు వింటూనే భీమార్జునులు పిడికిళ్ళు బిగించారు. వెంటనే కృష్ణుడు కల్పించుకొని "ఉలూకా ! మీరాజు మాటలకు సమాధానం కురుక్షేత్రంలో చెబుతాం ! ధర్మజా ! ఉలూకునికి తాంబూలమిచ్చి గౌరవంగా పంపించండి." అన్నాడు.

### అతిరథ మహారథులు

హస్తినాపుర చక్రవర్తి సుయోధనుడు రేపటిరోజు యుద్ధమనగా కురుపక్ష వీరుల నందరినీ సమావేశ పరచి సభచేశాడు. ఎవరెవరి శక్తి ఎంతటిదో ఎవరెవరితో తలపడాలో తెలుసుకోవటంకోసమే సమావేశాన్ని చేశాడు.

"భీష్మ పితామహా ! కురుక్షేత్ర యుద్ధానికి కౌరవ మహాసేనాధిపతులు మీరు. మన వీరుల్లో అతిరథ మహారాథులను నిర్ణయం చేస్తే ఎవరెవరు ఎవరితో యుద్ధం చేయాలో తేలిపోతుంది. " అన్నాడు దుర్యోధనుడు

భీష్ముడు కౌరవ వీరులందరివంకా ఒకసారి చూశాడు.

"దుర్యోధనా ! నేను కూడా అదే అనుకొంటున్నాను. మనవీరులలో అతిరథ, మహారథ సమరథ అర్థరథులు ఎవరెవరో నిర్ణయించి చెబుతాను విను. కురువృద్ధుడైన బాహ్లికుడు అతిరథోత్తముడు. ఆయన కుమారులైన సోమదత్తుడూ శృతకీర్తికూడా అతిరథులే. దుర్యోదనా ! నీవు అతిరథుడివి. నీ తమ్ములు సమరథులు. యాదవ రాజైన కృతవర్మ అతిరథుడు. మద్రదేశపు శల్యుడు అతిరథుడు. భూరిశ్రవుడు కూడా అతిరథుడే. నీ చెల్లెలి భర్త సైంధవుడు మహారథుడు. కాంభోజ రాజైన సుదక్షిణుడు సమరథుడు. మాహిష్మతీ దేశపు నీలుడు అతిరథుడు. అవంతీ దేశాధిపతులైన విందుడు, అనువిందుడు అర్థరథులు. త్రిగర్త దేశాధిపతులు ఐదుగురు మహారథులు. నీ కొడుకు లక్ష్మణకుమారుడు సమరథుడు. బృహద్బలుడు దండధారుడు కూడా సమరథులే. కృపాచార్యులవారు అతిరథుడు. నీ మామ శకుని సమరథుడు. ద్రోణాచార్యులవారు అతిరథోత్తముడు. ప్రాగ్జ్యోతిషపు రాజు భగదత్తుడు సమరథుడు. గాంధారదేశాధీశులు సమరథులు.



పాండవపక్షానగల వీరులగురించి చెబుతాను విను.

ధర్మరాజు అతిరథుడు. భీముడు అతిరథ శ్రేష్టుడు. నకుల సహదేవులు సమరథులు. ద్రౌపదీ కుమారులు మహారథులు. విరటుని కొడుకు ఉత్తరుడు మహారథుడు. అతిరథ శ్రేష్టుడు అభిమన్యుడు. సాత్యకి అతిరథుడు. ద్రుపదుడు మహారథుడు. దృష్టద్యుమ్నుడు అతిరథుడు. శిఖండి దృష్టకేతు భోజుడు ఉత్తమోజుడు యుధామన్యుడు మహారథులు. కేకయ రాజులు కాశీ దేశాధిపతులు చిత్రాయుధుడు చేకితానుడు మహారథులు. అతిరథులకే అతిరథుడు అనదగ్గ భీముని కొడుకు ఘటోత్కచుడు మాయా యుద్ధంలో పేరుమోసినవాడు. నాకు తెలిసిన కొద్దిమంది గురించి మాత్రం చెప్పాను. ఇటు కురు పక్షంలోనూ అటు పాండవ పక్షంలోనూ నాకు గుర్తుకు రాని తెలియని వీరులు వందలాది మంది వున్నారు."

"పితామహా ! అందరిగురించి చెప్పావు కానీ కర్ణార్జునులగురించి చెప్పలేదేమిటి ? వాళ్ళగురించి కూడా చెప్పు." అంటూ అడిగాడు సుయోధనుడు.

" అర్జునుడు అతిరథ శ్రేష్టుడు"

" తాతా ! మరి నా స్నేహితుడు కర్ణుడు ? "

" కర్ణుడు అర్థరథుడు "

" మహా వీరుడైన కర్ణుడు అర్థరథుడా ! ఏమంటున్నావు తాతా !"

" అవును సుయోధనా ! కర్ణుడు అర్థరథుడే ! శక్తి సంపన్నమైన కవచకుండలాలు దేవేంద్రునికి దానం చేశాడు. భార్గవరామ శాపం భూదేవి శాపం వుండనేవుంది. అమృతమయమైన కవచకుండలాలతోనే కర్ణుని వీరత్వం బూడిదైపోయింది. శక్తి హీనుడూ శాపగ్రస్తుడూ అయినవాడు అర్థరథుడుగాక అతిరథుడెలా అవుతాడు.

మండిపడ్డాడు కర్ణుడు.

లావాచిమ్ముతున్న అగ్నిపర్వతంలా ఎగసిపడ్డాడు.

"గాంగేయా ! చాలించు నీ వీరనిర్ణయం ! పక్షపాతంతో పాండవ రక్షణకోసం నీవు చేస్తున్న అతిరథ మహారథుల నిర్ణయం నిందార్హం ! ముదిమితో మతితప్పిన నిన్ను కురుమహాసేనానిగా నిర్ణయించటం దుర్యోధనుని దురదృష్టం! అంగ వంగ కళింగ కాశ్మీర దేశాలను జయించిన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మహావీరుడనైన నేను అర్థరథుడనా ! భీష్మా ! నీ మహారథ నిర్ణయంలోనే నీవెంతటి ప్రభుభక్తికలవాడవో తెలుస్తోంది. నీ నరనరాలలో పాండవప్రేమ జీర్ణించుకొనివుంది. శాపగ్రస్తుడన్న నెపంతో సమస్త వీరుల సమక్షంలో నన్ను చులకనగా అర్థరథుడ్ని చేసి నీ ఆధిక్యతకు నీవే మసిబూసుకొన్నావు. ఇందరి రాజన్యులముందు నన్ను అవమానంపాలుచేశావు ! నేను అర్జునునికి ప్రతిస్పర్థినన్న కారణంతోనే నన్ను అర్థరథునిగా నిరూపించదలచిన నీ విజ్ఞతకు నేను అసహ్యపడు తున్నాను. ధిక్ !! ”

“కర్ణా ! నీకున్న అర్హతలేమిటో ఈ రాజలోకానికి తెలియనిది కాదు. నేను చేసిన నిర్ణయం న్యాయమో కాదో నాకు తెలుసు! ” అన్నాడు భీష్ముడు.

“ఏమిటి నీకు తెలిసింది భీష్మా! శత్రుపోరాటానికి కావలిసింది కండలు నిండినశరీరంమాత్రమే కాదు తెగించి పోరాడగల గుండెధైర్యం, ప్రాణాలను గడ్డిపూచగా చూడగల ప్రభుభక్తి ,ఆత్మస్థైర్యంవుండాలి. నా రాజుకోసం నేనిక్కడికిక్కడే చావటానికి సిద్ధం! అర్జునునితో పోరాడటానికి నాకే అర్హతచాలు.” మండిపోయాడు కర్ణుడు.

MOHANPUBLICATIONS.COM

“కర్ణా! యుద్ధరంగానికి కావలిసింది చచ్చిపోయేవాళ్ళు కాదు, చంప గల్గినవాళ్ళు మాత్రమే కావాలి ! కురుమహాసేనానిగా నా నిర్ణయం అనుల్లం ఘనీయం!

భీష్మకర్ణుల వాదోపవాదాలువింటూ హతాశుడయ్యాడు దుర్యోధనుడు.

కర్ణ భీష్ములు వాదోపవాదాలకు దిగటం దుర్యోధనునికి ప్రాణసంకటంగా పరిణమించింది. మహా సేనాధిపతియైన భీష్మునికి చెప్పలేడు ! ప్రాణమిత్రుడైన కర్ణుని వారించలేడు ! ఏమీ తోచని స్థితిలో పితామహునితో అన్నాడు–

“పితామహా! ఏమిటీ పరస్పర నిందారోపణలు! నాకోసం పోరాడవలసింది పోయి మీలో మీరే కయ్యానికి దిగటం ఏమిటి ? దయ చేసి కర్ణుడ్ని క్షమించు తాతా ”

“ నీ మిత్రుడన్న కారణంవల్లనే బ్రతికిపోయాడు ” అన్నాడు భీష్ముడు.

“మిత్రమా దుర్యోధనా ! ఈ ముసలి భీష్మునివల్ల మనకు విజయం దొరకటంకల్ల ! ఈయన యుద్ధంలో వున్నంతవరకూ నేను యుద్ధం చేయను! ఈ భీష్ముడు కేవలం తనవల్లనే నీకు విజయం కల్గుతుందన్నట్లుగా మాట్లాడుతున్నాడుగదా! అదీచూస్తాను.” అంటూ రుసరుసలాడుతూ కోపంగా వెళ్ళిపోయాడు.



కుడితిలో పడ్డ ఎలుకలాగా అయ్యాడు దుర్యోధనుడు

కురురాజన్యసభ కొంతసేపు మౌనమైపోయింది.

మౌనాన్ని ఛేధిస్తూ దుర్యోధనుడు భీష్మునితో వినయంగా ఇలా అన్నాడు.

“ పితామహా ! నీ పెద్దరికాన్ని మన్నించి, నీ వీరవిక్రమాలు గుర్తించి, నీ విద్యాధిక్య తను సమాదరించి నా భవిష్యత్తును నీ చేతుల్లో పెడుతున్నాను. హస్తినాపుర సామ్రాజ్య కీర్తిని నీవే కాపాడవలసినవాడవు. ”

“భయపడకు దుర్యోధనా ! ఈ తాతను చేవచచ్చినవాడిగా భావిస్తున్నావేమో ! నేను కళ్ళు తెరిచి నిలుచుంటే దేవేంద్రాదులే భయపడతారు. నేనెంతటి వయోవృద్ధుడ నైనా నన్నెదిరించి నిలువగల మగరాయుడు ఈ పృథ్విలో లేడు. కర్ణుడు లేడన్న అసంతృప్తి నీకొద్దు. నేనేమిటో నీకు తెలిసినా నీ తృప్తికోసం చెబుతున్నాను విను ! ప్రతిరోజూ పదివేలమంది సైనికుల్ని చంపుతాను. పాండవ వీరుల్ని పరుగులు తీయిస్తాను. కృష్ణా ర్జునులను దడదడ లాడిస్తాను. ముఖ్యమైన మాటొకటి విను. ‘ ఏ కృష్ణుడు ఆయుధం పట్టనని ప్రతిజ్ఞ చేశాడో ఆ కృష్ణునిచేత ఆయుధం పట్టిస్తాను ’ కానీ . . . . . .

“ కానీ అంటూ ఆగిపోయావేం తాతా ! ఏమిటో చెప్పండి. ”

“నాయనా ! వంశోద్ధరణకోసం జీవితసుఖాలను తృణప్రాయంగా చూచినవాడ్ని. ఆకారణంవల్ల పాండవులను మాత్రం నా చేతులతో నేను చంపలేను ! నేను పెంచిన తీగను నా చేతులతో త్రుంచలేను! పాండవ సైన్య శక్తిని నాశనం చేస్తాను తప్ప పాండవ వధ మాత్రం నావల్లకాదు ! అంతేకాదు నాకు కొన్ని నియమాలున్నాయి. ఆడువారితోనూ నపుంసకులతోనూ యుద్ధం చేయను. ద్రుపదుని కొడుకు శిఖండి నాకెదురుపడకుండా చూసే భాధ్యత నీది.”

“ ఆ శిఖండి విషయం నేను చూచుకొంటాను తాతా ! ”

“ దుర్యోధనా ! నాలో శక్తివున్నంతవరకూ నీకోసమే పోరాడుతాను.”

“ నాకే వరంచాలు. పితామహా ! పాండవ సైన్యాన్ని నాశనం చేయటానికి నీకు ఎన్ని రోజులు పడుతుంది. ” అడిగాడు దుర్యోధనుడు.

“ నా ఒక్కనికైతే నెల రోజులైనా కావల్సి వస్తుందేమో ! ” అన్నాడు భీష్ముడు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" నాకూ నెలరోజులు పడుతుంది " అన్నాడు ద్రోణాచార్యుడు.

" నాకు పదిరోజులు చాలు " అన్నాడు అశ్వత్థామ

"నాకు రెండు నెలలైనా పడుతుంది" అన్నాడు కృపాచార్యుడు.

ఇంతటితో ఆనాటి కురుయుద్ధసభ ముగిసిపోయింది. తరువాత దుర్యోధనుడు కర్ణుని అడిగాడు. " కర్ణా ! పాండవ సైన్యాన్ని నిర్జించటానికి నీకెన్ని రోజులు పడుతుంది."

" దుర్యోధనా! నాకు రెండు రోజులే చాలు " అన్నాడు కర్ణుడు.

ఈ విషయం చారులద్వారా విన్నాడు ధర్మరాజు. వెంటనే అర్జునుడ్ని పిలిపించివిషయమంతా చెప్పి " అర్జునా ! కురువీరుల మాటలు విన్నావు గదా! మరి నీ విషయం చెప్పు ! కౌరవ సేనను నాశనం చేయటానికి నీకెంత సమయం పడుతుంది." అని అడిగాడు ధర్మరాజు.

"అన్నయ్యా ! కౌరవసైన్యాన్ని నాశనం చేయటానికి నాకొక్క నిముషం చాలు.! నా దగ్గర శివప్రసాదితమైన 'పాశుపతాస్త్రం' వున్న విషయం తెలియదా! కానీ సాధ్య మైనంతవరకు ఈ యుద్ధంలో ఆ దివ్యాస్త్రాన్ని ప్రయోగించను." అన్నాడు పార్థుడు.

## యుద్ధనియమం

కురుక్షేత్ర యుద్ధానికి ఇరుపక్షాలు యుద్ధనియమాలు పెట్టుకొన్నాయి.

సూర్యాస్త సమయంకాగానే యుద్ధం నిలిపివేయాలి.

యుద్ధం నిలిపివేసిన తరువాత ఎవరూ కత్తులు దూయకూడదు.

పారిపోతున్నవాడ్ని చంపకూడదు.

ఆయుధం లేనివాడ్ని చంపకూడదు.

శరణన్నవాడ్ని చంపకూడదు.

రథికుడు రథికునితోనే యుద్ధం చేయాలి.

అశ్వికుడు అశ్వికునితోనే యుద్ధం చేయాలి.

ఎవరైనా సమబలులతోనే పోరాడాలి.

రథాలు తోలేవారిని, ఆయుధాలు అందించేవారిని, ఆహారాలు తెచ్చేవారిని, భేరీలు మ్రోగించేవారిని ఎవ్వరూ చంపకూడదు. ఈ నియమా లకు అందరూ అంగీకరించారు.



# భీష్మ పర్వం

వేదపండితుల పవిత్ర మంత్రధ్వనితో, వందిమాగధుల వందనాలతో, సమస్త వీరవరేణ్యుల మధ్య పుణ్యాంగనలు భీష్మాచార్యుల నుదుట వీరతిలకం దిద్దారు. వేద పండితుడు గంగాజలాన్ని అభిషేకించి సర్వ సైన్యాధిపత్యాన్ని కట్టబెట్టారు. దుర్యోధనుడు సగౌరవంగా భీష్ముని చేతికి ఆయుధాలనం దించాడు. తెల్లని కోరమీసంతో, పండిన తలతో, చెక్కుచెదరని ఉక్కుబలంతో, అపర మహేశ్వరునిలా వున్న భీష్ముని చూచి అందరూ పులకించిపోయారు.

వేదాంతి - తాత్వికుడు - సుజ్ఞాని - కర్మయోగి - వయోవృద్ధుడు- విద్యాధికుడైన భీష్ముడు కదనరంగానికి బయలుదేరుతుంటే మానవులే కాదు దేవతలు సైతం తొంగి చూచారు. వసువులు ఆనందంతో పులకించి పోయారు. గంగాసాగరం పొంగి పొంగి పొర్లింది. ఆకాశం గర్జించింది.

వీరమాతలు, వీరపత్నులు, స్త్రీలందరూ కానున్న విధినియమానికి కాబోయే సమరానికి వినమ్రంగా తలలువంచి కురుక్షేత్రపు దిక్కుగా దీనంగా చూస్తుండి పోయారు.

ఇక్కడిలా వుండగా

హస్తినాపురంలో ధృతరాష్ట్రుడు ఇరుపక్షాల బలాబలాలను తూకం వేసుకొంటూ విజయలక్ష్మి ఎవరిని వరిస్తుందో తెల్సుకోలేక తికమక పడుతున్నాడు. అదే సమయానికి వేదవ్యాస మహర్షి ధృతరాష్ట్ర మందిరానికి విచ్చేశాడు. పుత్ర సత్కారాన్ని స్వీకరించిన తరువాత క్షేమ సమాచారమడి గాడు. గొల్లుమంటూ ఏడ్చాడు ధృతరాష్ట్రుడు. తన అసమర్థతను ఏకరువు పెడుతూ -

" తండ్రీ ! గ్రుడ్డివాడిని నేను ! ఏం జరుగుతన్నదో ! ఏం జరుగనుందో తెలియని వాడిని ! నా దురదృష్టాన్ని ఏమని చెప్పను. "

"నాయనా ! నీకు దృష్టిని ప్రసాదించమంటావా!" అడిగాడు వ్యాసుడు.

" వద్దు తండ్రీ ! వద్దు ! బాల్య యవ్వన కౌమారాలు ఈ గ్రుడ్డితనంతోనే గడచి పోయాయి. కొడుకులు కత్తులు దూసుకొంటున్న ఈ సమయంలో నాకు కంటి చూపు నిచ్చి దారుణ వ్యధకు గురి చేయవద్దు తండ్రీ ! నన్నిలాగే వుండిపోనీ ! కానీ ఈ కురుక్షేత్ర యుద్ధంలో ఎవరెవరు ఏమైపోతారోనన్న తపన నన్ను నిలువనీయటంలేదు. కాబట్టి నాకు యుద్ధవార్తలు తెల్సుకొనే అవకాశం కల్పించుచాలు ! "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"సరే కుమారా ! సంజయునికి అదృశ్యశక్తినీ, శీఘ్రగమనాన్నీ ప్రదానం చేస్తాను. ఏ అస్త్ర శస్త్రాలు అతడ్ని తాకవు. కురుక్షేత్ర విషయాలన్నీ నీకతడే వివరిస్తాడు." అని చెప్పి సంజయునికి దివ్యశక్తి ప్రసాదించి వ్యాసమహర్షి వెళ్లిపోయాడు.

## యుద్ధానుమతి

ఆరోజు అమావాస్య

అది హేమంతమాస శుక్లపక్షం

వశిష్టగ్రహం అరుంధతీ నక్షత్రానికి వెనుకగా వుంది. శనైశ్చరుడు రోహిణీ నక్షత్రాన్ని పీడిస్తున్నాడు. రాహువు సూర్యునికి దగ్గరగా వున్నాడు. ధూమకేతువు పుష్యమీ నక్షత్రాన్ని ఆక్రమించి వున్నాడు. మఘానక్షత్రంలో అంగారకుడు,శ్రవణా నక్షత్రంలో బృహస్పతీ వక్రిస్తున్నారు. యమునిచే ఉత్తరా నక్షత్రం ఆక్రమింప బడింది. అంగారకుడు ధనుస్సులో వున్నాడు. ఇది ఆనాటి గ్రహగతి గ్రహస్థితి.

MOHANPUBLICATIONS.COM

అతిరథ మహారథులతో కురుపాండవ సైన్యాలు కురుక్షేత్రంలో మోహరించి వున్నాయి. యుద్ధప్రారంభానికింకా కొంత వ్యవధి మాత్రమే వుంది.

ధర్మరాజు రణభూమికి వస్తూనే కురుసైన్యంవంక పరికించి చూచాడు. కురువృద్ధ గురువృద్ధులను చూచిన ధర్మజుని మనస్సు కొద్దిగా వణికింది. వెంటనే రథం దిగాడు. ఆయుధాలను రథంలోవుంచి కాలినడకన కురుసైన్యంవైపు వెళ్ళసాగాడు. భీమార్జునలకు ధర్మజుని ఈ విచిత్ర ప్రవర్తన భోధపడక ధర్మరాజును ఆపటానికి ప్రయత్నించబోతే కృష్ణుడు వారించాడు. ధర్మజుని మనోగతం కృష్ణునికి మాత్రమే తెలుసు. కాలినడకన వెళ్ళి పితామహుడైన భీష్మునికి శిరస్సువంచి నమస్కరించాడు.

"తాతా ! యుద్ధసన్నద్ధుడనై వచ్చాను. నీ ఆశీస్సులే నాకు శ్రీరక్ష ! కురువంశ రక్షకులైన మీతో మేము యుద్ధంచేయవలసిరావటం మా దురదృష్టం ! మమ్ముల్ని క్షమించండి పితామహా ! మీరు అనుమతిస్తేనేగాని నేను యుద్ధం ప్రారంభించను !" అంటూ దీనంగా తలవంచాడు.

ధర్మరాజు వినయానికి పొంగిపోయాడు భీష్ముడు.

"మనుమడా ! నీ వినయం నన్ను సంతోషపరచిందోయ్ ! కులపెద్దల మీద నీకున్న భక్తిభావానికి నేను సంతసిస్తున్నాను. నీకేం వరం కావాలో



కోరుకో ! నీ పక్షాన యుద్ధం చేయటం తప్ప మరేం కోరినా ఇస్తాను. కోరుకో ! "

"తాతా! నీవు ధనుర్బాణాలు చేత ధరించివుండగా దేవతలైనా నీముందు నిలువలేరు గదా ! మామూలు మనుష్యులమైన మేము నిన్ను ఎదిరించి పోరాడగలమా ! ఈ కురుక్షేత్ర రణరంగంలో నిన్ను నిలువరించి గెలువగల మార్గం చెప్పండి. " ధర్మజుని కోరికకు నవ్వాడు భీష్ముడు.

"నీవన్నమాట నిజం ధర్మజా ! నా చేతిలో విల్లుబాణాలున్నంతసేపూ నన్నెదిరించి నిలువగల వీరుడింకా పుట్టలేదు. రణరంగంలో నన్ను గెలువగల మార్గం అడిగావు. అది చెప్పటానికి ఇది సమయం కాదు ! యుద్ధ అనుమతినిస్తున్నాను వెళ్ళి రా !"

భీష్ముని మాటలకు కొంత ఊరటచెందాడు ధర్మజుడు. తరువాత అస్త్ర విద్యా గురువైన ద్రోణాచార్యునివద్దకు వెళ్ళి శిరసాభివందనంచేసి యుద్ధ అనుమతి కోరాడు.

"యుధిష్ఠిరా ! నీ గురుభక్తి అమోఘం ! నీ ప్రతిపక్షాన నిలబడి యుద్ధం చేయ బోతున్న నన్ను ఇంతగా అభిమానించటం ఆనందంగానూ అద్భుతంగానూవుంది. వెళ్ళు ! నిర్భయంగా యుద్ధాన్ని ప్రారంభించు. "

"గురువర్యా ! మీ వద్ద ధనుర్విద్య నేర్చుకొన్న మీ శిష్యులంగదా ! మీ శక్తియుక్తుల ముందు మేమెంత ! మీతో యుద్ధానికి తలబడటం మా దురదృష్టం కాక మరేమిటి ! మా తప్పును మన్నించండి ఆచార్యదేవా "

"ఇది యుద్ధ క్షేత్రం ధర్మజా ! ఇక్కడ శౌర్య పరాక్రమాలకేగాని భక్తి బాంధవ్యాల ప్రసక్తిలేదు. ధైర్యంగా యుద్ధం చేయండి. "

" గురువర్యా ! విజయశాలివిగమ్మని ఆశీర్వదించండి ! "

"వాసుదేవుడు నీ అండనుండగా నా ఆశీస్సులతో పనిలేదు నాయనా!"

" ద్రోణదేవా ! మీరు హూంకరించి నిలబడితే మిమ్ములను ఎదిరించి నిలువగల శక్తి మాకెవరికీ లేదు. విధివశాన అంతటి సమయంవస్తే మిమ్ములను గెలువగల మార్గమైనా చెప్పండి. " ప్రాధేయ పడాడు ధర్మరాజు.

"నా ముందు నిలబడి దీనంగా ప్రాధేయపడుతున్నావుగాబట్టి చెబుతున్నాను విను ! నా చేత ధనువు వున్నంతవరకూ నన్నెవరూ ఎదిరించి నిలువలేరు. నేను ధను ర్బాణాలు వదలివేసి వున్నతరుణంలోనే ఎవరైనా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గెలువగలరోయ్ ! నేను అస్త్రసన్యాసం చేసిన సమయంలో మాత్రమే గెలువవచ్చు ! ”

“నీ శిష్యవాత్సల్యానికి ధన్యుడను గురుదేవా ! ”

ద్రోణునికి పాదాభివందనంచేసి కృపాచార్యులవద్దకు వెళ్ళాడు. యుద్ధానుమతిని కోరాడు. కృపాచారుడు చిరంజీవి. ఆయనను చంపటం ఎవరివల్లనూ కాని పని. ఆయన్ని ప్రసన్నుడిగా చేసుకోవటం తప్ప మరొక మార్గంలేదెవ్వరికి ! కృపాచార్యునివద్ద సెలవు తీసుకొని శల్యుని దగ్గరకు వెళ్ళి నమస్కరించి అనుమతిని కోరాడు ధర్మజుడు.

ధర్మజుని సమయ స్ఫూర్తికి ఎంతగానో మెచ్చుకొన్నాడు కృష్ణుడు.

ధర్మరాజు పెద్దలందరివద్దా యుద్ధానుమతిని పొంది ఉభయ సైన్యాలకు మధ్యగా నిలబడి కురుసైన్యంవంక చూస్తూ –

“వీరులారా! మీలో ఎవరైనా మనసు మార్చుకొని నా పక్షానికి రాదలచినవారుంటే రావచ్చు ! వారిని సవినయంగా ఆహ్వానిస్తున్నాను. ” అన్నాడు.

ధర్మజుని మాట వింటూనే దుర్యోధనుని తమ్ముడు యుయుత్సుడు ధర్మరాజు వద్దకొచ్చాడు. పాండవ సైన్యంలో చేరిపోయాడు. ధర్మజుడు సంతోష పడ్డాడు.

## భగవద్గీత

అగ్నిదేవ ప్రసాదితమైన ధర్మార్థ కామ మోక్షమనే పురుషార్థ సూచకమైన నాల్గుఅశ్వాలు పూన్చిన పార్థునిరథానికి సారథిగా కృష్ణుడు చిరునవ్వు లొలకిస్తూ పాండవ సైన్యానికి ముందుగావున్నాడు. అక్షయ తూణీరాలు ధరించిన అర్జునుడు గాండీవ ధనుస్సును ఎడమచేతపట్టుకొని చూపుకందని దూరంవరకూ బారులు తీరివున్న కురుసైన్యాన్ని చూస్తూ నిల్చున్నాడు. యుద్ధప్రారంభానికింకా కొద్ది సమయంవుంది.

“బావా కృష్ణా ! వందలాది వీరులున్న కురుబలంలో నేనెవరితో యుద్ధం చేయాలి” అర్జునుని సమరోత్సాహంలో అపశృతి విన్పించింది కృష్ణునికి!

“సందేహమెందుకు అర్జునా ! మన రథాన్ని ఈ చివరినుండి ఆ చివరివరకూ నడిపిస్తాను. కురుబలంలోని శత్రువీరులందరినీ చూడు. ” అంటూ తెల్లని గుర్రాలను ముందుకు దూకించాడు వాసుదేవుడు.



కురుపక్షానవున్న వీరులందరినీ చూస్తున్నాడు అర్జునుడు. తాతలు, తండ్రులు, గురువులు, మిత్రులు ,బంధువులు, సోదరులు, మొదలైనవారి నందరినీ చూచాడు. అర్జునుని సమరోత్సాహం నిముష నిముషానికి నీరుగారిపోతున్నది. దిగులు పడ్డాడు. నిరాశపడ్డాడు. గాండీవాన్ని పక్కకు పెట్టి రథంలో నిరుత్సాహంతో కూలబడిపోయాడు అర్జునుడు.

అర్జునుని గమనించాడు కృష్ణుడు.

“ అర్జునా! ఏమిటిది ! కురువీరుల్ని చూచి భయపడుతున్నావా ! ”

“ కాదు కృష్ణా ! భయంకాదు ! ”

“ మరేమిటి ! నీ ముఖంలో దైన్యం కనబడుతున్నదేమిటి !”

“ వాసుదేవా ! కౌరవ సైన్యంలోనివారెవ్వరూ నాకు శత్రువులుగా కన్పించటంలేదు. ఆప్తులు, ఆత్మీయులు, గురువులు, కులపెద్దలు, బంధు బాంధవులతో నిండివున్న కురుసైన్యం నాకు శత్రుసైన్యంలా కన్పించటం లేదు. పాదాలంటి ప్రణమిల్లవల్సిన పెద్దలపై బాణాలు వేయటం నా వల్లకాదు! సోదరుల పై కత్తి దూయలేను ! కృష్ణా ! అసలీ యుద్ధం ఎందుకు? దేనికోసం? ఇందరి ప్రాణాలు తీసి పొందే సుఖమేమిటి? బావా! నేను ఈ రక్తాన్నం తినలేను. అందరినీ చంపి పొందే రాజ్యాధి కారంకన్నా అరణ్య వాసమే సుఖంకాదా ! ” నిర్వేదంగా అన్నాడు అర్జునుడు.

“బావా అర్జునా! ఏమిటీ బేలతనం ! క్షత్రియ ధర్మాన్ని మరచి నీవు నిర్వీర్యుడవైతే శత్రురాజులు చూచి అపహాస్యం చేయరా ! లే బావా! లేచి నిలబడు ! ” అన్నాడు కృష్ణుడు

“అదిగో అటుచూడు కృష్ణా! తండ్రిలేని మమ్ముల్ని పెంచి ఇంతటి వారినిగా చేసిన మా తాత గాంగేయుడ్ని చూడు! ఇదిగో ఇటు చూడు నన్ను ఇంతటి మహా వీరుడిగా చేసిన గురుదేవుడు ద్రోణాచార్యుడ్ని చూడు! మాకు ఓనమాలు దిద్దించిన విద్యా గురువు కృపాచార్యుని చూడు! చిన్నతనాన నాతో ఆటలాడి పెరిగి పెద్దవాడైన గురుపుత్రుడు అశ్వత్థామను చూడు ! అతి వయోవృద్ధుడు బాహ్లికులవార్ని చూడు ! మా తల్లి మాద్రికి తోబుట్టువు శల్యుడ్ని చూడు! బావా! వీరందరిలో నాకు శత్రువులెవరు. కురువృద్ధ గురువృద్ధ బంధు బాంధవులను చంపించి మా అన్న ధర్మరాజు అధిష్టించేది రత్నసింహాసనంకాదు రక్తసింహాసనం !

అర్జునుడు రాగవివసుడయ్యాడని తెల్సుకొన్నాడు కృష్ణుడు. రథాన్ని సైన్యానికి దూరంగా తీసుకెళ్ళి రథంనిల్పి క్రిందకుదిగి అర్జునుని భుజంమీద

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అనునయంగా చేయివేశాడు. పార్థుని కనుకొలకుల్లో నిల్చివున్న కరుణాశ్రువుల్ని తన ఉత్తరీయంతో తుడుస్తూ –

“అర్జునా! ఏ కుల గురువృద్ధులగురించి నీవు తపిస్తున్నావో వారందరూ ద్రౌపదీ మానభంగంనాడు ఏం చేయగలిగారు. ! దుర్యోధనుని దుర్మతాన్ని ఎంతవరకు ఆపగలిగారు ! మాయాజూదం ఆడి మిమ్ములను దుర్యోధనుడు దాసులను చేసుకొన్నపుడు వీరందరూ ఏం చేయగలిగారు! పాంచాలికి వేశ్యాతనం అంటగట్టి అవహేళన చేస్తుంటే ఎవరు నోరు మూయించ గలిగారు! బావా అర్జునా! నీవు కురు సైన్యాన్ని మాత్రమే చూస్తున్నావు గానీ నీ సైన్యాన్ని చూడొకసారి ! మీకోసం తమ ప్రాణాలను కూడా తృణ ప్రాయంగా భావించి విజయమో వీరస్వర్గమో అనుకొని నిలచిన మీ పక్షపు వీరుల్నీ, సైనికుల్నీచూడు! నీవేదో మహావీరుడవని నమ్మివున్నారందరూ. నీవు రోటిలో తలపెట్టి రోకటి పోటుకు భయపడుతున్నావు ! నీ ప్రవర్తన నాకు సిగ్గు కల్గిస్తున్నది !

అర్జునా! నీవు బ్రతికించదలచినా బ్రతుకగలిగినవారెవ్వరూ కురు పక్షంలో లేరు భీష్ముని మరణంకోసమే పుట్టినవాడు శిఖండి ! ద్రోణుని చావుకోసమే జన్మించినవాడు దృష్టద్యుమ్నుడు! దుర్యోధనుని దుర్భర మరణంకోసమే పుట్టినవాడు భీమసేనుడు ! కర్ణునికోసమే నీవున్నావు ! పార్థా! ఈ యుద్ధం విధి నిర్ణయం! దీన్ని ఆపగలిగిన శక్తి నీకూ నాకూలేదు! త్రిమూర్తులు ఏకమైనా ఈ విధినియమాన్ని అడ్డగించలేరు !

అంతేకాదయ్యా ! మరణాన్ని గురించి భయపడటం అవివేక లక్షణం! పుట్టినవాడు ఎంతటి గొప్పవాడైనా ఎంతటి మహాత్ముడైనా గిట్టక తప్పదు. తప్పని మరణంగురించి తప్పుగా ఆలోచిస్తున్నావు ! ఎంతటి మహాస్త్రాలనైనా ప్రయోగించి చంపలేనిది ‘ ఆత్మ’ను మాత్రమే ! ఆత్మకు చావులేదు ! శరీరానికి శాశ్వతత్వంలేదు ! నిత్య సృష్టిలో నిరంతర ప్రయాణం సాగించే ఆత్మకు ఈ శరీరం ఒక మజిలీ మాత్రమే ! చంపటానికి నీవెవరు ! చావటానికి వారెవరు !

అర్జునా! ఈ చావుపుట్టుకలకు నీవు నేను వాడు వీడు ఎవడూ కారణంకాదు. ఎవరమూ కారకులం కాదు. విధి నియమాన్ని నీవు అనుసరిస్తున్నావు అంతే. దైవనిర్ణయానికి నీవొక కారకుడవేకాని నియమానివి కాదు !



అర్జునా ! నాగురించి నీవేమనుకొంటున్నావు ? నేనెవ్వరను కొంటున్నావు ? సమస్త సృష్టి స్థితి లయ కార్యాలకు మూల పురుషుడను మూల కారకుడను నేనే ! ఈ చరాచర జీవరాసుల జీవాన్ని నేనే ! నాకు మొదలుగానీ మధ్యగానీ చివరగానీ లేదు ! మోహాన్ని విడచి నన్నొకసారిచూడు ! నన్ను చూడగలిగిన దివ్య దృష్టిని నీకిస్తున్నాను. సహస్ర సూర్య కాంతులతో పవిత్రాత్ములకు పరమ ఋషులకూ తప్ప పామరులకు చూడ సాధ్యంకాని విశ్వరూపాన్ని చూపించాడు కృష్ణుడు.

బ్రహ్మాది దేవతలు
యక్షరాక్షస గంధర్వులు
సూర్య చంద్రాది నక్షత్రాలు
దేవ ఋషులు
నదులు
సముద్రాలు
పంచభూతాలు
దేవేంద్రాది దేవతాగణాలు
భూత భవిష్య వర్తమానకాలాలు
సకల చరాచర సృష్టినంతటినీ దివ్యదృష్టితో చూచాడు అర్జునుడు.
మోహం తొలిగిపోయింది.

పారవశ్యంతో రెండుచేతులెత్తి నమస్కరించాడు.

“ప్రభూ ! ఆదిమధ్యాంతరహితా ! సృష్టిస్థితి లయకారకా ! అనంతా! అచ్యుతా ! జగదాధారా ! నాలోని అజ్ఞానం కరిగిపోయింది. భవబంధ వ్యామోహం త్రెగిపోయింది. కారణ జన్ముడవైన నీ శక్తిని కించిత్తుగా ఊహించాను ! నన్ను మన్నించు దేవా ! నీ విశ్వరూపాన్ని చూడలేకున్నాను. శాంత స్వరూపుడవై నన్ను కరుణించు. నీ మోహన రూపాన్ని ధరించి నన్ను ధన్యుడ్ని చేయి మాధవా ! అంటూ దీనుడై ప్రార్థించాడు” అర్జునుడు.

విశ్వరూపాన్ని వదలి మోహన రూపుడై ముందు నిలిచాడు కృష్ణుడు.

అర్జునుడు పారవశ్యంతో కృష్ణుని కాళ్ళను చుట్టుకొన్నాడు.

అర్జునుని ప్రేమతో సమాదరించాడు కృష్ణుడు.

అర్జునా ! అధర్మం పెచ్చుమీరి ధర్మానికి హానికలిగిననాడు ధర్మరక్షణకోసం నాకు నేనుగానే పుడతాను ! ప్రతిఫలాపేక్ష లేకుండా కర్మపరుడైనవానికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నేనెపుడూ తోడునీడగావుంటాను. సుఖాలకోసమై నన్ను ప్రేమించరాదు. ఎపుడెపుడు ఎవరెవరికి ఏమేమి ఇవ్వాలో నాకు తెలుసు. వేష భూషణాలకు, అలంకారాలకు, ఆడంబరాలకు, కానుకలకు నేను లొంగను. హృదయపూర్వకంగా భక్తితో నాకోసం సమర్పించే గడ్డి పూవును బంగారుపర్వతంకన్నా గొప్పదిగా భావిస్తాను. సమస్త జీవరాసులలోనూ నేను వున్నానన్న నిజం తెలుసుకొన్నవాడే నాకు ప్రియభక్తుడు. నన్ను ప్రేమించేవారు నాకోసం తిరుగ నక్కరలేదు. నావారికోసం నేనే వెదుక్కొని వస్తాను. కర్తవ్యాలను మరచిపోయి కావిధరించినంత మాత్రాన నేను ప్రసన్నుడను కాను.

కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన ।
హే కర్మ ఫలహేతుర్భూః మాతేసంగోస్త్వ కర్మణి ॥
యోనహృష్యతి నద్వేష్టి నశోచతి నకాంక్షతి ।
శుభాశుభ పరిత్యాగీ భక్తిమాన్ యః సమేప్రియః ॥

అర్జునుని వ్యామోహం తొలగిపోయింది. ధనుర్బాణాలు ధరించి సమర సన్నద్ధుడయ్యాడు. దివ్యకాంచన రథమెక్కాడు. అర్జునుడిపుడు సాన బట్టిన వజ్రంలావున్నాడు. రథమెక్కి పగ్గాలుపట్టి గుర్రాలను అదలించాడు కృష్ణుడు. సైన్య సముద్రంలోకి దూసుకెళ్ళింది రథం.

## కురుక్షేత్ర యుద్ధం

తూర్పు దిక్కునకెదురుగా పడమర వైపు పాండవులు, పడమట దిక్కునకెదురుగా తూర్పువైపున కౌరవులు తమతమ సైన్యాలను మోహరించారు. ఉభయ పక్షాలలో వందలాది మంది వీరులున్నా కురుసైన్యానికి భీష్ముడు పాండవసైన్యానికి భీముడు పెట్టని కోటలాంటివారు. భీష్మ భీములిద్దరూ పదేసిమంది అతిరథులతో సమానమైనవాళ్ళు.

కురుక్షేత్రంలో కాలుపెట్టిన వీరులకు మరణ భయంవుండదట !

కురుక్షేత్రంలో మరణించినవారికి వీరస్వర్గం లభిస్తుందని నమ్మకం.
యుద్ధసమయం సూచిస్తూ భేరీనాదాలు మ్రోగాయి.
కృష్ణుడు పాంచజన్య శంఖాన్ని కుడిచేతబట్టి వూదాడు.
భూమి దద్దరిల్లిపోయింది.
ఏనుగులు ఘీంకరించాయి.

యుద్ధోన్మాదంతో సైనికులందరూ " హురే హురే " అంటూ అరిచారు.

కురుపాండవ సైన్యాలు కలియబడ్డాయి.



భీష్మునితో అర్జునుడు - భీమునితో దుర్యోధనుడు - అభిమన్యునితో బృహద్బలుడు శల్యునితో ధర్మరాజు - నకులునితో దుశ్శాసనుడు - సహదేవునితో దుర్ముఖుడు - భూరిశ్రవునితో శంఖుడు - బాహ్లికునితో దృష్టకేతువు - ఘటోత్కచునితో అలంబుసుడు అశ్వత్థామతో శిఖండి - విరాటరాజుతో భగదత్తుడు - ద్రోణునితో దృష్టద్యుమ్నుడు - జయద్రదునితో ద్రుపదుడు - సుశర్మతో చేకితానుడు - శకునితో ప్రతివిందుడు - ఉత్తరునితో వీరబాహుడు - సుదక్షుణునితో శృతకర్ముడు - విందానువిందులతో కుంతిభోజులు - ఇరావంతునితో శృతాయుషుడు - ఉలూకునితో ద్రుష్టకేతు - కృపాచార్యునితో బృహక్షతుడు - కలియబడ్డారు. అది ధర్మక్షేత్రమైన కురుక్షేత్ర.

ఏనుగులతో ఏనుగులు పెనుగులాడాయి. సైనికులతో సైనికులు కత్తులుదూశారు. అశ్వకులు అశ్వకులతో తిగరబడ్డారు. రథికులు రథికులతో బాణాలు సంధించారు.

ప్రాణాలు తృణప్రాయమయ్యాయి అందరికి

తలలు బంతుల్లా ఎగురుతున్నాయి. చేతులు అరటి బోదెల్లా తెగిపడుతున్నాయి. తొండాలు తెగిన ఏనుగులు ! తలలు తెగిన గుర్రాలు! ఎటు చూచినా రక్తమయంగా వుంది కురుక్షేత్రం.

భూమాతకు రక్తస్నానం చేయిస్తున్నారందరూ.

చావుకేకలతో ఆర్తనాదాలతో యమకింకరులకే హడలుపుట్టించేట్లుగా వుంది కురుక్షేత్రం ! చూడటానికే కాదు,ఊహించటానికే సాధ్యంకాని సన్నివేశమది ! మృత్యు దేవత ప్రళయతాండవం చేస్తున్నదక్కడ. ఎవరికి ఏం జరుగతున్నదో ఎవరికీ తెలియటంలేదు. ఎర్రని రక్తం చూచినకొద్దీ రెచ్చిపోతున్నారందరూ.

మధ్యాహ్నమయింది.

ధర్మయుద్ధం దొమ్మీయుద్ధంగా మారింది.

దొరికినవారిని దొరికినట్లుగా నరుక్కొంటున్నారు.

నియమాలు నీటగలిశాయి.

రక్తసంబంధాలు,మిత్రబంధాలూ మరచిపోయారందరూ.

తండ్రిని కొడుకు చంపాడు, అన్న తమ్ముడ్ని నరికాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



భీష్ముడు ప్రళయరుద్రునిలా పాండవ సైన్యంమీదకు విరుచుకు పడ్డాడు. భీష్మునికి సహాయకులుగా కృతవర్మ,కృపాచార్యుడు,శల్యుడు,కొమ్ము కాచారు. పిడుగులా సైన్యంమీదపడి ఊచకోత కోశాడు భీష్ముడు. తారెత్తిపోయింది పాండవ సైన్యం. అందినవారిని అందినట్లుగా తలలు తరిగే యటంచూచి పాండవ సైనికులు మలమూత్రాలు వదిలిపెడుతున్నారు. పాండవసైన్యాన్ని చిందరవందరచేసి చిందులాడిస్తున్న భీష్ముణ్ని చూచాడు అభిమన్యుడు. మరునిముషంలోనే భీష్మునికి ఎదురునిలబడ్డాడు. భీష్మాచార్యుని తాటిచెట్టు గుర్తువున్న ధ్వజాన్ని పడగొట్టాడు. సహాయకులుగావున్న కృతవర్మ కృపాచార్య శల్యులమీద వాడిబాణాలు వదిలాడు. వెంటవెంటనే కనురెప్పపాటులో వరుసగా తొమ్మిది బాణాలు భీష్మునిపై వేశాడు. శల్యునికి ఐదు, కృతవర్మకు ఒక్కటి బాణాలు వేసి, కృపాచార్యుని ధనుస్సును ముక్కలు చేశాడు. సింహపుపిల్లలాగా గాండ్రించాడు. మాటిమాటికీ ధనుష్టంకారం చేశాడు. విస్మయుడయ్యాడు భీష్ముడు. ముదిమనుమని హస్తలాఘవానికి అబ్బురపడుతూనే అభిమన్యుని మీద తానూ తొమ్మిదిబాణాలు వేశాడు. అభిమన్యుని రథ ధ్వజాన్ని ఎగురగొట్టాడు. భీష్మునికి సహాయకులుగావున్న కృతవర్మ కృపాచార్య శల్యుడు అందరూకలిసి ఒక్కసారిగా అభిమన్యునిమీద బాణవర్షం కురిపించారు. అయినా అభిమన్యుడు జంకలేదు. వారందరికీ అభిమన్యునిలో అర్జునుడే అగుపించాడు. అభిమన్యుని పరాక్రమం చూచి భీముడు " భళాభళా " అంటూ అరిచాడు. భీష్ముడు రెచ్చిపోయాడు.

MOHANPUBLICATIONS.COM

అభిమన్యుడు భీష్మునితో కలియబడటం చూచి భీముడు, దృష్టద్యుమ్నుడు, సాత్యకి కేకయ రాజు, విరాటరాజు వచ్చి అభిమన్యుని ఆదుకొన్నారు. కోపంతో చిందుల త్రొక్కాడు భీముడు. తాతమీదకు తిరుగబడ్డాడు.

విరాటరాజు కొడుకు ఉత్తరుడు ఒక పెద్ద మదపుటేనుగునెక్కి వచ్చి శల్యునితో యుద్ధానికి దిగాడు. శల్యుని రథాన్ని విరిచేశాడు. మదపుటేనుగునెక్కించి గుర్రాలను చంపేశాడు. భగ్గుమన్నాడు శల్యుడు. శక్తిఅస్త్రాన్ని తీసి ఉత్తరుని మీదకు ప్రయోగించాడు. అది ఉత్తరుని గుండెను చీల్చివేసింది. ఏనుగుమీదినుండి క్రిందకు దొర్లిపోయాడు ఉత్తరుడు. ఉత్తరుని ప్రాణవాయువు వినీలాకాశంలో కలిసిపోయింది. మత్స్య దేశపు మహావీరుడైన శ్వేతుడు ఉత్తరుని చావునుచూచి తన రథసైన్యంతో శల్యుని మీదకు విరుచుకుపడ్డాడు. పిచ్చెక్కినవానిలా విజృంభించి శల్యుని ముప్పుతిప్పలు పెట్టాడు.



శ్వేతుడు శల్యునితో తలబడటం చూచి విందుడు అనువిందుడు బృహద్బలుడు సుదక్షిణుడు జయత్సేనుడు జయద్రధుడు రుక్మరథుడు ఈ ఏడుగురు శల్యునికి సాయంగావచ్చారు. అందరినీ ఆటాడించాడు శ్వేతుడు.

శ్వేతుడు కురుసైన్యాన్ని కకావికలు చేయటం చూచిన భీష్ముడు శ్వేతునితో తలబడి సారథితోపాటు శ్వేతుని గుర్రాలను చంపేశాడు. శ్వేతునికి అండగా పాండవులు ప్రవేశించారు. పోరు ఘోరంగా సాగుతూవుంది. అందరూ యుద్ధ నియమాలను మరచిపోయారు.

సూర్యుడు పశ్చిమాద్రిని చేరుతున్నాడు. ఆనాటి యుద్ధం ముగిసే సమయం కావస్తున్నది. భీష్ముడు దివ్యాస్త్రాన్ని శ్వేతునిపై సంధించి వదిలాడు. శ్వేతుడు మరణించాడు.

తొలినాటి యుద్ధం సూర్యాస్తమయంతో ఆగిపోయింది.

రెండవరోజు యుద్ధంలో భీష్మార్జునులు ఇద్దరూ నువ్వా నేనా అంటూ పోరాడారు. పాండవుల వ్యూహాలకు ఎదురు వ్యూహాలు పన్నాడు భీష్ముడు. భీముడు కళింగసేనతో తలపడి కళింగవీరులందరినీ చంపేశాడు.

అభిమన్యుడు దుర్యోధనుని కొడుకు లక్ష్మణునితో కయ్యానికి దిగాడు. లబలబలాడిపోయాడు సుయోధనపుత్రుడు. కొడుకు దుస్థితి చూసి దుర్యోధనుడు తన సేనతో అభిమన్యుని చుట్టుముట్టాడు. లక్ష్మణుడు తండ్రి అండతో పెట్రేగిపోయాడు. దుర్యోధనుడు లక్ష్మణుడూ కలిసి అభిమన్యునితో తలబడటం చూసిన అర్జునుడు వెంటనే అభిమన్యునికి సహాయంగా నిలబడ్డాడు.

అర్జున అభిమన్యుల పరాక్రమానికి కౌరవసేన మలమలమాడిపోయింది. ఎడతెరిపి లేకుండా బాణాలువేసి కురుసైన్యానికి దడపుట్టించారు. కౌరవ వీరులు చాలామంది తమరథాలు దూకి ప్రక్కకు తప్పుకొన్నారు.

మూడవదినాన కౌరవులు గరుడవ్యూహాన్ని పాండవులు చంద్రవ్యూహాన్ని పన్నారు. అభిమన్యుడు సాత్యకితోకలిసి శల్యుని మద్రసైన్యంమీదకు ఉరికాడు. అర్జునుడు మరొక పక్క కురుసైన్యంమీద పడ్డాడు.
భీష్మద్రోణులు పాండవసైన్యాన్ని పరిగెత్తించారు.

ధర్మరాజు దుష్టద్యుమ్నుడు దుర్యోధనుని సైన్యంమీద విరుచుకు పడ్డారు. భీముడు దుర్యోధనునితో తలపడ్డాడు. ఇద్దరికీ పోరు ఘోరంగా జరిగింది. భీముడు వాడిబాణంతో దుర్యోధనుని కొట్టాడు. మూర్ఛపోయాడు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుర్యోధనుడు. పాండవవీరు లందరూ కలిసి కురుసైన్యాన్ని పరుగులు తీయించారు.

కురుసైనికులు ఏనుగులను గుర్రాలను రథాలను వదలిపరుగు లంకించుకొన్నారు. మూర్ఛబోయిన దుర్యోధనుడు తేరుకొని చూచేసరికి తనసైన్యం పలాయనం చిత్తగిస్తూవుండటం కనపడింది. రుసరుసలాడుతూ తాత భీష్మునివద్దకు వెళ్ళాడు.

“తాతా! ఏమిటిది ? నీ శక్తి ఏమైపోతున్నది ? నీవున్నావన్న ధైర్యంతోనే గదా ఈ యుద్ధానికి దిగాను. అదిగో అటుచూడు ! పాండవులు మన సైన్యాన్ని ఎలా తరుము తున్నారో ! నీవు పాండవులమీద ప్రేమతో మిన్నకుంటే నా సైన్యం సర్వనాశనమైపోతుంది. నీవే నన్నిలా అన్యాయం చేస్తావా ! నిజంగా నీవు కళ్ళెర్రజేస్తే పాండవులూ పాండవ సైన్యం నీముందు నిలువగలవా ! ” అంటూ భీష్ముని రెచ్చకొట్టాడు దుర్యోధనుడు.

MOHANPUBLICATIONS.COM

కౌరవ సైన్యం అల్లాడిపోవటం గమనించాడు భీష్ముడు.

“దుర్యోధనా ! ఈ తాత పౌరుషం చూపిస్తాను చూడు. ! నీకిచ్చిన మాటప్రకారంఆయుధం పట్టనని ప్రతిజ్ఞ చేసిన కృష్ణునిచేత చక్రంపట్టిస్తాను. పాండవసైన్యాన్ని నూరు చెరువుల నీరు త్రాగిస్తాను. నాతో రా చూద్దువు గాని!” అంటూ రథాన్ని ముందుకు నడిపించాడు.

దుర్యోధనుడు తనతమ్ములందరితో తాతకు సహాయంగా నిలిచాడు.

చంద్రనిప్పులుచెరిగాడు భీష్ముడు. పగిలిన అగ్నిపర్వతమై ప్రజ్వరిల్లాడు. పాండవ సైన్యం భీష్మునివేడికి దడదడలాడింది. ఎటుపరుగెత్తాలో దిక్కుతెలియక “ అర్జునా ! కృష్ణా ! ” అంటూ ఆహాకారాలు చేశారు. పాండవసైన్యాన్ని గడ్డికోసినట్టు కోస్తున్నాడు భీష్ముడు. రక్తం కాలువలు కట్టింది. తాత పరాక్రమం చూస్తూ కేరింతలు కొట్టాడు దుర్యోధనుడు. పాండవ సైన్యం పారిపోవటం మొదలు పెట్టింది. ఎవరు ఎంతగా ఉత్సాహ పరుస్తున్నా వినే స్థితిలో లేదు సైన్యం. అయోమయంలో పడ్డారు పాండవవీరులు.

పరిస్థితి గమనించాడు కృష్ణుడు.

రథాన్ని భీష్మునిముందుకు తీసుకువచ్చి నిలబెడుతూ అన్నాడు కృష్ణుడు. “అర్జునా ! ఈ ముసలోడి పొగరూ వగరూ అణిగిపోవాలి ! పెద్దగా సింహనాదం చేశాడు భీష్ముడు. ఆ ముదివగ్గు శరీరంలోని నరాలలో



రక్తానికి బదులుగా నిప్పు ప్రవహిస్తున్నదేమో అన్నట్లుగా వున్నాడు. తాత రౌద్రావతారాన్ని ఎవరూ ఎపుడూ ఆవిధంగా చూచి ఎరుగరు. భీష్మునితో తలపడాడ్డడు అర్జునుడు.

ఒకేబాణంతో భీష్ముని చేతిలోని ధనస్సును విరిచేశాడు అర్జునుడు. మరొక విల్లు అందుకొన్నాడు భీష్ముడు. దాన్నికూడా తుత్తునియలు చేశాడు అర్జునుడు. అలవోకగా నవ్వాడు భీష్ముడు. మరొక విల్లు అందుకొంటూనే అర్జుననిమీద కృష్ణునిమీద బాణ వర్షం కురిపించాడు. కృష్ణార్జునుల వళ్ళంతా గాయాలమయంచేసి మంటలు పుట్టించాడు.

తాత దెబ్బకు అర్జునుని చేతులు వణికాయి.

అర్జునుడు చప్పబడిపోవటం గమనించాడు కృష్ణుడు.

“ అర్జునా ! ఏమిటిది ? ఏమైంది నీకు ? నీ సైన్యమంతా పారిపోతూ వుంది చూశావా! నీవిలా చేతగాని యుద్ధం చేస్తే మన సైన్యమంతా భీష్మునికి బలికాక తప్పదు. ఆ ముసలోడికున్న శక్తి నీకు లేదు. ఎంత పరువుమాలిన విషయమిది. నీకు చేతగాకపోతే నేను యుద్ధం చేస్తాను. నీవు సారథ్యం చేయి. నేనొక్కడనే కౌరవుల నందరినీ పూడ్చి పాతేస్తాను. ” పరుషంగా అన్నాడు కృష్ణుడు.

అర్జునుడు బింకంగానే భీష్మునితో యుద్ధం చేస్తున్నాడు.

భీష్మపరాక్రమం అర్జునునికి మింగుడుపడటంలేదు.

కృష్ణుడు అర్జునుని ఎంతగా ప్రోత్సాహపరుస్తున్నా అర్జునుడు భీష్మునిముందు అర్భకుడైపోతున్నాడు. తాతపరాక్రమానికి తెల్లబోతున్నాడు. పరిస్థితి గమనించిన కృష్ణుడు కళ్ళనిండా కోపంతెచ్చుకొంటూ –

“ఈ భీష్ముడ్ని నేనే చంపేస్తాను !”

అంటూ సుదర్శన చక్రాన్ని చేతపట్టి భీష్మునిమీదకు ఉరికాడు కృష్ణుడు.

అర్జునుడెంతగా వారిస్తున్నా కృష్ణుడు వినిపించుకోకుండా భీష్ముని రథంవైపుకి పరుగెత్తుతూ “ భీష్మా ! ” అంటూ పెద్దగా అరిచాడు. చీమంతైనా చలించలేదు భీష్ముడు. చక్రాన్ని పట్టుకొని తనవైపుకే పరుగెత్తుకొస్తున్న కృష్ణుడ్ని చిరునవ్వుతో చూచాడు. ధనుర్బాణాలను రథంలో వదలి క్రిందకు దిగి కృష్ణునికి ఎదురుగా నిలబడి –

“రావయ్యా కృష్ణా ! రా ! యోగీశ్వరుడవైన నీ చేతిలో మరణించటం కన్నా ఈ ముసలికి మరో అదృష్టంలేదు. ఆయుధాలు విడిచి వచ్చాను.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వధించు. ! నాకు ఇహలోక కీర్తినీ పరలోక ముక్తినీ ప్రసాదించు." అంటూ కృష్ణుని ఆహ్వానించాడు.

అర్జునుడు కృష్ణుని గట్టిగా కౌగలించుకొంటూ " కృష్ణా ! ఆయుధం పట్టకోనని దుర్యోధనునికి మాటఇచ్చి ఆడితప్పుతావా ! నావల్ల నీకీర్తికి కళంకం రావటం నేను సహించగలనా ! ఒట్టువేసి చెబుతున్నాను కృష్ణా ! ఈ కురుసైన్యానికి కార్చిచ్చు పెడతాను. నీకు సంతోషం కలిగిస్తాను. నామాటనమ్ము దయచేసి శాంతించు ! " అంటూ కృష్ణుని వేయి వేయి విధాల వేడుకొన్నాడు.

శాంతించి వెనుదిరిగాడు కృష్ణుడు.

కళ్ళనిండా కోపం తెచ్చుకొని దేవదత్త శంఖాన్ని పూరించి గాండీవాన్ని మ్రోగించాడు. అర్జునుడు. కౌరవసైన్యాన్ని చీమల్ని నలిపినట్లు నలిపేసి దులిపేయటం మొదలు పెట్టాడు.కౌరవులకు గుండె దడ పుట్టించాడు.

ఆనందంతో కేకలువేసిన కురుపతి ముఖం చిన్నబోయింది. ఆనాటి ప్రొద్దుగ్రుంకింది.

యుద్ధం ఆగిపోయింది.

నాల్గవనాటి యుద్ధం ఆరంభమయ్యింది.

యుద్ధ ప్రారంభంలోనే అభిమన్యుడు కౌరవ వీరుల్ని లబోదిబోమని పించాడు. శల్యునికి నీళ్ళు త్రాగించాడు. ద్రౌపది కొడుకులైన ప్రతివింధ్య శృతసోమ శతానీక శృతకీర్తి శృతసేనులు అభిమన్యునికి ఆసరాగా వచ్చి కౌరవశతాన్ని మట్టితినిపించారు.

గజసేనతో దుర్యోధనుడు భీముని మీదకు వచ్చాడు. భీముడు తన వజ్రపు గదతో ఏనుగులనన్నింటిని చావబాదేశాడు.

సాత్యకి భూరిశ్రవులుద్వంద్వయుద్ధానికి దిగారు. సాత్యకికి సహాయంగా భీముడు భూరిశ్రవునికి సహాయంగా దుర్యోధనుడు వచ్చి చేరారు.

భీమునికి పిచ్చెక్కినట్లయింది.

దుర్యోధనుని సోదరులమీద ఆకలిగొన్న సింహంలా పడి కొంతమం దిని హతమార్చాడు. మిగిలిన దుర్యోధన సోదరులు భయంతో పారి పోయారు. భీముడు ధృతరాష్ట్రపుత్రుల్ని చంపటం భీష్ముడు చూచాడు. భగదత్తుని భీముని మీదకు పంపించాడు. కొండలాంటి ఏనుగునెక్కి

MOHANPUBLICATIONS.COM



భగదత్తుడు సింహంలా అరుస్తూ భీమునితో కలియబడ్డాడు. భీముని కొడుకు ఘటోత్కచుడు తన రాక్షస మాయతో ఐరావతంవంటి నాలుగుదంతాలుకల నాలుగుఏనుగుల్ని సృష్టించాడు. భగదత్తుడు ఎక్కివున్న కొండఏనుగును నాలుగు మాయాఏనుగులు క్రుమ్మిక్రుమ్మివేశాయి. భగదత్తుని ఏనుగు గాయాలతో పలాయనం చేసింది. భగదత్తుని రక్షణకోసం భీష్మ ద్రోణులు వచ్చారు. భీముని రక్షణకోసం ధర్మజుడు వచ్చాడు. ఘటోత్కచుడు రాక్షస మాయతో ఆకాశంలో దిక్కులు పగిలిపోయే భయంకర శబ్దాలు సృష్టించాడు. రథాశ్వాలు ఆ శబ్దానికి బెదిరిపోవటం గమనించాడు భీష్ముడు.

యుద్ధవిరమణకు ఇంకాస్త సమయం మాత్రమేవుంది. సూర్యాస్త సమయం కాబోతూ వున్నది. " ద్రోణాచార్యా ! ప్రొద్దుగ్రుంకితే రాక్షసులకు శక్తి పెరుగుతుంది. ఈ స్థితిలో భీమపుత్ర ఘటోత్కచునితో యుద్ధం సాధ్యం కాదు." అంటూ భీష్ముడు ద్రోణుడ్ని హెచ్చరించి ఆరోజుకి యుద్ధ విరమణ సమయం సూచించాడు.

యుద్ధం ఆగిపోయింది.

పాండవ వీరులందరూ ఘటోత్కచుని మాయను వేనోళ్ళ పొగిడారు. ధర్మరాజు ఘటోత్కచుని మనసారా కౌగలించుకొని ఆశీర్వదించాడు. దుర్యోధనుడు సోదరుల మరణానికి చింతిస్తూ ఆ రాత్రంతా నిద్రపోలేదు.

ఐదవనాటి యుద్ధం ప్రారంభమయింది.

మకరవ్యూహం పన్నాడు భీష్ముడు. గరుడ వ్యూహం పన్నారు పాండవులు. యుద్ధ ప్రారంభంలోనే శిఖండి భీష్మునికెదురుపడి భీష్మునిమీద నిశితబాణాలు వేయటం మొదలు పెట్టాడు. నపుంసకులతో యుద్ధం చేయ కూడదన్న నియమమున్న భీష్ముడు శిఖండిని నిరోధించకుండా మిన్నకుండి పోయాడు. ఇది గమనించిన ద్రోణాచార్యుడు పరుగెత్తుకొంటూ వచ్చి భీష్మునికి రక్షణగా నిలిచాడు. ద్రోణుని చూచి పారిపోయాడు శిఖండి.

యుద్ధం మామూలుగానే సాగిందికానీ ఆనాటి యుద్ధంలో ప్రధానాం శంగా చెప్పుకోవలసింది సాత్యకి భూరిశ్రవుల యుద్ధం మాత్రమే.

సాత్యకి విలువిద్యలో అర్జునుని శిష్యుడు. అర్జునునివద్ద నేర్చిన విద్యనంతా భూరిశ్రవునిమీద ప్రయోగించి అతడ్ని గజగజలాడించాడు. దుర్యోధనుని పదివేలమంది రథికులను చంపేశాడు సాత్యకి. భూరిశ్రవుడు శరవర్షం కురిపిస్తూ సాత్యకి సైన్యాన్ని చిందరవందరచేశాడు. ఒకదశలో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సాత్యకి సేన భూరిశ్రవుని దెబ్బకు పరుగులు తీసింది. సాత్యకి వంటరివాడయ్యాడు. వంటరివాడుకావటంతో అతని కొడుకులు పదిమంది వచ్చి తండ్రికి బాసటగా నిలిచారు. మహారథులైన సాత్యకి కొడుకులను పదిమందినీ చంపేశాడు భూరిశ్రవుడు.

పుత్రుల మరణాన్ని కళ్ళారా చూసిన సాత్యకి దావానలంలా కాలిపోతూ భూరిశ్రవు నితో కలియబడ్డాడు. ఇద్దరి శరీరాలు గాయాలతో చీలిపోతున్నాయి. దేహమంతా రక్తం స్రవిస్తున్నా లెక్కచేయకుండా ఎవరికెవరూ తీసిపోక బలిసిన కోడిపుంజుల్లా రణమో మరణమో అంటూ యుద్ధం చేస్తున్నారు. అంతలో భీమసేనుడు సాత్యకినీ దుర్యోధనుడు భూరిశ్రవుడ్నీ తమతమ రథాలమీదకు బలవంతంగా తీసుకెళ్ళారు.

ఆ రోజు అర్జునుడు పాతికవేల కురుసైన్యాన్ని నరికివేశాడు.

సూర్యాస్త సమయంతో ఆనాటి యుద్ధం ముగిసింది.

ఆరవ రోజు-ఏడవ రోజు-ఎనిమిదవ రోజు యుద్ధాలు అయిపోయాయి.

ఎనిమిదవ దినంనాటిరాత్రి

దుర్యోధనుడు కౌరవమహాసేనాధిపతి భీష్మునివద్దకు వచ్చాడు. అప్పటికి భీష్ముడింకా నిద్రపోలేదు. ఏదో ఆలోచిస్తూ పడుకొనివున్నాడు. దుర్యోధనుడు వచ్చి భీష్ముని కాళ్ళకు నమస్కరించి అక్కడే కూర్చున్నాడు.

" ఏం సుయోధనా ! ఇంకా నిద్రపోలేదా ! "

" నిద్రరావటంలేదు తాతా ! "

" విషయం ఏమిటినాయనా ! "

"తాతా ! యుద్ధం మొదలుపెట్టి వారం పైగా అయింది. రేపు తొమ్మిదవరోజు రాబోతున్నది. గడచిన ఈ ఎనిమిది రోజుల యుద్ధంలో మనం పాండవులను ఏమీ చేయలేకపోయాం ! నా తమ్ముళ్ళు సగంమంది పైగా మరణించారు. పాండవ సైనిక బలాన్ని మించిన సైన్యబలంనాకుంది. మహావీరులెందరో నాపక్షానవున్నారు. ఇంతమంది వుండికూడా ఆ పాండవులైదుగురిలో ఒక్కనికూడా చంపలేకపోయారు. నా సోదరులు మాత్రం మరణిస్తున్నారు. నాకేమీ అర్థంకావటంలేదు తాతా ! "

"నాయనా ! కురుసైన్యాధిపతిగా నాకర్తవ్యం నేను చేస్తున్నాను. కర్మసాక్షిని నమ్మినవాడను నేను ! మనవీరులందరూ ప్రాణాలకు తెగించి



పోరాటం చేస్తున్నారు. ఇక చంపటాలు చావటాలు మన చేతుల్లో లేవు. అంతా విధి నిర్ణయం."

"తాతా ! విధినిర్ణయం పేరున నాకు ఊరటకల్గించాలని చూస్తున్నావు. ఏమి చెప్పను తాతా ! అందరిమీదా నాకు నమ్మకం పోతున్నది. నిజం చెబుతున్నాను ! కోపగించకు ! పాండవులమీద మమకారంతో మీరందరూ యుద్ధం సరిగా చేయటం లేదేమో ! లేకపోతే నీవంటి మహావీరునిముందు పాండవసైన్యం ఒక్కగంటకాలమైనా నిలువగలదా ! పితామహా ! నీవు తలుచుకొంటే ఈ కురుక్షేత్ర యుద్ధం ఒక్కరోజులోనే ముగియగలదని నాకు తెలుసు ! దేవతలైనా నిన్నెదిరించి నిలబడలేరని నేనెరుగనా! ఆ అర్జునుడూ భీముడూ కలిసి నా సైన్యబలాన్ని రోజురోజుకీ మ్రింగివేస్తుంటే నీకేమీ పట్టనట్టున్నావు ! " నిష్ఠూరంగా అన్నాడు దుర్యోధనుడు.

దుర్యోధనుని మీద కొద్దిగా కోపగించుకొన్నాడు భీష్ముడు. "దుర్యోధనా! నా మీద అనుమానమా ! సేనాధిపతులమీదా సైనికులమీదా నమ్మకంలేని రాజు యుద్ధానికి దిగకూడదు. నిజంగా నీవనుకొంటున్నట్లుగా నేను నా శక్తిని దాచుకొని యుద్ధం చేసివుంటే ఈ పాటికి పాండవులు ఏనాడో నిన్నూ నీ సైన్యాన్ని కాలగర్భాన కలిపివేసి వుండేవాళ్ళు. ఎనిమిద వందల వసంతాల వయసుకల్గిన పండుముదుసలినైవుండి కూడా పాండవ సైన్యాన్ని నిలువరించగలుగుతున్నానంటే నేను పక్షపాతంతో యుద్ధం చేస్తున్నట్లుగా నీవు భావించటం నీ అజ్ఞానికి నిదర్శనం. దుర్యోధనా ! నీకు ముందే చెప్పాను. పాండవులను నా చేతులతో నేను చంపను. "

" ఈ యుద్ధం ఎన్నాళ్ళు ఇలా సాగాలి తాతా ! "

" నేనేం చెప్పగలనయ్యా ! అంతా విధి నిర్ణయం"

" పితామహా ! నీకు కోపం రాకుంటే ఒక మనవి చేస్తాను. "

" ఏమిటది ? "

" కర్ణుడ్ని అతిరథునిగా అంగీకరించు ! కర్ణుని సహాయంతో అర్జునుడ్ని చంపుతాను. నాకు మంచి జరగాలంటే కర్ణుడు ఈ కురుక్షేత్ర యుద్ధంలో వుండాలి తాతా ! " దుర్యోధనుని మాటలు భీష్మునికి బాధ కలిగించాయి. కోపాన్ని తెప్పించాయి. చివాలున మంచంమీదనుండి లేచాడు. యుద్ధంలో శరీరానికి తగిలిన గాయాల బాధకన్నా దుర్యోధనుని మాటల బాణాల బాధ భరించలేనిదిగా అన్పించింది భీష్మునికి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" దుర్యోధనా ! అర్జునుని గెలవటం నీవనుకున్నంత తేలికైన పనికాదు. అర్జునుని శరసంధానంగురించి నాకూ ద్రోణునికి తప్ప మరెవ్వరికీ తెలియదు. కర్ణుని పరాక్రమం ఏమిటో నాకు తెలుసు. ఏ పరిస్థితిలోనూ శాపదగ్ధుడైన కర్ణుడ్ని అతిరథుడుగా అంగీకరించను. " స్థిరంగా అన్నాడు భీష్ముడు.

" అంతేనా తాతా ! '

" అంతే ! అయితే అసంతృప్తుడవైన నీకు రేపటిరోజు ఆనందాన్ని కలిగిస్తాను. శిఖండి నాకు అడ్డురాకుండా చూచుకో. పాండవ సైన్యాన్ని బూడిద చేస్తాను."

తల్లడిల్లుతున్న దుర్యోధనుని మనస్సుకి కొంత ఊరట కల్గింది.

తన మందిరానికి వెళ్ళిపోయాడు.

తెల్లవారింది.

తొమ్మిదవనాటి యుద్ధం ప్రారంభమయ్యింది.

సర్వభద్రవ్యూహం పన్నారు కౌరవులు. మహావ్యూహం పన్నారు పాండవులు. భీష్ముని ఆటకట్టించాలంటే శిఖండిని అడ్డుపెట్టాలని కృష్ణుని ప్రయత్నం. కానీ పాండవుల ప్రయత్నానికి ప్రతిసారీ కౌరవులు అడ్డుతగులుతూ శిఖండి భీష్మునికి ఎదురురాకుండా జాగ్రత్తపడ్డారు కౌరవులు.

అవధులు మీరిన పౌరుషాలతో సాగింది యుద్ధం.

నాటి మధ్యాహ్నం తరువాత భీష్ముడు అగ్ని పర్వతమే అయ్యాడు. పాండవసైన్యాన్ని పరాక్రమ జ్వాలలతో కాల్చివేశాడు. భీముడూ, సాత్యకి, ధర్మరాజు, దృష్టద్యుమ్నుడు, నకుల సహదేవులు అందరూ భీష్ముని బాణాల రుచిని చూచారు. ఎడతెరిపిలేకుండా భీష్ముడు అస్త్ర సంధానం చేస్తున్నాడు.

## కృష్ణుని కోపం

ప్రళయకాలశివునిలా నర్తిస్తున్నాడు భీష్ముడు. పాండవ సైన్యంమీద ఇసుకను చల్లినట్లుగా బాణాలు చల్లుతున్నాడు. పాండవ సైన్యమంతా ఆహాకారాలు చేస్తూ దిక్కు తెలియక పరిగెత్తుతున్నారు. పాండవ సైనికుల ఆర్తరావాలు విన్నాడు కృష్ణుడు.

"అర్జునా ! మన సైనికుల మరణ కేకలు వింటున్నావా ! భీష్ముడు మన సైన్యాన్ని కాలయముడిలా కాటికంపుతున్నాడు. ఇక లాభంలేదు.



మన రథాన్ని భీష్ముని వద్దకు నడిపిస్తాను. " అంటూ తెల్ల గుర్రాల రథాన్ని పరిగెత్తించి భీష్ముని ముందు నిలిపాడు.

కృష్ణార్జునుల్ని చూస్తూనే మదించిన ఆబోతులా రంకెవేశాడు భీష్ముడు. అర్జునుని రథానికెదురుగా తన రథాన్నికూడా నిలిపించి వేల బాణాలు గుప్పించాడు. ఆ శరవర్షంలో కృష్ణార్జునులు కనపడకుండా పోయారు.

కృష్ణార్జునులిద్దరూ కంగుతిన్నారు.

కృష్ణుడు కోపంతో కళ్ళెర్రజేస్తూ ఎంతో ప్రయత్నంమీద గుర్రాలను అదుపులోనికి తెచ్చుకొన్నాడు. గుర్రుగా అర్జునుడ్ని చూచాడు. అర్జునుడు గాండీవాన్ని మోగిస్తూ దుమ్ముదుమ్ముగా బాణాలు వేశాడు. రెండు చేతుల తోనూ బాణాలు ప్రయోగిస్తూ సవ్యసాచి పేరును సార్థకం చేసుకొన్నాడు. అర్జునుని శరసంధానానికి మురిసిపోయాడు భీష్ముడు.

అర్జునుని బాణం ఒకటివచ్చి భీష్ముని ధనుస్సుని విరిచేసింది.

మరోధనుస్సును అందుకొన్నాడు భీష్ముడు.

అందుకొంటూనే కృష్ణార్జునుల మీదకు బాణాలు గుప్పించాడు.

పితామహుని బాణధాటినుండి అర్జునుని రక్షించటానికి రథాన్ని గంతులు వేయించవలసివచ్చింది కృష్ణునికి. రథ సారథ్యంలో కృష్ణుని మించినవారు ఆ కాలంలో మరొకరు లేరని చెప్పవచ్చు. కృష్ణుడెంత సమయ స్ఫూర్తి ప్రదర్శించి రథం నడుపుతున్నా భీష్ముని బాణాలనుండి తప్పించుకోలేక పోతున్నాడు అర్జునుడు.

భీష్ముడు వెంటవెంటనే బాణాలువేస్తూ కృష్ణార్జునులను కదలనీయకుండా శరాలతో బంధించివేశాడు. వారిద్దరి అవస్థ చూచి విలాసంగా నవ్వుతూ మరొక బాణాన్ని సంధించి అర్జునుని నుదుటిమీద కొట్టాడు. వెండితీగల్లావున్న తెల్లని మీసాల్ని మెలివేస్తూ సింహంలా అరిచాడు భీష్ముడు. చిన్నబోయాడు అర్జునుడు.

భీష్ముడ్ని చూస్తూ రుసరుసలాడాడు కృష్ణుడు. పితామహుడన్న గౌరవంతో ఈ అర్జునుడు భీష్ముడ్ని చంపటానికి తటపటాయిస్తున్నాడు. ఈ ముసలి భీష్ముడు బ్రతికుండగా పాండవులు విజయం సాధించటం కల్ల. ఈ గంగాతనయుడ్ని నేనే చంపుతాను. అనుకొంటూ రథంనొగలమీద నుండి గబాలున భీష్ముని రథంవైపు కోపంగా పరుగుతీశాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కురుపాండవ సైన్యం " భీష్ముడు చచ్చాడు" అంటూపెద్దగా అరిచారు.

కృష్ణుడు భీష్మునిమీదకు పరుగెడుతుంటే భూమి అదిరింది.

ఆకాశం ఉరిమింది.

అర్జునుడు పరుగెత్తుకొంటూవచ్చి కృష్ణుని రెండు కాళ్లనూ పట్టుకొన్నాడు. అర్జునుడ్ని అలాగే కొంతదూరంవరకు ఈడ్చుకొంటూ వెళ్ళాడు కృష్ణుడు. అర్జునుడు కృష్ణుని కాళ్ళను వదిలి లేచి గట్టిగా కృష్ణుని వాటేసుకొన్నాడు.

" కృష్ణా ! ఏమిటి బావా ఇది ! నీవెళ్ళి పితామహుడ్ని చంపితే నా పరువు ఏంకాను ! నా చేతకాక నీవల్ల చంపించానని రాజలోకం ఆడిపోసుకోరా ! బావా కృష్ణా ! కోపంలో మరచిపోతున్నావు ! ఆయుధం పట్టనని చెప్పి ఆడితప్పుతున్నావు. "

" ఆయుధం పట్టనని మాటఇచ్చానుగనుకనే వట్టిచేతులతో వెళుతున్నాను. ఆ భీష్ముడ్ని ఆయుధాలు లేకుండానే ఎదిరించి చంపుతాను. వదులు నన్ను ! "

" వాసుదేవా ! నా దివ్యాస్త్రాల మీద ప్రమాణంచేసి చెబుతున్నాను. నేను భీష్ముడ్ని చంపుతాను ! ఈ కురుక్షేత్రంలో పాశుపతాస్త్రాన్ని ప్రయోగించ కూడదనుకొన్నాను. ఆ దివ్యాస్త్రాన్ని ప్రయోగించైనా భీష్ముడ్ని చంపుతాను. నా మాట నమ్ము ! " అర్జునుని ప్రార్థనకు ఆగిపోయాడు కృష్ణుడు.

కృష్ణార్జునులను చూస్తూ కొదమసింహంలా ఠీవిగా రథంలో నిలుచునే వున్నాడు భీష్ముడు. ధనుస్సు చేతబట్టుకొని విలుత్రాడు మ్రోయించాడు.

"వాసుదేవా ! ఆగిపోయావేమిటయ్యా ! నన్ను చంపటానికి నీవు చేయబోయిన రెండవ ప్రయత్నమిది. నాకు చాలా సంతోషంగావుంది. ఆగిపోయావేం ! రా కృష్ణా ! నా వంశోద్ధారకులతో నేనిక యుద్ధం చేయలేను! ముదితనం నిండి తలపండి ఎండిన ఈ శరీరంలోని జవసత్వాలు ఏమిటో, ఈ ముసలి తాత పౌరుషమేమిటో, పరాక్రమమెంతటిదో, మీకొకసారి మరలా రుచిచూపించాలనిపించింది. దేవకీనందనా వీరులు మరణానికి భయపడరు! మరణానికి భయపడినవాడు వీరుడుకాదు. ! రా తండ్రీ! రా! నీ చేతుల తోనే నా ఇహలోక యాత్రను చాలింపజేసి జీవన్ముక్తిని నాకు ప్రసాదించు." అంటూ చేతులుజోడించాడు భీష్ముడు.



అర్జునుడు కృష్ణుని బలవంతంగా తీసుకెళ్లి రథంమీద కూర్చోబెట్టాడు. మౌనంగా రథమెక్కి పగ్గాలుపట్టి కూర్చున్నాడు కృష్ణుడు. యథాప్రకారంగా మళ్ళీ పాండవసైన్యాన్ని కొల్లగొట్టాడు భీష్ముడు. సైన్యాల్ని తుంగ కోతకోసినట్లుగా కోసేస్తున్నాడు. భీష్మునిశక్తిని మౌనంగానే భరించారు పాండవులు

సూర్యాస్తసమయం కావటంతో యుద్ధం ఆగిపోయింది.

ఆనాటి రాత్రి

పాండవులతో సమావేశమయ్యాడు కృష్ణుడు.

ధర్మరాజు కృష్ణునికి నమస్కరిస్తూ "వాసుదేవా పితామహుడు భీష్ముడు బ్రతికి ఉండగా కౌరవులను గెలువటం సాధ్యంకానిపని! యుద్ధాన్ని నిలిపివేసి మరలా అరణ్యవాసానికి వెళతాను " అన్నాడు దిగులుగా.

ధర్మజుడ్ని సాంత్వనవాక్యాలతో శాంతుడ్నిచేసి అన్నాడు కృష్ణుడు "భీష్మునికి ఇచ్ఛామరణంపొందే వరం ఇచ్చాడుశంతనుడు. తనకు తానుగా ఇష్టపడకుండా ఎవరూ భీష్ముడ్ని చంపలేరు. భేదోపాయంవదలి సామోపాయంతోనే కార్యం సాధించాలి. ధర్మజా ! ఇది నీవల్లనే సాధ్యం" అన్నాడు కృష్ణుడు.

కృష్ణునితో కలిసి ఆనాటి రాత్రిసమయాన సామాన్య వస్త్రాలు ధరించి గాంగేయుని గుడారానికి వెళ్ళి పితామహుని కాళ్ళమీద పడ్డారు పాండవులు. అందరినీ సమాదరించి కుశల ప్రశ్నలువేసి కూర్చుండబెట్టుకొన్నాడు. కృష్ణునికి ఉచితాసనమిచ్చి గౌరవించాడు.

" మీరేదో కార్యార్థులై వచ్చినట్లున్నారు " అడిగాడు భీష్ముడు.

" పితామహా ! నీకున్న ఎనిమిదివందల సంవత్సరాల వయస్సులో ఐదువందల పాతిక సంవత్సరాలు తత్వశాస్త్రాభ్యాసానికీ, ధనుర్విద్యాభ్యాసానికీ, వేదాధ్యయనానికీకర్చుపెట్టావు ! దేవగురువు బృహస్పతికీ భార్గవరామునికీ శిష్యత్వంచేశావు. నీవంటి విద్యావేత్తనూ ధనుర్విద్యాచార్యుణ్ణి ఈభూమి చూచిఎరుగదు. కురువంశోద్ధరణకు నీ జీవితాన్నే త్యాగంచేసినవాడివి. నిన్నొకటి అడగాలని కృష్ణసమేతంగా నా తమ్ముళ్ళతో వచ్చాను " అన్నాడు యుధిష్ఠిరుడు.

" ఏమిటది ధర్మజా ! నిస్సంకోచంగా అడుగు "

నేనీ యుద్ధంలో విజయంపొందటానికి ఏంచేయాలి ! "

నర్మగర్భంగా నవ్వాడు భీష్ముడు. కృష్ణునివంక ఓసారి కన్నెత్తిచూచి ధర్మజునితో సహ పాండవులందరినీ పరికించి చూచాడు. కృష్ణుడుతప్ప

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అందరి కళ్ళలోనూ దైన్యం నిండివుంది. భీష్ముడు కళ్లుమూసుకొని ఒక్కక్షణం ఆలోచించాడు.

"ధర్మజా ! నేనుండగా నాచేత ధనువుండగా యముడైనా కన్నెత్తిచూడ లేడు. నేనుకోరుకొంటేతప్ప నాకు మరణంరాదు. మీకు విజయంకలగాలంటే నేను బ్రతికుండ కూడదు. రేపటి యుద్ధంలో మీరునన్ను పడగొట్టగలిగితే మీపని సులభం అవుతుంది. నన్నుపడగొట్టే మార్గంకూడా చెబుతాను వినండి. ఆడదానితోనూ, పుత్ర హీనునితోనూ, నపుంసకులతోనూ, సోదర హీనునితోనూ నేను యుద్ధంచేయను. మీ పక్షాన ద్రుపదుని కొడుకు శిఖండిని అడ్డుచేసుకొని నన్నుమీరు నిర్జింపవచ్చు" మరణోపాయం చెప్పాడు గంగా పుత్రుడు కనులు మూసుకొని !

భీష్ముని దయాగుణ పర్వతంముందు పాండవులు చలిచీమల్లా అగు పించారు కృష్ణునికి. ఆకర్మయోగికి అందరూ నమస్కరించి శలవు తీసు కొన్నారు.

MOHANPUBLICATIONS.COM

అర్జునుడు మరుసటిరోజు యుద్ధాన్నీ భీష్ముని మరణాన్నీ తలచుకొని నీరుగారి పోయాడు. తండ్రిలేని లోటుదీర్చి పెంచిపెద్దజేశాడు. తన జీవిత మంతా వంశాభివృద్ధికే ధారపోశాడు. గురుసమానుడు పితామహుడు జ్ఞాన మూర్తి వయోవృద్ధుడు తత్వవేత్త రాజనీతి పండితుడూ అయినభీష్ముని చంపటం, అదీ మోసంగా చంపటం అంటే అర్జునుని మనసు అంగీకరించ టంలేదు. అదేమాటను చెప్పాడు కృష్ణునికి. విలాసంగా నవ్వాడు కృష్ణుడు.

"చంపటానికీ చావటానికీ మనంఎవరు ? అంతావిధినిర్ణయం. విధికి ఎవరైనా తలవంచాల్సిందే " నంటూ అర్జునుడ్ని సమాధాన పరిచాడు కృష్ణుడు.

## భీష్మ పతనం

పదవనాటి యుద్దం ప్రారంభమయింది.

ప్రారంభంలోనే పదునెక్కింది. శరీరంమీదున్న గాయాలనుకానీ, శరీరంలోపలున్న ప్రాణాలనుగానీ, ఎవరూలెక్కజేయటంలేదు. విజయమో వీరస్వర్గమో అన్నట్లున్నారందరూ. తాటిచెట్టు జెండాతో తెల్లని వస్త్రాలతో చంద్రతిలకంతో కైలాసేశ్వరునిలా ఉన్నాడు భీష్ముడు. నిన్న మొన్నటి కరకు దనం ఆయన ముఖంలో లేదుగాని కార్యదీక్షాతనం ప్రస్ఫుటంగా కన్పిస్తూ



వుంది. ఆ వృద్ధవీరునికితెల్సు ఈరోజే తన చివరి దినమని ! కౌరవుల ఉప్పు తిన్నందుకు తనవంతు కర్తవ్యంకూడా ఆయనకు తెల్సు !

ధీమంతులు కానున్నదానికి భయపడరు.

ధనువును ఎత్తి పట్టుకొని పాండవ సైన్యంలో చొరబడి వీరులందరినీ బొమ్మలాట ఆడించేశాడు. శిఖండిని ముందుంచుకొని పదునైన బాణాలతో భీష్ముడి వళ్ళంతా చిల్లులు పొడిచాడు అర్జునుడు. దేవవ్రతుడిగా పెరిగి భీష్మునిగా ప్రసిద్ధిచెంది పితామహునిగా గౌరవింపబడ్డ ఆ కురువృద్ధుడు బాణాల బాధను లెక్కచేయలేదు. భీష్మునిముందు శిఖండినివుంచి యుద్ధం చేయటానికి పాండవులెంతగా ప్రయత్నించినా తప్పుకొంటూ వస్తున్నాడు. అదేసమయంలో దుశ్శాసనుడు పితామహునికి అండగా వచ్చాడు. భీష్ముడు తనవంటికి గ్రుచ్చుకొన్న బాణాలను పీకివేసి పాండవసైనికుల మీదకు విరుచుకొని పడ్డాడు. పదివేలకు పైగా సైనికుల్ని చంపేశాడు.

అర్జునుడు శిఖండిని భీష్మునిమీదకు పుసికొలిపాడు. నపుంసకుడైన శిఖండిని కన్నెత్తి చూడకుండా ముందుకురుకుతున్నాడు భీష్ముడు. అర్జునుని సహాయంతో మరలామరలా భీష్మునితో తలపడటానికి ప్రయత్నిస్తున్నాడు శిఖండి.

ఇరుపక్షాలూ దొమ్మీయుద్ధానికి దిగాయి.

యుద్ధనియమాలను మరచిపోయారందరూ

శిఖండీ.పాండవులైదుగురు, అభిమన్యుడూ, ద్రౌపదీపుత్రులు, ద్రుప దుడు, విరటుడు సాత్యకి, చేకితానుడూ,దృష్టకేతూ, కేకయులు, మాగధులు అందరూ మూకుమ్మడిగా భీష్మునితో యుద్ధానికి దిగారు. అంతమందితోనూ యుద్ధానికి సిద్ధమయ్యాడు భీష్ముడు.

అదిగమనించిన కౌరవులు అశ్వత్థామ,భూరిశ్రవుడూ, కృతవర్మ, కృపాచార్యుడూ, కాంభోజవీరులు,సుయోధన సోదరులూ పరుగునవచ్చి భీష్మునికి అండగా నిలబడ్డారు. వేలాది బాణాలు ఒకరిపై ఒకరు కుమ్మరించు కొన్నారు. ఎవరు ఎవరిపై బాణాలు వేస్తున్నారో తెలియనంతగావుంది యుద్ధం.

శిఖండిని ముందుంచుకొని అర్జునుడు భీష్మునిమీదకు ఉరికాడు. భీష్ముడు నిశితమైన ఇరవై బాణాలు అర్జునుని మీదకు వదిలాడు. ఆ బాణా లన్నీ కృష్ణునిమీదుగా దూసుకొని వెళ్ళాయి. భీష్ముని సమర సన్నాహానికి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ముచ్చటపడుతూనే విసవిసలాడి పోయాడు కృష్ణుడు. అర్జునునివంక కోపంగా చూచాడు. భీష్మునిమీదకు నూరు బాణాలు వదిలాడు అర్జునుడు.

మరలా ఐదు బాణాలతో అర్జునుని నొప్పించాడు భీష్ముడు.

తాతగారి బాణాల తాకిడికి కోపం తెచ్చుకొన్నాడు అర్జునుడు. ఒకే ఒకబాణంతో భీష్ముని ధనుస్సును రెండుముక్కలు చేశాడు. వెంటనే రక్షగావున్న దుశ్శాసనుడు మరొక వింటిని అందించాడు భీష్మునికి. దుశ్శాసనుడు అందించిన ధనువు తీసుకొంటూనే మరలా ఇరవై బాణాలు ఒక్కసారిగా అర్జునుని మీదకు గుప్పించాడు. దుశ్శాసనుని గుండెకు గురిపెట్టి ఒకబాణం విడిచాడు అర్జునుడు. ఆ దెబ్బకు దుశ్శాసనుడు వెంటనే తెలివితప్పిపడిపోయాడు. పితామహుని రక్షణకోసం దుర్యోధనుని వందలాది సైనికులు వచ్చి భీష్ముని రథానికి అడ్డంగా అర్జునునికెదురుగా నిలబడ్డారు. ఆ సైనికులందరినీ వరుసపెట్టి నరుకుతున్నాడు అర్జునుడు.

MOHANPUBLICATIONS.COM

సరిగ్గా అది మద్యాహ్న సమయం. సూర్యుని వేడి భరించ రానిదిగా వుంది. చండమార్తాండుడై కురుసైన్యాన్ని కూరగాయల్లా తరుగు తున్న అర్జునుని చూచాడు ద్రోణాచార్యుడు. భీష్మునికి సహాయంచేయటానికి రథాన్ని ముందుకు నడిపించమని సారథికి చెప్పి కొంతదూరంవెళ్ళిన తరువాత ఏదో అనుమానం వచ్చినవాడిలా రథాన్ని అశ్వత్థామవద్దకు నడిపించమని సారథికి ఆజ్ఞాపించాడు.

ద్రోణుని రథం అశ్వత్థామను చేరుకొంది.

"అశ్వత్థామా ! వెంటనేవెళ్ళి పితామహ భీష్ములవారికి సహాయపడు. నా మనస్సెందుకోగాని కీడును శంకిస్తున్నది. త్వరగావెళ్ళు " అన్నాడు. తండ్రిఆజ్ఞానుసారం అశ్వత్థామ భీష్ముడున్న దిశగా రథాన్ని పరుగు తీయించాడు. ఎన్నడూలేనివిధంగా ఆనాడు ఆకాశంనిండా రాబందులు తిరుగుతున్నాయి.

తలఎత్తి వాటివంక చూచాడు ద్రోణాచార్యుడు.

ఈ రోజు ఏ మహాఘోరం జరుగనున్నదో అనుకొన్నాడు. ఆ ఆలోచన రాగానే ద్రోణుని గుండె లయతప్పింది. చేతులు చెమటపట్టాయి. గుండెల మీదున్న గాయత్రిని తీసి కళ్ళకద్దుకొంటూ నమస్కరించాడు ద్రోణాచార్యుడు.

ఆనాటి యుద్ధం మహాభీకరంగావుంది.

ఎవరి బాణాలు ఎవరికి తగులుతున్నాయో తెలియకుండావుంది.



అందరికీ భీష్ముడే కేంద్రంలావున్నాడు.

భీష్ముడ్ని మట్టుబెట్టటానికి పాండవులు ప్రయత్నిస్తుంటే భీష్ముడ్ని రక్షించుకోవ టానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు కౌరవులు. సరిగ్గా ఇదే సమయంలో విరటుని తమ్ముడు శతానీకుడు భీష్మునిమీదకు వెళ్ళాడు.

ఒక్కదెబ్బతో శతానీకుని తల త్రెంచివేశాడు భీష్ముడు.

శ్రీకృష్ణుడు పార్థరథాన్ని భీష్మునివద్దకు దౌడుతీయించాడు.

కృష్ణార్జునులిద్దరూ భీష్ముని పరాక్రమాన్ని కన్నులారా కన్నార్పకుండా చూస్తున్నారు. పితామహుడు కట్టుకొన్న తెల్లనివస్త్రాలు రక్తంతో తడిసి రక్తాంబరాలయ్యాయి. వంటికి తగిలిన గాయాల్ని సైతం లెక్కపెట్టకుండా యుద్ధంచేస్తున్నాడు భీష్ముడు.

" అర్జునా ! పితామహునికి ఇదే చివరిదినం ! " అన్నాడు కృష్ణుడు.

" అవును ! " అన్నాడు దిగులుగా అర్జునుడు.

వెంటనే కృష్ణుడు శిఖండిని పిలిపించి రథమెక్కించుకొని భీష్ముని దిక్కుగా రథాన్ని నడిపించాడు. ముందు శిఖండి వెనుకగా అర్జునుడు రథంలో కూర్చున్నారు. వెళుతూనే భీష్మునిమీదకు బాణాలు వేశాడు శిఖండి.

శిఖండిని లక్ష్యపెట్టలేదు భీష్ముడు.

శిఖండి బాణాలు శరీరాన్ని చిల్లులు చేస్తున్నా సహిస్తున్నాడు. శిఖండికి వెనుకగావుండి అర్జునుడు భీష్మునిపై బాణాలు వదులుతున్నాడు.

అర్జునుని బాణాలు శరీరాన్ని తాకగానే ఆ బాణంవేసింది ఎవరో గుర్తించాడు భీష్ముడు. భీష్మునికి సహాయకుడిగావున్న దుశ్శాసనునితో అన్నాడు భీష్ముడు-

" దుశ్శాసనా ! ఈ బాణాలు శిఖండి వేస్తున్నవి కాదు ! శిఖండిని చాటుగా చేసుకొని అర్జునుడు వేస్తున్న బాణాలివి. అందుకే నా శరీరానికి ఇంతటి బాధను కల్గిస్తున్నాయి. ఈ విధంగా కొట్టగల నేర్పు ఒక్క అర్జునునికి మాత్రమే తెలుసు ! నాకు ఈ బాణాలు నరకయాతనను సృష్టిస్తున్నాయి దుశ్శాసనా ! "

భీష్ముని శరీరమంతా గాయాలమయమైపోయింది.

ఇంకా ప్రొద్దుగ్రుంకటానికి కొంత సమయంవుంది.

అలసిపోతున్నాడు భీష్ముడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అర్జునుడు అంగుళానికొక బాణంగా భీష్ముని శరీరంనిండా బాణాలు గుప్పించాడు. ముసలిసింహంలా రొప్పుతున్నాడు భీష్ముడు. క్షణక్షణానికీ శరీరంలోని శక్తి సన్నగిల్లిపోతూవుంది.

సరిగ్గా అదేసమయాన

అర్జునుడు పదునుగల దివ్యాస్త్రాన్ని తీసి మంత్రించి నమస్కరించి వింటికి సంధించాడు. శిఖండిని చాటుగా చేసుకొని సూటిగా భీష్ముని గుండెలకు గురిపెట్టి గట్టిగా లాగికొట్టాడు.

అంతే !!!

నిశక్తుడై కళ్ళుమూసుకొంటూ ఒరిగిపోయాడు భీష్ముడు.

పితామహుడు పడిపోయారంటూ సైనికులందరూ కేకలువేశారు. ఇరుపక్షాల వీరులకూ సైనికులకూ ఎంతో గౌరవనీయుడు ఆయన.

యుద్ధం నిలిపివేశారందరూ !

భీష్మ పతనం తెలిసిన ద్రోణుడు అచేతనుడయ్యాడు. కురువీరులు, పాండవవీరులు అందరూ భీష్మునివద్దకు చేరుకొన్నారు. అంగుళానికొక బాణంగా భీష్మునివంటినిండా బాణాలే గ్రుచ్చుకొనివున్నాయి. ఆ బాణాలతో అలాగే రథంమీదనుండి క్రిందకు పడిపోబోయాడు. అపుడు కృష్ణుడు

"అర్జునా! భీష్ముడి శరీరాన్ని నేలకు అంటకుండా శరతల్పం సిద్ధం చేయి" అని ఆజ్ఞాపించాడు.

బాణాలతో శరశయ్యను తయారుచేశాడు అర్జునుడు.

మెత్తని తలగడలు తెప్పించమని ఆజ్ఞాపించాడు దుర్యోధనుడు.

"శరీరంనిండుగా బాణాలతో శరశయ్యమీద వున్నాను. నాకు తలదిండుకూడా బాణాలతోనే సిద్ధంచెయ్యండి." అంటూ నిలబడివున్న అర్జునుడ్ని కళ్ళతో పిలిచాడు.

గుండెలుపొంగుతున్న దుఃఖంతో భీష్ముని దగ్గరకు వెళ్ళాడు అర్జునుడు.

"నాకు శరదిండును కూడా సిద్ధంచేయవోయ్ అర్జునా ! "

" ఆజ్ఞ పితామహా !" అంటూ బాణాలను నేలకు నాటించి దిండుగా అమర్చాడు అర్జునుడు. కురుపాండవులందరూ విభేధాలు మరచి భోరున



విలపిస్తున్నారు. అంతలో పరుగుపరుగున వచ్చారు రాజవైద్యులు. గాయాలకు మందులు సిద్ధంచేయబోతుంటే వద్దని వారించాడు భీష్ముడు.

" నాకు చాలా దప్పికగావుంది దాహంకావాలి " అన్నాడు భీష్ముడు.

పరుగున వెళ్ళి మధురపానీయాలు తీసుకువచ్చారు కౌరవులు.

" ఈ నీరు నాకొద్దు ! పవిత్రమైన పాతాళ జలంకావాలి ! అర్జునా నాదాహం తీర్చు !"

ఆజ్ఞాపించాడు భీష్ముడు.

వెంటనే అర్జునుడు పర్జన్యాస్త్రం గాండీవానికి సంధించి బలంగా భూమిలోనికి దించాడు. వెంటనే పాతాళగంగ పైకి ఉబికింది. ఆ నీటితో భీష్ముని దాహార్తి తీరింది. సంతృప్తుడయ్యాడు భీష్ముడు.

కురుపాండవులను దగ్గరగా పిలిపించుకొని " నాయనలారా ! నా తండ్రి నాకు ఇచ్ఛామరణవరాన్ని ఇచ్చాడు. ఇపుడు దక్షిణాయనం నడుస్తున్నదిగదా! ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన తరువాత మరణించాలనుకొంటున్నాను. నన్ను ఈ బాణాలతో ఇలాగే సంస్కారంచెయ్యండి." అంటూ కురుపాండవులను ఆజ్ఞాపించాడు.

ఇంకా ఉత్తరాయణం రావటానికి యాభైఎనిమిది రోజులువుంది.

భీష్ముడు పడిపోయినచోట ఎండ తగులకుండా చలిరాకుండా గుడారాలు వేయించారు. నూరారు సేవకులను సేవకు వినియోగించారు కురుపాండవులు.

ఆనాటి యుద్ధం ఆగిపోయింది.

కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమై పదిరోజులు ముగిసిపోయాయి. ఆనాటి రాత్రి కర్ణుడు పరిశుభ్రవస్త్రాలను ధరించి భీష్మ పితామహుని దర్శించటానికి యుద్ధస్థలం వచ్చాడు. బాణమంచంపై వున్న భీష్ముని పాదాలకు అభివందనం చేశాడు.

" ఎవరూ ! " కళ్ళు తెరచి ప్రశ్నించాడు భీష్ముడు.

" నేను! కర్ణుడ్ని !" కన్నీళ్ళు తుడుచుకొంటూనే బదులిచ్చాడు కర్ణుడు.

" పితామహా ! రేపటినుండి యుద్ధంలో పాల్గొనబోతున్నాను ! మీ అనుజ్ఞ పొందటంకోసం వచ్చాను. నామీద కోపం మరచి నన్ను ఆశీర్వదించండి పితామహా ! "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"నాయనా కర్ణా !" దగ్గరగా రమ్మని సంజ్ఞచేశాడు భీష్ముడు.

వినమ్రంగా దగ్గరకు వెళ్ళాడు కర్ణుడు.

"నీమీద నిజంగా నాకెప్పుడూ కోపంలేదు నాయనా ! నీ కారణంగా రారాజు పాండవవైరం పెంచుకొంటున్నాడని బాధపడేవాడను ! అంతేతప్ప నీమీద ద్వేషంలేదు. అంతేకాదు నీవు రాధేయుడవుకాదు. కౌంతేయుడవు. వ్యాసులవారివల్ల ఈ నిజం నాకు తెలిసింది. కర్ణా ! నా మాటవిని నీవు పాండవులలో చేరిపో ! నీవు కౌంతేయుడవని దుర్యోధనునికి తెలిస్తే యుద్ధం ఆగిపోతుంది. వృధా ప్రాణనష్టం నిలిచిపోతుంది. నీవు లేనినాడు దుర్యోధనుడు యుద్ధంచేయడు. నీకంగీకారమైతే నేను ధర్మజుని ఒప్పించి నీకు రాజ్యాభిషేకం జరిపిస్తాను. "

భీష్మునికి చేయెత్తి నమస్కరించాడు కర్ణుడు.

"క్షమించండి తాతా ! మీరు చెబుతున్న నా జన్మ రహస్యం కుంతీదేవి వల్ల నాకు తెలిసింది. మీ కోరిక ప్రకారం నేను పాండవులలో చేరితే దుర్యోధనుడు దిగాలు పడిపోడా ! ఈ యుద్ధసమయంలో నమ్మిన నా మిత్రుని దూరం చేసుకోలేను. సేవా ధర్మం మరచి దుర్యోధనునికి కీడు చేయలేను. నా మిత్రుడి మనస్సు నొప్పించలేను. మిత్రునికోసం యుద్ధ రంగలో మరణించాటానికే నిశ్చయించుకొన్నాను. పితామహా నన్ను ఆశీర్వదించండి. "

"సరే ! విధినియమం తప్పింపరానిదికదా ! నీ కర్తవ్యాన్ని నీవు నిర్వర్తించు. కర్ణా ! ఉదాత్త స్నేహానికి ఉదాహరణగా నీ జీవితం చరితార్థమగుగాక ! "

భీష్ముని ఆశీస్సులందుకొని వెళ్ళిపోయాడు కర్ణుడు.

శరతల్పం పై వున్న భీష్ముడ్ని చూడటానికి దేవలోకంనుండి వసువులు వచ్చారు. భీష్ముని దుస్థితికి కన్నీరు కార్చారు. గాయాలవల్ల ఏ బాధా కలుగకుండేట్లు వరమిచ్చారు. క్రూరజంతువులవల్లగానీ, సూర్యతాపంవల్లగానీ, చలిగాలివల్లగానీ భీష్మునికి బాధరాకుండునట్లుగా దీవించారు. ఆహార మలమూత్ర సమస్య లేకుండునట్లు వరమిచ్చి నిర్గమించారు వసువులు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# ద్రోణ పర్వం

భీష్మ పతనంతో కురుసేనకు సర్వసైన్యాధిపత్యం ఎవరికివ్వాలన్న మీమాంసజరిగింది. దుర్యోధనుడు కర్ణుని సంప్రదించి కౌరవసైన్యాధిపత్యాన్ని ద్రోణాచార్యులవారికి ఇవ్వటానికి నిర్ణయించాడు.

సమస్త రాజలోక సమక్షమంలో ద్రోణునికి వేదమంత్రోక్త సహితంగా కురుసైన్యానికి సేనాధిపతిగా నియమించాడు దుర్యోధనుడు. "గురుదేవ ద్రోణాచార్యులవారికి జయమగుగాక !" అంటూ అందరూ నినాదాలు చేశారు. ద్రోణుడు తనకిచ్చిన గౌరవానికి ఎంతగానో ఉప్పొంగిపోయాడు.

"దుర్యోధనా ! నీవు నాకిచ్చిన ఈ గౌరవానికి నేనెంతగానో సంతసిస్తున్నాను. నీకేం వరం కావాలో కోరుకో ! " అన్నాడు ద్రోణుడు.

"గురువర్యా ! ధర్మరాజును ప్రాణాలతో పట్టి నాకు అప్పగించండి." దుర్యోధనుని కోరికకు సంతసించాడు ద్రోణుడు.

MOHANPUBLICATIONS.COM

"దుర్యోధనా! ధర్మరాజును చంపమని కోరుకోకుండా బంధించి అప్పగించ మంటున్నావు! దీనిలో అంతరార్థమేమిటో నాకు తెలియటం లేదు"

"గురువర్యా ! మీరు ధర్మరాజును బంధించి తెస్తే మరలా జూదం ఆడి అడవులకు పంపిస్తాను. ఈ సారి ఆజన్మ వనవాసం పందెం పెట్టి గెలుస్తాను. " అన్నాడు దుర్యోధనుడు.

దుర్యోధనుని దురాలోచనకు ద్రోణుని మనస్సు కొద్దిగా బాధపడింది.

"సరే దుర్యోధనా ! ఇచ్చిన మాటప్రకారం ధర్మరాజును ప్రాణాలతో బంధిస్తాను. కానీ అర్జునుడు నాకు అడ్డురాకూడదు. అర్జునుని అడ్డు లేకుంటే ధర్మరాజును తప్పక బంధిస్తాను. సరేనా ! "

ద్రోణుని వాగ్దానానికి కురుసైన్యం కిలకిలలాడిపోయింది. యుద్ధం ముగిసి విజయం సాధించినంతగా ఆనందపడ్డారు. ఈ విషయం గూడ చారులద్వారా విన్నాడు ధర్మరాజు. ఈ వార్త వింటూనే తడబడిపోయాడు. వెంటనే అర్జునుని తనవద్దకు పిలిపించుకొని విషయాన్ని తెలియ జేశాడు.

"అన్నయ్యా ! నేను బ్రతికుండగా మిమ్ములను పట్టి బంధించటం అసాధ్యం! ఆ ద్రోణులవారే కాదు యమునికైనా చేతగాని పని! మీరేమీ భయపడకండి! మీ తమ్ములు జీవించివున్నంతవరకు మిమ్ములను పంతగించి తాకినవారు బ్రతికిబట్ట కట్టలేరన్నయ్యా! ఇక నుండి మీ కంటిరెప్పలా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మిమ్మల్ని వెన్నంటి వుంటాను. దీనిగురించి మీరేమీ ఆలోచించకండి ! ”

అర్జునుని మాటలతో స్తిమితపడ్డాడు ధర్మరాజు.

పదకొండవ రోజునాటి యుద్ధం ప్రారంభం అయింది.

యుద్ధం మొదలవుతుండగానే ద్రోణుడు రెచ్చిపోయాడు. పాండవ సైన్యాన్ని చెరగటం మొదలుపెట్టాడు. చిత్ర విచిత్ర బాణాలతో సైనికుల్ని భయభ్రాంతుల్ని చేశాడు. ఏనుగుల్ని నరికాడు. అశ్వాల్ని తరిగాడు. రణస్థల మంతా రక్తమయం చేశాడు.

అరటితోటను నరికినట్లుగా నరికేస్తున్నాడు ద్రోణుడు.

ఆనాటి యుద్ధంలో అందరి కళ్ళలోనూ పడ్డవాడు అభిమన్యుడు. కౌరవ వీరులతోచెడుగుడు ఆడాడు. పౌరవరాజును పరుగులు తీయించాడు. కృతవర్మను గంగవెర్రు లెత్తించాడు. దెబ్బకు దెబ్బగా కురువీరుల్ని నీళ్ల త్రాగించాడు. అర్జునునికి తగిన కొడుకు అనిపించాడు. చెలరేగుతున్న అభిమన్యుని మీదకు సైంధవుడు వచ్చాడు. సైంధవునిరథాన్ని విరచి సారథిని చంపేశాడు. దారీ తెన్నూ తెలియక పరుగెత్తిపోయాడు సైంధవుడు.

అభిమన్యుని చెల్లాటలు చూచిన శల్యుడు పరుగెత్తుకొంటూ వచ్చి శక్తి ఆయుధాన్ని అభిమన్యుని పైకి విసిరాడు. శల్యుడు విసిరిన ఆయుధాన్ని వడుపుగా పట్టుకొని తిరిగి మరలా శల్యుని మీదకే విసిరివేశాడు అభి మన్యుడు. దానితో శల్యుని సారథి 'హరీ' అన్నాడు. పసివాని చేతిలో పరాభవం పొందవలసివచ్చినందుకు కోపంతో మటమట మండిపోయాడు శల్యుడు. వెంటనే ఉక్కుగదతో అభిమన్యుని మీదకు కలియబడ్డాడు. అది గమనించిన భీమసేనుడు సుడిగాలిలావచ్చి శల్యునితో తలబడ్డాడు. కొండను కొండ ఢీ కొన్నట్లుగా ఢీకొన్నారు శల్య భీములు. చివరకు భీముడు కొట్టిన దెబ్బకు శల్యుడు మూర్ఛబోయాడు.వెంటనే కృతవర్మ శల్యుని తన రథమీదకు తీసుకొని పోయాడు.యుద్ధరంగమంతా వెదికి ధర్మరాజును పట్టుకొన్నాడు ద్రోణుడు. ధర్మరాజుకి సహాయకులుగా వున్నవారిని బాణాలతో ఎడాపెడా వాయిం చేశాడు.

"ధర్మరాజును రక్షించండి!" అంటూ అరిచారు సైనికులు ఈ కేకలు విన్న అర్జునుడు ఆగమేఘాలమీదవచ్చి ద్రోణునితో తలబడి బాణవర్షం కురిపించాడు. రెండు చేతులతోనూ బాణాలను గుప్పించివదిలాడు. ఇదే అదనులో ధర్మరాజు రథంనుండిదూకి తప్పించుకొని అర్జునుని చేరు కొన్నాడు.



అర్జునుని శరధాటికి అల్లాడిపోయాడు ద్రోణుడు.

అంతలో పొద్దుగ్రుంకింది.

యుద్ధం నిలిచింది.

ఆనాటి రాత్రి ద్రోణుని కలిశాడు దుర్యోధనుడు. “చూచావా దుర్యోధనా! అర్జునుడు నాకు అడ్డురాకుండావుంటే ధర్మరాజును సునాయాసంగా నీకు అప్పగించేవాడ్ని. తృటిలో తప్పించుకొన్నాడు ధర్మరాజు.” తన ప్రయత్నలోపం లేదన్నట్లుగా అన్నాడు.

“నాకిప్పుడు కావలిసింది ధర్మరాజు కాదు ! అర్జునుడు ! ఏవిధంగానైనా అర్జునుడ్ని పాండవులకు లేకుండాచేస్తే మనకు విజయం చేకూరినట్లే!” అంటూ తన మనసులోని కోరికను బయటపెట్టాడు దుర్యోధనుడు.

అపుడు త్రిగర్తరాజైన సుశర్మ “ దుర్యోధనా ! అర్జునుని యుద్ధరంగ నుండి దూరంచేసే భాధ్యతనాది ! నా సోదరులతో కలిసి అర్జునుని మట్టుబెడతాను. రేపటి రోజుతో అర్జునుని చంపటమో మేము చావటమో జరుగుతుంది.” అన్నాడు. హాయిగా ఊపిరి పీల్చుకొన్నాడు సుయోధనుడు.

పన్నెండవనాటి యుద్ధం ప్రారంభమయింది.

ద్రోణుడు గరుడవ్యూహాన్ని పాండవులు మండల వ్యూహాన్ని పన్నారు.

యుద్ధప్రారంభంలోనే రణరంగానికి దక్షిణదిక్కున నలభైవేల రథసేనతో సుశర్మ అర్జునునికోసం కాచుకొని కూర్చున్నాడు. త్రిగర్తకు చెందిన సైనికులతోపాటుగా మద్ర-మావేల్లిక - లలిత్థ - తుండికేర రాజ్యాల సైనికులుకూడా సుశర్మతో కలిశారు. అర్జునుడు సుశర్మ సైన్యంమీదకు రథాన్ని మరలించాడు. సుశర్మ అర్జునునితో యుద్ధం చేస్తూనే యుద్ధరంగానికి చాలాదూరంగా అర్జునుడ్ని తీసుకెళ్ళాడు.

ఇదే అదనుగా భావించి ద్రోణుడు పాండవసైన్యంపై పంజావిప్పాడు.

భయపడ్డాడు ధర్మరాజు.

అప్పటిదాకా నడిచిన యుద్ధం దొమ్మియుద్ధంగా మారింది. ఎవరిని ఎవరు చంపుతున్నారో తెలియరావటంలేదు. మత్స్య కేకయ పాంచాల సైన్యాన్ని పుడిపుడి చేస్తున్నాడు ద్రోణుడు. దిక్కుతోచని పాండవ సైన్యం పరుగులంకించుకొంది.

నరకుని కొడుకైన ప్రాగ్జ్యోతిషపు భగదత్తుడు ఐరావతంవంటి మదపు టేనుగునెక్కి భీమునితో కలియబడ్డాడు. భగదత్తుడు ఎక్కిన ఏనుగు మహా

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



యుద్ధప్రావిణ్యంకలది. ఏనుగుతోనూ భగదత్తునితోనూ అలుపెరుగక యుద్ధంచేశాడు భీముడు.

కురువీరులు పాండవ సైన్యాన్ని ఊచకోతకోస్తున్నారని తెలియగానే అర్జునుడు త్రిగర్తవీరులను వదలి యుద్ధస్థలానికి మధ్యగావచ్చి చేరుకొన్నాడు. భగదత్తుని పరాక్రమం చూచాడు. వెంటవెంటనే భగదత్తుని పై వందలబాణాలను విసిరాడు. పాండవ సైన్యాన్ని చెల్లాచెదురు చేస్తున్న ఏనుగు బాణాల బాధకు మెలికలు తిరిగింది.

ఇక సహించలేకపోయాడు భగదత్తుడు.

తండ్రి నరకాసురునినుండి తనకు సంక్రమించిన వైష్ణవాస్త్రాన్ని తీసి అభిమంత్రించి అర్జునుని మీదకు వదిలాడు. వైష్ణవాస్త్రాన్ని గుర్తించాడు కృష్ణుడు. చప్పునలేచి అర్జునునికి అడ్డంగా నిలబడ్డాడు. వైష్ణవాస్త్రం శక్తిహీనమై కృష్ణుని గుండెల్నితాకగానే పూలహారంగా మారిపోయింది. అర్జునునికి గండం గడిచింది.

వైష్ణవాస్త్రం నిష్ఫలంకావటంతో నిరుత్తరుడయ్యాడు భగదత్తుడు. అపుడు కృష్ణుడు "అర్జునా! వీడి తండ్రి నరకుడు నాచేత చచ్చాడు. వీడికి నీ చేతిలో చావు రాసి పెట్టివుంది. సంకోచించక వెంటనే సంహరించు." అన్నాడు.

అర్ధచంద్రాకృతిగల బాణంతీశాడు అర్జునుడు. గాండీవాన్ని గట్టిగా పట్టుకొని గురిచూచి బాణం విడిచాడు. భగదత్తుడు ఏనుగుతోపాటుగా పరలోకానికి వెళ్ళిపోయాడు.

ఐదువందల వీరులతో శకుని తమ్ముళ్ళు వృషకుడు, అచలుడు, అర్జునునితో కలియబడ్డారు. వాళ్ళిద్దర్ని ఐదువందల వీరులతో కలిపి అలవోకగా అమ్ములపాలు చేశాడు. ఐదువందల గాంధార రథికులతోపాటుగా తమ్ముళ్ళు చనిపోయిన వార్తవిని శకుని మహాపౌరుషంతో అర్జునునితో కలియబడ్డాడు. అపుడు అర్జునుడు " మామా! ఇది మాయాజూదం కాదు! నేను ధర్మరాజునూ కాదు! వెళ్ళు వెళ్ళు! లేకపోతే నాబాణాలకు నాశనమై పోతావు ! " అంటూ హూంకరించాడు. శకుని భయపడి పరుగెత్తి పోయాడు.

పాంచాల వీరులందరూ కూడగట్టుకొని ద్రోణుని మీదకు ఉరికారు. వారింకండగా దృష్టద్యుమ్నుడు నిలబడ్డాడు. దృష్టద్యుమ్న ద్రోణులకు మహా సంగ్రామమే జరిగింది. రెచ్చిన పిచ్చితో యుద్ధం చేశారు ఇద్దరూ.



కర్ణార్జునులు ద్వంద యుద్ధంచేశారు.

మొత్తానికి కౌరవ సేన బాగా నష్టపోయింది.

ఆనాటి యుద్ధం అలా ముగిసింది

## పద్మవ్యూహం

పదమూడవ దినంనాటి యుద్ధం ప్రారంభమయ్యింది.

త్రిగర్తవారినే సంశప్తకులు అని అంటారు. వీరు చంపటానికే కాదు చావటానికి కూడా వెనుకాడరు. వీరికి సుశర్మ నాయకుడు. గడచినదినం మాదిరిగానే ఈ నాడు కూడా మరలా అర్జునునితో తలపడి ఎలాగైనా అర్జునుని యుద్ధభూమినుండి దూరం చేయటానికి ప్రయత్నిస్తున్నారు.

ద్రోణాచార్యుడు పద్మవ్యూహం పన్నాడు.

ఈ పద్మ వ్యూహానికి చక్రవ్యూహమనికూడా మరోపేరు. వలయాకారంగా వుండటంవల్ల దీన్ని చక్రవ్యూహం అంటారు. ఆనాటి రాజలోకంలో పద్మవ్యూహం ఛేదించి నిలువగలిగినవారు భీష్ముడు - ద్రోణుడు - కృష్ణుడు- అర్జునుడు-కృష్ణుని కొడుకు ప్రద్యుమ్నుడు మాత్రమే! వీరు తప్ప పద్మ వ్యూహాన్ని ఛేధించగల రణధీరుడూ మగవీరుడూ లేరుగాక లేరు.

ద్రోణుడు పన్నిన పద్మవ్యూహానికి ముందు సింధుదేశపు జయద్రధుడు ప్రధాన రక్షకుడుగా నిలబడ్డాడు. జయద్రధునికి సహాయకులుగా శల్యుడు, శకుని, భూరిశ్రవుడు, సుయోధనుని ముప్పైమంది సోదరులు నిల్చున్నారు. జయద్రధునికి సమభాగాన ద్రోణుడు నిలబడ్డాడు. వ్యూహమధ్యంలో దుర్యోధన కర్ణ దుశ్శాసనులు నిలబడ్డారు.

చాలా పడక్బందీగా పద్మవ్యూహాన్ని తయారుచేశాడు ద్రోణుడు.

చింతాక్రాంతుడయ్యాడు ధర్మరాజు.

ప్రాణాలతో ధర్మరాజును బంధించిపెడతానన్న ద్రోణుని శపథం మాటిమాటికీ ధర్మరాజుకి గుర్తుకొస్తోంది. ఆలోచనామగ్నుడైన ధర్మరాజుకి తటాలున ఒకవిషయం గుర్తుకొచ్చింది. అర్జునుని కుమారుడైన అభిమన్యునికి పద్మవ్యూహం ఛేదించటం తెలుసుగదా ! అని గుర్తు తెచ్చుకొని వెంటనే అభిమన్యుని పిలిపించాడు.

" ఏమిటి పెదనాన్నా ? " అంటూ వచ్చాడు అభిమన్యుడు.

" అభిమన్యూ ! పద్మవ్యూహాన్ని బేధించాలి ! "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"అదెంతపని పెదనాన్నా ! కానీ నాకు లోపలికి ప్రవేశించటంమాత్రమే తెలుసు. తిరిగి బయటకు రావటంమాత్రం తెలియదు పెదనాన్నా ! "

" నీకేం భయంలేదు నాయనా ! సమస్త పాండవ వీరులూ నిన్ను వెన్నంటి వుంటారు. నీవు దారిచూపించు చాలు ! మిగిలినది మేం చూచుకొంటాం ! " అన్నాడు ధర్మజుడు.

ఉత్సాహంతో ఊగిపోయాడు అభిమన్యుడు.

" అర్జునునికి తగిన కొడుకనిపించుకొంటాను. కృష్ణునికి తగిన శిష్యుడనిపించు కొంటాను. ఆజ్ఞాపించండి పెదనాన్నా ! "

అందరి ఆశీస్సులందుకొని సమరోత్సాహంతో రథమెక్కాడు అబిమన్యుడు.రథం పాదరసంలా పరుగెత్తింది. అభిమన్యుని రక్షణగా భీమ-ధర్మజ-నకులసహదేవులు రథాలెక్కి అనుసరించారు. పాంచాల- యాదవ-పాండ్య-కేకయ-మత్స్య దేశాల మహాసైన్యం పాండవులవెంట పద్మ వ్యూహాన్ని ఢీకొనటానికి పరుగులు తీసింది. అభిమన్యుడు అపర వైనతేయు డిలా వున్నాడు.

MOHANPUBLICATIONS.COM

పద్మవ్యూహాన్ని చెదరగొట్టి లోనికి ప్రవేశించాడు అభిమన్యుడు. ధర్మజ భీమసేనులు అభిమన్యుని అనుసరించబోయేటంతలో అడ్డుగా నిలిచాడు సైంధవుడు. సైంధవుని తప్పించుకొని అభిమన్యునికి సహాయపడాలని ఎంతగా ప్రయత్నించినా సఫలం కావటంలేదు. భీముని భుజబలం ఎందుకూ కొరగానిదైపోయింది.

"అయ్యో ! హతవిధీ ! " అనుకొన్నాడు ధర్మరాజు.

సైంధవుడు ఈశ్వరునిగురించి తపస్సుచేసి అర్జునునితప్ప మిగిలిన పాండవులను ఒకరోజుమాత్రమే గెలువగలిగే వరాన్ని పొందాడు. ఆ వరప్రభావమే భీమధర్మజులకు అశనిపాతంతా తగిలి పాండవపరాక్రమాలకు అడ్డుగా నిలిచింది.

## అభిమన్యు పరాక్రమం

ఇక్కడిలా వుండగా -

అభిమన్యుని రథసారథి సుమిత్రుడు మూడేళ్ళ వయస్సున్న పంచ కళ్యాణి గుర్రాల్ని చంకీకర్రతో అదిలించినదే తడవుగా వాయువేగంతో దూసుకెళ్ళి పద్మవ్యూహాన్ని తాకాయి. అర్జునుడే వస్తున్నాడేమోననుకొన్నారు



కౌరవులు. పద్మవ్యూహాన్ని తాకుతూనే ధనుష్టంకారాన్ని చేస్తూ సింహనాదం చేశాడు అభిమన్యుడు. కౌరవ వీరులందరూ బిత్తరపోయారు.

పద్మవ్యూహంలో చొరబడీచొరబడడంతోనే కురుసేనల్ని కూరగాయలు తరిగినట్లు తరగటం ప్రారంభించాడు. అభిమన్యుని హస్తలాఘవం కౌరవ సైన్యానికి మింగనిమెతుకైపోయింది. వందలు-వేలు-పదివేలు ఇలా లెక్కించ టానికి కూడా అసాధ్యమైన రీతిలో దుర్యోధన సైన్యాన్ని దున్ను కుంటూ వెళ్తున్నాడు అభిమన్యుడు.

సైనికుల చావుకేకలతో నిండిపోయింది రణస్థలం. అభిమన్యుని మెరుపు వేగానికి కురువీరులు విస్మితులయ్యారు. కురుసైనికుల ఊచకోతను కళ్ళారా చూచాడు దుర్యోధనుడు. వుండబట్టలేక ఉడికిపోయాడు. రథాన్ని అభిమన్యుని వైపుకి మరలించాడు. అభిమన్యుని దిశగా వెళ్తున్న దుర్యోధనుని చూచాడు ద్రోణుడు.

"కౌరవ వీరులారా! దుర్యోధనుని రక్షించండి" అంటూ పొలికేక పెట్టాడు. ద్రోణుని రథం అభిమన్యునివైపు పరుగెతింది.

ద్రోణుని హెచ్చరిక వింటూనే అశ్వత్థామ, కర్ణుడు, కృతవర్మ, కృపా చార్యుడు, శల్యుడు, శకుని, భూరిశ్రవుడు, బృహద్బలుడు మొదలైన కురువీరు లందరు ద్రోణుని వెనుకగా బయలుదేరారు. అభిమన్యుడు దుర్యోధనుని తాకకముందే అందరూ కల్సి అభిమన్యుని మీద బాణవర్షం కురిపించారు.

అందరి బాణాలకు అవలీలగా సమాధానం చెప్పాడు

కురువీరులు బిత్తరబోయారు.

సుభద్రాపుత్రుని పరాక్రమంచూచి విస్మితుడయ్యాడు ద్రోణాచార్యుడు. అభిమన్యుని హస్తలాఘవమూ, నేర్పరితనమూ, ఏకాగ్రతా, ధైర్యమూ కళ్ళారా చూచిన ద్రోణుడు అభినందించలేకుండా వుండలేకపోయాడు.

ఆచార్యుల అభినందనను వింటూ దుర్యోధనుడు మరింతరెచ్చి పోయాడు.

" అర్జునుని కొడుకును చంపండి " అంటూ అరిచాడు.

అంతలోనే అభిమన్యునికి ఎదురుగా వెళ్ళాడు అశ్మకుడు

అశ్మకుని తలను ఒక్కబాణంతో ఎగురగొట్టాడు అభిమన్యుడు.

సుషేణుడూ, ప్రబాహుడు, ప్రతర్థనుడు, క్రోధుడూ, కుండబేధి, బృందారకుడు మొదలైనవీరులతో కలిసి కర్ణుడు అభిమన్యునిపై దాడిచేశాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కర్ణుని చూస్తూనే మండిపోయాడు అభిమన్యుడు. నిశితాస్త్రంతో లాగి కొట్టాడు. ఆ అస్త్రంవెళ్ళి కర్ణుని ఉక్కుకవచాన్ని ముక్కలు చేసింది. అభిమన్యుని దెబ్బకు అదిరిపడ్డాడు కర్ణుడు. కర్ణునికి సహాయకులుగా వచ్చిన వీరులందరి మీద బాణాలువేసి వణుకు పుట్టించాడు.

అల్లంత దూరానవున్న శల్యుడిని చూచాడు. సూదిమొనల్లాంటి బాణాలతో కొట్టాడు. మూర్ఛబోయాడుశల్యుడు. శల్యునిసోదరుడు అభిమన్యుని కెదురుగా వచ్చాడు. వాడితల తాటికాయలా నరికేశాడు. సింహనాదం చేశాడు. కౌరవసేన మలమూత్రాలు విడిచాయి.

దుశ్శాసనుడు అభిమన్యునిముందు అల్లాడిపోయాడు.
వృషకేతుడు మూర్ఛబోయాడు.
శత్రురాజుల తలలతో బంతులాట ఆడుకొన్నాడు అభిమన్యుడు.
నమ్మశక్యంకాని పరాక్రమం అతనిది
ఊహకందని యుద్ధకౌశల్యం అతనిది.

రణరంగాన రాటుతేలిన వీరవరుల్నిసైతం విస్మయ పరిచిన వీరాభిమన్యుని పరాక్రమం కురువీరులందరినీ కృంగదీసింది. అంతలోనే అభిమన్యునితో దుర్యోధనుని కొడుకు లక్ష్మణకుమారుడు ఢీకొన్నాడు. ఇద్దరూ హోరాహోరిగా యుద్ధంచేశారు. లక్ష్మణకుమారుని వంటినిండా బాణాలతో కొట్టి గాయాలుచేశాడు అభిమన్యుడు.

"లక్ష్మణకుమారా ! తెలిసి తెలిసీ నాతోనే తలపడ్డావు ! సరిపరాక్రమవంతుడివి కాకపోయినా నీ సాహసానికి నిన్నభినందిస్తున్నాను. ఇదిగో ! ఈ బాణంతో నీ జీవితంపరిసమాప్తి చేస్తున్నాను." అంటూ సునిశితబాణాన్ని సంధించి లక్ష్మణకుమారుడ్ని స్వర్గానికి పంపేశాడు.

అంతే !

దుర్యోధన కుమారుడు కూలిపోవటం చూచి కలవరపడ్డారందరూ.

పుత్రమరణాన్ని కన్నులారా చూచిన కురురాజు అగ్నిపర్వతంలా పేలిపోయాడు. నిలద్రొక్కుకోలేని ఆవేశంతో వణికిపోయాడు. "వాడ్ని చంపండి ! వాడ్ని చంపండి !! " అంటూ అరిచాడు. కృతవర్మ, కృపాచార్య, ద్రోణ, అశ్వత్థామ, కర్ణులు ఒక్కుమ్మడిగా అభిమన్యుని చుట్టుముట్టారు. అందరి బాణాలకు సమాధానం చెప్పాడు అభిమన్యుడు. కురువీరులందరికీ అభిమన్యుడు చిక్కుప్రశ్నలా అయ్యాడు.



"ద్రోణాచార్యా ! అభిమన్యుని వంచే మార్గం ఆలోచించండి. మీ ఆలస్యం కురుపక్షానికి భరించరాని నష్టం కలిగిస్తున్నది" అన్నాడు కర్ణుడు.

"కర్ణా ! వీని పరాక్రమం కన్నులారా నీవే చూస్తున్నావుగదా ! అర్జునుని మించిన వీరుడు వీడు ! వీడినెదిరించటం ఒక్కరివల్ల సాధ్యంకాదు ! మనమందరం కలిసి ఒక్కసారిగా ఎదుర్కొంటేతప్ప వీడిని హతమార్చటం కుదరదు ! " అన్నాడు ద్రోణుడు.

అధర్మ యుద్ధానికి కర్ణుడు తటపటలాడాడు.

" కర్ణా ! అభిమన్యుడు ధరించిన కవచం చాలా శక్తిగలది ! ఒకప్పుడు నేనే అర్జునునికి బహూకరించాను. కృష్ణునియుక్తీ అర్జునునిశక్తి వీడికి వచ్చాయి. ఈ స్థితిలో కురుసేనాధిపతిగా నేను అధర్మయుద్ధానికి దిగక తప్పదేమో "

కురుమహాసైన్యాధిపతి ద్రోణాచార్యుని కుటిలనీతికీ, దమనయుద్ధానికీ కురు వీరులందరూ తలలాడించారు. అందరూ కలిసి ఒక్కుమ్మడిగా అభిమన్యుని చుట్టు ముట్టారు. అధర్మయుద్ధానికి సిద్ధమయ్యారు.

ద్రోణాచార్యుడు రథాశ్వాలను కూల్చాడు.
కర్ణుడు ధనస్సును త్రుంచేశాడు.
కృపాచార్యుడు రథసారథిని చంపేశాడు.

పాపం ! అభిమన్యుడు విరథుడయ్యాడు. అదే అదనుగా అశ్వత్థామ, కృతవర్మ, శకుని, శల్యుడు, అభిమన్యునిమీదకు విరుచుకుపడ్డారు. డాలు, కత్తి తీసుకొని అభిమన్యుడు గరుత్మంతునిలా ఎగిరి అందరినీ గిరికీలు కొట్టించాడు. ద్రోణుడు అభిమన్యుని డాలుని ఎగరగొట్టాడు. ఆరుగురు అతిరథుల్ని ఒంటరిగా ఎదిరించటానికి సిద్ధపడ్డాడు అభిమన్యుడు. సమయస్ఫూర్తితో అక్కడ పడివున్న రథచక్రాన్ని తీసుకొని కురువీరులందరి బాణాలను తప్పించుకొంటూ కొంతసేపు యుద్ధంచేశాడు. ఆ రథ చక్రంకూడా బాణధాటికి తుత్తునియలు అయ్యింది. వెంటనే అక్కడ దొరికిన గదాయుధం తీసుకొని అశ్వత్థామమీదకు ఉరికాడు. భయంతో అశ్వత్థామ రథంచాటుగా దాక్కొన్నాడు. అశ్వత్థామరథాన్ని,గుర్రాలనూ ముక్కలు ముక్కలు చేశాడు. అంతలో ద్రోణాచార్యుడు వాడిబాణంతో అభిమన్యుని కుడిచేతిని నరికేశాడు.

అభిమన్యుని కుడిచేయి ద్రోణునిబాణానికి బలైపోయింది. నిస్సహాయుడైవున్న అభిమన్యునితో దుశ్శాసనుని కొడుకు కలియబడ్డాడు. త్రెగిపోయి

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



రక్తంవుబుకుతున్న కుడిభుజాన్ని అదుముకొంటూనే ఎడమచేతితో దుశ్శాసునుని కొడుకుమీదకు తిరగ బడ్డాడు అభిమన్యుడు. అక్కడున్న కురువీరులందరూ అభిమన్యుని అసహాయ పరాక్రమాన్నిచూస్తూ తెల్లబోయారు. దుశ్శాసనపుత్రుడూ అర్జునుని పుత్రుడూ కొంతసేపు హోరాహోరీగా పోరాడి ఇద్దరూ ఒకేసారి తెలివితప్పి పడిపోయారు.

అంతలోనే తెలివి తెచ్చుకొన్న దుశ్శాసనుని కొడుకు మూర్ఛబోయివున్న అభిమన్యుని తలమీద గదతీసుకొని గట్టిగా కొట్టాడు.

అంతే !

అభిమన్యుని ప్రాణవాయువులు అనంతంలో కలిసిపోయాయి.

పాండవ వీరయువ కిశోరం కన్నుమూసింది.

దిక్కులు దద్దరిల్లచేసిన పెనుతుఫాను ఒక్కసారిగా ఆగిపోయింది.

మిట్టమధ్యాహ్నంలో సూర్యుడు అస్తమించినట్లుగా అయింది.

అంతటితో ప్రొద్దువాలిపోయింది. యుద్ధం ఆగిపోయింది.

ధర్మరాజు గుండెలుకొట్టుకొంటూ ఏడ్చాడు.

వళ్ళుతెలియని దుఃఖంతో భీమసేనుడు పిచ్చివాడయ్యాడు.

పాండవగుడారాల్లో విషాదం నిండిపోయింది.

పాండవవీరులందరూ అభిమన్యుని పార్థివశరీరాన్ని చూడటాని కెళ్ళారు. అతనిశరీరం అంగుళానికొక గాయం అయివుంది. తలపగిలిపోయి చూడటానికే వికృతంగా రక్తపు ముద్దలా పడివున్నాడు. అతి చిన్నవయసులో అందరినీ గడగడలాడించి అమరలోకం చేరిన అభిమన్యుని చూచి అందరూ దుఃఖించారు. ధర్మజుని దుఃఖానికంటూ అంతేలేదు.

చిన్నవాడని తెలిసీ పద్మవ్యూహానికి పంపించి తప్పుచేశాడు ధర్మరాజు. కురువీరులుఅందరూ ఏకమై అభిమన్యుని ఆయువు తీస్తారని ఊహించలేదు. సుభద్రకు తనముఖం ఎలాచూపించగలడు ! అర్జునునికేమని సమాధానం చెప్పగలడు! "రాజ్యకాంక్షకు పాండవవంశోద్ధారకుని నేనే నాశనం చేసుకొన్నాను" అంటూ పొర్లి పొర్లి దుఃఖించాడు.

సరిగ్గా అదే సమయానికి వ్యాస మహర్షి అక్కడికి వచ్చాడు. ధర్మజుడు వ్యాసుని పాదాల మీదపడి కన్నీరు మున్నీరుగా విలపించాడు. స్వాంతన వాక్యాలతో ధర్మజుని శాంతింపచేశాడు వ్యాసమహర్షి.

ఇక్కడిలా వుండగా –



కురుక్షేత్రానికి దక్షిణదిక్కున సుశర్మతోనూ, సంశప్తకులతోనూ నిర్విరామంగా పోరాడి విజయలక్ష్మితో మరలివస్తున్న అర్జునుని ఎడమకన్ను అదిరింది. అశుభ శకునాలు కనిపించాయి. మనస్సు కీడును శంకించింది. రథసారథ్యం చేస్తున్న కృష్ణునితో తనఅనుమానం వ్యక్తం చేశాడు.

"బావా! వాసుదేవా ! ఈ క్షణం నాకెందుకో అశుభ సూచకంగావుంది. ఎడమకన్ను , ఎడమభుజం అదురుతున్నాయి. మా అన్న ధర్మజుని కౌరవులు బంధించి వుంటారేమోనని ఆతురతగావుంది. మనవారికి ఏం జరిగిందోనని ఆందోళనగావుంది కృష్ణా! అదిగో ! మనశిబిరాలవైపు చూడు ! సూర్యాస్తమయమైపోయినా మనశిబిరాల్లో ఇంకా దీపాలు వెలిగించలేదు. రథాన్ని త్వరగా వెళ్ళనివ్వు!" తొందరచేశాడు అర్జునుడు.

అర్జునుడు వేస్తున్న అనుమానపు ప్రశ్నలంటికీ సమాధానం చెప్పకుండా మౌనంగా రథాన్ని పాండవగుడారానికి నడిపించాడు కృష్ణుడు.

రథం శిబిరం చేరుతుండగానే గభాలున రథంనుండిదూకి ధర్మజుని గుడారంవైపు వడివడిగా నడిచాడు అర్జునుడు. పాండవయోధులందరూ దుఃఖ తప్తులైవుండటం గమనించాడు. అందరి యోధులమధ్యగా ధర్మరాజు తలవంచుకొని కూర్చొనివున్నాడు.

"అన్నయ్యా ! ఏమిటి ! అందరూ విషాదంగా వున్నారెందుకని ! ఎవరికి ఏం జరిగింది. ! "

అర్జునుని ప్రశ్నకెవరూ సమాధానం చెప్పలేదు. అందరినీ పరికించి చూచాడు. అభిమన్యుడు తప్ప అందరూ కనిపించారు.

"అభిమన్యుడెక్కడ"

అర్జునుడు అభిమన్యుని గురించి అడగ్గానే బావురమన్నాడు ధర్మరాజు పరిస్థితి అర్థం అయింది అర్జునునికి.

తడబడుతూ తడారిన గొంతుతో అడిగాడు ధర్మరాజుని.

"అసలేం జరిగింది ! ఎలా జరిగింది ! నా అభిమన్యుడు . . . . " మాట్లాడలేకపోయాడు. ఉబికివస్తున్న కన్నీరు వత్తుకొంటూనే చెప్పాడు ధర్మజుడు.

"నీవు సుశర్మతో యుద్ధంచేస్తూ కురుక్షేత్రానికి దూరంగా వెళ్ళిపోయావు. ద్రోణాచార్యులవారు అభేద్యమైన పద్మవ్యూహాన్ని పన్నారు. మాకెవరికీ పద్మవ్యూహ ప్రవేశం తెలియదుగదా. అభిమన్యు సహాయంతో పద్మవ్యూహాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బేధించాలని ఆలోచించాం. అభిమన్యునికి అండగా మేమందరం వెళ్ళాం. అద్వితీయ పరాక్రమంతో కురువీరులను అందరినీ హడలగొట్టాడు. కర్ణ అశ్వత్థామలు భయపడి దాక్కొన్నారు. ఆచార్య ద్రోణులు అభిమన్యు పరాక్రమానికి క్రమాన్పడిపోయారు. పదివేలకుమించి కురువీరుల్ని చంపేశాడు. నీకొడుకు పరాక్రమానికి నిలువలేక కురువీరులందరూకల్సి అభిమన్యుని ఒక్కని చేసి ప్రాణాలు తీశారు. అర్జునా ! నేను చచ్చిపోయినా బాగుండేది. నావల్లనే పాండవ యువసింహం ప్రాణాలుపోయాయి! నేనే కారకుడిని అర్జునా ! ఈపాపిని నీ కత్తితో పొడిచిచంపేయ్! నేనిక బ్రతకను " అంటూ క్రిందపడి ఏడ్చాడు.

"పసివాడిని వీరులందరూ కల్సి ఒంటరినిచేసి బాణాలుగుప్పుతూ వుంటే మీరందరూ ఏం చేస్తున్నారు ! చేతులు ముడుచుకొని కూర్చున్నారా! ఆడంగివారిలా చోద్యం చూస్తుండిపోయారా!" అందరివంకా చూస్తూ అన్నాడు.

"మనవీరులందరూ అభిమన్యునికి అండగా వెళ్ళారు. కానీ . . . . ఈశ్వర వరప్రభావంతో సైంధవుడు అడ్డుపడి మనవీరులను లోనికివెళ్ళనీయకుండా చేశాడు. ఆ సైంధవుడే అడ్డుపడకుంటే అభిమన్యుడిలా అయ్యేవాడు కాదు. మా ప్రాణాలనైనా వదులుకొంటాంగానీ అభిమన్యుడ్ని వదులుకోగలమా అర్జునా" ఏడుస్తూనే అన్నాడు భీముడు. పుత్రమరణ కారణ విషయం తెలియగానే నీరునిండిన కళ్ళు నిప్పులయ్యాయి. ముఖం కందగడ్డలా అయింది. అర్జునుని నరాలు వుబికి పైకిలేచాయి. పిడికిళ్ళు బిగించి ఆవేశంతో వూగిపోయాడు అర్జునుడు.

"మహావీరులారా ! అందరూ వినండి ! రేపటి సూర్యాస్త సమయం లోగా నా పుత్రమరణకారకుడైన ఆ సైంధవుడిని చంపుతాను ! ఇది నా శబథం! అలా చేయలేనినాడు అగ్నికి ఆహుతై నా ప్రాణాలు విడుస్తాను.! ఘోరనరకాన్ని అనుభవిస్తాను ! కులటలకు క్రూరులకు విధించబడే శిక్షలు యమలోకంలో అనుభవిస్తాను. సైంధవుని చంపేవరకు అన్నపానీయాలు నిద్రాసుఖాలు వదిలివేస్తున్నాను " అంటూ భీకరప్రతిజ్ఞ చేశాడు అర్జునుడు.

పాండవ యోధులందరూ " హురే " అంటూ జయధ్వనులు చేశారు.

అర్జునుడు దేవదత్తశంఖాన్ని కృష్ణుడు పాంచజన్యశంఖాన్ని వూదారు. ఆ శంఖానాదానికి కౌరవగుడారాలలోని కురువీరులందరూ వులిక్కిపడ్డారు. ప్రళయమేఘాలు గర్జించినట్లుగావుంది ఆ శబ్దం !



శ్రీకృష్ణుడు ధర్మరాజుని వోదార్చి అర్జునునికి స్వాంతన వాక్యాలు చెప్పి సముదా యించాడు. ఎవరెన్ని చెప్పినా అర్జునుడు పుత్రశోకంనుండి తేరుకోలేక పోయాడు.

కృష్ణుడు పాండవులవద్ద శలవుతీసుకొని తిన్నగా సుభద్రాశిబిరానికి వెళ్ళాడు. ఆ గుడారంలో శోకదేవత విలయతాండవం చేస్తున్నట్లు అనిపించింది కృష్ణునికి. ఆవేదనతోనే అడుగుపెట్టాడు గుడారంలోకి. సుభద్రాదేవి ఓ మూలగా కూర్చొని ఏడుస్తూ కనిపించింది. మరోకప్రక్కగా నిండుగర్భవతి అభిమన్యుని అర్థాంగి ఉత్తరాదేవి అభిమన్యుని తలచుకొంటూ గుండెలుబాదుకొంటూ ఏడుస్తున్నది. ద్రవించిపోయాడు కృష్ణుడు. పసితనంనుండి అభిమన్యుడు కృష్ణునివద్దనే పెరగి అస్త్రవిద్యా నేర్చాడు.

సుభద్ర కృష్ణుని చూస్తూనే " అన్నయ్యా " అంటూ పరుగునవచ్చి కౌగలించుకొని పసిపిల్లలా ఏడ్చింది. కన్నీరు తుడిచాడు కృష్ణుడు.

"అన్నయ్యా ! నా కోడలు ఉత్తరను చూడన్నయ్యా ! కాళ్ళపారాణి ఆరలేదు. పసుపు బట్టలు చిరగలేదు ! అప్పుడే ఆమెకు వైధవ్యం దాపరించింది ! ఆ అభాగ్యురాలిని నేను ఏమని అనునయించాలి ! ఏ శాంతి వచనాలు ఆమె దుఃఖాన్ని చల్లార్చగలవు!"

సుభద్ర అభిమన్యుని తలచుకొని తలచుకొని ఏడుస్తుంటే కృష్ణుడు మౌనంగా మంత్రించబడిన బొమ్మలా అయిపోయాడు.

ఇలా కొంత సమయం గడిచిపోయింది.

"సోదరీ సుభద్రా ! ఏమిటీ బేలతనం ! క్షత్రియులకు వీరమరణం సంతసదాయకమే కదా ! నీ కొడుకు అనామకుడిగానో, రోగగ్రస్తుడుగానో, మరణించలేదు. కురువీరుల నందరినీ ఖంగుతినిపించి బృహద్బల - లక్ష్మణాది వీరుల్ని మట్టుబెట్టి, వీరాధివీరు డనిపించుకొని స్వర్గం చేరుకొన్నాడు. నిన్ను వీరమాతను చేసి నీ కన్నఋణాన్ని తీర్చాడు."

"అన్నయ్యా ! అందరు వీరులు ఏకమై నా బిడ్డను బాణాలతో పొడుస్తుంటే నిస్సహాయకుడై ఎంత అలమటించాడో ! చేయూతకోసం ఎంత పలవరించాడో ! తలచుకొంటే నా గుండెపగిలి పోతున్నదన్నయ్యా!"

"నీబిడ్డ మరణానికి ముఖ్యకారకుడైన సైంధవుడ్ని రేపటి సూర్యాస్త సమయంలోపుగా వధిస్తానని అర్జునుడు ప్రతిజ్ఞ చేశాడు. ఆ సైంధవ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కిరాతకుని శిరస్సు తెచ్చి నీకు చూపించేటట్లు నేను చేస్తాను సుభద్రా ! ఉత్తరను ఊరడించాల్సిన నీవే బేలగా మారటం సరికాదు. నీవు వీరనారివి! వీరపత్నివి ! వీరమాతవు ! ఈ దుఃఖం నీవంటి స్త్రీకి అలంకారంకాదు "

కృష్ణుని మనసెరిగిన ద్రౌపది సుభద్రను అనునయిస్తూ లోనికి తీసు కొని వెళ్ళింది. కృష్ణుని మనస్సు భారమయింది.

అర్జునుని శబథవార్త కౌరవగుడారాలకు చేరింది. సైంధవుడు గజగజ వణికిపోయాడు. సుయోధనుని వద్దకువెళ్ళి విషయం వివరించాడు.

దుర్యోధనుడు బావ సైంధవునికి ధైర్యంచెప్పి " బావా !జయద్రథా ! నూర్గురుసోదరుల ముద్దులచెల్లెలు మా దుశ్శలాదేవి పసుపు కుంకుమలకు కొదువరానిస్తానా ! నీవేమీ భయపడకు " అంటూ ధైర్యవచనాలు చెప్పాడు. ద్రోణాచార్యుడు ధైర్యంచెబుతూ " నీకేమీ భయంలేదు జయద్రథా ! కర్ణ, అశ్వత్థామ, కృపాచార్య, కృతవర్మ, వృషసేన, భూరిశ్రవులు సదా నీవెనుకనే వుంటారు. రేపు నేను నిర్మించబోయే యుద్ధవ్యూహాలు అసాధ్యమైనవి." అంటూ ధైర్యం చెప్పాడు.

నాటి రాత్రి జయద్రధునితండ్రి వృద్ధక్షతుడు జయద్రథుడ్ని పిలిపించి కొడుక్కి ధైర్యం చెబుతూ ఒకవరం ఇచ్చాడు. "నాయనా జయద్రథా ! అర్జునుని శపథం విన్నాను. నీకొక దివ్య వరం ఇస్తున్నాను. నీ శిరస్సు తెగి ఎవరిద్వారా నేలమీద పడుతుందో వానితల కూడ వేయిముక్కలుగా పగిలి మరణిస్తాడు. నీవేమీ భయపడక నిశ్చింతగానిద్రపో ! నేను ఈ రాత్రికే శమంతపంచకానికి వెళ్లి తపస్సు చేస్తాను. నీవు నిర్భయంగా వుండు." అనిచెప్పి వృద్ధక్షతుడు శమంతపంచకానికి వెళ్ళిపోయాడు. ఈ విషయం గూఢచారులద్వారా కృష్ణునికి తెలియనేతెల్సింది.

యుద్ధం ప్రారంభమయ్యింది.

ద్రోణాచార్యుని నాయకత్వానికిది నాల్గవరోజు.

యుద్ధంప్రారంభమై నేటికి పద్నాలుగురోజులు అయింది.

ద్రోణుడు "వ్యూహత్రయవ్యూహం" పన్నాడు. శకటవ్యూహంలో పద్మవ్యూహం, పద్మవ్యూహంలో సుచీవ్యూహం వుంటుంది. శత్రువు లోనికి రావాలంటే ఈ మూడువ్యూహాలను ఛేదించుకొనిరావాలి. వ్యూహత్రయ వ్యూహానికి మధ్యభాగాన సైంధవుని వుంచాడు ద్రోణుడు. కురువీరులందరూ సైంధవునికి రక్షగా అప్రమత్తులై నిలబడ్డారు.



సైంధవుడు చాలాధైరంగా వ్యూహమధ్యంలో వున్నాడు.

కపిధ్వజంతో కృష్ణరథం యుద్ధరంగంలోనికి ప్రవేశించింది. అర్జునుడు గాండీవధారియై దేవదత్తాన్ని పూరించాడు. అర్జునుని వెనుకగా దృష్టద్యుమ్నుడు వచ్చాడు. అర్జునుడు కురుసైన్యాన్ని సమీపిస్తుండగానే, దుర్యోధనుని తమ్ముడు ' దుర్మర్షణుడు' విల్లుతీసుకొని అర్జునునికి ఎదురుగా నిలబడి అడ్డగించబోయాడు. ఒక్కదెబ్బతో వాడి తలను తాటికాయలా నరికివేశాడు.

రథాన్ని ద్రోణులవారికభిముఖంగా నిలిపాడు కృష్ణుడు.

గురుద్రోణులకు చేతులెత్తి నమస్కరించాడు అర్జునుడు. " గురుదేవా! మీరునాకు పితృసమానులు ! మీ అనుగ్రహంతోనే నా ప్రతిజ్ఞ నెరవేరాలి. నన్ను ఆశీర్వదించండి" అన్నాడు.

"అర్జునా! ఈ వ్యూహత్రయ వ్యూహానికి ప్రధానరక్షకుడిగా నేను వున్నాను. నన్ను జయించిన తరువాతనే నీవు లోపల ప్రవేశించటానికి దారి దొరుకుతుంది."

"సర్వాస్త్రకోవిదులైన మీరు ధనువు ధరించి నిలబడితే త్రిమూర్తులకైనా మిమ్ములను జయించటం సాధ్యంగాదుగదా గురువర్యా ! " అని వినమ్రంగా అర్జునుడు అంటుండగానే కృష్ణుడు ద్రోణుని తప్పించుకొని రథాన్ని లోపలి దారికి చొప్పించాడు. లోపలికి అడుగు పెడుతూ దుశ్శాసనుడి దుమ్ము దులిపాడు అర్జునుడు. కృతవర్మను కుళ్ళ బొడిచాడు.

శృతాయుధుడు అర్జునుడ్ని ఎదిరించి వరప్రసాదితమైన వజ్రపుగదతో ఎదురు నిలబడి గదను మంత్రించి శ్రీ కృష్ణునిమీదకు విసిరాడు. అది కృష్ణునితాకి తిరిగివెళ్ళి శృతాయునే చంపేసింది. శృతాయుధుని కొడుకులు నియతాయువు, ధీర్ఘాయువు అర్జునునితో తలపడ్డారు. ఇద్దరూ అర్జునుని చేతిలో ప్రాణాలు వదిలారు.

మ్లేచ్ఛ,ఆంధ్ర,కళింగ, అంగ దేశ సైన్యాలు అర్జునుని చుట్టుముట్టాయి. శరవర్షం కురిపించాడు అర్జునుడు. విరామంలేని బాణధాటికి సైన్యవాహిని కీచుకీచుమంది. అర్జునుడు వ్యూహంలోనికి చొచ్చుకొంటూ వెళుతున్నాడు.

అది చూచి బుసలుకొట్టాడు దుర్యోధనుడు.

వెంటనే ఆచార్య ద్రోణుని వద్దకు వెళ్ళి విషయం వివరించాడు. అబేధ్యమైన వజ్ర కవచాన్నియిచ్చి పంపాడు ద్రోణుడు. ఇంతలో పాండవ వీరులు ద్రోణుని మీదకు వురికి వచ్చారు. ద్రోణునితో దృష్టద్యుమ్నుడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



తలపడ్డాడు. దృష్టద్యుమ్నునికి సహాయకుడిగా సాత్యకి వచ్చాడు. యుద్ధం ఘోరంగా పట్టుదలగా సాగుతూవుంది.

దుర్యోధనుడు ద్రోణాచార్యుడు మంత్రించి ఇచ్చిన మంత్రకవచంతో అర్జునునికి ఎదురుగా వచ్చాడు.

"అర్జునా ఆగు ! నాతోయుద్ధంచెయ్యి" అంటూనే వందలాది బాణాలను ఒక్కసారిగా కృష్ణార్జునులమీదకు వేశాడు దుర్యోధనుడు. అర్జునుడు కూడా దుర్యోధనునితో తలపడ్డాడు. దుర్యోధనుడు వేస్తున్న బాణాలు కృష్ణార్జునులను నొప్పిస్తున్నాయిగాని అర్జునుడు వేసే బాణాలు దుర్యోధనుని ఏమీ చేయలేకపోతున్నాయి.

దుర్యోధనుడు అభేద్యమైన కవచాన్ని ధరించాడని గ్రహించాడు అర్జునుడు. వెంటనే పదునైన బాణాలతో అరచేతులమీద కొట్టాడు. దుర్యోధనుని రథం విరగగొట్టి గుర్రాలను చంపేశాడు.

దుర్యోధనునితో యుద్ధంచేస్తూనే ఐదుక్రోసులదూరం చొచ్చుకొని పోయాడు అర్జునుడు. ఇంకొక క్రోసెడు దూరంవుంది సైంధవుడు వున్నచోటు. కురురాజుతో అర్జునుడు యుద్ధం చేస్తుండటంచూచి కర్ణుడు-కృపుడు-వృష సేనుడు- శలుడు - కృతవర్మ - అశ్వత్థామ - శల్యుడు - భూరిశ్రవుడు ఈ ఎనిమిదిమంది మూకుమ్మడిగావచ్చి అర్జునునితో యుద్ధానికి దిగారు. యుద్ధం ఘోరంగావుంది.

ఇక్కడ ఇలా వుంటే వ్యూహముఖద్వారం దగ్గర ప్రధాన రక్షకుడిగావున్న ద్రోణాచార్యులతో యుద్ధానికి తలపడ్డాడు ధర్మరాజు. శక్తి ఆయుధాన్ని ద్రోణునిమీదకు విసిరాడు. బ్రహ్మాస్త్రాన్ని వేశాడు ద్రోణుడు. ఆ అస్త్రం శక్తి ఆయుధాన్ని విరిచి ధర్మరాజు మీదకు వెళ్ళింది. ధర్మరాజుకూడా బ్రహ్మాస్త్రాన్ని వేశాడు. రెండు బ్రహ్మాస్త్రాలు ఒకదానికి ఒకటి తగిలి నిర్వీర్యం అయ్యాయి.

ద్రోణుడు ధర్మరాజు రథాన్ని ముక్కలుచేసి అశ్వాలను చంపేశాడు. ధనువును విరిచి పదునైన బాణాలతో నొప్పించాడు. నిరాయుధుడైన ధర్మరాజు రెండు చేతులు పైకెత్తి శరణంటూ పక్కనేవున్న సహదేవుని రథమెక్కి వెళ్ళిపోయాడు. ద్రౌపది కొడుకులు శలుణ్ణి చంపేశారు.

ఘటోత్కచుడు బకాసురుని తమ్ముడైన అలంబుషుణ్ణి చంపాడు.

యుద్ధం ఘోరంగా సాగుతూవుంది.

కౌరవ వ్యూహానికి ప్రధానద్వారం దగ్గర ద్రోణుడు రక్షణగావున్నాడు.

వ్యూహంలోపల అర్జునుడు అప్రతిమంగా పోరాడుతున్నాడు.



మాటమాటికీ కృష్ణుని పాంచజన్య శంఖధ్వని వినిపిస్తూవుంది.

అపుడు ధర్మరాజు తనకు రక్షకుడిగావున్న సాత్యకితో ఇలా అన్నాడు.

"సాత్యకీ ! కృష్ణుని పాంచజన్య ధ్వని వినిపిస్తున్నదేగాని అర్జునుని దేవదత్త శంఖధ్వని వినబడటంలేదేమిటి ! అర్జునుడొక్కడే కౌరవవ్యూహంలోని కెళ్ళాడు. ఏం జరిగిందో ఏమిటో, సాత్యకీ ! నీవుకూడా అర్జునునికి సహాయంగావెళ్ళు నా మనస్సు ఎందుకో ఆందోళనగావుంది. "

"ధర్మజా! కృష్ణుడు తోడుండగా అర్జునునికి ఏమీకాదు. ద్రోణాచార్యుడు మిమ్మల్ని బంధించి దుర్యోధనునికి అప్పగిస్తానని చేసిన ప్రతిజ్ఞ మరిచారా! మీరక్షణ కోసమే నేను ఇక్కడవుండాలి. తప్పదు ! "

"సాత్యకీ ! అసాధ్యమైన నీ వీరత్వం నీశౌర్యం ఇపుడు నాకంటే అర్జునునికే ఎక్కువ అవసరం అనుకొంటున్నాను. నన్ను రక్షించటానికి ఇక్కడ చాలామంది వీరులు వున్నారు. దయచేసి అర్జునునికి సహాయంగా నీవెళ్ళక తప్పదు. " తొందర చేశాడు ధర్మరాజు.

ధర్మజుని కోరికమేరకు సాత్యకి అర్జునునికి సహాయకుడిగా వెళ్ళాడు. కౌరవ వ్యూహానికి ప్రధానరక్షకుడిగావున్న ఆచార్యునికి నమస్కరిస్తూ వ్యూహంలోనికి చొచ్చుకు పోయాడు.

ధర్మరాజు ఇంకా వ్యాకులపడుతూనే వున్నాడు.

కురువీరులందరూ కలిసి అభిమన్యునితో పోరినట్లుగానే అర్జునునితో కూడా మూకుమ్మడి యుద్ధం చేస్తారేమోనని తత్తరపడి పోతున్నాడు. భీమసేనుడ్నికూడా అర్జునుడి రక్షణార్థం పంపించాడు.

భీమసేనుడు అనితరసాధ్యమైన ద్రోణవ్యూహంలోనికి ప్రవేశించబోయి ఆచార్య ద్రోణుడిని చూచి ఆగిపోయాడు.

" ఏం భీమసేనా ! రక్షకుడిగా నేనుండగా ఈ వ్యూహంలోనికి నీవు ప్రవేశించలేవు. కావాలంటే వినయంగా నమస్కరించి తలవంచితే నిన్ను లోనికి వెళ్ళటానికిఅనుమతిస్తాను " అన్నాడు ద్రోణుడు.

"ఆచార్యవర్యా ! మీరు మాకు గురువులు. పితృసమానులు మీకు నమస్కరించి తలవంచటంలో తప్పులేదుగాని, ఇది యుద్ధరంగం ఇక్కడ గౌరవ మర్యాదలకు స్థానం లేదుగదా "

" భీమసేనా ! నన్నుకాదని నీవు వ్యూహంలోనికి ప్రవేశించలేవు "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" అంతేనా గురుదేవా "

" అంతే "

ద్రోణునిమీద కోపంతో ఒక్కసారిగా వేయిఏనుగుల బలం తెచ్చుకొన్నాడు ద్రోణుని రథాన్ని ఎత్తిపట్టుకొని గిరగిరా త్రిప్పి ఆకాంశలోనికి విసిరాడు. రథంలోనుండి క్రిందకు దూకాడు ద్రోణుడు.

ఇదే అదునుగా భీమసేనుడు వ్యూహంలోనికి చొచ్చుకుపోయాడు.

కురుమహాసేనానికి ప్రాణాపాయం తప్పింది.

అర్జునునికి అండగా సాత్యకి భీమసేనులు వ్యూహంలోనికి ప్రవేశించారన్న వార్త దుర్యోధనునికి తెల్సింది. ద్రోణాచార్యుల సహాయంలేకుండా అర్జున సాత్యకి భీమసేనులు మహావ్యూహంలోనికి ప్రవేశించటం అసాధ్యం. మహా సేనాధిపతిగావుండి కూడా ఆచార్యులవారు అన్యాయంచేస్తూ పాండవ పక్షపాతం ప్రదర్శిస్తున్నారని ఆలోచించాడు. పట్టరాని కోపం వచ్చింది దుర్యోధనునికి గబగబా ఆచార్యులవారున్న చోటుకి వెళ్ళాడు. ప్రశాంతంగా కన్పించాడు ద్రోణాచార్యుడు. ఈ క్లిష్టసమయాన ఆచార్యులవారు ప్రశాంతంగా కన్పించటం దుర్యోధనునికి నచ్చలేదు.

MOHANPUBLICATIONS.COM

"ఆచార్యవర్యా ! మీరు ప్రధాన రక్షకులుగా వుండగా దుర్భేధ్యమైన ఈ వ్యూహంలోనికి అర్జున సాత్యకి భీమసేనులు ఎలా ప్రవేశించగలిగారో అర్థం కావటంలేదు. మీరింకా పాండవమమకారం మరచిపోలేదు. ఎందుకో గానీ సంయమనం పాటిస్తున్నారు. కురుసైన్య మహాసేనానిగా మీ కర్తవ్యం మరచిపోతున్నారేమోనని అనిపిస్తున్నది."

"సుయోధనా! నీవేదో ఆవేశంలోవున్నట్లున్నావ్! నా కర్తవ్యం నేనెన్నడూ మరువలేదు. నీవు నన్ను నమ్మావు. నమ్మినవారికి ద్రోహం చెయ్యటం ద్రోణునికి ఇంతవరకూ తెలియదు. నేను వ్యూహరక్షణ వదలి అర్జున సాత్యకి భీమసేనులతో యుద్ధానికి దిగివుంటే వ్యూహం చెదిరిపోయి పాండవ సైన్యం వ్యూహంలోనికి ప్రవేశిస్తుంది. సైంధవ సంహారం అర్జును నికి సుగమం అవుతుంది." అన్నాడు ద్రోణుడు.

" గురువర్యా ! నన్నేం చేయమంటారిపుడు ! "

"వ్యూహంలోనికెళ్ళిన అర్జునుడు సైంధవుణ్ణి సమీపించకుండా చూడు! వ్యూహ రక్షకునిగా నేనిక్కడవుండవల్సిన అవసరం ఎంతైనావుంది. అర్జునుడు వంటింటి కుందేలుగా చిక్కాడు. నీవెళ్లి వానిపని చూడు."



వడివడిగా వెళ్ళిపోయాడు దుర్యోధనుడు.

వ్యూహంలోనికెళ్ళిన సాత్యకి వీరవిహారం చేయటం మొదలుపెట్టి కురుసైన్యాన్ని ఊచకోతకోస్తున్నాడు. భీముడు కూడా అంతే. భీమసేనుని పరాక్రమానికి దుర్యోధనుని సోదరులు ఇరవైఒక్కమంది కన్నుమూసారు. సాత్యకి చేతిలో జలసంధుడు - సుదర్శనుడు మరణించారు. దుశ్శాసనుడు పారిపోయాడు.

సాత్యకి కురుసేనను కలచివేస్తున్నాడు.

వందలు వేలు కురుసైనికులు బలైపోతున్నారు.

సుయోధనుని సోదరులైన దుర్జయ దుర్ముఖ మొదలైనవారినందరినీ భీముడు చంపటంచూచిన కర్ణుడు. భీమునితో ఎదురునిలిచాడు. ఇద్దరిమధ్య హోరాహోరీగా యుద్ధం జరిగింది. కర్ణుని రథసారథిని చంపి భీముడు పెద్దగా పొలికేకవేశాడు. రథసారథ్యం చేసుకొంటూనే భీమునితో యుద్ధం చేశాడు కర్ణుడు. చిట్టచివరకు నిరాయుధుడుగా కర్ణుని చేతికి దొరికిపోయాడు భీముడు. కోపంతో భీముణ్ని చంపబోయాడు. తల్లికిచ్చినమాట గుర్తొచ్చింది.

"ఒరేయ్ తిండిపోతు భీముడా ! నీకెందుకురా యుద్ధం ! కడుపునిండా తిని కంటినిండా నిద్రపోక, యుద్ధరంగానికొస్తావా ! పోరా పో ! ప్రాణాలు దక్కించుకొని పారిపో " అంటూ భీముణ్ని అవమానించి వదలిపెట్టాడు కర్ణుడు.

సాత్యకి అవిశ్రాంతంగా యుద్ధం చేస్తున్నాడు. క్రమక్రమంగా సాత్యకి భుజశక్తి సన్నగిల్లుతూవుంది. ఇదే సమయంలో భూరిశ్రవుడు సాత్యకిని ఎదుర్కొన్నాడు. ఇద్దరి రథాలు విరిగిపోయాయి. ఇద్దరి సారథులు మరణించారు. దాంతో ఇద్దరూ కత్తులు తీసుకొని ద్వంద్వయుద్ధానికి దిగారు. సాత్యకి అలసిపోయాడు. భూరిశ్రవుడు సాత్యకిని క్రిందకు పడద్రోసి కత్తి పైకెత్తుతూ "సాత్యకీ నేటితో నీపని సరి ! " అంటుండగా -

ఆ దృశ్యాన్ని చూచాడు కృష్ణుడు.

"అర్జునా ! సాత్యకిని రక్షించు ! " అంటూ కృష్ణుడు చెబుతుండగానే గాండీవానికి ఎక్కుపెట్టివుంచిన బాణాన్ని భూరిశ్రవుని మీదకు విడిచి పెట్టాడు. సాత్యకిని పట్టి చంపటానికి ఎత్తిన చేతిని నరికివేసిందా బాణం.

అప్రతిభుడయ్యాడు భూరిశ్రవుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కత్తిపట్టిన కుడిచేయి భుజంవరకూ తెగిపోయి శరీరమంతా రక్తంతో తడిసి పోతున్నా లెక్కచేయకుండా భరించలేని అక్కసుతో అర్జునుని సమీపించి-

"ఒరేయ్ అర్జునా ! సాత్యకితో యుద్ధంచేస్తున్న నా చేయి నరుకుతావా! ఈ అధర్మ ప్రభోధన చేసిందెవరు ? ఈ కృష్ణుడేనా ! థూ ! మహావీరుడవై యుండికూడా అధర్మానికి పాల్పడతావా ! " అంటూ ఈసడించాడు.

"భూరిశ్రవా ! ధర్మాధర్మ విచారణా సమయంకాదిది ! అలసివున్న సాత్యకిని అదనుచూచి చంపబోయావు ! సాత్యకి నావాడు ! నావారిని రక్షించుకోవటం నా ధర్మం ! ఒకధర్మంకోసం మరొక ధర్మాన్ని త్యజించలేను. అభిమన్యుని ఒక్కనిచేసి మీరందరూ కలిసి చంపలేదా ! ఆ పాపఫలితం నీవు అనుభవించావు. నీకోసం పుణ్యలోకం ఎదురుచూస్తున్నది ! నీకు సద్గతి లభించాలని కోరుకొంటున్నాను." అన్నాడు అర్జునుడు.

భూరిశ్రవుడు మరుమాటాడలేదు. నేలమీద కూర్చొని ప్రాయోప వేశానికి సిద్ధమై కళ్ళు మూసుకొన్నాడు. అప్పటివరకు జరిగిన ప్రసంగాన్ని విస్మయంగా వింటున్న సాత్యకి క్రిందపడివున్న కరవాలాన్ని తీసుకొని కనులు మూసుకొని శ్వాసను స్థంభించి మరణోన్ముఖుడై క్రింద కూర్చొనివున్న భూరి శ్రవునిమీదకెళ్ళాడు కృష్ణార్జునులు భీమ అశ్వత్థామలు ఎంతగా వారిస్తున్నా వినకుండా ప్రాణాయామ స్థితిలోవున్న భూరిశ్రవుని తలను ఒక్క వ్రేటుతో నరికివేశాడు సాత్యకి.

ఉభయ పక్షాల వీరులందరూ సాత్యకిని ఎంతగానో నిందించారు.

సాత్యకీ భీమసేనులు సహాయకులుగా అర్జునుడు సైంధవ వధకు సిద్దమయ్యాడు. దుర్యోధన కర్ణ శల్య కృప అశ్వత్థామ వృషసేనులు సైంధవ రక్షణకు సిద్ధమైవున్నారు.

సూర్యాస్తమయం కావస్తున్నది.

ఈ కొద్ది సమయంలో సైంధవ వధ సాధ్యంకాదేమోనని కృష్ణుడు సంధిగ్ధంలో పడిపోయాడు. "బావా అర్జునా! సూర్యాస్తమయానికి ఇంకొద్ది సేపు మాత్రమే సమయం వుంది. ఈ కాస్త వ్యవధిలో మనం సైంధవుని సమీపించటం అసాధ్యమని నాకు అనిపిస్తున్నది. "

" కృష్ణా ! మరి నాప్రతిజ్ఞ మాటేమిటి ? "

"అర్జునా ! నేనొక మాయాజాలం ప్రదర్శిస్తాను ! నా సుదర్శనంతో సూర్యకాంతికి అవరోధం కల్పించి చీకటి పడేట్లు చేస్తాను. సూర్యాస్తమయం



జరిగిందన్న భ్రాంతితో నియమ ప్రకారం యుద్ధం నిలిచిపోతుంది. ఇదే అదనుగా నీవు సైంధవుని వధించు! మరొక మార్గంలేదు !" అంటూ సుదర్శన చక్రంతో కురుక్షేత్రాన్ని చీకటిమయం చేశాడు కృష్ణుడు.

సూర్యాస్తమయంతో యుద్ధం ఆగిపోయింది.

సూర్యాస్తమయంలోపుగా సైంధవుని చంపుతానని అర్జునుడు చేసిన ప్రతిజ్ఞ నెరవేరనందుకు కురువీరులందరూ సంతోషించారు. అర్జునుడు ప్రాణత్యాగం చేస్తాడనీ ఎలా ఆత్మత్యాగం చేస్తాడో చూడాలనీ సైంధవుడు ఉబలాటంతో తన రథంఎక్కి నిలుచుని నిక్కినిక్కి చూస్తున్నాడు.

సైంధవుని గమనించాడు కృష్ణుడు.

"అర్జునా ! అడుగో సైంధవుడు ! వెంటనే గాండీవాన్ని సంధించు ! సైంధవుని వధించు." అని కృష్ణుడు ఆదేసించిందే తడవుగా అర్జునుని గాండీవంనుండి ఒక దివ్యాస్త్రంవెళ్ళి సైంధవుని తలను తరిగేసింది.

కృష్ణుని సుదర్శనం సూర్యునికి అడ్డుతొలగటంతో చీకట్లు మాయ మయ్యాయి. సూర్యుడు ఇంకా అస్తమించలేదని అప్పటికిగాని తెలియలే దందరికి.

కౌరవులందరూ " అన్యాయం అన్యాయం" అంటూ అరిచారు.

విజయ గర్వంతో పెద్దగా పొలికేక వేశాడు భీముడు.

భీముని పొలికేక విన్న పాండవసైన్యం విజయోల్లాసంతో కేరింతలు వేసింది.

" అర్జునా ! సైంధవుని తలనేలమీద పడకుండా చూడు ! దివ్యాస్త్రాన్ని సంధించి ఆకాంశలోనే నిలబడేట్లు చూడు ! " అన్నాడు కృష్ణుడు.

కృష్ణుడు చెప్పినట్లేచేశాడు అర్జునుడు.

" అర్జునా! ఈ సైంధవుని తండ్రి వృద్ధక్షతుడు సైంధవునికి ఒకవరాన్ని ఇచ్చాడు. ఎవరివల్ల సైంధవునితల నేలమీదపడుతుందో మరుక్షణంలోనే వానితల పగిలిపోవాలని వరఫలితం. కాబట్టి ఆ వృద్ధక్షతుడు ఇక్కడి శమంతకపంచకం సమీపంలో తపస్సు చేస్తున్నాడు. ఈ సైంధవుని శిరస్సువెళ్ళి ఆ వృద్ధక్షతుని ఒడిలోపడేట్లు చూడు " ఆజ్ఞాపించాడు కృష్ణుడు.

అర్జునుడు వెంటనే ఈశ్వర ప్రసాదితమైన పాశుపతమహాస్త్రం తీసి నమస్కరించి ఆకాశాన బంతిలా ఎగురుతున్న సైంధవుని శిరస్సు మీదకు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రయోగించాడు. మహిమాన్వితమైన ఆ పాశుపతం సైంధవుని శిరస్సును తీసుకొని వెళ్ళి వృద్ధక్షతుని ఒడిలోవుంచి మాయమయింది. కనులుమూసు కొని పద్మాసనం వేసుకొనివున్న వృద్ధక్షతుడు త్రుళ్ళిపడుతూ ఒడిలోపడ్డ రక్తసిక్తమైన శిరస్సు సైంధవునిదిగా తెలియక తీసిదూరంగా విసరివేశాడు. తనకొడుక్కి తానుగా ఇచ్చిన వరం తనకే ముప్పుగా పరిణమించి తలపగిలి చచ్చిపోయాడు వృద్ధక్షతుడు. సునాయాసంగా సైంధవ వధ జరిగిపోయింది.

ధర్మరాజు అర్జునుని కౌగలించుకొని సంబరపడిపోయాడు.

"అన్నయ్యా ! ఈ విజయం నాది కానేకాదు ! నన్ను , నాశబథాన్ని నా ప్రాణాల్ని కాపాడింది ఈ వాసుదేవుడే " అంటూ కృష్ణుడ్ని చూపించాడు అర్జునుడు.

" కృష్ణా ఆపద్బాంధవా ! " అంటూ పాదాలంటబోయాడు ధర్మజుడు. వారించాడు కృష్ణుడు.

"ధర్మజా ! నేను నిర్దేశకుడను మాత్రమే ! శ్రమంతా అర్జునునిదే ! పాండవ వీరులందరూ ఆనందపరవశులయ్యారు.

సైంధవ వధతో కురువీరులందరూ నిరాశపడిపోయారు. ముఖ్యంగా దుర్యోధనుడు తన చెల్లెలి భర్తను రక్షించుకోలేకపోయానన్న వ్యధను భరించలేక పరుగుపరుగున ద్రోణాచార్యునివద్దకెళ్ళాడు.

"ఆచార్యా! ఇంతమంది వీరులం వుండికూడా జయద్రధుని రక్షించు కోలేక పోయాం! నాకిది బాధగానూ అవమానంగానూవుంది. ఈరోజు నాతమ్ముళ్ళెందరో నాకు దూరమయ్యారు. సోదరుల మరణంకన్నా జయద్రధ మరణం నన్ను కలచి వేస్తున్నది." అంటూ కన్నీరు నింపాడు దుర్యోధనుడు.

"విధినియమాన్ని ఎవరు మాత్రం ఎదురించగలరు సుయోధనా ! అయినా ఈ జయద్రధుడు సోదరియైన ద్రౌపదిని శీలభంగంచేయ బోయాడు. ఆ పాపమే ఈరోజు అనుభవించాడు. మనమెంతటి వీరులమైనా మనలను శాసించి నడిపించే విధి ఒక్కటున్నదిగదా !" సముదాయించ బోయాడు ఆచార్యుడు.

" బాధ ఒకటి అయితే మందు మరొకటిస్తున్నారు గురుదేవా ! "

"చావుకు కారణం తెలియచెప్పానంతే ! విషయం ఏమిటో ఇక చెప్పు!"

"ఆచార్యా ! మీకున్న పాండవాభిమానం మానాశనానికి కారణ మౌవుతున్నది !"

" విషయమేమిటో సూటిగా చెప్పు దుర్యోధనా ! "



"నిజంచెప్పండి! మీకు పాండవ పక్షపాతంలేదా!" సూటిగా అడిగాడు.

"ఒకరకంగా నీ మాట నిజమే ! నాకు పాండవులమీద అభిమానం వున్నమాటవాస్తవమేకాని సుయోధనా ! ఇది యుద్ధక్షేత్రం ఇక్కడ పక్షపాతానికి రక్తబంధానికి తావులేదు ! బ్రాహ్మణునిగా పుట్టాను. లోకకళ్యాణానికి ఉపయోగపడవలసిన చేతులు యుద్ధరంగాన్ని నడిపిస్తున్నందుకు నేనెంత గానో సిగ్గుపడుతున్నాను. బ్రాహ్మణత్వాన్ని క్షత్రియతనంతో తడిపినందుకు బాధపడుతున్నాను దుర్యోధనా!" ద్రోణుని ముఖంలో విషాదరేఖ అలా మెరిసి ఇలా మాయమైంది.

"గురుదేవా! మీ వుపేక్షాధోరణి నాకు పరీక్షగా పరిణమించింది. మీరుకాదంటే కర్ణుని సహాయంతో పాండవులను నేనే పరిమారుస్తాను."

" అంటే ! నీ మాటలకు అర్థం ఏమిటి ? "

"పరశురామునంతవానిని మూడు చెరువుల నీళ్ళు త్రాగించిన మహావీరుడు భీష్మాచార్య పితామహుడు అస్త్రతల్పానికి ఆహుతి అయింది ఎందువల్ల ? ఈ పాండవ పక్షపాతంవల్లనేగదా ! మీ శస్త్రాస్త్రశక్తి కేవలం ఒక్క శిఖండినికూడా చంపలేకపోయింది. ఇక అర్జునుని నిలువరించటం సాధ్యమా ! మీరందరూ నా పరాజయాన్నే కోరుకొంటున్నారు " గద్గదికంగా అన్నాడు దుర్యోధనుడు.

"దుర్యోధనా! నీవు నాకెంటికి శిష్యుడవైనా, మాకు మహారాజువి గదా! నీ శాసనాన్ని అమలు చేయటం మహాసేనానిగా నా కర్తవ్యం. భీష్మ మరణానికి కారణమైన పాంచాల వీరుల ప్రాణాలు తీసేవరకు నేను యుద్ధ కవచం విప్పను. పాంచాల సైన్యాన్ని పాంచాల వీరుల్ని నిశ్శేషంచేస్తాను. మరుమాటలాడకుండా వెళ్ళిపో ! " కోపంగా రోషా యుతుడై అన్నాడు ద్రోణుడు.

ఆచార్యుని మాటకు ఎంతోకొంత సంతృప్తిపడి రథమెక్కి వెళ్ళి పోయాడు దుర్యోధనుడు. అపర త్రినేత్రుడయ్యాడు ద్రోణాచార్యుడు. ఒక్క ఉదుటుగావెళ్ళి పాంచాల కేకయ సైన్యాన్ని కీచుకీచుమనిపించాడు. పాండవ సైన్యాన్ని ఊచకోతకోశాడు.

ఘటోత్కచుని కొడుకు అంజనపర్వుడు అశ్వత్థామ చేతిలో అసువులు బాశాడు. పుత్రమరణంతో రెచ్చిపోయిన ఘటోత్కచుడు రాళ్ళ వర్షం కురిపించాడు. సాత్యకి చేతిలో సోమదత్తుడు మరణించాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ద్రోణాచార్యుడు పాండవసైన్యంతో బంతిఆట ఆడుకొన్నాడు.

ప్రొద్దుగూకింది. సూర్యుడు అస్తమించాడు.

సూర్యాస్తమయంతో యుద్ధం నిలుపుచేయటం నియమం

అయినా ఇరిపక్షాలవారు యుద్ధం నిలుపుచేయలేదు.

## రాత్రి యుద్ధం

పాంచాల సైన్యం పతనం అయ్యేవరకు యుద్ధకవచం విప్పనని ప్రతిజ్ఞ చేసినద్రోణాచార్యుడు రాత్రి యుద్ధానికికూడా సిద్ధమయ్యాడు. ఇరుపక్షాల వారు పెద్దపెద్దగా కాగడాలు వెలిగించారు.

కౌరవపక్షం రాత్రియుద్ధానికి దిగటం ధర్మరాజును దిగాలుపెట్టింది. కృష్ణుడు సర్దిచెబుతూ " ధర్మజా ! భీమసేన కుమారుడు ఘటోత్కచుడు వుండగా భయందేనికి ! ఈ నాటి రాత్రియుద్ధానికి అతనే నీకు సహాయపడ తాడు. వెళ్ళి ఘటోత్కచుడిని రణోన్ముఖుడిని చెయ్యి" అన్నాడు " సరే " అంటూ వెళ్ళాడు ధర్మరాజు.

రాత్రి సమయమైనా యుద్ధం మహాఘోరంగానేవుంది.

రాక్షసులకు రాత్రిసమయాన శక్తిఎక్కువ. ఘటోత్కచుడు తన రాక్షససేనతో కౌరవుల మీదికి లంఘించాడు.

ద్రోణుడు పాంచాల కేకయ సైన్యాలను పరుగులెత్తించాడు.

అశ్వత్థామ చేతిలో ఘటోత్కచుని కొడుకు అంజనపర్వునితో పాటు కుంతిభోజుని పదముగ్గురు కుమారులుకూడా అశ్వత్థామ బాణాలకు ఆహుతి అయ్యారు. భీముని చేతిలో కురువయోవృద్ధుడు బాహ్లికుడు కన్నుమూశాడు.

దుర్యోధన సోదరులు పదిమంది,శకుని సోదరులు పన్నెండుగురు, కర్ణుని తమ్ముడువృకరథుడు భీమబలానికి బలైపోయారు. ద్రోణ అశ్వత్థామలు పాంచాలసేనను వూచకోత కోస్తున్నారు.

రక్తం కాలువలుగా పారుతూవుంది.

సరిగ్గా ఇదే సమయంలో మాద్రీపుత్రుడు సహదేవుడు కర్ణుని చేతికి దొరికిపోయాడు. తల్లికిచ్చినవాగ్దానం గుర్తుకువచ్చి సహదేవుణ్ని చంపక అవమానించి వదిలిపెట్టాడు.

ఎటుచూచినా హాహాకారాలే వినిపిస్తున్నాయి.



ఎవరు ఎవరిని చంపుతున్నారో తెలియని స్థితి అది.

ధర్మరాజుకి ఆందోళన అధికం అయింది. వెంటనే ఘటోత్కచునితో " కుమారా ! ఘటోత్కచా ! ఈ చీకటి యుద్ధం నన్ను కలవరపరుస్తున్నది. రాత్రియుద్ధం చేయటంలో నీకు నీవే సమర్థుడివి. నిన్ను మించినవారు మనపాండవ శిబిరంలోలేరు. ఎలాగైనా మన సైన్యాన్ని వీరుల్ని నీవే కాపాడాలి. నీ రాక్షస మాయను ప్రదర్శించి కురుసైన్యాన్ని కూలగొట్టు" అని ఆజ్ఞాపించాడు.

మీ ఆజ్ఞ ప్రకారమే చేస్తాను పెదనాన్నా" అని వెళ్ళిపోయాడు ఘటోత్కచుడు.

కుదుట పడ్డాడు ధర్మరాజు.

ఘటోత్కచుడు మాయాయుద్ధం మొదలుపెట్టాడు.

రాక్షసమాయకు కురుసైన్యం అతలాకుతలం అవుతూవుంది.

ఘటోత్కచుని దెబ్బకు భీతిల్లిపోయి పరుగులు మొదలుపెట్టారు సైనికులు అదిరిపోయాడు దుర్యోధనుడు.

రాక్షసుల్ని రాత్రిసమయాల్లో ఎదిరించటం అంతసులభంకాదు. వెంటనే కర్ణుడున్న చోటికి పరుగు పరుగున వెళ్ళాడు. కర్ణుని రెండుచేతులు పట్టుకొని " కర్ణా ! ఈ ఆపద నుండి నన్ను నీవే రక్షించాలి ! ఘటోత్కచుడు మాయాయుద్ధంలో మన సైన్యాన్ని పరుగులు తీయిస్తున్నాడు ! "

"దుర్యోధనా ! వాడిపని నేను చూచుకొంటాను ! నీవు నిశ్చింతగా వుండు ! వాడినిప్పుడే యమలోకానికి పంపుతాను ! "

"ఇది రాత్రిసమయం గదా ! వాడు రాక్షసుడు. అందులోనూ మాయా యుద్ధంలో ఆరితేరినవాడు. మామూలు బాణాలతో వాడు చావడు. "

" మరి ఏం చేయమంటావో ఆజ్ఞాపించు "

" దేవేంద్ర ప్రసాదితమైన " శక్తి ఆయుధం " నీదగ్గరవుందిగదా ! దానితో వాడిని పరలోకానికి పంపించు."

" శక్తి ఆయుధాన్ని అర్జునుని చంపటానికి దాచివుంచాను. "

"రేపటి అర్జునునికన్నా ఈనాటి మనసైన్యాలను మింగివేస్తున్న ఈ ఘటోత్కచుడే నాకు ముఖ్యం. దయచేసి ఆలోచించక శక్తి ఆయుధాన్ని ప్రయోగించి వాడిని చంపు "

MOHANPUBLICATIONS.COM

కాస్త కఠినంగానే అన్నాడు రారాజు.

“ తప్పదంటావా మిత్రమా ”

“ తప్పదుగాక తప్పదు మిత్రమా ” అన్నాడు దుర్యోధనుడు.

కర్ణుడు దుర్యోధనునికి ఎదురుచెప్పలేక పోయాడు. అర్జునుని కోసమే అని ఇంతకాలమూ భద్రపరచుకొన్న శక్తి అస్త్రాన్ని తీసుకొన్నాడు. కనులకు అద్దుకొని అభిమంత్రించి ఘటోత్కచుని మీద ప్రయోగించాడు.

ఘటోత్కచుడు మహాపర్వతంలా నేలకొరిగిపోయాడు.

శక్తి ఆయుధం ఘటోత్కచుని చంపి అదృశ్యం అయింది.

కురుసైన్యం సంతోషంతో కేకలు వేశారు.

ఘటోత్కచుని మరణవార్త వింటూనే ధర్మరాజు మూర్ఛబోయాడు. మూర్ఛనుండి తేరుకొని “భీమసేనకుమారా! ఘటోత్కచా! ” అంటూ భోరు భోరున విలపించసాగాడు. విషయం తెల్సుకొన్న కృష్ణుడు ధర్మరాజును అనునయించాడు.

“ధర్మజా! ఘటోత్కచుని మరణం నీకేకాదు నాకుకూడా బాధా కరంగానేవుంది. యింతటి బాధలోనూ ఒక శుభవార్త నీకు చెబుతున్నాను విను ! అర్జునుని చంపటానికి కర్ణునిదగ్గరవున్న ఒకేఒక మహాస్త్రం ఈరకంగా నిర్వీర్యం అయింది. ఘటోత్కచుడు మరణించకపోతే అర్జునుడు మనకు మిగిలేవాడుకాదు. శాంతించు ధర్మజా ” అంటూ రహస్యం వివరించాడు కృష్ణుడు.

ఒకదానిని పొందాలంటే మరొకదానిని త్యాగంచేయాలన్న లోకోక్తి వీరకర్ణుని విషయంలో నిజమైంది. కర్ణుని శక్తి ఆయుధం అతని అమ్ములపొది నుండి జారిపోవటం కృష్ణునికెంతగానో సంతోషాన్ని కలిగించింది. కాని కర్ణుని ఎంతో బాధించింది.

కర్ణుని శాపగ్రస్త జీవితం మరొక్క మెట్టు క్రిందకు దిగిపోయింది.

పాపం ! మానసికంగా కర్ణుడు ఎంతగానో బాధపడ్డాడు ! కృంగి పోయాడు. దుర్యోధనుడు కర్ణుని గాఢంగా కౌగలించుకొని “మిత్రమా కర్ణా! ఈనాటి నీ సహాయం నిజంగా నేనెప్పటికీ మరువరానిది సుమా ! నాకు సహాయంగా ఎవరున్నా లేకపోయినా నీవొకడవు వున్నావన్న నమ్మకమే నాకు కొండంత బలాన్ని ఇస్తున్నది.” అంటూ కర్ణుని గుండెలకు హత్తు కొన్నాడు.



యుద్ధమింకా సాగుతూనేవుంది.

విరాట ద్రుపదులిద్దరూ ద్రోణుని బాణాలకు బలైపోయారు.

తనతండ్రి ద్రుపదుని మరణవార్తవిని దృష్టద్యుమ్నుడు పగతో సెగలు కక్కాడు. కోపంతో ఊగిపోయాడు. అగ్నిగోళంలా మండిపోయాడు. “ నా తండ్రి ద్రుపదరాజును చంపినవాడ్ని చంపితీరుతాను ! ” అంటూ ప్రతిజ్ఞ చేశాడు.

కాలకృత్యాలకు ఉభయసైనికులకు విరామం ప్రకటించారు.

అంతలో తెల్లవారింది.

## అశ్వత్థామ హతః కుంజరః

పదిహేనవనాటి యుద్ధం ప్రారంభమయ్యింది.

ఆచార్య ద్రోణుడు ఆకలిగొన్న సింహంలా పాండవసైన్యంమీదకు విరుచుకుపడ్డాడు. ద్రోణుని రౌద్రరూపాన్ని చూచిన పాండవ సైన్యం గడగడ లాడింది. ద్రోణుని గమనిస్తున్నాడు కృష్ణుడు. ఆచార్యుని కదలికలు పసిగట్టిన కృష్ణుడు పార్థరథాన్ని ద్రోణాచార్యునికి ఎదురుగా నడిపించాడు. ద్రోణార్జు నులు అవునంటే అవునన్నట్లు తలపడ్డారు.

గురుశిష్యుల యుద్ధాన్ని వీరులందరూ విస్మయంగా చూచారు.

బ్రహ్మాస్త్రానికి బ్రహ్మాస్త్రం – దివ్యాస్త్రానికి దివ్యాస్త్రం – ఆగ్నేయాస్త్రానికి ఆగ్నేయాస్త్రం ఎవరికెవరూ తగ్గకుండా అస్త్రాలు విసురుతున్నారు. నిముష నిముషానికీ రెచ్చిపోతున్న ద్రోణుడు అర్జునునికి ముచ్చమటలు పుట్టిస్తు న్నాడు. ద్రోణాచార్యుని ప్రతిభాపాటవాలు తెలిసిన కృష్ణుడు సారథ్యంనుండి తప్పుకొని ధర్మజుడున్నచోటుకి వడివడిగా వెళ్ళాడు.

“ధర్మజా ! గురుదేవుని చూచావా ! ఈ స్థితిలో ఆయన్ని అడ్డుకోవటం రుద్రునికి కూడా అసాధ్యం ! అర్జునుడు రెండుచేతులతో బాణాలు గుప్పి స్తున్నా సునాయాసంగా ప్రతిఘటిస్తున్నాడు చూడు ! ద్రోణాచార్యుని రణరం గం నుండి తప్పించకపోతే మనకిక మనుగడలేదు. ”

“ మరి ఏమిటి కర్తవ్యం కృష్ణా! ” అమాయకంగా అడిగాడు ధర్మరాజు.

కృష్ణుడు కొద్ది క్షణాలు ఆలోచనలో పడ్డాడు. ధర్మరాజు భీమసేనుడు కృష్ణుని వంకే చూస్తూవున్నారు. సరిగ్గా అదే సమయానికి అశ్వత్థామ అనే మదపుటేనుగు కృష్ణుని కళ్ళబడింది. మెరుపులాంటి ఉపాయం తట్టింది కృష్ణునికి.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"ధర్మజా ! ద్రోణాచార్యుని రణరంగంనుండి దూరంచేయటానికి ఒకే ఒక మార్గంవుంది. దానిని నీవే చేయాలి ! అశ్వత్థామ మరణించాడని ద్రోణునికి తెలియచేయాలి. యుద్ధసమయంలో వినరాని మాటవింటే ద్రోణుడు అస్త్రసన్యాసం చేస్తాడు. ఇంతకుమించిన మరొకమార్గం నాకు కానరావటంలేదు."

"వాసుదేవా ! పితృసమానుడైన గురువుతో అసత్యపు వార్త చెప్పటం నావల్లకాదు! మరేదైనా తరుణోపాయం ఆలోచించి నన్నురక్షించు." ప్రాధేయ పడ్డాడు ధర్మజుడు.

అన్నగారి అసహాయతకు మండిపడ్డాడు భీముడు.

"ధర్మజా ! సత్యనిష్టకూ ధర్మ విచక్షణకూ యుద్ధరంగంలో చోటులేదు. నీవు చేయలేని పని నేను చేస్తాను." అంటూ ద్రోణునివద్దకు వెళ్ళాడు భీముడు.

" ద్రోణాచార్యా ! అశ్వత్థామ చచ్చిపోయాడు." అంటూ అరిచాడు.

భీముని సత్యశీలతనెరిగిన ద్రోణుడు భీమునివంక కోపంగా చూస్తూ "పోరా ! వదరుబోతా ! అశ్వత్థామను ఎవరూచంపలేరు" అన్నాడు యుద్ధం చేస్తూనే ! తన ఎత్తు పారనందుకు సిగ్గుపడుతూ ధర్మరాజువద్దకువచ్చి " ద్రోణాచార్యుడు నామాట నమ్మటంలేదు." అన్నాడు తలవంచుకొని

ఏం చేయాలో పాలుపోలేదు ధర్మజునికి.

భీమసేనుడు ధర్మజునివంక తినేసేటట్లు చూస్తున్నాడు.

"బావా ! ధర్మజా ! అబద్ధం ఆడితే పాపం వస్తుందని ఆలోచిస్తు న్నట్లున్నావు ! నీకు పాపం తగులకుండా నేనొక మార్గం చెబుతాను. అదిగో అశ్వత్థామ అనే మదపు టేనుగు చూచావా ! ఆ కుంజరాన్ని మనభీముడు చంపుతాడు. నీవు వెంటనేవెళ్ళి ద్రోణునితో " అశ్వత్థామ హతః " అని బిగ్గరగా చెప్పి " కుంజరః " అని వినబడనట్లుగా చెప్పు. నీకు ఏ పాపమూ అంటదు. మనపని సానుకూలమౌతుంది."

ధర్మరాజు సందేహిస్తూనే అంగీకరించాడు.

భీమసేనుడు అశ్వత్థామ అనే మదపుటేనుగును చంపేశాడు.

ధర్మరాజు ద్రోణాచార్యుని సమీపించి చేతులెత్తి నమస్కరిస్తూ "అశ్వత్థామహతః" అని బిగ్గరగా అరిచాడు. "కుంజరః" అని అంటుండగానే



కృష్ణుడు పాంచజన్యశంఖాన్ని రెండుచేతులతో పట్టుకొని బహుబిగ్గరగా వూదాడు.

ద్రోణునికి అశ్వత్థామ హతఃఅనటం వినబడిందిగానీ కుంజరః అనేది వినబడలేదు. ఒక్కగానొక్కకొడుకు అశ్వత్థామ మరణించాడన్న వార్త ధర్మజుని నోటితో వినబడగానే అవాక్కైపోయాడు ద్రోణుడు. చేతిలోని ధనువు అప్రయత్నంగా జారి పోయింది. శరీరంలోని నరనాడులన్నీ స్థంభించి పోయాయి. గుండెలయ తప్పింది. సమస్త విశాల విశ్వం అసంబద్ధంగా, అబద్ధంగా తోచింది.

చేతిలోని ధనస్సునూ , భుజానికి కట్టుకొన్న తూణీరాలను దూరంగా విసిరివేసి రథంలోనే కూర్చుని నవనాడులనూ బంధించి ప్రాణాయామం చేస్తూ యోగముద్రకు దిగాడు.

ద్రోణాచార్యుడు అస్త్రసన్యాసం చేసిన విషయం వింటూనే ద్రుపదుని కొడుకు దృష్టద్యుమ్నుడు చేతకత్తితో పరుగెత్తుకొంటూ వచ్చి ద్రోణుని రథం ఎగిరిఎక్కాడు.

ద్రోణాచార్యుడు ప్రాణాయామంలోనే వున్నాడు.

కనులుమూసుకొని ప్రాణాయామ స్థితిలోనున్న ద్రోణుని జుట్టుపట్టు కొని క్రిందకు పడవేసి చేతనున్న పదును కత్తితో తల నరికివేశాడు దృష్టద్యుమ్నుడు.

కురుపాండవ సైన్యాలు "శివ శివా" అంటూ కళ్ళుమూసుకొన్నారు.

దృష్టద్యుమ్నుని దుమ్మెత్తిపోశారు.

ధర్మరాజును నిందించారు.

ఏదేమైనా కురుకుల ఆచార్యుడు కాలగర్భంలో కలసిపోయాడు.

ఒకధ్రువతార కనుమరుగైపోయింది.

భోరుభోరున విలపించాడు అశ్వత్థామ.

"పాండవులనూ పాండవసైన్యాన్ని నామరూపాలు లేకుండా నాశనం చేస్తా ! " అంటూ ఏడుస్తూనే నారాయణాస్త్రాన్ని తీశాడు.

అభిమంత్రించి ఆ మహాస్త్రాన్ని పాండవులమీదకి వదిలాడు.

అపుడు కృష్ణుడు "పాండవ వీరులారా ! సైనికులారా ! మనమీదకి వస్తున్నది నారాయణాస్త్రం అందరూ ఆయుధాలు క్రిందవదిలి నమస్కరిం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



చండి. శరణన్నవారిని నారాయణాస్త్రం ఏమీ చేయదు." అంటూ బిగ్గరగా అరిచాడు.

పాండవవీరులు సైనికులు కృష్ణుని ఆదేశాన్ని పాటించారు.

నారాయణాస్త్రం శాంతించి చల్లబడిపోయింది.

నారాయణాస్త్రం శాంతించిందేకాని అశ్వత్థామ శాంతించలేదు. నారాయణాస్త్రం వృథా కావటంతో ఆగ్నేయాస్త్రాన్ని పాండవసైన్యం మీదకు ప్రయోగించాడు. ఆ మహాస్త్రం నిప్పుల వాన కురిపించింది. పాండవసైన్యం హాహాకారాలు చేసింది.

సుమారుగా ఒక అక్షౌహిణీ పాండవసైన్యం ఆగ్నేయాస్త్రానికి బలై పోయింది. అర్జునుడు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి ఆగ్నేయాస్త్రాన్ని నిర్వీర్యం చేశాడు.

అశ్వత్థామ బాధాతప్త హృదయంతో రథందిగి తలవంచుకొని తండ్రి మరణాన్ని పదేపదే తలచుకొంటూ యుద్ధభూమినుండి బయటకు నడిచాడు.

MOHANPUBLICATIONS.COM

ప్రొద్దుగూకింది. యుద్ధం ఆగిపోయింది.

# కర్ణ పర్వం

అది సరిగ్గా రాత్రి సమయం.

ఆచార్య ద్రోణుని మరణానంతరం కురుసైన్యానికి మహాసేనాధిపతి ఎవరన్న ఆలోచనతో వున్నారందరూ దుర్యోధనునితోసహా.

భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలాన్ని నిరీక్షిస్తూ బాణాలతో నిర్మించిన మంచంమీదనే వున్నాడు.

ద్రోణాచార్యుని మరణం దుర్యోధనుని ఎంతగానో కృంగదీసింది.

కురుసైన్యంలోని మహారథులందరినీ పిలిపించి సభచేశాడు దుర్యోధనుడు. కురువీరులందరూ కలిసివచ్చారు.

"మహావీరులారా ! పితామహ భీష్ముని సారథ్యంలోనే కురుక్షేత్ర యుద్ధం ముగిసి పోతుందని భావించాను. తరువాత ద్రోణాచార్యులవారి సైన్యాధిపత్యంతోనైనా నాకువిజయం వరిస్తుందనుకొన్నాను. కానీ ... అధర్మమార్గాన అన్యాయంగా పాండవులు ఆ యిద్దరి అడ్డుతొలగించు కొన్నారు. మనకిపుడు భీష్మ ద్రోణులంతటి మహానాయకుడు కావాలి.



కురుసైన్యానికి మహాసేనాధిపతిగా ఎవరిని నియమించాలో మీరే నిర్ణయించండి." అన్నాడు దుర్యోధనుడు

అపుడు కృపాచార్యుడు లేచి ఇలా అన్నాడు –

"దుర్యోధనా ! ఆచార్యుని మరణం నిన్నెంతగా కృంగదీసిందో మా అందరికీ తెల్సు. భీష్మద్రోణుల తరువాత నీకు అత్యంత ఆప్తుడు నీ శ్రేయోభిలాషి కర్ణుడు. కాబట్టి మహాసైన్యాధిపతి పట్టాన్ని కర్ణునికి కట్టబెట్టటమే సముచితంగా వుంటుంది."

కృపాచార్యుని అభిప్రాయాన్నే సమర్థించాడు అశ్వత్థామ.

దుర్యోధనునికి కూడా మనస్సులో కర్ణునికే సేనాభారాన్ని వప్పగించాలనివుంది. తనకోరికకు తగినట్లుగానే కృపాచార్యుడు మాట్లాడటం దుర్యోధనునికి ఎంతో సంతోషం కలిగించింది. వెంటనే కురుసైన్యానికి మహాసేనాధిపతిగా కర్ణుని ప్రకటించాడు. కురువీరులందరూ హర్షాన్ని ప్రకటించారు.

భీష్మ ద్రోణుల తరువాత తనకంతటి గౌరవం లభించినందుకు పొంగిపోయాడు కర్ణుడు.

పవిత్ర గంగాజలంతో కర్ణుని అభిషేకించాడు దుర్యోధనుడు.

కురువీరులందరూ కర్ణునికి జయ జయ ధ్వానాలు చేశారు.

ఒకప్పుడు కులహీనుడని నిండుసభలో అవమానింపబడిన తాను ఈనాడు కురు మహాసైన్యానికి సర్వసైన్యాధిపతి పట్టాన్ని కట్టించుకోవటం కర్ణునికి మహదానందమనిపించింది. శరీరంలోని నరనరాలు ఆనందోద్రేకాలతో పొంగిపోయాయి. ప్రాణ మిత్రుడు దుర్యోధనుని గట్టిగా కౌగలించుకొన్నాడు. ఆనందాశ్రువులు కన్నుల నిండగా ఇలా అన్నాడు.

"ప్రాణమిత్రమా ! ఈ సూతపుత్రునికి సురాధిపత్యాన్ని బహూకరించావు. స్నేహానికి నీవు కట్టినవెల అనన్యమైనది. నీ స్నేహంలో, నీ ప్రాపకంలో నీ ఉప్పుతిని పెంచిన ఈదేహాన్ని నాదిగా నేనెన్నడూ అనుకోలేదు. దేహాలు వేరైనా ప్రాణమొక్కటిగా బ్రతికాను. నా శరీరంలో చివరి రక్తబిందువున్నంత వరకు నీకోసమే శ్రమిస్తాను. ఈ సువిశాల భరత సామ్రాజ్యానికి నిన్ను రారాజును చేయకుండా విశ్రమించను. నీవు నామీద వుంచిన విశ్వాసాన్ని చివరి నిముషంవరకూ కాపాడుకొంటాను." కర్ణుని మాటలకు పులకించి పోయాడు దుర్యోధనుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"మిత్రమా కర్ణా ! నా సర్వ సైన్యానికీ నిన్ను మహాసైన్యాధిపతిగా పట్టంకట్టాలన్న నాఆశ నేటితో నెరవేరింది. జయాపజయాలకన్నా నీ స్నేహమే నాకు ముఖ్యం. నీవు నాకు తోడుగావున్నావన్న నమ్మకంతోనే ఈ యుద్ధానికి దిగాను. మన అతిరథ మహారథులందరూ నీకు తోడుగా వుంటారు. నీ శౌర్య పరాక్రమాలతో లభించపోయే విజయంకోసం ఎదురు చూస్తాను. నీకు మంచి జరగాలని దేవతలదరినీ కోరుకొంటాను." తన్మయంగా అన్నాడు దుర్యోధనుడు.

బంగారుబిందెలతో ద్రాక్షరసాన్ని తెప్పించి కురువీరులందరికీ విందు చేశాడు దుర్యోధనుడు. మనస్సులకు శరీరాలకు తగిలిన గాయాలబాధను మరచిపోయారందరూ.

ఆరాత్రి కర్ణునికి నిద్రపట్టలేదు.

గతమంతా కళ్ళముందు కదిలింది.

కన్యకుంతికి తానుపుట్టటం , అథిరథునికి గంగానదిలో దొరకటం, రాధాదేవి పెంచటం, దుర్యోధనుని స్నేహం, పరశురామునిశాపం, దేవేంద్రుని మోసం, భూదేవి శాపం, కన్నతల్లి పాండవులను చంపవద్దని కోరటం, ఒకసారి ప్రయోగించిన అస్త్రాన్ని మరొకమారు ప్రయోగించనని కుంతికి చెప్పటం, ఇంద్రశక్తి ఘటోత్కచుని పై వ్యర్థంకావటం ఒక్కొక్కటిగా మనోరంగ స్థలం పై నాట్యంచేశాయి. గతజ్ఞాపకాలతోకుదేలైపోయాడు కర్ణుడు. అర్థరాత్రి తరువాత ఎప్పుడో నిద్రకు జారాడు.

తెల్లవారింది.

చాలాత్వరగా తెల్లవారినట్లనిపించింది కర్ణునికి.

కురుమహాసేనానిగా యుద్ధరంగలో తన పరాక్రమాన్ని చూడటానికి తనతండ్రి సూర్య భగవానుడు త్వరగా వచ్చాడేమో అనుకొన్నాడు. కాల కృత్యాలు ముగించి యుద్ధ సిద్ధుడై నుదుట వీరతిలకం దిద్దుకొన్నాడు.

సూర్యభగవానునికి వినమ్రుడై నమస్కరించాడు.

" తండ్రీ సూర్యదేవా ! నేను కుంతీ పుత్రుడని పాండవులకు తెలియదు. కానీ పాండవులు నా తమ్ములని నాకు తెలుసు. ఈ స్థితిలో నాకు సంపూర్ణ ఆత్మస్థైర్యాన్ని మనోనిగ్రహ శక్తినీ ప్రసాదించు మహాత్మా!" అంటూ వేడుకొన్నాడు.



యుద్ధం ప్రారంభమయింది.

మకరవ్యూహం నిర్మించాడు కర్ణుడు.

అర్ధచంద్రవ్యూహం పన్నారు పాండవులు.

అర్జునుడు దుర్యోధనుని , శిఖండి కృపాచార్యుడ్ని ఎదుర్కొన్నారు. కర్ణునితో తలపడ్డాడు నకులుడు. ముందుగా నకులుడు కర్ణుని ధనస్సును విరిచాడు. వెంటనే కర్ణుడు మరోధనుస్సును అందుకొని నకులుని సారథిని అంగరక్షకులనూ చంపేశాడు. నకులునికి దిక్కుతోచలేదు. రథందూకి పారిపోబోతున్న నకులుని వెంబడించి పట్టుకొన్నాడు కర్ణుడు. దీనవదనుడైన నకులుని అసహనంగా నఖశిఖపర్యంతం చూచి "ఒరేయ్ అర్భకుడా ! నీకు తగిన వీరులతో యుద్ధం చేయాలిగాని పెద్దలతో యుద్ధానికి దిగితే చస్తావ్ ! చిన్నవాడివన్న దయతో నీకు ప్రాణభిక్ష పెడుతున్నాను. వెళ్ళు ! " అంటూ అవమానించి పంపివేశాడు. తలవంచుకొని వెళ్ళిపోయాడు నకులుడు.

భీముడు గజబలసమేతంగా క్షేమదూర్తిని చంపేశాడు.

సాత్యకి కౌరవసేనను దుమ్ము దులిపాడు.

ప్రొద్దుగ్రుంకటంతో ఆనాటి యుద్ధం ముగిసింది.

ఒకరకంగా చూస్తే కర్ణుని ఆధిపత్యంలో మొదటిరోజు యుద్ధం చప్పగానే నడిచింది. తన యుద్ధ నాయకత్వం తనకే నచ్చలేదు. వెంటనేవెళ్ళి దుర్యోధనుని కలిశాడు.కర్ణుడు నలతగావున్నట్లు గమనించాడు దుర్యోధనుడు. "మిత్రమా ఏమిటి విషయం ! నీవెందుకో ఆందోళనతోవున్నట్లు కనబడు తున్నావు. ఏం జరిగింది. "

"దుర్యోధనా! నా విలువిద్యా నైపుణ్యం నాశక్తి సామర్థ్య నీకు తెలియనిది కాదు.బాణప్రయోగంలో అర్జునుడు ఎన్నటికీ నన్ను మించలేదు. కానీ అర్జునునికీ నాకూ ఒక్కవిషయంలోనే వ్యత్యాసముంది.

"ఏమిటా వ్యత్యాసం కర్ణా ! "

"కృష్ణసారథ్యమే అర్జునుని విజయ రహస్యం ! యుద్ధం చేసేవాడు ఎంతటి వీరుడైనా తగిన సారథి లేకపోతే నైపుణ్యం ప్రదర్శించటం సాధ్యం కాదు. ఈ కురుక్షేత్ర రణరంగంలో సారథ్య పండితులు ముగ్గురే ముగ్గురున్నారు. కృష్ణుడు, శల్యుడు, ఉత్తరుడు. వాళ్ళే ఈ ముగ్గురు. దేవశిల్పి విశ్వకర్మ నిర్మితమైన 'విజయ'మనే దేవధనుస్సును గురుదేవులు పరుశురాముడు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నాకు బహూకరించిన విషయం నీకు తెలుసు. అర్జునుని గాండీవ ధనుస్సు కన్నా మహిమాన్వితమైన విజయ ధనుస్సువుండికూడా సారథ్యలోపంవల్ల నా శక్తి నిర్వీర్యం అవుతున్నది."

"అంగరాజా నీవెంతటి వీరుడవో నేనెరుగనివాడనా ! అసలు నేను ఈ యుద్ధానికి దిగింది నీ అండచూచుకొనేగదా ! భీష్మ ద్రోణులు ఎంతటి వీరులైనా వారిద్దరూ పాండవ పక్షపాతులు. నాకోసం ఎంతటి త్యాగానికైనా వెనుదీయని ఆత్మ మిత్రుడవు నీవే ! ఈ భరత సామ్రాజ్యం కావాలా ! కర్ణుడు కావాలా ! అని ఎవరైనా నన్నడిగితే నాకు కర్ణుడే కావాలంటాను. అదిసరే ; నన్నిపుడు ఏం చేయమంటావో కురుమహా సైన్యాధిపతిగా నన్ను ఆజ్ఞాపించు. "దుర్యోధనుని కన్నులలోకి ఆరాధనగా చూచాడు కర్ణుడు.

"రారాజా ! మన శల్యుని నాకు రథసారథిగా ఒప్పించగలిగితే అర్జునుని నామ రూపాలు లేకుండా చేస్తాను. " అన్నాడు కర్ణుడు.

ఒక్కక్షణం ఆలోచనలో పడ్డాడు దుర్యోధనుడు. వెంటనే దుశ్శాసనుడ్ని పిలిపించాడు. పిలిచినదే తడవుగా వచ్చాడు దుశ్శాసనుడు.

MOHANPUBLICATIONS.COM

"దుశ్శాసనా ! నీవు వెంటనే మన శల్యుని మందిరానికి వెళ్ళాలి. శల్యుడు మధుపాన ప్రియుడుగదా ! బంగారు కలశాలతో మధువు నింపుకొని శల్యరాజుకు అందించిరా వెళ్ళు ! " ఆజ్ఞాపించాడు దుర్యోధనుడు.

సరేనంటూ వెళ్ళిపోయాడు దుశ్శాసనుడు.

దుర్యోధనుడు కర్ణుని పంపించివేసి శకునిని తోడుతీసుకొని శల్య మందిరానికి బయలుదేరి వెళ్ళాడు. మధుపాన ప్రియుడైన శల్యుడు దుశ్శాసనుడందిస్తున్న మద్యాన్ని మహాప్రియంగా త్రాగుతున్నాడు. దుర్యోధనుడు శల్యుని చూడగానే "మద్రరాజులకు దుర్యోధనుని మహదాభి వందనాలు " అంటూ నమస్కరించాడు.

"రావయ్యా అల్లుడా ! రా ! నాకు మద్యం అంటే ఇష్టం అని దుశ్శాస నుడు నాకోసం మంచి మద్యాన్ని తెచ్చాడు. ఈ మద్యం మహత్మ్యం ఏమిటోకాని మహారుచిగావుంది." అన్నాడు శల్యుడు.

" నీ ఆనందమే కౌరవులకు కొండంతబలం." అన్నాడు శకుని.

"నాపై దుర్యోధనునికింత అభిమానం వుండబట్టేగదా పాండవులను కాదని కురు బలంలో చేరిపోయాను ! ఏమంటావు దుర్యోధనా ! " అన్నాడు పొంగిపోతూ శల్యుడు.



"నిజమే శల్యమామా ! ఈ దుర్యోధనుని మీద నీకెంతటి అభిమానం ఆప్యాయత లున్నాయో చెప్పటానికి ఆ ఒక్కవిషయం చాలు." అన్నాడు దుర్యోధనుడు.

"నిజం చెప్పావు దుర్యోధనా ! ఈ శల్యుడంటే ఏమనుకొన్నావు ! ఆడి తప్పటమనేది మా మద్రవంశంలోనేలేదు ! ఏమంటావు శకునిరాజా!"

"ఏమనగలను శల్యరాజా ! నీ సత్యవాక్పరిపాలనా గురించి ఈనాడు రాజలోకమే నీరాజనాలు పడుతున్నది. అందుకే దుర్యోధనునికి నీవంటే ప్రత్యేకమైన అభిమాన గౌరవాలున్నాయి. రాజలోకంలో నీవంటివాడు కోటికొక్కడైనా వుంటాడంటే నేను నమ్మను ! నీవు అంతటివాడవుకాబట్టే రారాజు నీ అనుగ్రహంకోసం వచ్చాడిపుడు."

శల్యుని పొగడుతూనే అసలువిషయానికొచ్చాడు శకుని.

" ఏమిటీ ! నా అనుగ్రహంకోసం వచ్చాడా దుర్యోధనుడు ? "

"అల్లుడూ ! శల్యమామదగ్గర సందేహిస్తావేమిటి ? అనుమానం లేకుండాఅసలువిషయానికొచ్చేయ్ ! నీకోసం శల్యరాజు ప్రాణమివ్వటానికైనా సిద్ధమే ! దేవుని ముందు నిల్చుని వరంకోరటానికి తటపటలెందుకు ? " అంటూ శకుని మాటల బాణాలను శల్యునిపైకి వదిలాడు.

శకుని పొగడ్తలకు మెత్తబడ్డాడు శల్యుడు.

" ఏంలేదు మామా ! ఎలాచెప్పాలా అని ఆలోచిస్తున్నాను. " అన్నాడు దుర్యోధనుడు.

మద్యం త్రాగిన తమకంలో తడబడుతూ లేచాడు శల్యుడు. దుర్యోధనుడ్ని దగ్గరగా తీసుకొన్నాడు. అతని రెండు భుజాలమీద అభయ మిస్తున్నట్లుగా తట్టాడు. ఎడమ చేతితో తన మీసాలను సవరించుకొంటూ " ఏంకావాలో కోరుకో దుర్యోధనా ! మాట ఇస్తున్నాను." అన్నాడు శల్యుడు.

"మామా ! కృష్ణునితో సరిసాటిగా సారథ్యం చేయగలవారు ఎవరు?"

"దుర్యోధనా ! కృష్ణుని మించిన రథసారథినిగదా నేను" అన్నాడు శల్యుడు "ఆ విషయం నాకు తెలుసుగనుకనే నిన్నొక వరం అడగటానికి వచ్చాను"

" చెప్పవయ్యా అల్లుడు ఏమిటావరం ? చెప్పుకో "

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"అర్జునుడు కృష్ణుని సారథ్య మహిమవల్లనే కురుసైన్యాన్ని చెండాడుతున్నాడు. అర్జునునితో సమానమైన మరొక వీరునికెవరికైనా నీ సారథ్యంగనుక లభిస్తే . . . . ." ఆగిపోయాడు దుర్యోధనుడు.

"ఏమిటి ? నేను సారథ్యం చేయటమా ! నేను వీరుడనైవుండి మరొకరికి సారథ్యం చేయటమా ! ఏం మాట్లాడుతున్నావు దుర్యోధనా ! నేను అతిరథ వీరుడను " పౌరుషంగా అన్నాడు శల్యుడు.

"మామా శల్యరాజా ! త్రిపురాసుర దహనానికి బ్రహ్మదేవుడు శ్రీవిష్ణువుకి సారథ్యం చేయలేదా ! అశ్వ హృదయవిద్య తెలిసినవారికే సారథ్యం సాధ్యమౌతుంది. రథసారథ్యంలో కృష్ణుడు నీగోటికికూడా సరిరాడు."

" నన్ను అవమానిస్తున్నావా దుర్యోధనా ! "

" కాదు మామా ! కానేకాదు ! శత్రుహృదయ శల్యుడవునీవు ! అందుకే నిన్ను లోకమంతా శల్యరాజు అని పిలుస్తూవుంది. నీ రథసారథ్య సామర్థ్యం చూడాలని నేను ఎప్పటినుండో ఆశతోవున్నాను. దయచేసి నాకోర్కె మన్నించవా మామా ! " రారాజు

అభిమానం మరచి ప్రాధేయపడ్డాడు.

ధర్మరాజుకిచ్చిన వాగ్దానం గుర్తొచ్చింది శల్యునికి.

"సరే దుర్యోధనా ! నా సారథ్యం చూడాలంటున్నావుకాబట్టి మన్నిస్తున్నాను. సరే ! నేనెవరికి సారథ్యం చేయాలి ! "

" నా ప్రాణమిత్రుడు, అంగరాజు కర్ణునికి"

" ధిక్ ! ఒక సూతునికి క్షత్రియ సారథ్యమా "

"మామా ! ఈ దుర్యోధనుడు విజయలక్ష్మిని వరించాలని నీవు భావిస్తే ఈ త్యాగం చేయక తప్పదు. నాకోసం . . . . కేవలం నాకోసం అంగీకరించు మామా ! "

" దుర్యోధనా! మాటాఇచ్చానుగనుక మన్నిస్తున్నాను. కానీ ఒక్క షరతు! కర్ణుడు నన్ను సారథిగా చూడకూడదు ! నేను ఏం మాటాడినా తప్పుగా భావించకూడదు ! నాకు అయిష్టమైన నిముషమే సారథ్యాన్ని వదిలేస్తాను. సారథ్యం తప్ప మరేవిధమైన సహాయ సహకారాలు నానుండి అర్థించరాదు. దుర్యోధనా ! మరొకసారి విను ! కేవలం సారథ్యం మాత్రమే చేస్తాను. సరేనా ! "



" కృతజ్ఞుడను మామా ! నీ మేలు మరువరానిది "

శల్యుడు కర్ణసారథిగావుంటూ సూటిపోటిమాటలతో కర్ణునిగాయ పరుస్తూ అతని శక్తిసామర్థ్యాలను అణచివేసి ధర్మజునికి సహాయ పడాలను కొన్నాడు. రకరకాల వ్యక్తుల సమాహారం మహాభారతం ! ఈ మహాకథలో మహాత్ములున్నారు. మహానీచులుకూడా వున్నారు. అభిమానవంతులు - అసమానపురుషులు - నిందితులు నీతిమంతులు - కాముకులు - కాపురుషులు - కర్తవ్యహీనులు - కర్మయోగులు - కీర్తివంతులు - కుటిలురు- చరిత్రహీనులు - సచ్చారిత్రులు - పుణ్యపురుషులు ఎందరెందరోవున్నారు.

ఈ మహాభారతంలో లేనిది ఈ సృష్టిలో మరికవుండదు. మననిత్య జీవితంలో తారసపడే ఎందరోవ్యక్తులు ఇందులోవున్నారు. అందుకే మహాభారతకథ ఏనాటికీ నిత్యనూతనంగావుంటుంది. ఈ మహాభారతాన్ని సంపూర్ణంగా అర్థంచేసుకొంటే మరేదీ మనిషి చదవనక్కర్లేదు. ఇది వేదాంత పురాణ నీతిశాస్త్రం!

MOHANPUBLICATIONS.COM

చతుర్వేదాలను సామాన్యమానవులు చదివి తెలుసుకోలేరన్న భావనతో నారద మహర్షి ప్రోద్బలంతో వేదవ్యాసమహర్షి సర్వవేదాలసారంగా ఈ మహాభారతకథను రూపొందించాడు. కనుకనే ఈ మహాభారతాన్ని ' పంచమ వేదం ' అంటున్నాం.

## శల్య సారథ్యం

కర్ణుని సేనాధిపత్యంలో రెండవనాటి యుద్ధం ప్రారంభమయింది.

శల్యుడు కర్ణ రథసారథిగా పగ్గాలు చేబట్టబోయేముందు మరోసారి కర్ణునికి తననియమాలు, ఆంక్షలు వివరించిచెప్పాడు. రథసారథ్యం తప్ప మరే ఇతర సహాయం తననుండి లభించదనీ, తనరాజసానికి, క్షత్రియత్వానికి, వీరత్వానికి, ఎపుడు భంగం కల్గినా మధ్యలోనే రథసారథ్యం నిలుపు చేస్తానని హెచ్చరించాడు. శల్యుని నియమ నిబంధనలన్నిటినీ అంగీకరించాడు కర్ణుడు. రథం కురుక్షేత్రంవైపు కదిలింది.

"శల్యరాజా ! నీ సారథ్యంతో ఈనాడే అర్జునుడు హతంకావాలి ! నీ సారథ్య నైపుణ్యం చూపించు. నావీరత్వం ప్రదర్శిస్తాను." అన్నాడు కర్ణుడు.

"కర్ణా ! ఎందుకు ఆవేశపడుతున్నావు ! అర్జునుని జయించటమంటే నీవు భావిస్తున్నంత తేలికకాదు ! రెండుచేతులతోనూ బాణాలు విడువగల

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వీరుడువాడు. శాపగ్రస్తుడవైన నీవు అర్జునుని గెలవటమంటే ఆషామాషీ కాదు.”

“మద్రాధిపతీ ! నీ చెల్లెలు మాద్రీదేవిని పాండురాజుకిచ్చావుకదా ! అందువల్ల ఆ పాండుపుత్రులమీద నీకు అభిమానంవుందేమో ! అందుకే అర్జునుని పొగడుతున్నావు !

“అంగరాజా ! నేనిపుడు నీకు సారథిని ! యుద్ధంచేసే వీరుని రక్షించే బాధ్యత కూడా సారథిమీదేవుంటుంది. కాబట్టే నీకు హితంచెప్పాను. సారథ్యంతోపాటుగా నీ ప్రాణాలు కాపాడటంకూడా నా కర్తవ్యంకదా ! ” తన పనిని ప్రారంభించాడు శల్యుడు.

“ సరే ! రథాన్ని కురుక్షేత్రంవైపు నడిపించు ! ”

శల్యుడు సమయం దొరికినపుడల్లా కర్ణుని ఉత్సాహాన్ని కృంగదీస్తున్నాడు. శల్యుని మితిమీరిన వాచాలత్వాన్ని కర్ణుడు భరించలేకపోతున్నాడు. ఏ వ్యక్తికైనా ఉత్సాహమే శక్తినిస్తుంది. ప్రోత్సాహం కొండంతబలాన్ని కల్గిస్తుంది. మాటమాటకు శల్యుడు కర్ణుని సమరోత్సాహాన్ని నీరుగారుస్తున్నాడు. కర్ణుని పాలిట మరొక శాపమయ్యాడు శల్యుడు.

పరశురాముడు ప్రసాదించిన విజయ ధనస్సును ధరించి. సూర్య తేజంతో వస్తున్న కర్ణుని చూచాడు ధర్మరాజు. వెంటనే అర్జునుని వద్దకువెళ్ళి “అర్జునా ! ఒకసారి కర్ణుడ్ని చూడు ! ఈరోజు కర్ణుడు అమితోత్సాహంతో వున్నాడు. నాకేదో భయంగావుంది.” అన్నాడు.

“అన్నయ్యా ! ఏమిటీ పిరికితనం ! వాడునాచేతుల్లో చావటానికే పుట్టాడు. వాడిచావు నిశ్చయం ! నీవు ధైర్యంగావుండు. ” అన్నాడు అర్జునుడు.

“ అర్జునా ! నీవు నిజంగా కర్ణుని చంపగలవా ? ”

“ నాశక్తిని శంకిస్తున్నావా అన్నయ్యా ! ”

“పార్థా ! ఈ కర్ణుని అండచూచుకొనే దుర్యోధనుడు యుద్ధానికి దిగాడుగదా ! వీడిని నీవు చంపేవరకు నాకు మనశ్శాంతిలేదు ! నాకొక మాటచెప్పు ! ఈ సూతపుత్రుడ్ని ఎపుడుచంపుతావు ? ” ఆతృతగా అడిగాడే ధర్మరాజు.

“ సరే చెబుతున్నాను విను ! ఈరోజే వాడికి చివరిరోజు చేస్తాను. చూస్తుండు” అని అర్జునుడు అంటుండగానే రథాన్ని ముందుకు నడిపించాడు కృష్ణుడు.



కర్ణుడు కురుక్షేత్రానికి ప్రవేశిస్తూనే పాంచాల ప్రబద్రక సైన్యాలను ఊచకోత కోసేశాడు. ఆనాటి కర్ణుని చూస్తున్న వీరులందరూ విస్మయ పడుతున్నారు. కర్ణుడు ధర్మరాజుతో కలియబడ్డాడు. ధర్మజుని సారథిని గుర్రాలనూ చంపి వేశాడు. రథందిగి అసహాయుడై వెనుదిరిగి వెళ్ళబోతున్న ధర్మరాజును అడ్డగించి కత్తిని గుండెల పై పెట్టి హేళనగా నవ్వుతూ –

“ ఒరేయ్ యుధిష్టిరా ! వీరక్షత్రియుడవైపుట్టి వెనుదిరిగి పారిపోతావా! పిరికిపందా పరమ జూదరివైన నీకు యుద్ధరంగంతో పనేమిటోయ్ ! చల్లని నీడలో కూర్చొని జూదం ఆడుకో ! రణరంగం అంటే పావులు విసరటం అనుకొన్నావా ! పోరా పో ! పదిమంది బ్రాహ్మణులను పిలిపించుకొని కథలు చెప్పించుకొంటూ కాలంగడుపుకో అంతేగాని వీరాధివీరులు కత్తులుపట్టి కదంతొక్కే ఈ రణరంగం నీవంటివారికి సరికాదు ! పిరికి పందా! నిన్ను ప్రాణాలతో విడిచిపెడుతున్నాను. బ్రతికినంతకాలం నా పేరు చెప్పుకొని నన్ను తలచుకొంటూ బ్రతుకు ! వెళ్ళు ! ” అంటూ పరుషోక్తులతో హింసించి ప్రాణాలతో ధర్మరాజును వదిలిపెట్టాడు కర్ణుడు.

MOHANPUBLICATIONS.COM

ధర్మరాజును కర్ణుడు అవమానించి వదలిన విషయం భీముడు విన్నాడు. “ అహో ” అంటూ పొలికేకలు వేస్తూ కర్ణునితో కలియబడటానికి దృష్టద్యుమ్నుని సాత్యకిని తీసుకొని బయలుదేరాడు. “ ఒరేయ్ సూతపుత్ర కర్ణుడా ! నీకు ధైర్యముంటే నాతో కలబడు. ”అంటూ పెనుకేకలు వేస్తూ వస్తున్న భీమసేనుని చూచాడు శల్యుడు.

“కర్ణా! భీముని చూడు ! ధర్మరాజువంటి సాత్వికులతో యుద్ధం చేయటం వీరత్వం కాదు ! మదించిన మదపుటేనుగులాంటి ఈ భీమునితో యుద్ధం చేయి చూద్దాం ! వీరులు భీరులతో పోరాడరాదుకదా ! ” అంటూ ఎకసెక్కమాడాడు శల్యుడు.

“ ఔను శల్యరాజా ! రథాన్ని భీమసేనునివంక నడిపించు ! ”

“ అదిగో అదీ మగసిరిగలమాట ! ” అంటూ రథాన్ని దూకించాడు శల్యుడు.

ఇక్కడిలావుండగా –

కర్ణుని చేతిలో ఘోరంగా అవమానింపబడిన ధర్మరాజు దుఃఖంతో కుమిలిపోతూ శిబిరానికెళ్ళిన విషయం అర్జునునికి తెలిసింది. “కృష్ణా !

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఒక్కనిముషం మనరథాన్ని ధర్మజుని శిబిరంవైపు నడిపించు. నేను వెంటనే అన్నయ్యను చూడాలి. " అన్నాడు.

కృష్ణార్జునులు ధర్మరాజ శిబిరం ప్రవేశించేసరికి ధర్మజుడు ఒకమూల కూర్చొని వున్నాడు. కృష్ణార్జునులను చూస్తూనే గబగబా ఎదురువస్తూ –

"వచ్చావా అర్జునా ! నీ రాకకోసమే ఎదురుచూస్తున్నాను. నన్ను అవమానించి అపహాస్యం చేసిన కర్ణుని చంపి వచ్చావుగదూ ! ఆ శుభవార్తను వినిపించటానికే వచ్చివుంటావు ! "కర్ణుడు చచ్చాడు ! కర్ణుడు చచ్చాడు " అంటూ ఉన్మాదిలా అరిచాడు ధర్మజుడు.

ధర్మరాజు వింతప్రవర్తనకు కృష్ణార్జునులిద్దరూ తెల్లబోయారు.

" చెప్పు అర్జునా ! కర్ణుడు చచ్చిపోయాడా ? "

" లేదన్నయ్యా "

"నన్ను అవమానించి హేళనచేసిన కర్ణుని వదిలి ఎందుకు వచ్చావ్?"

" నిన్ను చూచివెళదామని వచ్చాను ! "

" ఏం చూచి వెళదామని వచ్చావు ? కర్ణదయాలబ్ధమైన ప్రాణాలతో ధర్మరాజు ఎలావున్నాడో చూచిపోదామని వచ్చావా ? అయ్యయ్యో ! ఆ కర్ణుడు నన్ను చంపినా బాగుండేది. ఈ మనోహింస వుండేదికాదు ! అభిమన్యు ఘటోత్కచులిద్దరూ వుంటే ఆ కర్ణుని ఇంతసమయం ప్రాణాలతోవుండనిచ్చేవారా ? అర్జునా కర్ణుని చంపుతాను కర్ణుని చంపుతాను అంటూ బీరాలు పలికావు ! ఏం చేశావు ? ఏం చేయగలిగావు? వాడిని చంపటం నీవల్లకాదు ! వాడు వీరుడు ! మహావీరుడు ! విరాటనగరంలోని ఆడతనం నీలోఇంకా మిగిలివుంది. నీ పరాక్రమమేమిటో తెలిసిపోయింది. నీ చేతిలోని గాండీవాన్ని కృష్ణునికివ్వు ! కృష్ణునిచేత ఆ కర్ణుని ఇపుడే చంపిస్తాను." ధర్మజుని మాటలకు తోకత్రొక్కిన త్రాచులా అయ్యాడు అర్జునుడు.

"నా గాండీవాన్ని అవమానిస్తావా!" అంటూ ధర్మజునిపై కత్తి దూశాడు.

"అర్జునా! ఏమిటీ అసంబద్ధ ఆవేశం " అంటూ పార్థుని చేయిపట్టుకొన్నాడు కృష్ణుడు.



"వాసుదేవా ! నన్ను వారించకు ! నా గాండీవ ధనస్సును నిందించిన వారిని ప్రాణాలతోవదలిపెట్టనని ప్రతిజ్ఞ చేశాను ! "

" నీవు ఎవరిపై కత్తి దూశావో తెలుసా ! "

" నా గాండీవాన్ని ఎవరు నిందించినా నాకు ఒకటే "

" అర్జునా ! పితృ సమానుడైన అన్నగారిని చంపుతావా ! నీ ప్రతిజ్ఞలు స్వజన వినాశనానికా ! ధర్మరాజు నిన్ను ఏ స్థితిలో నిందిచాడో ఆలోచించు! అవమానపు బాధలో ధర్మరాజు ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియటం లేదు ! ఈ స్థితిలో ఎవరున్నా అంతే ! " అంటూ అర్జునుని మందలించాడు కృష్ణుడు.

"వాసుదేవా! అర్జునుని వదలిపెట్టు ! శత్రువుల చేతిలో అవమానింపబడి బ్రతికే కన్నా స్వజనుల చేతిలో మరణించడమే మంచిది. అర్జునా ! ఎత్తిన కత్తి దించకు ! నన్ను చంపి నీ శబథం నిలబెట్టుకో !" అంటూ ధర్మజుడు దీనవదనుడయ్యాడు.

తన దూకుడుతనానికి అర్జునుడు సిగ్గుపడిపోయాడు. ప్రతిజ్ఞవిషయం ఎలావున్నా ధర్మస్వరూపుడైన అన్నగారిపై కత్తి దూసినందుకు సిగ్గుపడిపోయాడు. అసహాయకంగా కృష్ణునివంక చూస్తుండిపోయాడు. అపుడు కృష్ణుడు –

"అర్జునా ! ఆప్తులు , గౌరవనీయులు , దైవసమానులైన పెద్దవారి విషయంలో ప్రతిజ్ఞా విస్మరణకూడా ధర్మమే అవుతుంది. అంతే కాకుండా మరొక సూక్ష్మ మార్గం చెబుతాను విను ! అతిగా నిందించటం కూడా హత్యాసమానమే అవుతుంది. కాబట్టి ధర్మజుని నిందించి నీ ప్రతిజ్ఞను నిలబెట్టుకోవచ్చు ! " అంటూ ప్రత్యామ్నాయ మార్గం చెప్పాడు. కృష్ణుని తరుణోపాయంతో పార్థుడు ధర్మజుని నిందించటం ప్రారంభించాడు.

"యుధిష్టిరా ! కర్ణుని చేతిలో ఘోరావమానంపాలైన నీవు విచక్షణ మరచి అన్యాయంగా నన్ను నిందించావు ! అసలు ఈ సమస్త వినాశనానికి కారణం ఎవరు? నీవుకాదా! నీకున్న జూదవ్యసన కారణంగా నీ తమ్ములందరమూ పడరాని పాట్లు పడ్డాం ! అరణ్యవాసాలు చేశాం ! అజ్ఞాతవాసాలు చేశాం ! చివరకు అతినీచమైన దాస్యవృత్తి చేశాం ! నీవు వ్యసనపరుడివి! జూదరివి! అర్ధాంగితో సహా తమ్ములందరినీ పందెం ఒడ్డి పాచికలాడిన నిర్దయుడవు ! నీకున్న రాజ్యకాంక్ష ఫలితమే ఈనాటి ఈ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మహాకురుక్షేత్ర యుద్ధం ! క్షత్రియుడవై వుండికూడా సూతుని చేత పరాభవం పొందావు ! మహా వీరుడనైన నన్ను చేతగానివాడనని నిందిస్తున్నావు ! నా గాండీవ ధనుస్సును మరొకరికిమ్మని కారుకూతలుకూస్తున్నావు ! ఒకసారి నిజమాలోచించు. నీవల్లనేగదా నాకొడుకు అభిమన్యుడు పోయాడు ! నీవల్లనేగదా ఘటోత్కచుడు అంతరించాడు. నీమీద మా అందరికీవున్న గౌరవాన్ని ఆసరాచేసుకొని మమ్ముల నందరినీ బాధిస్తున్నావు ! నీలోని రాజ్యకాంక్షకు మమ్ములను బలిచేస్తున్నావు ! . . . . . " ధర్మరాజును అంతేసిమాటలు అనవలసి వచ్చినందులకు కన్నీరు కార్చుతూ బాధపడు తూనే అన్నేసి మాటలు అన్నాడు అర్జునుడు.

అర్జునుని మాటలు వాడిశూలాలై బాధించాయి ధర్మరాజును.

"కృష్ణా ! కారణంగానే అన్నాడో , కావలిసి అన్నాడోగాని అర్జునుడు ములుకుల్లాంటి మాటలన్నాడు. నేను అడవికి వెళ్ళి తపస్సు చేసుకొంటాను! భీమసేనునికి పట్టాభిషేకం చెయ్యండి ! అయ్యయ్యో ! నావల్లనేగదా అందరూ కష్టాలనుభవించారు ! ఈనాడు కూడా అనుభవిస్తున్నారు. నేను వెళ్ళిపోతాను! నాకు శెలవు ఇప్పించు వాసుదేవా !" అంటూ కన్నీళ్ళతో కృష్ణుని వేడుకొన్నాడు ధర్మరాజు.

వెంటనే అర్జునుడు ధర్మజుని కాళ్ళపైపడ్డాడు.

" అన్నయ్యా ! నా ప్రతిజ్ఞాపాలనార్థమై నిన్ను నిందించానేగాని ! కావాలని నేను నిన్ను నిందించలేదన్నయ్యా ! పాండుకుమారులు అన్నగారి మాటను జవదాటి ఎరుగరని లోకమంతా చెప్పుకోవటం నీకు తెలియనిదా! దేవుని ఆజ్ఞనైనా ధిక్కరించగలంగాని నీమాటను జవదాటటం నీ తమ్ములకు చేతకాదని నీవెరుగవా ! నిజంగా నీకు నామాటలు అంతటి బాధ కలిగించా యనుకొంటే నీ కళ్ళముందే నేను ఆత్మహత్యచేసుకొంటాను" అంటూ అర్జునుడు పిడిబాకు తీసుకొని పొడుచుకోబోయాడు.

గబాలున అర్జునుని చేయిపట్టుకొన్నాడు కృష్ణుడు.

" బావా ! అర్జునా ఏమిటిది ! నీకేమైనా మతితప్పిందా ! "

"కృష్ణా ! నన్ను చచ్చిపోనీ ! ఏనాడూ పన్నెత్తుమాట అని ఎరుగని నేను ఈనాడు అనరాని మాటలు అన్నాను. ధర్మజుని మనసు గాయపర చాను. నా పాపానికి ఇదే ప్రాయశ్చిత్తం ! "



"కృష్ణా! అర్జునుని శాంతింపచేయి " అంటూ కృష్ణునికి నమస్కరిం చాడు ధర్మజుడు.

"బాగుందయ్యా మీ అన్నదమ్ములవరస ! క్షణంలో ప్రమాదం ! క్షణంలో ప్రమోదం ! అర్జునా ! పరనింద హత్యాసమానమైనట్లుగానే ఆత్మస్తుతికూడా ఆత్మహత్యతో సమాన మైనదే ! కాబట్టి నీవు ఆత్మస్తుతితో అన్నను నిందించిన పాపాన్ని కడిగివేసుకో ! పార్థా ! ధర్మరాజు నిన్ను దూరం చేసుకొని జీవించగలడా ! భీమ నకుల సహదేవులు బ్రతికి వుండ గలరా ! కురుక్షేత్రయుద్ధానికి భయపడి అర్జునుడు ఆత్మహత్య చేసుకొన్నాడని లోకమంతా పరిహసింపరా ! నీవు ఆత్మ హత్య చేసుకోవటానికీ , ధర్మజుడు వనవాసం వెళ్ళటానికీ ఇదా సమయం ! " కృష్ణుడు మెత్తగా మందలించా డిద్దరిని.

" బావా ! నన్నిపుడేం చేయమంటావు ! " బేలగా అడిగాడు అర్జునుడు

" ఏముంది ! ఆత్మస్తుతి ఆత్మహత్యా సమానమని చెప్పానుగదా ! "

ఇక అర్జునుడు ఆత్మస్తుతి ప్రారంభించాడు.

"ధనుర్యుద్ధంలో పరమశివుని మెప్పించి పాశుపత మహాస్త్రం పొందిన వాడను నేను ! కుడిఎడమల బేధంలేకుండా రెండు చేతులతోనూ బాణాలు సంధించి గురి ముట్టించగల విలుకాడను నేను! ఈ పృథ్వీలో నన్ను మించిన విలువిద్యా విశారదుడు లేడుగాక లేడు! నేను గాండీవధారినై యుండగా దేవేంద్రుడు కూడా నాముందు నిలువలేడు! శౌర్య సాహసా ల్లోనూ సౌందర్య శృంగారాలలోనూ నాకు నేనే మిన్న " అంటూ ఆత్మస్తుతిని నిలిపి ధర్మజుని కాళ్ళమీద పడ్డాడు.

ధర్మరాజు అర్జునుని గ్రుచ్చి గ్రుచ్చి కౌగలించుకొన్నాడు.

కృష్ణుడు సంతృప్తిగా నిట్టూర్చాడు.

"అన్నయ్యా ! ఈరోజుతో కర్ణుని ఆయుర్దాయాన్ని ముగిస్తాను ! కర్ణుని చంపిన తరువాతనే మరలా నీముఖం చూస్తాను ! వాడిని చంపేవరకు నేను ధరించిన యుద్ధ కవచం విప్పను ! " ధర్మజుని కాళ్ళకు నమస్కరించాడు అర్జునుడు.

" అర్జునా ! మనకు వాసుదేవుడే దేవదేవుడు ! పరమాప్తుడైన శ్రీకృష్ణుడు మన అండనుండగా మనకు విజయం అనాయాసమే ! యోగీశ్వరుడైన

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కృష్ణునితో కలిసి నీవు ధనుర్ధారివైవుండగా వేయిమంది కర్ణులైనా నొచ్చిచావ వలసిందే ! వెళ్ళిరా ! వాడు చచ్చాడన్న వార్త వినేవరకు నేను మంచినీరు కూడా ముట్టను !" అన్నాడు ధర్మజుడు.

కృష్ణసమేతుడై కురుక్షేత్రానికెళ్ళిపోయాడు అర్జునుడు.

## దుశ్శాసన వధ

యుద్ధం చాలావేడిగా వాడిగావుంది.

కర్ణుని చంపేవరకు కవచం విప్పనని అర్జునుడు చేసిన ప్రతిజ్ఞ భీముని కి తెలిసింది. మితిమించిన ఉద్వేగంతో , మితిమీరిన శౌర్యంతో కురు సైన్యాన్ని కుళ్ళబొడుస్తున్నాడు.

దుర్యోధనుని గజబలాన్ని ధ్వంసంచేశాడు. ఎదురుగావచ్చిన శకునితో తలపడి ధనస్సును విరగగొట్టి మూర్ఛిల్లజేశాడు. దుర్యోధనుని సహాయంతో బ్రతికిపోయాడు శకుని. ఇదే సమయంలో అర్జునుడు దుర్యోధనుని తమ్ములు పదిమందిని చంపేశాడు. అదిచూచి సింహనాదం చేశాడు భీముడు.

MOHANPUBLICATIONS.COM

సరిగా అదే సమయానికి భీమునికి ఎదురొచ్చాడు దుశ్శాసనుడు.

భీముడు దుశ్శాసనుడ్ని చూస్తూనే జబ్బలు చరిచాడు.

నరాలు పొంగేట్లుగా ఘీంకరించాడు.

" ఒరేయ్ దుశ్శాసనా ! వచ్చావా ! రారా! సరైన సమయానికే వచ్చావ్. మృత్యుదేవత నిన్ను దగ్గరుండి నడిపించుకొని తీసుకొనివచ్చింది. ఈ రోజుతో నీ నూకలు చెల్లిపోయాయి." భీముని కవ్వింపుకి సరిగ్గానే స్పందించాడు దుశ్శాసనుడు.

"ఒరేయ్ వాగుబోతా పదమూడేండ్లు కడగండ్లు అనుభవించినా నీకు మదం తగ్గలేదు. విరాటరాజ్యంలో వంటలుచేసి వళ్ళుపెంచావ్ ! నీ బలుపును బూడిద చేస్తాను!"

అంటూ భీముని సవాలుకి ప్రతి సవాలు విసిరాడు.

భీమసేన దుశ్శాసనులు యుద్ధానికి దిగారు.

దుశ్శాసనుని రథ సారథిని చంపేశాడు భీముడు.

భీముని రథాశ్వాలను సారథిని చంపేశాడు దుశ్శాసనుడు.



భీముడు రథంనుండి క్రిందకు దూకి గదతీసుకొని పరుగునవెళ్ళి దుశ్శాసనుని రథాన్ని తల్లక్రిందులు చేశాడు. క్రిందబడిన దుశ్శాసనుని పిడిగుద్దులు గుద్దాడు. కొదమ సింహం లేడిపిల్లను పట్టుకొన్నట్లుగా ఒడిసి పట్టుకొన్నాడు.

"ఒరేయ్ దుష్టదుశ్శాసనా! ఆనాడు పరమ సాధ్వి పాంచాలిని వదిన గారన్న వరస మరచి జుట్టుపట్టి బరబరా ఈడ్చుకొంటూ నిండు కొలువుకు లాక్కొనివచ్చావు. గుర్తుందా! ఆ పరాభవానికి ప్రతిగా నేను నీకు ఇస్తున్న బహుమతి ఇదిగో" అంటూ పిడికిలి బిగించి బలంగా దుశ్శానుని ముఖం మీద గుద్దాడు. దుశ్శాసనుడు పళ్ళువిరిగి రక్తం క్రక్కాడు.

"ఒరి నీతిలేని నికృష్టుడా! కన్నతల్లిలాంటి ద్రౌపదిని వివస్త్రను చేయాలని ప్రయత్నించి చీరలు విప్పదీశావు! గుర్తుందా! మరచిపోతే గుర్తు తెచ్చుకో ! " అంటూ దుశ్శాసనుని రెండు కాళ్ళు పట్టుకొని గిరగిరా త్రిప్పి నేలకు విసిరాడు. లబోదిబోమన్నాడు దుశ్శాసనుడు.

దుశ్శాసనుని దురవస్తను బొమ్మల్లా చూస్తుండిపోయారు సైనికులు. ఆ సమయంలో భీమసేనుడు రాక్షసునిలా కన్పిస్తున్నాడు. దుశ్శాసనుని శరీరంలోని ఎముకలన్నీ విరిగిపోయాయి. ప్రాణభయంతో లేని శక్తినంతా కూడదీసుకొని అడవి పంది అరచినట్లుగా అరుస్తున్నాడు దుశ్శాసనుడు.

"ఒరేయ్! ఇంకా పెద్దగా అరువు! నీ తండ్రి దృతరాష్ట్రునికి వినబడే ట్లుగా అరువు! సమస్త కురుక్షేత్రానికి వినబడేట్లుగా అరువు!" అంటూ మోకాళ్ళతో పొడుస్తూ మర్మ స్థానంలో తన్నాడు. విలవిలలాడి పోయాడు దుశ్శాసనుడు.

కురుపాండవ సైనికులు దుశ్శాసనుని దురవస్థను చూస్తుండి పోయారు. దుశ్శాసనుని దురదృష్టమేమోకాని ఒక్కకురువీరుడూ ఆ సమ యంలో అక్కడలేడు.

"సమస్త వీరులారా ! వినండి ! పదమూడేండ్లనాడు నిండు కౌరవ సభలో ప్రతిజ్ఞ చేశాను! ద్రౌపదీదేవి కురులుబట్టిలాగి వలువలూడ్చ ప్రయత్నించిన వీడి గుండెలు చీల్చి రక్తం త్రాగుతానని చెప్పిన నాటిప్రతిజ్ఞ నేడు తీర్చుకోబోతున్నాను. అహో ! వీరులారా ! సైనికులారా ! చూడండి ఈ దుశ్శాసనుని గుండెలు చీలుస్తున్నాను ! " అంటూ దుశ్శాసనుని గుండెల మీద కూర్చొని గదతో పొడిచి గుండె చీల్చి దోసిలితో రక్తంపట్టి నోట్లోపోసు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కొన్నాడు. ఆ దారుణ దృశ్యాన్ని చూస్తున్న కురుపాండవ సైనికులు 'శివ శివా' అంటూ కళ్ళుమూసుకొన్నారు.

భీమసేనుడు దుశ్శాసన రక్తాన్ని ముఖంనిండా రాసుకొన్నాడు. వంటి నిండా పూసుకొన్నాడు. మహారాక్షసుడిలా కనిపిస్తున్న భీమునిచూచి భయ పడ్డారు సైనికులు. తమ్ముని మరణవార్త వింటూనే పరుగుపరుగున బయలుదేరాడు దుర్యోధనుడు. మిగిలిన దుర్యోధనుని తమ్ములందరూ భీమునిమీదకు పరుగెత్తుకొంటూ వస్తుండగా అల్లంత దూరాననుండి చూచిన కృష్ణుడు అర్జునుని ఉసిగొల్పాడు. పదిమంది దుర్యోధనుని తమ్ములు నేలకొరిగారు.

భీమసేనుడు దుశ్శాసనుని రక్తాన్ని చేతులనిండా పూసుకొని ద్రౌపదీ శిబిరంవైపు వెళ్ళాడు.

భీమసేనుని సహాయంగా వచ్చిన అర్జునునితో కర్ణుని కొడుకు వృషకేతు ఎదురునిలిచాడు. వృషకేతుతో యుద్ధం చేస్తున్నంతసేపు అర్జునునికి అభిమన్యుడే గుర్తుకొస్తున్నాడు. కర్ణుని కొడుకు ధనుర్విద్యా నైపుణ్యానికి అర్జునుడు ఆశ్చర్యపోతున్నాడు.

ఒక్కొకసారి " భళావృషకేతూ " అంటూ కర్ణుని కొడుకుని తనకు తెలియకుండానే పొగిడాడు.

అర్జునుని నిర్లిప్తతను అదనుగా తీసుకొని రెచ్చిపోయాడు వృషకేతు. 'వీడిని ఇక ఉపేక్షించకూడదు' అనుకొంటూ వృషకేతుని రెండుచేతులనూ బాణాలతో నరికి మరొకబాణంతో తలనరికివేశాడు.

కన్నకొడుకు మరణాన్ని కళ్ళారా చూశాడు కర్ణుడు.

"శల్యరాజా ! మనరథాన్ని అర్జునుని కెదురుగా నడుపు!" అని కర్ణుడు అంటుండగానే వెక్కిరింపుగా నవ్వాతూ శల్యుడు "అలాగే కర్ణా! నీ పౌరుష మేమిటో చూపించు " అంటూ రథాన్ని ముందుకు నడిపాడు.

ఇదిలా వుండగా -

అశ్వత్థామ తనరథాన్ని నడుపుకొంటూ దుర్యోధనుని దగ్గరకొచ్చి తన రథందిగి దుర్యోధనుని రథమెక్కాడు. గురుపుత్రుని రాకకు కారణంతెలియని దుర్యోధనుడు

" అశ్వత్థామా ! ఏమిటి ఇలా వచ్చావు ! " అంటూ ప్రశ్నించాడు.



" నీతో మాట్లాడాలని వచ్చాను దుర్యోధనా ! "

" ఏమిటది ! ఆచార్య పుత్రా ! "

" నేను నీ శ్రేయోభిలాషినని నీకు నమ్మకమేకదా ! "

" నిస్సంశయంగా నీవు నా శ్రేయోభిలాషివే ! "

" రారాజా ! కురుక్షేత్ర యుద్ధం ప్రారంభంజరిగి నేటికి పదిహేడు రోజులు కావస్తున్నది. మన పదకొండు అక్షౌహిణీ సేనలో మూడువంతులకు పైగా మరణం పాలైపోయింది. మన పక్షపు మహావీరులెందరో మనకు దూరమయ్యారు. విజయం మన కనుచూపుమేరలో మనకు కనబడటంలేదు. దుర్యోధనా ! నీవు ఇప్పుడికైనా మనసు మార్చుకొంటే ఈ మారణహోమం ఆపవచ్చు ! ధృతరాష్ట్రులవారు చెబితే పాండవులు అస్త్రాలువదలి యుద్ధం ఆపేస్తారు. వాళ్ళు అడిగిన ఐదు ఊళ్ళను వారికిచ్చి నీ రాజ్యాన్ని నీవు పరిపాలించుకో ! ఇంకా మరణశయ్యమీదవున్న భీష్ములవారుకూడా యుద్ధం నిలిచిపోయిందని తెలిస్తే ఎంతో సంతోషిస్తారు. ఈ యుద్ధాన్ని విరమించి నీ మిత్రుడు కర్ణుని రక్షించుకో ! మిగిలివున్న సైనికులందరికీ ప్రాణప్రదానం చెయ్యి ! రారాజా ! ఒక్కసారి మనసైనికుల ముఖాలను చూడు. వాళ్ళ ముఖాల్లో ప్రాణభయం ఎలా కనిపిస్తున్నదో చూచావా ! నీవొకసారి నిష్పక్షపాతంగా ఆలోచించిచూడు."

దుర్యోధనుడు అశ్వత్థామ మాటలను విన్నంతసేపూ శ్రద్ధగానే విన్నాడు. అశ్వత్థామ కళ్ళలోకి సూటిగా చూస్తూ అతని భుజంపై చెయ్యి వేసి -

"గురుపుత్రా ! ఇంత బేలవైపోయావేమిటి ? అపరరుద్రుడవైన నీవు ఈ విధంగా శాంతి మంత్రాలు చెబుతున్నావేమిటయ్యా ! నిజమే ! మహావీరు లైన భీష్మ ద్రోణాదులుమనకు దూరమయ్యారు. పాండవులు క్షత్రియోచితంగా కాకుండా కుటిల తంత్రాలతో భీష్మద్రోణులను మట్టుపెట్టారు ! ఇది తలచు కొంటుంటే నీ రక్తంఉడికి వేడెక్కటంలేదా ! ఆ భీమసేనపశువు దుశ్శాసనుని ఎంతఘోరాతిఘోరంగా చంపాడో చూచావుగదా ! నాతమ్ముని గుండె చీల్చి రక్తంత్రాగాడు ! ఛీ ఛీ !! మానవుడు చేయ వలసిన పనేనా ఇది ! అశ్వత్థామా! నీవు చెప్పినట్లుగా నేను ఈ యుద్ధాన్ని విరమిస్తే దుర్యోధనుడు ప్రాణభయంతో సంధికొచ్చాడని పాండవులు నవ్విపోరా ! సమస్త రాజలోకం నన్ను పిరికి పందగా అవహేళన చేయదా! అంతేకాదు నామీద ప్రేమతో

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



నాకు సహకరించటానికి వచ్చిన ఎందరో రాజులు నేలరాలిపోయారు. నా తమ్ములు నా పుత్రులుకూడా నన్ను విడచివెళ్ళిపోయారు.”

దుర్యోధనుడు బాధగా నిట్టూర్పు విడచి ఒక్క క్షణం ఆగిపోయాడు.

“మిత్రమా అశ్వత్థామా ! నీవు నాకు కేవలం గురుపుత్రుడవేకాదు ! సోదర సమానుడవుకూడా ! చివరిగా నీకొక మాటచెబుతాను స్థిరబుద్ధితో విను ! నాకిపుడు కావలిసింది ఆత్మరక్షణకాదు; ఆత్మాభిమానం! అభిమాన ధనుడన్న బిరుదుతో ఇంత కాలం బ్రతికాను. మానహీనుడిగా మనలేను అశ్వత్థామా ! నన్ను క్షమించు ! ”

“నీ చివరి అభిప్రాయం ఇదేనా దుర్యోధనా ! ”

“ఔను ! ప్రచండసూర్యసమానుడైన కర్ణుడు , అపర రుద్రుడవైన నీవు, గదా వీరుడనైన నేను, కృతవర్మ, కృపాచార్య, శల్యాది మహావీరు లుండగా పాండవులను విజయలక్ష్మి వరించటంకల్ల ! ” తేల్చి చెప్పేశాడు దుర్యోధనుడు.

ఇంతజరిగిపోయినా దుర్యోధనుడు ధైర్యాన్ని వీడలేదని గ్రహించాడు అశ్వత్థామ. ‘జరుగనున్నది జరుగక మానదు అనుకొంటూ తనరథమెక్కి ముందుకు సాగిపోయాడు.

శల్యుడు కర్ణరథాన్ని ముందుకు నడుపుతూనే “కర్ణా ! నిజంగా రథాన్ని అర్జునుని వద్దకు నడపమంటావా! మరలా అక్కడకు వెళ్లిన తరువాత కృష్ణార్జునులను చూచి భయపడి రథాన్ని వెనక్కు మరలించమంటే నావల్ల కాదుసుమా ! ” అన్నాడు.

“శల్యరాజా ! నా రథసారథ్యానికి అంగీకరించేటపుడు నీవు విధించిన షరతులకు తలవంచి మౌనంవహించక నాకు తప్పటంలేదు ! పాండవులకు నీవు మేనమామవని తెలిసికూడా నిన్నే సారథ్యానికి ఎందుకు ఎంచుకొన్నానో తెలుసా నీవు ధర్మం తెలిసిన వీరుడవని నమ్మానుగనుక ! శల్యరాజా! దయచేసి నీ కొంకు మాటలు కట్టిపెట్టి నాకు విజయలక్ష్మిని వరించిపెట్టు! పద ! ” అంటూ విజయ ధనువును అందుకొన్నాడు.

“సరేకర్ణా ! ‘బుద్ధిఃకర్మానుసారిణి’ నీ ఇష్టంవచ్చినట్లుగానే నడిపిస్తాను!” అంటూ గుర్రాలను అదిలించాడు శల్యుడు.

సూర్య తేజస్సుతో ఎరుపెక్కిన కళ్ళతో, రణోత్సాహంతో, నిప్పుల బంతిలావున్న కర్ణుని తేరిపార చూచాడు అర్జునుడు. చేతిలోవున్న గాండీవం



అప్రయత్నంగా కాసింత క్రిందికి జారింది. కర్ణునిలో తన అన్న ధర్మరాజు రూపం తళుక్కున మెరిసి చటుక్కున మాయమైంది. చకిత మనస్కుడై కృష్ణునితో అర్జునుడు –

“ బావా కృష్ణా ! చూచావా కర్ణుని ! ”

“ చూస్తున్నాను పార్థా ! ఈరోజే కర్ణునికి చివరిరోజు ! ”

“ కృష్ణా ! ఒకవేళ ఈ యుద్ధంలో నాకే చివరిరోజైతే ! ”

“ అసంభవం ”

“ అసంభవమే అనుకో ! ఒకవేళ నేనే . . . . . . . . ”

“ఏమిటి అర్జునా ఈ మాటలు ! నీవు అడుగుతున్నావు కాబట్టి చెబుతున్నాను విను. నీకు జరుగరానిది జరిగితే ఆయుధాన్ని పట్టనని ప్రమాణం చేసిన నేను మాట తప్పియైనా సుదర్శన చక్రంతో ఈ కర్ణాది కురువీరులందరినీ హతమార్చి ధర్మరాజుకు రాజ్యాభిషేకం చేస్తాను.” కఠినంగా అన్నాడు కృష్ణుడు.

“మాధవా ! ” అంటూ శిరస్సువంచి నమస్కరించాడు అర్జునుడు.

“దేవాదిదేవా! వాసుదేవా ! నీవు నాచెంతనుండగా ఈ కర్ణులు ఎన్నివేల మంది ఎదురునిలిచినా పోరాడి గెలుస్తాను. ఆశీర్వదించు. ”

“ విజయోస్తు ” అన్నాడు కృష్ణుడు.

కర్ణార్జునుల యుద్ధం ప్రారంభమయింది.

అర్జునుడు ఆగ్నేయాస్త్రాన్ని కర్ణుని మీదకు విడిచాడు.

కర్ణుడు వారుణాస్త్రంతో ఆగ్నేయాస్త్రాన్ని నిర్వీర్యం చేశాడు.

అర్జునుడు మేఘాస్త్రం వేశాడు.

కర్ణుడు వాయువ్యాస్త్రంతో మేఘాస్త్రాన్ని పనికిరాకుండా చేశాడు.

నారాయణాస్త్రం సంధించి విసిరాడు అర్జునుడు .

నారాయణాస్త్రాన్ని నారాయణాస్త్రంతోనే శాంతింపచేశాడు కర్ణుడు.

కురుపాండవ సైనికులు యుద్ధం మరచి కర్ణార్జునుల యుద్ధాన్ని చూస్తున్నారు. ఇద్దరూ దివ్యాస్త్రాలతోనే యుద్ధం చేస్తున్నారు.

ఒకరి అస్త్రాలను మరొకరు నిర్వీర్యం చేస్తున్నారు.

కర్ణార్జునులిద్దరిలో ఎవరుమిన్న ఎవరుచిన్న తెలియకుండావుంది.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కర్ణుడు నాగాస్త్రాన్ని తీసి నమస్కరించి అర్జునుని గుండెలకు గురి పెట్టాడు. తక్షకుని కొడుకైన అశ్వసేనుడనే నాగరాజు ఖాండవదహన సమయంలో అగ్నిభుగల నుండి ప్రాణరక్షణకోసం పారిపోతుండగా తోకభాగం మంటలలో కాలిపోయింది. సగం దేహంతోనే ప్రాణాలను రక్షించుకొని ఖాండవదహనానికి కారకుడైన అర్జునుని మీది పగతో కర్ణుని ఆశ్రయించి సమయంకోసం వేచివున్న కాలకూట విషసర్పమే నాగాస్త్రం. కర్ణుడు నాగాస్త్రాన్ని బయటకు తీస్తుండగానే విషాగ్నులను క్రక్కుతూ వుండటం చూచి బెదిరిపోయాడు శల్యుడు.

"కర్ణా! మహాకర్కోటక విషజ్వాలలను క్రక్కుతున్న ఈ అస్త్రం ఏమిటి?"

"నాగాస్త్రం శల్యరాజా! ఈ మహాస్త్రంతో అర్జునుడు నేలకొరిగిపోతాడు చూడు."

శల్యుడు కర్ణునిగురివంకా అర్జుననిగుండెవంకా పలుమార్లుచూచి "కర్ణా! నీగురిసరిగాలేదు ! మరుసంధానం చేయి ! " అన్నాడు

ఒకసారి వింటికి సంధించిన బాణాన్ని ఇంకొకసారి సంధించనని కర్ణుడు చేసిన ప్రతిజ్ఞ శల్యునికి తెలుసు. ఆడి తప్పని అసమాన్యుడనీ తెలుసు. ప్రాణసమానమైన కవచకుండలాలనే దానంచేసిన దానశీలుడనీ తెలుసు. కానీ కర్ణుని ఏకాగ్రతను భంగంచేయటమే శల్యుని ఉద్దేశ్యం. నాగాస్త్రాన్ని ప్రయోగించటానికి కర్ణుడు ఎంతగా ఉత్సాహపడుతున్నాడో నాగాస్త్రంకూడా అంతకుమించి అర్జునుని వధించటానికి అంత ఉత్సాహపడుతూవుంది. కర్ణుని గురి తప్పకుంటే ఈ అస్త్రం అర్జునునికి అపాయమే!

కర్ణుడు సంధించిన మహాస్త్రాన్ని గుర్తించాడు కృష్ణుడు.

కర్ణుని గురినికూడా గుర్తించాడు.

నాగాస్త్రాన్ని అర్జునుని కంఠానికి గురిచూచివదిలాడు కర్ణుడు.

అంతే !

కృష్ణుడు తనరథాన్ని క్రిందకు త్రొక్కాడు. గుర్రాలు మోకాళ్ళపై నిలబడ్డాయి. కర్ణుడు వదిలిన నాగాస్త్రం అర్జునుని కిరీటాన్ని పడగొట్టింది. అర్జునునికి ప్రాణాపాయం తప్పింది. కానీ దేవేంద్రప్రసాదితమైన తన కిరీటం ఎగిరిపోవటంతో ఖిన్నుడైపోయాడు అర్జునుడు.

దేవతల ప్రభువైన దేవేంద్రునికి పరమశివుడు మహిమాన్వితమైన కిరీటాన్ని ప్రసాదించాడు. అర్జునుడు ఇంద్రుని ఆహ్వానంతో అమరలోకం



వెళ్ళినపుడు దేవేంద్రుడు అర్జునునికి ఆ దివ్య కిరీటాన్ని బహూకరించాడు. అమరకిరీటాన్ని ధరించిన కారణంగా అర్జునునికి 'కిరీటి ' అన్న కీర్తి ఏర్పడింది. ఆ మహిమాన్విత కిరీటం నాగాస్త్రంధాటికి నేలపాలైంది. కృష్ణుని సమయస్ఫూర్తివల్ల పార్థుని ప్రాణాపాయం తప్పింది.

గురితప్పిన నాగాస్త్రం తిరిగి కర్ణునివద్దకు వచ్చింది. విచారవదనంతో వున్న కర్ణునితో "మహావీరా ! మరలా మరొక్కసారి నన్ను ప్రయోగించు. ఈ అర్జునుడు ముల్లోకాలలో ఎక్కడదాగివున్నా హతం చేస్తాను. దయచేసి మళ్ళీ ప్రయోగించు నన్ను" అంటూ నాగాస్త్ర రూపంలోవున్న తక్షకపుత్రుడైన అశ్వసేనుడు కర్ణుని బ్రతిమలాడాడు.

"నాగాస్త్ర రూపంలోవున్న నాగరాజా ! ప్రతీకార సాధనకోసం నన్ను నమ్మి నీవు ఇంతకాలం నాతోవుండిపోయావు ! నీ ఉపకారాన్ని నేను సద్వినియోగం చేసుకోలేక పోతున్నాను. మహాత్మా ! నన్ను మన్నించు. "

" కర్ణా ! మరలా నన్ను ప్రయోగించు ! అర్జునుని తప్పక చంపుతాను!"

"క్షమించు మహాత్మా ! నాకు ఆ అవకాశం లేదు. ఒకసారి సంధించిన బాణాన్ని మరొకసారి సంధించనని నాతల్లికి మాట ఇచ్చాను. ఆడిన మాట తప్పలేను !"

" ధర్మాధర్మాలకు ఇది సమయం కాదు ! విజయమే నీ లక్ష్యం"

" కాదు! నావల్లకాదు! ఆడిన మాట తప్పలేను ! నన్ను క్షమించు!"

నాగాస్త్ర రూపంలోవున్న తక్షకుని కొడుకు ఎంతగా బ్రతిమిలాడినా కర్ణుడు తల్లి కుంతీదేవికిచ్చిన మాటకోసం మరుసంధానం చేయలేక పోయాడు. రణరంగంలో ధర్మపాలన అనావశ్యకమైనా , ఆడినమాటకోసం నాగాస్త్రాన్ని అంగీకరించలేకపోయాడు.

కర్ణార్జునుల యుద్ధం మరలా ప్రారంభం అయింది.

ఎవరికెవరూ తీసిపోకుండా యుద్ధం చేస్తున్నారు.

మహాస్త్రాల ఘోషకు దిక్కులు పిక్కటిల్లిపోతున్నాయి.

సముద్రాలు కల్లోలమై అలలు ఆకాశమంత ఎత్తు ఎగురుతున్నాయి.

కులపర్వతాలు కంపించిపోతున్నాయి.

భూమి దద్దరిల్లుతున్నది.

ఆకాశమార్గాన అమరులందరూ ఉద్వేగంతో చూస్తున్నారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



జయమెవరికో, పరాజయమెవరికో తెలియకుండావుంది.

సరిగ్గా ఈ సమయంలోనే –

కర్ణుని రథచక్రం భూమిలోనికి దిగబడిపోయింది.

స్థాణువైపోయాడు కర్ణుడు ! ఒక్కఉదుటున క్రిందకు దూకాడు. రథ చక్రం ఎత్తబోయాడు. కర్ణుని ప్రయత్నం ఫలించటంలేదు. నిముష నిముషానికీ రథ చక్రం భూమిలోనికి దిగిపోతూవుంది. సహాయంకోసం శల్యుని అర్థించాడు. "అంగరాజా ! నేను ముందుగానే చెప్పాను. సారథ్యం తప్ప సేవకకార్యాలు చేయనని ! రథ చక్రంఎత్తటం నాపనికాదు. నా పని పూర్తయింది. నేను వెళుతున్నాను ! " అంటూ శల్యుడు.

కరుణాహీనుడై కర్ణుని ఒంటరిగా వదలి వెళ్లిపోయాడు.

సారథికూడా లేని ఒంటరివాడయ్యాడు కర్ణుడు.

ఎంతగా గుర్తుకు తెచ్చుకొన్నా బ్రహ్మాస్త్రం గుర్తుకురావటంలేదు కర్ణునికి!

MOHANPUBLICATIONS.COM

మనిషికి ఎంతశక్తివున్నా, ఎంతటి తెలివితేటలున్నా, ఎన్నెన్ని సిరి సంపదలున్నా, దైవం తోడులేకుంటే నిరుపయోగమే కదా ! కర్ణుని ఇప్పటి స్థితికూడా అలాగేవుంది. కర్ణుని దీనస్థితిని చూచి ఆకాశంలోని అమరగణం కన్నీరు కార్చింది.

రథచక్రాన్ని పైకెత్తుతూనే, గుర్రాలను అదిలిస్తూనే, అర్జునునితో యుద్ధం చేస్తున్నాడు కర్ణుడు. అంతటి దైన్య స్థితిలోనూ గుండెధైర్యాన్ని వదలని కర్ణుని చూచి చలించాడు కృష్ణుడు. ఎంత ప్రయత్నించినా రథచక్రం పైకి లేవకపోవటం చూచి అర్జునునితో కర్ణుడు ఇలా అన్నాడు.

"మహావీరా ! అర్జునా ! నా రథాన్ని పైకి ఎత్తేవరకు కాస్త సమయం ఇవ్వు ! యుద్ధ ధర్మం తెలిసిన వీరుడవుగదా ! విరథుడైన వీరునితో యుద్ధం చేయటం ధర్మంకాదు ! రథంమీద మీరున్నారు ! నేలమీద నేనున్నాను ! ఇది ధర్మ యుద్ధంకాదు"

కర్ణుని అభ్యర్థనకు అలవోకగా నవ్వాడు కృష్ణుడు.

"కర్ణా! ధర్మాధర్మాలు నీకిపుడు గుర్తుకు వచ్చాయా ! నీవూ, నీ రారాజు చేరి పాండవులకు ఎన్నెన్ని అన్యాయాలు చేశారు ! ఎన్నెన్ని దురాగతాలు చేశారు! కర్ణా! కూటికోసం దుర్యోధనుని కొంప చేరావు. తెలిసి తెలిసీ



అధర్మానితో చేతులు కలిపావు. నీవల్లనే . . . .కేవలం నీవల్లనే ఈ కురుక్షేత్రయుద్ధం జరుగుతూవుంది తెలుసా ! నీ అండచూచుకొనే దుర్యోధనుడు ఈ యుద్ధానికి సిద్ధపడ్డాడు. ఈ మహాయుద్ధ కారణమేదైనా కారకుడవు మాత్రంనీవే ! నీలోని మంచి తనం దుర్యోధనుని స్నేహంతో మలినమైపోయింది. తప్పు చేసినవాడికన్నా చేయించినవాడే ప్రథమ శిక్షార్హుడు. మంచిని అసమర్థతగా నీతిమార్గం పనికిరానిదిగా సత్యాచరణ విలువలేనిదిగా క్షమాగుణం చేతగానిదిగా ఏనాడూ ఎవరూ పరిగణించకూడదు. అంగరాజా! అమృతం విషానితో కలిస్తే ఏమవుతుంది! విషంగానే మారుతుందికదా ! ఈ నాటి నీ పరిస్థితి కూడా అంతే ! రాక్షసత్వం ధర్మం పైకెక్కి స్వారి చేస్తుంటే కుటిల నీతితో కూలద్రోయటం తప్పుకాదు. పరీక్షకంటే ఫలితమే ముఖ్యం !" అవమానంతో తలదించుకొన్నాడు కర్ణుడు.

చేసిన తప్పులకన్నా చేయని తప్పులకు భాధ్యత వహించాల్సివచ్చింది. క్రుంగి పోయాడు కర్ణుడు.

ఒక మహావీరుడు – ఆడి తప్పనివాడు – పలికిబొంకనివాడు – దానయోగి – ధైర్యశాలి – కార్యదీక్షుడు – అంకిత మనస్కుడు దీనంగా దిక్కులేనివాడై భూత భవిష్యత్ వర్తమాన కాలాలతో పోరాడుతున్న కర్ణుని చూచి అర్జునుని హృదయం బరువెక్కింది.

గాండీవాన్ని పక్కనపెట్టి గాఢాలోచనలో మునిగిపోయాడు.

అంతటి విషాదస్థితిలోనూ రథచక్రాన్ని పైకెత్తే ప్రయత్నం విరమించుకోలేదు కర్ణుడు. ఎత్తుతున్నకొద్దీ క్రిందికి దిగిపోతున్నది రథం.

కర్ణవధకు అదే సుసమయమని భావించాడు కృష్ణుడు.

"అర్జునా ! కర్ణుని కడతేర్చటానికి ఇదే సమయం ! దివ్యాస్త్రాన్ని సంధించు ! "

తటపటాయించాడు అర్జునుడు.

"పార్థా ! అధర్మమని ఆలోచించకు ! ఆ రథాన్ని కర్ణుడు పైకెత్తితే వాడిని యముడు కూడా ఏమీ చేయలేడు! కలసివచ్చిన సమయాన్ని కాలదన్నుకొంటే విధికూడా నీకు సహకరించదు ! బాణాన్ని సంధించు !" అంటూ తొందర చేశాడు కృష్ణుడు. ఎందుకోగాని కర్ణునితో అధర్మ యుద్ధానికి దిగలేక పోయాడు పార్థుడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కృష్ణుడు అర్జునునివంక కోపంగా ఒక్క చూపుచూచాడు.

అక్షయ తూణీరంనుండి ఒక సునిశిత బాణంతీసి అర్జునుడు " నేను పరమ శివుని మెప్పించి పాశుపతం పొందినమాట నిజమైతే, ధర్మ రక్షణకోసమే, ఈయుద్ధం చేస్తున్నవాడనైతే, నారాయణ స్వరూపుడైన వాసు దేవుని ప్రియ మిత్రుడనైతే,ఈ దివ్యాస్త్రం కర్ణుని వధించుగాక " అంటూ బాణంవదిలాడు అర్జునుడు.

అర్జునుడు సంధించివదిలిన దివ్యాస్త్రం ప్రచండ పౌరుషంగా దూసు కొనివెళ్ళి కర్ణుని గుండెలను చీల్చివేసింది. పెను తుఫానుకి నేలకొరిగిన మహావృక్షంలా కర్ణుడు నేలకొరిగాడు.

కర్ణుని శరీరమంతా రక్తంతో తడిసిపోయింది.

చంద్ర నిప్పులలో కరుగుతున్న బంగారంలా కనిపిస్తున్నాడు కర్ణుడు. పశ్చిమాద్రికి వెళుతున్న సూర్యభగవానుడు కర్ణుని దుస్థితి చూచి మరింత ఎర్రగా అయ్యాడు. కర్ణుని శరీరంనుండి ఒక దివ్యజ్యోతి పైకిలేచి సూర్యునిలో కలసిపోయింది. కుడిచేతికి దానకంకణాన్ని , ఎడమ చేతికి వీరకంకణాన్ని ధరించి దానవీర కర్ణుడని దేశదేశాల ప్రశంసలు పొందిన మహామనీషి అనంతలోకాలకు తరలిపోయాడు.

ఎందరో కలసి కర్ణునిమరణానికి కారకులయ్యారు.

తల్లి కుంతీదేవి - భూదేవి - భార్గవ రాముడు - దేవేంద్రుడు - కృష్ణుడు-అర్జునుడు-శల్యుడు ఈ ఏడుగురూ కర్ణుని మరణానికి కారకు లయ్యారు. ఆనాటి కులవ్యవస్థకు ఎదురునిలిచి మైత్రీబంధానికి మారు పేరుగా మిగిలిపోయాడు.

కర్ణమరణంతో ఆనాటి యుద్ధం ఆగి పోయింది.

పాండవ వీరులందరూ జయజయధ్వానాలతో శిబిరాలకు వెళుతుంటే, కురు వీరులు దైన్యంతో దిగాలుగా శిబిరాలకు చేరుకొన్నారు.

దుర్యోధనుని దుఃఖానికి అంతులేదు. పసిపిల్లవానిలా వెక్కివెక్కి ఏడ్చాడు. శల్యుని కౌగలించుకొని "మామా! నాకర్ణుడెక్కడ? నామిత్రు డెక్కడ? నాప్రాణమెక్కడ" అంటూ పిచ్చివాడై భోరుభోరున విలపించాడు దుర్యో ధనుడు.

అందరూ దుర్యోధనుని ఎంతగానో అనునయించారు.



కౌరవ శిబిరాలన్నీ శోకసాగరంలో మునిగిపోయాయి.

పాండవ శిబిరాల్లో విజయవేడుకలు వినిపిస్తున్నాయి.

కృష్ణార్జునులు కురుక్షేత్రంనుండి నేరుగా ధర్మరాజు శిబిరానికి వెళ్ళారు. విజయ దర్పంతో వస్తున్న అర్జునునికి ఎదురుగా వెళ్ళి కౌగలించుకొన్నాడు ధర్మరాజు. భీమసేనుడు మీసాలు త్రిప్పాడు. నకుల సహదేవులు ఆరాధనగా చూచారు. ద్రౌపదీదేవి స్వయంగా తన చేతులతో అర్జునుని ప్రతిజ్ఞాకవచాన్ని విప్పింది.

పాండవులందరూ కృష్ణునికి అభిముఖంగా నిలచి "వాసుదేవా ఈ విజయం మాది కాదు ! నీది ! నీ కరుణాకటాక్షాలు సదా మాపై వుండేట్లు ఆశీర్వదించు." అంటూ చేతులెత్తి నమస్కరించారు.

కురుక్షేత్ర యుద్ధవివరాలన్నీ వ్యాసమహర్షి వరబలంతో సంజయుడు ధృతరాష్ట్రునికి ఎప్పటి విషయాన్ని అపుడు తెలియపరుస్తూవున్నాడు. కర్ణుని మరణవార్తవిని ధృతరాష్ట్రుడు తన స్వంతకొడుకే మరణించినంతగా గుండెలు కొట్టుకొంటూ ఏడ్చాడు. అప్పటికి దుర్యోధనుడు తప్ప మిగిలిన ధృతరాష్ట్ర పుత్రులందరూ యుద్ధరంగంలో మరణించారు. అందరి మరణంకన్నా కర్ణుని మరణమే ధృతరాష్ట్రుని క్రుంగదీసింది. ఏ మూలనో మిణుకు మిణుకు మంటున్న ఆశాదీపంకూడా ఆరిపోయింది.

# శల్య పర్వం

అది సరిగ్గా రాత్రి సమయం.

కౌరవ శిబిరాలలో అందరూ మేల్కొనేవున్నారు.

కర్ణుని మరణం అందరినీ అంతగా కలచివేసింది.

దుర్యోధనుడు ఆరుబయట నిల్చుని భవిష్య మార్గాన్నిగురించి ఆలో చిస్తున్నాడు. కర్ణుని తలచుకొంటూ కన్నీరు వత్తుకొంటున్నాడు. ప్రతి విషయా నికీ ప్రతి సమస్యకూ కర్ణ దుశ్శాసన శకునీ త్రయంతో సమావేశమై చర్చించే తాను ఇపుడు ఒంటరివాడై ఆలోచిస్తున్నాడు.

కృపాచార్యుడు తన గుడారంనుండే దుర్యోధనుని చూచాడు. ' అయ్యో! ఈ దుర్యోధనునికెంత దుర్గతి పట్టింది.' అనుకొంటూ శిబిరంనుండి బయటకు వచ్చి దుర్యోధనుని సమీపించాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" దుర్యోధనా ! ఏమిటీ విచారం ? వెళ్ళి విశ్రాంతి తీసుకో ! "

" గురువర్యా ! నిద్రరావటంలేదు ! మాటిమాటికీ కర్ణుడు గుర్తుకొస్తున్నాడు ! "

" దేవాదిదేవతలకైనా తలరాతనెదిరించటం అసాధ్యం "

"గురుదేవా! నేనెవరినైతే నమ్ముకొని ఈ యుద్ధానికి దిగానో వారందరూ నన్ను విడచి ఒంటరిని చేసి వెళ్ళిపోయారు." దుర్యోధనుని గొంతు గాద్గదికమయింది.

కొద్ది క్షణాలు అలా కదలిపోయాయి

"దుర్యోధనా ! నా చిన్నతనంనుండి కురుమందిరంలోనే పెరిగాను. వయస్సులో నీకు తండ్రి సమానుడ్ని. నీకు అక్షరాలు నేర్పిన గురువుని. ఆ చనువుతోనే నీకొక మాట చెప్పదలచాను. చెప్పమంటావా ? "

" ఈ స్థితిలో మీకన్నా నాకు హితులెవ్వరున్నారు గురుదేవా ! "

"దుర్యోధనా ! భీష్మ ద్రోణులుపోయినా, కర్ణుని పరాక్రమం నమ్ముకొని యుద్ధంచేశాం. కర్ణుడుకూడా పోయిన తరువాత నా ఆశలు సన్నగిల్లిపోయాయి. ఈ స్థితిలో మనముందున్నది ఒక్కటే మార్గం ! ఇప్పటికైనా పాండవులతో సంధి చేసుకోవయ్యా ! ధర్మరాజుతో నేను మాట్లాడుతాను. పగలూ పౌరుషాలు మరచి అందరూ కలసి బ్రతుక వచ్చు ! వాళ్ళ రాజ్యాన్ని వారికిచ్చి నీ రాజ్యాన్ని నీవు పాలించు ! "

కృపాచార్యుని మాటలకు విషాదంగా నవ్వాడు దుర్యోధనుడు.

"ఆచార్యవర్యా ! నామీది అభిమానంతో మీరు చెబుతున్నారు. కానీ... గురుదేవా సంధి చేసుకొనే సమయమిదా ! భీష్మ ద్రోణ కర్ణ దుశ్శాసనులు దూరమయ్యాక సంధి ప్రసక్తి తేవటం నాకు మర్యాదదాయకమా ! ఈ సంపూర్ణ భారతావనికి నేనుమహా చక్రవర్తినై అభిమానధనుడన్న కీర్తితో సర్వసుఖాలు అనుభవించాను గదా ! నాకు కోరికలు లేవు ! సుఖాభిలాష లేదు ! ఈకురుక్షేత్ర యుద్ధంలో ఎందరెందరో సైనికులు వీరులు మరణించారు. సౌభాగ్యరహితులై భర్తలను కోల్పోయిన ఈ విధవల సామ్రాజ్యాన్ని ధర్మరాజే పరిపాలించుకోనీ ! మా చంద్రవంశ చరిత్రలో నేను అనుభవించిన సుఖాలు ఎవరూ అనుభవించి ఎరుగరేమో ! నాకీ తృప్తిచాలు ! ఈనాడు సంధి చేసుకొని నా మిత్రులూ నా సోదరులూ నా శ్రేయోభిలాషులు లేని ఈ రాజ్యసుఖం అనుభవించటానికి నేను సిద్ధంగాలేను ! గెలుపు ఓటములు



నాకు ముఖ్యం కాదు ! పాండవుల మరణమే నాకు కావాలి. గురువర్యా ! ప్రాణమున్నంతవరకూ పోరాటం సాగిస్తాను. అభిమాన ధనుడన్న కీర్తిని కాపాడుకొంటాను. ఒకవేళ నాకు వీరమరణమే సంప్రాప్తిస్తే నావారితో స్వర్గంలోనే కలసి బ్రతుకుతాను. "

దుర్యోధనుని కృత నిశ్చయం విన్న కృపుడు మౌనమైపోయాడు.

తెల్లవారింది.

కురుసైన్యానికి చివరి సేనానిగా శల్యుని సూచించాడు అశ్వత్థామ. అందరూ శల్యుని నాయకత్వాన్ని అంగీకరించారు. దుర్యోధనుడు శాస్త్రబద్ధంగా అభిషేకించి సేనానాయకత్వాన్ని అప్పగించాడు శల్యునికి.

"దుర్యోధనా నా పెద్దరికాన్ని గౌరవించి నాయకత్వాన్ని అప్పగించావు. నీ నమ్మకం వమ్ముచేయను. నాలో చివరి రక్తబిందువు మిగిలివున్నంత వరకు పోరాడుతాను." అంటూ శల్యుడు దుర్యోధనుని కౌగలించుకొన్నాడు.

"ధన్యుడను మామా ! నాకు మిగిలిన కాంతి కిరణానివి నీవే ! "

యుద్ధ తంత్రాన్ని వివరించి ' సర్వతో భద్రవ్యూహం' పన్నాడు. శల్యుడు.

కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమై నాటికి పద్దెనిమిది రోజులు.

గతం జరిగిన పదిహేడు రోజుల యుద్ధానికి ఈ నాటి పద్దెనిమిదవ రోజు యుద్ధానికీ ఎంతో వ్యత్యాసం కనిపిస్తూవుంది. కర్ణుని మరణంతో కురుసైన్యం ప్రాణాల మీది ఆశలు వదులుకొని విజయమో వీర స్వర్గమోనన్న స్థిర నిర్ణయంతో వున్నారు. అటు పాండవ సైన్యం విజయం తమదేనన్న తమకంతో ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. పదకొండు అక్షోహిణీ కురుసైన్యంలో ఈనాటికి మిగిలివున్నది చాలా స్వల్పం మాత్రమే. ఇరవై లక్షల సైనికులలో ఇపుడు కేవలం ఒకలక్ష మాత్రమే మిగిలివున్నారు.

శల్యుని కురుసైన్య నాయకత్వం గురించి తెలిసింది కృష్ణునికి.

పాండవులను సమావేశపరచి చెప్పాడు కృష్ణుడు. "పద్దెనిమిది అక్షౌహిణీ సైన్యంతో ప్రారంభమైన ఈ కురుక్షేత్ర యుద్ధం ఈ పద్దెనిమిదవ రోజుతో ముగియనున్నది. ఈనాటి యుద్ధం ధర్మరాజు పరాక్రమం మీదనే జరుగుతుంది. మన వీరులందరూ ధర్మజునికి బాసటగావుండి యుద్ధం నడిపించండి. "

యుద్ధం ప్రారంభమయింది

శల్యునితో ధర్మరాజు తలపడ్డాడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుర్యోధనునితో భీముడు కలియబడ్డాడు.

అశ్వత్థామతో అర్జునుడు సిద్ధపడ్డాడు.

కృతవర్మతో సాత్యకి సమాయత్తమయ్యాడు.

శకునితో సహదేవుడు తలపడ్డాడు.

బాణంతో బాణం - గదతో గద - శూలంతో శూలం - కత్తితో కత్తి - కలియబడ్డాయి.

భీమ దుర్యోధనుల పోరు భీకరంగావుంది. వారి గదలనుండి వెలువడే శబ్దాలకు గుర్రాలు భయపడి బెదరిపోతున్నాయి. ఒక దశలో దుర్యోధనుడు భీమునికన్నా పైచేయిగా పోరాడుతున్నాడు. దుర్యోధనుని మొండి ధైర్యానికీ బండబలానికీ భీముడు తత్తరపడిపోతున్నట్లుగా కనిపించాడు.

ధర్మరాజు తనరథాన్ని శల్యుని ముందుకు నడిపించాడు. వస్తూనే శల్యుని సారథిని చంపేశాడు. సారథిలేని శల్యునిరథం తాళం తప్పిన రాగంలా గిరగిరా తిరుగుతుంటే శల్యుని బాణాలు గురితప్పుతున్నాయి. అదే అదనుగా భావించి ధర్మరాజు శక్తి ఆయుధాన్ని తీసుకొని రుద్రాది దేవతలను స్మరించి నమస్కరించి గురిచూచి శల్యుని గుండెలకు సూటిగా విసిరాడు. శక్తి ఆయుధం నిప్పులు గ్రక్కుతూవెళ్లి శల్యుని గుండెను చీల్చివేసింది.

రథం మీదనుండి క్రిందికి ఒరిగిపోయాడు శల్యుడు.

శకుని కొడుకు ఉలూకుడు సహదేవుని చేతిలో స్వర్గం చేరాడు.

పుత్రమరణాన్ని చూచిన శకుని సహదేవుని పై ఆగ్రహంతో విరుచుకు పడ్డాడు. "వచ్చావా శకుని మామా ! అమాయకుడైన ధర్మరాజును మాయా జూదంలో గెలిచావు ! ఇది జూదం కాదు ! యుద్ధం ! నీ మాయలమారి ఎత్తులు ప్రదర్శించు. శకునీ! ఈ నిముషంతో నీ బ్రతుక్కి చెల్లు చీటి వ్రాస్తున్నాను చూడు ! " అంటూ నిశితాస్త్రంతో శకుని తలను ఆకాశానికి ఎగురగొట్టాడు.

దుర్యోధనుడు నిరాశా నిస్పృహలతో కురుక్షేత్రానికి దూరంగా నడిచి వెళ్ళాడు.

అప్పటికి సరిగ్గా మధ్యాహ్న మయింది.

కురువీరుల్లో అశ్వత్థామ - కృపాచార్యుడు - కృతవర్మ మిగిలారు.

ఉభయ సైనికులలో ఐదువేలమంది మాత్రమే మిగిలారు.



యుద్ధరంగలో దుర్యోధనుడు కనిపించటంలేదు.

అందరికీ దుర్యోధనుడేమైపోయాడన్న ఆతృత కలిగింది.

పాండవులు దుర్యోధనునికోసం వెదుకుతున్నారు.

మధ్యాహ్నానికేయుద్ధం నిలచిపోయింది.

నూరు చదరపు మైళ్ళ సువిశాల సమతల ప్రదేశమైన కురుక్షేత్రం రక్తసిక్తమై మరుక్షేత్రంగావుంది. ఇరవైలక్షల సైనికులు ఇక్కడే కన్నుమూశారు. రాచరికపు రాజసంతో మీసాలు మెలివేస్తూ జయజయధ్వానాలు పలికించు కొన్న వేలాది వీరులు శవాలుగా మారి దిక్కుమొక్కులేని అనాథలై కుక్కనక్కల పాలైపోయారు. అధికార దాహం-రాజ్యకాంక్ష - అసూయాద్వేషాలు- పగ పట్టింపులు శవాలుగామారి చెడుకంపు కొడుతూ వున్నాయి. వైధవ్యం నింపుకొన్న లక్షలాదిమంది అమాయకస్త్రీలఏడ్పులు ఆకాశాన్నంటు తున్నాయి. కురుక్షేత్రమంతా శోకక్షేత్రమై పోయింది.

పదకొండు అక్షౌణుల సైన్యంతో, వందిమాగధుల స్తుతిస్తోత్ర పాఠాలతో జయజయధ్వానాలు పలికించుకొంటూ మదించిన మదపుటేను గులా కురుక్షేత్రంలో కాలుపెట్టిన దుర్యోధనుడు ఇపుడు ఒంటరివాడై గద భుజాన వేసుకొని నిర్వికారంగా నిరాశనిండిన దుఃఖంతో కురుక్షేత్రాన్ని వదలి వైశంపాయన సరోవరంవైపుగా దెబ్బతిన్న ముసలి సింహలా అడుగు లేస్తూ ఒక్క సైనికుడైనా వెంటలేకుండా ఒంటరిగా నడుచుకొంటూ వెళుతు న్నాడు.

అహో ! ఎంత విచిత్రం !

అలవిమాలిన అహంకారానికి దేవుడిచ్చిన కానుక ఇది !

దుర్యోధనునికోసం వెదికారు పాండవులు. ఎంతవెదికినా దుర్యోధనుడు ఎక్కడా కనిపించకపోయేసరికి ఆత్మాహుతి చేసుకొన్నాడేమో అన్న అనుమానం వచ్చింది అందరికి. పాండవులు విజయానందంతో శిబిరాలకు చేరుకొన్నారు.

సంధ్యాసమయం కావస్తున్నది.

కృప కృతవర్మ అశ్వత్థామలు దుర్యోధనునికోసం వెదుకుతున్నారు.

సంజయుని ద్వారా దుర్యోధనుడు వైశంపాయన సరోవర ప్రాంతంలో వున్నట్లు తెలుసుకొన్న ముగ్గురూ వెంటనే సుయోధనుడున్న ప్రాంతానికి చేరుకొని చాలాసేపు గతమంతా జ్ఞప్తి తెచ్చుకొన్నారు. అపుడు అశ్వత్థామ

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



దుర్యోధనునితో "మహారాజా ! ఇపుడు మన కర్తవ్యం ఏమిటి ? " అని అడిగాడు. " రాత్రి కావస్తున్నదిగదా ! మీరు ముగ్గురూ ఈ రాత్రికి ఎక్కడైనా తలదాచుకోండి. నాకు ' జలస్తంభన విద్య' తెలుసు ఈ రాత్రికి ఈ సరస్సులో వుండిపోతాను. ఉదయమే మనమందరం కలుసుకొని భవిష్య ప్రణాళికను గురించి ఆలోచించుకొందాం." అన్నాడు దుర్యోధనుడు.

అశ్వత్థామ కృపాచార్య కృతవర్మలు అక్కడనుండి వెళ్ళిపోయారు.

వరుణమంత్ర ప్రభావంతో దుర్యోధనుడు నీటిలోదిగి విశ్రమించాడు.

జలస్తంభన ప్రభావంతో ఎన్నిరోజులైనా నీటిలో దాగివుండగలడు దుర్యోధనుడు.

## దుర్యోధన వధ

దుర్యోధనుడు వైశంపాయన సరోవరంలో దిగి దాక్కోవటం పక్షులను వేటాడే బోయవాళ్ళు చూచారు. దుర్యోధనాదుల సంభాషణ అంతా విన్నారు. వెంటనే పాండవ గుప్తచారులకు వార్తనందించారు. దుర్యోధనుడు దాగివున్న చోటు పాండవులకు తెలిసిపోయింది.

మరునాటి ఉదయమే కృష్ణసమేతంగా పాండవులందరూ వైశం పాయన సరోతీరానికి చేరుకొన్నారు. దుర్యోధనుడు మడుగులోనే వున్నాడన్న విషయాన్ని పరీక్షించి ధృవీకరించుకొన్నారు.

"కృష్ణా! దుర్యోధనుని భయటకు రప్పించటమెలా ? " అన్నాడు ధర్మజుడు.

" ధర్మజా ! దుర్యోధనుడు మహారోషంగలవాడు. వానికి పౌరుషం కలిగేటట్లు కోపం పుట్టించేలాగ తిడితే వాడంతట వాడే బయటకు వస్తాడు." అన్నాడు కృష్ణుడు.

దుర్యోధనుని రెచ్చగొట్టి బయటకు రప్పించటానికి సిద్ధమయ్యాడు ధర్మజుడు.

"దుర్యోధనా ! మహావీరుడవు ! అభిమాన ధనుడవు , కురుకుల రాజువు, రారాజుగా పేరుపొందినవాడవు. ఈనాడు పిరికిపందవై ప్రాణరక్షణ కోసం నీటి మడుగున దాగుండిపోయావా ! భీష్మ ద్రోణ కర్ణ శల్యాదులు నీకోసం ప్రాణాలు సమర్పించారు. ఎందరెందరో వీరుల ప్రాణాలను బలితీసుకొని నీవొక్కడి ప్రాణం నిలుపుకోవటానికి వైశంపాయన సరోవరంలో నక్కివున్నావా ! అడవిలోని కార్చిచ్చుకు భయపడి ఎలుకలు కలుగులోనికి దూరినట్లు పాండవ ప్రతాపం చూచి బెదిరిపోయావా ! నీవంటి పిరికివాడు, స్వార్థపరుడు ఇంతటి మహాయుద్ధానకి సాహసించటం హాస్యాస్పదం కాదా! రాజలోకమంతా నిన్నొక ధూర్తునిగా , రాజసంలేని రాజుగా పరిహసింపరా! తల్లి గాంధారి కడుపున చెడపుట్టావు నీవు! ఛీ! ఛీ! కులహీనుడా ! నీదొక జీవితమా! ఇంతటి పిరికిపందవు కృష్ణుని రాయబారాన్ని తిరస్కరించా వెందుకు! విదురుని మాటలు వినిపించుకోలేదెందుకు ! ఐదూళ్ళు అర్థించినా 'సూదిమొన మెపినంత భూమినికూడా ఇవ్వను యుద్ధంలో తేల్చుకొంటాను' అని కారు కూతలు కూశావు. భరతవంశానికి మాయని మచ్చవు నీవు. సోదరులనూ, బంధువులనూ, మిత్రులనూ, పుత్రులనూ, సమస్తపరివారాన్ని పోగొట్టుకొని నీవొక్కడవే బ్రతికి బట్ట కట్టాలనుకొన్నావా! దురంహంకారీ! పిరికిపందా ! కురుకుల మహావృక్షానికి కుమ్మరి పురుగులా దాపురించావు గదరా! తులువా! బయటకు రా ! " అంటూ హీనంగా నిందించాడు.

MOHANPUBLICATIONS.COM

ధర్మరాజు అనరాని మాటలతో తూలనాడుతూవుంటే నీటి మడుగున వుండికూడా దుర్యోధనునికి రోషంతో ముచ్చెమటలు పోశాయి. పళ్ళు బిగించి బుసలు కొట్టాడు.

"దుర్యోధనా ! అభిమన్యు కుమారుడ్ని కురువీరులందరూ కలసి కూలగొట్టినట్లు నిన్నుకూడా అందరమూ కలసి మట్టుబెడతామని భయపడుతున్నావేమో ! నీకు నేను ఏ స్థితిలోనూ ఆదుర్గతి కలుగనివ్వను. నీటి మడుగునుండి బయటకురా! మా ఐదుగురు సోదరులలోనే ఒక్కరితో నైనా పోరాడి గెలువు ! చాలు ! ఈ రాజ్యమంతా నీకే ఇచ్చి మేము అడవులకు పోతాం ! రా! బయటకురా ! ఒకవేళ నీవీ క్షణాన బయటకు రాకున్నా నిన్ను వదలి వెళ్ళటం జరుగదు ! మహావీరుడవై వీరమరణం పొందుతావో! పిరికిపందవై నికృష్ట చావు చస్తావో ఆలోచించుకో ! " అంటూ ధర్మజుడు దుర్యోధనుని రెచ్చగొట్టాడు. ధర్మరాజు మాటలకు నడుం విరిగిన నాగుపాము లాగ మెలికలు తిరిగాడు దుర్యోధనుడు.

దుర్యోధనుడు గదాయుద్ధంలోమహా నైపుణ్యం కలవాడు. కొన్ని విషయాలలో భీముడుకూడా దుర్యోధనునికి సరికాలేడు. ధర్మరాజు ' మా సోదరులైదుగురిలో ఎవరితోనైనా పోరాడి గెలిచి రాజ్యం తీసుకో ' అనగానే కృష్ణుడు కొంచంకలవర పడ్డాడు. దుర్యోధనుడు తెలివిగా నకులునిగాని



మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



సహదేవునిగాని ధర్మరాజుగాని యుద్ధానికి ఎంచుకొంటే అంతా తారుమారై పోతుంది. ఈ విషయమే ఆలోచిస్తున్న కృష్ణునికి ఒక ఆలోచన మెరిసింది. దుర్యోధనుని మనస్సును భీమునిమీదకు మళ్ళించితే ఈ అపాయాన్ని దాటవచ్చునని భావించి దుర్యోధనుని దూషించటానికి భీముని పురికొల్పాడు. అపుడు భీముడు –

"ఒరేయ్ ! ధృతరాష్ట్ర పుత్రుడా ! నేనురా ! భీమసేనుడ్ని ! సవాలు చేస్తున్నారా! మీసమున్న మగాడివైతే బయటకు రా ! దుశ్శాసనుడ్ని దున్నినట్లు నిన్నూ దున్నేస్తాను. పిరికిపందా! పారుబోతా! పౌరుష హీనుడా! కళంకితుడా! చేవచచ్చినవాడా! అభిమాన హీనుడా! విజయమో వీరస్వర్గమో తేల్చుకొందాంరా! బలాబలాలు చూచుకొందాంరా!" అంటూ నోటికొచ్చినట్లుగా తూలనాడాడు భీమసేనుడు. నీటమునిగిన మదపుటేనుగు లేచినట్లుగా సరోవరంనుండి లేచివచ్చాడు దుర్యోధనుడు. చుట్టూరావున్న పాండవ పరిజనాన్ని చూచాడు. విజయ గర్వంతో నిలబడివున్న పాండవ పంచకాన్ని చూచాడు. చిరునవ్వు లొలుకుతున్న కృష్ణుని చూచాడు. విశేషించి భీమసేనుని గుర్రుగా చూచాడు.

"యుధిష్ఠిరా ! పద్దెనెమిది రోజుల భారతయుద్ధంలో ఒకరోజుకూడా మీరు ధర్మయుద్ధం చేయలేదు. శిఖండిని ఎదురుపెట్టుకొని భీష్ముని చంపారు. అబద్ధమాడి అస్త్రసన్యాసం చేయించి ద్రోణాచార్యుని చంపారు. భూమిదిగిన రథాన్ని ఎత్తుకొంటూ నిరాయుధుడుగావున్న కర్ణుని అధర్మంగా సంహరించారు. నా సైన్యానికి మూలస్తంభాలైన ముగ్గురినీ అధర్మంగా చంపారు. మీ అధర్మానికి భయపడి దాగున్నానేకాని మీ బలానికి బెదరి మాత్రం కాదు." బుసలుకొట్టాడు దుర్యోధనుడు.

"దుర్యోధనా ! ధర్మాధర్మాలు నీకిపుడు గుర్తుకువచ్చాయా ! చిన్ననాటి నుండీ నీవు చేసిన దురాగతాలు మరచిపోయావు ! విషం పెట్టించావు ! నీట నెట్టించావు ! నిప్పు పెట్టించావు ! జూదమాడించావు ! మానభంగానికి ప్రయత్నించావు! నీవు ఎన్ని చేసినా ఏంచేసినా సహించాం ! యుద్ధాన్ని కాదని శాంతి కోరుకొని వాసుదేవుని సంధికి పంపినా తిరస్కరించావు ! ఇదంతా నీ స్వయంకృతం ! యుద్ధధర్మాలు మరచి పోయామని మమ్ములను నిందిస్తున్నావుగాని పసివాడైన అభిమన్యుని అందరువీరులు చేరి అధర్మంగా చంపినపుడు యుద్ధం ధర్మం నీకు గుర్తురాలేదా ! " ధర్మరాజు కోపంగా అన్నాడు.



ఈ సమయంలోనే తీర్థయాత్రలు ముగించుకొని బలరాముడు అక్కడకువచ్చాడు. అందరూ పేరుపేరునా పాదాభివందనం చేశారు. భీమ దుర్యోధనులిద్దరూ బలరాముని శిష్యులే ! గదాయుద్ధాన్ని వారిద్దరూ బలరాముని దగ్గరే నేర్చుకొన్నారు. బలరామునిరాక బలం కలిగించింది దుర్యోధనునికి.

బలరాముని కాళ్ళకు నమస్కరిస్తూ కన్నీరు పెట్టుకొన్నాడు దుర్యోధనుడు. ప్రియ శిష్యుని అనునయించాడు బలరాముడు.

పదునెనిమిదినాళ్ళ యుద్ధ విషయాలన్నీ వివరించి చెప్పాడు కృష్ణుడు పాండవులైదుగురిలో ఏ ఒక్కరితోనైనా యుద్ధంచేసి రాజ్యాన్ని గెలుచుకోమని చెప్పిన ధర్మజుని ధర్మనిర్ణయాన్ని ఎంతగానో మెచ్చుకొన్నాడు బలరాముడు.

"నేను మంచి సమయానికే వచ్చాను ! నా శిష్యులిద్దరి గదాయుద్ధాన్ని చూడాలని నాకు చాలాకుతూహలంగావుంది." అన్నాడు బలరాముడు.

అంతట దుర్యోధనుడు " బలరామదేవా ! కురుక్షేత్ర యుద్ధభూమిలో మరణించిన వారికి వీరస్వర్గం లభిస్తుంది. ఈ వైశంపాయన సరోవరంవద్ద యుద్ధంచేయటం నాకిష్టంలేదు ! నా గదాయుద్ధాన్ని అక్కడే జరిపించండి!" అన్నాడు ప్రాధేయంగా దుర్యోధనుని అభిమతాన్ని అంగీకరించారందరూ.

అంతిమ యుద్ధానికి రంగం సిద్ధం చేశారు కురుక్షేత్రంలో.

బలరాముడే న్యాయనిర్ణేత.

వైశంపాయన సరస్సునుండి కురుక్షేత్రానికి కదలివెళ్ళారందరూ.

"దుర్యోధనా ! ధర్మరాజు నీకు మాట ఇచ్చిన ప్రకారం పాండవులైదు గురిలో నీవు ఎవరినైనా ఎంచుకోవచ్చు ! ఎవరితో యుద్ధం చేస్తావు ! " అడిగాడు బలరాముడు.

"గురుదేవా ! ధర్మరాజు జూదానికి తప్ప యుద్ధానికి పనికిరాడు ! అర్జునుడు విలుకాడే కాని గదాయుద్ధం తెలియనివాడు ! నకులసహదేవులిద్దరూ చిన్నవాళ్ళు. నేను అధర్మ పరుడనని ఇంతకాలం వీరందరూ ఆడిపోసుకొన్నారు. ఇప్పుడైనా నా ధర్మవిజ్ఞతను మీరందరూ గుర్తించాలి గదా!'

" అంటే నీ అభిమతమేమిటి దుర్యోధనా ! " అడిగాడు బలరాముడు.

"బలరామదేవా! ధర్మార్జున నకుల సహదేవులతో ఎవరితోనైనా గదాయుద్ధం చేసి అవలీలగా మట్టుబెట్టగలను. కానీ నేనుగెలిచి నావారెవరూ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



లేని ఈ రాజ్యాన్ని పాలించుకోవాలన్న ఆశ నాకులేదు. విజయమైనా వీరస్వర్గ మైనా ఈ భీమునితోనే అంగీకరిస్తాను. న్యాయనిర్ణేతగా మీరుండటం నాకు సంతోషంగావుంది.” అంటూ దుర్యోధనుడు గదనెత్తి భుజానపెట్టు కొన్నాడు.

దుర్యోధనుని మాటకు అందరూ చప్పట్లు చరిచారు.

హాయిగా ఊపిరిపీల్చుకొన్నాడు కృష్ణుడు.

గదాయుద్ధం మొదలైంది.

రెండు మదించిన మదపుటేనుగులు క్రుమ్ముకొన్నట్లుగా – రెండు

కొదమసింహాలు గాండ్రించి కాట్లాడుకొన్నట్లుగా – రెండు కులపర్వతాలు ఢీకొన్నట్లుగా భీమదుర్యోధనులు ఢీకొన్నారు. ఇద్దరూ సమాన బలవంతులే ! ఎవరికెవరూ తీసిపోకుండా గదాయుద్ధం చేస్తున్నారు. ఉక్కు శరీరం దుర్యోధనునిది. ఏనుగుల బలం భీమసేనునిది.

ఈ యుద్ధ దృశ్యాన్ని మాటలతో చెప్పటం, చేతులతో వ్రాయటం ఎవరికైనా అసాధ్యమే.

కురుక్షేత్రం కంపించిపోతూవుంది.

ఉరుములు ఉరిమినట్లు, మెరుపులు మెరిసినట్లు, పిడుగులు పడ్డట్లుగా వుంది. ఎవరూ నేలమీద నిలబడటంలేదు. గాలిలోకి ఎగిరెగిరి యుద్ధం చేస్తున్నారు. కానీ చూస్తున్నవారందరికీ దుర్యోధనుడే పైచేయిగా కనిపిస్తు న్నాడు. గద విసరటంలోనూ, దెబ్బ తప్పించుకోవటంలోనూ , విన్యాసం లోనూ భీముడు దుర్యోదనునితో వెనుక బడుతున్నాడు. ధర్మరాజుకీ అర్జునునికీ మితిమించిన ఆతృతగావుంది.

నిశ్చలంగా గదాయుద్ధాన్ని చూస్తున్నది కృష్ణుడు ఒక్కడే.

చావు బలంతో అటోఇటోఅనుకొంటూ పెచ్చరిల్లిపోతున్నాడు దుర్యోధనుడు.గురిచూచి భీముని తలమీద కొట్టాడు. కళ్ళు చీకట్లుకమ్మగా క్రిందపడి పోయి బేలగా సోదరులవంక చూచాడు భీముడు. అపుడు అర్జునుడు కృష్ణుని ఆజ్ఞతో అన్నట్లుగా భీమునికి తొడలు చూపించి సైగ చేశాడు. అయితే గదాయుద్ధ నియమ ప్రకారం బొడ్డుకి క్రిందభాగాన కొట్టకూడదు. నియమ నిబంధనలగురించి ఆలోచిస్తే భీముడు దక్కడేమో అనిపించింది అర్జునునికి. అందుకే భీమునికి సైగ చేశాడు.

అర్జునుని సైగను అర్థంచేసుకొన్నాడు భీముడు.



మళ్ళీ దుర్యోధనుడు గాలిలోకి లేచి పైకెగిరి భీముని తలకు గదవిసర బోతున్న సమయంలో గురిచూచి దుర్యోధనుని తొడలమీద గదతో విసిరాడు గట్టిగా.

భీమఘాతానికి నేలపడిపోయాడు దుర్యోధనుడు.

భీముడు క్రిందపడ్డ దుర్యోధనునితో “ ఓరికురువంశపశువా! కులసతి పాంచాలి చీరలు ఊడలాగించి రారమ్మని తొడలుచూపి సైగచేశావు గుర్తున్నదా! అందుకే ఈనాడు నీ తొడలు విరగగొట్టాను ! పదమూడు సంవత్సరాలుగా ద్రౌపది అనుభవించిన మనోవేదన ఫలితమే ఈ భంగ పాటు! ” రొప్పుతూ అన్నాడు.

తొడలు విరిగి తన్నుకొంటున్న దుర్యోధనుడి తలను ఎడమకాలితో గట్టిగా లాగి తన్నాడు భీముడు. ధుర్యోధనుడు నోటినుండి బొళబొళమని రక్తంకార్చుతూ పెద్దగా ‘అమ్మా’ అని అరిచాడు.

అంతలోనే ధర్మరాజు పరుగు పరుగున వచ్చి భీముని వారిస్తూ –

“భీమసేనా ! ఏమిటీ మూర్ఖత్వం ! ఎందుకీ పశుత్వం ! ఈ సమస్త ధరణీతలాన్ని పరిపాలించిన సార్వభౌముడయ్యా ఈ దుర్యోధనుడు! రారాజుగా జేజేలందుకొని భరతసామ్రాజ్య కిరీటాన్ని ధరించిన దుర్యోధనుని తలను కాలితో తంతావా ! ఏమిటీ తులువతనం ! ఏమిటీ రాక్షసత్వం ! ” అంటూ కోపంతో గద్దించి భీమసేనుని దూరంగా నెట్టివేశాడు ధర్మరాజు.

భీమసేనుడు చేసిన తప్పిదానికి ఎంతగానో బాధపడ్డాడు ధర్మరాజు.

ధర్మజుడు దుర్యోధనుని నోటినుండి కారుతున్న రక్తాన్ని తుడుస్తూ “నాయనా ! దుర్యోధనా ! భీముని ఆగడాన్ని మన్నించు ! దుర్విధి కారణంగా అన్నదమ్ములమైన మనం శతృవులమయ్యాం. అతి మమకారంతో నీ తండ్రి నిన్ను చెడుపెంపకం పెంచాడు. ఆ కారణంవల్లనే నీవు చెడు మార్గం అనుసరించావు. యుద్ధరంగంలో అన్నిటినీ అందరినీ కోల్పోయినా మహా ధైర్యసాహసాలతో భీమునితో యుద్ధం చేశావు. నీ ధైర్యం అభినందనీయం! నీకు స్వర్గం ప్రాప్తించుగాక ! ” అన్నాడు బాధగా ధర్మరాజు.

మొదటి సారిగా కన్నీరు నించాడు దుర్యోధనుడు బేలగా.

అంతవరకూ మౌనప్రేక్షుడిగావున్న బలరాముడు దిగ్గున లేచాడు. హలాయుధం చేతబట్టి “ వీరులారా ! మీరందరూ చూస్తూనేవున్నారుగదా!

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఈ భీముడు యుద్ధ నియమం తప్పి దుర్యోధనుని తొడలమీద కొట్టాడు. ఒంటరిని చేసి తుంటరితనం ప్రదర్శించిన ఈ దుర్మార్గునికి నా హలా యుధంతో బుద్ధి చెబుతాను." అంటూ హూంకరించాడు.

తలవంచుకొని మౌనంగా నిలబడ్డాడు భీమసేనుడు.

కృష్ణుడు దిగ్గునలేచి బలరాముని కౌగలించుకొని శాంతింపచేస్తూ " అన్నా ! ఈ దుర్యోధనుని ఘాతుకాలు నీవెరుగవా ! ఎన్ని దుర్మార్గాలు చేశాడో నీకు తెలియవా! రాజరికం రాజధర్మం నీకు తెలియనిదా ! భీమసేనుడు నాభి క్రింద కొట్టటం యుద్ధ ధర్మప్రకారం అన్యాయమేకాని తొడలు విరుస్తానని చేసిన భీముని ప్రతిజ్ఞ నీవెరుగవా!

మళ్ళీ ఇలా అన్నాడు కృష్ణుడు.

"అన్నా! ద్వాపరయుగం సమాప్తి కాబోతున్నది. కలియుగం ప్రారంభం కాబోతున్నది. యుగ యుగానికి ధర్మస్వరూపం మారుతుంది. ఈ యుగంలోని ధర్మాలన్నీ కలియుగంలో అధర్మాలుగా కనిపించవచ్చు. ఈనాటి నీతిశాస్త్రం రాబోయే తరాల వారికి హాస్యాస్పదంగా అనిపించవచ్చు. ఈ భీమసేనుడు కారణ జన్ముడు. జరాసంధ బకాసుర, కీచక, దుర్యోధను లను చంపటంకోసమే పుట్టినవాడు. దైవశాసనాన్ని అమలుపరిచాడు. కాబట్టి ధర్మాధర్మాల ప్రసక్తిలేదు. తులసి తోటలో గంజాయి మొక్కలా కురువంశానికి అపకీర్తి తెచ్చాడు దుర్యోధనుడు. చంద్రవంశానికే మాయనిమచ్చ వీడు ! వీని విషయంలో యుద్ధ ధర్మంకంటే రాజధర్మమే ముఖ్యం" అన్నాడు కృష్ణుడు.

అయిష్టంగానే శాంతించిన బలరాముడు " మీకు తెల్సిన ధర్మాలు నాకు తెలియవు. మీయిష్టం వచ్చినట్లు చేసుకోండి " అంటూ విసవిసా రథమెక్కి ద్వారకకు ప్రయాణమై వెళ్ళిపోయాడు.

సాయంత్రం కావస్తూవుంది.

కృష్ణుడు పాండవులతో కలసి శిబిరాలకు దారితీశాడు. అందరూ శిబిరాలకు చేరిన తరువాత కృష్ణుడు "అర్జునా ! నీ గాండీవ ధనువు అక్షయతూణీరాలు రథంలో నుండి తీసుకొని రా !" అంటూ ఆజ్ఞాపించాడు. " ఇపుడు వాటితో పనేమిటి కృష్ణా !" అడిగాడు అర్జునుడు. "ముందు నేను చెప్పిన పని చేయి ! " అన్నాడు కృష్ణుడు.

ఏం జరుగబోతున్నదోనని పాండవులందరూ విస్మయంగా చూస్తు న్నారు. అర్జునుడు గాండీవాన్నీ అమ్ములపొదులనూ తీసుకువచ్చాడు.



" అర్జునా ! అటు చూడు ! " అన్నాడు కృష్ణుడు.

అర్జునుని దివ్య రథం భుగభుగ మంటలతో మండిపోతూవుంది.

" అర్జునుడు ఏమిటిది కృష్ణా ! నారథం మండిపోతున్నదేమిటి ? " అన్నాడు.

" అర్జునా ! కర్ణుడు నీమీద ప్రయోగించిన దివ్య అస్త్రాలశక్తినంతటినీ ఇంతవరకు ఆరథంలోనే దాచివుంచాను. యుద్ధం ముగిసిందికదా ! రథంతో పనికూడా ముగిసింది. అన్నాడు కృష్ణుడు. మండుతున్న రథంవైపు చూస్తూ.

"కృష్ణా ! వాసుదేవా ! పురుషోత్తమా ! దేవకీనందనా ! ఆశ్రిత రక్షకా! దేవదేవా! నీ సహకారం సారథ్యం ఉపకారంతోనే మేం కురుక్షేత్ర యుద్ధ సముద్రాన్ని అవలీలగా దాటగలిగాం ! నీ అభిమానమే పాండవులకు శ్రీరక్ష!" అంటూ పాండవులైదుగురు పాదాభివందనం చేశారు.

అందరినీ గుండెలకు హత్తుకొన్నాడు కృష్ణుడు.

రాత్రి అయింది.

ఎవరి గుడారాలకు వారువెళ్లి విశ్రాంతి తీసుకొన్నారు.

కురుక్షేత్రంలో దుర్యోధనుడు కొనఊపిరితో ఉన్నాడు.

శరీరమంతా దుమ్ముకొట్టుకొనివుంది. దాసదాసీజనం సేవిస్తుండగా, వంది మాగధులు స్తుతిస్తుండగా , గానసంగీతాలు వింటూ హంసతూలికా తల్పంపై మెత్తని పరుపులమీద నిద్రించే సార్వభౌముడు కుక్కనక్కల మధ్య రక్తమాంసాల సరసన కటికనేలపై ఒంటరివాడై దీనమనస్కుడై ఒక్క సేవకుడైనా ప్రక్కన లేకుండా నికృష్టంగా పడివున్నాడు.

అశ్వత్థామ కృతవర్మ కృపాచార్యులు ముగ్గురూ దుర్యోధనుని వెదుకుతూ వచ్చారు. అనామకుడై పడివున్న దుర్యోధనుని చూచి అశ్వత్థామ భోరుమని ఏడుస్తూ దుర్యోధనుని శిరస్సును ఒడిలోపెట్టుకొని –

"అయ్యో ! దుర్యోధన చక్రవర్తీ ! ఎంతటి దురవస్థ వచ్చింది నీకు ! సువిశాల భారతావనికి సార్వభౌముడవై అమర సుఖాలలో తేలియాడుతూ సమస్త రాజలోకంచేత నీరాజనాలు అందుకొని కనుచూపుతో లోకాన్ని శాసించిన నిన్ను ఇలా చూడలేను!" అంటూ దుర్యోధనుని మోముపైవున్న దుమ్ము ధూళిని తుడుస్తూ కన్నీరు కార్చాడు. కొన ప్రాణంతోవున్న దుర్యో ధనుడు అలికిడికి మెల్లగా కళ్ళు తెరిచాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" ఎవరు ! ఎవరు నన్ను సార్వభౌముడని పిలుస్తున్నది ? "

" నేను మహారాజా ! అశ్వత్థామను ! "

అంతటి దుస్థితిలోనూ విషాదంగా నవ్వాడు దుర్యోధనుడు.

"అశ్వత్థామా ! అనామకుడనై పడివున్న నన్ను ఇంకా సార్వభౌమా అని పిలుస్తున్నావా ! నేనిపుడు భారత సార్వభౌముడనుకాను ! మామూలు మనిషిని ! " అన్నాడు దుర్యోధనుడు

దుర్యోధనుని దీనస్థితికి పొంగిపొంగి దుఃఖించాడు అశ్వత్థామ.

"ఏమంటున్నావు దుర్యోధనా ! నీవెప్పటికీ మహారాజువే ! మాకెన్నటికీ సార్వభౌముడవే ! " అనునయంగా అన్నాడు అశ్వత్థామ.

"గురుపుత్రా ! పాండవులు నన్ను అన్యాయంగా కొట్టారు ! అందరూ చేరి ఒంటరిని చేసి గదాయుద్ధ ధర్మం విడచి నా తొడలు విరిచాడు భీముడు. క్రిందపడవేసి నా శిరస్సును ఎడమ కాలితో తన్నాడు. అవాచ్య శబ్దాలతో నన్ను నిందించాడు." అంటూ చెప్పలేక చెప్పలేక హీనస్వరంతో చెప్పాడు దుర్యోధనుడు.

అంత దుఃఖలోనూ ఆగ్రహోదగ్రుడై లేచాడు అశ్వత్థామ.

"అహో ! ఆ పాండవ హతకులు అడుగడుగునా దుర్మార్గమే చేశారు. చేయించారు. అన్యాయమే ఆయుధం చేసుకొని అందరినీ కూలగొట్టారు. దుర్యోధన చక్రవర్తీ ! సరిగా విను ! సరిగావింటున్నావా ! "

వింటున్నానన్నట్లుగా కళ్ళెత్తి చూచాడు దుర్యోధనుడు.

"నాతండ్రి ద్రోణాచార్యులమీద ప్రమాణం చేసి చెబుతున్నాను. నీఇంటి ఉప్పు తిని పెరిగి పెద్దవాడినయ్యాను. చిన్ననాటనుండి నీ స్నేహం చేసి బ్రతికాను. నాతండ్రిని అబద్ధంచెప్పి అస్త్రసన్యాసం చేయించి యోగ ముద్రలో వున్నపుడు చంపారు. ఆ పగ నాలో ఇంకాచల్లారలేదు ! నా తండ్రి నాకిచ్చిన దివ్యాస్త్రాలతో నాకున్న బాహుబలంతో పాండవులైదుగురినీ చంపుతాను ! ఆజ్ఞాపించు మహారాజా ! " అన్నాడు అశ్వత్థామ.

అశ్వత్థామ మాటలు అమృతమయంగా అనిపించాయి దుర్యోధనునికి.

"గురుపుత్రా ! వేదమంత్రాలులేకున్నా గంగాజలం తేకున్నా నిన్ను నా జీవిత సమరసేనానిగా చేస్తున్నాను ! " శక్తి తెచ్చుకొని చెప్పాడు.



"మహారాజా ! పాండవ మరణ శుభవార్తను నేనే స్వయంగా నీకు చెబుతాను! అంతవరకూ నీవు ప్రాణాలతోనేవుండాలి ! " అని చెప్పి కృతవర్మ కృపాచార్యులను తీసుకొని రథమెక్కి పాండవ శిబిరాలవైపు పరుగుతీశాడు.

# సౌప్తిక పర్వం

అశ్వత్థామ కృపాచార్య కృతవర్మలను తీసుకొని పాండవ శిబిరాల దగ్గరకు వెళ్ళేసరికి చీకటిపడింది. శిబిరాలకు కొద్ది దూరంగావుండి అక్కడి పరిస్థితులన్నిటినీ గమనించాడు. ఇంకా శిబిరాల్లో ఎవరూ నిద్రపోలేదు. అందరూ విజయోత్సాహంలో వున్నారు.

పాండవులను మట్టుబెట్టటానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవటంకోసం దగ్గరలోవున్న పెద్ద మర్రిచెట్టుక్రింద విడిదిచేశారు ముగ్గురూ. అశ్వత్థామకు మనసుమనసులోలేదు. రకరకాల ఆలోచనలతో సతమతమైపోతున్నాడు. తనతండ్రి ద్రోణాచార్యులను చంపిన దృష్టద్యుమ్నుని చంపటం మొదటి లక్ష్యం. పాండవులైదుగురినీ చంపి మహారాజు ఋణం తీర్చుకోవటం రెండవ లక్ష్యం.

ధర్మజ భీమార్జున నకుల సహదేవులు శిబిరాలలోనే వున్నారని భావించాడు అశ్వత్థామ. కానీ పాండవులు ఆరాత్రి అక్కడ లేరు. శ్రీకృష్ణునితో కలసి అక్కడేవున్న సరస్వతీ నదివద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు. ద్రౌపదికూడా వారితోనేవుంది. ఆరోజు రాత్రికి అశ్వత్థామ దాడిచేస్తాడని ముందుగానే ఊహించాడు కృష్ణుడు.

అశ్వత్థామ కృపాచార్యులిద్దరూ చిరంజీవులు. వారిని వధించటం అసాధ్యం. అంతేకాక అశ్వత్థామ ఈశ్వరాంశలో జన్మించాడు. బ్రహ్మాస్త్ర నారాయణాస్త్రాది మహాస్త్రాలు అతని వద్ద వున్న విషయంకూడా కృష్ణునికి తెలుసు. అందుకే ద్రౌపదీసమేతంగా పాండవులను దూరంగావున్న నదీ ప్రాంతానికి విశ్రాంతి నెపంతో తీసుకొని వెళ్ళాడు. సాత్యకి యుయుత్సుడు పాండవులతోపాటుగా వెళ్ళారు.

అశ్వత్థామకు పాండవ శిబిరాలపై ఏ విధంగా దాడిచేయాలో పాలుపోవటం లేదు. ఆలోచిస్తూనేవున్నాడు. కృపాచార్య కృతవర్మలిద్దరూ యుద్ధ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



బడలికతో వున్నారేమో మెల్లగా నిద్రలోకి జారుకొన్నారు. అప్పటికి అర్ధరాత్రి కావస్తూవుంది. అశ్వత్థామకు మాత్రం నిద్రరావటంలేదు.

ఆ నిశబ్ద నిశీధిలో మఱ్ఱివృక్షంక్రింద ఆలోచనలతోమునిగివున్న అశ్వత్థామకు చెట్టుమీద ఏదో అలికడి వినిపించింది. తదియ చంద్రుని వెలుతురులో పరీక్షగా చూచాడు. ఒక గుడ్లగూబ సమయంచూచి నిద్రబోతున్న కాకులను వేటాడి తింటూ వున్నది. ఎదురుదాడికి దిగిన కాకులను చీల్చి చంపుతూవుంది. ఆ గుడ్లగూబ వేటను చూస్తున్న అశ్వత్థామకు తటాలున ఒక ఆలోచన తట్టింది. నిద్రిస్తున్న పాండవులను తానుగూడా గుడ్లగూబ కాకుల్ని చంపినట్లుగా చంపితే ఎలావుంటుంది ! అని ఆలోచిం చాడు. ప్రక్కనేవున్న కృపాచార్య కృతవర్మలను చూచాడు. మంచి నిద్రలో వున్నారు వాళ్ళు . కృపుని దగ్గరకు వెళ్ళి "మామా ! " అని తట్టి లేపాడు.

" అశ్వత్థామా ! నిద్రపోలేదా నీవు ! "

"నిద్ర ఎలా వస్తుంది మామా ! కనులు మూస్తే మానాన్న ద్రోణాచార్యులు కనిపిస్తున్నాడు. పాండవ ప్రతీకారకాంక్షతో మండిపోతున్న నా మనస్సుకు నిద్ర ఎలా వస్తుంది ! ఇపుడు నాకొక మంచి ఉపాయం తట్టింది మామా ! అందుకే నిన్నునిద్ర లేపాను. ఈ నిశిరాత్రి సమయంలోనే పాండవులను మట్టుబెట్టాలి. "

" అశ్వత్థామా ! ఆవేశంలోవున్నావు నీవు ! "

"మామా ! భీమార్జునులకు కృష్ణుడు తోడైవుండగా ఎదిరించి యుద్ధం చేయటం కేవలం మన ముగ్గురివల్ల జరిగేపనికాదు ! అందుకే ఈ అర్ధరాత్రిలో ఆదమరచి నిద్రిస్తుండగానే మట్టుబెట్టాలనుకొంటున్నాను. "

"శివశివా ! నిద్రబోతున్నవారిని చంపడం మహాపాపం నాయనా ! అశ్వత్థామా! భయపడి పారిపోతున్నవాడినీ, దిక్కులేనివాడినీ, అంగవికలుడినీ, పిచ్చివాడినీ, శరణన్నవాడినీ, నిద్రిస్తున్నవాడినీ చంపటం ఆర్యధర్మం కాదు నాయనా !"

"ధర్మమా ! ఏది ధర్మం మామా ! ఎక్కడున్నది ధర్మం ! షండుడైన శిఖండిని ముందుపెట్టుకొని భీష్ముని చంపటం ధర్మమా ! నేను మరణించానని అబద్ధం చెప్పి నా తండ్రిచేత అస్త్రసన్యాసం చేయించి ప్రాణాయామ



స్థితిలోవున్న సమయంలో తల నరికి చంపివేశారే; అదిధర్మమా ! రణభూమిలో రథాన్ని ఎత్తుకొంటున్న సమయంలో కర్ణుని కూలగొట్టారే ; అది ధర్మమా ! గదాయుద్ధంలో నాభిక్రింద కొట్టరాదన్న నియమం తప్పి దుర్యోధనుని తొడలు విరుగగొట్టారే ; అది ధర్మమా ! ఏది ధర్మం ! ఎక్కడ ధర్మం!"

అశ్వత్థామ వాదానికి నిశ్చేష్టుడైపోయాడు కృపాచార్యుడు.

'అశ్వత్థామా ! ధర్మనిర్ణయం చాలా సూక్ష్మమైనది. భీష్మ ద్రోణ కర్ణ శల్యులు అధర్మానికి కొమ్ముకాచారు. అధర్మాన్ని సమర్థించారు. అధర్మం తరపున యుద్ధం చేశారు. దుర్యోధనుడు అధర్మ పరుడని తెలిసికూడా కర్మయోగులై విధినియమానికి తలవంచారు. శ్రీకృష్ణుడు నారాయణ అవతారమని తెలిసికూడా భీష్మ ద్రోణులు యుద్ధరంగానికి ఎందుకు వచ్చారో తెలుసా! కర్మ నియమానికి కట్టుబడి వచ్చారు."

"మామా ! అయితే నేనుకూడా కర్మ నియమానికే కట్టుబడతాను ! నా తండ్రి మార్గంలోనే నడచి వెళతాను ! నా తండ్రి బ్రాహ్మణుడైయుండి వేదశాస్త్రాలను వదలిఅస్త్ర శస్త్రాలను పట్టుకొన్నాడు. ఉత్తర పాంచాల దేశానికి రాజుగా క్షత్రియ ధర్మం స్వీకరించాడు. నా తండ్రి మార్గమే నా మార్గం !"

" అశ్వత్థామా ! ఇదే నీ చివరి నిర్ణయమా ! "

"అవును మామా ! నీవు నాకు తండ్రి సమానుడవు ! మేనమామ తండ్రితో సమానమని ఆర్యధర్మం చెబుతున్నది. పాండవుల తలలు త్రెంచి నా తండ్రికి రక్తతర్పణం చేస్తాను. నేను చేయబోతున్న ఈ అకార్యంవల్ల నరకం ప్రాప్తించినా ఇష్టమే ! "

అశ్వత్థామ స్థిరనిర్ణయానికి కృపాచార్యుడు తలవంచాడు. నిద్రబోతున్న కృతవర్మనులేపి విషయంచెప్పి ముగ్గురూ రథమెక్కి బయలుదేరారు. కొంతదూరం వెళ్ళేసరికి కనులు మిరుమిట్లుగొలిపే దివ్యకాంతితో ఒక శక్తిరూపం ఎదురుగా వచ్చింది. మహాభూతంగా భ్రమించిన అశ్వత్థామ బాణాలు సంధించి సూటిగా వేశాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. దివ్యాస్త్రాలను వేశాడు. వేసిన ప్రతి అస్త్రాన్ని ఆ దివ్యరూపం అవలీలగా మ్రింగివేసింది.

కనులుమూసుకొని పరమ శివుని ప్రార్థించాడు అశ్వత్థామ.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఆ ప్రచండ శక్తిరూపంనుండి పరమ శివుడు ప్రత్యక్షమయ్యాడు.

చేతులు జోడించి శరణు కోరాడు అశ్వత్థామ.

"అశ్వత్థామా! నా అంశతో జన్మించినవాడవు నీవు ! పాండవ వంశం నీచేతిలో అపాండవం కాబోతున్నది. ఇది విధిసంకల్పం. నీ కార్యసాధనకు ఈ దివ్య ఖడ్గాన్ని ప్రసాదిస్తున్నాను స్వీకరించు." అంటూ దివ్య కరవాలాన్ని బహూకరించాడు.

శివతేజం నుండి ఒక కాంతిరేఖ వచ్చి అశ్వత్థామలో లీనమయింది. పరమశివునివల్ల దివ్యఖడ్గాన్ని పొందిన అశ్వత్థామ రెట్టించిన ఉత్సాహంతో పాండవశిబిరాలవద్దకు వచ్చాడు. కృతవర్మనూ కృపాచార్యుని ప్రధాన మార్గంవద్ద ఉండమని చెప్పి " కృతవర్మా ! నేను లోపలికివెళ్ళి అందినవారిని అందినట్లు పరలోకం పంపుతాను ! మీరిద్దరూ బయటవుండి ఎవరినీ వెళ్ళనీయకుండా తలలు నరకండి." అని చెప్పి ముందుగా ద్రుపదరాజు కొడుకు దృష్టద్యుమ్నునికోసం వెదకసాగాడు.

అందరూ నిద్రలో మునిగివున్నారు.

గాఢనిద్రలో మైమరచివున్న దృష్టద్యుమ్నుని చూచాడు అశ్వత్థామ. నిద్రిస్తున్నవాడి రెండు చేతులనూ త్రాళ్ళతో కడుతూ నిద్రలేపాడు. ఉలిక్కిపడి లేచాడు దృష్టద్యుమ్నుడు. లేవబోతున్న వాడి మర్మస్థానాల్లో ఎగిరితన్నాడు. నిద్రకళ్ళను విప్పార్చి చూడబోయిన వానిముఖంమీద బలంగా గుద్దాడు. ఎవరు ఎందుకు కొడుతున్నారో ఊహించుకోలేక పోయాడు దృష్టద్యుమ్నుడు.

"ఒరేయ్ ద్రుపదుని కొడుకా ! నేనురా ! ద్రోణపుత్రుడ్ని అశ్వత్థామను! ఎంత అన్యాయంగా చంపావురా నా తండ్రిని ! " అంటూ దృష్టద్యుమ్నుని నరనరాలను కత్తితో బయటకులాగి పటపటత్రెంచివేశాడు. పిడిగ్రుద్దులతో క్రుమ్మి ఎముకలు విరిచాడు. నిలువుశరీరాన్ని వెనక్కి విరిచి జీవంతనరకాన్ని కలిగించాడు. చిత్రహింసలు పెట్టాడు. దృష్టద్యుమ్నుడి తలను మెలిత్రిప్పుతూ విరిచివేశాడు.

" అశ్వత్థామా ! ఈనరకం భరించలేను ! నన్ను చంపేయ్ ! "అన్నాడు దృష్టద్యుమ్నుడు ఒక్క కత్తివ్రేటుతో దృష్టద్యుమ్నుని తల నరికివేశాడు అశ్వత్థామ.

"తండ్రీ! ద్రోణాచార్య పితృదేవా ! ఎక్కడున్నావునీవు! నిన్ను అన్యాయంగా చంపిన వీని రక్తంతో నీకు తర్పణం వదలుతున్నాను. ఏ లోకాన



నీవున్నా నీఆత్మకు శాంతి కలుగుగాక " అంటూ దృష్టద్యుమ్నుని రక్తాన్ని దోసిటపట్టి తర్పణచేశాడు.

యుద్ధంముగిసిందిగదా అనుకొని ఏమూలనో కత్తులు పడవేసి హాయిగా నిద్రబోతున్నారందరూ. పాండవులకోసం వెదికాడు అశ్వత్థామ. ఒకశిబిరంలో ఆదమరచి నిద్రపోతున్న ద్రౌపదీ పుత్రులను ఐదుగురిని చూచి పాండవులుగా భ్రమించాడు. గుడారాన్ని చీల్చుకొని లోనికి ప్రవేశించాడు. పరమేశ్వర ప్రసాదితమైన దివ్య ఖడ్గంతో ప్రతివింధ్య , శృతసోమ, శృతకీర్తి , శతానీక , శృతసేనులనైదుగురిని ఒక్కదెబ్బతో తలలు నరికాడు.

నిద్రలోవున్న శిఖండి అలజడివిని కళ్ళునలుపుకొంటూ లేచాడు. శిఖండిని చూచాడు అశ్వత్థామ. చూస్తూనే ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఏరా! ఆడా మగా కాని కాపురుషుడా ! భీష్మమరణానికి నీవేగదరా కారణం!" అంటూ మొదట కాళ్ళను నరికాడు. తరువాత చేతులను నరికాడు. చివరిగా తల నరికివేశాడు. మరణించిన ఉపపాండవుల ఐదుగురి తలలను చేతబట్టుకొని బయటకు వచ్చి పాండవగుడారాలకు నిప్పుపెట్టాడు.

MOHANPUBLICATIONS.COM

పాండవశిబిరాలనుండి బయటకువచ్చి పారిపోబోతున్న సైనికులందరినీ కృతవర్మ కృపాచార్యులు కలిసి ఊచకోత కోశారు.

పాండవ శిబిరం మొత్తం శవాలరాశిగా మారింది.

ఒక్కరంటే ఒక్కరిని కూడా మిగల్చకుండా ఊడ్చివేశారు.

అశ్వత్థామ ఉపపాండవుల తలలను తీసుకొని రథమెక్కి కృతవర్మ కృపాచార్యులతో కలసి దుర్యోధనుడు పడివున్న ప్రదేశానికి చేరుకొన్నాడు.

అపుడే తెలతెలవారుతూవుంది.

దుర్యోధనుని తలను తన వడిలో పెట్టుకొని చెవిదగ్గరగా చెప్పాడు అశ్వత్థామ.

"దుర్యోధన మహారాజా ! జాగ్రత్తగా విను ! పాండవులను చంపాను. ద్రుపదుని కొడుకు దృష్టద్యుమ్నుని చీల్చి చెండాడాను. భీష్ముని మరణకారకుడైన శిఖండిని ముక్కలుముక్కలుగా తరిగివచ్చాను. పాంచాల సైనికులందరినీ పూడ్చిపెట్టాను. ఇదిగో చూడు ! పాండవుల తలలు తరిగి తెచ్చాను."

దుర్యోధనుని చెవిదగ్గర పెద్దగా అరుస్తూ చెప్పిన అశ్వత్థామ మాటలకు కనులు విప్పార్చి చూచాడు దుర్యోధనుడు. ఆ చిరువెలుగులోనే అశ్వత్థామ తరిగి తెచ్చిన తలలు పాండవుల శిరస్సులు కావని గుర్తించాడు దుర్యో

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధనుడు. "అశ్వత్థామా! చీకటిలో పొరపాటు జరిగిపోయింది. నీవు చంపినది పాండవులను కాదు ! పాండవులవల్ల ద్రౌపదికి పుట్టిన ఉపపాండ వులు వీరు " అన్నాడు. తాను తరిగితెచ్చిన తలలు పాండవులవి కావని అపుడు గుర్తించాడు అశ్వత్థామ. జరిగిన పొరపాటుకు పశ్చాత్తాప పడుతున్న అశ్వత్థామతో ఇలా అన్నాడు దుర్యోధనుడు.

" మిత్రమా ! అశ్వత్థామా ! భీష్మ ద్రోణ కర్ణాదులుకూడా కలిగించని ఆనందాన్ని నాకు కలిగించి ప్రభుఋణం తీర్చుకొన్నావు ! ఈ చివరి నిముషంలో సంతోషం కలిగించావు ! ఇక ఈ హస్తినాపుర సామ్రాజ్యంలో ఏం మిగిలింది ! భర్తలుచచ్చి, విధవస్త్రీలతో నిండిన ఈ రాజ్యాన్ని ధర్మరాజే పరిపాలించుకోనీ ! నాకోసం ప్రాణాలర్పించిన మనవారినందరిని కలుసు కోవటానికి వెళుతున్నాను. కృపాచార్యదేవా ! కృతవర్మా ! ఆచార్య పుత్రా ! ఇక నాకు శలవు ! నా తలిదండ్రులతో నేను వీరమరణం పొందానని విన్నవించండి. " అంటూ సుయోధన సార్వభౌముడు శాశ్వత నిద్రకు అంకిత మయ్యాడు.

అధికార దర్పంతో విర్రవీగిన వీరసింహం కనపడని లోకాలకు కదలి వెళ్ళింది.

ఈ లోకంలో ఏవరైనా తనవారికోసమే శ్రమించి తనువు చాలిస్తారు. కానీ దుర్యోధనునివంటి దురభిమాన వ్యక్తులు తనకోసం తనవారినందరిని తనువు చాలించేట్లు చేస్తారు. ద్వేషం, అసూయ, దురభి.మానం, దురహంకారం మనసునిండా నింపుకొని ఎదుటివారిని బాధిస్తూ చివరికి తాముకూడా బాధపడతారు. కాబట్టే రక్తసంబంధీకులందరినీ రక్తపు మడుగుల్లో ముంచి ఆఖరికి తానుకూడా మునిగి పోయాడు. ధృతరాష్ట్రుని వంటి తండ్రికి దుర్యోధనునివంటి కొడుకులే పుడతారు. అవును ! కన్న మమకారంతో కర్తవ్యం మరచిపోయి అతిగారాబంతో పుత్రులను పెంచే తండ్రులందరూ ధృతరాష్ట్రులే ! అందుకే నూరుమందినికన్నా చివరకు పిండంవేయించు కోవటానికి కూడా గతిలేనివాడయ్యాడు ధృతరాష్ట్రుడు.

అశ్వత్థామ చేసిన కిరాతకం విన్న ధర్మరాజు పెనువృక్షంలాగా కూలిపోయాడు. భీమార్జున నకుల సహదేవులు దుఃఖిస్తుంటే కృష్ణ సాత్యకి యుయుత్సులు శాంతింప జేశారు. కానీ ద్రౌపదీ దుఃఖాన్ని ఎవరూ శాంతింపచేయలేకపోయారు.



ద్రౌపది అందరివంకా చూస్తూ " ఆర్యపుత్రులారా ! నేనింక జీవించను! నాకన్న బిడ్డలు పోయిన చోటికే నన్నుకూడా పంపించండి ! అయ్యయ్యో ! ఎంతటి దుర్మార్గుడు ఆ గురుపుత్రుడు ! నిద్రిస్తున్నవారిని ఎలాచంపగలిగాడు! బ్రాహ్మణ వంశంలో పుట్టిన కసాయివాడు ఆ అశ్వత్థామ! ఆర్యపుత్రా భీమసేనా ! నా దుఃఖాన్ని తెలుసుకోగలిగిన వాడవు నీవే! నా ఆపదలనన్నిటి నుండి నీవేరక్షించావు! నాకు పుత్రశోకం కలిగించిన ఆ అశ్వత్థామను శిక్షించండి ! వెళ్లండి ! లేకుంటే నేను ఆత్మాహుతి చేసుకొని మరణిస్తాను!"

అంటూ క్రిందబడి పొర్లిపొర్లి ఏడ్చింది.

ద్రౌపది దుఃఖాన్నిచూచి చలించిపోయిన భీమసేనుడు సహదేవుని తోడుతీసుకొని గదాధరుడై ఎవరితోనూ చెప్పకుండానే రథమెక్కి అశ్వత్థామ బయలుదేరి వెళ్ళిన గుర్తులు చూచుకొంటూ ముందుకెళ్ళాడు.

ఎవరికీ చెప్పాపెట్టకుండా భీముడు సహదేవుని తీసుకొని ఆవేశంగా వెళ్ళగానే కృష్ణుడు " ధర్మరాజా ! భీముడెంత ఆవేశపరుడో అశ్వత్థామకూడా అంతే ఆవేశపరుడు ! అశ్వత్థామవద్ద దివ్యాస్త్రాలున్నాయి ! ఆ అస్త్రాలను ఎవరూ నిర్జించలేరు ! వెంటనే మనమూ బయలుదేరి వెళ్ళకపోతే అనర్థం జరుగుతుంది. " అన్నాడు.

వెంటనే ధర్మజ కృష్ణార్జునులు భీముడు వెళ్ళిన దారివెంట బయలు దేరారు. అశ్వత్థామ రథపు గుర్తులను అనుసరిస్తూ వెళ్ళిన భీముని రథం వ్యాసాశ్రమం వద్దకు దారితీసింది. భీముడు రథందిగి కలయచూచాడు. అశ్వత్థామ శరీరంనిండా విబూదిపూసుకొని పద్మాసనంవేసి కూర్చొని వున్నాడు. భీముడు ముందుగా వ్యాసులవారికి నమస్కరించాడు. అశ్వత్థామకు దగ్గరగావెళ్ళి "అశ్వత్థామా ! ఆశ్రమం వదలి బయటకు రా ! చేయరాని దుర్మార్గంచేసి అమాయకుడిలా కూర్చున్నావా! ఇది మహర్షు లుండే దివ్యాశ్రమం! నీవంటివారు అడుగుపెట్టటానికికూడా అర్హులుకారు! వ్యాసాశ్రమంనుండి బయటకు రా ! అంతా చేసి చివరకు దుర్యోధనుడు సరోవరంలో దాగినట్లుగా నీవు ఈ వ్యాసాశ్రమంలో దాగివుంటే వదలి పెడతాననుకొంటున్నావా ! దుర్యోధనునికి పట్టినగతే నీకూ పట్టిస్తాను ! " బుసలు కొట్టాడు భీమసేనుడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అంతలో కృష్ణార్జున సమేతంగా ధర్మరాజు రావటం చూచాడు అశ్వత్థామ. తడబడిపోయాడు. తనకేదో అపకారం జరుగబోతున్నదని ఊహించి భయభ్రాంతుడు అయ్యాడు. వ్యాసాశ్రమంలో వుండగా తనను ఏమీచేయలేరు. ఎందుకంటే ఋషుల ఆశ్రమం రక్తసిక్తం చేయకూడదు. అందుకే అక్కడకొచ్చాడు. అయినా మనసులో భీతిపోవటంలేదు.

ఏదో మహాఘోరం జరుగబోనున్నదని ఊహించాడు అశ్వత్థామ. ప్రక్కనేవున్న దర్భపుల్లను తీసుకొని మంత్రించి " ఇది పాండవులను నాశనం చేయుగాక" అంటూ విసరివేశాడు. అది 'బ్రహ్మశిరోనామకాస్త్రం!' దీనినే బ్రహ్మాస్త్రం అనికూడా అంటారు. అశ్వత్థామ మంత్రించి విసిరిన దర్భపుల్ల మహాస్త్రంగామారి పిడుగుల శబ్దాన్నిచేస్తూ మహాగ్ని జ్వాలచిమ్ముతూ పైకి లేచింది. అందరూ భయపడ్డారు.

కృష్ణుడు అర్జునునితో "పార్థా! అది బ్రహ్మశిరోనామక మహాస్త్రం ! మహాశక్తివంత మైన ఆ దివ్యాస్త్రాన్ని అదే అస్త్రంతో ప్రతిఘటించు!" అన్నాడు.

అర్జునుడు బ్రహ్మాస్త్రానికి ప్రతిగా బ్రహ్మాస్త్రాన్ని వేశాడు.

బ్రహ్మాస్త్రాలు రెండూ పైకి లేచాయి. ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఆ అస్త్రాల ధాటికి భూమి కంపించి పోయింది. ఆకాశాన తిరుగుతున్న అనేక పక్షిలోకం నేలబడి ప్రాణాలు విడిచాయి.

ఈ అనాహుతాన్ని గమనించిన వ్యాస మహర్షి అక్కడి మునులకు భయపడ వద్దని చెప్పి అర్జునుని పిలిచి " నాయనా ! అర్జునా ! అస్త్రాన్ని ఉపసంహరించు ! లేకుంటే లోకనాశనం జరుగుతుంది. మహాశక్తివంతమైన దివ్యాస్త్రాలను మానవుల పై ప్రయోగించరాదు కదా " అని మందలించాడు.

"భగవాన్! నేను ఉపసంహరిస్తాను ! అశ్వత్థామను కూడా ఉపసంహ రించమని చెప్పండి ! " అన్నాడు అర్జునుడు వినయంగా.

వ్యాస మహర్షి అశ్వత్థామను కోపంగానే అనునయిస్తూ " అశ్వత్థామా! ఏమిటిది ! బ్రహ్మవంశ సంజాతుడవు ఏమిటీ అకార్యం ! బ్రహ్మాస్త్రాన్ని ఉపసంహరించు ! "

అపుడు అశ్వత్థామ వ్యాసునికి నమస్కరిస్తూ "మహాత్మా ! నాకు బ్రహ్మాస్త్ర ప్రయోగం మాత్రమే తెలుసు ! ఉపసంహారం తెలియదు !



పాండవుల మీదికి ప్రయోగించిన ఈ అస్త్రాన్ని మరు మంత్రంతో పాండవ స్త్రీల గర్భపిండాలను నాశనం చేసేట్లుగా చేయగలను." అన్నాడు.

మరోమార్గంలేక అంగీకరించాడు వ్యాసమహర్షి

అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్రం పాండవ స్త్రీలగర్భాలను నాశనం చేసింది.

అర్జునుడు తన బ్రహ్మాస్త్రాన్ని ఉపసంహరించుకొన్నాడు.

వ్యాస మహర్షి అశ్వత్థామను పిలిచి " ద్రోణాచార్య పుత్రా ! బ్రాహ్మణ కులంలో పుట్టినవారు లోకహితాన్ని సర్వజన కళ్యాణాన్ని కోరుకోవాలిగాని ప్రజానాశన కార్యం చేయవచ్చునా ! భరద్వాజవంశంలోపుట్టి భరతవంశ నాశనానికి పాల్పడతావా ! " అంటూ మందలించాడు.

"నాతండ్రి ద్రోణాచార్యులవారిని అన్యాయంగా చంపారు ఈ పాండవులు! దాని ప్రతీకార భావమే నన్ను ఈపనికి పురికొల్పింది." అన్నాడు అశ్వత్థామ.

వేదవ్యాస మహర్షి అశ్వత్థామను సముదాయిస్తూ " నాయనా! పుట్టటం అంటూ జరిగిన ఏ ప్రాణిఅయినా ఏవస్తువైనా గిట్టితీరవలసిందే ! నీ తండ్రి ద్రోణుడేకాదు, నేను నీవు ఇక్కడున్నవారందరమూ ఏదో ఒకరోజు మరణించి తీరవలసిందే! నీతండ్రి పాండవులవల్ల మరణించలేదు ! ద్రోణుని వధించటంకోసమే ద్రుపదుడు మహాయాగంచేసి అగ్నిదేవుని వరంవల్ల దృష్టద్యుమ్నుని పొందాడు. ఆ వరప్రభావంవల్ల నీతండ్రిని ద్రుపదుని కొడుకు వధించాడు. దీనికి పాండవులు నిమిత్త మాత్రులు. ఇక భీష్ముని మరణ విషయానికొస్తే ఆయన తండ్రివల్ల 'స్వచ్ఛంద మరణ వరం' పొందినవాడు. ఆయన కోరుకొంటేనే మరణించగలడుగానీ పదిమంది అర్జునులు కూడా ఆయనను వధించలేరు. అంతేకాకుండా మరణంకోసమే ఆయన కురుక్షేత్రా నికి వచ్చాడు. అకారణంగా పాండవద్వేషం పెంచుకొన్నావు! నీవు చేసిన నేరానికి శిక్షగా నీ శిరోమణిని పాండవలికిచ్చి వారికోపాన్ని శాంతిపచేయి!" అన్నాడు.

అశ్వత్థామ ఖిన్నుడై "మహర్షీ ! ఈ శిరోరత్నం నాకు ఈశ్వర ప్రసాది తంగా జన్మతఃవుంటున్నది ! ఈ శిరోమణి మహిమవల్ల రోగభయం, ఆకలి బాధ, ముసలితనం, ప్రాణభయం కలుగవు ! అమూల్యమై నాప్రాణ సమాన మైన నాశిరోమణిని మీఆజ్ఞను అనుసరించి ఇస్తున్నాను " అంటూ అయిష్టం

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



గానే శిరోమణిని బాణంతో పెకలించి వ్యాసమహర్షికిచ్చాడు. అంతవరకూ మౌనముద్రదాల్చిన కృష్ణుడు కోపంగా అశ్వత్థామ వంక చూస్తూ "అశ్వత్థామా! నీవు అభిమంత్రించి వదలిన బ్రహ్మశిరోనామ కాస్త్రంతో పాండవ కులకాంతల గర్భసంచులు మాడిపోగలవేమోగాని అభిమన్యుని రక్తంతో ఉత్తరాదేవి గర్భానవున్న పాండవవంశాంకురాన్ని ఏమీ చేయకుండా నా శక్తితో నిరోధించాను. పాండవ వంశాంకురాన్ని నేను కాపాడి తీరుతాను! కానీ బ్రాహ్మణ పుత్రా ! బ్రహ్మాస్త్ర ప్రయోగం చేసి శిశుహంతకుడవయ్యావు! నీవు చేసిన పాపానికి మూడువేల సంవత్సరాల వరకూ శాశ్వత రోగగ్రస్తుడవై ఆకలితో అలమటిస్తూ ,ఏకాకివై దుర్భర జీవితం గడుపుతావు ! " అంటూ కృష్ణుడు అశ్వత్థామను శపించాడు.

కోపంతోవున్న పాండవులు శాంతించారు.

పుత్రశోకంతో అలమటిస్తున్న ద్రౌపదీదేవికి అశ్వత్థామ శిరోరత్నాన్ని ఇచ్చి శాంతింప చేశాడు భీముడు. ఆ శిరోరత్నాన్ని ధర్మరాజునకిచ్చింది ద్రౌపది.

కృష్ణుడు ద్రౌపదిని ఓదార్చుతూ –

" సోదరీ ! విశ్వేదేవతలు విశ్వామిత్ర మహర్షి శాపకారణంగా అయోనిజవైన నీకు జన్మించారు. వారి వర ప్రకారమే భవబంధాలకు దూరమై అవివాహితులుగామరణించి శాపవిముక్తిని పొందారు. దీనికి నీవు శోకించపనిలేదు పాంచాలపుత్రీ !

కృష్ణుడు ఉపపాండవుల శాపవృత్తాంతాన్ని ద్రౌపదికి వివరించిచెప్పి "సోదరీ! ఆర్యనారీతనానికి ప్రతిరూపం నీవు ! పంచభర్తృకవై పతుల ననుసరించి జీవితం సార్థకం చేసుకొన్నావు ! ఏ యుగంలోనూ లేని దాంపత్య జీవితం నీది ! రాజసవంతులైన పతులతో వ్యత్యాసమెరుగని సంసారిక జీవితం గడిపావు. నీవంటి మహిళను ఈ సృష్టి ఇంతవరకూ ఎరుగదు. నీ భర్తలకు నీవు భార్యవు మాత్రమేకాదు. మార్గదర్శివికూడా ! ఈ కురుక్షేత్ర మహాసంగ్రామ రంగానికి మూలదేవతవు నీవే ! నీ భర్తలద్వారా అసాధ్యమను కొన్నవన్నీ సుసాధ్యం చేసుకొన్నావు ! ఇక ఈ సమస్త భారతావనికి మహారాణివై వర్ధిల్లుదువుగాక ! " అంటూ ఆశీర్వదించాడు కృష్ణుడు.

"అన్నా ! దీన శరణ్యా ! మాకూ మా జీవితాలకూ నీవే దిక్కు ! నీ దయా హృదయంతో మమ్ములను సదా కాపాడుతూనే వున్నావు ! నీ



అండతోనే నా భర్తలు కష్టాలు దాటి పయనిస్తున్నారు. సదా సర్వదా సర్వకాలాలో నీ కరుణా కటాక్షం మాకు ఉండనివ్వు తండ్రీ " అంటూ కృష్ణుని పాదాల పైపడింది ద్రౌపది.

ఆశీర్వదించాడు కృష్ణుడు.

# స్త్రీ పర్వం

హస్తినాపుర రాజ్యమంతా స్త్రీల ఏడ్పులతో కేకలతో శోకదేవత ప్రళయ నృత్యం చేస్తున్నట్లుగావుంది. ఏ ఇంటచూచినా ఏ వీధి చూచినా స్త్రీల వేదనారోదనలే వినిపిస్తూ వున్నాయి. భర్తపోయి ఒకరు, కొడుకుపోయి ఒకరు, తండ్రిపోయి ఒకరు, సోదరుడు పోయి ఒకరు విలపిస్తూవున్నారు.

హస్తినాపుర రాజమందిరంలో ధృతరాష్ట్రుడు కూడా నూర్గురు పుత్రులను పోగొట్టుకొని విలపిస్తున్నాడు. విదుర సంజయులు ఎంతగానో ధృతరాష్ట్రుని ఓదారుస్తూ వున్నారు.

పితృశోకం భరించగలరుగాని, పుత్రశోకం భరించటం దుస్సహం గదా!

"ధృతరాష్ట్ర మహారాజా! శాంతించు! నీ నూర్గురు కొడుకులు రోగాల పాలై మరణించలేదు ! వీరమరణం పొందారు ! క్షత్రియులకు రణమూ మరణమూ సమానమే కదా ! " ఓదార్చాడు విదురుడు.

"విదురా ! ఇంకెక్కడి శాంతి ! నూర్గురు కొడుకులు పోయారు. ఇకనాకు దిక్కెవరు ? ఈ గ్రుడ్డివాడి బాధను ఆలించేదెవరు ? ఈ అంధునికి సహాయంగా వుండేందుకు ఒక్క కొడుకునైనా మిగల్చకుండా చేశారు కుంతి కొడుకులు."

"మహారాజా ! నిగ్రహించుకో ! ధీమంతులు మరణానికి శోకించరు! ఎంతటి మహాత్ములకైనా మరణం తప్పదు ! "అంటూ కన్నీరు తుడిచాడు సంజయుడు.

"సంజయా ! ఈ మారణకాండకు కారణం నేనే ! కృష్ణుని రాయబారాన్ని పెడచెవినిపెట్టి పుత్రప్రేమకు దాసుడనయ్యాను. దుర్యోధనుని మందలించలేని మందమతిని అయ్యాను. నావంటివానికి ఈ శాస్తి జరుగవలసిందే!"

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" ధైర్యం తెచ్చుకోండి మహారాజా ! మరణించినవారందరికీ దహన సంస్కారాలు చేయాలి. పరలోక క్రియలు నిర్వర్తించాలి " అంటూ విదురుడు చెబుతుంటే –

"శివశివా ! ఎంతటి దుర్దశ కలిగింది నాకు ! " అంటూ సొమ్మసిల్లి పోయాడు.

అంతలో వ్యాస మహర్షి వచ్చాడు.

"వచ్చావా తండ్రీ ! అంతా అయిపోయింది.. నాబిడ్డలందరూ నన్ను అనాధునిగాచేసి వెళ్ళిపోయారు. నాకిక దిక్కెవరు ! నేనెక్కడ బ్రతకాలి ! నేనుకూడా నాబిడ్డలతో బాటు స్వర్గం చేరుకొనే మార్గం చెప్పండి తండ్రీ ! ఈ దుఃఖసాగరంనుండి నన్ను రక్షించండి" అంటూ విలపించాడు ధృతరాష్ట్రుడు.

"నాయనా ! ఎన్నో ధర్మశాస్త్రాలు విన్నావు. విధిలిఖితాన్ని ఎవరు తప్పించగలరు ! నాయనా! నీపరిస్థితిని నేనుఊహించుకొనే నిన్ను ఓదార్చటానికి వచ్చాను. ఎందుకు దుఃఖిస్తున్నావు నువ్వు ! ఈ బంధుకలహం అకస్మికంగా వచ్చినదికాదు. పదమూడు సంవత్సరాలు పగతో రాజుకొని ఇప్పటికి భగ్గుమంది. నీబిడ్డలు జూదమాడటం నీకు తెలియకుండానే జరిగిందా ! ఒకసారి జూదం జరిగింది. రెండవసారి ధర్మరాజుని నీవే కబురంపి జూదమాడించావు. విదురుడు కాదని చెప్పినా వినకపోయావు. అదిమాయా జూదమని తెలియదా ! పాండవుల రాజ్యభాగాన్ని నీకొడుకు జూదరిగా గెలుచుకొన్నాడు. నీ కొడుకులరాజ్యాన్ని పాండవులు యుద్ధంచేసి క్షాత్రంతో గెలుచుకొన్నారు. కృష్ణుడు వచ్చి ఐదు పట్టణాలు ఐదుగురికీ ఇస్తే చాలన్నాడు. అపుడు ఆ మాత్రమైనా నీవు చేయ లేకపోయావు. వనవాస అజ్ఞాతవాసాలనంతరం వాళ్ళరాజ్యం వారికి ఇవ్వాల్సివుండగా నీకొడుకు మాటతప్పి యుద్ధంచేసి తీసుకోమన్నాడు. నీకొడుకు కోరిక ప్రకారమే యుద్ధం చేసి తీసుకొన్నారుపాండవులు. ధృతరాష్ట్రా ! సుయోధనుడు యుద్ధం యుద్ధం అని విర్రవీగుతుంటే వాడికి బుద్ధిచెప్పి కూర్చుండబెట్టలేక పోయావు ! కులవృద్ధుడు భీష్ముని మాటలుకూడా మీరెవ్వరూ వినలేదు. నీ బిడ్డలు నవ్వుతూ చేశారు. ఏడుస్తూ అనుభ వించారు. నీవు ఇపుడు ఏడుస్తున్నావు. ఈ ఏడుపు అపుడే ఏడ్చివుంటే ఇలా జరిగేదా! కులనాశనం జరిగుండేదా! యుద్ధంలో గెలిచికూడా పాండవులు నీ ముందుకు రావటానికి భయపడుతూ ఇంకా కురుక్షేత్రపు శిబిరాల్లోనే కూర్చొనివున్నారు. నాయనా అంబికేయా



! నీ మూఢత్వాన్నివిడచి దుఖాన్నిమరచి జరుగవలసినదేమిటో ఆలోచించు. పాండవులను హస్తినాపురికి పిలిపించి నీ పెద్దరికాన్ని నిలబెట్టు. యుద్ధంలో మరణించిన వీరులందరికీ పాండవులచేత ఉత్తరక్రియలు జరిపించు." అంటూ హితం చెప్పాడు.

ధృతరాష్ట్రుడు "తండ్రీ ! దుఃఖసాగరంలో మునిగిపోయి కర్తవ్యం మరచాను. నీ ఆజ్ఞను శిరసావహిస్తాను. నీ రాకతో నా దుఃఖం దూరమైంది." అన్నాడు.

అవసరమైనపుడు మరలా వస్తానని వ్యాసమహర్షి వెళ్ళిపోయాడు.

ధృతరాష్ట్రుడు విదుర సంజయుల సహాయంతో గాంధారినీ, కుంతినీ, నూర్గురు కోడండ్రనూ తీసుకొని కురుక్షేత్రానికి బయలుదేరాడు. దారిలో అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యుడు ముగ్గురూ ధృతరాష్ట్రుని కలిశారు. మహారాజును చూచి ముగ్గురూ కన్నీరు పెట్టుకొన్నారు. అపుడు అశ్వత్థామ "మహారాజా! నీ కొడుకులందరూ వీరమరణంపొందారు. దుర్యోధనుడు మరణసమయంలోకూడా సంతోషంగానే వున్నాడు. మరణించబోతూ దుర్యోధనుడు నాతో ఏమన్నాడో తెలుసా ! ' భరత ఖండానికి చక్రవర్తినై సర్వ సుఖాలు అనుభవించాను. వీరులందరూ మరణించిన ఈ రాజ్యంలో ఇంకా ఏం మిగిలింది ! ఈ విధవల రాజ్యాన్ని ధర్మరాజే పరిపాలించుకోనీ! సర్గంలో వున్న నావారినందరినీ కలుసుకోవటానికి వెళుతున్నానని నా తల్లిదండ్రులతో చెప్పు' అన్నాడు. మహారాజా ! దుర్యోధన వంశాన్ని పాండవులు ఏ విధంగా నాశనం చేశారో ఆ విధంగానే నేను పాండవ వంశాన్ని సమూలంగా నాశనం చేశాను ! బ్రహ్మాస్త్రం ప్రయోగించి పాండవ స్త్రీలకెవరికీ పిల్లలు కలుగకుండేట్లు చేశాను. మీ ఉప్పు తిన్నందుకు నా ఋణం తీర్చుకొన్నాను. నా శేష జీవితం తపస్సు చేసుకొంటూ గడుపుతాను. కృపాచార్యుల వారిని మీతో తీసుకువెళ్ళండి." అని చెప్పి కృపాచార్యులవారిని అప్పగించి అందరివద్దా శలవు తీసుకొని భారమనస్కుడై కాలినడకన కారడవుల వైపు ప్రయాణం సాగించాడు అశ్వత్థామ.

కృతవర్మ ద్వారకా నగరానికి రథమెక్కి వెళ్ళిపోయాడు.

ధృతరాష్ట్రుడు స్త్రీజనసమేతంగా కురుక్షేత్రానికి వస్తున్నాడని తెలిసిన పాండవులు వారందరికోసం ఒక పెద్ద గుడారాన్ని వేయించారు. కృష్ణుడు ధర్మరాజుతో "ధర్మజా! మీకందరికీ ఇది పరీక్షాసమయం ! ఎవరూ సహనాన్ని

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కోల్పోయి మాట్లాడకూడదు." అంటూ హెచ్చరించాడు. తరువాత భీమునితో "భీమసేనా! మనగుడారంలో నీ ప్రతిరూప సమానమైన ఒక ఉక్కు విగ్రహం వుంది. ఆ విగ్రహాన్ని ఇక్కడకు తీసుకొని రా !" అని ఆజ్ఞాపించాడు.

"ఉక్కు విగ్రహమా ! అటువంటిదేదీ మన శిబిరంలోలేదే ! " అన్నాడు భీముడు.

" ఉంటుంది ! నీవు సరిగా చూచివుండవు ! " అన్నాడు కృష్ణుడు.

" కృష్ణా ! ఉక్కు విగ్రహంతో పనేమిటిపుడు ! " అడిగాడు ధర్మజుడు.

" పనివుంది ! నీవే చూస్తావుగదా ! తొందరేమిటి!" అన్నాడు కృష్ణుడు.

కురుస్త్రీ పరివారంతో విదుర సంజయ కృపాచార్య సమేతంగా ధృతరాష్ట్రుడు కురుక్షేత్రానికి వచ్చి చేరాడు. కౌరవ కులస్త్రీలందరితోపాటుగా కర్ణుని భార్య చంద్రమతీదేవికూడా వచ్చింది. వస్తూనే అందరూ పెద్దపెట్టున ఒక్కసారిగా ఏడ్చారు. అందరినీ శాంతింప చేశాడు విదురుడు. ధర్మరాజు భార్యాసోదరసమేతంగా ధృతరాష్ట్రునికి సమీపంగా నిలబడి వినమ్రంగా చేతులుకట్టుకొని నిలుచున్నాడు. మరొక ప్రక్కగా సాత్యకీ సమేతంగా కృష్ణుడున్నాడు. అందరిలోనూ దైన్యంతో నిండిన మౌనం తారాడుతూవుంది.

ధర్మరాజు ధృతరాష్ట్రుని ఎదురుగా నిలబడి "తండ్రీ ! నేను ధర్మరాజును! మీపాదాలకు నమస్కరిస్తున్నాను." అంటూ కాలంటి ప్రణమిల్లాడు. తరువాత భీమసేనుడు నమస్కరించటానికి ముందుకు రాబో తుండగా 'వలదు' అంటూ సైగ చేశాడు కృష్ణుడు. తరువాత అర్జునుడు నకులుడు సహదేవుడు తమతమ పేర్లు చెప్పుకొంటూ నమస్కరించారు. ద్రౌపది గాంధారీదేవికి కుంతికి నమస్కరించింది.

" ధర్మజా ! భీముడెక్కడ ! " అడిగాడు ధృతరాష్ట్రుడు.

" తండ్రీ ! ఇక్కడేవున్నాను " బదులిచ్చాడు భీముడు.

" నీమీది భయంతో దూరంగా నిల్చున్నాడు తండ్రీ ! " సర్ది చెప్పాడు ధర్మజుడు.

ధృతరాష్ట్రుడు " నాయనా ! భీమా ! పెదతండ్రిదగ్గర భయమెందుకు! రా ! దగ్గరకు రా ! వచ్చి ఈ ముసలి గ్రుడ్డి తండ్రిని ఒకసారి మనసారా కౌగలించుకో ! నీ బాహువుల్లో పుత్రశోకం మరచిపోతాను. రా ! భీమసేనా!" అంటూ ఆహ్వానించాడు.



కృష్ణుడు భీమసేనుని వెళ్ళవద్దని సైగచేసి అంతకు ముందే అక్కడ సిద్ధంగావుంచిన ఉక్కుప్రతిమను ధృతరాష్ట్రునిముందు పెట్టమని సైగచేశాడు. భీమసేనుడు చెప్పినట్లుగానే చేశాడు. ధృతరాష్ట్రుడు ఉక్కువిగ్రహాన్ని భీమునిగా భావించి గట్టిగా కౌగలించుకోగానే ఆ ప్రతిమ ముక్కలు ముక్కలుగా విరిగి పోయింది.

తత్తరపడిపోయాడు ధృతరాష్ట్రుడు. అక్కడున్నవారందరూ అవాక్కైపోయారు. జరిగినమోసం తెలుసుకొని ధృతరాష్ట్రుడు ఏడుస్తూ క్రిందపడిపోయాడు. ధృతరాష్ట్రుని దుష్టబుద్ధికీ, బాహుబలానికీ బిత్తరపోయాడు విదురుడు. పాండవులైదుగురూ చేతులెత్తి వాసుదేవునికి కృతజ్ఞతగా నమస్కరించారు.

కృష్ణుడు విలాసంగా నవ్వుతూ " మామా ! ధృతరాష్ట్ర మహారాజా ! ఇంత జరిగినా నీ బుద్ధి మారలేదేమయ్యా ! నీ బాహుబంధంలో భీమసేనుని చంపాలని చూచావు. నీ కొడుకులను చంపాడన్న కసితో ప్రేమనటించి భీముని చంపచూస్తావా ! పాండవరక్షగా నేనున్నంతవరకూ నీవంటి నయవంచకుల జిత్తులు ఫలించవు ! నీవు నీ కొడుకులను మందలించి పెంచటం చేతకాక పుత్రప్రేమకు దాసుడవయ్యావు ! నీ కొడుకులు మూర్ఖులు ! కులనాశకులు ! మామా ! భీముని చంపితే దుర్యోధనుడు బ్రతికి వస్తాడా! మితిమించిన నీ పుత్రప్రేమను ఇకనైనా కట్టిపెట్టు ! బుద్ధి తెచ్చుకో ! నీవు నీ మనసును మరలించకుంటే నీకిక ఉత్తమ గతులు ప్రాప్తించవు ! మహారాజా! నీ కొడుకులు పాండవులకు ఎన్నెన్ని అపకారాలు చేశారో నీకు తెలియదా ! ఒకసారైనా నీ కొడుకుల్ని గట్టిగా మందలించగలిగావా! తులసివనంలో తుమ్మ చెట్లను పెంచినట్లు పెంచావు ! నీవంటి తండ్రులకు ఎవరికైనా ఇదే జరుగుతుంది. ఇంతే జరుగుతుంది ! నీవు చేసినదాన్నే నీవిపుడు అనుభవిస్తున్నావు ! " మందలించాడు కృష్ణుడు.

తాను చేసిన తప్పుకు తలబాదుకొన్నాడు ధృతరాష్ట్రుడు.

"చాలు కృష్ణా ! చాలు ! నీ మాటలు ఈటె పోటుల్లా వున్నాయి ! వాసుదేవా ! నన్ను మన్నించు ! పుత్రశోకంలో మునిగిపోయి ఏం చేస్తున్నానో తెలియని ఉన్మాది నయ్యాను. పాండవులు కూడా నా పుత్రులేనన్న విషయం మరచి మందమతినయ్యాను. ఇంకెప్పుడూ ఇటువంటి పొరపాటు చేయను. మంచి మనసుతో నన్ను మన్నించు "

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పశ్చాత్తాపంతో చేతులు మోడ్చి వేడుకొన్నాడు ధృతరాష్ట్రుడు.

ధర్మరాజు గాంధారీదేవిని సమీపించి "తల్లీ ! జరిగిందేదో జరిగి పోయింది. మేముమాత్రం నీకు బిడ్డలం కాదా ! మాకు మా అమ్మ కుంతీదేవి ఎంతో నీవూ అంతే. మమ్ములను మన్నించి జరిగినదంతా మరచిపో తల్లీ!" అన్నాడు.

క్షమాభిక్షను అర్థిస్తున్న ధర్మరాజుపై కోపంతో గాంధారీదేవి కన్నులకు కట్టుకొన్న బట్టను తప్పించి ధర్మజుని చూడబోయింది. ఆ నిముషంలోనే వ్యాసమహర్షి అక్కడ ప్రత్యక్షమై గాంధారి ప్రయత్నాన్ని వారించాడు. గాంధారి నేత్రదృష్టి కొద్దిగా సోకిన ధర్మజుని కాలిమునివ్రేళ్ళు నల్లగా మాడిపోయాయి. గాంధారి నేత్రదృష్టి ధర్మరాజుపై పూర్తిగా పడివుంటే ఈపాటికి మాడిమసిగా మిగిలిపోయేవాడు. వ్యాస మహర్షి వచ్చి ధర్మజుని కాపాడి బ్రతికించాడు.

వ్యాసమహర్షి గాంధారితో " గాంధార రాజపుత్రీ! ఏం చేయ బోతున్నావు? నీ పాతివ్రత్య ప్రభావంతో ధర్మరాజును కాల్చివేయాలని చూస్తున్నావా! నిష్కళంకచరితురాలివైన నీవు చేయదగిన పనేనా ఇది ! దుర్యోధనుడు యుద్ధరంగానికి వెళ్ళబోతూ ఆశీస్సులకోసం నీవద్దకు వచ్చినపుడు నీవేమని దీవించావో గుర్తుందా ! "యతోధర్మ తతోజయః ' అన్నావు ! ధర్మమున్నచోట విజయముంటుంది ధర్మానికి విజయం కలగాలి. అనిదీవించావు. నీ దీవెన ప్రకారమే ధర్మం గెలిచింది. పుత్రశోకంలోపడి వివేకాన్ని మరచిపోతున్నావు. పాండవులు నీ బిడ్డలు. మీ వృద్ధాప్యజీవితం వారిదగ్గరే ముగియవలసి వున్నది." అంటూ హితం చెప్పాడు వ్యాసమహర్షి.

గాంధారి శాంతురాలై "మహర్షీ ! నా అజ్ఞానాన్ని మన్నించండి ! ధర్మరాజు ధర్మంతప్పి అన్యాయంగా గదాయుద్ధం చేయించి దుర్యోధనుని చంపించాడుగదా ! ఆ దుఃఖమే నన్ను ఈ దుష్కార్యానికి పురికొల్పింది. గదాయుద్ధంలో నడుముకి క్రింది భాగాన కొట్టకూడదు కదా ! ఒంటరిని చేసి మోసంతో చంపటం న్యాయమేనా ? అంతేకాదు మునీంద్రా ! సువిశాల భరతఖండాన్ని పరిపాలించిన సార్వభౌముని తొడలువిరచి క్రిందవైచి దుర్యోధనుని తలను ఎడమకాలితో తన్నాడు భీముడు. అదికాక యుద్ధరంగంలో దుశ్శాసనుడి గుండెచీల్చి ఈ భీముడే రక్తం త్రాగాడట ! వీడు ఏ జన్మనెత్తాడు? మానవ జన్మనెత్తాడా! రాక్షస జన్మనెత్తాడా! చెప్పండి మహర్షీ!" అంటూ వలవల ఏడ్చింది గాంధారి.



మౌనమైపోయాడు వ్యాసమహర్షి.

అపుడు భీమసేనుడు గాంధారికి దగ్గరగావచ్చి "అమ్మా! తప్పుచేసి వుంటే నాకు శిక్షవేయాలిగాని, ధర్మమూర్తిఅయిన మా అన్నయ్యను శిక్షిస్తావా! ఆనాడు కురుసభలో ద్రౌపదికి తొడలు చూపించి రమ్మని సైగ చేశాడు దుర్యోధనుడు. నాటి ప్రతిజ్ఞను తీర్చుకోవటంకోసం నేను నాభి క్రింద కొట్టవలిసి వచ్చింది. దుశ్శాసనుడు ఏంచేశాడో నీకు తెలియదాతల్లీ ! నిండు సభలో పాంచాలి జుట్టుపట్టి చీరలాగి మానభంగం చేయబోయాడు. అందుకే వాడి గుండెలు చీల్చి నా ప్రతిజ్ఞలు నెరవేర్చు కొన్నాను. పాపపుణ్యాల గురించి నాకు తెలియదు. నేను దుశ్శాసనుడి రక్తం త్రాగానని అన్నావు గదమ్మా ! నేను రక్తంత్రాగలేదుతల్లీ! త్రాగినట్లుగాచేసి పెదవులకు పూసు కొన్నాను. మానవ రక్తం త్రాగటానికి నేను రాక్షసుడనుకాదు."

భీముని సమర్థనకు శాంతించింది గాంధారి.

పాండవులు కుంతీదేవికి నమస్కరించి ఆశీస్సులందుకొన్నారు. మనుమలందరూ అశ్వత్థామ చేతిలో మరణించిన విషయం గుర్తు తెచ్చుకొని కన్నీరు కార్చింది కుంతి. శాంతపరిచాడు వాసుదేవుడు.

గాంధారిదేవి వ్యాసమహర్షికి నమస్కరిస్తూ " పరాశరనందనా! నాదొక కోరిక! నా భర్త పుట్టంధుడుకావటంవల్ల కళ్ళకు గంతలు కట్టుకొని పతివ్రతా ధర్మాన్ని అనుసరిస్తున్నాను. నాకు యుద్ధంలో వీరమరణంపొందిన వీరులంద రినీ తుదిసారి చూడాలని కోరికగావుంది. నా కళ్ళగంతలు తీయకుండా దర్శించేభాగ్యం కలిగించండి భగవాన్ ! అని ప్రాధేయపడింది.

వ్యాసమహర్షి గాంధారి కోరికను మన్నిస్తూ "గాంధారీ! నీవు ఇక్కడేవుండి కురుక్షేత్రమంతా చూడగలిని దివ్యదృష్టిని ప్రసాదిస్తున్నాను. ఈ దివ్యదృష్టి నీకు కొద్దిసమయమేవుంటుంది. చూడు ! " అని మంత్రజలాన్ని ఆమె పైచల్లాడు.

అందరికీ పరలోక క్రియలు నిర్వర్తించమని చెప్పి వెళ్ళిపోయాడు వ్యాసుడు. వ్యాసుడిచ్చిన దివ్యదృష్టితో గాంధారీదేవి కురుక్షేత్రమంతా కలయ చూచింది. ఒక్కొక్కరినీ చూస్తూ విలపిస్తూ గుండెలు కొట్టుకొంటూవుంటే ఆమెనెవరూ ఆపలేక పోయారు. తలలుత్రెగి, కాళ్ళు చేతులు సంహరింపబడి, గ్రద్దలూ, నక్కలూ పీక్కుతిన్న వీరులందర్నీ చూచి అగ్నిపర్వతంలా మండిపోయింది గాంధారి. కృష్ణుని తనవద్దకు పిలిపించుకొన్నది గాంధారి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



“ పిలిచావా అత్తా ! ” అంటూ వచ్చాడు కృష్ణుడు.

“ వచ్చావా కృష్ణా ! ”

“ పిలువనంపితే రాకుండా ఉంటానా ! ” అన్నాడు కృష్ణుడు.

“కృష్ణా ! నీ మాటలలోవున్న తీపిదనం నీచేతలకు లేదు ! కపటనాటక పాత్రధారివీ కురుక్షేత్ర యుద్ధ సూత్రధారివి ! కురుపాండవులకు సంధి చేయాలని నిజంగా నీవు కోరుకొంటే సంధి జరిగివుండేదికాదా ! యుద్ధం జరిగించటం నీ సంకల్పం. దాయాదుల వైషమ్యాలను రక్తంతో కడిగించావు. దీనికంతా నీవే కర్తవు. ఎందుకిలా చేశావయ్యా ! లక్షలాది పుణ్యస్త్రీల పసుపు కుంకుమలు నేలరాల్చి వైధవ్యాన్ని నెత్తినపెట్టావు. కృష్ణా ! అదిగో వింటున్నావా! భరతసామ్రాజ్య స్త్రీల ఏడ్పులు వింటున్నావా ! ఒక్క దుర్యోధనునికి బుద్ధిచెప్పటానికి ఇందరి వీరుల ప్రాణాలు బలిచేశావా ! చెప్పవయ్యా చెప్పు ! రాయభార నెపంతో వచ్చి నాబిడ్డను రెచ్చగొట్టి రక్తపాతాన్ని సృష్టించావు. నీ దమన నీతికి శిక్ష అనుభవించి తీరవలసిందే ! సరిగా విను కృష్ణా ! నేటికి ముప్పది ఆరుసంవత్సరాల తరువాత భరతకుల నాశనం ఏవిధంగా జరిగిందో అదే విధంగా అంతఃకలహాలతో యాదవ కులమంతా సర్వనాశనమైపోతుంది. ఇది నాశాపం ! ” ఏడుస్తూనే కృష్ణునికి శాపమిచ్చింది గాంధారి. చిద్విలాసంగా నవ్వాడు కృష్ణుడు.

“అత్తా! ఆంబికేయ పత్నీ ! జరుగవలసింది జరిగితీరుతుంది. విధి ఆజ్ఞకు అందరూ బద్ధులే ! ఎవరికైనా కర్మాధికారమేగానీ ఫలితాధికారం వుండదమ్మా !” అంటూ కృష్ణుడు నవ్వుతుంటే బిత్తరపోయింది గాంధారి.

గాంధారి శాపానికి పాండవులెంతగానో నొచ్చుకొన్నారు.

ధౌమ్య పురోహితుని సారథ్యంలో కృష్ణ, విదుర , ధృతరాష్ట్ర, కృపాచార్య, సంజయులతో నదీతీరానికెళ్ళి అందరికీ మరణోత్తర క్రియలు నిర్వర్తించాడు ధర్మరాజు. పేరుపేరునా పిండప్రదానం చేశాడు. తిలోద కాలిస్తున్న ధర్మరాజుకి క్షణక్షణానికీ కర్ణుడు కళ్ళలో కనబడుతుంటే విస్మయ పడుతూ కృష్ణుని దగ్గరగా పిలిచి “వాసుదేవా ! కర్ణుడు మరణించికూడా నన్ను బాధిస్తున్నాడు. మాటిమాటికీ కర్ణుని రూపం నా కళ్ళముందు కనిపిస్తూ వుంది. ఏమిటిది?” అడిగాడు ధర్మజుడు.

కృష్ణుడు మర్మంగా నవ్వుతూ “ఏముంది ధర్మజా ! కర్ణునికికూడా పిండ ప్రదానంచేసి కర్మ కాండలు నిర్వహిస్తే సరిపోతుంది.” అన్నాడు.



“ వాసుదేవా ! హాస్యమాడటానికి ఇదా సమయం ! ”

“ హాస్యంకాదు ధర్మజా ! సత్యమే చెపుతున్నాను ! ”

“ ఏమంటున్నావు కృష్ణా !”

కృష్ణుడు వెంటనే కుంతీదేవిని అక్కడకు పిలిపించాడు.

“అత్తా ! అందరికీ పిండప్రదానం చేస్తున్నాడు ధర్మజుడు. అందరితో పాటుగా కర్ణునికి కూడా పిండప్రదానం చేయమని చెప్పు ! నీవు చెబితేగాని వినేట్లులేడు ! ”

కుంతీదేవి కన్నీళ్ళతో తలవంచుకొన్నది.

“ అమ్మా ! ఏమంటున్నాడో కృష్ణుడు విన్నావా ! ” అడిగాడు ధర్మజుడు.

“అవును నాయనా ! కర్ణుడు రాధేయుడు కాదు ! కౌంతేయుడు ! నీకన్న ముందుగా నాకన్యప్రాయాన దుర్వాస మహర్షి వరప్రభావంతో సూర్య భగవానునికి జన్మించినవాడు.” అంటూ కర్ణుని తలచుకొని ఏడ్చేసింది కుంతి. అదిరిపడ్డాడు ధర్మరాజు.

MOHANPUBLICATIONS.COM

కర్ణుని జన్మరహస్యం విన్న పాండవులకు మతిచలించినట్లు అయింది.

కర్ణుని దానవీర శూర వీరవిక్రమాలు తలచుకొని కన్నీరు నింపారు అందరూ.

అన్నగారి మరణానికి కారణమయ్యామని కుమిలిపోయారు.

ధర్మజుడు కన్నీళ్ళతో కుంతిని సమీపించి “ తల్లీ ! ఎంతటి ఘోరం జరిగిపోయింది ! కర్ణుడు నాకు సోదరుడా? ఈ సత్యాన్ని ఎందుకు దాచావమ్మా ! అయ్యయ్యో ! తల్లీ ! నాచేత ఎంతటి పాపం చేయించావు! తోడబుట్టిన వాడినే చంపుకొనేంతటి హీనునిగా చేశావుగదమ్మా! ఏ గంగాస్నానం చేసి ఈ పాపాన్ని ప్రక్షాళనం చేసుకోమంటావు ! ఈవిషయం ముందే తెలిసివుంటే ఇంతటి రక్తపాతం జరిగివుండేదా ! కర్ణుని అండ చూచుకొనేగదమ్మా దుర్యోధనుడు యుద్ధసిద్ధుడయ్యాడు. అంగరాజు నా సోదరుడని తెలిసివుంటే దుర్యోధనుడుకానీ నేనుకానీ యుద్ధానికి దిగేవారమా. తల్లీ! ఎంతటి ఘోరంజరిగిపోయింది. వీరాధివీరుడు దానగుణ శీలుడూ ఆడితప్పని యుద్ధయోధుడూ నీవు దాచిన రహస్యంవల్ల మట్టిపాలై పోయాడుగదమ్మా !”అంటూ మతిచలించినవాడిలా విలపించాడు ధర్మరాజు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధర్మజుని శాంతపరుస్తూ కృష్ణుడు " ధర్మజా ! జరిగింది జరిగిపోయింది. గతాన్ని తలచి నీవెంత దుఃఖించినా ఫలితం లేదు. కర్ణుడు నీ సోదరుడని నీకు తెలియదుగాని తాను కౌంతేయుడనని కర్ణునికి తెలుసు. స్నేహ ధర్మంకోసం సోదరులతోనే కలహించి కన్నుమూసిన కర్ణునికి పిండప్రదానంచేసి సద్గతులు కలిగించు. " అన్నాడు.

కర్ణుని భార్య చంద్రమతీదేవిని పిలిపించుకొని ఆమెకాళ్ళకు నమస్కరించాడు ధర్మజుడు. కర్ణునికి ఉత్తర క్రియలు నిర్వర్తించి చంద్రమతీదేవిచేత ఎన్నోదానాలను ఇప్పించాడు.

కర్ణమరణాన్ని జీర్ణించుకోలేని ధర్మజుడు "ఈనాటినుండి రహస్య విషయాలు స్త్రీలవద్ద దాగకుండుగాక !" అని లోకంలోని స్త్రీలందరినీ శపించాడు ధర్మరాజు.

# శాంతి పర్వం

ధర్మరాజు కురుక్షేత్రంలో మరణించిన బంధువులందరికీ ఉత్తరక్రియలు జరిపించాడు. పదకొండవనాటి కర్మకాండలు ముగిసేవరకు అక్కడే వుండిపోవాలని నిశ్చయించుకొని అందరికీ గుడారాలు వేయించాడు.

ధర్మరాజు మనస్సు మనస్సులోలేదు. రాజ్యాధికారంకోసం రక్తబంధువులందరినీ చంపుకొన్నానన్న బాధ ధర్మజుని క్రుంగదీస్తున్నది. ముఖ్యంగా కర్ణుడు తన అగ్రజుడని తెలిసిన తరువాత మరింతగా మథన పడిపోతున్నాడు. ఒకరోజు నారదాది మహర్షులు ధర్మరాజును చూడవచ్చారు. యుద్ధ విజయుడైనధర్మజుని ఎంతోకొనియాడారు. అపుడు ధర్మజుడు " మునీంద్రులారా! ఈ విజయం నాదికాదు! మమ్ములను రక్షించి నడిపించిన వాసుదేవునిది. మాకు గురువు దైవమూ బంధువూ ఆయనే!" అంటూ సవినయంగా సమాధానమిచ్చాడు. ధర్మజుని వినయానికి సంతోషించారందరూ.

"మునీంద్రులారా ! నాకెందుకో ఈ విజయం సంతోషప్రదంగాలేదు! తాతలూ, తండ్రులూ , సోదరులూ, మిత్రులూ, పుత్రులూ ఎందరో ఈ యుద్ధంలో ప్రాణాలువిడిచారు. దీనికంతకూ కారణం నేనేగదా ! అన్నిటికన్నా కర్ణుడు నా సోదరుడని తెలిసిన నాటినుండీ నాకెంతో బాధగావుంది." అంటూ వాపోయాడు ధర్మజుడు.



ధర్మజుని మాటలకు నారద మునీంద్రుడు " ధర్మజా ! కర్ణుడు కేవలం ఒక్క అర్జునునివల్లనే మరణించలేదు. ఆయన మరణానికి ఎందరో కారణభూతులయ్యారు. ఎంతోకొంత ఆయన మరణానికి ఆయనే కారణమయ్యాడు. మితిమీరిన ఆత్మవిశ్వాసం కర్ణునిది. ఒకసారి వేసిన అస్త్రాన్ని మరొకమారు వేయనని శబథంచేశాడు. శాపగ్రస్తుడై వుండికూడా శబథాలకు పోయాడు. పరశురామునిశాపం-బ్రాహ్మణశాపం -కుంతీవరం- దేవేంద్రుని మోసం-శల్యుని వంచన - భీష్ముని నిరశన - కృష్ణుని సమయజ్ఞత అర్జునుని శౌర్యం ఈ ఎనిమిది శక్తులు కర్ణుని మరణానికి కారణాలయ్యాయి. కాబట్టి కర్ణుని మరణంగురించి నీవు చింతించవలసిన పనిలేదు. " అంటూ ధర్మజుని ఓదార్చి శలవు తీసుకొని వెళ్ళిపోయారు.

కర్మకాండలు ముగిసిపోయాయి.

ధర్మరాజు పట్టాభిషేకం మాత్రమే మిగిలివుంది. ఆ విషయమే చెప్పాడు అర్జునుడు.

MOHANPUBLICATIONS.COM

"అన్నయ్యా ! ఇకమనం హస్తినాపురం వెళ్ళాలి. అక్కడ వైభవంగా నీ పట్టాభిషేకం జరగాలి ! మనకోసం కృష్ణుడు ఎంతకాలమని వుంటాడు. వ్యాసమహర్షులతో చెప్పి నీ పట్టాభిషేక సుముహూర్తం నిర్ణయిస్తాను ఏమంటావు అన్నయ్యా ! " అన్నాడు.

భీమ నకుల సహదేవులు అర్జునుని సమర్థించారు.

"తమ్ములారా ! నా అంతరాత్మ నాకెందుకో ఎదురుతిరుగుతున్నది ! బంధువులందరినీ బలిచేసి బంగారుసింహాసనం ఎక్కటానికి సంకోచంగా వుంది. ఈ వ్యథను అనుభవించటంకన్నా అరణ్యాలకు వెళ్ళి ప్రశాంతజీవితం గడుపుదామనివుంది." ధర్మజుని మాటకు త్రుళ్ళిపడ్డారు భీమార్జునులు

"అరణ్యవాసంచేయాలని వున్నదా అన్నయ్యా ! పన్నెండుసంవత్సరాలు చేసింది చాలదా ! ఏమిటీచిత్తచాంచల్యం ! ఉపయోగరహితమైన ఉద్వేగంలో జీవించటంవల్లనే నీ ఆలోచనలు విరసంగావుంటున్నాయి. నీవు భావనాలోకంనుండి బయటకురాకపోతే మాకు దుఃఖమే మిగులుతుంది. " అన్నాడు అర్జునుడు.

"అర్జునా! పట్టాభిషేకం భీమునికి జరిపించు. నాకీరాజ్యభోగం వద్దు! నేను ముని ఆశ్రమాలలోవుండి శేషజీవితం గడుపుతాను." నిర్వేదంగా అన్నాడు.

మండిపడ్డాడు భీముడు.

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"అన్నయ్యా ! అరణ్యవాసం చేయాలని నీకుకోరికగావుంటే మరి మాచేత యుద్ధమెందుకు చేయించావు ! మరలా దుర్యోధనునితో పాచికలాడితే సరిపోయేది కదా ! " అన్నాడు భీముడు.

"అన్నయ్యా ! నేను కర్ణుని చంపకపోతే చచ్చిపోతానని అన్నావే ! ఇందుకేనా ! పన్నెండు సంవత్సరాలు నిత్యసాధనచేసి విలువిద్యాపాండిత్యం సాధించింది నీనోట ఈమాట వినటానికేనా ! " అన్నాడు అర్జునుడు.

శ్రీకృష్ణుడుకూడా ఎంతో ధర్మజునికి నచ్చచెప్పాడు.

ఎవ్వరు ఎన్నివిధాలు చెప్పినా ధర్మజుని మనస్సు మారకపోవటంచూచి కృష్ణ భీమార్జునులు అసహనానికి గురిఅయ్యారు. అపుడు -

"ఇందుకేనా అన్నయ్యా ! పెండ్లిజరిగి ఆరునెలలుకూడా పూర్తికాని నా కొడుకు అభిమన్యుని పద్మవ్యూహంలోకి పంపించావు !" అన్నాడు అర్జునుడు.

MOHANPUBLICATIONS.COM

"ఇందుకేనా అన్నయ్యా ! కౌరవులందరినీ గడగడలాడించిన వీర ఘటోత్కచుడు కర్ణుని బాణాహతికి కూలిపోయింది ? " అన్నాడు భీముడు.

"ధర్మజా! నీకు సహాయంచేసిన ప్రతిఫలంగా గాంధారీదేవి యాదవ కుల నాశనాన్ని నాకు బహుమతిగా ఇచ్చింది. ధర్మజా ! యుద్ధ సహాయాన్ని కోరిన పార్థునికి సహాయపడటానికి వచ్చాను ! నా పని పూర్తి అయింది. నేనిక వెళ్ళిపోతాను." అని కృష్ణుడు అనగానే మెత్తబడిపోయాడు ధర్మరాజు.

"కృష్ణా! నీమాట మీరగలనా! పట్టాభిషేక ముహూర్తం నిర్ణయించండి." ధర్మరాజుపట్టాభిషేకానికి అంగీకరించగానే అందరూ ఆనందవశులయ్యారు.

అందరికన్నా ఆనందపడింది ద్రౌపది.

అంతకన్నా సంతోషపడింది కుంతీదేవి.

ఒక శుక్లపక్ష సూర్యోదయ శుభముహూర్తాన దౌమ్యులవారిచే ముహూర్తం నిర్ణయింపబడింది. ధర్మరాజు పవిత్రస్నాన పునీతుడై వ్యాస మహర్షికీ వాసుదేవునికీ నమస్కరించి కుంతీదేవి ఆశీస్సులందుకొని విదుర కృపాచార్యుల నేతృత్వంలో పట్టాభిషేకానికి సిద్ధమయ్యాడు. రాజోచిత అలంకారంలో ధర్మజుడు అపర దేవేంద్రునిలా వున్నాడు. సోదర బంధుమిత్రపరివారంతో ద్రౌపదీసమేతుడై ధృతరాష్ట్ర గాంధారి కుంతీ సహితంగా హస్తినాపురికి వస్తూవుంటే ప్రజలందరూ పూలవానలు కురిపించారు.



హస్తినాపురం మంగళవాద్యాలతో మారుమ్రోగింది.

ధర్మరాజు సింహాసనాన్ని అధిష్టించబోతూ ముందుగా వాసుదేవునికి అభివాదం చేశాడు. వ్యాస విదుర ధృతరాష్ట్రులకు నమస్కరించి సింహాసనం మీద కూర్చోగానే కృష్ణుడు నవరత్న ఖచితమైన హేమకిరీటాన్ని ధర్మరాజుకు అలంకరింపచేశాడు. పట్టపు రాణిగా ద్రౌపదీదేవి ధర్మజునికి ఎడమ భాగాన కూర్చుంది. ఆ దృశ్యాన్ని చూస్తున్న భీమార్జున నకుల సహదేవుల ఆనందానికి అవధులు లేవు.

భీమసేనుడు యువరాజుగా
అర్జునుడు మహాసేనానిగా
నకులుడు అంగరక్షకుడిగా
సహదేవుడు అంతఃపుర రక్షకుడిగా
కృపాచార్య విదురులు మహామంత్రులుగా
ధౌమ్యుడు రాజపురోహితుడుగా
హస్తినాపుర మహాసామ్రాజ్య రక్షణాభారాన్ని స్వీకరించారు.

పట్టాభిషేక మహోత్సవం సంతోషంగా ముగిసింది.

మరునాటి ఉదయం ధర్మరాజు కృష్ణుని మందిరానికి వచ్చి "కృష్ణా! ఈ హస్తినాపుర రాజమందిరం నాకు ప్రశాంతతను కలిగించటంలేదు. ఎందుకో బిడియంగావుంది. నా మనస్సుకి శాంతికలిగేలాగున ఏమైనా చెప్పు!" అని కృష్ణుని కోరాడు.

"ధర్మజా ! నీ మనోవైకల్యం దూరంకావాలంటే భీష్మ పితామహుని దర్శించిరా. ఆయన వేదవేదాంగాలు సర్వశాస్త్రాలు తెలిసిన పరమపరుషుడు. రాక్షసగురువైన శుక్రాచార్యులవద్ద రాజనీతినీ దేవగురువు బృహస్పతివద్ద పరశురామునివద్ద సర్వ శాస్త్రాలను అభ్యసించాడు. పండితులకే పండితుడాయన !

ధర్మజా! భీష్ముని పూర్వజన్మ వృత్తాంతం చెబుతాను విను ! స్వర్గ లోకంలో 'ప్రభాసుడు'అనే వసువు వుండేవాడు. అతనికి ఏడుగురు అన్నలు! వీరికి అష్టవసువులు అని పేరు. ప్రభాసుని భార్య వరాంగి. ఆమె అతిలోక సుందరి. వరాంగికి భూలోకంలో ఒక మిత్రురాలుండేది. వారిద్దరిదీ అనోన్యమైనస్నేహం.తనలాగే తనమిత్రురాలికికూడా ఆకలి, ముసలితనం, మరణం, లేకుండా చేయాలని సంకల్పించుకొన్నది. నందినీధేనువు పాలు అమృతం

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కాబట్టి ఆ కామధేనువు పాలను సంపాదించి తన మిత్రురాలికి త్రాగించాలని భావించింది. ఇందుకై తనభర్త అయిన ప్రభాసుని ప్రతిదినమూ వేదిస్తుండేది. భార్య సౌందార్యానికి దాసుడైన ప్రభాసుడు ఒకనాడు అన్నలందరినీ తీసుకొని వశిష్ఠుని నందినీధేనువును అపహరించి తీసుకొని వెళుతుండగా వశిష్ఠుడు చూచి అడ్డగించాడు. తనదివ్యదృష్టితో అంతా తెలుసుకొని " మూర్ఖులారా! మీరందరూ మానవులై జన్మించండి. " అంటూ శాపమిచ్చాడు. అపుడు వసువులందరూ వశిష్ఠుని కాళ్ళమీదపడి శాపవిముక్తిని వేడగా వశిష్ఠుడు కరుణించి "ఈఅపహరణానికి ముఖ్యకారకుడు ప్రభాసుడు! కాబట్టి మీఅందరి జీవితకాలాన్ని ప్రభాసుడొక్కడే అనుభవిస్తాడు. కానీ మీరు పుట్టిన వెంటనే మరణించాలి" అని శాపవిమోచనం చెబుతున్న సమయం లోనే ప్రభాసుని భార్య వరాంగి అక్కడకు వచ్చింది. వశిష్ఠుడు వరాంగిని చూచి "వరాంగీ ! దైవకార్యాలకు మాత్రమే ఉపయోగించే నందినీధేనువును దొంగిలించటానికి నీ భర్తను ప్రోత్సహించిన కారణంగా నీవుకూడా భూలోకంలో జన్మించి మానవునిగా జన్మించిన నీభర్తచేత తిరస్కరింపబడి,నీవే నీ భర్తమరణానికి కారకురాలివి అవుతావు." అని శపించాడు.

ఇదిలావుండగా

ఒకసారి గంగాదేవి బ్రహ్మలోకానికి వచ్చింది. బ్రహ్మదేవుని అర్చించి పూజిస్తున్న సమయంలో ఒక సుడిగాలివీచి గంగాదేవిధరించిన దేవతా వస్త్రాలు పైకిలేచిపోయాయి. అక్కడవున్న మునులందరూ ఆదృశ్యానికి కనులుమూసుకొన్నారు. కానీ గంగాదేవితో పాటుగా అక్కడేవున్న ' మహాభిషుడు ' మాత్రం గంగాసౌందర్యాన్ని చూస్తుండిపోయాడు. అదిగమనించిన బ్రహ్మదేవుడు ఆగ్రహించి మానవునిగా జన్మించమని శపించాడు.

మహాభిషుడు బ్రహ్మ ఆజ్ఞను శిరసావహించి భూలోకంలో సర్వధర్మ నిష్టాపరుడైన ప్రతీపమహారాజుకి పుత్రుడైపుట్టి శంతనుడన్నపేరుతో రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడు. మహాభిషుడు ప్రతీపరాజుకి పుత్రుడైపుట్టిన విషయాన్ని తెలిసుకొన్న అష్టవసువులు గంగాదేవి దగ్గరకు వెళ్ళి తమకు కలిగిన శాపవృత్తాంతం చెప్పి గంగామాతను ఒకవరం కోరుకొన్నారు. "తల్లీ! వశిష్ఠ శాపకారణంగా మేము భూలోకంలో జన్మింపవలసివున్నది. పరమ పవిత్రురాలైన నీగర్భవాసాన జన్మించాలని కోరికగావుంది. నీ కారణంగా మహాభిషుడు భూలోకాన శంతనునిగా జన్మించిన విషయం తెలుసుకొని నీవద్దకు



వచ్చాం! మీ ఇద్దరి పవిత్ర సంగమంతో మాకు జన్మనివ్వాలి. అంతేకాకుండా మా అందరిలో ఆఖరివానిని తప్ప మిగిలిన మా ఏడుగురినీ పుట్టినవెంటనే మరణించేటట్లు చేసి మాకు శాపవిముక్తిని కలిగించాలి. మా ఏడుగురి ఆయుఃకాలాన్ని చివరివాడైన ప్రభాసవసువు తీసుకొని బ్రతుకుతాడు. " అని గంగాదేవికి వివరించారు వసువులు.

గంగాదేవి అష్టవసువుల కోరికను అంగీకరించింది. అపుడు అష్టవసువులలో చివరివాడైన ప్రభాసవసువు "అమ్మా ! నీ గర్భవాసాన జన్మిస్తున్నాను కాబట్టి నీ పవిత్రత నాకుకూడా కలగాలి. నాకు నీవే జాతక కర్మలు నిర్వర్తించి చదువుసంధ్యలు చెప్పించి పెద్దవాడ్ని చేయాలి." అని కోరుకొన్నాడు. ప్రభాసుని కోరికను మన్నించింది గంగాదేవి.

ధర్మరాజా ! ఆ ప్రభాస వసువే ఈ భీష్ముడు. దేవవ్రతుడు అన్నపేరుతోపుట్టి కన్నతండ్రికోసం వివాహరహిత జీవితం గడుపుతానని భీషణప్రతిజ్ఞ చేసిన కారణంగా భీష్ముడు అయ్యాడు.

భీష్ముని వయస్సు ఇప్పటికి ఎనిమిదివందల సంవత్సరాలు కావస్తున్నది. ఈ ఎనిమిదివందల సంవత్సరాలకాలంలో ఐదువందల ఇరవైఐదు సంవత్సరాలకాలం విద్యాభ్యాసానికే వినియోగపరచాడు. అంతటి విద్యావంతుడు ఈ భూలోకంలో లేడు. నూరుసంవత్సరాల కాలం వేదాధ్యయనాన్నీ, మూడువందల యాభైసంవత్సరాలు తత్వశాస్త్రాన్నీ, డెబ్బది ఐదుసంవత్సరాలు అస్త్రవిద్యనూ నేర్చుకొన్నాడు. ధర్మరాజా ! వశిష్ఠ శాప కారణంగా ప్రభాసుని భార్యవరాంగి 'అంబ'గా జన్మించి తరువాత 'శిఖండి'గా జన్మనెత్తి భీష్ముని మరణానికి కారణమయ్యింది." అంటూ కృష్ణుడు భీష్ముని పూర్వ జన్మను వివరించాడు.

ధర్మజుడు భీష్మునికి మనస్సులోనే నమస్కరిస్తూ " కృష్ణా ! అంతటి వేదవిదుడూ,తత్వజ్ఞాన పండితుడూ, సర్వశస్త్రాస్త్ర సంపన్నుడూ అయిన కులపెద్దను అన్యాయంగా శరశయ్యపాలు చేశాను. నేనెంతటి పాపకర్ముడనో కదా ! "

"ధర్మజా ! భీష్ముని శాపం పూర్తికావచ్చింది కనుకనే యుద్ధరంగాని కొచ్చాడు. అంతేకాకుండా ఆయన కర్మయోగి ! కురుక్షేత్రఫలితం ఆయనకు ముందే తెలుసు ! తెలిసికూడా యుద్ధసారథ్యం వహించాడు. కర్మయోగులకు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కర్తవ్యమేగాని ఫలితంతో పనిలేదు. ధర్మజా ! నీ మనోవ్యాకులత మాసిపోవాలంటే వెంటనే వెళ్ళి భీష్ములవారిని దర్శించి రా ! ” అన్నాడు కృష్ణుడు.

వెంటనే ధర్మరాజు సహదేవుని పిలిపించి “ నాయనా ! కురుక్షేత్రంలో బాణశయ్యమీదవున్న తాతగారిని దర్శించాలి. వెంటనే రథాలను సిద్ధం చేయించు ! భీమార్జున నకులునికూడా సిద్ధంకమ్మని చెప్పు ” అని ఆజ్ఞాపించాడు.

కృష్ణ సమేతంగా పాండవులు భీష్మునివద్దకు బయలు దేరారు. భీష్ముని శరతల్పానికి ఎండ గాలి తగులకుండా పెద్దగుడారమే నిర్మించివుంది. ఆ గుడారంలో భీష్మ సేవా నిమిత్తం ఎందరో సేవకులు అప్రమత్తంగావున్నారు. వ్యాస నారదాది మునులు ఆయనతో సదా సత్సంగం చేస్తున్నారు. ఆకలి దప్పులు లేకుండా మలమూత్రాది సమస్య కలుగకుండా వసువులు ఆయనకు వరమిచ్చారుగదా !

కృష్ణధర్మజాదులు అల్లంత దూరాననే రథాలు నిలిపి కాలినడకన భీష్మునివద్దకు వచ్చారు. వస్తూనే పాండవులందరూ పాదాభివందనం చేశారు. కృష్ణుడు భీష్ముని కుశలమడిగాడు.

“గాంగానందనా! నీకేమీ మనోవ్యాకులత లేదుకదా ! శరీరం నిండుగా అస్త్రాలు నింపుకొని బాణశయ్యపై వున్నావు. శారీరిక భాధలు ఏమీ లేవుగదా! పితామహా! నీ జీవితమంతా విద్యకోసం వంశవృద్ధికోసం ధారపోశావు. గంధర్వులమించినసౌందర్య వంతుడవైవుండికూడా ఏనాడూ స్త్రీ వ్యామోహాన్ని దగ్గరకు రానివ్వకుండా బ్రహ్మచర్యంతో బ్రతికావు. కర్మయోగివై కర్తవ్య జీవనం గడిపావు. వేదవేదాంగాలను అభ్యసించావు. పవిత్ర గంగాపుత్రుడవైపుట్టి పావనుడవయ్యావు. నీ జీవితం అమరం ! అద్వితీయం! కురుక్షేత్ర యుద్ధంలో ఆయుధం ముట్టుకోనని ప్రతిజ్ఞచేసిన నాచేతనే చక్రాన్ని పట్టించిన మహావీరుడా! నీ జన్మ చరితార్థమైనది.” అంటూ కృష్ణుడు భీష్ముని స్తుతించాడు.

భీష్ముడు కృష్ణునికి నమస్కరిస్తూ “వాసుదేవా ! సనాతానా ! నారాయణా! మాధవా! మధుసూదనా! నన్ను నీవు కీర్తిస్తున్నావా! నా జీవిత గుణగానం చేస్తున్నావా! చాలయ్యాచాలు! నాకీ సంతృప్తిచాలు! నాకిక ఏవరమూ వద్దు! నిజంగానే బ్రతుకు చరితార్థమయ్యిందయ్యా! నా జీవిత చరమాంకంలో నిన్ను చూడగలనో లేదోనని మనసు వ్యాకులత పడింది. కృష్ణా !



నీవు వచ్చి నా క్షేమ సమాచారాలు అడిగినదే తడవుగా నా మనోవ్యథ మాసిపోయింది. వాసుదేవా సూర్యుడు మకర రాశికి వస్తే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది కదా ! సరిగ్గా ఏకాదశీ తిథిలో మరణించాలని నా సంకల్పం ! అంతవరకూ నీవు హస్తినలోనేవుండాలి ! నీ సమక్షంలో నీ అనుమతితో ఇహలోక యాత్ర ముగించుకోవాలి.” అంటూ కృష్ణుని ప్రార్థించాడు.

“తథాస్తు ! అలాగే జరుగుతుంది పితామహ ” అన్నాడు కృష్ణుడు.

భీష్ముని మరణ ముహూర్తం వింటూనే బావురుమన్నాడు అర్జునుడు.

“తాతా ! మమ్ములను విడిచి వెళ్ళిపోతావా ! నీమీద బాణాలు విడిచిన పరమ కిరాతకుడిని నేను ! నేను చేసిన ఘోరానికి నామీద కినుకలేదుకదా పితామహా ! నీమీద శరసంధానం చేయటానికి నేనెంతగా క్రుంగిపోయానో నీవెరుగవు తాతా ! నీకు బాణం గురిపెడుతుంటే నాగాండీవం ఎంతగా వణికిందో నే చెప్పలేను ! అయ్యో! విధి ప్రేరితంగా నీ శరీరానికి గాయాలు చేశానేగాని నీమీద మాకు ద్వేషమెక్కడిది ! ఎన్ని గంగాస్నానాలు చేసి నాపాపాన్ని పోగొట్టుకోగలను ! నాముఖాన్ని నీకు చూపటానికే సిగ్గుపడుతున్నాను. పితామహా ! నన్ను క్షమించు!” అంటూ పసిపిల్లవానిలా ఏడ్చాడు. ధర్మజుడు కన్నీరువత్తుకొన్నాడు. కృష్ణుడు ధర్మజార్జునులను శాంతపరిచాడు.

భీష్ముడు అర్జునుని అనునయిస్తూ “ అర్జునా ! లోకోత్తరవీరుడవు నాయనా ! వీరులు దుఃఖించటం తగునా ! నాగురువు భార్గవ రామునితో ఇరవైఒక్కరోజులు యుద్ధంచేశానుకదా ! భార్గవుని బాణంకూడా నీవువేసిన బాణంలాగా బాధించలేదు. అంతగా ఈ తాతను యుద్ధంలో చికాకు పరిచావు. నీ అస్త్రనైపుణ్యం హస్తలాఘవం చూచి ఆనందించానేగాని కోపంతెచ్చుకోలేదు అర్జునా ! ”

భీష్ముని పాదసేవ చేస్తున్న భీముడు “ తాతా! నీవుకోపం తెచ్చుకొంటే ఈశ్వరుడైనా నీముందు నిలువగలడా ! మా విజయాన్ని కోరుకొన్నావు గనుకనే మమ్ములను కరుణించి యుద్ధరంగనుండి వైదొలగి శరతల్పం చేరావు ” అన్నాడు.

తన వీరవిక్రమాలను మనుమలు కీర్తిస్తుంటే ఆనందంగావుంది భీష్మునికి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అపుడు కృష్ణుడు భీష్మునితో "శాంతనవా ! ఈ ధర్మరాజు ఎవరెన్ని చెప్పినా ఇహతత్వాన్ని వదలలేక బాధపడుతున్నాడు. ధర్మజునికి నీవే ధర్మభోధచేసి కర్తవ్యాన్ని బోధించాలి." అన్నాడు.

"పురాణ పురుషా! నీవుండగా నేను జ్ఞానబోధ చేయటమేమిటి ? నీకు తెలియనది నాకేమి తెలుసు కృష్ణా ! "

కృష్ణుడు నవ్వుతూ "గాంగేయా ! జీవితసర్వస్వాన్ని విద్యావివేకాలకు ధారపోసిన వేదాంతివి నీవు! నీవే సర్వధర్మాలను సమస్త శాస్త్రాలనూ ధర్మ రాజుకి బోధించాలి. భీష్మా ! బాణబాధలేకుండునట్లుగా వసువులు నిన్ను దీవించివెళ్ళారు. నేనుకూడా వరమిస్తున్నాను. మరణాంతంవరకు పంచ భూతాలూ, క్రిమికీటకాలూ, భూతప్రేతాలూ ఆయుధాలూ విషజంతు వులూ వీటివలన నీకు ఏహానీ కలుగకుండునట్లుగా వరం ప్రసాదిస్తున్నాను. నాకు కూడా నీ ధర్మ సూక్తులను వినాలనివుంది." అన్నాడు.

కృష్ణ కోరిక ప్రకారం భీష్ముడు సర్వధర్మ వివరణకు సిద్ధమయ్యాడు. అందరూ ఏకాగ్రచిత్తంతో వింటున్నారు.

"నాయనా! ధర్మజా! మనోచాంచల్యాన్ని వదలి శ్రద్ధగావిను ! నేను వశిష్ఠ బృహస్పతి ,భృగు, మార్కండేయ ,శుక్రాచార్య ,పరశురాములవద్ద శిష్యత్వం చేసి తెలుసుకొన్న విషయాలలో కొన్నింటిని నీకు సంక్షిప్తంగా చెబుతాను. శ్రద్ధగా విను !

## ప్రభు ధర్మాలు

ప్రభువైనవాడు మంచిగుణాలు కలిగివుండాలి –ఏ పరిస్థితిలోనూ న్యాయమార్గం విడువరాదు – పొగడ్తలకు పొంగి కష్టాలకు క్రుంగిపోగూడదు – మనవారికి ఒకన్యాయం పరులకొక న్యాయం చెప్పకూడదు – అలాగని పరుషంగా మాట్లాడకూడదు – అందరి తోనూ ప్రియంగా మాట్లాడటం నేర్చుకోవాలి – మాటమంచితనంవున్నవారికి సుఖమూ సంపదా సంతోషం లభిస్తాయి – పొగడ్తలను దగ్గరకు ఎన్నడూ చేరనివ్వకూడదు– ప్రభుత్వ రహస్యాలను, రక్షణా రహస్యాలను ఎవరికీ తెలియనివ్వకూడదు–ఆహారమూ నీరూ అందరికీ అందేట్లు చూడాలి – ప్రభువైన వానికి స్త్రీవాంఛ వుండ కూడదు–పరస్త్రీలను కోరుకోరాదు– తన ధర్మపత్నిని మరువరాదు– సేవకు లను ఎప్పుడూ గమనిస్తూ వుండాలి– సేవకుల జీతభత్యాలు సరియైన సమయానికే అందిస్తుండాలి– సేవకులతో ఇంటి విషయాలు చర్చించ



రాదు– సేవకాస్త్రీలు ఎంతటి అందగత్తెలైనా కోరుకోకూడదు. గురువులనూ, మంత్రులనూ గౌరవించటం మరచిపోకూడదు–ఏ విషయంలోనైనా అనుమానం వస్తే వెంటనే నివృత్తి చేసుకోవాలి– ఎక్కువగా నిద్రించకూడదు– ఆకలికి మించి తినకూడదు– ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళకూడదు. ప్రజల ఆస్తులమీద ఆశ పడ కూడదు – రాజభవనాలను శతృవుల పాలుకాకుండా ధృఢంగా నిర్మించుకోవాలి – రాజభవనాలకు రహస్యమార్గాలుండాలి – ధాన్యాగారాలు ఎప్పుడూనింపివుంచుకోవాలి. ఎందుకంటే కరువు కాటకాల్లో ఎంతో ఉపయోగపడతాయి–విద్యాలయాలు నిర్మించి ప్రజలను చైతన్యవంతు లుగా ధర్మవంతులుగా చేయాలి – చైతన్యవంతులైన ప్రజలు వున్న దేశం ఎప్పుడూ అభివృద్ధితో వుంటుంది– పంటలు పండించేవారిని వ్యాపారగణం మోసంచేస్తుంటారు– ఉత్తములైనవారిని నియమించి మోసాలను నిరోధిం చాలి–వేశ్యావాటికలు నిర్వహించేవారిని శిక్షించాలి – ధర్మభోధన చేసేవారినీ, ప్రచారకులనూ ఆదరించి గౌరవించాలి – ప్రతిగ్రామానికీ చెరువులనూ, బావులనూ ఎక్కువుగా త్రవ్వించాలి–ప్రతిగ్రామానికి అధికారులను వుంచాలి – అన్నసత్రాలనూ దేవాలయాలనూ నిర్మించేటట్లు చూడాలి – ఎక్కడా అన్న విక్రయం జరుగకుండేట్లు చూడాలి–అన్నాన్ని దానం చేయాలేగాని విక్రయించరాదు – బాల్య వివాహాలు బాల్య సేవకత్వం జరుగకుండ చూడాలి – మనిషికి బాల్యం అపురూప వరంగదా !

వేదవిద్యలను అభివృద్ధిచేసినట్లుగానే ఆయుర్వేద శాస్త్రాన్ని అభివృద్ధి చేయాలి. రోగ రక్షకాలైన ఔషధాలను తయారుచేయించి ప్రజలకు అందేట్లు చూడాలి – కులస్త్రీలకు రక్షణవుండేవిధంగా కట్టుబాట్లు చేయాలి– కామాన్ని పుట్టించే ఔషధాలనూ మత్తుని కలిగించే మందులను ఎవరూ తయారు చేయనట్లుగా శాసనాలు చేయాలి–తగవులను వివాదాలను నివారించేందుకు సూక్ష్మ బుద్ధికలవారిని గ్రామగ్రామాన నియమించాలి.

ధర్మరాజా ! అధర్మం అన్యాయం ఎక్కడ కనబడినా నిర్దాక్షిణ్యంగా వెంటనే కఠినంగా దండించాలి–తప్పుచేసినవారు ఎవరైనా సరే దండించి తీరవలసిందే కులధర్మాలను అందరూ ఆచరించి గౌరవించేట్లు చూడాలి– పరధర్మాలను ప్రజలు ఆచరించకుండా వుండేటట్లు చూడాలి–పశు సంపదకు ప్రాధాన్యమిచ్చి పశుగ్రాసానికి వసతులు ఏర్పాటుచేయాలి–పశువుల ఆహాం నిమిత్తం కొంతభూమిని గ్రామగ్రామానికి వుండేట్లు చూడాలి. పశువులవల్ల రాజ్యానికీ ప్రజలకు మంచి జరుగుతుంది – పశు సంపద దేశాభివృద్ధికి

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మూలస్థంభంవంటిది. గోమూత్రం పడేచోట విషజంతువులు క్రిమికీటకాలూ వుండవు - గోవుల మలమూత్రాలు హానికారక క్రిములను చంపివేస్తాయి. పశువులు ఇచ్చే పాలు,పెరుగు, వెన్నలు మనిషికి శక్తినీ , బుద్ధినీ, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ధర్మజా! అడవులనూ ఎప్పుడూ నాశనం చేయకూడదు - పండ్ల ఫలాలను అందించే వృక్షజాతులను అభివృద్ధిచేయాలి - ఔషధ గుణాలు కలిగిన మొక్కలను, తీగలనూ అభివృద్ధి చేయాలి - మానవులు తమనుతాము రక్షించుకునేందుకు సృష్టికర్త రకరకా లైన వృక్షజాతులను సృష్టించాడు- వృక్షజాతుల అభివృద్ధికోసమే పక్షులను సృష్టించాడు.

ధర్మనందనా! ప్రభువైనవాడు తనసుఖాలను మరచిపోవాలి - ప్రజాహితం ప్రజారక్షణ గురించే ఎప్పుడూ ఆలోచిస్తుండాలి - ప్రభువు ఏమిచేస్తుంటాడో ప్రజలుకూడాఅదే చేస్తుంటారు-కాబట్టి ప్రభువుకి సత్ప్ర వర్తన, సదాశయం , సద్గుణంవుండాలి -పరరాజులు రాజ్యాన్ని ఆక్ర మించ కుండా సైనికబలాన్ని వృద్ధిచేసుకోవాలి - ప్రజలనుండి వసూలుచేయ బడిన ధనాన్ని ప్రజలకోసమే వినియోగించాలి-ప్రజాధనాన్ని తనకోసంతన వారి సుఖాలకోసం ఖర్చుచేయ కూడదు-నాయనా ! నేను చెప్పినవే కాకుండా నీవు నీ స్వంత బుద్ధితోతర్కించి ఆలోచించి అధ్యయనం చేసి పండితవిచారణ చేసి ఈ రాజ్యాన్ని సుభిక్షంచే గొప్పరాజువన్న కీర్తిగడించు.

## జీవన ధర్మం

ధర్మరాజా ! జీవనధర్మాలు చెబుతానువిను !

బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం ఈ నాలుగు జీవన ధర్మాలు. మానవులందరూ ఈ నాలుగు ధర్మాలను పాటించాలి. లేదా ఏ ఒక్కధర్మమైనా సరే పాటించవచ్చు.

బాల్యంగతించి యవ్వనం ప్రవేశించినపుడు ఆచరించే ధర్మమే బ్రహ్మచర్యం.

మానవుని నాలుగు జీవన ధర్మాలలో బ్రహ్మచర్యధర్మం చాలా కష్టమైనదేకాదు కఠినమైనదికూడా-ఈ యవ్వనదశలోనున్న మనిషికి కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరాలు దగ్గరకు చేరి మనిషిని నిలచిన చోట నిలువనీయకుండా చేస్తాయి-కామ గుణం వేడినీటిలా వుడుకుతూ మోహగుణాన్నీ మదాన్నీ పెంచుతుంది-అసాధ్యాలు సుసాధ్యాలుగా



కనిపిస్తాయి-బుద్ధివాదం తలకెక్కదు-ఆకర్షణకు లొంగిపోతూ ఆకార్యాలకు పాల్పడే వయస్సు ఇది.

మనస్సులోని కోరికలను,ఉద్రేకాన్ని సుఖాభిలాషనూ త్యజించి ఇంద్రియాలను నిగ్రహించి గురువులసేవలో నిమగ్నమై అధ్యయనం చేయాలి. విద్యాధ్యయన సమయంలో ఎవరితోనూ తగువులాడకూడదు-పరవిషయాలను వినకూడదు-స్త్రీలకు దూరంగావుండాలి-స్త్రీలతో సంభాషించకూడదు - స్త్రీలతో ఏకాంతంగా అసలు వుండకూడు - విజ్ఞానాన్ని ఆర్జించడమే ముఖ్యగురిగావుండాలి-ఆహార ప్రియత్వం వుండ కూడదు - అద్దాన్ని చూస్తూ అలకరించుకొనకూడదు- ఒక పూట భోజనం చేయాలి-పరిహాస భాషణాలకు దూరంగావుండాలి - దేహ దండన చేయాలి - నేలపైననే నిద్రించాలి. ఈవిధంగా చేయటంవలన మానసిక శక్తి పెరుగుతుంది. ఏకాగ్రత లభిస్తుంది. దైవికబలం వృద్ధిఅవుతుంది. ఎండవానలకు, చలికి శరీరం లొంగిపోకుండావుంటుంది.

పాండవాగ్రజా ! ఇక గృహస్థ ధర్మంగురించి చెబుతాను.

నియమబద్ధమైన జీవనంతో సంఘజీవిగా జీవించటమే గృహస్థ ధర్మం లోకంలోని మానవులందరూ గృహస్థ జీవితాన్నే అవలంబిస్తుంటారు. కానీ గృహస్థ ధర్మాలు ఎరుగరు. ఉత్తమ గృహస్తుడైనవాడు కష్టపడి సంపాదించి మాత్రమే భార్యను పోషించాలి - పిత్రార్జిత ఆస్తులపై ఆధారపడ కూడదు - నీతిరహితమైన సంపాదనతో ఇంటిని నడుపకూడదు - భార్య యందు మాత్రమే వ్యామోహంవుండాలి- పరస్త్రీ సంగమానికి మనసు పడరాదు - తనకు జన్మనిచ్చినవారిని దైవసములుగా భావిస్తూ గౌరవించాలి- తాతలనూ తండ్రులనూ అన్నలనూ గౌరవభావంతో చూచేవారికి సంపదలు కలుగుతాయి - గృహంలోని పెద్దలను తాను గౌరవించినపుడే చిన్నవారుకూడా తనను గౌరవిస్తారు - ఎక్కువమంది భార్యలుండటం తప్పుకాదు కాని గృహస్థుని సమర్థత సన్నగిల్లిపోతుంది - సమర్థత తగ్గినపుడు కలహాలు పుడతాయి- కలహాలవల్ల మనోవ్యాకులత కలుగుతుంది - మనోవ్యాకులత ఆయుష్యునూ ఆరోగ్యాన్ని నశింపచేస్తుంది -

ధర్మబద్ధమైన గృహస్థ జీవితం చాలా కష్టమైనది - గురువులనూ బంధుజనాన్నీ ఆదరించాలి-తోడబట్టినవారిని ప్రేమతో చూసుకోవాలి - తోడబుట్టిన స్త్రీల ధనాన్ని ఆశించకూడదు - తోబుట్టువులను బాధించ

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కూడదు–తనకు పుట్టిన బిడ్డలనుతానే పెంచాలి – పెంచటం అంటే అన్నం పెట్టటంకాదు – విద్యావివేకవంతులనుచేసి చేయదగినవి చేయరానివి బిడ్డలకు వివరించి చెప్పాలి – కన్నబిడ్డలను అతిప్రేమతో పెంచరాదు – పుత్రుడు దారితప్పితే తండ్రి, పుత్రిక దారితప్పితే తల్లి, బాధ్యులవుతారు.

వివాహ ముఖ్యోద్ధేశం కామసుఖాలు అనుభవించటం కాదు – స్త్రీని ధర్మపత్నినిగా చేసుకోవటంలోని ఉద్దేశం సత్పుత్రులను కనటమే – కులవృద్ధిని పెంచుకోవటంకూడా గృహస్థ ధర్మంలోని ఒక ముఖ్యభాగం.

ధర్మజా ! ఇక సంసారిక రహస్యాలు చెబుతాను విను.

ధర్మపత్నితో ఎపుడుబడితే అపుడు సృష్టికార్యం చేయకూడదు – పగటి సమయాలలో సంపూర్ణ నిషిద్ధం – అమావాస్య, పూర్ణిమ, పండుగ దినాల్లోనూ శ్రాద్ధ దినాలలోనూ అష్టమి,ద్వాదశి,చతుర్దశి తిథులలోనూ పురుషుని జన్మతిథిలోనూ స్త్రీ సంగమం చేయరాదు – చేసినట్లయితే ఉత్తమ సంతానం కలుగదు – నీచులూ, వంచకులూ, దుర్మార్గవర్తనులూ , అవయవ లోపంగలవారూ పుడతారు –వంశనాశనంచేస్తారు – స్త్రీ రజస్వలగా వున్న పుడు దగ్గరచేరకూడదు – సృష్టికార్యం చేయకూడదు–స్త్రీ నిండు గర్భవతిగా వున్నపుడుకూడా ఆమెతో కలయిక దోషం కలిగిస్తుంది. ఆడదిరజస్వల అయిన మూడవ రోజున శుచిగా స్నానం చేయాలి. అయిదవ రోజున ఆమెతోకలియవచ్చు–మంచి బిడ్డలు కావాలనుకొనేవారు రజస్వలా దినంనుండి పదహారవ రోజువరకు మాత్రమే సృష్టిక్రియ జరుపవచ్చు – తదుపరి దినాలుపుత్రోత్పత్తికి పనికిరావు.

రజస్వలా దినంనుండి రోజులను లెక్కించి అయిదు, ఏడు , తొమ్మిది, పదకొండు, పదమూడు, పదిహేను దినాలలో భార్యాసంగమం జరిగితే స్త్రీ సంతానం కలుగుతుంది – నాలుగు, ఆరు, ఎనిమిది, పది, పన్నెండు, పదునాలుగు, పదహారు దినాల్లో భార్యాసంగమం జరిగితే పురుష సంతాన ప్రాప్తి కలుగుతుంది.

తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవచేసి వారు గతించినపిదప ఉత్తర కర్మలను పూర్తిచేయాలి – తనకు జన్మించిన బిడ్డలందరికీ వృత్తి , ఉద్యోగం,శిక్షణ, వ్యవహారజ్ఞానం, వివాహం మొదలైనవన్నీ సక్రమంగా జరిపించాలి – మనుమలకు చేయించవలసిన కార్యాలు జననశౌచము,



చెవులు కుట్టించటం, కేశఖండనం, విద్యాభ్యాసం,ఉపనయనం మొదలైనవి చేసి పౌత్రఋణం తీర్చుకోవాలి.

ధర్మజా ఇక వానప్రస్థ ధర్మం చెబుతాను

కాంక్షారహిత అరణ్య జీవనమే వానప్రస్థం

ధర్మజా తనబిడ్డలకూ తన బిడ్డలకు పుట్టినవారికి సర్వ ధర్మాలు నిర్వహించి ఉచిత స్థానాలు కల్పించి సద్వర్తన తెలియచెప్పి సమస్త బంధు బాంధవులను రావించి అందరి భాధ్యతలనూ తెలియచెప్పి భార్యా సహితంగా జీవనముక్తికై అడవులకు వెళ్ళాలి– మరలా ఏనాడూ ఏకారణం చేతనూ స్వగృహానికి మరలి రాకూడదు–జీవితాన్ని పరమేశ్వరునికి అంకితం చేసి కామ క్రోధ లోభ మద మోహ మత్సరాలను విడచి మునులతోనూ సన్యాసుల తోనూ కాలంగడుపుతూ మరణోన్ముఖునిగా జీవించటమే వానప్రస్థ ధర్మం.

ఇక సన్యాస ధర్మం వివరిస్తాను.

పరమాత్మను అన్వేషిస్తూ ఆశారహితుడై దేహ యాత్రను చాలించటమే సన్యాస ధర్మం సంసారిక జీవనం పట్ల విరక్తిచెంది అందరినీ విడచి బాధ్యతలను మరచి కన్నవారినీ,కనిపెంచినవారినీ, కట్టుకొన్నవారినీ , బంధు మిత్రులందరినీ వదలివేసి దొరికినదాన్ని తింటూ చీకటిపడిన చోట నిద్రిస్తూ అహింసా వృత్తితో పరమాత్మను స్మరిస్తూవుండాలి – అడవులూ ,కొండలూ, జనావాసాలు అన్నీ అతనికి ఒక్కటే–తిరుగుతూ తిరుగుతూ ఎక్కడో ఒకచోట దేహయాత్రను పూర్తి చేయటం సన్యాసం–

సన్యాసులకు కష్టసుఖాలు, ఆకలి దప్పులు వుండవు – ఎండ నీడ చలి వానలకు చలించరాదు – అందరినీ అన్నిటినీ సమదృష్టితో చూడాలి – కోపతాపాలు దరికి రాకూడదు – ధనాపేక్ష వుండనేకూడదు – సుఖాలకు దూరమై నియమ జీవితం గడపాలి –

సన్యాసులలో డాంబిక సన్యాసులుంటారు వారిని నమ్మరాదు – ధనాన్నీ సుఖాన్నీ రుచులనూ కోరేవాడు డాంబిక సన్యాసి – సన్యాసి అయిన వాడు రథాలమీద వాహనాల మీద జంతువులమీద తిరుగరాదు – కాలినడ కతో మాత్రమే పాదరక్ష రహితుడై నడవాలి – రేపటికోసం తృణాన్నికూడా దాచుకోరాదు – ఇది సన్యాస ధర్మం

ఈ యుగపు ధర్మాలు రాబోయే యుగంలో పనికిమాలిన ధర్మాలుగా వుండవచ్చు.యుగానుసారం నీతినియమాలు ధర్మమర్మాలు మారు తుంటాయి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి –1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



# అనుశాసనిక పర్వం

“పితామహా సర్వవిధులు సమస్తశాస్త్రాలు ధర్మమర్మాలు తెలిసిన మహాపండితుడవునీవు ! నీవంటివారిచేత చెప్పించుకు వినే అదృష్టం నాకు ఏజన్మసుకృతంవల్లనో లభించింది. నీవెంత చెప్పినా నేనుఎంతవిన్నా ఇంకావినాలనేవుంది.” అన్నాడు ధర్మరాజు.

“విజ్ఞానదాహం అంతేనాయనా ! ఎంతత్రాగినా తనివితీరనిది ఈ విజ్ఞాన దాహం ఒక్కటే. ఐదువందల పాతిక సంవత్సరాలు నేను తత్వశాస్త్రాన్నీ , అస్త్రశాస్త్రాన్నీ నేర్చుకొన్నాను. అయినా నా విద్యాదాహం తీరలేదు. నీకింకా కొన్ని ధర్మనియమాలు చెబుతావిను ”

## బ్రాహ్మణత్వం

“ధర్మరాజా! సద్బ్రాహ్మణుని ఎల్లప్పుడూ గౌరవించి సత్కరించాలి- అయితే బ్రాహ్మణునికి జన్మించిన వారందరూ బ్రాహ్మణులు కారు- జన్మతో ఎవరికీ బ్రాహ్మణత్వం రాదు-జన్మబ్రాహ్మణత్వంకంటే కర్మబ్రాహ్మణ త్వమే గొప్పది- బ్రాహ్మణ్యమనేది కులసూచకం కాదు- బ్రహ్మజ్ఞానమున్న వాడెల్లా బ్రాహ్మణుడే ! విభూతి ధరించి రుద్రాక్షమాలలు వేసుకు తిరిగేవాడు దాంభిక బ్రాహ్మణుడు- సరియైన వేదాధ్యయనం చేయకుండా పొట్టకూటి కోసం ఇంటింటికీ తిరిగి పురోహిత కార్యంచేసేవాడు అధమ బ్రాహ్మణుడు- బ్రహ్మజ్ఞాన పరుడై సదా వేదాధ్యయనం చేస్తూ నిత్యాగ్నిహోత్రుడై త్రికాల సంధ్యావందనం చేస్తూ వ్యసనరహితుడై విషయాసక్తుడుకాని బ్రాహ్మణుడే నిజమైన బ్రాహ్మణుడు.

సద్బ్రాహ్మణుడు జగద్ధితం, జనహితం కొరకు యజ్ఞ,యాగ, హోమాలు చేయాలి-సర్వ ప్రజాహితం కాంక్షించాలి- కేవలం తన భార్యాపిల్లల శ్రేయోభివృద్ధిని మాత్రమే ఆశించరాదు- కత్తిమీద సామువంటి బ్రాహ్మణత్వాన్ని ఆచరించి జీవించటం బహుకష్టతరమైనది- బ్రాహ్మణుడైనవాడు అబద్ధం చెప్పరాదు-హింసకు పాల్పడరాదు. సర్వప్రాణ సమదృష్టితో జీవహితం కోరుకోవాలి- సద్బ్రాహ్మణుడు ఏకపత్నీవ్రతుడైవుండాలి. దేహాలంకారాలను విడచిపెట్టాలి- మద్య మాంసాదులను ముట్టరాదు- తెలిసిగాని



తెలియకగాని ఒక్కసారైనా మద్యాన్ని ముడితే అతని సంపూర్ణ బ్రాహ్మణత్వం నశిస్తుందని శుక్రాచార్య శాపం.

నాయనా ధర్మజా ! గుణభావాల దృష్ట్యా మానవులను నాలుగు వర్ణాలుగా పరమేష్ఠి విభజించటం జరిగింది-అందువల్లనే బ్రాహ్మణులు కానివారెందరో బ్రాహ్మణత్వాన్ని పొందారు- విశ్వామిత్రుడు మొదలైన వారందరూ తమ తపోబలంచేతనే బ్రాహ్మణులు అయ్యారు- గుణసూచకమైన బ్రాహ్మణత్వం ఇపుడు కులసూచకం కావటం దురదృష్టం.

ఉత్తమ బ్రాహ్మణునికి చేసే దానధర్మాలు మాత్రమే ఉత్తమ ఫలితాలనిస్తాయి- అపాత్ర బ్రాహ్మణదానంవల్ల ఎవరికీ సద్గతులు దొరకవు- బ్రాహ్మణుడైన ప్రతివాడు విద్యాదానం జ్ఞానదానం, ధర్మదానం తప్పక చేయాలి-వేదాలను,విజ్ఞానాలను ధనంకోసం అమ్ముకోరాదు. బహుజన హితం, బహుజన సుఖం కోరుకొనేవాడే ఉత్తమ బ్రాహ్మణుడు.

## కలియుగం

MOHANPUBLICATIONS.COM

“ధర్మజా! కలియుగ సమయం దగ్గరపడింది. నేను చెప్పబోయే అన్ని విషయాలు కలియుగానికి వర్తిస్తాయి. కలియుగంలో అధర్మం అసత్యం ఈ రెండే ప్రథమ స్థానంలోవుంటాయి- త్రేతాయుగ ధర్మాలు కొన్ని ద్వాపర యుగానికి అపహాస్యంగా వున్నట్లుగానే ఈ ద్వాపరయుగ ధర్మాలు ఆలోచనలు కలియుగానికి అపహాస్యంగా అవుతాయి- ధనంకోసం మనుషులు ఎంతటి నీచానికైనా సిద్ధపడతారు-ఆడంబర జీవితమే గొప్పదిగా భావింపబడుతుంది-నీతి నియమాలువెదకి చూచినా కనిపించవు. గృహస్థధర్మాలను ఎవరూపాటించరు- స్త్రీలందరూ పాతివ్రత్యాన్ని మరచి పోతారు. అలంకరణలకే ప్రాధాన్యమిస్తారు- పరులను ఆకర్షించటానికే ప్రయత్నిస్తారు- వీధుల నిండా స్త్రీసౌందర్యమే కనబడుతుంది- కట్టుబాట్లు నియమాలు నీతులు చెల్లనినాణ్యాలుగావుంటాయి-ప్రతిఇల్లు నాట్యమందిరంగావుంటుంది- దేవదాసీల సంప్రదాయాలను గృహిణులందరూ పాటిస్తుంటారు- అన్నికులాలవారు వేశ్యావృత్తిని చేస్తుంటారు. గురువులకు గౌరవం వుండదు- దానధర్మాలువుండవు- ఆహారాన్ని అమ్ముతుంటారు. విద్యనుకూడా వ్యాపారంగా విక్రయిస్తారు-ఔషదాలకు లొంగని వ్యాధులొస్తాయి.

బ్రాహ్మణులందరూ పొట్టకూటికోసమే వేదాలు చదువుతుంటారు- చిన్నవారు పెద్దవారిని విమర్శిస్తుంటారు -క్షత్రియకులాలు శక్తిహీనమై

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పరజాతులవారు ప్రభువు లవుతారు. ప్రతివారు కామానికే ప్రథమస్థానమిస్థారు. సంభోగమే మహదాశయంగా మనుగడసాగిస్తారు. వర్ణ కుల జాతిసంకరం జరుగుతుంది. శూద్రులు వేదాలు చదువుతుంటే బ్రాహ్మణులు వింటుంటారు. బ్రాహ్మణులకు బ్రహ్మజ్ఞానం నశిస్తుంది. వేదవృత్తిమరచి శూద్రకర్మలు చేస్తూ అధమవృత్తులను ఆశ్రయించి వ్యసనపరులై వ్యభిచరిస్తూ బ్రతుకుతుంటారు. క్రొత్తక్రొత్త దేవుళ్ళు పుడతారు. క్రొత్తక్రొత్త దేవతలు వస్తారు. పాత ఆచారాలు పోయి క్రొత్తఆచారాలు పుట్టుకొస్తాయి. లక్ష్మీదేవికే గాని సరస్వతికి పూజలు జరుగవు. శిష్యులు గురువులను కొడుతుంటారు. కొడుకులు తండ్రులను కొడుతుంటారు. పిన్నలు పెద్దలను భాధిస్తారు. భార్యలు భర్తలను తిడుతూ వుంటారు. వివాహ వ్యవస్థపై ఎవరికీ నమ్మకం వుండదు. వేదమంత్రాలు వేళాకోళానికి గురిఅవుతాయి. నాస్తికులు పెరిగి హేతువాదం ప్రబలుతుంది. ధర్మపరులు సత్యవంతులూ చేతగానివారుగా భావింపబడతారు. స్త్రీలు రాత్రి సమయాలలోకూడా వీధులలో విహరిస్తుంటారు. గృహాధికారం పురుషలకునశించి స్త్రీలకు సంక్రమిస్తుంది. ధనంకోసం వివాహాలు జరుగుతాయి-అందరకూ సుఖమే పరమార్ధ సాధనంగా వుంటుంది- కష్టపడి జీవించటం చేతగానితనంగా భావింపబడుతుంది - మంత్రాలకు శక్తి తగ్గి యంత్రాలకు శక్తి వస్తుంది - సర్వ ప్రకృతి మానవవశం అవుతుంది - దేవతలుకూడా కలియుగ వాసులకు భయపడిపోతుంటారు- దేవాలయాలు విలాస కేంద్రాలుగా వుంటాయి-దేవతామందిరాలు ధనవంతులకే పరిమితం అవుతాయి - దైవదర్శనాలు దేవతార్చనలు ధనానికి లొంగిపోతాయి- శరీరమంతా కనుపించే వస్త్రాలు అందరూ ధరిస్తారు - వేశ్యలకు, తార్పుడుగాళ్ళకు, సుఖాలు లభిస్తుంటాయి - కామక్రీడలు నేర్పే పాఠశాలలు వుంటాయి - పతివ్రతా స్త్రీలకు పేదరికం ఆకలి బాధలుంటాయి -పసివారికి వయసురాకుండానే కామవికారం కలుగుతుంది - ధన సంపాదనకోసమే విద్యార్థులు విద్యను ఆర్జిస్తుంటారు - ధనంకోసమే గురువులు విద్యాభోధన చేస్తారు - బ్రహ్మ సృష్టినికూడా మానవులు ధిక్కరిస్తుంటారు -

ధర్మజా ! ఒక్కదుర్యోధనుని కోసమే ఇంత యుద్ధం జరిగింది కదా! కలియుగంలో కోట్లాది దుర్యోధన దుశ్శాసనులుంటారు - బ్రహ్మాస్త్రాలను మించిన అస్త్రాలు మానవుల అధీనంలో వుంటాయి - స్త్రీలు నగ్నంగా నృత్యం చేస్తూ పాటలు పాడుతూవుండే కలియుగం గురించి ఎంత చెప్పినా



తక్కువగానే వుంటుంది -విచారణలేని ఆచారాలు ఆచరింపబడు తుంటాయి - దేవతార్చనలు డాంభికత్వంతో వుంటాయి-దైవత్వాన్ని ఎవరూ పరిగణించరు - ధనమే పరమార్థమై సఖమే దివ్యార్థమై కలియుగం అశాంతికి ఆలవాలమై పోతుంది.

## మానవ ధర్మాలు

ధర్మరాజా ! మానవుడు చేయవలసిన చేయకూడని కార్యాకార్యాలు ఏమిటో నీకు చెప్పబోతున్నాను.

"శరీర మాద్యం ఖలు ధర్మసాధనం "

ధర్మసాధనాలలో శరీరాన్ని కాపాడుకోవటం ముఖ్యసాధనంగా పరిగణించాలి. రోజుకి రెండుమార్లు స్నానం చేయాలి- ఉదయ సంధ్యా సమయంలోనూ, సాయం సంధ్యాసమయంలోనూ శరీరాన్ని శుభ్రపరచుకోవాలి-రాత్రిసమయంలో స్నానం చేయరాదు-భోజనానికి ముందు నిద్రించటానికి ముందు పాదాలను శుభ్రపరచు కోవాలి- సంధ్యా సమయాలలో నిద్రించకూడదు- రాత్రి సమయాలలో వీధులలో తిరుగ కూడదు- శయన మందిరాలలో అద్దాలను పెట్టకూడదు-పదిమంది కూర్చొనే స్థలాలలోనూ చెరువులలోనూ పంటకాలువలలోనూ మలమూత్రవిసర్జన చేయకూడదు- నిలుచుని మూత్రవిసర్జన చేయకూడదు - భార్య స్నానం చేస్తుండగా చూడకూడదు - తిరుగుతూ తల దువ్వుకోకూడదు - అపరిశుభ్ర వస్త్రాలనూ, చిరిగిన వస్త్రాలను ధరించకూడదు పరస్త్రీలతో ఒంటరిగా ఏకాంతంగా మాట్లాడకూడదు - పరుల విషయాలలో ఆసక్తి చూపించకూడదు - ఇతరుల విషయాలను ఎక్కడా ప్రస్తావించకూడదు - ఇతరుల ఆభరణాలను వస్త్రాలను ధరించకూడదు - గృహస్థుడైన ప్రతివాడు స్వంత గృహాన్ని నిర్మించుకోవాలి - ఇతరుల ఇండ్లలో నివసించకూడదు - అకారణంగా అప్పుచేయకూడదు - బంధువులను గురువులను పిలిపించికొని సత్కరిస్తుండాలి - పండుగలను పర్వదినాలను ఆచరించాలి - నియమిత సమయాలలోనే మితంగాతినాలి-ఆహార మితాన్ని పాటించేవారికి ఆరోగ్యమూ ఆయుష్షు పెరుగుతాయి - మాంసాహారం ఎక్కువగా తినేవారికి ఆయుర్దాయం తగ్గుతుంది - ఆవు మాంసము నెమలి మాంసము మేక మాంసము తినరాదు - పెంపుడు జంతువులను చంపరాదు - పసిపిల్లలనూ ముసలి వారినీ స్త్రీలనూ ఏడిపించరాదు -

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



స్త్రీలను గౌరవంగాచూడాలి - స్త్రీలు గౌరవింపబడే ఇంటిలో లక్ష్మీదేవి ఉంటుంది భుజించే ఆహారాన్ని దైవసమానంగా చూడాలి - పరబ్రహ్మ స్వరూపమైన ఆహారాన్ని హేళన చేయకూడదు - ఆహారాన్ని ప్రేమతో తింటేనే శరీరానికి శక్తినిస్తుంది - ఆకలి లేని సమయాలలో భుజించ కూడదు- అకారణంగా ఉపవాసాలు చేయకూడదు-రుచులు కోరుతూ భుజించకూడదు -

కులస్త్రీలను ఎపుడూ సంతోషంగావుండేట్లు చూడాలి - లేకుంటే పరపురుషునికి వశులవుతారు - నియమిత సమయాలలోనే భార్యదగ్గర వుండాలి - చెప్పకూడని విషయాలను స్త్రీలకు చెప్పకూడదు - సంపాదించిన ధనం పాడు చేయకూడదు - నోటితో గోళ్ళను కొరుకకూడదు - భుజించిన తరువాత స్నానం చేయకూడదు - పాదాలు కడుగకుండా దైవదర్శనం చేయకూడదు - పెద్దలవద్దకు, గురువులవద్దకు, భార్యవద్దకు, బిడ్డలవద్దకు, దేవునివద్దకు, చూడవెళ్ళేసమయాలలో వట్టిచేతులతో వెళ్ళ కూడదు-ఆహారం తింటూ నోటితో చప్పుడు చేయకూడదు-దంతాలు శుభ్రపరచుకొనే సమయాలలో మాట్లాకూడదు - పశుగ్రాసాలను ఆహారధాన్యాలను నిప్పు పెట్టి నాసనంచేయకూడదు - ఎట్టిపరిస్థితిలోనూ శతృవుల ఇంటిలో భోజనం చేయకూడదు-కుంటివారిని, గ్రుడ్డివారిని, అవయవాలు లేనివారిని, చూచి నవ్వకూడదు-పనికిరాని ఆహారాన్ని భిక్షుకులకు వేయకూడదు - వట్టిఅన్నం దానం చేయకూడదు-పశువులను హింసించకూడదు-మాట్లాడుతూ కన్నులు మీటకూడదు-ఇతరుల భార్యలను, సంపదలను, సుఖాలను చూచి అసూయ పడకూడదు-

యుధిష్ఠిరా ! ఇక వివాహ విషయాలు చెబుతాను.

బ్రాహ్మీ వివాహం-గాంధర్వ వివాహం -క్షాత్ర వివాహం - రాక్షస వివాహం-అని వివాహాలు నాలుగు రకాలు.

బ్రాహ్మీ వివాహం ఆర్యసమ్మతమైన వివాహం. కులపెద్దలు అనుమతించి అంగీకరించి మంచి చెడులు మాట్లాడి వైదిక విధితో చేసేది బ్రాహ్మీ వివాహం. ఇది సర్వ జన సమ్మతం.

స్త్రీపురుషులిద్దరూ యుక్తవయస్కులైయుండి ఒకరినొకరు ఇష్టపడి పెద్దల అంగీకారం లేకుండానే తమకు తాముగా చేసుకొనే వివాహం గాంధర్వ వివాహం. ఇది బ్రాహ్మీ వివాహమంతటి గొప్పదికాదు.



క్షాత్ర వివాహమంటే కన్య అనుమతిలేకుండా కన్యతరుపువారి పెద్దల అంగీకారం లేకుండా బలప్రదర్శనతో శౌర్యసాహసాలను ప్రదర్శించి కేవలం స్వకులస్థులతో మాత్రమే జరిగే వివాహం క్షాత్రవివాహం.

రాక్షస వివాహం అంటే ఎవరికీ తెలియకుండా ఎవరికీ చెప్పకుండా దొంగతనంగా కన్యకామణిని ఎత్తుకెళ్ళి బలత్కారంగా ఇష్టంలేని యువతితో వివాహం చేసుకోవటం రాక్షస వివాహం.

ఈ నాలుగు వివాహాలలో బ్రాహ్మీ వివాహమే గొప్పది.

ధర్మరాజా ! ఇక స్త్రీలు పాటించదగిన పాటించకూడని విషయాలను వివరిస్తాను.

వివాహిత స్త్రీ ఎప్పుడూ పరిశుభ్రంగావుండాలి - భర్తకు అంగీకారం కాని అలంకరణలు చేసుకొనరాదు - తలవెంట్రుకలు కత్తిరించుకోరాదు- భర్తకు ఎదురుగా కూర్చొని తలదువ్వకోరాదు - తిరుగుతూ తలదువ్వకోరాదు - ఏకాంతంగానైనా ఇతరుల ఇండ్లవెంబడి తిరుగకూడదు - భర్తకన్నా ముందుగా భుజించకూడదు - ఉత్తమ గృహిణి భర్తకంటే ముందుగా మేల్కొనాలి - సూర్యోదయానికి ముందుగానే కలాపిచల్లి ముగ్గువేయాలి - ఇతరుల సంపదను సుఖాలను చూచి భర్తను హీనంగా మాట్లాడరాదు - పుట్టింటిగొప్పదనాలు అత్తవారింట్లో, అత్తగారింటి చెడువిషయాలు పుట్టింట్లో చెప్పకూడదు - భర్తకు తరపు బంధువులను గౌరవంగా చూడాలి - అతిథులు వచ్చినపుడు ఆదరణ చూపాలి - పొగడ్త లకు పొంగిపోయి ఇంటివస్తువులు ఇతరులకు ఇవ్వకూడదు - భర్తకు తెలియకుండా అప్పులు చేయకూడదు - భర్తను చేతగానివానిగా తనను గొప్పదానినిగా మాటాడేవారిదగ్గర జాగ్రత్తగావుండాలి - ఇంటి కష్టసుఖాలు ఇరుగుపొరుగులతో చెప్పరాదు - కన్నబిడ్డలముందు భర్తను హీనంగా మాట్లాడరాదు - బిడ్డల పెంపకపు భాధ్యత తల్లిదే కాబట్టి బిడ్డలను గొప్ప వారుగా ఆదర్శవంతులుగా తీర్చవలసిన భాధ్యత తల్లిదే - ఇంటిని ఎల్లపుడూ పరిశుభ్రంగావుంచితే ఆ యింటిలోనికి సంపదలు తమంతతాముగా వస్తాయి. స్త్రీలకు అలంకరణా వ్యామోహం సహజమే అయినా విపరీతంగా వుండకూడదు - కష్టసుఖాలలో భర్తను అనుసరించియేవుండాలి ఎట్టిపరిస్థితి లోనూ పుట్టినింట ఎక్కువ రోజులు వుండకూడదు - స్త్రీలు పుట్టినింట ఎక్కువకాలం వున్నట్లయితే భర్త జూదరితనం వ్యభిచారం సోమరితనాలకు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



వశుడైపోతాడు బంధువులఇంటికి వెళ్ళినపుడు భర్తతో కలసి నిద్రించ కూడదు- బంధువులు తమ ఇంటికి వచ్చినపుడు కూడా భర్తతో కలసి నిద్రించకూడదు - పరపురుషులవద్ద భర్తనుగురించి చెడుగా చర్చించ కూడదు- ఎపుడూ అద్దంచూచుకొంటూ వుండకూడదు.

ధర్మరాజా ! వయసులోవున్న స్త్రీ అయినా పురుషుడైనా ఒంటరిగా నివసించ కూడదు-వయస్సు, ఒంటరితనమూ రెండూచెడ్డవే కాబట్టి ఎవరో ఒకరు తోడుగా వుండాలి - అమావాస్యకు పున్నమికీ తప్పకుండా శిరస్నానం చేసి వెంట్రుకలను శుభ్ర పరచుకోవాలి-మనవద్ద పనిచేసే సేవకులతో ఇంటి సమస్యలను చర్చించకూడదు. సంగీతం నాట్యం గానం మొదలైన కళలపై అభిమానం వుండాలేగాని వ్యామోహం వుండకూడదు - మనస్సునకు మత్తును కలిగించే సౌందర్యంకన్నా మనస్సునకు ప్రశాంతత కలిగించే సౌందర్యమే గొప్పది - కులస్త్రీలతో కలసి అధికారుల ఇండ్లకు, ప్రభువుల ఇండ్లకు వెళ్ళకూడదు.

ధర్మజా! మానవ జీవతంకన్నా గొప్పది మరొకటిలేదు. అన్ని జన్మల కన్నా మానవ జన్మ మహోత్తరమైనది. కాబట్టి ఎవరూ ఆత్మహత్యకు పూనుకోకూడదు-ధనవంతుడు మాత్రమే సుఖంగావుంటాడని అనుకొం టాం! అప్పులు చేయనివాడూ, సంతృప్త జీవనం గడిపేవాడు వీరిద్దరే ప్రపంచంలో సుఖంగా జీవిస్తారు -

నాయనా ! అన్ని విషయాలు అందరికీ తెలియవు. తెలియని విషయాలను అడిగి తెలుసుకోవాలి. విషయ పరిజ్ఞానానికి సిగ్గుపడకూడదు - తెలుసుకొన్న విషయాలను జీవితానికి సమన్వయం చేసుకోవాలి-ప్రతి సుఖం వెనుక ఒకకష్టం, ప్రతికష్టం వెనుక ఒకసుఖం వుంటాయి - కాబట్టి కష్టాలు వచ్చినపుడు క్రుంగిపోగూడదు, మనిషికి తన శక్తిపై తనకు నమ్మకం వుండాలి పరిపూర్ణవిశ్వాసమే మనిషిని గొప్పవాడిని చేస్తుంది - ఆత్మవిశ్వాసం లేని మనిషి దేవుని కూడా విశ్వసించలేడు - మనిషి విజయా నికి నిరంతర శ్రమ, శ్రద్ధా, విశ్వాసం ఈ మూడే కారణాలు" అంటూ భీష్ముడు ధర్మరాజుకి రాజధర్మం, దండనీతి, గృహధర్మం, తపోవిధానం, కాలచక్రవిధానం, యోగ తంత్రం , వైరాగ్యం, తత్వశాస్త్రం, స్వర్గ నరకాలు మొదలైన ఎన్నో విషయాలను వివరించి చెప్పాడు.

"నాయనా! నేను చదివిన విషయాలు తెలిసిన విషయాలు విన్న విషయాలు కొన్ని మాత్రమే చెప్పాను. ప్రశాంత చిత్తుడవై అంతఃపురానికి



వెళ్ళు. రాబోయే ఏకాదశీ రోజున ఈ తనువు చాలించాలని నిశ్చయించాను." అన్నాడు భీష్ముడు.

పాండవులకు భీష్ముడు అపరనారాయణునిలా కనిపించాడు. పితామహుని పాదాలకు నమస్కరించి అంతఃపురానికి చేరుకొన్నారందరూ.

కొన్ని దినాలు గడిచాయి.

మాఘ శుద్ధ ఏకాదశీ ఉత్తరాయణ సోమవారం

భీష్ముడు పరమపదించటానికి తనకు తాను పెట్టుకొన్నముహూర్త మది!

ధర్మరాజు కృష్ణుని వెంటబెట్టుకొని ధృతరాష్ట్ర గాంధారీ కుంతి విదుర సంజయ కృపాచార్య సాత్యకి యుయుత్సులనూ ధౌమ్యపురోహితునీ తమ్ములనూ ద్రౌపదిని పరివారాన్ని తోడు తీసుకొని వేయిమంది పురోహితులతో కురుక్షేత్రానికి వచ్చాడు. పరిశుద్ధ గంగాజలాన్ని మంచిగంధపు కట్టెలను, పూవులను, సుగంధాలను, క్రొత్తబట్టలను తెప్పించాడు.

భీష్ముడు దైవధ్యానంలో కనులుమూసుకొని వున్నాడు.

ధర్మరాజు భీష్ముని దగ్గరగా వెళ్ళి "తాతా ! నేను ధర్మరాజును వచ్చాను. ధృతరాష్ట్రులవారు గాంధారీదేవి కుంతీదేవి విదుర సంజయులు ద్రౌపదీ సహితంగా నాసోదరులు వచ్చారు." అని చెప్పగానే భీష్ముడు మెల్లగా కనులు తెరిచి " ధర్మజా! శ్రీకృష్ణుడు రాలేదా ! " అని అడిగాడు. కృష్ణుడు భీష్ముని దగ్గరగా వచ్చి " వచ్చాను పితామహా! నీకోసమే వచ్చాను" అన్నాడు.

భీష్ముడు ధృతరాష్ట్రుని దగ్గరగా పిలిపించుకొని "నాయనా! దుర్యోధనాదులు పోయారని దుఃఖించకు ! ధర్మరాజు నిన్ను గౌరవాదరాలతో చూస్తాడు. గతాన్ని తలచుకొంటూ శేషజీవితాన్ని దుఃఖంతో గడపవద్దు. విధినియమాలను మానవుడు గౌరవించాలి. " అని చెప్పగానే ధృతరాష్ట్రుడు భీష్ముని చేతులు పట్టుకొని దుఃఖించాడు.

"ధర్మరాజా ! భరతాది వీరులు పాలించిన ఈ దేశాన్ని నిష్కాముడవై పాలించు. పెద్దలను గౌరవిస్తూ, చిన్నలను మందలిస్తూ , పండితులను ఆదరిస్తూవుండు. కృష్ణుని అండదండలు వున్నంతవరకూ నీవు దేనికీ భయపడవద్దు. " అందరూ ఒక్కొక్కరుగావచ్చి భీష్ముని పాదాలకు నమస్కరించారు. పూలతో పూజించారు. కాళ్ళు కడిగి శిరస్సు పై చల్లుకొన్నారు.

భీష్ముడు వాసుదేవుని దగ్గరగా పిలిపించుకొని చేతులెత్తి నమస్కరిస్తూ "వాసుదేవా ! ఈ దేహయాత్రను ముగించబోతున్నాను. నాకు అనుమతిని

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

MOHANPUBLICATIONS.COM

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ప్రసాదించు. తండ్రీ! బ్రహ్మచారిని! భార్యా బిడ్డలు లేనివాడను! నాకు నీవే దిక్కు! ఆయుధాన్ని ధరించకుండానే వీరాధి వీరులందరినీ గడగడలాడించావు. దుష్టసంహారంచేశావు. కృష్ణా! నీచేత కురుక్షేత్రంలో ఆయుధం పట్టించి నందులకు నామీద కినుకలేదుకదా! నా వీరత్వ ప్రదర్శనకు ఆ విధంగా చేశానే తప్ప నీమీద నాకు అల్పభావం లేదు తండ్రీ !" కృష్ణుని వేడుకొన్నాడు భీష్ముడు.

"మహావీరుడా ! పవిత్ర గంగాదేవికి పుత్రుడవై పుట్టి సర్వ శాస్త్రపండితుడవై మృత్యుదేవతను నీబంటుగా చేసుకొన్నావు. అష్టవసువుల ఆయుర్దాయాన్ని నీవొక్కడవే అనుభవించావు. పవిత్ర బ్రహ్మచర్యాన్ని అస్ఖలితంగా పాటించావు. తపస్సు చేయని మహర్షివినీవు ! పాపమెరుగని పుణ్యపురుషడవు నీవు! కర్తవ్యం మరువని కర్మయోగివి నీవు ! గంగానందనా ! సంపూర్ణ మనస్సుతో అనుమతిస్తున్నాను. దేవలోకంలోని వసువులందరూ నీకోసం ఎదురుచూస్తున్నారు వెళ్ళు! శుభమగుగాక! " అని అభయ హస్తం చూపుతూ ఆశీర్వదించాడు కృష్ణుడు.

భీష్ముని పంచప్రాణాలు ఒక్కొక్కటిగా దేహాన్ని విడచి వెళుతుంటే అంతవరకూ శరీరానికి గ్రుచ్చుకొనివున్న బాణాలు దేహనుండి పూలురాలినట్లుగా రాలిపోయాయి. ఆమహామహునికి అంజలిఘటిస్తూ అందరూ ఆశ్చర్యచకితులయ్యారు.

భీష్మ ధ్రువతార కనుమరుగై వెళ్ళిపోయింది.

గంగాజలంతో భీష్ముని పార్థివ శరీరానికి స్నానం చేయించి శరీరమంతా మంచిగంధం పూసి పూలమాలలు వేసి క్రొత్తబట్టలు ధరింప చేశారు. అందరూ అంతిమ నమస్కారాలు చేశారు. మంచి గంధపు చెక్కలనుపేర్చి నేయిపోసి భీష్మ శరీరాన్ని చితిపైవుంచి అగ్నిస్పర్శ చేశాడు ధర్మరాజు.

భీష్మ చితాభస్మం తీసుకొని అస్తికనిమజ్జనంకోసం గంగానదికి వెళ్ళగా గంగాదేవి వచ్చి భీష్ముని అస్తికలను చూచి కన్నీరు కార్చింది. అంతలో వ్యాసమహర్షి అక్కడకు వచ్చి ఆమెను శాంతింపచేశాడు.

గంగాదేవి భీష్మ అస్తికలను తనలో కలుపుకొంటూ ముందుకు సాగింది.

అందరూ మౌనంగా అంతఃపురానికి దారితీశారు.



# అశ్వమేధ పర్వం

భీష్మునికి మరణోత్తర క్రియలు పూర్తిచేశాడు ధర్మరాజు.

ఒకనాడు వ్యాసమహర్షి హస్తినావతికి వచ్చాడు. ధర్మజుడు వ్యాసుని ఎంతగానే గౌరవించి పూజించి "మహర్షీ ! సమస్త భారతావనికి చక్రవర్తినైనా నాకెందుకో మనఃక్లేశం దూరంకావటంలేదు. నా హృదయోపశమనానికి మార్గంచెప్పండి మహర్షీ! " వేడుకొన్నాడు ధర్మజుడు.

'ధర్మజా! నీ మనోక్లేశం దూరంకావాలంటే అవశ్యంగా నీవు అశ్వమేధ యాగంచేయవలసిందే ! మహర్షులనూ,పండితులనూ, వేదాచార్య లను పిలిపించు. యాగముహూర్తం నిర్ణయించు. నీకిపుడు ఇదే మనశ్శాంతిని కలిగిస్తుంది."

"మహర్షీ ! యాగం చేయాలంటే ధనరాసులు కావాలిగదా ! దుర్యోధనుడు కురుక్షేత్రయుద్ధంకోసం ధనాగారాలన్నీ ఖాళీచేశాడు." అన్నాడు ధర్మజుడు.

అపుడు వ్యాసమహర్షి "యిధిష్ఠిరా ! నీవు అశ్వమేధం చేయాలనుకొంటే అందుకు ఒకమార్గంవుంది. హిమాలయాల్లో అనంతధనరాసులు వున్నాయి. మరుత్తుడు అనేరాజు బ్రాహ్మణులకు దానమిచ్చిన ధనాన్ని బ్రాహ్మణులందరూ కలసి అక్కడ దాచారు. కొన్ని వేల సంవత్సరాలనుండీ ఆ ధనరాసులు అక్కడే నిక్షిప్తంగా పడివున్నాయి. ఆ ధనం నీ అశ్వమేధ యాగానికి ఉపయోగించవచ్చు. ఆ ధనరాసులువున్నచోటు నాకు తెలుసు" అని చెప్పాడు వ్యాసమహర్షి

కొన్నిరోజుల తరువాత వ్యాసమహర్షి మార్గదర్శనంతో భీమార్జున నకుల సహదేవ సమేతంగా హిమాలయాలకు వెళ్ళి భూగర్భంలో దాచి వుంచిన ధనరాసులన్నీ ఎత్తించి హస్తినాపురానికి తరలించాడు ధర్మరాజు.

అశ్వమేధానికి రావలసినదిగా వసుదేవ బలరామ కృష్ణులకు ఆహ్వానం పంపించారు. సమస్త యాదవ గణంతో తరలివచ్చాడు కృష్ణుడు.

ఒకనాడు అందరూ సరససల్లాపాలలోవున్న సమయాన సుభద్రాదేవి పరుగు పరుగున ఏడుస్తూవచ్చి ఉత్తరాదేవిప్రసవించి చనిపోయినబిడ్డను

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కన్నవిషయం చెప్పింది. వెంటనే లేచివెళ్ళాడు కృష్ణుడు. అశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మాస్త్ర శక్తిని ఉపసంహరిస్తూ మంత్రజలాన్ని మృతశిశువుపై చల్లి తన చేతుల్లోకి తీసుకొన్నాడు.

కృష్ణుడు తనచేతుల్లోకి తీసుకొన్నవెంటనే శిశువు కెవ్వుమంటూ ఏడ్చింది. స్త్రీజనమంతా ఆనందపడిపోయారు. ధర్మజాదులు వంశాంకురం నిలిచినందుకు కృష్ణుని ఎంతగానే కొనియాడారు. సుభద్ర తనమనుమనిలో అభిమన్యు కుమారుని చూచుకొని మహదానందభరితురాలైంది.

హస్తినా నగరమంతా వేడుకల జరిపించాడు ధర్మరాజు. పాండవ వంశం పరిక్షీణం అయ్యే సమయాన జన్మించాడు కనుక ఉత్తరాదేవి పుత్రునికి 'పరీక్షిత్తు' అని పేరుపెట్టారు.

అశ్వమేధ యాగం ప్రారంభం అయ్యింది.

అశ్వరక్షకుడిగా అర్జునుడు సైన్యంతో వెళ్ళాడు. ఎన్నో రాజ్యాలు తిరిగింది అశ్వం. అశ్వాన్ని అనుసరిస్తూ వెళుతున్నాడు అర్జునుడు. మద్ర సింధు దేశాలు గడచి మణిపుర రాజ్యానికి ప్రవేశించాడు అర్జునుడు.

మణిపుర దేశానికి రాజు బభ్రువాహనుడు.

బభ్రువాహనుడు చిత్రాంగదాదేవి కుమారుడు. అర్జునుడు తీర్థ యాత్రలు చేసిన సమయంలో మణిపుర రాజకుమారి చిత్రాంగదను వివాహమాడి కొన్నిదినాలు ఆమెతో గడిపిన ఫలితమే ఈ బభ్రువాహనుడు.

బభ్రువాహనుని చిత్రాంగద తండ్రియైన చిత్రవాహకరాజు దత్తత తీసుకొన్నాడు. చిత్రవాహకునికి మగసంతానం లేదుకనుక చిత్రాంగదాదేవి మణిపుర రాజ్యంలోనే వుండిపోయింది. పాండవపుత్రులందరూ కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొన్నారు కాని బభ్రువాహనుడొక్కడే కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొనలేదు.

ధర్మరాజు హస్తినాపుర సామ్రాజ్యానికి చక్రవర్తి అయ్యాడనీ, యుద్ధపాప నివారణార్థం అశ్వమేధయాగం చేస్తున్నాడనీ, అశ్వరక్షకునిగా అర్జునుడే వచ్చాడని, బభ్రువాహనుడు సంతోషభరితుడయ్యాడు. యాగాశ్వం మణిపురానికి వచ్చినందుకూ జీవితంలో మొదటిసారిగా తండ్రిని చూడబోతున్నందుకు పొంగిపోయాడు.

ఆ సమయాన చిత్రాంగదాదేవి అంతఃపురానికి దూరంగా కావేరి సంగమతీరాన తపోవృత్తిలోవుంది. చిత్రవాహక రాజు మరణించిన తరువాత బభ్రువాహనునికి పట్టాభిషేకం జరిపించింది. తనతండ్రి చిత్రవాహకుడు తనను అత్తవారింటికి వెళ్ళరాదని కట్టడి చేసిన కారణంగా విరక్తయై శివ ధ్యానంలో నదీతీరాన ఆశ్రమం నిర్మించుకొని అక్కడేవుంటున్నది. మణిపురానికి అర్జునుడు వచ్చిన విషయం ఆమెకు తెలియదు. చిత్రాంగద స్త్రీగాపుట్టినా విలువిద్యా కత్తియుద్ధాలలో ఆమెను మించిన వీరులు అక్కడ లేరు. అర్జునునిపత్ని అయిందేగాని హస్తినతో ఆమెకు సంబంధాలు లేవు.



బభ్రువాహనుడు కానుకలు తీసుకొని పరివారాన్ని వెంటబెట్టుకొని అర్జునుని గుడారానికి వెళ్ళి పాదనమస్కారం చేసి వినయంగా నిల్చున్నాడు.

" నీవేనా మణిపుర రాజ్యానికి రాజువి ! "

" అవును మధ్యమ పాండవా ! నేనే ! నీ పుత్రుడను !

అర్జునుడు ధిక్కారంగా బభ్రువాహనుడ్ని చూచాడు.

బభ్రువాహనుడు కురుక్షేత్రానికి రాలేదని కోపంగా వున్నాడు అర్జునుడు.

MOHANPUBLICATIONS.COM

బభ్రువాహనుడు తనరూపానికి ప్రతిరూపంగా కనిపించాడు. బింకంలోనూ పొంకంలోనూ ముమ్మూర్తులా తనలాగేవున్నాడు. విధిలిఖిత ప్రేరణ వల్లనో, కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొనలేదన్న కోపంవల్లనో ములుకు మాటలతో బభ్రువాహనుని రెచ్చగొట్టాడు అర్జునుడు.

"వీరుడా ! నీవు నిజంగా అర్జునుని పుత్రుడవే అయితే పిరికిపందలా కానుకలు తెచ్చివుండవు. నీలో పౌరుషంకన్నా ప్రాధేయతే కనిపిస్తున్నది నాకు." అంటూ హేళనగా నవ్వాడు అర్జునుడు.

అర్జునుని అవహేళనకు తోకత్రొక్కిన త్రాచులా అయ్యాడు. బభ్రువాహనుడు

"ఆర్యా ! నీమాటలకు అర్థమేమిటి ? తండ్రివి అన్న పూజ్యభావంతో నీముందు తలవంచానేగాని నేను పౌరుషహీనుడను కాదు. నీకొడుకును అవునో కాదో నా శస్త్రాస్త్ర పరిజ్ఞానం చూచిన తరువాతనైనా తెలుసుకోగలరని భావిస్తున్నాను. " అంటూ అర్జునుని ధిక్కరించి చూచాడు.

" నీవంతటి వీరుడవైతే నాతో పోరాడి నిరూపించుకో "

"సైనికులారా! యాగాశ్వాన్ని బంధించండి ! " అంటూ బభ్రు వాహనుడు సైనికులకు ఆజ్ఞాపించి " ఆర్యా ! నీ అభిమత ప్రకారమే నేను వీరు

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



డనో కాదో తేల్చుకొనడంతో పాటు నీ కొడుకును అవునోకాదో కూడా తేల్చుకొంటాను. " అంటూ చరచరా బయటకు వెళ్ళిపోయాడు.

మెరుపులా వచ్చి మెరుపులా వెళ్ళిపోయాడు బభ్రువాహనుడు. అర్జునుడు అప్రతిభుడైపోతూ "సరే! ఏం జరుగుతుందో చూద్దాం ! ఈ వీరుని శక్తి సామర్థ్యాలు చూడాలని నాకూ ఆశగావుంది. " అనుకొన్నాడు మనస్సులో.

అర్జునుడు తనను ఎంతగానో అభిమానిస్తాడని భావించిన బభ్రువాహనునికి తిరస్కారం లభించటంతో ఎంతగానో మథనపడ్డాడు. తొందరపడి యాగాశ్వాన్ని బంధించానేమోనని వితర్కించుకొన్నాడు. "లోకోత్తర వీరుడైన అర్జుననితో యుద్ధమా!" అనుకొంటూ "అటువంటి మహావీరునితో తలపడినప్పుడేగదా కీర్తిలభించేది " అని సమాధాన పడ్డాడు. ఆలోచనలతో సతమతపడుతూ రాజమందిరంలో వున్న సమయానికి కౌరవ్యుని కూతురైన నాగలోకపు రాణి ఉలూచి అక్కడ ప్రత్యక్షమైంది.

" నాయనా ! బభ్రువాహనా ! "

" ఎవరమ్మా నీవు ! ఎలా రాగలిగావు ఈ అంతఃపురంలోనికి "

ఉలూచి నవ్వుతూ " నేను నాగలోకపు రాజకుమార్తెను ! ఉలూచిని! నీకు పెదతల్లిని ! మహావీర అర్జునులవారి భార్యను." అని స్వపరిచయం చేసుకొన్నది.

" ప్రణామాలు తల్లీ ! నేనెపుడూ నిన్ను చూడలేదు ! "

" మధ్యమ పాండవులు మణిపురానికి వచ్చారని తెలిసి వచ్చాను. "

ఉలూచికి జరిగిన విషయమంతా చెప్పాడు బభ్రువాహనుడు.

"నాయనా! నీ తండ్రి సమర ప్రియుడు ! నిన్ను తూలనాడినట్లు నటించి నీ శక్తి సామర్థ్యాలను పరీక్షింపదలచాడు. నీకు అధైర్యం వద్దు. నీ ప్రతిభా పాటవాలను నీ తండ్రికి చూపించు. బభ్రువాహనా ! అత్యంత మహిమాన్వితమైన దివ్యబాణాన్ని నీకిస్తున్నాను. స్వీకరించు." అంటూ ఒక దివ్యాస్త్రాన్ని ఇచ్చింది ఉలూచి.

"అమ్మా! నా తండ్రి మనసు తెలియక తల్లడిల్లిపోయాను. నీవు వచ్చి నాకు విషయం తెలిపిన తరువాత మనశ్శాంతిగావుంది." అన్నాడు బభ్రువాహనుడు దివ్యాస్త్రాన్ని తీసుకొంటూ.



"విజయోస్తు కుమారా ! నేనే నీ తోడుగావుండి యుద్ధం నడిపిస్తాను. కాలహరణం చేయకుండా విశ్రమించు." అని ఉలూచి అంతర్ధానమయ్యింది.

ఊపిరి పీల్చుకొన్నాడు బభ్రువాహనుడు.

తెల్లవారింది.

బభ్రువాహనుడు ఆశ్రమానవున్న చిత్రాంగదను తీసుకొని రావటానికి రథం పంపించాడు. మంత్రి సేనాపతులను పిలిపించి సైన్యాన్ని సిద్ధం చేయించి యుద్ధ సన్నద్ధుడై అర్జునుని వద్దకు వచ్చాడు.

బభ్రువాహనుని రణోత్సాహానికి అర్జునుడు ఆశ్చర్యపడుతూ తానుకూడా యుద్ధ సన్నద్ధుడయ్యాడు. యుద్ధం ఆరంభం అయ్యింది. ఒకరికొకరు తగ్గకుండా అస్త్ర ప్రయోగాలు చేస్తున్నారు. మహావీరుడైన అర్జునుని ఎంతగానో చికాకు పరిచాడు బభ్రువాహనుడు. ఆ సమయంలో అర్జునునికి అభిమన్యుడే గుర్తుకొచ్చాడు. విజయం ఇద్దరికీ అనిశ్చితంగావుంది.

అపుడు ఉలూచి ప్రత్యక్షమై " బభ్రువాహనా ! అర్జునులవారితో నీవెన్నిరోజులు యుద్ధం చేసినా ఆయాసపడని వీరడతను. కాబట్టి నేను నీకిచ్చిన దివ్య బాణాన్ని గురి చూచి సంధించు ! " అంటూ బభ్రువాహనుని పురికొల్పింది.

ఉలూచి ఇచ్చిన దివ్యబాణంతో గురిచూచి కొట్టాడు.

అంతే

నేలకు ఒరిగిపోయాడు అర్జునుడు.

అర్జునుడు మూర్ఛపోయాడేమోననుకొన్నాడు బభ్రువాహనుడు. దివంగతుడ య్యాడని తెలియగానే రథందిగి పరుగు పరుగునవచ్చి అర్జునునివద్ద కూర్చొని దుఃఖించటం మొదలు పెట్టాడు.

బభ్రువాహనుడు అర్జుననితో యుద్ధంచేయబోతున్నాడని వినిన చిత్రాంగద పరుగు పరుగున వచ్చింది. కానీ ఆమె వచ్చేసరికి అంతా జరిగిపోయింది. అర్జునుడు

మరణించాడని తెలుసుకొని తల్లడిల్లిపోయింది.

"చెల్లీ ! చిత్రాంగదా ! శాంతించు ! " అంటూ ఊరడించింది ఉలూచి.

అంతలో నాగలోకపు రాజు కౌరవ్యుడు అక్కడ ప్రత్యక్షమయ్యాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



"తల్లీ ! స్వర్గలోకంనుండి సంజీవిని మణిని తీసుకొచ్చాను. అర్జునుడు శాపకారణంగా మరణించాడు. ఈ దివ్యమణి స్పర్శతో పునర్జీవుడవుతాడు." అంటూ సంజీవినీ మణిని తాకించగానే అర్జునుడు నిద్రలేచినట్లుగా లేచాడు. దుఃఖంతో దూరంగా నిలుచునివున్న బభ్రువాహనుని దగ్గరకు తీసుకొన్నాడు. అపుడు ఉలూచి అర్జునుని శాపవృత్తాంతం ఇలా చెప్పింది. "ఒకసారి నేను గంగానదీ ప్రాంతంలో విహరించటానికి వచ్చినపుడు గంగాదేవికీ వసువులకీ నడచిన సంభాషణ విన్నాను. అర్జునుడు శిఖండిని అడ్డుపెట్టి భీష్ముని వధించినందుకు ప్రతిగా గంగాదేవి వసువులతో " నేటికి సరిగ్గా సంవత్సర కాలానికి అర్జునుడు ఒకవీరుని చేతిలో మరణిస్తాడు." అని శాపమిచ్చింది. అది విన్న నేను నాతండ్రి కౌరవ్యునితో చెప్పి దుఃఖించగా ఆయన వసువుల వద్దకు వెళ్ళి అర్జునుని రక్షించమని ప్రాధేయపడ్డాడు. గంగాశాపం తప్పదనీ స్వర్గలోకపు సంజీవమణితో అర్జునుడు పునర్జీవితుడు అవుతాడని శాపవి ముక్తిని చెప్పి పంపారు. మహావీరుడైన అర్జునుడు పరరాజులచేతిలో పరాభవపడటం ఇష్టంలేక బభ్రువాహనునితో యుద్ధం చేయించి మరణాన్ని కలిగించి మరలా బ్రతికించుకొన్నాను." అంటూ అర్జునుని శాపవృత్తాంతాన్ని వివరించింది ఉలూచి.

ఉలూచి సమయస్ఫూర్తికీ , పాండవ ప్రియత్వానికీ అందరూ ఎంతగానో ఆనందించారు. అర్జునుడు కొన్ని రోజులు మణిపుర రాజ్యంలోనే వుండిపోయాడు. ఉలూచి చిత్రాంగదలకు కురుక్షేత్ర యుద్ధవివరాలు చెబుతూ కాలంగడిపాడు. ఒకనాడు బభ్రువాహన చిత్రాంగద ఉలూచిలను ధర్మజుని అశ్వమేధయాగానికి రావలసిందిగా ఆహ్వానించి అందరివద్దా సెలవు తీసుకొని యాగాశ్వంతో పాటు ఉత్తర దిక్కుగా ముందుకు సాగాడు.

అశ్వమేధ యాగానికి చిత్రాగంద ఉలూచీ సహితుడై బభ్రువాహనుడు వచ్చాడు. ముమ్మూర్తులా అర్జునుని పోలివున్న బభ్రువాహనుని చూచి అందరూ ఆనందపడ్డారు.

ధర్మరాజు పశ్చాత్తాప పాపనివారణార్థం చేస్తున్న అశ్వమేధయాగం సంపూర్ణం అయ్యింది. వేదవిదులూ,ఋషులు,పండితులు, రాజులూ, బ్రాహ్మణులూ,సామంతులూ ఎందరెందరో వచ్చారు.

వ్యాసమహర్షి యాగాన్ని దగ్గరుండి జరిపించాడు.

కృష్ణుడు యాగపర్యవేక్షకునిగా వున్నాడు.



బ్రాహ్మణులకు భూరిదానాలను చేశాడు ధర్మరాజు.

అశ్వమేధం నిరాటంకంగా నడిచింది.

అందరూ ఆనందపడ్డారు.

# ఆశ్రమవాస పర్వం

పదిహేను సంవత్సరాలు గడచిపోయాయి.

గాంధారీ ధృతరాష్ట్రులను ఎంతో గౌరవంగా చూచుకొంటున్నాడు ధర్మరాజు. యుయుత్సుడు ధృతరాష్ట్రునికి సహాయంగా వుంటున్నాడు. బభ్రువాహనుడు సమయం దొరికినపుడల్లా వచ్చి వెళుతున్నాడు. చిత్రాంగద ఉలూచి ఇక్కడే వుంటున్నారు. సుభద్ర పరీక్షిత్తును పెంచి పెద్దవాణ్ని చేస్తున్నది. ద్రౌపది ఎవరికీ ఏ ఇబ్బంది రాకుండా పర్యవేక్షణ చేస్తూవుంది. విదుర సంజయులు ధృతరాష్ట్రునితో శాస్త్రచర్చలు జరుపుతున్నారు.

సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ క్షేమంగావున్నారు.

భీముడు సమయం దొరికినపుడల్లా ఎవరూలేకుండా చూచి ధృతరాష్ట్రుని ఈటెలవంటి మాటలతో బాధిస్తుండేవాడు. దుశ్శాసనుని గుండెలు ఏ విధంగా చీల్చినదీ దుర్యోధనుని తొడలు ఏ విధంగా విరిచినదీ వర్ణించి వర్ణించి ధృతరాష్ట్రుడు వినేట్లుగా చెబుతుండేవాడు. తనబలాన్ని తానే పొగుడుకొనేవాడు. భీముని వేదింపు మాటలువిని సహించలేకపోయే వాడు ధృతరాష్ట్రుడు. కానీ ఏమీ చేయలేక కన్నీరు పెట్టుకొనేవాడు. ధర్మరాజుకి ఈ విషయం తెలియనిచ్చేవాడుకాదు. ధర్మరాజు అభిమానం, భీముని సూటిపోటి మాటలు ఈ రెండిటి మధ్యన నలిగి పోతుండేవాడు ధృతరాష్ట్రుడు.

ఒకనాడు వ్యాసమహర్షి ధృతరాష్ట్రుని చూడటానికి వచ్చాడు. ధృతరాష్ట్రుడు వ్యాసమహర్షికి నమస్కరించి " తండ్రీ ! ఈ రాజరికపు సుఖాలమీద నాకు మనసులేదు. ఎంతకాలమని పరులపంచన వుండగలను! పరాశ్రయ జీవనాన్ని గడుపలేను! ఆశ్రమవాసంతో శేషజీవితం గడుపు తాను! నాకు శలవు ఇప్పించండి తండ్రీ ! " అంటూ కన్నీరు పెట్టుకొన్నాడు.

ఈ విషయంవిన్న ధర్మరాజు పరుగునవచ్చి ధృతరాష్ట్రునికాళ్ళపైపడి " పెదనాన్నా ఏమిటి నీ నిర్ణయం ! నేను విన్నది నిజమేనా ! నీకిక్కడ ఏ లోపం జరిగింది. మిమ్ములను ఎవరేమైనా అన్నారా ! అంధులైన మీరు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అరణ్యవాసం ఏవిధంగా చేయగలరు ! మీ నిర్ణయం మార్చుకోండి ! మాకు మీరేగదా పెద్దదిక్కు ! ”

“నాయనా ధర్మజా ! నన్నెవరూ ఏమీ అనలేదు ! నీవు నన్ను ప్రేమగా చూస్తున్నావు. కానీ, క్షత్రియ ధర్మప్రకారం క్షత్రియుడైనవాడు యుద్ధంలో చావాలి లేదా వానప్రస్థంలో నైనా మరణించాలి. స్వగృహంలో మరణిస్తే పుణ్యలోకాలు దొరకవు. ”

ధృతరాష్ట్రుని ఆశ్రమవాసానికి ధర్మజుడు అంగీకరించలేదు. కానీ వ్యాసమహర్షి ధర్మజుని ఒప్పించి అంగీకరింపచేశాడు. ధృతరాష్ట్రునితోపాటు వెళ్ళటానికి సంజయుడు విదురుడుకూడా నిశ్చయించుకొన్నారు. గాంధారీ ధృతరాష్ట్రులతోపాటు ఆశ్రమవాసానికి కుంతీదేవికూడా సిద్ధమయింది. పాండవులెంత చెప్పినా వినిపించుకోలేదు కుంతి.

“కుమారులారా ! నేను ఆశ్రమవాసానికే నిర్ణయించుకొన్నాను. కనులు లేక మీ పెదతండ్రి గ్రుడ్డివాడు. కనులుండికూడా మీ పెద్దమ్మ అంధురాలు. వారిద్దరినీ అరణ్యవాసంలో సేవించుకొంటాను. మీరు అరణ్య వాసానికి వెళ్ళినపుడు నన్నెంతగానో వీరు ఆదరించారు. దుర్యోధనుడు కూడా నన్ను తల్లిలాగే గౌరవించేవాడు. జీవితపు ఈ చివరి క్షణాలలో వాళ్ళను విడచి వుండలేను. మీరెవరూ నాకు అడ్డుచెప్పవద్దు ” అంటూ కుంతీదేవి తన నిర్ణయాన్ని తెగేసి చెప్పింది.

పాండవులు కన్నీరు పెట్టుకొన్నారు.

కుంతి గాంధారి విదుర సంజయ ధృతరాష్ట్రులకు పాదపూజలు జరిపించి ఆశ్రమవాసానికి అంగీకరించాడు ధర్మరాజు. పుత్రమిత్ర బంధు బాంధవ కులవధూ సమేతంగా కురుక్షేత్రంవరకూ తరలివెళ్ళి ధృతరాష్ట్రాదులకు వీడ్కోలుచెప్పాడు.వ్యాసముని ఆదేశానుసారం శతయూప ఆశ్రమానికి వెళ్ళాడు ధృతరాష్ట్రుడు. చాలారోజులు గడిచిపోయాయి.

ఒకనాడు ధర్మరాజు తమ్ములతో “ అమ్మనూ పెదనాన్ననూ చూడాలని వుంది. ఒకసారి అందరమూ వెళ్ళివద్దాం. ” అనగానే అందరూ సంతోషించారు. మంచి ముహూర్తం చూచి దుర్యోధన దుశ్శాసన కర్ణాదుల భార్యలనందరనీ తీసుకొని ద్రౌపది సుభద్ర ఉలూచి చిత్రాంగదలను వెంట పెట్టుకొని తమ్ములతోకలసి శతయూప ఆశ్రమానికి తరలివెళ్ళాడు ధర్మజుడు.

వెళ్ళగానే పాండవులు తల్లులకు పెదతండ్రికి నమస్కరించారు.



ధృతరాష్ట్రుని నూర్గురుకోడళ్ళు అత్తమామలనుచూచి కన్నీరు నించారు.

“విదురులవారు ఎక్కడ ” అంటూ కుంతిని అడిగాడు ధర్మరాజు.

“ధర్మజా ! రెండుమూడు రోజులనుండి విదురుడు కనపడటంలేదు. నీవు నీ తమ్ములతో కలసివెళ్ళి వెదకిరా నాయనా!” అన్నది కుంతి.

తమ్ములతో కలసి ధర్మరాజు విదురుని వెదుకుతుండగా అల్లంత దూరాన దిగంబరుడై కనిపించాడు విదురుడు. ధర్మరాజు తమ్ములందరినీ అక్కడేవుండమని చెప్పి దిగంబరుడైన విదురుని సమీపించాడు. బోధివృక్షం క్రింద ఒంటికాలిపై నిలబడి వున్నాడు విదురుడు. “ విదుర మహాశయా! నేను ధర్మజుడను ! నమస్కరిస్తున్నాను.” అన్నాడు. కానీ విదురుడెప్పుడో విగతజీవుడయ్యాడని గ్రహించాడు ధర్మరాజు. వెంటనే సోదరుల సహాయంతో విదురునికి అగ్నిసంస్కారం చేసి అస్తికలను గంగలో కలిపి వచ్చి విదుర మరణవార్తను ధృతరాష్ట్రునికి తెలియపరచాడు.

మూడు నాలుగు రోజులు గడిచాయి.

ఆనాడు నిండు పూర్ణిమ. వ్యాసమహర్షి శతయూపుని ఆశ్రమానికి వచ్చాడు. అందరి వందనాలను స్వీకరించి యోగక్షేమాలు విచారించాడు.

అంతలోనే చంద్రోదయం అయ్యింది.

వ్యాసమహర్షి అందరినీ సమావేశ పరచి అందరిచేత గంగాస్నానాలు చేయించాడు. తరువాత కురుక్షేత్ర యుద్ధరంగలో మరణించిన వీరులందరినీ తన తపోవిద్యతో అక్కడకు రప్పించాడు. దుర్యోధన కర్ణ సైంధవ ద్రుపద విరాట శల్య దుశ్శాసనాదులు అందరూ గంగానదినుండి నడచుకొంటూ వచ్చారు.

అందరూ ఆశ్చర్య పడుతూనే ఆనందించారు.

అపుడు వ్యాసమహర్షి “ కురుకాంతలారా ! మీకు ఇష్టమయితే ఈనాటి రాత్రికి మీ భర్తలతోపాటుగా మీరుకూడా స్వర్గానికి వెళ్ళవచ్చు ! ” అని ఆదేశమిచ్చాడు.

నాటి తెల్లవారుఝామున వైధవ్యాన్ని అనుభవిస్తున్న కురుస్త్రీలందరూ తమతమ భర్తలతో కలసి గంగానదిలో దిగి పతులతోపాటుగా స్వర్గానికి వెళ్ళిపోయారు. వారి ఇహశరీరాలు గంగానదిలో తేలియాడుతూ దూరతీరాలకు ప్రయాణించాయి.

పాండవులు శతయూప ఆశ్రమంలో నెలరోజులున్నారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ధర్మరాజు ఒకనాడు ధృతరాష్ట్ర గాంధారీ కుంతీ సంజయులవద్ద శలవు తీసుకొని హస్తినాపురానికి పరివార సోదరసమేతంగా వెళ్ళిపోయాడు.

పాండవులు వెళ్ళిన కొన్నిరోజులకు ధృతరాష్ట్రాదులు నివసిస్తున్న అరణ్యప్రదేశాన్ని కార్చిచ్చు చుట్టుముట్టింది. భయంకర అగ్నిజ్వాలలు ఆకాశాన్ని అంటాయి. అపుడు ధృతరాష్ట్రుడు సంజయుని పిలచి "సంజయా! కార్చిచ్చు మనలను చుట్టుముట్టింది. దీనినుండి బయటపడగల శక్తినాకులేదు. పుత్రులనందరినీ పోగొట్టుకొని దుర్దశను అనుభవిస్తున్న నన్ను కరుణించటానికే అగ్నిదేవుడు వచ్చాడేమోననిపిస్తున్నది. నేను ఈ కార్చిచ్చుకి బలికావటానికే నిశ్చయించుకొన్నాను. నీవు కుంతీదేవిని తీసుకొని ఇక్కడనుండి వెళ్ళి ప్రాణాలను రక్షించుకో ! " అన్నాడు.

కుంతీదేవి గాంధారీధృతరాష్ట్రులను వదలి వెళ్ళటానికి ఇష్టపడలేదు.

సంజయుడు " మహారాజా ! మీఇంటి ఉప్పుతిని పెరిగాను. మీతో కలసి బ్రతికాను. ఈ జీవిత చివరిక్షణంలో మిమ్ములను విడచి నేను వెళ్ళలేను. మీతోపాటుగా నేనుకూడా మరణించటానికే నిశ్చయించుకొన్నాను." అంటుండగానే కార్చిచ్చు కమ్మివేసింది.

అందరూ అగ్నికి ఆహుతైపోయారు.

కొన్నిరోజులకు శతయూపంనుండి కొందరు మునులు ధర్మరాజును దర్శించారు.

"ధర్మరాజా ! నీకొక విషాదవార్తను తెలియజేయవలసి వచ్చినందులకు చింతిస్తున్నాం. ధృతరాష్ట్రుడు గాంధారి మీతల్లి కుంతీదేవి సంజయునితో సహ అడవిలోని కార్చిచ్చుకు ఆహుతైపోయారు." అని చెప్పారు.

పాండవులు చాలాదుఃఖించారు.

అందరికీ శ్రాద్ధకర్మలు జరిపించారు పాండవులు.



# మౌసల పర్వం

కురుక్షేత్ర యుద్ధం జరిగి ముప్పదిఐదు సంవత్సరాలు అయింది.

ద్వాపరయుగం గతించి కలియుగం ప్రవేశించింది.

కలియుగ ధర్మమా అన్నట్లు మానవులందరిలోనూ మార్పులు వచ్చాయి. ఆడేమాటలో, నడిచే నడకలో, చేసేపనులలో, యుగమార్పు కనిపిస్తూవుంది. మనుష్యులలో అధర్మం అరాచకం మద్యపానం వ్యభిచారం జూదం నాస్తికం మొక్కలుగా మొలుస్తున్నాయి. కృష్ణుని ద్వారకానగరంలో కూడా కలియుగ లక్షణాలు కనిపిస్తున్నాయి. రాజవాక్యం ఎవరూ గౌరవించటంలేదు. అందరికీ కల్లుత్రాగటం మామూలు విషయం అయింది. జూదం ఆడటమే కొందరికి వృత్తిగా మారింది.

ఒకనాడు కృష్ణసందర్శనార్థం దుర్వాస విశ్వామిత్ర కణ్వ నారదాది మునులు ద్వారకకు వస్తుండగా కొందరు యాదవకుమారులు మద్యపానం చేసి కృష్ణుని కొడుకైన సాంబునికి ఆడవేషం వేసి గర్భిణిలా నటించమని చెప్పి మునులువెళుతున్న దారికి అడ్డంగా నిలబడి కపట నమస్కారాలు చేస్తూ –

"మునిస్వాములారా ! ఈ అమ్మాయి బభ్రువు అనేవాడి భార్య ! దీనికి నెలలు నిండి ప్రసవనొప్పులు వస్తున్నాయి. దీనికి ఆడపిల్ల పుడుతుందో మగపిల్లవాడు పుడతాడో చెప్పండి స్వాములూ ! మీకు జరిగేవి జరుగబోయేది తెలుస్తుందిగదా ! ఏ శిశువు పుడుతుందో చెప్పుకోండి చూద్దాం ! " అంటూ హేళన చేశారు.

యాదవ కుమారుల హేళన గుర్తించిన మునులకు కోపం వచ్చింది.

" ధూర్తులారా ! ఏమిటీ ఎగతాళి ! దారినిచ్చి దూరంగా పోండి ! " అన్నారు మునులు.

" చెప్పకుండా ముందుకు వెళ్ళటానికి వీల్లేదు " అంటూ అడ్డగించారు.

మునులందరికీ కోపం వచ్చింది. అపుడు దుర్వాసుడు " గౌరవ హీనులారా ! తాపసులతో తారాటలా ? దీనికి ఆడపిల్లా పుట్టదు మగబిడ్డా పుట్టదు. వీడి కడుపున ముసలం ( రోకలి ) పుడుతుంది. యాదవులందరూ త్రాగుబోతులై అంతఃకలహంతో అంతరించిపోతారు. " అని శపించి తిరిగి వెళ్ళిపోయారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరునాటి ఉదయమే సాంబుని కడుపునుండి తేజోవంతమైన ఒక ముసలం పుట్టింది. పుడుతూనే సాంబుడు చచ్చిపోయాడు. ఆ ముసలాన్ని తీసుకొని కృష్ణునివద్దకు వచ్చి జరిగినదంతా వివరించారు యాదవులు.

యాదవకుల నాశనం సమీపిస్తున్నదని గుర్తించాడు కృష్ణుడు.

బలరాముడు " ఈ ముసలాన్ని తీసుకొని వెళ్ళి అరగదీసి పొడిచేసి సముద్రంలో కలపండి " అని భటులను ఆజ్ఞాపించాడు.

మరునాడే ద్వారకారాజ్యంలో రాజశాసనం వెలువడింది. 'ఇకనుండి ద్వారకలో ఎవరూ మద్యం త్రాగరాదు' అంటూ శాసనం చేయించి రాజ్యమంతా దండోరా వేశారు. కృష్ణుని శాసనాన్ని ధిక్కరిస్తూ కృతవర్మ మద్యపాన ప్రియులందరినీ ఒక సమూహంగా కూడగట్టాడు.

కారణమేమంటే కురుపాండవ యుద్ధంలో దుర్యోధనుని తరపున కృతవర్మ యుద్ధం చేశాడు. కృష్ణుడు పాండవప్రియుడై కురువీరులందరినీ చంపించాడని కృతవర్మ కృష్ణద్వేషం పెంచుకొన్నాడు. కురుపాండవ యుద్ధానికి ముందు అర్జున దుర్యోధనులు కృష్ణ సహాయానికి వచ్చినపుడు పదివేల యాదవ వీరులను దుర్యోధనునికి ఇచ్చాడు కృష్ణుడు. ఆ పదివేల వీరులకు కృతవర్మ నాయకుడు. కురుక్షేత్ర యుద్ధం ముగిసిన నాటినుండి కృతవర్మ దుర్యోధనుని అభిమానిగా మారిపోయి కృష్ణద్వేషంపెంచుకొన్నాడు.

ఎవరూ మద్యం త్రాగరాదని కృష్ణుడు శాసనంచేసినా కృతవర్మ బంధుమిత్రులు కొందరు మద్యాన్ని అన్నంలో కలిపి తినటం మొదలు పెట్టారు. అదేమిటని ప్రశ్నించిన వారందరితో "మేము మద్యాన్ని త్రాగటం లేదు. తింటున్నాం. త్రాగరాదని శాసనం చేశారుగాని తినరాదని శాసనం చేయలేదుగదా! అందుకే మజ్జిగ మానివేసి మద్యం కలుపుకొని అన్నం తింటున్నాం! " అంటూ బదులు చెప్పేవాడు కృతవర్మ.

యాదవుల ప్రవర్తనకు కృష్ణుడు ఎంతగానో బాధపడ్డాడు.

అనిరుద్ధుడు ప్రద్యుమ్నుడు సాంబుడు మొదలైన కృష్ణుని సంతతివారే కృష్ణుని విమర్శించటం మాటవినకపోవటం చూచి కృష్ణుడెంతగానో కలత చెందాడు. కలియుగ ప్రభావానికి అందరూ లొంగిపోతున్నట్లుగా గ్రహించాడు. కలియుగ ప్రారంభమే ఇలావుంటే మున్ముందు ఏ విధంగా వుంటుందోగదా అనుకొన్నాడు. దుర్వాస గాంధారీ శాపాలు గుర్తుకు వచ్చాయి.



ఒకనాడు బలరామునితో ఏకాంతంగా "అన్నయ్యా ! కలియుగం ప్రారంభం అయిందిగదా యుగ లక్షణాలు మానవులలో ప్రవేశించాయి. సత్యం ధర్మం నీతి నియమాలు భూమినుండి వెళ్ళిపోయాయి. నీవు ఎవరినీ ఏమీ అనవద్దు. నీకు కోపం ఎక్కువకాబట్టి చెబుతున్నాను. అంతేకాదన్నయ్యా! ఇక ఎంత త్వరగా మన దేహయాత్ర ముగిస్తే అంతమంచిది." అన్నాడు వ్యథా హృదయంతో కృష్ణుడు.

"కృష్ణా! ఎప్పుడూ చిరునవ్వులు చిలుకుతూ నిత్య సంతోషిగా వుండేనీవు విచారంగావుండటాన్ని ఇపుడే చూస్తున్నాను. తమ్ముడూ ! నీ మాటను అలక్ష్యం చేసి నిన్ను మన్నించనివారెవరో చెప్పు! ఇపుడే దేశ బహిష్కారం చేయిస్తాను!"

బలరాముని కోపానికి కృష్ణుని మౌనమే సమాధాన మయింది.

కాసేపు ఇద్దరూ ఆలోచిస్తూ వుండిపోయారు.

"సర్వ మానవజీవుల్లో కలిదేవుడు ప్రవేశించివున్నాడు. కలియుగ ధర్మాన్ని గౌరవించటమే మనకర్తవ్యం ! రాబోయే పున్నమికి రైవతాద్రి తీరాన జరిగే జాతరకు సమస్త యాదవులను పాల్గొనవలసిందిగా చాటింపు వేయించు. స్త్రీలు వృద్ధులు పసిపిల్లలూతప్ప అందరూ విధిగా పాల్గొనవలసినదని ప్రతి పల్లెకూ దండోరా వేయించు."

"కృష్ణా! కలతగా వున్నావేమిటి? నీ గుండెలనుండి నిట్టూర్పులు వస్తున్నాయేమిటి? నీ మాటల్లో చిలిపిదనం నీ కనులలో చల్లదనం ఏమయ్యాయి ? గోవర్ధన పర్వతాన్ని వ్రేలితో ఎత్తినవాడివి నీకేం మనస్తాపం కలిగింది. కృష్ణా ! నేను నిన్నిలా చూడలేను ! మహా కురుక్షేత్రయుద్ధాన్ని కనుసన్నలతో నడిపించిన కార్యదర్శివే!! నీకు ఏం జరిగింది కృష్ణా ! " వుండబట్టలేకపోయాడు బలరాముడు.

"అన్నయ్యా ! యాదవకుల సంకులం జరుగబోతున్నది. ఈ ద్వారకా నగరం సముద్రంపాలు కాబోతున్నది. మనిద్దరి జన్మకార్యం పరిసమాప్తం కానుంది. ఇంతకాలం పెంచుకొన్న బంధాలు అనుబంధాలు త్రెగిపోయే సమయం రాబోతున్నదన్నయ్యా ! యాదవకులమే పరిసమాప్తి కాబోయే సమయంవచ్చింది ! దుర్వాసముని శాపం గాంధారీ శాపం కలసి జ్వలించబోతున్నాయి. " కృష్ణుని గొంతు గాద్గదిత మయ్యింది.

కొంతసేపు బలరాముడు మౌనరాముడయ్యాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



కృష్ణుని విచారం గమనించి ఊరడింపుగా " కృష్ణా ! నీవు ప్రాజ్ఞుడవని అందరూ పొగుడుతుంటారు. భూత భవిష్య వర్తమాన కాలనియమాలను ఎరిగిన నీవే చింతపడటమేమిటి ? త్రిమూర్తులైనా కాలనియమాన్ని అనుసరించవలసిందేగదా ! ఏం జరుగనున్నదో జరుగనీ " అంటూ కృష్ణుని చేయి పట్టుకొని అంతఃపురంవైపుగా దారి తీశాడు.

కృష్ణుడు మరునాటి ఉదయం తన ఆప్తసారథియైన దారుకుని పిలచి

"దారుకా! రాబోయే పాడ్యమినాటికి ద్వారకకు రావలసిందిగా అర్జునునికి నామాటగా తెలియపరచి నీవు వెంటనే మరలిరావాలి. " అని చెప్పి దారుకుని హస్తినాపురానికి పంపించాడు.

సముద్ర తీరానవున్న రైవతాద్రిలో జరిగే పున్నమి జాతరకు అందరూ రావాలన్న చాటింపు వినగానే కృష్ణుడంటే గిట్టని కృతవర్మ మొదలైన వారందరూ కృష్ణుడేదో గూడుపుఠాణి చేయనున్నాడని సందేహపడ్డారు. ఎవరికీ తెలియకుండా జాతర జరుగబోతున్న ప్రాంతానికి దగ్గరగా బండ్ల కొలది ఆయుధాలను తెచ్చి దాచివుంచారు. సాంబుడికి పుట్టిన ముసలాన్ని పుడిపుడిగా చేసి సముద్రంలో కలిపారుగదా! ఆ కలిపిన పొడి తుంగ మొక్కలుగా మొలిచింది. ఈ తుంగమొక్కలే యాదవుల పాలిటి ఆయుధాలుగా మారనున్నాయని ఎవరికీ తెలియదు. మృత్యుదేవత యాదవ కులనాశనంకోసం ఎదురుచూస్తూవుంది.

ఆనాడు శుద్ధ చతుర్దశి.

దారుకుడు హస్తినకు వెళ్ళి కృష్ణ సందేశాన్ని అర్జునునకు చెప్పి వచ్చేశాడు.

ఆనాటి రాత్రి శ్రీకృష్ణుని సుదర్శనచక్రం, ఇంద్రరథం, కౌమోదకం, ఆకాశంలోకి ఎగిరిపోయి అనంతంలో కలసిపోయాయి. ఖాండవదహన సమయంలో అగ్నిదేవుడు కృష్ణునికి బహూకరించిన ఆయుధాలతో పాటుగా బలరాముని దివ్యఆయుధాలుకూడా అనంతంలో కలసిపోయాయి.

తెల్లవారింది. పున్నమిదినం వచ్చింది.

యదు – వృష్ణి – భోజ – అంధకవీరులందరూ రైవతాద్రికి బయలు దేరారు. ద్వారకా నగరంలో స్త్రీలు వృద్ధులు మాత్రమే మిగిలివున్నారు. అంతఃపురంలో కృష్ణుని తండ్రి వసుదేవుడు మాత్రమే వున్నాడు. మగవాడన్న



ఒక్కడూ ద్వారకలో లేడు. కృష్ణ బలరాములు బభ్రుక దారుకులతో కలసి రథమెక్కారు. వందలు వేలాది ఎద్దులబండ్లతో ప్రయాణంసాగింది. అందరూ సాయంత్రానికి రైవతాద్రి చేరారు.

సూర్యాస్తమయం కావటంతో గుడారాలు వేశారు.

అందరూ వస్తూనే తమతోపాటుగా కుండల్లో కల్లు తెచ్చుకొన్నారు. మాంసాహారాలు తెచ్చుకొన్నారు. జాతర నడుస్తుండగా అందరూ కల్లు త్రాగుతూ మాంసాలు తిన్నారు. పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. త్రాగిన మైకంలో పిచ్చికూతలు కూస్తున్నారు. మతితప్పి బూతులు తిట్టుకొంటున్నారు.

బలరామ కృష్ణులు బభ్రువ దారుకులు తప్ప అందరూ మత్తులో వున్నారు.

అపుడు

సాత్యకి కృతవర్మను నిందిస్తూ " ఏరా కృతవర్మా ! ఏం మగతనంరా నీది! నిద్రబోతున్న పాండవుల బిడ్డల్నీ దృష్టద్యుమ్నుడినీ దొంగచాటుగా చంపారు. అరె థూ! ఆడముండకూడా నీలాంటి పనిచేయదుకదరా కృతవర్మా !" అన్నాడు.

కృతవర్మ కోపంతో "పోరాచేకగానివెధవా ! రెండూచేతులూ త్రెగిపోయి అసహాయకుడుగా వున్న సోమదత్తుడి తలనరికిన వీరాధివీరుడవు నీవు ! నీ గొప్పతనం తెలియనివాళ్ళకు చెప్పుకో ! నాముందు మాట్లాడితే నీ ప్రాణం తీస్తాను ఏమను కొంటున్నావో ! వదరుబోతు వెధవా ! " అన్నాడు కృతవర్మ.

ఇద్దరికీ మాటకు మాట పెరిగింది.

కృతవర్మ మళ్ళీ " ఒరేయ్ సాత్యకీ ! కృష్ణునికి దాసుడివిరా నువ్వు ! ఆ కృష్ణుడు ఏమంత గొప్పవాడు ! సత్రాజిత్తు తమ్ముడ్ని చంపి శమంతక మణిని కాజేసిన దొంగ ! ఆ దొంగకు ఈ దొంగ ఒక తోడంట ! కురుక్షేత్ర యుద్ధంలో కురువీరులనందరినీ  దొంగదెబ్బ తీశారురా మీరు ! థూ ! మీదీ ఒక బ్రతుకటరా!"

కృతవర్మ కృష్ణుని నిందించటంతో పెట్రేగిపోయాడు సాత్యకి.

"ఒరేయ్ కృతవర్మా ! అపుడు చేతులు త్రెగిన సోమదత్తుడిని చంపాను! ఇపుడు రెండు చేతులూవున్న నిన్ను చంపుతున్నాను ! కాచుకోరా కృతవర్మా!" అంటూ కత్తితీసుకొని ఒక్కదెబ్బతో కృతవర్మ తలను తాటికాయిలా నరికేశాడు సాత్యకి.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



ఇక మొదలైంది కలహం.

భోజ అంధకులు ఒకపక్షంగా, యాదవ వృష్ణి వీరులు మరొక పక్షంగా విడిపోయి కుమ్ములాటకు సిద్ధమయ్యారు. ఎవరూ ఎవరిమాటా వినే స్థితిలో లేరు. ముసలాన్ని పుడిచేసి కలిపినపొడి తుంగలరూపంలో అక్కడే మొలచి వుంది. ఒక్కొక్క తుంగమొక్క ఒకొక్క కరవాలంలాగా మారిపోయింది. ఆ తుంగమొక్కలతోనే కొట్టుకొని యాదవులందరూ మరణించారు.

దారుకుడు బభ్రువు మాత్రం మిగిలారు.

యాదవుల దేహాలు కుప్పలు కుప్పలుగా పడిపోయాయి.

కాస్తసమయంలోనే ఇంతా జరిగిపోయింది.

యదుకులోద్ధారకుడు కృష్ణుడు చూస్తుండగానే జరిగింది అంతా !
అంతటి మాటకారికూడా మౌనమూర్తిగా మారి విధికి తలవంచాడు.
ఔరా ! కాలం ఎంత శక్తివంతమైనది !
విధి ఎంతటి నిర్దయగలది !

అందుకేనేమో ! నారాయణ స్వరూపుడైన వాసుదేవుడు కూడా మిన్నకుండిపోయాడు. కాలం ఎవరికైనా ఒక్కటే. మహాత్ముడైనా మతిలేనివాడైనా కాలానికి సమానమే. అందుకే సర్వసమర్థుడైవుండికూడా కృష్ణుడు తలవంచవలసివచ్చింది.

గ్రహణపీడిత సూర్యుడయ్యాడు కృష్ణుడు.

యాదవ నాశనాన్ని కళ్ళారా చూచిన బలరాముడు కృష్ణుని విడచి లేచివెళ్ళి సముద్రపు ఒడ్డున పద్మాసనం వేసుకొని కూర్చుండిపోయాడు. బలరాముని దేహనుండి పదహారు తలల ఆదిశేషుడు సముద్రంలోనికి వెళ్ళగా విగతజీవుడయ్యాడు బలరాముడు.

బభ్రువు ద్వారకకు వెళ్ళటానికి ఉద్యుక్తుడై కొంతదూరం వెళ్ళాడో లేదో అక్కడ కిరాతులు వేటకోసం వేసివుంచిన వలలో చిక్కుకొని ప్రాణాలు వదిలాడు. ఈ సమస్త ఘోరంచూచిన దారుకుని మనస్సు కకావికలమైపోయింది. " కృష్ణా ! నేను మాత్రమే మిగిలివున్నాను. అడవులకువెళ్ళి తపస్సు చేసుకొంటూ శేషజీవితాన్ని ముగించుకొంటాను." అంటూ కృష్ణుని పాదాలకు నమస్కరించాడు.

ఏమీ మాట్లాడలేదు కృష్ణుడు.



చైతన్యరహితుడయ్యాడు అతను !

కన్నీరు వత్తుకొంటూ వలవల ఏడ్చుకొంటూవెళ్ళిపోయాడు దారకుడు.

యాదవకులం శాపఫలాన్ని అనుభవించింది.

మెల్లగా లేచాడు కృష్ణుడు.

నిర్వికార నిరామయుడై వెళ్ళి ఒక చిన్నరావిచెట్టుక్రింద విశ్రమించాడు. సుగంధ తీగలతో ఆ చెట్టు చిన్నపాటి గుడారంలావుంది. కృష్ణుడు ఆలోచిస్తూ వున్నాడు. నవరసభరితమైన కృష్ణహృదయం ఇపుడు శూన్య మయంగా వుంది. అంతలో 'జర' అనే బోయవాడు వేటకోసం వెదుకుతూ వెళుతున్నాడు. చెట్టుగుబురులో ఏదో మృగంవున్నట్లు భ్రాంతి పడ్డాడు. కృష్ణమృగం (జింక) వుండి వుంటుందని నిశ్చయించుకొని గుబురుకి దూరంగా నిలబడి వాడిబాణాన్ని సూటిగా విడిచాడు. "అమ్మా" అనే శబ్దం వినిపించే సరికి భయపడుతూ పరిగెత్తుకొంటూవచ్చి కృష్ణుని చూచాడు.

కిరాతుడు వదలిన బాణం కృష్ణుని కాలిలోనికి దిగిపోయింది.

"స్వామీ ! ఏదోజింకపిల్లవుందనుకొని బాణం వేశానయ్యా ! అన్యాయం జరిగిపోయింది. నిజంగా ఈ చెట్టుగుబురులో మనిషివుంటాడని అనుకోలేదుదొరా ! " అంటూ బావురుమని ఏడుస్తూ దిక్కులు చూస్తున్నాడు.

కృష్ణుడు వానికి భయపడవద్దని ధైర్యం చెబుతూ –

"బోయా ! గతజన్మలో నేను నిన్ను చెట్టుచాటునుండి వధించాను. ఈ జన్మలో చెట్టుచాటునవున్న నన్ను వధించావు. నీకేమీ భయంలేదు ! ద్వారకానగరం వెళ్ళి ఈ విషయం తెలియపరచు ! " అని చెప్పి ఆ బోయను ద్వారకకు పంపించాడు. శ్రీకృష్ణుని ప్రాణాలు అనంతంలో కలసిపోయాయి.

భారత కథాపురుషుడు వెళ్ళిపోయాడు.

చిరునవ్వుల చిన్మయమూర్తి చిరనిద్రపోయాడు.

పదహారువేల ఎనిమిదిమంది భార్యల ముద్దులమోహనాంగుడు వెళ్ళిపోయాడు.

పవిత్రమూర్తుల మరణాన్ని వర్ణించి చెప్పకూడదు కదా !

హస్తినాపురంనుండి అర్జునుడు ద్వారకా నగరానికి వచ్చాడు. జనసంచారమే లేని ద్వారకను చూచి కలవరపడిపోయాడు. పరుగునవెళ్ళి వసుదేవుని కలుసుకొన్నాడు. అల్లుడిని చూడగానే వసుదేవుడు " వచ్చావా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



అర్జునా ! వచ్చావా ! అంతా అయిపోయిన తరువాత వచ్చావా ! ప్రాణాలు పోయిన దేహాలకు సంస్కారం చేయటానికి వచ్చావా !" అంటూ గొల్లు మన్నాడు.

తడారిపోయిన గొంతుతో "ఏం జరిగింది మామా !" అడిగాడు అర్జునుడు.

"బలరామ కృష్ణులు వెళ్ళిపోయారయ్యా ! నేను నీకోసమే ఎదురు చూస్తున్నాను. కృష్ణుడు రైవతాద్రికి వెళుతూ నీవు వస్తావనీ, నీకొక మాటచెప్ప మని చెప్పాడు. అర్జునా! ద్వారకా నగరం సముద్రంలో మునిగిపోతుందట! సమస్త స్త్రీ బాల వృద్ధులనుహస్తినాపురికి జేర్చమని చెప్పాడు. ఇది చెప్పటానికే నేనింకా ప్రాణాలతోవున్నాను."

" ద్వారకా నగరం సముద్రంలో కలసిపోతుందా ! "

"అవును అర్జునా ! ఇంకా సముద్రం పాలుకావటానికి వారం రోజులు మాత్రమే వ్యవధివుందని కృష్ణుడు నాతో చెప్పివెళ్ళాడు." అర్జునుడు ప్రాన్పడి పోయాడు. తనమిత్రుడు తనగురువు తనబంధువు తనరక్షకుడు తనజీవన సారథి అయిన శ్రీకృష్ణుడు మరణించాడన్న వార్తవినగానే అచేతనుడై పోయాడు. నిలుచున్నవాడు నిలుచున్నట్లుగానే క్రిందకు కూలిపోయి నేలను కరచుకొని వెక్కివెక్కి ఏడ్చాడు. ఏడ్చి ఏడ్చి మూర్ఛపోయాడు. అర్జునుడు ఆ రాత్రిఅంతా మూర్ఛలోనేవుండిపోయాడు.

తెల్లవారింది.

స్పృహవచ్చి చూచేసరికి వసుదేవుడు ప్రాయోపవేశంచేసి మరణించి వున్నాడు. కృష్ణుని ఆదేశాన్ని గుర్తుతెచ్చుకొని గబాలున లేచాడు. వసుదేవుని భార్యలైన దేవకీ రోహిణీ భద్ర మదిరా ఈ నలుగురి సహాయంతో కృష్ణుని తండ్రిగారైన వసుదేవునికి అంత్యక్రియలు చేశాడు.

కృష్ణబలరాముల మృతదేహాలను వెదకి వెదకి తానొక్కడే ద్వారకకు తీసుకొనివచ్చాడు. అర్జునునికి సహాయపడటానికి ఒక్కమగవాడు కూడా ద్వారకలో మిగలలేదు. అందరూ యాదవ సంకులసమరంలోనే కన్ను మూశారు.

మంచిగంధపు కట్టెలు తెచ్చి ఆవునేతితో తడిపి చితిపేర్చాడు. కన్నీరు కార్చుతూనే కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాడు అర్జునుడు. కృష్ణ బలరాముల భార్యలందరూ వచ్చారు. అంతిమ నమస్కారాలు చేశారు.



వెక్కిళ్ళతో ఏడుస్తూనే కృష్ణబలరాముల చితికి నిప్పు అంటించాడు. రుక్మిణి సత్యభామలు చితిలోకి దూకి ఆత్మార్పణం చేసుకొన్నారు. నాటికి ద్వారకానగరం సముద్రంపాలుకావటానికింకా ఒక్కరోజు వ్యవధివుంది.

స్త్రీలను పసివారిని బండ్లపై ఎక్కించాడు. హస్తినాపురానికి బయలుదేరి ద్వారకను దాటి సముద్రతీరాన అందరికీ భోజన సదుపాయాలు సమకూరు స్తుండగా సముద్రంనుండి పెద్దపెద్ద అలలు పైకిలేచాయి. సముద్రగర్భం నుండి పెద్ద పెద్ద శబ్దాలువచ్చాయి. ఆశ్చర్యంతో అందరూ చూస్తుండగానే ద్వారకా నగరం సముద్రంలో మునిగిపోయింది.

అదిచూచిన యాదవ స్త్రీలందరూ హాహాకారాలు చేశారు.

మునిగిపోతున్న ద్వారకకు చేతులెత్తి నమస్కరించాడు అర్జునుడు.

నారాయణావతారుడు నడయాడిన నగరం కృష్ణునితోపాటుగానే అదృశ్యమై పోయింది. పదహారువేల మంది ప్రియురాళ్ళతో, రుక్మిణి, మిత్రవింద, జాంబవతి, సులక్షణ, సత్యభామాది అష్టభార్యలతో రాచకేళి ఆడిన ద్వారకాపట్టణం కాలగర్భంలో కలసిపోయింది.

యాదవ స్త్రీ జనంతో ముందుకు కదిలాడు అర్జునుడు. పంచవటానికి వచ్చారు. అందరూ భోజనాలు ముగించి విశ్రాంతి తీసుకొనే సమయంలో అకస్మాత్తుగా ఒక దొంగలగుంపు వచ్చి యాదవ స్త్రీలపై దాడి చేశారు. వెంటనే అర్జునుడు గాండీవధనస్సును తీసుకొని దివ్యాస్త్రాలను గుర్తుచేసు కొన్నాడు. విచిత్రం ! ఒక్క అస్త్రంకూడా గుర్తుకురాలేదు. ఎంత ప్రయత్నిం చినా అస్త్రాలు గుర్తుకు రాకపోయేసరికి చేతనున్న ధనస్సుతోనే దొంగలతో యుద్ధానికి దిగాడు. దొరికిన దొంగను దొరికినట్లుగాబాదాడు. కృష్ణుని భార్యలందరినీ అర్జునుడు రక్షిస్తూవుంటే మిగిలివున్న యాదవ స్త్రీలందరనీ దొంగలు ఎంతో చిత్రహింసలకు గురిచేశారు. ఆభరణాలనులా క్కొన్నారు. చీరలూడదీశారు. యాదవ స్త్రీపరిజనం గోలుగోలుమని గోల చేస్తుంటే అర్జునుడు ప్రేక్షకుడైపోయాడు. దేవేంద్రాదులనైనా వణికించగల అర్జునుని శక్తి ఎందుకూ పనికిరాకుండా పోయింది.

కృష్ణమరణంతోనే అర్జునుడు శక్తిహీనుడయ్యాడు. తన అసహాయతకు ఎంతగానో కుమిలి పోయాడు అర్జునుడు. అపుడక్కడ జరిగిన దారుణాన్ని కళ్ళారా చూచిన కృష్ణుని భార్యలు అర్జునుడు ఎంతవేడుకొన్నా వినకుండా

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



" కృష్ణుడు లేని జీవితం మాకొద్దు." అంటూ చితులు పేర్చుకొని మంటలలో దూకి ప్రాణపరిత్యాగం చేశారు.

మిగిలిన కొద్దిమందినీ తీసుకొని హస్తినకు వచ్చాడు అర్జునుడు.

అంతఃపురానికి అర్జునుడు వస్తుండగానే ధర్మజ భీమ నకుల సహదేవులు చుట్టుముట్టారు. ధర్మరాజు దగ్గరగా వచ్చి దీనవదనంతోవున్న అర్జునునితో " అర్జునా ! ఏం జరిగింది నాయనా ! అలావున్నావేమిటి ? కృష్ణుడు కుశలమేకదా ! " అన్నాడు.

" అన్నయ్యా ! " అంటూ ధర్మజుని కౌగలించుకొని బావురమన్నాడు.

" ఏం జరిగింది అర్జునా ! కృష్ణుడు క్షేమమేకదా ! "

"అన్నయ్యా ! మనమిత్రుడూ, మనగురువూ,మనమార్గదర్శి, మనశ్రేయోభిలాషి, మనబంధువు, మన ఆత్మీయుడు , మన దేవుడు, మన ఆపద్బాంధవుడు, మనలను వదలి స్వర్గానికి వెళ్ళిపోయాడన్నయ్యా ! " అంటూ అక్కడే కూలబడిపోయాడు అర్జునుడు.

" అన్నయ్యా ! నా కృష్ణునితోనే నా సర్వశక్తులూ నావీరత్వం అన్నీ బూడిదైపోయాయి." కన్నీరు మున్నీరుగా విలపించాడు.

విద్యుద్ఘాతం తగిలినవానిలా అయ్యాడు ధర్మరాజు.

కృష్ణ నిర్యాణవార్త వింటూనే ద్రౌపదీ సుభద్రలు పరుగున వచ్చారు.

ధర్మరాజు స్పృహతప్పి పడిపోయాడు.

భీమ నకుల సహదేవులు ఒకరినొకరు కౌగలించుకొని దుఃఖించారు.

ఎవరు ఎవరినీ ఓదార్చే స్థితిలో లేరు.

అందరూ ఏడుస్తుంటే ఎవరు ఓదార్చాలి ! ఎవరి కన్నీటిని వారే తుడుచుకోవాలి.



# మహా ప్రస్థాన పర్వం

కృష్ణ నిర్యాణం తరువాత పాండవులు మెత్తబడిపోయారు.
పూర్వపు రాజసమూ దర్పమూ ఎవరిలోనూ లేవు.
ఎవరూ రాజకార్యాలు నిర్వర్తించటంలేదు.
అందరూ నిద్రాహారాలను మరచిపోయారు.

నిముషనిముషానికీ అందరకూ వాసుదేవుడే గుర్తుకువస్తున్నాడు.

ఒకనాడు అర్జునుడు ధర్మరాజుదగ్గరకువచ్చి "అన్నయ్యా ! నా మనస్సు దేనిమీదా లగ్నంకావటంలేదు. నా దివ్యాస్త్రాలన్నీ నానుండి దూరమైపోయాయి. నిముషనిముషానికీ నాకు కృష్ణుడే గుర్తుకు వస్తున్నాడు. మేల్కొనివున్నా నిద్రపోయినా కృష్ణుడే నాకు కనిపిస్తున్నాడు. అన్నయ్యా ! దేహాలు వేరుగా బ్రతికామే కాని మాయిద్దరి ప్రాణం ఒక్కటే చిన్ననాటినుండి ఒకే మాటగా ఒకేబాటగా జీవించాం. ఎన్నో ఆపదలనుండి నన్ను కాపాడి రక్షించి పాండవ పక్షపాతిగా అపకీర్తిని భరించిన నా ప్రాణసముడు నా మిత్రుడు లేని ఈజీవితం సారరహితంగావుంది. నీవు నాకు అనుజ్ఞ ఇస్తే ప్రాయో పవేశంచేసి నా గురువుదగ్గరకు వెళ్ళిపోతాను. నాకు అనుజ్ఞ ఇవ్వు అన్నయ్యా! నా బావ నాకోసం స్వర్గంలో ఎదురుచూస్తుంటాడు. నేవెళ్ళి కలుసుకోవాలి. అన్నయ్యా నీకు తెలుసుకదా ఈ ప్రపంచంలో నాకు ఒక గొప్పవస్తువు ఏదైనా వున్నదంటే అది నా కృష్ణుడే ! " అంటూ అర్జునుడు గుండెలు పట్టుకొని వెక్కి వెక్కి ఏడుస్తుంటే ఏమని సముదాయించాలో తెలియరాలేదు ధర్మరాజుకి.

ఉబికివస్తున్న కన్నీటిని కళ్ళలోనే త్రొక్కిపెడుతూ

"అర్జునా ! సమవయస్కులు కాబట్టి మీరిద్దరూ మిత్రులయ్యారు. నీకు కృష్ణుడు మిత్రుడే ! కానీ నాకు దైవసమానుడు ! కురుక్షేత్ర విజయం నీవలనగానీ భీమసేనునివలనగానీ మనకు లభించలేదునాయనా ! కృష్ణుని కారణంగానే మనల్ని విజయలక్ష్మి వరించింది. ఇపుడు నీముందున్న ఈ ధర్మరాజు శరీరమాత్రంగానే వున్నాడు. నాప్రాణాలు కృష్ణ మరణవార్తను విన్న నిముషమే వెళ్ళిపోయాయి. నేనిపుడు నడిచే శవంలా వున్నానయ్యా అర్జునా ! " అంటూ కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు ధర్మరాజు.

అర్జునుడు మౌనంగా తన ఏకాంతమందిరానికి వెళ్ళాడు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరునాటి ఉదయం మంత్రి సామంత దండనాయక పురోహిత ప్రజాప్రతినిధులను అందరినీ అత్యవసరంగా నిండుసభకు పిలిపించాడు ధర్మరాజు. సభకు విచ్చేసిన అందరికీ చేయెత్తి నమస్కరించాడు.

“సమస్త భారత సామంత ప్రతినిధులారా ! మంత్రి పురోహిత దండ నాయకులారా ! క్షత్రియుడిగా జన్మించినవాడు యుద్ధంలో మరణించాలి. లేదా వానప్రస్థంలో మరణించాలి. మావంశంవారందరూ వానప్రస్థానికి వెళ్ళారు. వారి మార్గంలో నేనూ నాతమ్ములూ వానప్రస్థ జీవితానికి బద్ధుల మౌతున్నాం. ఇకనుండి ఈ రాజ్యానికి ప్రభువు మా అభిమన్యు కుమారుడైన పరీక్షిత్తు ! నా మనుమని ఈ రాజ్యానికి వారసునిగాచేసి మేము వానప్రస్థ మహాప్రస్థానం చేయాలనుకొంటున్నాం. మీ అందరికీ అంగీకారమేకదా! అవుననీ, కాదనీ చెప్పకుండా అందరూ మౌనం వహించారు.

“మాన్యులారా! ముప్పది ఆరు సంవత్సరాలు మీఅందరి సహకారంతో ఈ సువిశాల భరతసామ్రాజ్యాన్ని పరిపాలించాను. ఈ రాజ్య సుఖాలమీదా రాజ్యాధికారంమీదా నాకు మనసులేదు. మీరందరూ మౌనంగావున్నారు కాబట్టి అర్ధఅంగీకారంగా భావించి శుభముహూర్తాన పరీక్షిత్తును శాస్త్రవిధి యుక్తంగా మహారాజును చేయదలచాను.” అంతవరకే చెప్పి సభను ముగించాడు ధర్మరాజు.

కృష్ణుని మనుమడైన వజ్రుడ్ని ఇంద్రప్రస్థానికి రాజుగా చేసి శ్రీకృష్ణుని ఋణాన్ని తీర్చుకొన్నాడు. వజ్రుడు కృష్ణుని కొడుకైన అనిరుద్ధుని పుత్రుడు. యాదవ నాశనం జరిగినపుడు వజ్రుడు సుభద్రాదేవివద్ద హస్తినాపురంలో వుండటంవలన ప్రాణాలతో మిగిలిపోయాడు. యాదవ కులానికి తీపిగుర్తుగా మిగిలిన ఒకేఒక్కడు.

పరీక్షిత్తును హస్తినాపురానికి రాజుగా అభిషేకించి కృపాచార్యుని మంత్రిగా నియమించి – ధృతరాష్ట్రునికి వైశ్య స్త్రీవల్ల కలిగిన యుయుత్సునికి రాజ్య ఆర్థిక వ్యవస్థను అప్పగించి – లౌకిక వ్యవహారాలన్నిటినీ ముగించాడు ధర్మరాజు.

పరీక్షిత్తును దగ్గరకూర్చుండబెట్టుకొని ధర్మశాస్త్రాలనూ , పౌరవిధు లనూ, రాజ ధర్మాలనూ , రాజ్య రక్షణావిధిని అన్నిటినీ తెలియచెప్పాడు.

మరుసటిరోజు ధర్మరాజు అతఃపుర సమావేశం చేశాడు.

ద్రౌపదీ సుభద్ర ఉత్తర చిత్రాంగద ఉలూచి మొదలైన అంతఃపుర స్త్రీలను సమావేశపరచి “ పుణ్యాంగనలారా ! మీరందరూ మాతో కలసి



వానప్రస్థానికి రావటానికి ఇష్టపడుతున్నారని విన్నాను. వానప్రస్థం అంటే రాగద్వేషాలనూ మమతానుబంధాలనూ ఆశలనూ కోరికలనూ మరచి జీవితాన్ని పరమేశ్వర్పాణం చేయాలి. ఇది మీకు సాధ్యం కాదని భావిస్తున్నాను.

తల్లీ సుభద్రా! నీవు మావెంట వస్తే పరీక్షిత్తు రక్షణా బాధ్యతలు ఎవరు చూస్తారు. కృష్ణుని మనుమడైన వజ్రుడూ నీ మనుమడు పరీక్షిత్తు ఇద్దరూ నీకు రెండు కళ్ళు . మా కోడలు ఉత్తరాదేవి నీకు తోడుగావుంటుంది.

చిత్రాంగదా దేవి ! నీవు మణిపురానికి వెళ్ళి నీ కొడుకు బభ్రువాహనుని రక్షణలో జీవితం సాగించు. శివభక్తురాలివైన నిన్ను శంకరుడు రక్షించుగాక !

అమ్మా ఉలూచీ ! మా శ్రేయిభిలాషివి నీవు ! అర్జునుని వసువుల పగనుండి రక్షించి మరణించిన నా తమ్ముని పునర్జీవితునిగా చేసిన పుణ్యాత్మురాలివి ! నీ ఋణం పాండవులకు తీర్చుకోలేనిది ! నీవు నీనాగలోకానికి వెళ్ళి నీ కొడుకు ఇరావంతుడితోవుండు.

ద్రౌపదీ ! ఇక నీ విషయం ఏమిటి ? ”

ద్రౌపదిని ప్రశ్నించగానే వలవలా ఏడుస్తూ ధర్మజునికి చేతులెత్తి నమస్కరించి

“ఆర్యా ! మిమ్ములనుచేపట్టిన నాటినుండినేటివరకూ మీ నీడలోనే బ్రతికినదాన్ని! ఇన్ని సంవత్సరాల నాసంసారజీవితంలో పుట్టింటికి పంపించమని ఒక్కసారికూడా అడగనిదాన్ని! నాభర్తలు వేరు, నేను వేరు అని ఎన్నడూ అనుకోలేదు! మీతో కలసి అరణ్య అజ్ఞాతవాసాలు చేశాను. చివరకు దాసీతనంకూడాచేశాను. మమతలనేకాదు మరణాన్నికూడా మీతోనే పంచుకోవాలని ఎప్పుడూ దేవుడ్ని ప్రార్థిస్తుంటాను. మీకూ మీ సోదరులకూ ఎందరు భార్యలున్నా నా స్థానం తరువాతనే వారందరి స్థానం అనుకొంటూ బ్రతికినదాన్ని. నిప్పులో పుట్టి నిప్పులలో నడచినదాన్ని. కన్నబిడ్డలూ కన్నతండ్రీ, తోడబుట్టినవారు ఎవరూ లేని అనాథను. నేనెక్కడికి వెళ్ళగలను? ఆర్యా ! దేహం శిథిలావస్థకు చేరింది. నన్నువదలి మీరందరూ వానప్రస్థం వెళ్ళాలనుకొంటే నాకు చితిఅంటించి వెళ్ళండి ! ” అంటూ భోరున ఏడ్చింది ద్రౌపది. మౌనం వహించాడు ధర్మజుడు.

మరునాడు హస్తినాపుర రాజమందిరం ప్రజలతో నిండిపోయింది. పాండవులు అడవులకు వెళుతున్నారని తెలిసి ప్రజలందరూ చూడవచ్చారు.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పాండవులు రాజోచిత ఆభరణాలనూ దుస్తులనూ వదలి నారచీరలు కట్టుకొన్నారు. పాదరక్షలుకూడా విడచి అంతఃపురంవదలి రాజవీధికి వచ్చారు. సామాన్య మనుషులవలే నారచీరలు ధరించివున్న పాండవులను చూచి పౌరులందరూ కన్నీరు కారుస్తూనే నమస్కరించి నిలుచున్నారు.

ధౌమ్యపురోహితుడు పరీక్షిత్తు సుభద్ర కృపాచార్యుడు యుయుత్సుడు వజ్రుడు మొదలైన వారందరూ అంతఃపురంనుండి ఊరిపొలిమేరదాకా సాగివచ్చారు. “ ఇక మీరు మరలివెళ్ళండి ! ” ఆజ్ఞాపించాడు ధర్మరాజు.

సజల నయనాలతో అందరూ చేతులెత్తి నమస్కరిస్తుండగా ముందుకు నడిచారు.

అపుడు పాండవులను అనుసరిస్తూ ఒక శునకంకూడా వెళ్ళింది.

ముందుగా ధర్మజుడు నడుస్తున్నాడు. ధర్మజుని వెనుకగా భీమసేనుడు. భీముని వెనుకగా అర్జునుడు. తరువాత నకులుడు. వెనుకగా సహదేవుడు. అందరి వెనుకగా ద్రౌపదీ దేవి. ద్రౌపదికి వెనుకగా శునకం. ఇలా సాగింది ప్రయాణం.

MOHANPUBLICATIONS.COM

పాండవులు పూర్వ సముద్రతీరం చేరారు.

అక్కడ పాండవులకు అగ్ని దేవుడు దర్శనమిచ్చాడు.

అగ్నిదేవుడు “అర్జునా ! ఖాండవ దహనం సమయంలో దైవకార్య నిమిత్తమై గాండీవ ధనస్సును నీకు ప్రసాదించాను. నీకిపుడు దాని అవసరం లేదు. అక్షయమైన అమ్ములపొదితోపాటుగా గాండీవ ధనస్సును ఆ సముద్రంలో వదలిరా !” అంటూ అర్జునుని ఆజ్ఞాపించాడు.

అర్జునుడు గాండీవానికీ అమ్ములపొలకూ నమస్కరించి సముద్రగర్భం లోనికి విసరివేశాడు. అగ్నిదేవుడు పాండవులను ఆశీర్వదించి అదృశ్య మయ్యాడు.

పాండవులు రోజులు వారాలు నెలలు ప్రయాణంసాగిస్తూనే వున్నారు.

శునకం వదలకుండా వారిని అనుసరిస్తూనేవుంది.

పుణ్యనదులలో స్నానాలుచేస్తూ, పవిత్ర స్థలాలను సందర్శించు కొంటూఎండనూ చలినీ లెక్కించకుండా మరణాన్ని అన్వేషిస్తూ ముందుకు వెళుతున్నారు. శరీరాలు శుష్కించిపోయాయి. ఎవరూ గుర్తుబట్టలేనంతగా వున్నారు.



అప్పటికి ధర్మరాజు వయస్సు నూట ఎనిమిది సంవత్సరాలు.
ధర్మజునికన్నా భీముడు సంవత్సరం చిన్నవాడు.
భీమునికన్నా ఏడునెలలు చిన్నవాడు అర్జునుడు.
అర్జునునికన్నా నకుల సహదేవులు ఆరునెలలు చిన్నవారు.
కృష్ణుడు మరణించే సమయానికి నూట ఐదు సంవత్సరాల వయస్సు.
నవయవ్వనవతిగా అగ్నినుండి పుట్టిన ద్రౌపది వయస్సు చెప్పరానిది.

## పాండవుల నిర్యాణం

హిమవత్పర్వత ప్రాంతంలో నడుస్తున్నారు పాండవులు.
వెళుతుండగానే ద్రౌపది క్రిందపడి ప్రాణాలు వదిలింది.
వెంట నడుస్తున్న కుక్క భౌ మంటూ అరిచింది.

వెనుదిరిగి చూచాడు భీమసేనుడు. “అన్నయ్యా ! ద్రౌపది పడిపోయింది ! ప్రాణాలు విడిచింది అన్నయ్యా ! ” అంటూ అరిచాడు.

ధర్మరాజు వెనుదిరిగి చూడలేదు. ముందుకి వెళుతూనే అన్నాడు. “నాయనా ! మహా ప్రస్థానానికి సిద్ధమై మరణాన్ని వెదుకుతూ వెళుతున్నాం. మనకిపుడు ఏ విధమైన మమకార బంధాలు వుండరాదు. ”

“ధర్మజా ! ఈ అగ్నిపుత్రి మనకంటే ముందుగానే మరణించిం దేమిటి?”

“భీమసేనా ! ఆర్య స్త్రీలు పుణ్యవతులుగా పసుపుకుంకుమలతోనే పుణ్యలోకాలకు వెళ్ళాలనుకొంటారు గదా ! మంచిదే జరిగింది. వెనుదిరిగి చూడకుండా నడువు !”

కొంతదూరం వెళ్ళేసరికి నకులుడు పడిపోయి ప్రాణాలు వదిలాడు.

“అన్నయ్యా! నకులుడు పడిపోయాడు ! మనకన్నా చిన్నవాడు ముందుగా పోయాడెందుకని ? ” అడిగాడు భీమసేనుడు.

“ జ్యోతిష్య ఖగోళ శాస్త్రాలలో తనను మించినవారు లేరని గర్వం వాడికి ! ”

తరువాత సహదేవుడు పడిపోయి ప్రాణాలు విడిచాడు.

“ సహదేవుడు పడిపోయాడన్నయ్యా ! ”

“ తన సౌందర్యంతో స్త్రీలందరూ వశులవుతారని భావించేవాడు వీడు ”

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



మరికొంతసేపటికి అర్జునుడు పడిపోయాడు.

" ధర్మజా ! అర్జునుడు పడిపోయాడు ! " అన్నాడు బీముడు.

" ఒక్కరోజులోనే యుద్ధాన్ని పూర్తి చేస్తానని చెప్పి మాటతప్పాడు. "

తరువాత భీమసేనుడు పడిపోతూ " అన్నయ్యా ! నా నేరమేమిటి?" అడిగాడు. "నీవు అతిభోజన ప్రియుడవు ! అదే నీ లోపం" చెప్పాడు ధర్మజుడు. భీమసేనుడు క్రిందపడి ప్రాణాలు త్యజించాడు.

ద్రౌపదితో పాటుగా నలుగురు తమ్ములు నేలరాలినా ధర్మజుడు మాత్రం వెనుదిరిగి చూడకుండానే ముందుకు సాగిపోతున్నాడు. ఆయనను శునకం మాత్రం అనుసరిస్తూ వెళుతున్నది. ఆవిధంగా కొంతదూరం వెళ్ళిన ధర్మరాజుముందు ఆకాశం నుండి ఒక దివ్యరథం వచ్చిదిగింది. ఆ దివ్యరథం నుండి దేవేంద్రుడు దిగాడు. ధర్మరాజు ఆ స్వర్గాధిపతికి సాష్టాంగ ప్రణామం చేశాడు.

MOHANPUBLICATIONS.COM

"యుధిష్ఠిరా ! స్వర్గలోకంనుండి నీకోసం రథంతెచ్చాను. శరీరంతోనే నిన్ను స్వర్గానికి తీసుకువెళ్ళదలచాను. వెళదాంపద ! " అన్నాడు దేవేంద్రుడు.

"స్వర్గాధిపతీ ! ద్రౌపదితో పాటుగా నా తమ్ములు నలుగురు మరణించారు. ముందుగా వారికి స్వర్గనివాసాన్ని కలిగించు." ప్రార్థించాడు ధర్మజుడు.

" కలిగించాను ! ఇక పద వెళదాం "

"అమరాధిపతీ ! నాదొక్క మనవి ! ఈ శునకం హస్తినాపురనుండి ఇక్కడి వరకూ నన్ను అంటిపెట్టుకొని వచ్చింది. ఈ శునకాన్ని కూడా నావెంట రావటానికి అనుమతించాలి. "

దేవేంద్రుడు నవ్వుతూ " యుధిష్ఠిరా ! ఎన్నో ధర్మాలు తెలిసిన వాడవు! ధర్మరాజు అన్న బిరుదుపొందివాడవు. స్వర్గలోక ప్రాప్తి మానవులకేగాని ఈ నీచప్రాణి శునకానికి వుండదు. దాని మానాన దాన్ని వదలివేసి దివ్యరథంఎక్కు " అన్నాడు.

"స్వర్గాధిపతీ ! స్వర్గలోక నియమాలు నాకు తెలియవు ! ఈ కుక్క నన్ను నమ్మి ఇంతకాలం నన్నే అనుసరించి వచ్చింది. నన్ను నమ్మినవారికి లేని స్వర్గం నాకెందుకు ? మీరు వెళ్ళిపోండి ! జీవిత చివరిక్షణంలో ధర్మమార్గం తప్పి నడువలేను ! మహాత్మా ! నన్ను క్షమించండి. " అంటూ ముందుకు సాగిపోబోయాడు ధర్మరాజు.



ధర్మజుని అనుసరించివచ్చిన శునకం ధర్మదేవునిగా దర్శనమిచ్చింది.

ధర్మదేవునికి పాదాలంటి ప్రణమిల్లాడు ధర్మజుడు.

"నాయానా ! యుధిష్ఠిరా ! ఒకసారి ద్వైతవనంలో యక్షుని రూపంలో నేనడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చి గెలిచావు. శునకరూపంలోవుండి నేనిపుడు పెట్టిన పరీక్షలోనూ నీవే నెగ్గావు ! నాకెంతో సంతోషాన్ని కలిగించావు. శరీరంతో స్వర్గానికి వెళ్ళటమనేది నీకు కలిగిన మహద్భాగ్యం ఎంతటి పుణ్యాత్ములైనా శరీరంతో స్వర్గం చేరలేరు. పూర్వం సత్యహరిశ్చంద్రుని తండ్రి త్రిశంకు మహారాజు శరీరంతో స్వర్గం చేరాలని ఎంతగానో ప్రయత్నించి సఫలంకాలేకపోయాడు. అప్రయత్నంగా నీకు లభించిన అదృష్టమిది. దేవేంద్రుడే స్వయంగా నీకోసం వచ్చాడు. వెళ్ళి రథం అధిష్టించు." ధర్మరాజు దేవరథం ఎక్కాడు.

## స్వర్గారోహణ పర్వం

ధర్మరాజు స్వర్గానికి రాగానే తన సోదరులకోసం వెదికాడు. భీష్మ కర్ణాభిమన్యుల కోసం అటూ ఇటూ చూచాడు. కుంతీ ద్రౌపదులకోసం కలయచూచాడు. ఎవరూ కనిపించకపోయేసరికి "స్వర్గాధిపతీ నా సోదరులు ఎక్కడ ?" అని అడిగాడు.

"ధర్మజా ! స్వర్గానికి వచ్చికూడా నీకు భూలోక బాంధవ్యం పోలేదు. భవ బంధ కారణమైన శరీరాన్ని నీవు వదిలేవరకూ నీకు సుఖదుఃఖాలు తప్పవు. " అంటూ దేవదూతలను తోడిచ్చి నీవారిని చూచిరమ్మని పంపించాడు దేవేంద్రుడు.

ధర్మరాజు పదిఅడుగుల దూరం వెళ్ళగానే దుర్యోధనుడు ఒక రత్న సింహాసనం మీద కూర్చొని అమరభామల సేవలందుకొంటూ కనిపించాడు. అది చూచి ధర్మరాజు ఆశ్చర్యపడుతూ ' దుర్యోధనుడు ఇక్కడున్నాడేమిటి? కులవధువును కులటను చేసి చీరలూడదీయంచ ప్రయత్నించిన వీనికి సురలోక ప్రాప్తి ఎలా కలిగింది. దుర్మదంతో దుర్బుద్ధితో బంధుమిత్ర పుత్ర పరివార సమేతంగా ప్రాణాలు బలిగొన్న తులువకు స్వర్గమా!' అధిక్షేపించాడు ధర్మరాజు.

"కురుక్షేత్రంలో మరణించినవారికి స్వర్గనివాసం కలుగుతుందిగదా" అన్నారు దేవదూతలు ముందుకు నడుస్తూ !

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



## నరకలోకం

ధర్మరాజు కొంతదూరం వెళ్ళేసరికి భరించలేని దుర్గంధం వచ్చింది. ముక్కు రంధ్రాలు పగిలిపోయేటంత చెడుకంపు కొట్టింది. ముక్కు నోరు మూసుకొని, చీము నెత్తురు, మలమూత్రాలు నిండిన ' వైతరణి ' నదిని చూచాడు.

"ధర్మజా ! అదిగో చీము నెత్తురులతో మలమాంసాలతో నిండి ప్రవహిస్తున్న ఆ నదిపేరు 'వైతరణి' అంటారు. పాపాత్ములందరూ ఈ నదిని ఈదవలసిందే ఇదిగో ! ఇటుచూడు ! దీనినే ' నరకలోకం' అంటారు. ఎంతటి గొప్పవాడైనా చేసిన తప్పులకు ఇక్కడ శిక్ష అనుభవించవలసిందే! సర్వప్రాణ సమవర్తియైన ధర్మదేవుడు శిక్షలను నిర్ణయిస్తాడు. అదిగో చూడు!" నరకలోకాన్ని పరిచయం చేశారు దేవభటులు.

" దేవభటులారా ! ఏమిటీ శిక్షలు ? " వివరణ అడిగాడు ధర్మజుడు.

"సలసల మరుగుతూవున్న వేడినూనెలోపడి కరకరలాడుతూ కేకలు పెడుతున్నవాడు వావివరుసలు మరచి స్త్రీసంగమం చేసినవాడు - అదిగో అక్కడ ఉక్కురంపాలతో ముక్కలుముక్కలుగా కోస్తున్నారుకదా వాడు అన్యాయ అక్రమాలు చేసి డబ్బుసంపాదించినవాడు - అటుప్రక్కగా ముళ్ళగదలతో రక్తం చిందిపడేటట్లు కొట్టబడుతున్న స్త్రీ వ్యభిచార వృత్తితో పరుల సంసారాలను నాశనం చేసిన ఆడది- అటువైపుగా ఇనుపముక్కులువున్న గ్రద్దలు వెంటాడి మాంసాన్ని పీక్కుతింటున్నాయి చూచావా ! వాడు అన్న దమ్ములనూ , అక్కచెల్లెళ్ళనూ, స్నేహితులనూ మోసం చేసినవాడు- ఆ మారు మూలన చర్మం లేచివచ్చేట్లు ఇనుపకొరడాలతో కొడుతుంటే రక్తం కారుతున్న దేహంతో గావు కేకలు పెడుతున్నవాడు తల్లి దండ్రులను గౌరవించక అనాదరంగా చూచినవాడు-ఆవంకగా చుర కత్తులతో నిలువుగా చీల్చబడు తున్నవాడు అబద్ధాలు చెబుతూ నమ్మక ద్రోహం చేసినవాడు - మరొకప్రక్కగా నిలుచుండబెట్టి నిలువెల్లా ఉక్కుమేకులతో దిగగొడుతున్నారే ; వాడు ఆడవారిని వేశ్యలుగా మార్చి తార్చినవాడు- ఆవైపుగా క్రిందపరుండపెట్టి నోటినుండి రక్తమాంసాలు వచ్చేట్లుగా ఏనుగులచేత త్రొక్కిస్తున్నారు చూడు! ఆమె భర్తను నమ్మించి పరపురుషులతో కామసుఖాలు తీర్చుకొన్న ఆడది-మరొక వైపుగా ముళ్ళపీటలమీద కూర్చుండబెట్టి ఇనుప సమ్మెటలతో తలమీద కొడుతుంటే గావుకేకలు పెడుతున్నవాడు



పరుల శ్రమను వడ్డీలరూపంలో వసూలు చేసినవాడు-ఇటుచూడు, నిప్పు కడ్డీలతో కాల్చుతూ మలమూత్రాలు తినిపిస్తున్నారే; వాడు పశుగ్రాసాలనూ ఆహార ధాన్యాలనూ త్రాగునీటిని పాడుచేసినవాడు - ఆవంక పరుండబెట్టి శరీరాన్ని చీల్చుతూ ఉప్పుకారాలు పెడుతున్నారే ; వాడు పరుల సంసారాలను పాడుచేసినవాడు - అటుప్రక్కగా మదించిన విషసర్పాలు బుసలుకొడుతూ కరుస్తుంటే దారితెలియక పరుగులుతీస్తున్నవాడు స్త్రీలపై అత్యాచార మాన భంగాలు చేసినవాడు - ఇంకొకవంక చూడు రెండు కాళ్ళనూ గుర్రా లకు కట్టి ముళ్ళపొలాలలో లాగిస్తుంటే దిక్కులు పగిలేలా గావుకేకలు పెడుతున్న వాడు బలహీనులను బాధించినవాడు - అటుదూరంగా ఇనుప మొసళ్ళు నిండిన చెరువులో మొసళ్ళు చీల్చి చీల్చి తింటున్నాయే వాడు దోపిడి దొంగ తనాలు చేసినవాడు - అక్కడ మొనదేరిన విషపుబాణాలతో శరీరమంతా చిల్లులుచేస్తుంటే దారితెలియక పరిగెడుతున్నవాడు హత్యలు చేసినవాడు-

అక్కడ శిక్షింపబడుతున్నవాడు కాముకుడు !

ఆప్రక్క శిక్షింపబడుతున్నవాడు అబద్ధాలు చెప్పినవాడు !

ఈవంక శిక్షింపబడుతున్నవాడు భార్యను బాధించినవాడు !

ఆచోట శిక్షింపబడుతున్నవాడు గురువులకు ద్రోహం చేసినవాడు !

అక్కడ ఘోరంగా శిక్షింపబడుతున్నవాడు దొంగగురువు ! వాని ప్రక్కన శిక్షింపబడుతున్నవాడు యజమానిని మోసం చేసినవాడు !

ధర్మరాజా ! పాపాత్ములకు దుర్మార్గులకు చేసిన నేరానుసారంగా ఒకొక్కసారి ఒకొక్క శిక్ష చొప్పున అన్ని శిక్షలూ అనుభవించవలసిందే ! స్త్రీపురుష భేదం లేకుండా దయాదాక్షిణ్య రహితంగా అన్ని శిక్షలూ అమలు చేస్తారు. అని చెప్పారు దేవదూతలు.

ఆ నరకలోకపు శిక్షలు చూడలేకపోయాడు ధర్మరాజు. ముందుకు నడువ బోతుండగా ఎక్కడినుండో ఆర్తధ్వనులు వినిపించాయి. "ధర్మజా! నీవిక్కడే కాసేపు నిలబడివుండు ! నీరాకతో మాకు ప్రశాంతంగా హాయిగా వుంది. " అన్నమాటలు వినిపించి అవి తనసోదరుల ఆర్తధ్వనులుగా గుర్తించాడు. అంటే తన సోదరులు ద్రౌపదితో సహా అందరూ నరకలోకంలో వున్నారని గ్రహింపురాగానే విలపించటం మొదలుపెట్టాడు.

అపుడు దేవేంద్రుడు యముడు అక్కడ ప్రత్యక్షమయ్యారు. వారిద్దరి రాకతో అక్కడి దుర్గంధమంతా పోయి పరిమళ సుగంధం వ్యాపించింది.

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....



పోతున్న ప్రాణం వచ్చినట్లుగా అనిపించింది ధర్మరాజుకి.

అపుడు యమధర్మరాజు " నాయనా ! ప్రతివారూ యమలోక శిక్షలనూ సురలోక సుఖాలనూ అనుభవించి తీరవలసిందే ! ముందుగా నరకలోకం వచ్చినవారు తరువాత స్వర్గంలో శాశ్వతంగావుంటారు. ముందుగా స్వర్గసుఖాలు అనుభవించినవారు శాశ్వత నరకలోకదు/ఖం అనుభవించి తీరవలసిందే ! పుణ్యాత్ములకు పునర్జన్మవుండదు. ఇక్కడే ముక్తిని పొందు తారు. పాపాత్ములు నరకలోక శిక్షలు అనుభవించిన తరువాత మరలా మానవలోకానికేవెళ్ళి కుక్క పశువు చీమ దోమ మొదలైన ముప్పైమూడు కోట్ల జీవరాసుల జన్మలు ఎత్తవలసిందే ! " అంటూ వివరించాడు.

దేవేంద్రుడు "ధర్మజా! కురుక్షేత్రయుద్ధంలో ' అశ్వత్థామ హతః కుంజరః 'అని అబద్ధంచెప్పి గురుమరణానికి కారకుడయ్యావు. ఆ కారణం గానే కొద్దిసేపైనా నీవు నరకంలోవుండవలసివచ్చింది. ధర్మరాజా! నీలోని ఈ భౌతిక వాసనలు దూరంకావాలి. అదిగో అక్కడ కనిపిస్తున్న పుణ్యనదిలో స్నానంచేసి రా ! వెళ్ళు . . " అని దేవేంద్రుడు ఆజ్ఞాపించగానే ధర్మరాజు వెళ్ళి నదిలో మునిగాడు. వెంటనే ధర్మజుని మానవదేహం పోయింది. ఆత్మమాత్రమే మిగిలింది.

తరువాత

ధర్మరాజు భీష్మ కర్ణ భీమ అర్జున నకుల సహదేవ కుంతి ద్రౌపది అభిమన్యు ఘటోత్కచ ఉపపాండవాదులతో కొంతకాలం స్వర్గలోకంలో వుండిపోయాడు.

ఆ తరువాత

కురుపాండవులలోని పుణ్యమూర్తులందరూ ముక్తిని పొందారు.

కృష్ణుడు నారాయణాంశలో లీనమయ్యాడు.

భీష్ముడు అష్టవసువులలో కలసిపోయాడు.

ద్రోణాచార్యుడు బృహస్పతిలో విలీనమయ్యాడు.

గాంధారి ధృతరాష్ట్రులు గంధర్వులలో కలసిపోయారు.

ధర్మరాజు యమునిలో – కర్ణుడు సూర్యునిలో కలసిపోయారు.

అర్జునుడు ఇంద్రునిలో – నకుల సహదేవులు అశ్వినీ దేవతల్లో లీనమయ్యారు.



ద్రౌపది అగ్ని దేవునిలో విలీనమయ్యింది.

రుక్మిణీ సత్యభామాది అష్టభార్యలు శ్రీ మహాలక్ష్మిలో లీనమయ్యారు.

ఉపపాండవులు ఐదుగురు విశ్వేదేవతల్లో కలసిపోయారు.

అభిమన్యుడు చంద్రునిలో లీనమయ్యాడు.

దుర్యోధనుడు కలిపురుషునిలో కలసిపోయాడు.

ద్రుపద విరాట భూరిశ్రవ శల్య ఉత్తరులు విశ్వేదేవతల్లో విలీనమయ్యారు.

కృష్ణుని పదహారువేలమంది భార్యలు విష్ణులోక అప్సరసలయ్యారు.

బలరాముడు ఆదిశేషునిలో విలీనమయ్యాడు.

దుశ్శాసన సైంధవులు కలిపురుషునిలో కలసిపోయారు.

ఘటోత్కచుడు గంధర్వులలో లీనమయ్యాడు.

కురుక్షేత్రంలో మరణించినవారందరూ స్వర్గలోకం చేరుకొన్నారు.

యదిహాస్తి తదన్యత్ర, యన్నహాస్తి నతత్ క్వచిత్
స్వస్థిర్భవతు !
యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ ! నారాయణ నమోస్తుతే !
స్వస్థిప్రజాభ్యఃపరిపాలయంతాం న్యాయేణ మార్గేణ మహిం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాః సమస్తాః సుఖినోభవంతు

MOHANPUBLICATIONS.COM

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....


## చంద్రవంశం

( కురువంశం )

అనంత సృష్టి ప్రారంభంలో
పరమేష్ఠి కుడికాలినుండి దక్షుడు, ఎడమకాలినుండి
ధరణీదేవి పుట్టారు.
వీరిద్దరికీ నూర్గురు కుమార్తెలు కలిగారు.
దక్షుని కుమార్తెయైన అదితికీ కశ్యప ప్రజాపతికీ
" వివస్వంతుడు" కలిగాడు.
వివస్వంతుని పుత్రుడు " వైవస్వత మనువు "
ఈ వైవస్వత మనువుకు " ఇళా " అనే కుమార్తె కలిగింది.
ఇళాదేవిని చంద్రుని కుమారుడైన బుధుడు వివాహం చేసుకొన్నాడు.
వైవస్వత మనువు పుత్రులందరూ నాల్గుభాగాలుగా
విడిపోయి బ్రాహ్మణ క్షత్రియ
వైశ్య శూద్రులుగా నాలుగువర్ణాలుగా విడిపోయారు.
చంద్రుని కుమారుడైన బుధునివల్ల చంద్రవంశం ప్రారంభమయ్యింది.
బుధుడు ఇళాదేవి లకు ' పురూరవుడు '
పురూరవుడు దేవకాంత ఊర్వశి కి ' ఆయువు '
ఆయువు భార్య స్వర్భానవి కి ' నహుషుడు '
నహుషుడు ప్రియంవద లకు ' యయాతి '
యయాతి భార్య శర్మిష్ఠ లకు ' పురువు '
చంద్రవంశమే ' పురువంశం'



'యాదవవంశం' గా రెండు భాగాల య్యాయి.
పురువు భార్య కౌసల్య లకు ' జనమేజయుడు '
జనమేజయుడు అనంతాదేవి లకు ' ప్రాచీశుడు '
ప్రాచీశుడు అశ్మకీదేవి లకు ' సంయాతి '
సంయాతి వరాంగి లకు ' అంహంయాతి '
అంహంయాతి భానుమతి లకు ' సార్వభౌముడు '
సార్వభౌముడు సునందాదేవి లకు ' జయత్సేనుడు '
జయత్సేనుడు మర్యాదాదేవి లకు ' అరిహుడు '
అరిహుడు అంగీదేవి లకు ' మహాభౌముడు '
మహాభౌముడు సుపుష్ప లకు ' అయుతానీకుడు '
అయుతానీకుడు కామాదేవి లకు ' అక్రోధనుడు '
అక్రోధనుడు కరంభ లకు ' దేవాతిధి '
దేవాతిధి మర్యాదాదేవి లకు ' రుచీకుడు '
రుచీకుడు భార్య సుదేవి లకు ' ఋక్షుడు '
ఋక్షుడు భార్య జ్వాల లకు ' మతినారుడు '
మతినారుడు వాహినీదేవి లకు ' ఇలీలుడు '
ఇలీలుడు భార్య రథంతరి లకు ' దుష్యంతుడు '
దుష్యంతుడు శకుంతల లకు ' సర్వదమన భరతుడు '
ఈ భరతునివల్లనే భరతఖండం ,
భరతదేశం, భరతవంశం, అని పేర్లుకలిగాయి.
సర్వదమన భరతుడు సునందిని లకు ' భుమన్యుడు '
భుమన్యుడు విజయలకు ' సుహోత్రుడు'
సుహోత్రుడు సువర్ణ లకు ' హస్తి '
హస్తినాపురం ఈయనే నిర్మించాడు.
( హస్తినాపురమే ఈనాటి ఢిల్లీనగరం)
హస్తి యశోధర లకు ' వికుంఠనుడు '
వికుంఠనుడు సుదేవి లకు ' అజమీఢుడు'

MOHANPUBLICATIONS.COM
మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

ఆధ్యాత్మిక జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకొరకు....


అజమీఢుడు కైకేయి లకు ' సంవర్ణుడు'
సంవర్ణుడు తపతీదేవి లకు ' కురువు '
ఈయనతో పురువంశమే 'కురువంశం' గా మార్పుచెందింది.
కురువు శుభాంగి లకు ' విదూరథుడు'
విదూరథుడు సంప్రియ లకు ' అనశ్వుడు '
అనశ్వుడు అమృతాదేవి లకు ' పరీక్షకుడు '
పరీక్షకుడు సుయశ లకు ' భీమసేనుడు '
భీమసేనుడు కుమారీదేవి లకు ' ప్రతిశ్రవసువు '
ప్రతిశ్రవసువు పుత్రుడు ' ప్రదీపుడు '
ప్రదీపుని పుత్రుడు ' శంతనుడు'
మహాభారత ఇతిహాసం ఈ శంతన
మహారాజుతోనే ప్రారంభం జరుగుతుంది.

MOHANPUBLICATIONS.COM

–)0(–

మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి -1.

# మావద్ద లభించు గ్రంథములు

### 1. వ్రతకథలు - పూజలు

| | |
|---|---|
| శ్రీ వినాయక వ్రతం | వెల రూ.5 |
| శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం | 20 |
| శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో) | 9 |
| లక్ష్మీగణపతి పూజాకల్పం | ... |
| వరలక్ష్మీ వ్రతం | 5 |
| కేదారేశ్వర వ్రతం | 5 |
| త్రినాధ వ్రతం(కలర్) | 5 |
| త్రినాధవ్రతం(సాదా) | 3 |
| క్షీరాబ్ధి వ్రతం | 5 |
| మంగళ గౌరీవ్రతం | 9 |
| వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో | 15 |
| శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో) | 15 |
| కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో) | 15 |
| సంతోషీమాతా వ్రతం | 15 |
| ఏడు శనివారాల వ్రతం | 15 |
| సత్యనారాయణవ్రతం | 15 |
| శ్రీ సువర్చలాహనుమద్దీక్ష | 15 |
| శివదీక్ష | 9 |
| మార్గశిర లక్ష్మీవారాలవ్రతం | ... |
| శ్రీ వేంకటేశ్వర (దీక్ష) గోవిందమాల | ... |
| కాత్యాయనీ వ్రతం | 15 |
| సౌభాగ్య గౌరీవ్రతం | 15 |
| తిరుప్పావై (ధనుర్మాసవ్రతం) | 30 |
| స్త్రీల వ్రతకథలు | 25 |
| స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి(నేదునూరిగంగాధరరావుగారి) | 45 |
| స్త్రీలపాటలు (కామేశ్వరీపాటతో) | 27 |
| సర్వదేవతా పూజావిధానం | 15 |
| ఆరువ్రతాలు | 25 |
| ధన్వంతరీ వ్రతకల్పం | 9 |
| రాహుకాలంలోదుర్గాదేవీపూజా | 9 |
| పార్వతీ నిత్యపూజ | 9 |
| తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు | 9 |
| శ్రీ చక్రపూజ | 9 |
| శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్ | 30 |
| శ్రీచక్ర పూజావిధానం(పెద్దది) | 30 |
| లక్ష్మీ - గౌరీ నిత్యపూజ | 9 |
| శ్రీలలితా నిత్యపూజ(లలితాసహస్రనామస్తోత్రంతో) | 9 |
| శ్రీ గాయత్రీ నిత్యపూజ | 9 |
| అన్నపూర్ణ నిత్యపూజ | 9 |
| శ్రీ బాలాత్రిపురసుందరీ నిత్యపూజ | 9 |
| శ్రీ సరస్వతీ నిత్యపూజ | 9 |
| మహిషాసుర మర్ధనీపూజ | 9 |
| రాజరాజేశ్వరీ నిత్యపూజ | 9 |
| శ్రీ దుర్గానిత్యపూజ | 9 |
| కాలభైరవ నిత్యపూజ | 9 |
| శివపూజ | 9 |
| వీరభద్ర పూజ | 9 |
| ఆంజనేయ నిత్యపూజ | 9 |
| నాగేంద్ర స్వామి పూజ | 9 |
| సుబ్రహ్మణ్య నిత్యపూజ | 9 |
| రామదేవుని కథ | 9 |
| శివదేవుని కథ | 9 |
| విష్ణుపూజ (విష్ణుసహస్రనామస్తోత్రసహితం) | 9 |
| శ్రీకృష్ణ పూజ, గోపూజ | 9 |
| లక్ష్మీనరసింహపూజ | 9 |
| రాఘవేంద్రపూజ | 9 |
| విశ్వకర్మపూజ | 9 |
| శనైశ్చరపూజ | 9 |
| వేంకటేశ్వరపూజ | 9 |
| బ్రహ్మంగారి నిత్యపూజ | 9 |
| సూర్య నిత్యపూజ | 9 |
| నవగ్రహ నిత్యపూజ | 9 |
| సకలదేవతా అష్టోత్తర శతనామావళీపూజ | 9 |
| పంచాయతన పూజ | 45 |
| రుక్మిణీ కల్యాణం | 15 |
| అష్టనాగపూజ | 30 |
| ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి? | 30 |
| ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి? | 30 |
| ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి? | 30 |
| ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ? | 30 |
| సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం | 20 |
| పంచముఖ ఆంజనేయనిత్యపూజ | 15 |
| హనుమద్ వ్రతం | 30 |
| 28 వ్రతములు | 99 |
| పూజలు ఎందుకుచేయాలి ? | 30 |
| కలశపూజలు (9ఒకేసారి) | 150 |
| కలశపూజలు (విడివిడిగా) | 150 |
| ఉమామహేశ్వర వ్రతం | 30 |

### 2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

| | |
|---|---|
| శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు | 31 |
| సర్వదేవతా స్తోత్రమంజరి | 99 |
| సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63) | 20 |
| విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్) | 20 |
| లలితా సహస్రనామ స్తోత్రమ్(క్రౌన్) | 30 |
| లలితా సహస్రనామములు | 18 |
| లక్ష్మీ సహస్రనామములు | 18 |
| దుర్గా సహస్రనామములు | 18 |
| ఆంజనేయ సహస్రనామములు | 18 |
| శివ సహస్రనామములు | 18 |
| విష్ణు సహస్రనామములు | 18 |
| గణపతి సహస్రనామములు | 18 |
| సుబ్రహ్మణ్య సహస్రనామములు | 18 |
| గాయత్రి సహస్రనామములు | 18 |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు | 18 |
| శ్రీరామా సహస్రనామములు | 18 |
| లక్ష్మీనృసింహసహస్రనామములు | 18 |
| సరస్వతి సహస్రనామములు | 18 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| లక్ష్మీగణపతి సహస్రనామములు | 18 |
| సూర్యసహస్రనామములు&ఆదిత్యహృదయం | 18 |
| శ్రీవేంకటేశ్వరసహస్రనామములు | 18 |
| మణిద్వీపవర్ణన (పెద్దది) | 18 |
| సంధ్యావందనం | 18 |
| మంత్రపుష్పమ్ | 18 |
| హనుమాన్ చాలీసా | 7 |
| (పాకెట్) మణిద్వీపవర్ణన | 7 |
| ఆరు చాలీసాలు | 9 |
| శివారాధన (శివస్తోత్రాలు) | 7 |
| వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్) | 7 |
| ఆరుదండకాలు | 5 |
| వేంకటేశ్వర గోవిందనామములు | 5 |
| అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్ | 7 |
| దేవీఖడ్గ మాలాస్తోత్రమ్(మహిషాసురమర్దనీ స్తోత్రంతో) | 7 |
| నమశ్శివాయ గేయామృతం | 5 |
| బాలాత్రిపుర సుందరీ స్తోత్రకదంబం | 81 |
| సుందరకాండ (పాకెట్) | 9 |
| భగవద్గీత మూలం | 18 |
| రామరక్షాస్తోత్రమ్ | 18 |
| స్తోత్ర రత్నావళి | 30 |
| పురాణపండలలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్ (మినీ) | 8 |
| పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్ (మినీ) | 8 |
| పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్ | 8 |
| పురాణపండ ఆదిత్య హృదయం | 8 |
| మంత్రపుష్పం (మినీ) | 8 |
| శివానందలహరి-సౌందర్యలహరి | 30 |
| కుజదోషం | 9 |
| కాలసర్ప దోషం | 9 |
| మీ అప్పులు తీరాలా? | 9 |
| దృష్టిదోషాలు నివారణ | 9 |
| సర్వదేవతా ధ్యానశ్లోకములు | 9 |
| పంచసూక్తములు | 9 |
| సంధ్యావందనం | 9 |
| శ్రీరామదూతంశిరసానమామి(తాత్పర్యంతో) | 9 |
| రుద్రనమకమ్-చమకమ్ | 9 |
| మన్యుసూక్త-మంత్రపారాయణం | 9 |
| గాయత్రీమంత్రాలు | 9 |
| పంచరత్న స్తోత్రాలు | 9 |
| కరావలంబ స్తోత్రాలు | 9 |
| దశావతార స్తోత్రాలు | 9 |
| అష్టోత్తర శతనామస్తోత్రాలు | 9 |
| భుజంగ స్తోత్రాలు | 9 |
| ప్రాతఃస్మరణాలు | 9 |
| జపమంత్రాలు | 9 |
| సర్వదేవతా సుప్రభాతములు | 9 |
| ద్వాదశ నామస్తోత్రాలు | 9 |
| కుమారస్వామి స్తోత్రమాల | 9 |
| సుదర్శన స్తోత్రమాల | 9 |

| | |
|---|---|
| హయగ్రీవ స్తోత్రమాల | 9 |
| దక్షిణామూర్తి స్తోత్రమాల | 9 |
| పంచముఖఆంజనేయస్తోత్రమ్ | 9 |
| దండక రత్నాలు | 9 |
| ద్వాదశ జ్యోతిర్లింగాలు-పంచారామాలతో | 9 |
| శ్రీసూక్తం పురుష సూక్తం | 9 |
| పంచ అధర్వణ శీర్షములు | 9 |
| ప్రార్థనా శ్లోకములు | 9 |
| గణపతి స్తోత్రమాల | 9 |
| శ్రీ గురుగీత | 9 |
| సర్వదేవతా కవచములు | 9 |
| సర్వదేవతా అష్టకములు | 9 |
| హిందూ సంస్కృతిసంప్రదాయాలు | 9 |
| విష్ణు స్తోత్రమాల | 9 |
| దేవీ స్తోత్రమాల | 9 |
| శివస్తోత్రమాల | 9 |
| విష్ణు స్తోత్రములు | 9 |
| భర్తృలహరి సుభాషితాలు | 9 |
| నవవిధ భక్తిమార్గాలు | 9 |
| నవదుర్గలు | 9 |
| దశమహావిద్యలు | 9 |
| తిరుపతి వెళదాం | 9 |
| నవగ్రహస్తోత్రమాల | 30 |
| మహాన్యాసమ్ | 30 |
| సుందరకాండ గానామృతం | 30 |
| సంధ్యా వందనం (పెద్దది) | 30 |
| పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం | |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,, | 36 |
| లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,, | 36 |
| స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్) | 81 |
| మూకపంచశతీ | 81 |
| పురాణపండవారి సౌందర్యలహరి (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) | 108 |
| గోమాతపూజావిధానము | 7 |
| ఆనందసిద్ధి - శ్రీదేవీ స్తోత్రమాల | 108 |

### 3. శ్రీ సాయి దత్త గ్రంథములు

| | |
|---|---|
| శ్రీ సాయిబాబా సచ్చరిత్ర | 99 |
| సంపూర్ణ శ్రీ గురు చరిత్ర | 99 |
| బొమ్మల గురుచరిత్ర | ... |
| బొమ్మల సాయిచరిత్ర | ... |
| బాలలబాబా శ్రీ సాయిచరితం | 9 |
| శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం | 99 |
| శ్రీసాయీసన్నిధిద్వారకామాయిలీలలు | .... |
| శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్) | 50 |
| శ్రీ గురుచరిత్ర (క్రౌన్) | 50 |
| దాసగణకృత శ్రీసాయి చరిత్ర | 30 |
| నవనాథ చరిత్ర | 90 |
| శ్రీ సాయిచరిత్ర(బైండు)ప్రయాణపుపారాయణగ్రంథం | 50 |
| శ్రీ గురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 50 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| సత్యదత్తవ్రతం దత్తాత్రేయ పూజాకల్పం,సహస్రంతో | 15 |
| అనఘాదేవీ వ్రతం | 15 |
| శ్రీ సాయిసచ్చరిత్ర గానామృతం | 15 |
| శ్రీ గురుచరిత్ర గానామృతం | 45 |
| భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు | 25 |
| మనసులోనిప్రశ్నకుశ్రీసాయిబాబాజవాబులు | 25 |
| అక్షరక్రమములో శ్రీసాయిసూక్తులు | 25 |
| శ్రీసాయి అష్టోత్తరశతనామావళీమాహాత్మ్యం | 25 |
| శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో) | 15 |
| శ్రీ సాయిభజనమాల | 15 |
| శ్రీ సాయి భజన్స్ | 15 |
| శ్రీ సాయిభక్తి గీతాలు | 15 |
| శిరిడిహారతులు (భావంతో) | 15 |
| ప్రతిగురువారంసాయినిత్యపూజ | 8 |
| "శ్రీసాయి"కోటి | 15 |
| "శ్రీసాయిరామ్"కోటి | 12 |
| ద్వారకామాయి భక్తిగీతాలు | 9 |
| శ్రీ సాయిబాబా భక్తిమాల | 9 |
| శ్రీలక్ష్మీ సాయిభక్తిమాల | 9 |
| శ్రీ ద్వారకామాయిభక్తిమాల | 9 |
| శ్రీ శిర్డీభక్తిమాల | 9 |
| శ్రీ సాయిబాబా భక్తిమాల | 9 |
| శ్రీ సాయినాథ స్తోత్రమంజరి | 9 |
| శ్రీ సాయివేయినామాలు | 4 |
| శ్రీ సాయి సహస్ర నామావళి | 9 |
| శ్రీ సాయి చాలీసా-సుప్రభాతం | 9 |
| శ్రీ సాయినాధ చాలీసా | 9 |
| శ్రీ సాయి హారతులు (పాకెట్) | 9 |
| శ్రీ సాయి నిత్యపూజ (పాకెట్) | 9 |
| శ్రీ దత్తాత్రేయ నిత్యపూజ F | 9 |
| శ్రీ సాయి సూక్తులు | 9 |
| శ్రీ సాయి స్తవనమంజరి | 9 |
| శ్రీసాయి నక్షత్రమాలిక | 9 |
| హిందీ శ్రీ సాయి హారతులు | 10 |
| భక్తుల సందేహాలకుబాబా సమాధానాలు | 45 |
| శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం | 45 |
| శ్రీ షిర్డీసాయి లీలామృతం (VG) | 25 |
| ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు | 10 |
| షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం | 90 |
| సాయిపూజావిధి | 30 |
| సాయిమహిమ | .... |
| సాయిసత్యవ్రతం | 15 |
| సాయి అనుగ్రహమ్ | 116 |
| నవగురువారాల వ్రతకల్పము | 12 |
| శ్రీదత్తలీలామృతము | 72 |
| హృదయంలో సాయి | 12 |
| శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర) | 81 |

## 4. జ్యోతిషాలు

| | |
|---|---|
| 'శుభసమయ' గంటల పంచాంగం | 30 |
| సనాతన వైదిక బ్రాహ్మణ పంచాంగం (వంగిపురపువారి పత్రికసైజ్‌పంచాంగం) | 69 |
| 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ) | 50 |
| చిత్రాలగురుమూర్తిగుప్తాపంచాంగము | 50 |
| గ్రహభూమి పంచాంగము (గార్గేయ) | 116 |
| శ్రీచక్ర పంచాంగము(రాష్ట్రతొలిమహిళపంచాంగకర్త) | 30 |
| వేంకట్రామా&కో సిద్ధాంతుల రేలంగితంగిరాలవారి గంటలపంచాంగము | 30 |
| తంగిరాల పెద్దపంచాంగం | 39 |
| కాలచక్రం జ్యోతిష క్యాలండర్ | 20 |
| గ్రహబలం క్యాలండర్(శ్రీనివాసగార్గేయ-భక్తిటివి) | 20 |
| శుభలగ్నం (తంగిరాల) క్యాలండర్ | 20 |
| శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్ | 20 |
| సాదా క్యాలండర్ | 5 |
| పాకెట్ క్యాలండర్ | 10 |
| తాజకనీలకంఠీయమ్ | 100 |
| 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి | 207 |
| 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి | 150 |
| కేరళ జ్యోతిష రహస్యాలు | 150 |
| జ్యోతిష బ్రహ్మ రహస్యాలు | 150 |
| మానసాగరి జాతకపద్ధతి | 150 |
| వరాహమిహిర జాతకపద్ధతి | 150 |
| వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు | 81 |
| సింపుల్ రెమిడీస్ | .... |
| హోరాసార | ..... |
| శంభు హోరప్రకాశిక | ..... |
| పూర్వ పరాశరి | 100 |
| పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం | 200 |
| 1940-60వరకు పాతపంచాంగములు | 225 |
| ప్రశ్న సింధు | 90 |
| నక్షత్ర విశేష ఫలితాలు | 36 |
| సర్వార్థ ఫలచంద్రిక | 90 |
| సూర్యసిద్ధాంత పంచాంగగణితంచేయడంఎలా? | 150 |
| దృక్సిద్ధాంత పంచాంగగణితం చేయడంఎలా? | 150 |
| ఆయుర్ధాయ నిర్ణయం | 36 |
| పంచప్రాచీన జ్యోతిషాలు | 36 |
| జాతక గణిత ప్రవేశిక | 30 |
| భృగు సూత్రాలు | 36 |
| జ్యోతిషమర్మబోధిని | 45 |
| జ్యోతిష ప్రశ్నోత్తరమాల | 45 |
| ముహూర్తం నిర్ణయించడంఎలా? | 45 |
| జాతక మకరందం | 30 |
| జ్యోతిష సరస్వతి | 30 |
| మీజననకాల విశేషాలు | 30 |
| ముహూర్త విజ్ఞాన భాస్కరం | 30 |
| జ్యోతిష స్వయంబోధిని | 30 |
| శుభముహూర్త శిరోమణి | 30 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| నక్షత్ర ఫలమంజరి | 30 |
| పంచాంగం చూసే విధానం | 30 |
| సర్వార్థ జ్యోతిషం | 30 |
| ప్రాథమిక జ్యోతిషం | 30 |
| నవరత్నములు శుభయోగములు | 30 |
| జ్యోతిషభావఫలచంద్రిక-1 | ... |
| శుభశకునాలు | 20 |
| హస్తరేఖాఫలితాలు | 30 |
| సంఖ్యల్లో భవిష్యత్ | 30 |
| ముహూర్త దీపిక | 81 |
| పుట్టుమచ్చలు ఫలితాలు | 20 |
| కలలు ఫలితాలు | 20 |
| నిత్యజీవితంలో అదృష్ట సంఖ్యలు | 9 |
| నిత్యజీవితంలో నక్షత్రాలు | 9 |
| జాతక చక్రం వేయడం ఎలా? | 30 |
| మానసాగరి(ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు | 250 |
| జ్యోతిషశాస్త్ర చిట్కాలు | 90 |
| గుప్తా శతాబ్ది పంచాంగం(1940-2050) | 900 |
| ప్రశ్నచండేశ్వరమ్ | 45 |
| జాతకాలంకారం | 36 |
| జ్యోతిష వైద్య రత్నావళి | 36 |
| ద్వాదశభావ ఫలచంద్రిక | 250 |
| జాతకచక్రం మీరే వేసుకోవచ్చు | 30 |
| జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు) | 90 |
| అంగసాముద్రికం | 30 |
| హస్త సాముద్రికం | 40 |
| వధూవర గుణ సమ్మేళనం | .... |
| లాల్ కితాబ్ | 81 |
| జాతకరాజము | 36 |
| శకునశాస్త్రం | 36 |
| ఆధునికప్రశ్నశాస్త్రం | 100 |
| పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం | 150 |
| అష్టకవర్గు | 45 |
| బృహత్జాతకం(ప్రాచీనప్రతికిపునర్ముద్రణ) | 200 |
| లగ్నరత్నాకరం | 36 |
| షట్పంచాశిక | 120 |
| 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం | 150 |
| 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు | 207 |
| కె.పి.జ్యోతిషం (పరిచయం) | 45 |
| ముహూర్తచింతామణి | 81 |
| సూర్యచంద్ర గ్రహణములు | 45 |
| ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప) | 150 |
| అదృష్టరెమెడీస్ | 99 |
| ములుగువారిరాశిఫలితాలు(12రాశులువారికి) | 36 |
| ములుగువారిరాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి | 10 |
| గ్రహసంచార ఫలనిర్ణయదీపిక | 36 |
| జ్యోతిష రెమిడీస్ | 300 |
| జాతక రహస్యాలు | 250 |
| జాతకమార్తాండం (కొండపల్లి) | 250 |
| జ్యోతిషవిద్యాప్రకాశిక (కొండపల్లి) | 250 |
| గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ | 90 |
| శనిగ్రహరెమిడీస్ | 90 |
| జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని | 90 |
| నాడీజ్యోతిషం | 45 |
| వివాహజ్యోతిషమంజరి | 45 |
| గార్గేయం మీ గ్రహబలం రెమిడీస్ | .... |
| మీ పుట్టినతేదీనిబట్టి మీ జీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) | 81 |
| నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 45 |
| లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 45 |
| గౌతమసంహిత | 45 |
| హోరరత్నమాల | 45 |
| **బి.వి.రామన్ గారి గ్రంథములు** | |
| జ్యోతిష విద్యారంభం | 50 |
| గ్రహభావ బలములు | 50 |
| కాలచక్రదశ | 50 |
| అనుభవ ప్రశ్నాజ్యోతిషం | 50 |
| జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు | 50 |
| పురోగామి జాతకం | 50 |
| భావార్థరత్నాకరం | 75 |
| భారతీయజ్యోతిష సర్వస్వం | 75 |
| అష్టకవర్గ పద్ధతిః | 75 |
| జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు | 75 |
| ప్రశ్నతంత్ర | 75 |
| ముహూర్తం | 75 |
| విశిష్ట జాతకములు | 125 |
| భారతీయఫలితజ్యోతిషం | 125 |
| 300 ముఖ్యమైన యోగములు | 125 |
| జాతకంపరిశీలించడంఎలా ? | 250 |
| **రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు** | |
| బృహత్పరాశరహోరాశాస్త్రము-1 | రూ.200 |
| బృహత్పరాశరహోరాశాస్త్రము-2 | 200 |
| బృహత్పరాశరహోరాశాస్త్రము-3 | 200 |
| బృహత్పరాశరహోరాశాస్త్రము-4 | 200 |
| భావార్థరత్నాకరము | 75 |
| ముహూర్త చింతామణి | 150 |
| స్వప్న శాస్త్రము | 30 |
| శతయోగమంజరి | 75 |
| వ్రతనిర్ణయకల్పవల్లి | 250 |
| వాస్తుశాస్త్రవివేకము-1 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-2 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-3 | 150 |
| వాస్తుశాస్త్రవివేకము-4 | 150 |
| అనుభవసులభవాస్తు - 1 | 75 |
| అనుభవసులభవాస్తు - 2 | 125 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

## 5. వాస్తులు

| | |
|---|---|
| 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి | 180 |
| వాస్తుశాస్త్ర రహస్యములు (బైండు) | 108 |
| వాస్తునుబట్టి మీ ఇల్లు | 30 |
| మీరూ మీ వాస్తు | 30 |
| గృహవాస్తు చిట్కాలు | 30 |
| వాస్తు పూజ | 30 |
| వాస్తు సూత్రములు | 30 |
| వాస్తుశాస్త్ర రహస్యాలు | 30 |
| వాస్తు సూక్తులు | 10 |
| గృహవాస్తు వర్గులు | 90 |
| డోలనవిద్య ఉపయోగాలు (డౌజింగ్) | 36 |
| విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు | 45 |
| విశ్వకర్మ వాస్తు శాస్త్రరీత్యా మీ ఇండ్ల ఆయములు | 81 |
| విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాల) | .... |
| ప్రాచీన వాస్తుశాస్త్రములు | 36 |
| ఆధునిక గృహవాస్తు | 81 |
| శుభవాస్తు | 207 |
| శుభవాస్తు సలహాలు | 36 |
| వాస్తుయంత్ర రత్నావళి | 90 |
| వాస్తుశాస్త్రం | 45 |
| హౌస్ ప్లాన్లు | 30 |
| గృహవాస్తుసారం | 30 |
| గృహవాస్తు చంద్రిక | 30 |
| గృహవాస్తు దర్పణం | 30 |
| జ్యోతిష - గృహవాస్తు చంద్రిక | .... |
| వాస్తురత్నాకరం (కొండపల్లి) | ... |
| వాస్తు శిరోమణి ,, | ... |
| శ్రీకృష్ణవాస్తు ,, | .... |
| పంచవాస్తు పారిజాతం ,, | 90 |
| వాస్తుడిండిమమ్ ,, | 45 |
| వాస్తుదుందిభి ,, | 90 |
| విశ్వకర్మవాస్తుశాస్త్రము ,, | ... |
| కృష్ణవాస్తుశాస్త్రము | 45 |
| శల్యవాస్తు,జలవాస్తు(దంతూరిపండరీనాథ్) | 81 |
| మయవాస్తు (గోరసవీరభద్రాచార్య) | 120 |

## 6. మంత్రశాస్త్రాలు

| | |
|---|---|
| శ్రీ లక్ష్మీ తంత్రమ్ | 360 |
| శ్రీ గురు తంత్రం | 108 |
| సర్ప (నాగ)తంత్రం | 250 |
| మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్) | 360 |
| మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్) | 360 |
| శ్రీ దుర్గ తంత్రమ్ | 200 |
| మంత్రసిద్ధి | 90 |
| మంత్రసాధన | 45 |
| తంత్రజాలం | 45 |
| యక్షిణీ తంత్రం | 45 |
| పాశుపత తంత్రం | 90 |
| మంత్రానుష్ఠాన చంద్రిక | 45 |
| సర్వదేవతా మంత్రకవచములు | 45 |
| మంత్రాక్షరాలరహస్యం(బీజాక్షరనిఘంటువు) | 45 |
| సర్వదేవతా మంత్రరత్నావళి | 45 |
| దత్తాత్రేయ మూలికాతంత్రమ్ | 45 |
| సదాచార దీపిక | 45 |
| గాయత్రీ తంత్రమ్ | 108 |
| గుప్త సాధన తంత్రం | 45 |
| యంత్రసిద్ధి | 333 |
| మంత్రశక్తి | 45 |
| దత్తాత్రేయ తంత్రవిద్య | 45 |
| మంత్రశాస్త్రం (గ్రంథము) | 250 |
| తాంత్రిక పంచాంగం | 45 |
| హవన తంత్రం | 250 |
| పంచదశ మహాఖడ్గ తంత్రం | 90 |
| మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు | 150 |
| ప్రత్యంగిరాకృత్యాతంత్రం | 360 |
| షోడశనిత్యతంత్రం | 250 |
| శాక్తేయతంత్రం | 250 |
| యోగినీ-వామకేశ్వరతంత్రం | 45 |
| రుద్రయామళతంత్రం | 250 |
| ప్రపంచసారతంత్రం | 45 |
| బదనిక తంత్రమ్ | 45 |
| ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్ | 45 |
| రుద్రాష్టాధ్యాయః | 90 |
| పరశురామతంత్రమ్ | 108 |
| లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| గంధర్వ తంత్రమ్ | 45 |
| హిరణ్యశూలినీ తంత్రమ్ | 250 |
| మాయాప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్ | 250 |
| కామధేనువు తంత్రం | 360 |
| శూలినీదుర్గాతంత్రం | 360 |
| సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి) | 45 |
| మహామంత్రశాస్త్రసంగ్రహః | 150 |
| యంత్ర మంత్ర తంత్ర | 45 |
| శూలినీదుర్గాతంత్రం (చిన్నది) | 100 |

## 7. గ్రంథాలు - ఆరాధనలు

| | |
|---|---|
| భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం | 45 |
| గణేశ ఆరాధన 1 | 90 |
| గణేశోపాసన 2 | 90 |
| నవగ్రహారాధన | 144 |
| నవగ్రహవైభవం | 90 |
| నవగ్రహ రెమెడీస్ | 90 |
| నవగ్రహ వేదం | 90 |
| శనిగ్రహారాధన | 90 |
| ఆదిత్యారాధన | 90 |
| సుబ్రహ్మణ్యారాధన | 90 |
| శ్రీ శివ ఆరాధన | 90 |
| లక్ష్మీ ఆరాధన | 90 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| హనుమదారాధన | 90 |
| లలితారాధన | 90 |
| శ్రీ చక్రారాధన | ... |
| గాయత్రీ ఆరాధన | 90 |
| వీరభద్రారాధన | 90 |
| కాలసర్ప యోగం | 90 |
| నిత్య జీవితములో రుద్రాక్షలు | 90 |
| నిత్య జీవితములో నవరత్నాలు | 90 |
| సుందరకాండ వచనం | 90 |
| వేదసూక్తములు | 90 |
| అష్టాదశపురాణములు | ... |
| వేమన పద్యసారామృతం | 90 |
| పండగలు పర్వదినాలు | 90 |
| కుజగ్రహారాధన | 90 |
| భైరవారాధన | 90 |
| సూక్తిరత్నాలు | 90 |
| మనుధర్మ శాస్త్రం (వచనంలో...) | 144 |
| పురాణపండ రామాయణం | 90 |
| పురాణపండ భారతం | 90 |
| పురాణపండ భాగవతం | 90 |
| శ్రీ లక్ష్మీసన్నిధి | 90 |
| సర్వదేవతా స్వరూపుడు వేంకటేశ్వరుడు | 90 |
| హనుమచ్చరిత్ర | 90 |
| పంచముఖ హనుమత్ వైభవం | 45 |
| శ్రీ దేవీ సప్తశతి | 90 |
| మానవధర్మాలు | ..... |
| గరుడపురాణం | 36 |
| మాఘపురాణం | 30 |
| శివపురాణం | 30 |
| వైశాఖపురాణం | 30 |
| స్థూలాక్షరి మాఘపురాణం | 45 |
| స్థూలాక్షరి శివపురాణం | 45 |
| స్థూలాక్షరి వైశాఖపురాణం | 45 |
| కార్తీక పురాణం | 25 |
| సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ | 45 |
| మహామృత్యుంజయఅమృతపాశుపతమ్ | 150 |
| పెద్దబాలశిక్ష | 36 |
| గాయత్రీ మహిమ | 30 |
| మత్స్య యంత్ర మహిమ | 45 |
| పురాణనామ చంద్రిక | ...... |
| వేదమంత్ర సంహిత | 108 |
| వృక్షదేవతలు | 36 |
| హనుమద్విజయం | 30 |
| హనుమద్వైభవమ్ | 30 |
| యాజుష స్మార్త సంస్కార చంద్రిక | 150 |
| సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్ | 150 |
| నవగ్రహ దర్శనమ్ | 90 |
| నిత్యజీవితంలో నవగ్రహాలు | 90 |
| సాలగ్రామములు | 90 |

| | |
|---|---|
| చతుర్వేదములు | 108 |
| సహస్రలింగార్చన | 120 |
| బృహత్ శివ స్తోత్ర రత్నాకరము | 200 |
| బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము | 200 |
| బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము | 200 |
| కేదారనాధ్ బదరీనాధ్ యాత్రాగైడు | 36 |
| పంచమవేదం మహాభారతం | 81 |
| దేవుళ్ళు డాట్ కామ్ | 81 |
| తాళపత్ర సమాహార గోపురం | 144 |
| శ్రీ హయగ్రీవ ఆరాధన | 90 |
| శ్రీలక్ష్మీనరసింహ ఆరాధన | 90 |
| దైవారాధన | 90 |
| (సూరి) వాల్మీకి రామాయణం | 90 |
| గణపతిభాష్యం | 90 |
| దక్షిణావృత శంఖములు | 45 |
| 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని | 30 |
| ధర్మసింధువు(కేస్‌బైండింగ్) | 240 |
| గీతారాధన | 90 |
| యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి | 90 |
| శ్రీ శివగీత | 108 |
| భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని | 100 |
| చిలుకూరి బాలాజీచరిత్ర | 30 |
| నవయోగులు | 90 |
| ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు | 90 |
| సకలదేవతా అష్టోత్తరశతనామావళి(పెద్దది) -(108 అష్టోత్తరశతనామావళులతో) | 90 |
| భగవత్‌స్తుతి | 90 |
| సూర్యోపాసన | 30 |

## 8. వైద్య గ్రంథాలు

| | |
|---|---|
| ఆహారం ఆరోగ్యం | 30 |
| మూలికావైద్య చిట్కాలు | 30 |
| ఆయుర్వేద వైద్య చిట్కాలు | 20 |
| ఆయుర్వేద వైద్యం | 30 |
| గృహవైద్య రహస్యాలు | 30 |
| ఆయుర్వేద వైద్యచింతామణి - సెట్ | ... |
| గృహవైద్యసారం | 30 |
| హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స) | 45 |
| ప్రకృతివైద్యం | 30 |
| ఆహారం-వైద్యం | 81 |
| సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం | 81 |
| ఆయుర్వేదమ్ | 30 |
| అనుపానతరంగిణి | .... |
| ఆయుర్వేద మూలికావైద్యదీపిక | 90 |
| దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు వాకడం - ఉపయోగాలు | 90 |
| ఆకుకూరలు | ... |
| వనమూలికావైద్యం | 300 |
| ఏకమూలికావైద్యం | 90 |
| అష్టాంగ హృదయం(4భాగాలు) | 1200 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| రహస్యసిద్ధయోగవైద్యసారమ్ | 90 |
| ప్రాథమిక హోమియోవైద్యం | 90 |
| ఒబెసిటి | 90 |
| హెల్త్‌గైడ్ | 90 |
| ఆయుర్వేదం-జీవనవేదం | 90 |
| ఫుడ్‌థెరపి | 90 |
| న్యాచురల్‌థెరపి | 90 |
| సంపూర్ణఆరోగ్యానికి 20ని॥ | 90 |
| కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... | 90 |
| యోగామంత్ర | 90 |
| యోగా సండే టు మండే | 90 |
| హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే | 90 |
| హెల్త్‌ఫైల్ | 108 |

### 9. అయ్యప్ప - భవానీ రకాలు

| | |
|---|---|
| శ్రీ అయ్యప్ప లీలామృతం | 25 |
| శ్రీ అయ్యప్ప ఆరాధన | 45 |
| శ్రీ అయ్యప్ప యాత్రా విశిష్టత | 45 |
| శ్రీ అయ్యప్ప భజనపాటలు | 45 |
| శ్రీ అయ్యప్ప పూజాకల్పం | 15 |
| శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు | 15 |
| శ్రీ అయ్యప్ప దీక్ష F | 9 |
| శ్రీ అయ్యప్ప భజనమాల F | 9 |
| శ్రీ అయ్యప్ప నిత్యపూజ P | 9 |
| శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P | 6 |
| శ్రీ భవానీ లీలామృతం(దుర్గాభవానీదీక్ష) | 25 |
| దేవీలీలామృతం | 81 |
| శ్రీ దేవీ పూజాకల్పం | 15 |
| దేవీ భక్తిగీతాలు | 15 |
| జై భవానీదీక్ష F | 9 |
| భవానీదీక్ష P | 6 |
| దేవీ భక్తిమాల | 9 |
| శ్రీ అయ్యప్ప భజనావళి | 99 |
| అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో) | 15 |

### 10. భజనలు - కీర్తనలు

| | |
|---|---|
| అన్నమయ్య కీర్తనలు (బిగ్) | 15 |
| అన్నమయ్య కీర్తనలు (చిన్నవి) | 9 |
| శ్రీరామదాసు కీర్తనలు (బిగ్) | 15 |
| శ్రీరామదాసు కీర్తనలు(చిన్నవి) | 9 |
| త్యాగయ్య కీర్తనలు | 9 |
| సర్వదేవతా మంగళహారతులు | 20 |
| వసుంధర మంగళ హారతులు | 20 |
| సర్వదేవతా భజనలు | 30 |
| జానపదగీతాలు | 20 |
| చిట్టి పొట్టి పాటలు | 9 |
| జాతీయ గీతాలు | 9 |
| శివభక్తి మాల | 9 |
| విష్ణు భక్తిమాల | 9 |
| దేశభక్తి గీతాలు | 30 |
| సౌభాగ్య దేవతా మంగళహారతులు | 30 |
| పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు | 30 |
| గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు | 30 |
| గానవిద్యాబోధిని | 90 |
| అన్నమయ్య సంకీర్తనలు | 90 |
| పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు | 30 |
| భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్) | 30 |
| సర్వదేవతాభక్తిమణిమాల | 30 |
| బతుకమ్మ ఉయ్యాల పాటలు(జానపదగీతాలు) | 30 |

### 11. హిట్స్ సాంగ్స్

| | |
|---|---|
| ఘంటసాల భగవద్గీత | 15 |
| ఘంటసాల సుమధురగీతాలు | 90 |
| పి. సుశీల సుమధురగీతాలు | 90 |
| ఎస్.పి. బాలు సుమధురగీతాలు | 90 |
| ఎస్.జానకి సుమధురగీతాలు | 90 |
| వేటూరి సుందరరామమూర్తిహిట్స్ | 90 |
| సిరివెన్నెల సీతారామశాస్త్రి హిట్స్ | .... |
| సినీభక్తిగీతాలు | 90 |

### 12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

| | |
|---|---|
| శ్రీకాంతామణి వంటలు (వెజ్) | 45 |
| శాకాహార వంటలు | 20 |
| మాంసాహారవంటలు | 20 |
| చిట్టిచిట్కాలు | 20 |
| అందానికి చిట్కాలు | 20 |
| పిల్లల పేర్లు (పెద్దది) | 20 |
| పిల్లల పేర్లు (చిన్నది) | 9 |
| లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్ | 30 |
| లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్ | 30 |
| చిన్నారులకు చిరుతిళ్ళు | 20 |
| పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు | 20 |
| పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు | 20 |
| వేపుళ్ళు-ఇగుర్లు | 20 |
| శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్) | 45 |
| ఇంగ్లీషులోఆడపిల్లలపేర్లు | 36 |
| ఇంగ్లీషులో మగపిల్లలపేర్లు | 36 |
| బ్రేక్‌ఫాస్ట్ వంటలు | 20 |
| పండుగలలో చేసుకొనే పిండివంటలు | 20 |
| మైక్రోవోవెన్ వంటలు | 81 |
| సర్వదేవతాభక్తిమాల | 30 |
| పిల్లలపేర్లు (బాబు) | 30 |
| పిల్లలపేర్లు (పాప) | 30 |
| మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్) | 30 |

### వివిధ రకాలు

| | |
|---|---|
| ఎందరోమహానుభావులు | 150 |
| యోగాసనాలు | 30 |
| సూర్యనమస్కారములు | 30 |
| పొడుపుకథలు (పెద్దది) | 20 |
| పొడుపు కథలు (చిన్నవి) | 5 |
| కాలజ్ఞాన తత్త్వాలు | 20 |
| హిందీ-తెలుగు-స్వబోధిని | 15 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | |
|---|---|
| ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని | 15 |
| జనరల్ నాలెడ్జ్ | 15 |
| నూరు ఎక్కాలు | 7 |
| 1-100 టేబుల్ బుక్ | 7 |
| శ్రీరామకోటి | 25 |
| శ్రీశివకోటి | 25 |
| మేజిక్ | 20 |
| అంకెలతో గారడీ | 20 |
| ప్రేమకథలు | 20 |
| యువతరంగాలు (యువతరంకోసం) | 20 |
| ప్రేమా నీకు జోహార్లు (లవ్‌డిక్షనరీ) | 20 |
| హృదయస్పందన (కవితలు) | 20 |
| వాత్స్యయన కామసూత్రాలు | 30 |
| ఎ.పి.టూరిస్ట్ గైడు | 30 |
| ఇంద్రజాల రహస్యాలు | 25 |
| మహేంద్రజాల రహస్యాలు | 25 |
| విజయం మీదే | 30 |
| కలిసి జీవిద్దాం | 30 |
| నాదబ్రహ్మోపాసన (ధ్యానం+సంగీతంమేలు కలయిక) | 90 |
| శరీరభాష (బాడీ లాంగ్వేజ్) | 90 |
| క్రియాయోగం | 30 |
| ఆనందంగా జీవిద్దాం | 81 |
| హరిశ్చంద్ర నాటకం | 45 |
| మ్యాజిక్‌గైడ్-ట్రిక్కులు,తమాషాలు-కపటిప్రపంచం | 90 |
| చదరంగం | 90 |
| వాత్సాయనకామసూత్రాలు | 90 |
| పంచసాయకం | 90 |
| రతిరహస్యాలు | 90 |
| అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్) | 90 |
| శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్) | 90 |
| మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి) | 90 |
| మంత్రశాస్త్రమహోదధి | 90 |
| అసతోమయ సద్గమయ | 36 |
| గాయత్రీవిజ్ఞాన్ | 90 |
| చింతామణి (నాటకం) | 50 |
| పాండవ ఉద్యోగం (నాటకం) | 45 |
| బాలనాగమ్మ (నాటకం) | 50 |
| కాళహస్తి స్త్రీల వ్రతకథలు | 30 |
| కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి) | 45 |
| కాళహస్తి గోవింద నామాల భగవద్గీత | 25 |
| కాళహస్తి గృహవాస్తు చింతామణి | 90 |
| కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు) | 45 |
| కాళహస్తి శివపురాణం | 90 |

| | |
|---|---|
| కాళహస్తి దేవీభాగవతం | 90 |
| కులార్ణవ తంత్రమ్ | 150 |
| ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం(ఒరిజనల్) | 250 |
| యోగాసనాలు (VG/TNL) | 30 |
| రామరాయ వాస్తుశాస్త్రం (ముద్రగడ రామారావు) | 90 |
| ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా | 9 |
| ఎం.ఎస్.ఆర్.సుందరకాండ | 70 |
| అష్టముఖ గండభేరుండతంత్రం | 75 |
| బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల) | 75 |
| తరిగొండవెంగమాంబవిరచిత-శ్రీవేంకటాచలమాహాత్మ్యం | 150 |
| శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం | 36 |
| గీతాంజలి (రవీంద్రనాథ్‌ఠాగూర్) | 45 |
| కాశీరామేశ్వర మజిలీ కథలు | 75 |
| శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం) | 500 |
| శ్రీదేవీభాగవతం బైండు | 261 |
| శ్రీశివపురాణం బైండు | 260 |
| ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము -ఫలితజాతక సూత్రములు | 595 |
| విశ్వకర్మ ప్రకాశము | 106 |
| ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన | 250 |
| గుప్తవాస్తు వాస్తువిజ్ఞానజ్యోతి | 150 |
| నారద సంహిత | 150 |
| రాహుకేతువులు సమస్త ప్రభావములు | 100 |
| అంగారకుడు (కుజుడు) | 45 |
| పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య) | 150 |
| విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,, | 225 |
| వాస్తు విజ్ఞాన చంద్రిక | ,,100 |
| మహాదశా పారిజాతం | ,,100 |
| 25సం॥ పంచాంగం (2000-2025) | ,,250 |
| Latitude - Longitude (English) | ,, 50 |
| జాతక నారాయణీయం(వాడ్రేవువారివి) | రూ.150 |
| వాస్తు నారాయణీయం ,, | 120 |
| యోగావళీఖండం ,, | 120 |
| ముహూర్త సింధువు ,, | 150 |
| జయభారతి (పురాణపండశ్రీనివాస్) | 21 |
| జయహే...జయహే... ,, | 27 |
| జయతు...జయతు... ,, | 27 |
| సాయి... ,, | 45 |
| శ్రీమాలిక ,, | 20 |
| ఆరతిసాయిబాబా ,, | 25 |
| అంగారకుడు | 45 |
| శుక్రుడు | 45 |
| రాహుకేతువుల సమస్త ప్రభావాలు | 100 |

తమకు ఏ బుక్స్ కావలసిన, మనియార్డర్‌ని, డి.డి.గాని క్రింది అడ్రస్‌కు పంపగలరు.

ఫోన్ : 2462565 (0883)

mohan

మోహన్ పబ్లికేషన్స్,

సహస్రాధిక తెలుగు ఫ్రీ ఇ-గ్రంథములకై వీక్షించండి.... అజంతా హోటల్ ఎదుట,

WWW.MOHANPUBLICATIONS.COM కోటగుమ్మం, రాజమండ్రి.

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.